మతశాఖకోటను నే కూల్చెదన్ - విశ్వాసవీరునిగానే నిల్చెదన్

### 14. నీ జలధారల ధ్వని విని

ప॥ నీ జలధారల ధ్వని విని - కరడు కరడును పిలచుచున్నది
నీ అలలన్నియూ తరంగములన్ని నా మీదుగా పొర్లి ప్రవహించెను

1. నీవు నాలో వుంచిన నీ జీవం జీవమునే పిలువగా ॥2॥
అవధులు మీరి పరిధులు దాటి నీకై ఆశించగా ॥నీ॥

2. నిత్యత్వము నుండి కాలములోనికి నీవు నను పంపగా
జీవపు వాక్యం కాలములో నుండి నిత్యత్వము చేర్చెను ॥నీ॥

## 15. యేసునామము ప్రశస్త నామము

ప॥ యేసునామము ప్రశస్త నామము - సుందరనామము ఎంత మధురము
వేదనతో నిండిన వాడా అదినీతో కొనిపొమ్ము
దు:ఖము భీతులను తొలగించి వేయును
ఆహా ఆహా హల్లేలూయా ... ఆహా ఆహా హల్లేలూయా ॥2॥

చ. స్రవించునీ గాయములు విశ్వాసము వలననే తాకిన నాటి నుంచి
విమోచించు ప్రేమ నా అంశమాయె మరణం వరకూ అది నిలుచున్

చ. జీవించుచు ప్రేమించి చనిపోయి రక్షించి పాతిపెట్టబడినా పాపములు
బహుదూరముగా మోసి కొనిపోయెను ఒకరోజు రా నైయుండెన్

## 16. దైవ రక్షకుడా

ప॥ దైవ రక్షకుడా - కల్వారి గొఱ్ఱెపిల్ల
ప్రార్థించుచుండగ వినుము
పాపములన్నీ తుడిచి వేయుము.
అ. ఈ దినము నుండియూ - పూర్తిగ నీవానిగ చేయు

1. జీవితపు చీకటి త్రోవ - నేత్రొక్కుచుండగా
నా చుట్టూ దు:ఖములు - చుట్టుకొనియుండగా
నీవే నా మార్గదర్శివి కమ్ము
నా చీకటి వెలుగగ జేయున్

2. రాత్రిని పగలుగా మారుటకు - సెలవు నీయుము
దు:ఖపు భీతులను - తుడిచివేయుము
నన్నెన్నడు దారి తప్పకుండా చేయుము నీ ప్రక్కనుండి ॥దైవ॥

## 17. హిమమంత తెల్లగ నున్న

ప॥ హిమమంత తెల్లగ నున్న పావురపు రెక్కల మీద
తన పవిత్ర మాధుర్య ప్రేమ - దేవుడే, నాకు పంపెను ॥2॥

అను. ప. పావురపు రెక్కల పైనా పావురపు రెక్కలపైనా
పై నుండి ఒక సూచన దేవుడే నాకు పంపెను ॥హి॥

1. ప్రవక్త నోవహు వయనించెను - జలప్రళయంలో చాలా రోజులు
నేల కొరకు వెదికెను - పలు విధములుగా
సూచన పంపె దేవుడు - పై నుండి గురుతుపొందెను ॥2॥ ॥పావు॥

2. యేసు క్రీస్తు రక్షకునిగా ఒకనాడు భువికి వచ్చెను
పవళించె పశులతొట్టిలో - దీన పశుల శాలలో
విసర్జింపబడలేదు - దైవ సూచన మనకిచ్చెను ॥2॥ ॥పావు॥

## 18. ఏడుదీపముల నడుమ

ప॥ ఏడుదీపముల నడుమ ... శోభ పూర్ణుడై
స్వర్ణ దట్టి ధరించిన యేసును చూచెదను
ఆదియు... అంతము ... నీవే నా యేసయ్యా...
ఆధారము... ఆశ్రయము... నీవే నా యేసయ్యా
ఆరాధనా... హల్లేలూయా.... ॥2॥

1. నా మంచి కాపరివి నీవే నా తండ్రివి నీవేనయ్యా
నీ కృపయే నాకు శరణం నీవే నాకు చాలునయ్యా
ఆదియు... అంతము.... నీవే నా యేసయ్యా...
ఆధారము... ఆశ్రయము... నీవే నా యేసయ్యా...
ఆధారము .... హల్లేలూయా... ॥2॥

## 19. నేనా లోపలి తెరదాటిలోని

ప॥ నేనా లోపలి తెరదాటిలోనికి వెళ్ళెదను - నేనా పైకెత్తబడిన తెరలోనికి వెళ్ళెదను
ఆయన నామమునకు హల్లెలూయా - నేనురాజు సన్నిధిలో నివశించెదను ॥2॥

1. మహిమలక్కడ తప్పిపోవు క్రీస్తే వెలుగై ప్రకాశించును
నే వెలుగులో నడచెదను ॥2॥

2. అందమైన ఆ వెలుగులో మంచుబిందువువొలె
మెరయుచున్న దయయొద్దకే వస్తున్నాను ॥2॥

3. పోగొట్టుకొనిన నా సర్వము నీలో కనుగొననీ నా
ప్రభువా స్వచిత్తము సిలువవేయదున్

## 20. యేసు స్వామి నీకు నేను

1. యేసు స్వామి నీకు నేను - నా సమస్త మిత్తును
నీసన్నిధిలో వసించి - ఆశతో సేవింతును ॥హ॥

అ:ప: నా సమస్తము - నా సమస్తము - నా సురక్షకానీకిత్తు - నాసమస్తము

2. యేసు స్వామి నీకె నేను - దోసిలొగ్గి మ్రొక్కెదన్
తీసివేతు లోకయాశల్ - యేసు చేర్చుమిప్పుడే ॥నా॥

3. నేను నీవాడను యేసు - నీవును నావాడవు
నీవు నేను నేకమాయె - నీశుద్ధాత్మ సాక్ష్యము ॥నా॥

4. నీకు నన్ను యేసు ప్రభూ - ఈయనేనె యేగితి
నీదు ప్రేమ శక్తి నింపు - నీదు దీవెనియ్యవే ॥నా॥

5. యేసు నీదె నాసర్వాస్తి - హానుజ్వాలన్ బొందితి
హాసురక్షణానందమా - హల్లెలూయా స్తోత్రము ॥నా॥

## 21. ఇమ్మానుయేలు రక్తము

ఇమ్మానుయేలు రక్తము ఇంపైన యూటగు
ఓ పాపి యందు మున్గుము పాపంబు పోవును

అ. "యేసుందు నాకు మారుగా ఆ సిల్వజావగా
ప్రభు యేసు రక్తమెప్పుడు స్రవించు నాకుగా"

1. ఆ యూట మున్గిదొంగయు హాశుద్ధుండాయెను
నేనట్టి పాపినిప్పుడు నేనందు మున్గుదు ॥యేసు॥

2. నీ యొక్క పాపమట్టిదే నిర్మూలమౌటకు
రక్షించు గొఱ్ఱెపిల్ల నీ రక్తంబె చాలును ॥యేసు॥

3. నా నాథు రక్తమందున నే నమ్మియుండినన్
నా దేవుని నిండు ప్రేమ నేనిందు జూచెదన్ ॥యేసు॥

4. నాయాయుష్కాల మంతట నా సంతసం బదే
నా క్రీస్తు యొక్క రొమ్మునన్ నాగాన మిద్దియే ॥యేసు॥

## 22. దేవా మా కుటుంబము

ప॥ దేవా మా కుటుంబము – నీ సేవకే అంకితము

1. కాపరి మా యేసు ప్రభువే – కొదువేమి లేదు మాకు
మాకేమి భయము – మా కేమి దిగులు నీకె వందనమయ్యా
లోబడి జీవింతుము – లోపంబులు సవరించుము
లోకాశలు వీడి – లోకంబులోన నీ మందగా నుందుగా

2. సమృద్ధి జీవంబును – సమృద్ధిగా మాకిమ్ము
నెమ్మదిగల ఇల్లు – నిర్మలమగు మనసు మదిలో మాకిమ్మయ
నిండుగ దయజేయుము – నిండి నిండిన అనుభవము
ఎన్నో కుటుంబాలు ధన్యులుగా చేయంగా
మిమ్ములను బలపరుచుము

3. ఏకీడు రాకుండగా కాపాడుము మా పిల్లలను
లోకాశల వ్యసనముల తాకిడి లేకుండా కాచుము ఈ చిన్నలను
ఒలీవ మొక్కలవలెను – ద్రాక్ష తీగల వలెను పోలి
ఫల సంపదతో కలకాలం జీవింప కురిపించుము నీ దీవెనలను

## 23. అంత్య దినమందు దూత

1. అంత్య దినమందు దూత బూర నూదుచుండగా – నిత్య వాసరంబు తెల్లవారగ
రక్షణందు కొన్న వారి పేర్లు పిల్చుచుండగ – నేను కూడ చేరియుందు నచ్చుటన్
నేను కూడ చేరియుందున్ (3) – నేను కూడా చేరియుందు నచ్చుటన్

2. క్రీస్తు నందు మృతులైన వారు లేచి క్రీస్తుతో – పాలుపొందు నట్టి యుదయంబునన్
భక్తులారా కూడిరండి యంచు బిల్చు చుండగ – నేను కూడ చేరి యుందు నచ్చుటన్

3. కాన యేసు సేవ ప్రత్యహంబు చేయుచుండినే క్రీస్తు నద్భుతంబు ప్రేమ చాటున్
కృపనొందు వారి పేర్లు యేసు పిల్చుచుండగా - నేను కూడ చేరియుందు నచ్చటన్

## 24. అడవి వృక్షములలో జల్దరు

అడవి వృక్షములలో జల్దరు వృక్షమెట్లున్నదో
పరిశుద్ధుల మధ్యలో - అతి శ్రేష్టుడైన ప్రభుని

అ. పాడెదన్ నాదు ప్రియుని - జీవకాలమెల్ల అరణ్యయాత్రలో
కృతజ్ఞతతో పాడెదను (2)

1. నిందదూషణ యిరుకులలో నన్ను సుగంధముగా మార్చెను
నీ కృపలో నన్ను నడిపి నూతన జీవము నిచ్చిరి ॥పాడె॥

2. నే కష్ట తరంగములలో దు:ఖసాగరములో నుండగా
నీకుడి హస్తము చాపి భయపడకని పలికితివి ॥పాడె॥

3. ఆనందభరితుడై నేను నీ ప్రేమలో నుండుటకు
నీ స్వరము నాకతి మధురం నీ ముఖము మనోహరము ॥పాడె॥

4. నీ చిత్తము చేయుటకు నన్ను నీకు సమర్పించెదన్
నా పరుగును తుదముట్టించి నీ సన్నిధిలో నిలచెదన్ ॥పాడె॥

## 25. అన్ని నామముల కన్నా

అన్ని నామముల కన్నా పై నామము - యేసుని నామము
ఎన్ని తరములకైనా ఘనపరచదగినది - క్రీస్తేసు నామము

అ. యేసునామం జయం జయము - సాతాను శక్తుల్ లయం లయము
హల్లెలూయ హొసన్న హల్లెలూయ - హల్లెలూయా ఆమెన్

1. పాపముల నుండి విడిపించును యేసుని నామము (2)
నిత్యనరకాగ్నిలో నుండి తప్పించును క్రీస్తేసు నామము (2) ॥యేసు॥

2. సాతానుపై అధికారమిచ్చును - జయశీలుడైన యేసునామము (2)
శత్రుసమూహముపై జయమునిచ్చును - జయశీలుడైన యేసు నామము (2)॥యేసు॥

## 26. అపరాధిని యేసయ్యా

అపరాధిని యేసయ్యా - కృప జూపి బ్రోవుమయ్యా
నెపమెంచకయే నీ కృపలో - నపరాధములను క్షమించు

1. సిలువకు నిను నే గొట్టితిని - తులువలతో జేరితిని
కలుషంబులను మోపితిని - దోషుండ నేను ప్రభువా ॥అ॥

2. ప్రక్కలో బల్లెపు పోటు గ్రక్కున పొడిచితి నేనే
మిక్కిలి బాధించితిని - మక్కువ జూపితివయ్యో ॥అ॥

3. ముళ్ళతో కిరీటంబు - నల్లి నీ శిరమున నిడితి
నా వల్ల నేరమాయె - చల్లని దయగల తండ్రీ ॥అ॥

4. దాహంబు గొనగా చేదు - చిరకను ద్రావనిడితి
ద్రోహుండనై జేసితినీ - దేహంబు గాయంబులను ॥అ॥

5. ఘోరంబుగా దూరితిని - నేరంబులను జేసితిని
క్రూరుండనై గొట్టితిని - ఘోరంబు పాపిని దేవా ॥అ॥

6. చిందితి రక్తము నాకై - పొందిన దెబ్బలచేత
నిందలు పెట్టితినయ్యో - సందేహమేలనయ్యా ॥అ॥

7. శిక్షకు పాత్రుడనయ్యా - రక్షణ తెచ్చితివయ్య
అక్షయ భాగ్యము నియ్యా - మోక్షంబు జూపితివయ్యా ॥అ॥

## 27. యేసయ్యా .... అద్వితీయ సత్యదేవుడా

యేసయ్యా .... అద్వితీయ సత్యదేవుడా నిత్యమూ నిన్నే కొలుతురా
అదృశ్యదేవుని సంపూర్ణ స్వరూపమా నిత్యమూ నిన్నే కొలుతురా

1. సర్వసృష్టికి నీవు ఆది సంభూతుడవు - సర్వము నీవలన కలిగినా యేసయ్యా
ఆది సంభూతుడా - ఆశ్చర్యకరుడా ॥అదృశ్యం॥

2. భూతలమందున్నవి గోచరమగుచున్నవి - ఆకాశమందున్నవి అదృశ్యమైనవి
నీ మహిమ చాటెనే - నిన్ను ఘనపరచెనె ॥అదృశ్యం॥

3. సింహాసనములైన - అధికారములైన - ప్రభుత్వములైన - పాలకులైన
నీ వలన కలిగెనే నిన్ను కొనియాడునె ॥అదృశ్యం॥

4. పరిశుద్ధులుగా నిర్దోషులుగా - నిరపరాధులుగా నిలువబెట్టుటకు
బలియైనావా - వెలియైనావా (2) ॥అదృశ్యం॥

## 28. ఆత్మ దీపమును వెలిగించు

ఆత్మ దీపమును వెలిగించు యేసుప్రభో

1. మార్గంబంతయు చీకటిమయము - స్వర్గనగరికి మార్గంబెటులో
సదయా నీవేనను పట్టుకొని సరిగా - నడుపుము ప్రేమ పదమున ॥ఆత్మ॥

2. వసియించుము నా హృదయమునందు - వసియించుము నా నయనములందు
అన్నియు నిర్వహించు చున్నావు నన్నును నిర్వహించుము ప్రభువా ॥ఆత్మ॥

3. కలుషాత్ములకై ప్రాణము పెట్టి - కష్టములంతరింపగ జేసి
కల్వరి సిలువలో కార్చిన రక్తము - కాలువయందున కడుగుము నన్ను ॥ఆత్మ॥

## 29. ఆత్మనియమము ద్వారా

ఆత్మనియమము ద్వారా సాగిపోవుదుము
విశ్వాసమునకు కర్తయు - దానిని కొనసాగించెడి యేసుని చూచుచూ
ఓపికతో మనము - సాగిపోవుదము ॥ఆ॥

1. భక్తహీనులకు నీతిని జాటుచు జలప్రళయమున యోడలో జేరిన -
నోవహువలె మనము ... సాగిపోవుదుము ॥ఆ॥

2. సిద్ధపరచిన - పురమును జేరి - వాగ్దానములను నమ్మి నడచిన -
అబ్రహాము వలె.... సాగిపోవుదము ॥ఆ॥

3. ఘోరమైన యా - జారత్వమునకు దూరముగాను - పారిపోయిన
యోసేపును బోలి.... సాగిపోవుదుము ॥ఆ॥

4. దేవుని ప్రజలతో శ్రమయే మేలని ఐగుప్తు పాపపు - భోగము విడిచిన
మోషే వలె మనము... సాగిపోవుదుము

5. శరీరమునకు చీకు కల్గినను - నిరీక్షణతో నిలచి సహించిన
యోబువలె - మనము... సాగిపోవుదుము ॥ఆ॥

6. పరిశుద్ధాత్మతో - నిండినవాడై ధైర్యముగా వాక్యమును బోధించిన -
పేతురు వలె మనము... సాగిపోవుదుము ॥ఆ॥

7. పోరు సహించి సువార్త పక్షమున పరుగు ముగించి ప్రాణార్పణమైన
భక్త పౌలు వలె మనము ... సాగిపోవుదుము ॥ఆ॥

8. తేటగ దైవసంకల్పము దెల్పుచు రాళ్ళను రువ్వగ ప్రాణము విడిచిన-
స్తెఫను వలె మనము.... సాగిపోవుదుము ॥ఆ॥

## 30. ఆరాధన ఆరాధన ఆత్మతో ఆరాధన

ఆరాధన ఆరాధన ఆత్మతో ఆరాధన - ఆరాధన ఆరాధన కృతజ్ఞత స్తుతిప్రార్థన
నీకే నా దేవా - తండ్రి అందుకోవా

1. అన్నిటికీ ఆధారమైన వాడా నీకే ఆరాధన
ఎన్నటికీ మారని మంచివాడా కృతజ్ఞత స్తుతి ప్రార్థన

2. నోటను కపటము లేనివాడా నీకే ఆరాధన
మాటలతో మహిమలు చేయువాడా కృతజ్ఞత స్తుతిప్రార్థన

3. అంతయు వ్యాపించి యున్నవాడా నీకే ఆరాధన
చింతలు తీర్చేటి గొప్పవాడా కృతజ్ఞత స్తుతి ప్రార్థన

## 31. ఆరాధ్యదైవమా - నా సర్వమా

ఆరాధ్యదైవమా - నా సర్వమా - ఆ మహిమ వీడినా నా దరికి చేరినా
ఇదే వందనం ఇదే వందనం (2)

1. తగని వాడనైన నా అతిథివైతివి - కలువరిలో నీ ప్రేమ కరుగ పోసితివి
నా విమోచకా - నా సహాయకా నా హృదయ సీమనేలే ఏసునాయకా ॥ఇదే॥

2. దిక్కులేని నన్ను హక్కుదారునిగ చేసితివి - మక్కువతో నా దోష శిక్ష బాపితివి
నా ప్రాణనాథుడా నా ప్రేమ పాత్రుడా నీ దివ్య సేవచేయ - ధన్యమాయనే ॥ఇదే॥

## 32. ఆశ్చర్యమైన ప్రేమ

ఆశ్చర్యమైన ప్రేమ - కల్వరిలోని ప్రేమ
మరణము కంటె బలమైన ప్రేమది నన్ను జయించె నీ ప్రేమ

1. పరమును వీడిన ప్రేమ - ధరలో పాపిని వెదకిన ప్రేమ
నన్ను కరుణించి - ఆదరించి - సేదదీర్చి - నిత్యజీవమిచ్చె ॥ఆ॥

2. పావనయేసుని ప్రేమ - సిలువలో - పాపిని మోసిన ప్రేమ
నాకై మరణించి జీవమిచ్చి - జయమిచ్చి - తన మహిమ నిచ్చె ॥ఆ॥

3. శ్రమలు సహించిన ప్రేమ - నాకై శాపము నోర్చిన ప్రేమ
విడనాడని ప్రేమది - ఎన్నడూ ఎడబాయదు

4. నా స్థితి చూచిన ప్రేమ - నాపై జాలిని చూపిన ప్రేమ
నాకై పరుగెత్తి కౌగిలించి - ముద్దాడి కన్నీటిని - తుడిచే ॥ఆ॥

## 33. ఇంతకాలం నీదు

ఇంతకాలం నీదు - కృపలో కాచినదేవా - ఇకనుకూడ నాకు తోడు నీడ నీవే గదా

1. ఎన్ని ఏళ్ళు గడచినా - ఎన్నితరాలు మారిన
మారని వీడనీ ప్రేమే నీదయ్య - మార్చిన నా జీవితం నీకే యేసయ్యా ॥ఇంత॥

2. దూరమైరి ఆప్తులు విడచిపోయిరి నా హితులు
వేదన శోధన తీర్చిన యేసయ్య - తల్లిలా తండ్రిలా కాచిన యేసయ్య ॥ఇంత॥

3. నీవు చేసిన మేలులు - తలంచుకొందును అనుదినం
నా స్తుతి స్తోత్రము నీకే యేసయ్య - వేరుగా ఏమియు చెల్లించలేనయ్య ॥ఇంత॥

## 34. ఇదిగో కలువరి సిలువప్రేమ

ఇదిగో కలువరి సిలువప్రేమ - మరపురాని మధురప్రేమ
యేసు ప్రేమ నా యేసుప్రేమ - యేసుప్రేమ శ్రీ యేసుప్రేమ ॥ఇదిగో॥

1. యేసుని సిలువకు పంపిన ప్రేమ - దోషిని కరుణతో పిలిచిన ప్రేమ
మరువజాలని ప్రేమ నన్ను - మరువని ప్రేమ ॥ఇదిగో॥

2. మహిమైశ్వర్యము బాసిన ప్రేమ - నా దోషములను మోసిన ప్రేమ
విడువజాలని ప్రేమ నన్ను విడువని ప్రేమ ॥ఇదిగో॥

3. చెడిన నన్ను కడిగిన ప్రేమ - పడిన నన్ను లేపిన ప్రేమ
మరువలేని ప్రేమ మారనీ యేసు ప్రేమ ॥ఇదిగో॥

## 35. ఇదిగో దేవా నా జీవితం

ఇదిగో దేవా నా జీవితం ఆపాదమస్తకం నీ కంకితం ॥2॥
శరణం - నీ శరణం - శరణం - నీ చరణం

1. పలుమార్లు వైదొలగినాను పరలోక దర్శనము నుండి
విలువైన నీ దివ్య పిలుపునే తగినట్లు జీవించనైతి ॥2॥

అయినా నీ ప్రేమతో నన్ను నీ దరి చేర్చినావు
అందుకే గైకొనుమో దేవా ఈ నా శేష జీవితం

2. నీ పాదముల చెంత చేరి నీ చిత్తంబునే నెరుగ నేర్పు ॥2॥
నీ హృదయ భారంబు నొసగి ప్రార్థించి పని చేయనిమ్ము
ఆగిపోక సాగిపోవు ప్రియసుతునిగ పనిచేయనిమ్ము
ప్రతిచోట నీ సాక్షిగా ప్రభువా నన్నుండనిమ్ము (2)

3. విస్తార పంట పొలమునుండి కష్టించి పనిచేయ నేర్పు (2)
కన్నీటితో విత్తు మనసు కలకాలం మరినాకు నొసగు
క్షేమ క్షామకాలమైన నిన్ను ఘనపరచు బ్రతుకు నిమ్మయా
నశియించు ఆత్మలను నీ దరిచేర్చ కృపనిమ్మయా ॥ఇదిగో॥

## 36. ఇదిగో మీ రాజు

ఇదిగో మీ రాజు - ఏతెంచుచున్నాడు మీతలలెత్తుడి
సమీపమాయె మీ విడుదల - ధైర్యము నొందుడి

1. యుద్ధములు కలహములు వైరములు - నిందలు హింసలు అవమానముల్
అంతమునకు - సూచన లివియె మేల్కొనియుండుము ॥ఇ॥

2. అక్రమము అవినీతి ప్రబలుచు - అందరి ప్రేమలు చల్లారును
అంతము వరకు కాపాడు కొమ్ము మొదటి ప్రేమను ॥ఇ॥

3. చిగురించుచున్నది అంజూరము - ఏతెంచి యున్నది వసంతము
ఉరి వచ్చునట్లు అందరిపైకి అంతము వచ్చును. ॥ఇ॥

## 37. ఈ నీ దినమందైన

ఈ నీ దినమందైన సమాధాన సంబంధమైన
సంగతులను తెలిసికొనిన నీకెంతో మేలు సుమా
ఈ నీ దినమందైన యేసును నీవంగీకరించిన
యేసుకు నీ హృదయమిచ్చిన నీకెంతో మేలు సుమా

1. చెడిపోయిన హృదయముతో చెరిగిన మార్గంబులో
పడిపోయిన స్థితియందు నీవున్నావు ఎరుగవా? (2)
ఇదే నీకు అనుకూల సమయం కడసారి తరుణ మిదేమో
కాదనకు నీ హృదయం తెరువు యేసు కొరకు ॥ఈ॥

2. లోకమును ప్రేమించి - యేసును ద్వేషింతువా
లోకమును దాని ఆశలు - గతియించును ఎరుగవా (2)
ఇదేనీకు అనుకూల సమయం - ఇదే నీ రక్షణ దినము
కాదనకు ఈ క్షణమే - ప్రభుయేసుని స్వీకరించు (2) ॥ఈ॥

3. క్షణభంగురం నీ జీవితం - గతియించును త్వరితము
రేపేమి సంభవించునో - నీ వెరుగవు ఇది నిజం (2)

ఇదే నీకు అనుకూల సమయం - కడసారి తరుణ మిదేమో
జాగేలా రావేలా ప్రభుయేసు సన్నిధికి ॥ఈ॥

4. నిను యేసు ఎంతగనో - ప్రేమించుచున్నాడు
నీ కొరకు ఆ సిలువలో - బలియాయె చూడుము (2)
ప్రభుయేసు కార్చిన రక్తం - ప్రతి పాపమును కడుగున్
కాదనకు కనులెత్తి చూడుము సిలువవైపు ॥ఈ॥

## 38. ఈలాటిదా యేసు ప్రేమ

ఈలాటిదా యేసు ప్రేమ నన్ను తూలనాడక తనదు జాలి జూపినదా ॥ఈ॥

1. ఎనలేని పాపకూపమున - నేను తనని మినుకుచునునే దరిగాన కుండన్
కనికరము బెంచి నాయందు - వేగ గొనిపోవ నామేలు కొరకిందు వచ్చె ॥ఈ॥

2. పెనుగొన్న దు:ఖాబ్ధిలోన నేను మునిగి కుములుచునేదు పునగుందునపుడు నను
నీచుడని త్రోయలేక తనదు నెనరు నా కగుపరచి నీతి జూపించె ।ఈ॥

3. పనికి మాలినవాడనైన - నేను కనపరచు నాదోష కపట వర్తనము
మనసునుంచక తాపపడక - యి ంతఘనమైన రక్షణమును నాకు జూపె ॥ఈ॥

4. నెమ్మి రవ్వంతైన లేక - చింత క్రమ్మి పొగలుచునుండగా - నన్ను జూచి
సమ్మతిని నను బ్రోవదలచి కరముజాచినా - చేయిబట్టి చక్కగా బిలిచె ॥ఈ॥

5. శోధనలు నను జుట్టినపుడు - నీతిబోధ నామనసులో బుట్టించి పెంచి
బాధలెల్లను బాపిమాపి యిట్టి యాదరణ జూపెనా యహహా యేముందు ॥ఈ॥

## 39. ఎంతో మహనీయము...

ఎంతో మహనీయము నీ ప్రేమ నా యేసయ్యా ... ఆ ...
ఆహా ఆనందమే నా జీవితము నీతో... ఆ.... ఆ.... ఆ.... ఆ....
ఆ.... ఆహా ఆనందమే నా జీవితము నీతో - జీవితము నీతో ... ఆ ...

1. నీ ప్రేమ పలుకులు దయారసములు ఆహా... ఆ... ఆ... ఆ... ఆ....
నా హృదయమంతా నిండెను ఆనందముతో పొంగెను ॥ఆహా॥

2. నీ చల్లని చూపులు కరిగించెను నా బ్రతుకును - ఆహా... ఆ... ఆ... ఆ... ఆ....
నా మనస్సును మార్చెను నాతనువే పులకించెను ॥ఆహా॥

3. నీతో సహవాసము నాకిచ్చెను నీ రూపము ఆహా... ఆ... ఆ... ఆ... ఆ....
అది నా జీవిత గమ్యము ఇక అంతా సంతోషము ॥ఆహా॥

## 40. ఎందుకో నన్నింతగానీవు

ఎందుకో నన్నింతగా నీవు - ప్రేమించితివో దేవా
అందుకో నా దీనస్తుతి పాత్ర - హల్లెలూయ! యేసయ్య

1. నా పాపము బాప నరరూపివైనావు నాశాపము బాపనలిగి వ్రేలాడితివి
నాకు చాలిన దేవుడవు నీవే నా స్థానములో నీవే ॥ఎందుకో॥

2. నీరూపము నాలో నిర్మించియున్నావు నీ పోలికలోనే నివసింపజేసితివి
నీవు నన్ను ఎన్నుకుంటివి నీ కొరకే నీ కృపలో ॥ఎందుకో॥

3. నా శ్రమలు సహించి నా ఆశ్రయమైనావు నా వ్యధలు భరించి నన్నాదుకొన్నావు
నన్ను నీలో చేర్చుకున్నావు నన్ను దాచియున్నావు ॥ఎందుకో॥

4. నీ వాక్యము నాలో నా సర్వము నీలో
నీ నామము నాలో నా సంతోషము నీలో
నీవు నేను ఏకమగువరకు నన్నువిడువనంటివి ॥ఎందుకో॥

5. నా మనవులు ముందే నీ మనసులో నెరవేరే
నా మనుగడ ముందే నీ గ్రంథములో నుండె
ఎంతఅద్భుత ప్రేమ సంకల్పం నేనేమి చెల్లింతు ॥ఎందుకో॥

## 41. ఎగిరే పక్షిరాజై

ఎగిరే పక్షిరాజై సియోనుకు ఎగిరిపో వీచే గాలివోలె శుద్ధాత్మతో సాగిపో (2)
సంఘమా వధువు సంగమా మందల జాడలను వెంబడించుమా (2)

1. ఆకాశమధ్యమున గొఱ్ఱెపిల్ల వివాహవిందు ఎత్తబడిన వధువుకు వరుడేసు ఇచ్చును (2)
ప్రశస్తమైన పెండ్లి వస్త్రము నీవు ధరించుమా
సంఘమా నీవే సిద్ధపడుమా వరుడేసు నెదుర్కొనగా సిద్ధపడుమా ॥ఎగిరే॥

2. పక్షిరాజు పొందెడి నూతన యవ్వనము ప్రభువెన యేసు నీకు దయచేయును (2)
విశ్వాసపు రెక్కలతో పైపైకి ఎగురుమా
సంఘమా నీవే సిద్ధపడుమా వరుడేసు నెదుర్కొనగ సిద్ధపడుమా ॥ఎగిరే॥

## 42. ఎల్లవేళలందు – కష్టకాలమందు

ఎల్లవేళలందు – కష్టకాలమందు – వల్లభుండా యేసు స్తుతింతున్
ఎల్లను నీవే నాకెల్లడల – వల్ల పడదే వివరింప

1. విమోచకుడా విమోచనా నీవే – రక్షకుడవు – నా రక్షణ నీవే
2. సృష్టికర్తవు – సహాయము నీవే – ఇష్టుడవు నీవు – నా ప్రాణము నీవే
3. జ్ఞానము నీవే – నా పానము నీవే – దానము నీవే – నాగానము నీవే
4. జ్యోతియు నీవే – నా నీతియు నీవే – ఆదియు నీవే – నా అంతము నీవే
5. నిత్యుడ నీవే నా సత్యుండనీవే – నా స్తోత్రము నీవే – నా నేత్రము నీవే
6. జీవము నీవే – నా దేవుడ నీవే – పావనమీవే – నా కావలి నీవే
7. కాంతియు నీవే – నా శాంతియు నీవే – సంతము నీవే – నా కంతయు నీవే

## 43. ఏ పాపమెరుగని

ఏ పాపమెరుగని – యోపావనమూర్తి పాపవిమోచకుండా
నాపాలిదైవమా – నా పాపముల కొరకీపాట్లు నొందినావా ॥ఏపాప॥

1. ముళ్ళతో కిరీట మల్లి నీ శిరముపై జల్లాటమున మొత్తిరా
ముళ్ళపోట్లకు శిరము తల్లడిల్లగ సొమ్మసిల్లి పోతివి రక్షకా ॥ఏపాప॥

2. కలువరి గిరిదనుక సిలువమోయలేక కలువరము నొందినావా
సిలువనీతో మోయతులువలు వేరొకని దోడుగా నిచ్చినారా ॥ఏపాప॥

3. ఆకాల కర్ములు భీకరంబుగ నిన్ను - ఆ కొయ్యపై నుంచిరా
నీకాలు సేతులు - ఆ కొయ్యకే సూది - మేకులతో గ్రుచ్చినారా ॥ఏపాప॥

4. పలు విధంబుల శ్రమలు చెలరేగి తండ్రికి నెలుగెత్తి మొరలిడితివా
సిలువపై పలుమారు కలుగు చుండెడి బాధవలన దాహంబాయెనా ॥ఏపాప॥

5. బల్లిదుండగు బంటు బల్లెమును నీ ప్రక్క జిల్లిబడబొడిచినాడా
యుల్లోలములవలె నల్లనీరు బుకంగ జల్లారెగద కోపము ॥ఏపాప॥

6. చెడుగు యూదులు బెట్టు పడరాని పాట్లకు సుడివడి నడిచినావా
కడకు కల్వరిగిరి కడకేగి సిల్వను గ్రక్కునాదించినావా ॥ఏపాప॥

7. కటకటా పాపసంకటము బాపుట కింత - పటుబాధ నొందినావా
యెటువంటిదీ ప్రేమ యెటువంటిదీ శాంతమెటుల వర్ణింతుస్వామి ॥ఏపాప॥

## 44. ఏ సమయమందైన ఏ స్థలమందైన

ఏ సమయమందైన ఏ స్థలమందైన ఏ స్థితిలో నేనున్న స్తుతిపాడెదన్
ఆరాధన (2) నా ప్రియయేసు క్రీస్తుకే ఆరాధన
ఆరాధన (2) గొర్రెపిల్ల క్రీస్తుకే ఆరాధన

1. చెరసాలలో నేను బందీగ ఉన్నా సింహాలబోనులో పడవేసినా
యేసునామమె ఆధారముకాగ యేసురక్తమే నా విజయము
పగటి ఎండలో - రాత్రి వెన్నెలలో కునుకక కాపాడు - యేసుదేవునికే ॥ఆరాధన॥

2. తనచేతులతో నన్ను నిర్మించెగా నా సృష్టికర్తను కొనియాడెదన్
యెహొవారాఫా - నను స్వస్థపరచెను యెహొవాషమ్మా - నాకు తోడుగా
యెహొవానిస్సి నా ధ్వజముగా అల్ఫా ఒమేగా - ఆది దేవునికి ॥ఆరాధన॥

## 45. ఓ నేస్తమా యోచించుమా

ఓ నేస్తమా యోచించుమా - సూర్యుని క్రింద అంతా శూన్యమే
వ్యర్థమే అంతా వ్యర్థమే - సమస్తము వ్యర్థమే వ్యర్థమే (2)

1. విద్య జ్ఞానాభ్యాసము సోకమే - అందము ఐశ్వర్యము ఆయాసమే (2)
కండ అండ బలమున్నా వ్యర్థమే - ఎన్ని ఉన్న నీ బ్రతుకు దు:ఖమే
యేసులేని నీబ్రతుకు శూన్యమే - యేసులేని నీ బ్రతుకు వ్యర&థమే

2. లోకములో మమతలన్ని శూన్యమే - లోక భోగములన్ని క్షణికమే (2)
నీ దేహం లయమగుట కాయమే - ప్రభుయేసే నీ జీవిత గమ్యము
సత్యవేదము చెప్పు నిత్య సత్యము - సత్య వేదము చెప్పు నిత్య సత్యము

## 46. ఓ పెండ్లీవరుడా ఓ పెండ్లీ వధువా

ఓ పెండ్లీవరుడా ఓ పెండ్లీ వధువా - సప్పీరా అననీయ వంటి
భార్య, భర్తలుగా ఎన్నడును ఉండరాదు
అకుల ప్రిస్కిల్లా - వంటి భార్య, భర్తలై బ్రతకాలి ప్రభువుకై ॥ఓ పెండ్లి॥

1. మనసులో మోసాన్ని - బుద్ధిలో అబద్ధాన్ని
దాచాడు అననీయ - ఆయన భార్యతో కలసి (2)
ధనానికి వారు - దాసులైనారు - పాపాన్ని చేసి నష్టమైనారు (2) ॥ఓ పెండ్లి॥

2. ఆదర్శప్రాయమైనది - ప్రిస్కిల్ల అకులజంట
ఆ భార్య భర్తతో కలసి ఆ భర్త భార్యతో కలసి - ఏక భావముతో ఏకాత్మతోను (2)
పరిచర్య చేసిన - విశ్వాస వీరులు (2) ॥ఓ పెండ్లి॥

## 47. ఓ సంఘమా - ఆలకించుమా

ఓ సంఘమా - ఆలకించుమా - ఏలియాను పంపు తానన్న మాట (2)
ఆత్మ ప్రవక్త ద్వారా మాటలాడుచున్నాడు - ఆయన మాటకు - చెవియొగ్గుమా (2)

1. రోషముగల యేసయ్యకు - నూతన ఆరాధనకు
తన ప్రజలను ఏలియాతో కేక వేసి పిలిచాడు (2)
పడిపోయిన బలిపీఠము తిరిగి లేవనెత్తిన ఆ... ఆ... ఆ...
చివరి కాల ఏలియాను పంపుతానన్నమాట ॥ఓ సంఘమా॥

2. లోకంలో సంఘాలన్నీ శాఖలుగా మారినాయి
శాఖలన్నీ ఏకమై యెజెబెలుగా మారినాయి (2)
యెజెబెలు ప్రవక్తలు తలలు నరికి వేసిన ఆ... ఆ... ఆ...
చివరికాల ఏలియాను పంపుతానన్నమాట

3. ఏడవ దూత పలుకు దినములలోన
ఏడుముద్రల మర్మము తెలియజేసినా - 2
వాక్యమర్మమంతయు నెరవేర్పు చేసినా ఆ... ఆ... ఆ...
చివరికాల ఏలియాను పంపుతానన్నమాట ॥ఓ సంఘమా॥

## 48. పౌలువలె పోరాడు

( ఓహోహో .... ఆత్మఖడ్గము చేత పట్టుకో
దుష్టుడైన సాతాను (సాతానుని చితుక) చితుక త్రొక్కను)

ప. పౌలు వలె పోరాడు మంచి పోరాటం
యేసు వలె జయించు శత్రు సాతాను బలం (2)
క్రైస్తవులారా ....సైనికులై రండి యవ్వనులారా .... సమయమిదె లెండి
నీతి ఆయుధాలు ధరించుకొని రండి ॥పౌలు॥

1. మీ విరోధి అపవాది గర్జించు సింహమై
ఎవనిని మ్రింగుదునాయని తిరుగులాడుచుండెను (2)

ఓహోహో ... వాక్యఖడ్గము చేత పట్టుకో (2)
అంధకార శక్తులను అంతమొందింపగను

2. మీ నడుముకు సత్యమునే దట్టి కట్టుకొనుడి
నీతియనె కవచమును ధరియించుకొనుడి (2)
ఓహోహో ... విశ్వాస డాలు చేతపట్టుకో (2)
అపవాది తంత్రాలు ఎదిరించుట కొరకు ॥పౌలు॥

3. వెనుకనున్న వన్నీ మరచి సాగు పౌలులా
ముందునున్న వాటికై వేగిరపడుచూ (2)
ఓహోహో ... గురి యొద్దకే పరుగెత్తుము (2)
బహుమానము పొందగ పరుగులో గెలుపొందగ ॥పౌలు॥

## 49. కంటి పాపను కాయురెప్పలా

కంటి పాపను కాయురెప్పలా – నను కాచెడి యేసయ్యా
చంటిపాపను సాకు అమ్మలా – దాచెడి మా అయ్యా
నీవేగా నీడగా తోడుగా – నీతోనే నేనును జీవింతు
నీకన్న మిన్నగా ఎవ్వరయ్యా – నాకు నీవే చాలయ్యా

1. మార్పులేని మత్సరపడని – ప్రేమ చూపించినావు (2)
దీర్ఘకాలం సహనము చూపే – ప్రేమ నేర్పించినావు (2)
ఇదీ ఎవరూ చూపించని ప్రేమ – ఇది లాభం ఆశించని ప్రేమ
ఇది ఎవరూ ఎడబాపని ప్రేమ
ఇది మరణం వరకు కరుణను చూపిన ప్రేమ ॥కంటిపాప॥

2. డంబములేని హద్దులెరుగని ప్రేమకురిపించినావు (2)
నిర్మలమైన నిస్వార్ధ ప్రేమను మాపై కనపరచినావు (2)
ఇది ఎవరూ చూపించని ప్రేమ – ఇది లాభం ఆశించని ప్రేమ
ఇది ఎవరూ ఎడబాపని ప్రేమ – ఇది మరణం వరకు కరుణను చూపిన ప్రేమ ॥కంటిపాప॥

## 50. కన్నతండ్రి కరుణామయా

కన్నతండ్రి కరుణామయా సన్నుతింతు స్తుతులతో
ఆ... హా... హ ఆనందమే నిన్ను సేవించుట భాగ్యమే
ఓ... హో.... హో ఆశ్చర్యమే నీపదసేవ మాధుర్యమే
హల్లెలూయ ఆనందమే (3)

1. పాపపు ధాస్యములో కుములుచు నేనుండగా (2)
దత్తపుత్రాత్మనిచ్చి ధన్యునిగా చేసితివి (2) ॥హల్లెలూయ॥

2. వేదన సమయములో అగ్ని పరీక్షలలో
ఆదరణాత్మనిచ్చి నన్నాదు కొంటివయ్యా (2) ॥హల్లెలూయ॥

3. ప్రతి సమయములోను – ప్రతి స్థలమందుననూ
విజయోత్సాహంతో ఊరేగించి నావయ్యా (2) ॥హల్లెలూయ॥

4. నా శత్రువు నాపై అతిశయపడవద్దు
నాకాలు జారిననూ నా ప్రభుకరము బలపరచునూ (2) ॥హల్లెలూయ॥

## 51. వస్తాడు – వస్తాడు

(కలకాలముంటాయా కష్టాలు – ఏదో ఒక నాడు విడిపించగ యేసు వస్తాడు)
వస్తాడు వస్తాడు – రాజ్యమేలగ యేసు రాజుగ వస్తాడు
తెస్తాడు తెస్తాడు – నిత్యానందం మోములపైకి తెస్తాడు (2)
ఆకలి దప్పికలు ఉండనె ఉండవు వ్యాధిబాధలు అసలె ఉండవు
జీవము నీయగ జీవాహారమై జీవాధిపతిగ
ప్రతీ వ్యాధిని నిర్మూలించగ పరమ వైద్యునిగ ॥వస్తాడు॥

1. పెండ్లికుమారుడై సంఘవధువుకై సిద్ధపరచబడిన పరిశుద్ధ జనావళికై (2)
తన రక్తము క్రయముగ చెల్లించి శుద్ధాత్మతో వారిని ముద్రించి
రక్షించిన ప్రజలను తీసుకుపోగ విడిపించిన నరులను తీసుకుపోగ ॥వస్తాడు॥ల

2. రవి కోటి తేజుడై రాజు రాజాధిరాజై – తూర్పుపుట్టిన మెరుపు పడమర కేగురీతి
నెమ్మదిగుందని లోకులు తలచి భయమెందుకులె అనుకొనగ
ఊహించని గడియలో వస్తాడేసు పరిశుద్ధుల కన్నీరును తుడిచివేయగ ॥వస్తాడు॥

## 52. కలువగిరి నుండి పిలిచిన

కలువగిరి నుండి పిలిచిన నా యేసు
సిలువ మరణమును గెలిచిన నా యేసు హల్లెలూయా – హల్లెలూయా ।2।

1. మధుర ప్రేమను చూపించి నాపై – మదిని నెమ్మది చేకూర్చినావు
మారని యేసురాజా – మరువను నిన్ను దేవా (2) ॥హ॥

2. బెదరి బ్రతుకున నేచెదరిపోగా – వెదకి దరిచేరి సమకూర్చినావు
వేదనలు బాపినావా – విడువను నిన్ను దేవా ॥హ॥

3. మర్త్యమైన ఇహలోకమందే – నిత్యరాజ్యము నాకొసగినావు
శక్తిగల నీ నామంబు నిరంతం – భక్తితోనే ప్రకటింతు దేవా ॥హ॥

## 53. కళ్ళల్లో కన్నీరెందుకు

కళ్ళల్లో కన్నీరెందుకు – గుండెల్లో దిగులెందుకు
ఇక నీవు కలత చెందకు – నెమ్మది లేకున్నదా గుండెల్లో గాయమైనదా
ఇక అవి ఉండబోవుగా – యేసే నీరక్షణ యేసే నీ నిరీక్షణా (2)

1. హోరుగాలులు వీచగా తుఫానులు చెలరేగగా
మాట మాత్రం సెలవియ్యగ నిమ్మళ మాయెనుగా
యేసే నీనావిక భయము చెందకునీవిక – యేసే నీ రక్షకా కలత చెందకు నీవిక

2. కరువు ఖడ్గము లొచ్చిన – నిందవేదన చుట్టిన
లోకమంతా ఏకమైన – భయము చెందకుమా
యేసే నీ రక్షకా దిగులు – యేసే విమోచక సంతసించుము నీవిక

## 54. కళ్యాణం కమనీయం

కళ్యాణం కమనీయం - ఈ సమయం అతి మధురం
దేవా రావయ్యా - నీ దీవెన లీవయ్యా

1. ఏదెను వనమున యెహూవా దేవా - మొదటి వివాహము చేసితివే
ఈ శుభ దినమున నవ దంపతులను - నీ దీవెనలతో నింపుమయా

2. కానా విందులో అక్కర నెరిగి - నీళ్ళను రసముగ మార్చితివే
కష్టములలో నీవే అండగ నుండి కొరతలు తీర్చి నడుపుమయా

3. బుద్ధియు జ్ఞానము సంపదలన్నియు - గుప్తమైయున్నవి నీ యందే
ఇహ పరసుఖములు మెండుగనొసగి - ఇల వర్ధిల్లగ జేయుమయా

## 55. కృపలను తలంచుచు

కృపలను తలంచుచు - ఆయుష్కాలమంత ప్రభుని కృతజ్ఞతతో స్తుతింతున్ ॥కృప॥

1. మిమ్మును ముట్టినవాడు నా కంటి పాపను
ముట్టునని సెలవిచ్చిన దేవుడు - కాచెను గతకాలం నన్ను ॥కృప॥

2. రూపించబడుచున్న - ఏ ఆయుధముండినను
నాకు విరోధమై వర్ధిల్లదుయని చెప్పిన మాట సత్యం ప్రభువు ॥కృప॥

3. కన్నీటి లోయలో - నే కృంగిన వేళలలో
నింగిన చీల్చి వర్షము పంపి నింపెను నా హృదయం - యేసు

4. సర్వోన్నతుడైన నా దేవునిలో చేరి
సతతము తన కృప వెల్లడి చేయ స్తుతులతో నింపెను - యిలలో ॥కృప॥

5. హల్లెలూయా ఆమెన్ - హా నాకెంతో ఆనందమే
సీయోను వాసం నాకెంతో ఆనందం - ఆనందమానందమే ఆమేన్ ॥కృప॥

## 56.నేనెంత మాత్రము

(కృప కలుగును గాక! కృప కలుగును గాక !)
నేనెంత మాత్రము నీ కృపకు పాత్రుడను కాను
అయినా నీవు చూపిన కృపకై నే ధన్యుడనైతిని యేసయ్యా (2)

1. పాపినై నీ ఉగ్రతకు నే పాత్రుడనై యుండగా ఆ... ఆ...
నీ కృపయే ధ్వజముగా నా పై నిలిచే యేసయ్యా ॥నేనెంత॥

2. ఏ అర్హతలేని వాడనై యుండగా ఆ.. ఆ....
నీ కృపయే ఆదరించి పిలిచే యేసయ్యా ॥నేనెంత॥

3. జిగట గల ఊబిలో పడియునేనుండగా ఆ... ఆ...
అత్యున్నతమైన నీ కృపయే లేవనెత్తెనే ॥నేనెంత॥

4. ప్రయోజనం లేని పాత్రనైయుండగా ఆ... ఆ...
ఆశ్చర్యమైన నీ కృపయే నన్ను సరిచేసెనే ॥నేనెంత॥

## 57. కొంతసేపు కనబడి అంతలోనే

కొంతసేపు కనబడి అంతలోనే మాయమయ్యే
ఆవిరివంటిదిరా ఈ జీవితం - లోకానకాదేదీ శాశ్వతం
యేసే నిజదేవుడు - నిత్యజీవమిస్తాడు మరణమైన జీవమైన నిన్ను విడువడు

1. ఎదురౌతారెందరో నీ పయనంలో నిలిచేది ఎందరో నీ అక్కరలో (2)
వచ్చేదెవరు నీతో మరణము వరకు (2) ఇచ్చేదెవరు ఆ పై నిత్యజీవము నీకు॥కొంత॥

2. చెమటోడ్చి సుఖము విడిచి కష్టములోర్చి ఆస్తులు సంపాదించిన శాంతి ఉన్నదా (2)
ఈ రాత్రే దేవుడు నీ ప్రాణమడిగితే సంపాదన ఎవరిదగునో యోచించితివా ॥కొంత॥

3. నీ శాపం తాను మోసి పాపం తీసి రక్షణ భాగ్యం నీకై సిద్ధము చేసి (2)
విశ్రాంతి నీయగా నిన్ను పిలువగా (2) నిర్లక్ష్యము చేసిన తప్పించుకొందువా॥కొంత॥

## 58. కొనియాడ తరమే నిన్ను

కొనియాడ దరమే నిన్ను - కోమల హృదయ - కొనియాడదరమే నిన్ను
తనరారు దినకరు బెనుతారలను మించు - ఘనతేజమున నొప్పు కాం మంతుడనవీవు

1. కెరూబులు సెరూపులు - మరి దూతగణములు - నురుతంబుగ గొలువ
నొప్పుశ్రేష్ఠుడ నీవు ॥కొని॥

2. సర్వలోకంబుల బర్వు దేవుడవయ్యు - నుర్వి స్త్రీ గర్భాన నుద్భ వించితి నీవు ॥కొని॥

3. విశ్వమంతయు నేలు - వీరాసనుడవయ్యు - పశ్వాళితో దొట్టి పండియుం టివి నీవు

4. దోసంబులను మడియు దాసాళి గరుణించి - యేసు పేరున జగతి కేగు దెంచితి నీవు

5. నరుల యందున గరుణ - ధర సమాధానంబు - చిరకాలమును మహిమ
పరగ జేయుదు వీవు ॥కొని॥

6. ఓ యేసు పాన్పుగ - నాయాత్మ జేకొని - శ్రేయముగ బవళించు శ్రీకర వరసుత

## 59. కోయబడిన గాయము

కోయబడిన గాయము - కొట్టబడిన కాయము
రక్తము - రక్తము రక్తధారల ప్రవాహము ఏకైక హస్తము -
పొడవబడిన హస్తము మాన్పును - మాన్పును - మాన్పగల్గు పాపి గాయము

1. వేదనలు గుండెల్లో బాధింపగా - రోదనతో కన్నీరు ప్రవహింపగా
ఒక హృదయమే - యేసు హృదయము గ్రహింపగల్గు పాపి భారము ॥కో॥

2. పశ్చాత్తాప్తులు విలపింపగా - పాపపుదాగులు పోగొట్టగా
ప్రవాహమే - రక్త ప్రవాహమే - అది మాత్రమే శుద్ధి చేయును ॥కో॥

3. యేసుని రక్తమే శుద్ధి చేయు రక్తమే విమోచన చేయును
మన భారము భరియించును మనకు సంతోషమీయగను ॥కో॥

4. పైకెత్తు ప్రభువా రుధిరహస్తము విడదీయదాయె శుద్ధీకరణబంధం
పాపమునుండి మాకేదాశ్రయం గాయంపు ప్రక్కే గదా శరణ్యం ॥కో॥

## 60. కోరుదును నేను నా యేసు

కోరుదును నేను నా యేసు పాదములు
నా యేసు పాద విశేష్యము వర్ణనాతీతం ॥కోరుదును॥

1. స్వర్గవార్తను చాటుటకు నా ప్రభుని పాదములు
పరుగులెత్తెను భువియందంతట – పరము జేర్చుటకు ॥కోరుదును॥

2. గ్రుడ్డి చెవిటి మూగవారిని స్వస్థపరచుటకు
వారిలోపము దీర్చుటకును – పరుగులెత్తిన పాదములు ॥కోరుదును॥

3. కుష్టులను శుద్ధులుగ జేయన్ సంచరించినవి
మృతులను సజీవులనుగ – లేపవెళ్ళిన పాదములు ॥కోరు॥

4. నేలపైన నడచిన రీతిగ సంద్రముపై నడచెన్
శిష్యబృందము నేర్పరచను – దరికి వెళ్ళిన పాదములు ॥కోరు॥

5. పర్వతారణ్యములలో ప్రార్థనలు సలుపన్
పరమ ఉపదేశములు చేయన్ – వెళ్ళిన రమ్యపాదములు ॥కోరు॥

6. సిలువ మోయుచు కలువరి గిరికి వెళ్ళిన పాదములు
సాతానుని తల చితుక ద్రొక్కిన – సిలువ వేసిన పాదములు ॥కోరు॥

## 61. గగనము చీల్చుకొని-

గగనము చీల్చుకొని– యేసుఘనులను తీసుకొని వేలాది దూతలతో –
భువికి వేగమె రానుండే యేసు, వేగమె రానుండే

1. పరలోక పెద్దలతో – పరివారముతో కదలి
ధరసంఘ, వధువునకై, తరలెను వరుడదిగో... ॥గగన॥

2. మొదటిగను గొఱ్ఱెగను – ముదమారగ వచ్చెను
కొదమా సింహపురీతి – కదలెను గర్జనతో ॥గగన॥

3. కనిపెట్టు భక్తాళీ – కనురెప్పలో మారెదరు
ప్రథమమున లేచెదరు – పరిశుద్ధులు మృతులు ॥గగన॥

4. ఆకాశమధ్యమున ప్రకాశమానుండై
లోకాన రారాజై – శోకము తొలగించు...

## 62. గాఢాంధకారములో

గాఢాంధకారములో – నే నడచిన వేళలలో
కంటిపాప వలె నన్ను – కునుకక కాపాడును
ప్రభువైన యేసునకు – జీవితమంత పాడుదున్

అ. జడియను బెదరను – నా యేసు నాతో నుండగా (2)

1. మరణాపు లోయలలో – నేనడచిన వేళలలో
నీ దుడ్డు కఱ్ఱయు నీ దండము ఆదరించును
నా గిన్నె పొర్లుచున్నది – శుద్ధాత్మతో నింపెను ॥జ॥

2. అలలతో కొట్టబడిన - నావలో నేనుండగా
ప్రభుయేసు కృప నన్ను - విడువక కాపాడును
అభయమిచ్చి నన్ను - అద్దరికి చేర్చును ॥జ॥

3. పర్వతములు తొలగినను - మెట్టలు తత్తరిల్లినను
నీ కృప నన్ను విడువదు - నీ నిబంధన తొలగదు
నీ నిత్య సమాధానములే - నన్ను నడువజేయును ॥జ॥

## 63. చాటించుడి మనుష్యజాతి

1. చాటించుడి మనుష్యజాతి కేసు నామము దాటించుడి యవశ్యమేసు ప్రేమసారము
జనాదులు విశేష రక్షణ సునాదము వినుపర్యంతము చాటుదము చాటుదము
శ్రీ యేసు నామము

2. కన్నీళ్ళతో విత్తెడువార లానందంబుతో
నెన్నడు గోయుదురనెడి వాగ్దాత్తంబుతో
మన్ననగోరు
భక్తులార నిండు మైత్రితో మానవ ప్రేమతో చాటుదము
చాటుదము చక్కని మార్గము

3. సమీపమందు నుండు నేమో చావుకాలము
సదా నశించుపోవువారికీ సూభాగ్యము విధంబు జూపగోరి
యాశతోడ నిత్యము విన్పించు చుందుము
చాటుదము చాటుదము చాటుదము చాటుదము
చాటుదము చాటుదము సత్యసువార్తను

## 64. చీకటి కాలము వచ్చుచుండె

చీకటి కాలము వచ్చుచుండె కృపకాలమును పయోగించు

అ. తలుపులు తెరచియుండగనే విరిగిన మనసుతో సాగెదవా
కాలమపాయముగా నుండె సమయము సద్వినియోగించు

1. బీడు భూములదికముగా చూచిన నీవు సాగిరా
యేసుని వారికి చూపించు ప్రేమ సువార్తనుచాటించు ॥త॥

2. ఎన్నో రాజ్యములీనాడు దేవుని పనికి మూయబడెన్
తెరచిన తలుపులు ఎదురుండన్ ప్రవేశింతురు జ్ఞానులు ॥త॥

3. విశ్వాసుల సహవాసమున ప్రేమఐక్యత గలదు
అని చెప్పెడి దినములు మన మధ్యకు రావలెను ॥త॥

4. మాదు హృదయముల నింపు నీదు ప్రేమతో మా ప్రభువా
హిందూదేశపు వీధులలో నాథా నిన్నే చాటెదము ॥త॥

## 65. జీవనదిని నా హృదయములో

జీవనదిని నా హృదయములో ప్రవహింప చేయుమయా (2)

1. శరీర క్రియలన్నియు - నాలో నశియింప చేయుమయా
2. బలహీన సమయములో - నీ బలము ప్రసాదించుము
3. ఎండిన ఎముకలన్నియు - తిరిగి జీవింప చేయుమయా
4. ఆత్మీయ వరములతో - నన్ను అభిషేకం చేయుమయా
5. హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ఆమెన్

## 66. జీవితమంత నీ ప్రేమగానం

జీవితమంత నీ ప్రేమగానం - ప్రణుతింతుమో మేము దేవా
ప్రచురింతు మేము నీకీర్తిన్ - ఆనందగానంబుతో

1. సర్వ సమయములలో నీ స్తుతిగానం ఎల్లవేళలయందు నీ నామ ధ్యానం
మాకదియే మేలు ఈ జీవితమున స్తుతింతు నా రక్షకా ॥జీవిత॥
2. సృష్టినంతటిని నీ మాట చేత సృజియించితివిగా మా దేవ దేవ
నీ ఘనమగు మహిమ వర్ణింపతరమా స్తుతింతు - నా రక్షకా ॥జీవిత॥
3. కలుషాత్ములమైన మా కొరకు నీ విలువైన ప్రాణంబు నర్పించితివిగా
కలువరిగిరిపై చూపిన ప్రేమ స్తుతింతు నా రక్షకా ॥జీవిత॥

## 67. జీవిత యాత్రలో

జీవిత యాత్రలో నాదుగురి నీవెగా నీకు సాటి యెవ్వరు ఏసువా
నీవు నడిచావు కెరటాలపై నన్ను నడిపించుమో యేసువా

1. నన్ను నడిపించు చుక్కాని నీవే కదా - నన్ను కాపాడు దుర్గంబు నీవే కదా!
నీదు వాక్యంబు సత్యంబుగా నాకు నిరతంబు జీవంబెగా
నేను పయనించు మార్గంబెగా నన్ను నడిపించుమో యేసువా
2. నాకు నిరతంబు మదిలోన నీ ధ్యానమే - నేను స్వరమెత్తి వినిపింతు నా గానమే
నాకు నీవేగా సర్వస్వము నీదు నామంబె ఆధారము
నాకు సర్వేశ్వరుడ నీవేగా నిన్ను స్తుతియింతునో యేసువా
3. నాదు హృదయంబు నీ దివ్యసదనంబెగా - నీదు చిత్తంబునే చేయ ముదమాయెగా
నాదు హృదయాన లెక్కింతువా నీదు ఉపకారములు ఏసువా
వీటి కొరకేమి చెల్లింతును నాదు స్తుతులందుకో యేసువా

## 68. తన జనముల మధ్యలో

తన జనముల మధ్యలో దేవాదిదేవుడు వాసం చేయుచుండె

1. యేసు నివసించు స్థలమే తన జనులందరి మధ్యలో
ప్రభువే తన ప్రజలకు తోడైయుండి కన్నీరంతయు తుడిచెదరు ॥తన॥
2. దేవునాలయము ప్రభువే గొఱ్ఱెపిల్లయు వెలుగాయనే
జీవమిచ్చి జనులకు దాహం తీర్చు శుద్ధ జీవనదియు ఆయనే ॥తన॥

3. పూర్ణమహిమతో నిండిన - మహా పరిశుద్ధ నగరం లో
నిత్యం స్తుతించుచు దాని గుమ్మములో మా పాదముల్ నిల్పెదము ॥తన॥
4. సియోను నీ గుమ్మములు - జీవదేవుని కిష్టమాయెను
అతి పరిశుద్ధమైన బోధలతో నిన్ను పొగడి హెచ్చించెదము ॥తన॥
5. ముందు వెళ్ళిన ప్రభుయేసే - మూలరాయాయే సీయోనులో
ఆ ఉన్నత సియోను వాసముకై - వాంఛతో మనం సాగెదము ॥తన॥

## 69. తనువు నాదిదిగో గైకొనిమియో

తనువు నాదిదిగో గైకొనిమియో ప్రభువా నీ పనికి బ్రతి ష్టించుమీ
దినములు, క్షణములు దీసికొనియవి నీదు వినతిన్ బ్రవహింపజేయను శక్తి నీయుమీ

1. ఘనమైన నీ ప్రేమ కారణంబున నీకై పనిచేయ జేతులివిగో
యనయంబు నీ విషయమై సొగసుగా జురుకుదనముతో
పరిగెత్త వినయ పాదములివిగో ॥తనువు॥
2. స్వరమిదిగో కొనుమీ వరరాజ నిను గూర్చి నిరతము పాడనిమ్ము
మరియు పెదవులివిగో మహనీయమైన నీ పరిశుద్ధ వార్తతో బరిపూర్ణముగా నింపు
3. వెండిపసిడి లివిగో వీసమైనను నాకై యుండవలెనని కోరను
నిండైన నీ యిష్ట నియమంబు చొప్పున మెండుగ వాడబరి మితయౌ జ్ఞానంబిదిగో
4. నా యిష్టమిదిగో నీ యిష్టముగ జేయు నా యిష్టమిక గాదది
నా యిచ్చయున్నట్టి నా హృదయమిదిగో నీకే యియ్యది రాజకీయ సింహాసనమౌ

## 70. తనువును నమ్మి తండ్రిని మరచి

తనువును నమ్మి తండ్రిని మరచి - దినదినమును జీవించెదవా
కనికర హృదయుడు యేసుని నమ్మక - కాలము వ్యర్థపరచెదవా ॥త॥

1. అలనాడా ధనికుడు సుఖభోగములను ప్రేమించి మురియుచుండా
బలమగు దేవుడు ధనికుని అపుడే - యిలలో నుండి పిలిచె గదా ॥త॥
2. రాజ్యము కొరకై రంకెలు వేసి రాజులు పదవులు గోల్పోయి
రాజ్యపుకాంక్షలు చేతను మృతులై రాజగు యేసుని విడిచిరిగా ॥త॥
3. అందము కొరకై ఆభరణములు - అలంకరించు కొనుటేల
పొందుగా సత్క్రియలు వినయంబే - పూబోణుల కందంబె గదా ॥త॥
4. అప్పగించితివి నీ అవయవములు తప్పుడు క్రియలకు
పూర్వంబు అప్పగించుము నీతికొరకు నీవిపుడు ప్రభుని సన్నిధిలో ॥త॥
5. దేహము దేవుడిచ్చెను నీకు - దేవుని మహిమ కొరకేగా
దేహము నందు దేవుని ఆత్మ దివ్యముగా నివసించెనుగా ॥త॥
6. ఆత్మీయ తనువు ప్రాణము ప్రభుకై ప్రీతితో సమర్పించుకొని
అతి పరిశుద్ధత పొందుము నీవీక్షితిలో ధన్యుడవయ్యెదవు ॥త॥

## 71. తరతరాలలో యుగ యుగాలలో

తరతరాలలో యుగ యుగాలలో జగజగాలలో
దేవుడు దేవుడు యేసే దేవుడు ఆ...ఆ...ఆ...
హల్లెలూయా - హల్లెలూయా - హల్లెలూయా - హల్లెలూయా ॥తర॥

1. భూమిని పుట్టింపకమునుపు - లోకపు పునాది లేనపుడు ॥దేవుడు॥
2. పర్వతములు పుట్టక మునుపు - నరునకు రూపము లేనపుడు ॥దేవుడు॥
3. తండ్రి కుమార ఆత్మయు - ఒక్కడైయున్న రూపము ॥దేవుడు॥
4. సృష్టికి శిల్పకారుడు - జగతికి ఆది పురుషుడు ॥దేవుడు॥

## 72. తునాతునకలగుచున్నది ఈ ప్రపంచం

తునాతునకులగుచున్నది ఈ ప్రపంచం బ్రద్దలైపోవుచున్నది ప్రతిదేశం ॥2॥
ఎవరు దీన్ని బాగుచేయగలరు మతమా, ఇజమా, రాజకీయమా
శాస్త్రమా, సమాజమా, సాహిత్యమా ఎవరు ఎవరు ఎవరుబాగు చేయగలరు ॥2॥

1. ఎన్నో మతాలు ఉన్నా అవన్నియూ పగిలిన తొట్లె కదా!
ఎన్నో యిజాలు ఉన్నా అవన్నియు నీళ్ళు లేని బావులే కదా!
మతప్రపంచం పగిలిపోయింది మనిషి మానసము ముక్కలైపోయుంది (2) ॥ఎవరు॥
2. ప్రభుత్వాలు ఎన్ని మారినా అక్రమమే రాజ్యమేలు చున్నది
అంతా కంప్యూటర్ అయినా భ్రష్టత్వమే దాపురించింది (2)
రాజకీయ ప్రపంచం బ్రద్దలైపోయింది నేటి సమాజం పగిలిపోయింది (2) ॥ఎవరు॥
3. ఎంతో సాహిత్యము ఉన్నా అవన్నియు నీటి మీద వ్రాతలే
ఎన్నో గ్రంధాలు ఉన్నా, పరిశుద్ధ గ్రంథమే మిన్న (2)
ఆ జీవవాక్యమే ఆత్మను రక్షిస్తుంది (2) యేసుక్రీస్తు ఒక్కడే బాగుచేయువాడు
యేసుక్రీస్తు చెంతకు రమ్ము ఓ జనమా (తునాతునకలగుచున్నది) ॥ఎవరు॥

## 73. దినమెల్ల నే పాడినా

దినమెల్ల నే పాడినా కీర్తించినా నీ రుణము నే తీర్చగలనా
కొనియాడి పాడి నీ సాక్షిగానే యిలలో జీవించనా (2)

1. గాయపడిన సమయాన మంచి సమరయునిలా నాగాయాన్ని కడిగిన దేవా
ఆకలైన వేళలో ఆహారమిచ్చి - నన్ను పోషించినావు దేవా (2)
నిను విడువను ఎడబాయనవినా (2) నా యేసయ్యా ॥దిన॥
2. నా బలహీనతలందు నా సిలువను మోస్తూ నిన్ను పోలి నేను నడచెదన్
వెనుకున్నవి మరచి - ముందున్న వాటికై సహనముతో పరుగెత్తెదన్ (2)
ఉన్నత పిలుపునకు కలుగు బహుమానము (2) నేను పొందాలని ॥దిన॥

## 74. దేవ సంస్తుతి చేయవే మనసా

దేవ సంస్తుతి చేయవే మనసా శ్రీమంతుడగు యెహోవా సంస్తుతి చేయవే మనసా
దేవ సంస్తుతి చేయుమా నా - జీవమా యెహోవా దేవుని పావనా నామమును
స్తుతించుమా నా యంతరంగము - లో వసించునో సమస్తమా - ఆకారణముచే

1. జీవమా యెహోవా నీకు జేసిన మేళ్ళన్ మరువకు నీవు జేసిన పాతకంబులను
మన్నించి జబ్బు లేవియున్ లేకుండ జేయును - ఆకారణముచే ॥దేవ॥

2. చావు గోతి నుండి నిన్ను - లేవనెత్తి దయను గృపను - జీవ కిరీటముగ వేయును
నీ శిరస్సు మీద - జీవకిరీటముగ వేయును ఆకారణముచే ॥దేవ॥

3. యౌవనంబు పక్షిరాజు - యౌవనంబు వలెనె క్రొత్త యౌవనంబై వెలయునట్లుగ
మేలిచ్చి నీదు - భావమును సంతుష్టి పరచునుగా ఆ కారణముచే ॥దేవ॥

4. ప్రభువు నీతి పనులు చేయున్ - బాధితులకు న్యాయ మిచ్చున్ - విభుడు మార్గము
తెలిపె మోషేకు - దనకార్యములను విప్పె నిశ్రాయెలు - జనమునకు -
ఆకారణముచే ॥దేవ॥

5. అత్యధిక ప్రేమ స్వరూపియైన దీర్ఘశాంతపరుడు నిత్యము వ్యాజ్యంబు చేయడు
ఆకృపోన్నతుడు - నీ పయి నెపుడు కోపముంచడు - ఆకారణముచే ॥దేవ॥

6. కొడుకులపై తండ్రి జాలిపడు - విధముగా భక్తి పరుల యెడల జాలిపడును దేవుండు
తన భక్తిపరుల యెడల జాలిపడును దేవుండు ఆకారణముచే ॥దేవ॥

## 75. దేవర నీ దీవెనలు

దేవర నీ దీవెనలు - ధారాళముగను వీరలపై బాగుగ
వేగమే దిగనిమ్ము - పావన యేసుని ద్వారగను ॥దేవర॥

1. దంపతులు దండిగ నీ ధాత్రిలో వెలయుచు సంపదలన్
సొంపుగ నింపుగ పెంపగుచు సహింపున వీరు సుఖించుటకై ॥దేవర॥

2. ఈకవను నీ కరుణన్ ఆఖరు వరకును లోకములో శోకము లోకయె
యేకముగా బ్రాకటముగను జేకొనుము ॥దేవర॥

3. ఇప్పగిది నెప్పుడును - గొప్పగు ప్రేమతో నొప్పుచు దా -
మొప్పిన చొప్పున దప్పకను మెప్పుగ బ్రతుకగబంపు కృపన్ ॥దేవర॥

4. తాపములు పాపములు - మోపుగ వీరిపై రాకుండగా
గాపుగ బ్రాపుగ దాపు నుండి - యాపదలన్నియు బాపుచును ॥దేవర॥

5. సాధులుగన్ జేయుటకై - శోధనలచే నీవు శోధింపగా
గదలక వదలక ముదమున నీ పాదము దాపున బాదుకొనన్ ॥దేవర॥

6. మెండుగ భూమండలపు - గండములలో వీరుండగను
దండ్రిగ దండిగ నండ నుండి - వెండియు వానిని ఖండించవే ॥దేవర॥

7. ఇద్దర వీరిద్దరును - శుద్ధులై నిన్ను సేవించుటకై - శ్రద్ధతో
బుద్ధిగ సిద్ధపడన్ దిద్దుము నీ ప్రియ బిడ్డలు గాన్ ॥దేవర॥

8. వాసిగ నీ దాసులము - చేసిన యీ మొరల్ దీసికొని
మా సకలేశ్వర నీ సుతుడౌ యేసుని పేరిట బ్రోవు మామేన్ ॥దేవర॥

## 76. దేవదేవుని స్తుతించెదము

దేవదేవుని స్తుతించెదము దేవుని కృప పొందెదము
ఒకే మనస్సుతో ప్రభునామమున్ స్తుతులు చెల్లించి పొగడెదము

అ. హల్లెలూయ దేవునికే హల్లెలూయ ప్రభువునకే
హల్లెలూయ శుద్ధాత్మునికే - హల్లెలూయ రాజునకే

1. మాపాదముల్ జారకుండా మానడతలు స్థిరపరచు
కనుపాపవలె కాపాడుము కృపతో నిత్యము నడిపించుము

2. దేవ నీదు సముఖమందు నిత్యము ఉంచి నడిపించుము
సాతాన్ని నిత్యము జయించెదము దేవబలముతో నింపు నన్ను

3. బ్రతుకు దినములన్నిటిలో కృపాక్షేమముల్ వెంటవచ్చున్
దైవవాక్యమునకు లోబడెదం దైవరూపము పొందెదము

4. అనుదినము ప్రభుయేసు నాకు ఆశ్రయం దుర్గమైయుండును
కలిమిలేమి ఏ స్థితిలో నాదు ఆశ్రయం యేసయ్య

## 77. దేవా నీ దివ్య వాక్యము

దేవా నీ దివ్య వాక్యము ఈవిగ మాకు దొరికెను
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

1. పాపముతో నిండిన మమ్మున్ - దీపము వంటి వాక్యమే
కల్వరికి నడిపించి కలుషములను తొలగించి మా హృదయము వెలిగించెను

2. పాలవంటి వాక్యము - తేనెకంటె మధురము
వెండి బంగారముల వెల యెంతయైనను - తులతూగవు నీ వాక్యముతో ॥దేవా॥

3. నీ వాక్యము నీరై యుండెన్ - మా దాహము తీర్చుచుండెన్
ఆ నీరె మాకు పానము స్నానము నీ వాక్యము మాకీయుమా ॥దేవా॥

4. నిర్మల క్షీరము వంటిది నిత్యాహారము వంటిది
నీ పాలతో మము పెంచి నీ తోటలో మము ఉంచి నీ బలమును మా కీయుమా

5. సుత్తియై మెత్తన చేయున్ - విత్తనమై ఫలియించును
ఖడ్గమువలె దూయుచు కలుషములను కోయుచు నీ మహిమను మాకీయుమా॥దేవా॥

6. అద్దమువలె దిద్దును మమ్మున్ అగ్నియై కాల్చును చెత్తన్
నీ వాక్యము వివరించి మా లోటును సవరించి నీ రూపము మాకీయుమా ॥దేవా॥

7. వాక్యముతో నింపితివి సాక్షులుగా పంపితివి
నీ చేతిలో మముదాచి - నీ చూపులో మము కాచి నీ సన్నిధి మాకీయుమా ॥దేవా॥

## 78. దేవుడే నాకాశ్రయుంబు

దేవుడే నాకాశ్రయంబు - దివ్యమైన దుర్గము
మహా వినోదుడాపదల సహాయుడైనన్ బ్రోచును
అభయ మభయ - మభయమెప్పుడానంద - మానందమానంద మౌగ ॥దేవుడే॥

1. పర్వతములు కదిలిన నీ యుర్వి మారుపడినను
సర్వమున్ ఘోషించుచు నీ సంద్రముప్పొంగినన్ ॥అభయ॥

2. దేవుడెపుడు తోడుగాగ దేశము వర్ధిల్లునూ ఆ-తావునందు
ప్రజలు మిగుల - ధన్యులై - వసింతురు ॥అభయ॥

3. రాజ్యముల్ కంపించిన భూరాష్ట్రముల్ ఘోషించిన
పూజ్యుడౌ యెహోవ వైరి - బూని సంహరించును ॥అభయ॥

## 79. దేవుని ప్రియమగు జనాంగమా

దేవుని ప్రియమగు జనాంగమా - సువార్త సేవలో సాగుదుమా
జీవం మార్గం జ్యోతియగు - ప్రభుతో సహవాసము చేయుదమా

1. జననముతో వచ్చే పాపఫలం - జీవించి చచ్చిన భూప్రజలం
ఉచితముగా వచ్చు జీవజలం - రుచి చూచి తరింతము చిరకాలం ॥దే॥

2. సకల పాపముల పరిహారం - ఆకలిని తీర్చు జీవాహారం
మనసున శోభిల్లు మణిహారం - మన యేసు ఒసంగేటి దివ్యవరం ॥దే॥

3. వాక్య ఖడ్గమును చేబూని - విశ్వాసకవచమును తొడుగుకొని
సతతము పోరాడు యోధులుగా - సాతానుని ఓడించి నిలిచెదము ॥దే॥

4. పృథ్విని వాక్యము విత్తెదమా - ప్రభు తట్టు హృదయము ఎత్తెదమా
నిరంతరం కృషి చేసెదమా - నూరంతలుగా పంట కోసెదమా ॥దే॥

## 80. దేవుని ప్రేమ యిదిగో

దేవుని ప్రేమ యిదిగో - జనులారా - భావంబునను దెలియరే
కేవలము నమ్ముకొనిన - పరలోక - జీవంబు మనకబ్బును

1. సర్వలోకము మనలను - తన వాక్య - సత్యంబుతో జేసెను
సర్వోపకారుడుండే మన మీద - జాలిపరుడై యుండెను ॥దే॥

2. మానవుల రక్షింపను - దేవుండు తన కుమారుని బంపెను
మన శరీరము దాల్చెను - ఆ ప్రభువు - మన పాపముకు దూరుడే ॥దే॥

3. యేసుక్రీస్తను పేరున రక్షకుడు వెలసి నాడిల లోపల - దోసకారి
జనులతో - నెంతో సుభాషలను పల్కినాడు ॥దే॥

4. పాపభారంబు తోడ నే ప్రొద్దు - ప్రయాసముల పొందెడి - పాపులందరు
నమ్మిన విశ్రాంతి పరిపూర్ణమిత్తుననెను ॥దే॥

5. సతులైన పురుషులైనన్ - యాకర్త సర్వజనుల యెడలను
సత్ప్రేమగ నడిచెను - పరలోక సద్బోధలిక జేసెను

6. చావు నొందిన కొందరిన్ యేసుండు చక్కగా బ్రతికించెను
సకల వ్యాధుల రోగులు - ప్రభునంటి స్వస్థంబు తామొందిరి ॥దే॥

7. గాలి సంద్రపు పొంగులన్ - సద్దణపి నీళ్ళపై నడిచినాడే
మేలు గల యద్భుతములు ఈలాగు - వేలకొలదిగా చేసెను ॥దే॥

8. చేతుల కాళ్ళలోను - రారాజు - చేర మేకులు బొందెను
పాతకులు కొట్టినారే - పరిశుద్ధ నీతి - తామోర్వలేకన్ ॥దే॥

9. వడలు రక్తము గారగ దెబ్బలు - చెడుగులందరు గొట్టిరి
వడి ముళ్ళతలమీదను బెట్టిరి - ఓర్చెనో రక్షకుండు ॥దే॥

10. ఇన్ని బాధలు పెట్టుచు - దన చంపు చున్న పాపనరులను
మన్నించుమని తండ్రిని - యేసుండు - సన్నుతితో వేడెను ॥దే॥

11. రక్షకుడు శ్రమబొందగా - దేశంబు - తక్షణము చీకటయ్యెన్
రక్షకుడు మృతినొందగ - తెర చినిగి - రాతి కొండలు పగిలెను ॥దే॥

12. రాతి సమాధిలోను రక్షకుని - నీతిగల దేహంబును
పాతిపెట్టిరి భక్తులు నమ్మిన నాతులందరు జూడగా ॥దే॥

13. మూడవ దినమందున - యేసుండు - మృతి గెల్చి లేచినాడు
నాడు నమ్మిన మనుజులు చూచిరి నలువది దినములందున్ ॥దే॥

14. పదనొకొండు మారులు వారలకు ప్రత్యక్షుడాయెనేసు
పరలోకమున కేగెను తన వార్త బ్రకటించుమని పల్కెను ॥దే॥

15. నమ్మి బాప్తీస్మమొందు నరులకు రక్షణ మరి కల్గును
నమ్మనొల్లక పోయెడు నరులకు నరకంబు సిద్ధమనెను ॥దే॥

## 81. దేవుని యందు నిరీక్షణ యుంచి

దేవుని యందు నిరీక్షణ యుంచి ఆయనను స్తుతించు నా ప్రాణమా

అ. ఏ అపాయము రాకుండా నిన్ను దివారాత్రులు కాపాడువాడు
ప్రతిక్షణం - పక్షముండు రక్షకుడు

1. చీకటిని వెలుగుగా చేసి - ఆయనే నీముందు పోవువాడు
సత్యమగు - జీవమగు - మార్గము యేసే

2. నీకు సహాయము చేయువాడు - సదా ఆదుకొనువాడు ఆయనే
ఆధారము - ఆదరణ - ఆయనే

3. తల్లి తన బిడ్డను మరచినను - మరువడు నీ దేవుడు నిన్ను
తల్లికన్న - తండ్రికన్న - ఉత్తముడు

4. నీకు విరోధముగా రూపించిన - ఏవిధ ఆయుధమును వర్ధిల్లదు
శత్రువులు - మిత్రులుగా మారుదురు

5. పర్వతములు తొలగిపోయినను - తన కృప నిను ఎన్నడు వీడదు
కనికర - సంపన్నుడు నీ దేవుడు

6. స్తుతి మహిమలు నీకే ప్రభు - నిత్యము నిన్నే కొనియాడెద
హల్లెలూయ - హల్లెలూయ - హల్లెలూయ

## 82. నజరేయుడా నా యేసయ్యా

నజరేయుడా నా యేసయ్యా - ఎన్ని యుగాలకైనా
ఆరాధ్యదైవము నీవేనని - గళమెత్తి నీ కీర్తినే చాటెద

1. ఆకాశ గగనాలను - నీ జేనతో కొలిచితివి (2)
శూన్యములో ఈ భూమిని - వ్రేలాడదీసిన నా యేసయ్యా (2)
నీకే వందనం - నీకే వందనం (2) ॥నజ॥

2. అగాధ సంద్రాలకు - నీవే ఎల్లలు వేసితివి (2)
జలములలో బడి నే వెళ్ళినా - నన్నేమి చేయవు నా యేసయ్యా (2)
నీకే వందనం - నీకే వందనం (2)

3. సీయోను శిఖరాగ్రము - నీ సింహాసనమాయెనా (2)
సీయోనులో నిన్ను చూడాలని - ఆశతో వున్నాను నా యేసయ్యా(2)
నీకే వందనం - నీకే వందనం

## 83. నడిపించు నా నావ

నడిపించు నా నావ నడిసంద్రమున దేవా
నవ జీవన మార్గమున - నా జన్మ తరియింప ॥నడిపించు॥

1. నా జీవిత తీరమున - నాయపజయ భారమున
నలిగిన నా హృదయమును - నడిపించుము లోతునకు
నాయాత్మ విరబూయ - నా దీక్ష ఫలియింప
నా నావలో కాలిడుము - నా సేవ చేకొనుము ॥నడిపించు॥

2. రాత్రంతయు శ్రమపడిన - రాలేదు ప్రభు జయము
రహదారులు వెదకినను - రాదాయెను ప్రతిఫలము
రక్షించు నీ సిలువ రమణీయ లోతులలో
రతనాలను వెదకుటలో రాజిల్లు నా పడవ ॥నడిపించు॥

3. ఆత్మార్పణ చేయకయే - ఆశించితి నీ కలిమి
అహమును ప్రేమించుచునే - అరసితి ప్రభు నీ చెలిమి
ఆశనిరాశాయే ఆవేద నెదురాయె
ఆధ్యాత్మిక లేమిగని అల్లాడె నా వలలు ॥నడిపించు॥

4. ప్రభుమార్గము విడచితిని - ప్రార్థించుట మానితిని
ప్రభువాక్యము వదలితిని - పరమార్థము మరచితిని
ప్రపంచ నటనలలో ప్రావీణ్యమును బొంది
ఫలహీనుడనై యిపుడు పాటింతు నీ మాట ॥నడిపించు॥

5. లోతైన జలములలో లోతున వినబడు స్వరమా
లోబడుటను నేర్పించి - లోపంబులు సవరించి

లోనున్న యావులలో -లోతైన నా బ్రతుకు
లోపించని యర్పణగా - లోకేశ జేయుమయా ॥నడిపించు॥

6. ప్రభుయేసుని శిష్యుడనై ప్రభు ప్రేమలో పాదుకొని
ప్రకటింతును లోకములో - పరిశుద్ధుని ప్రేమకథ
పరమాత్మ ప్రోక్షణతో - పరిపూర్ణ సమర్పణతో
ప్రాణంబును ప్రభుకొరకు - ప్రానార్పణము జేతున్ ॥నడిపించు॥

## 84. నాకై నా యేసు కట్టెను

నాకై నా యేసు కట్టెను - సుందరము - బంగారిల్లు
మనకై మన యేసు కట్టెను సుందరము - బంగారిల్లు
కన్నీరు కలతలు లేవు యుగయుగముల పరమానందం (2)

1. సూర్యచంద్రు లుండరు - రాత్రింబగ లందుండవు
ప్రభు యేసే ప్రకాశించున్ ఆ వెలుగులో నేను నడిచెదను ॥నాకై॥

2. జీవ వృక్షమందుండు జీవమకుట మందుండు
ఆకలి లేదు దాహము లేదు తిని త్రాగుట అందుండదు ॥నాకై॥

## 85. నా జీవిత వ్యధలందు యేసే జవాబు

నా జీవిత వ్యధలందు యేసే జవాబు యేసే జవాబు ప్రభుయేసే జవాబు

1. తీరని మమతలతో - ఆరని మంటలతో ఆశనిరాశలతో - తూలెను నా బ్రతుకే

అ. నను గని వచ్చెను - తన కృప నిచ్చెను కరుణతో ప్రేమించి - కలుషము బాపెను

2. చీకటి వీధులలో - నీటుగ నడచితిని
లోకపుటుచ్చులలో - శోకము జూచితిని

3. ద్రోహుల నమ్మికొని - స్నేహము చేసితినే ఇడుముల పాల్జేసి - ఎడబాసిన నన్ను

4. హంగుల వేషముతో - రంగుల వలయంలో నింగికి నేనెగిరి - నేలను రాలితినే

## 86. నాదు జీవమాయనే

నాదు జీవమాయనే నా సమస్తము - నా సర్వస్వమేసుకే  నాసు జీవము
నాదు దైవము - దివి దివ్య తేజము

1. కృంగినవేళ - భంగపడినవేళ - నాదరికి చేరెను
చుక్కానిలేని నావ వలెనేనుండ అద్దరికి చేర్చెను
ఆత్మతో నింపెను ఆలోచన చెప్పెను

2. సాతాను బంధీనై కుములుచున్నవేళ విడిపించె శ్రీయేసుడే
రక్తమంతా కార్చి ప్రాణమె బలిచేసి విమోచన దయచేసెనె
సాతానున్ అణగద్రొక్క అధికారం బలమిచ్చెను

3. కారుమేఘాలే క్రమ్మిన వేలలో నీతి సూర్యుడె నడుపును
తుఫానులెన్నో చెలరేగి లేచినను నడుపున్ నా జీవితనావన్
త్వరలో ప్రభుదిగి వచ్చును తరలిపోదును ప్రభునితో

## 87. నా ప్రాణప్రియుడా యేసురాజా

నా ప్రాణప్రియుడా యేసురాజా అర్పింతును - నా హృదయార్పణ
విరిగి నలిగిన ఆత్మతోను - హృదయ పూర్వక ఆరాధనతో సత్యముగా

1. అద్భుతకరుడా ఆలోచన - ఆశ్చర్య సమాధాన ప్రభువా - బలవంతుడు
బహుప్రియుడా, మనోహరుడా - మహిమరాజా స్తుతించెదనా
నా ప్రాణ ప్రియున్ ||నా||

2. విమోచన గానములతో సౌందర్య ప్రేమ స్తుతులతో నమస్కరించి
ఆరాధింతున్ - హర్షింతున్ నే పాడెదన్ నా ప్రాణ ప్రియున్ ||నా||

3. గర్భమున పుట్టిన బిడ్డను - కరుణించక తల్లి మరచునా మరచినా గాని
నీవెన్నడు - హర్షింతును నే పాడెదను నా ప్రభువా ||నా||

4. వాగ్దానములు నాలో నెరవేరన్ - విమోచించి నాకిచ్చితివే - పాడెదను
ప్రహర్షింతును - హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ||నా||

5. రక్షణాలంకారములను - అక్షయమగు నీ యాహారమునే - రక్షకుడా
నా కొసగితివి - దీక్షతో నిన్ను వీక్షించును - స్తుతింతును

6. నీ నీతిని నీ రక్షణను - నా పెదవులు ప్రకటించును - కృతజ్ఞత
స్తుతులతోడ - ప్రేమను నే వివరింతునూ - విమోచకా

## 88. నా ప్రాణమా - నా అంతరంగమా

నా ప్రాణమా - నా అంతరంగమా నాలో వున్న - నా సమస్తమా
ఆయన చేసిన మేలులన్ని - దేనిని మరువకుమా - దేనిని మరువక కొనియాడుమా

1. జిగటయైన దొంగ ఊబిలో ఉన్న - నన్ను పైకి లేవనెత్తినావా
గాఢాంధకారములోయలో నైనా - నా మనవి విని నాతో వున్నావే
ఏమిచ్చి నీ రుణము తీర్చగలను? ఏ రీతి నీ ప్రేమ పోల్చగలను?
ఏడాది దూడలనా - వేలాది పొట్టేళ్ళనా

2. పరిశుద్ధాత్మతో నన్ను నింపినావే - పరిశుద్ధులతో పాలిభాగమిచ్చావే
రాజుగ నాకధికారమిచ్చావు - యాజకునిగా అభిషేకమిచ్చావు
ఏ రీతి నీ ప్రేమ పోల్చగలను? ఏమిచ్చి నీ రుణము తీర్చగలను?
ఏడాది దూడలనా వేలాది పొట్టేళ్ళనా

3. ధవళవర్ణుడా - నా ప్రాణనాథుడా రత్నవర్ణుడా - నా ప్రాణస్నేహితుడా
జీవజలము నాకు త్రాగనిచ్చావు జీవగ్రంథములో నా పేరే వ్రాసావు
ఏ రీతి నీ ప్రేమ పోల్చగలను? ఏమిచ్చి నీ రుణము తీర్చగలను?
ఏడాది దూడలనా? వేలాది పొట్టేళ్ళనా?

## 89. నా ప్రియ యేసురాజా

నా ప్రియ యేసురాజా - ఆదుకో నన్నెప్పుడు
శోధనలో వేదనలో నిను వీడి పోనియ్యకు

1. కలుషితమగు ఈ లోకం - కదిలెను నా కన్నులలో
మరణ శరీరపు మరులే మెదలెను నా హృదయములో
కల్వరిలో ఆదరించు.. ఆదరించు... ఆదరించు... ॥నా॥

2. మరచితి నీ వాగ్దానం - సడలెను నా విశ్వాసం
శ్రమల ప్రవాహపు సుడులే - వడిగానను పెనుగొనగా
కల్వరిలో - ఆదరించు - ఆదరించు... ఆదరించు... ॥నా॥

3. నేరము లెన్నో నాపై - మోపెను ఆ అపవాది
తీరని పోరాటములో - దూరముగా పరుగిడితి
కల్వరిలో ఆదరించు... ఆదరించు... ఆదరించు... ॥నా॥

4. చాలిన నిన్ను విడచి కోరితి దీవెన లెన్నో
భావన లేవో అరసి - వదలితి వాక్యాధారం
కల్వరిలో ఆదరించు... ఆదరించు... ఆదరించు... ॥నా॥

## 90. నా సంకటములన్నియు తీరిపోయె

నా సంకటములన్నియు తీరిపోయె సంహారదూత నన్ను దాటిపోయె

1. గొర్రెపిల్ల విలువైన రక్తములో - కడుగబడి నేను - రక్షణ పొందితిన్ ॥నా॥
2. ఫరోకు నేనింక దాసుడన్ కాను - పరమకానానుకు - హక్కుదారుడన్ ॥నా॥
3. మారాను- మధురముగ మార్చినాడు -బండను పగులగొట్టి-దాహం తీర్చెను ॥నా॥
4. మనోహరముగ నున్న కానాన్ రాజ్యము - అదే నాకు స్థిరమైన అవకాశము ॥నా॥
5. ఆనందమే పరమానందమే కానాన్ జీవితము నాకు ఆనందమే ॥నా॥
6. అరణ్య జీవితమున యేసునాథుడు-ప్రతి దినము నూతన మన్నా నాకు యిచ్చును ॥నా॥
7. నా బలము - నా ఆశ్రయము - నా రక్షణ యేసయ్య హల్లెలూయా ॥నా॥

## 91. నిన్న నేడు రేపు ఒకేరీతిగా ఉన్నవాడా

నిన్న నేడు రేపు ఒకేరీతిగా ఉన్నవాడా
ఓ యేసయ్యా! మము కాచే మెస్సయ్యా! ॥నిన్న॥

1. ఆదియందు వాక్యమై యున్న వాడవు
ఆల్ఫయు ఓ మేఘయునీవైనవాడవు (2)
ఆశ్చర్యకరుడా! ఆలోచనాకర్తా!
అద్వితీయమైన ఆత్మస్వరూపుడా (2) ॥నిన్న॥

2. గొడ్రాలైన శారాపై దయచూపినవాడవు
వృద్ధాప్యంలో వంశమును నిలబెట్టినవాడవు (2)
గర్భఫలమునే బలిగా మరల కోరిన వాడవు
అబ్రహామును అన్నిటిలో దీవించిన వాడవు (2) ॥నిన్న॥

3. ఐగుప్తునుండి ఇశ్రాయేలును పిలిచినవాడవు
అరణ్యమార్గంలో మన్నా కురిపించినవాడవు (2)
ఎర్రసముద్రం రెండు పాయలుగా చేసినవాడవు
పాలు తేనెల దేశమునకు నడిపించినవాడవు (2) ॥నిన్ను॥

4. ఆది అపోస్తుల సంఘమును ప్రేమించినవాడవు
ఆత్మజ్వాలలుగా అందరిపై వర్షించిన వాడవు (2)
నీ నామమున ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడెదరో
వారి మధ్యన ఉంటానని చెప్పినవాడవు (2) ॥నిన్ను॥

## 92. నిన్ను పాడి హెచ్చించి మనసు

నిన్ను పాడి హెచ్చించి మనసు నిండెనయ్యా
నిన్ను తేరి చూచి హృదయం పొంగెనయ్యా

1. చేయిపట్టి నడిపించావు కాలమంతా మోయుచున్నావు (2)
వందనం హల్లెలూయా - వందనం హల్లెలూయా (2)
వందనం హల్లెలూయా - వందనం వందనం

2. కన్నీరంతా తుడిచినావు గాయములన్ మాన్పినావు (2)
వందనం హల్లెలూయా - వందనం హల్లెలూయా (2)
మంచివాడా గొప్పవాడా చూచువాడా మార్చువాడా (2)
వందనం హల్లెలూయా - వందనం హల్లెలూయా (2)

## 93. నీ కృప చాలును నా ప్రియ యేసయ్యా

నీ కృప చాలును నా ప్రియ యేసయ్య - నీవే నా ప్రాణము
ఏమున్న లేకున్నా - నీవే నా సర్వము

1. నీ వాక్యము నా పాదములకు - దీపము - నే వెళ్ళు త్రోవలో - వెలుగాయెను (2)
నా పాదములకు రాయి - తగులకుండా - నీ దూతలు కావలిగా - ఉంచితివయ్యా

2. నా ప్రక్కను వేయిమంది-పడినను - నాకుడి ప్రక్కను పదివేలమంది - కూలినా (2)
ఏ అపాయము - నా దరి చేరనీయక -నీ కంటి పాపగ నను - కాచితివయ్యా (2)

## 94. నీ ధనము నీ ఘనము ప్రభుయేసుదే

నీ ధనము నీ ఘనము ప్రభుయేసుదే నీ దశమభాగము
నీయ వెనుదీతువా వెనుదీతువా ॥నీ॥

1. ధరయందు ధనధాన్యముల నీయగా - కరుణించి కాపాడి రక్షింపగా
పరలోక నాథుండు నీకీయగా - మరి యేసు కొరకీయ వెనుదీతువా ॥నీ॥

2. పాడిపంటలు ప్రభువు నీకీయగా - కూడుగుడ్డలు నీకు దయచేయగా
పాడంగ ప్రభు యేసు నామంబును - గడువేలా ప్రభుకీయ ఓ క్రైస్తవా ॥నీ॥

3. వెలుగు నీడలు గాలి వర్షంబులు కలిగించె ప్రభునీకు ఉచితంబుగా
వెలిగించ ధరపైని ప్రభు నామము కలిమి కొలది ప్రభువున కర్పించవా ॥నీ॥

4. కలిగించె సకలంబు సమృద్ధిగా తొలగించె పలు బాధ భరితంబులు
బలియాయె నీ పాపములకేసుడు – చెలువంగ ప్రభుకీయ చింతింతువా ॥నీ॥

5. ఘనసేవ జయమొంద పనిబూనుడి వినయంబుతో మదిని ధ్యానించుడి
ప్రార్థించి తలవంచి ప్రభు భాగమున్ – దేదీప్యముగ నుండ సమకూర్చుడి ॥నీ॥

6. ప్రథమ ఫలంబులు దేవునివి – ప్రథమంబుగా నీయ మది నెంచుడి
ప్రథమ భాగము నెల్ల విడదీయుడి – ముదమున దేవుని కర్పించుడి ॥నీ॥

7. పరిశుద్ధ దేవుని మందిరమున్ – పరిపూర్ణతముగాను యోగించుడి
పరిశుద్ధ భాగంబు విడదీయుడి – పరమాత్మ దీవెనలను బొందుడి ॥నీ॥

## 95. నీ వాక్యము నా పాదములకు

నీ వాక్యము నా పాదములకు దీపము దీపము
నా త్రోవకు వెలుగై వెలుగై యున్నట్టి ఆ దీపము

1. మారని వాక్యము – ఆరని దీపము అనాది దేవుని వాగ్దానము
హల్లెలూయ – హల్లెలూయ – నాథుడేసుడు క్రీస్తురాజుకు ॥హ॥నీ॥

2. నీధర్మశాస్త్రము నాకెంతో ప్రియము నీ న్యాయవిధులే నాకాహారం ॥హ॥నీ॥

3. జుంటె తేనియల వంటి ప్రవాహము కంటె మరి కమ్మని మింటి వాక్యము ॥హ॥నీ॥

4. నరరూపమెత్తిన పరలోక వాక్యమా నాతో మాట్లాడుమా నా ప్రభువా ॥హ॥నీ॥

5. బంగారు కంటెను అపరంజి కంటెను నీ ఆజ్ఞలందున అధిక వాంఛ ॥హ॥నీ॥

## 96. నీవు చేసిన ఉపకారములకు

నీవు చేసిన ఉపకారములకు – నేనేమి చెల్లింతును
ఏడాది దూడలనా – వేలాది పొట్టేళ్ళనా

1. వేలాది నదులంతా విస్తారతైలం నీకిచ్చినా తీరునా
గర్భ ఫలమైన నా జ్యేష్టపుత్రుని నీకిచ్చినా చాలునా

2. మరణపాత్రుడనైయున్న నాకై – మరణించితివి సిల్వలో
కరుణచూపి నీ జీవమార్గాన – నడిపించుము యేసయ్యా

3. విరిగి నలిగిన బలియాగముగను – నా హృదయమర్పింతును
రక్షణపాత్రను చేబూని నిత్యం – నిను వెంబడించెదను

## 97. నూతన గీతము పాడెదను

నూతన గీతము పాడెదను – నా ప్రియుడేసునిలో
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ ఆమెన్

1. ఆత్మతోనె పాడెదను – ఆర్భటించి పాడెదను
అభినయించి పాడెదను – అనుభవించి పాడెదను
అనుదినము నే పాడెదను – అందరిలో నే పాడెదను ॥నూతన॥

2. యేసే నా మంచి కాపరి - యేసే నా గొప్పకాపరి
యేసే నా ప్రధాన కాపరి - యేసే నా ఆత్మకాపరి
యేసే నన్ను కొన్న కాపరి - యేసే నాలో ఉన్న కాపరి ॥నూతన॥

3. శత్రుసేనలు ఎదురైనా - దుష్టులంతా ఒకటైనా
అజేయుడేసుని చేరెదనూ - విజయగీతము పాడెదను
ధ్వజమునెత్తి - సాగెదను భజన చేయుచు పాడెదను ॥నూతన॥

## 98. నేను ప్రేమించుచున్నాను

నేను ప్రేమించుచున్నాను - నా ప్రభువును
ఎందుకనగా ఆయనే మొదటిగా నన్ను ప్రేమించెను (2)
నా... రక్షణనుకొనెను... ఆ ... కల్వరి వృక్షముపైనే (2)

1. నశియించి పోవుచున్న నన్ను - వెదకెను ఆయనే
మసిబొగ్గులాంటి నా జీవితము మార్చెను ఆయనే (2)
నా... రక్షణను కొనెను... ఆ.. కల్వరి వృక్షముపైనే (2) ॥నేన్ను॥

2. జిగటగల ఊబినుండి నన్ను - లేవనెత్తెను ఆయనే
నా పాదములను బండపైన - నిలిపెను ఆయనే(2)
నా... రక్షణను కొనెను.... ఆ.... కల్వరి వృక్షముపైనే (2) ॥నేను॥

3. నా పాపమంతటిని కడిగెను - తన రక్తముతోనే ఆయనే
తన ఆత్మతో మేలు కొల్పెను - తన సేవకై ఆయనే (2)
నా... రక్షణను కొనెను... ఆ... కల్వరి వృక్షముపైనే (2) ॥నేను॥

## 99. నే యేసుని వెంబ-డింతునని

నే యేసుని వెంబ-డింతునని నేడేగా నిశ్చయించితిని
నే వెనుదిరుగన్ - వెనుకాడన్ - నేడే సుడు పిల్చిన సుదినం ॥నే॥

1. నా ముందు శిలువ - నా వెనుక లోకాశల్ నాదే దారి
నా మనస్సులో ప్రభు - నా చుట్టూ విరోధుల్ నా వారెవరు
నా యేసుని మించిన మిత్రుల్ నాకిలలో గానుపించరని ॥నే॥

2. కరువులైనను - కలతనైనను - కలసిరాని
కలిమిలేములు - కలవరంబులు - కలిగిననూ
కదలనింకా - కష్టములైనన్ వదలను నాదు నిశ్చయము ॥నే॥

3. శ్రమయైనను - బాధలైనను హింసయైన
వస్త్రహీనత - ఉపద్రవములు - ఖడ్గములైన
నా యేసుని ప్రేమ నుండి నను - యెడబాపేటి వాడెవడు ॥నే॥

## 100. నేను వెళ్ళే మార్గము

నేను వెళ్ళే మార్గము - నా యేసుకే తెలియును
శోధింపబడిన - మీదట నేను - సువర్ణమై మారెదను

1. కడలేని కడలి – తీరమున ఎడమాయె కడకు నా బ్రతుకున
గురిలేని తరుణాన – వెరవగ నాదరినే నిలిచేవా – నా ప్రభు ॥హల్లె॥

2. జలములలో బడినే వెళ్ళిన అవి నామీద – పారవు
అగ్నిలో నేను నడచిన జ్వాలలు నన్ను కాల్చజాలవు ॥హల్లె॥

3. విశ్వాసనావ – సాగుచు పయనించు సమయాన – నా ప్రభు
సాతాను సుడిగాలి – రేపగ నా యెదుట నిలిచావా – నా ప్రభు ॥హల్లె॥

## 101. పరదేశులమో! ప్రియులారా

పరదేశులమో! ప్రియులారా మన పురమిది కాదెపుడు నిజముగ

1. చిత్ర వస్తువులు చెల్లెడి యొక విచిత్రమైన సంత లోకము ॥పర॥
2. సంతగొల్లు క్షమ సడలిన చందం బంతయు సద్దణగున్ నిజముగ ॥పర॥
3. మాయలోకమిది – ఛాయబోలును – మాయ– మాయ – మాయ అంతయు ॥పర॥
4. స్థిరమని నమ్మకు – ధరయెవ్వరికిని – పరలోకమే స్థిరము నిజముగ ॥పర॥
5. మేడలు మిద్దెలు – మేలగు సరకులు – పాడై కనపడవే నిజముగ ॥పర॥
6. ధన ధాన్యంబులు – తరగక మానవు – పనిపాటులు పోయెనిజముగ ॥పర॥
7. ఎన్నినాళ్ళు – మనమిలలో బ్రతికిన – మన్నై పోవునుగా దేహము ॥పర॥
8. వచ్చితి మిచటికి వట్టి హస్తముల – దెచ్చినదేమియు లేదుగదా ॥పర॥
9. ఎట్లు వచ్చితిమి ఈ లోకమునకు అట్లు వెళ్ళవలయున్ మంటికి ॥పర॥
10. యేసునందు విశ్వాసంబుంచిన – వాసిగ నిను చేర్చున్ పరమున ॥పర॥
11. యేసే మార్గము – యేసే సత్యము – యేసే జీవముగ నిజముగ ॥పర॥

## 102. పరమజీవము నాకు

పరమజీవము నాకు నివ్వ తిరిగి లేచెను నాతో నుండ
యే స్థితికైన నా జీవితములో యేసు చాలును

1. యేసు చాలును – హల్లెలూయ యేసు చాలును – హల్లెలూయ యే సమయమైన
నిరంతరము నను నడిపించును మరల వచ్చి యేసు కొనిపోవును ॥యేసు॥

2. సాతాను శోధన లధికమైన సొమ్మసిల్లక సాగివెళ్ళెదను
లోకము శరీరము లాగినను – లోబడక నేను వెళ్ళెదను ॥యేసు॥

3. పచ్చిక బయలులో పరుండ జేయున్ – శాంతిజలము చెంత నడిపించును
అనిశము ప్రాణము తృప్తిపరచున్ – మరణలోయలో నన్ను కాపాడును ॥యేసు॥

4. నరులెల్లరు నన్ను విడిచినను – శరీరము కుళ్ళి కృషించినను
హరించినను నా ఐశ్వర్యము – విరోధి వలె నన్ను విడిచినను ॥యేసు॥

## 103. పరలోకము – నా దేశము

పరలోకము – నా దేశము – పరదేశి నేనిల
మాయాలోకమేగా నేను – యాత్రికుడను –

1. ఎంతో అందమైనదది పరలోకము అసమానమైనది నా దేశము
ఎల్లప్పుడు విశ్వాసముతో యాత్రను సాగింతును ॥పర॥

2. దూతలు పాడుచుందురు పరమందున దివరాత్రములందు
పాడుచుందురు పావనుని చూచి నేను హర్షింతును నిత్యము ॥పర॥

3. రక్షకుని చెంతకు యెప్పుడేగెదన్ వీక్షించెద నెప్పుడు
నాదు ప్రియుని – కాంక్షించెద నా మదిలో ఆయన చెంతనుండ ॥పర॥

4. అద్దరికి యెప్పుడు నేను వెళ్ళెదన్ అగుపడుచున్నది
గమ్యస్థానము – అచ్చటనే చూచెదన్ పరిశుద్ధులెల్లరిన్ ॥పర॥

5. నిత్యానందముండును – పరమందున నీతి సమాధానము
ఉండునచ్చట – పొందెదను విశ్రాంతిని – శ్రమలన్నియు వీడి ॥పర॥

## 104. పరలోకమే నా స్వంతము

పరలోకమే నా స్వంతము – ఎప్పుడు చూచెదనో
నా యింపైన యేసుని – ఎప్పుడు చూచెదనో

1. ఆకలి దప్పులు చింతలు – మనోదుఃఖము లేదక్కడ
మహిమ కిరీటం పొంది ప్రియుని పాదం వేడెదన్ ॥పర॥

2. సిలువ వేయబడితిన్ – ఇక జీవించుట – యేసు
ప్రభుని మహిమయే – నాదు లక్ష్యము ॥పర॥

3. యేసే నా నమ్మకము – ఈ భువి నా స్వంతం కాదు
పరిశుద్ధ మనస్సుతో – యేసుని వెంబడింతున్ ॥పర॥

4. పరుగును జయముతో – నా పరుగును తుదముట్టింతున్
విశ్వాస త్రోవలో – అలయక పరుగిడెదన్ ॥పర॥

5. ప్రవహించు నది యందు – పరిశుద్ధుడు దాహం తీర్చున్
దూతలు పాడగా – పరిశుద్ధుని దర్శించెదన్ ॥పర॥

## 105. పరవాసినినే జగమున ప్రభువా

పరవాసినినే జగమున ప్రభువా – నడచుచున్నాను నా దారిన్
నా గురి నీవే నా ప్రభువా – నీ దరినే చేరెదను నేను – నీదరినే చేరెదను

1. లోకమంతా నాదని యెంచి – బంధుమిత్రులే ప్రియులను కొంటిని
అంతయు మోసమేగా – వ్యర్థము సర్వమును ఇలలో

2. ధనసంపదలు గౌరవములు – దహించిపోవును ఈ లోకములో
పాపము నిండె – జగములో – శాపము చేకూర్చుకొనె – లోకం

3. తెలుపుము నా అంతయు నాకు తెలుపుము నా – ఆయువు ఎంతో
తెలుపుము – ఎంత అల్పుడనో – విరిగి – నలిగి – యున్నాను – నేను

4. ఆ దినము ప్రభున్ గుర్తెరిగితిని – నీ రక్తముచే మార్చబడితిని
క్షమాపణ పొందితివనగా – మహిమానందము కలిగె నాలో

5. యాత్రికుడ నే నీ లోకములో – సిలువ మోయుచు సాగెద నిలలో
అమూల్యమైన ధనముగ – పొందితిని నేను యేసుని

6. నా నేత్రములు మూయబడగ – నాదు యాత్ర ముగియు నిలలో
చేరుదునే పరలోక రాజ్యము – నాదు గానము యిదియే – నిత్యము

## 106. పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభువా

పరిశుద్ధ పరిశుద్ధ పరిశుద్ధ ప్రభువా వరదూతలైననిన్ – వర్ణింపగలరా

1. పరిశుద్ధ జనకుడ – పరమాత్మ రూపుడ నిరుపమ బలబుద్ధి నీతి ప్రభావా ॥పరి॥
2. పరిశుద్ధ తనయుడ – నరరూప ధారుడ నరులను రక్షించు – కరుణాసముద్రా ॥పరి॥
3. పరిశుద్ధమగు నాత్మ – వరము లిడునాత్మ – పరమానంద ప్రేమ – భక్తుల కిడుమా ॥పరి॥
4. ప్రభు యేసుక్రీస్తు నామమునకు ఘన మహిమ చెల్లును – దనర నిత్యముగ ॥పరి॥

## 107. పరిశుద్ధ సింహాసనం

పరిశుద్ధ సింహాసనం – నీదు నివాస స్థలము
ఈ భూమి నీపాద పీఠం ఈ సృష్టి నీ చేతిపనియే (2)

1. సెరాపులు కెరూబులు – పరిశుద్ధుడు పరిశుద్ధుడని (2)
చేయు ప్రతిగానములకు – నీవే యోగ్యుడవు (2) ॥పరి॥

2. మార్గమును సత్యమును – జీవమునైయున్న మా దేవా (2)
మా హృదయమే నీ ఆలయము – మాలోన వసియించు ప్రభువా ॥పరి॥

3. అల్ఫయును ఓమేగయును – యుగయుగములకు సజీవుడవు (2)
ఆకాశం భూమి గతించినను – నీవే మా దేవుడవు ॥పరి॥

## 108. పరిశుద్ధుడు – పరిశుద్ధుడు

పరిశుద్ధుడు – పరిశుద్ధుడు – పరిశుద్ధుడు – పరిశుద్ధుడు
యుగములకు రాజు – తరతరములకు రాజు
పరిశుద్ధుడు – పరిశుద్ధుడు – పరిశుద్ధుడు

1. యుద్ధశూరుడు – విజయశీలుడు
సర్వశక్తి సంపన్నుడు – ప్రాణస్నేహితుడు ॥పరి॥

2. నా విమోచకుడు – నీతిసూర్యుడు
వెలుగులోనికి పిలిచిన వాడు – విడువని ప్రియుడు ॥పరి॥

3. చూచుచున్నవాడు – కరుణశీలుడు
ప్రార్థనాలకించువాడు – ప్రాణ స్నేహితుడు ॥పరి॥

4. మహిమ రూపుడు – మారని దేవుడు
మరణమున్ జయించినవాడు – మరువని ప్రియుడు ॥పరి॥

## 109. పిలుచుచున్నాడు నిన్ను ప్రభుయేసు

పిలుచుచున్నాడు నిన్ను ప్రభుయేసు
వాంఛతో తన కరము చాపి - పిలచుచున్నాడు

1. ఎటువంటి శ్రమలందైనా ఆదరణ నీ కిచ్చునని
గ్రహించు నీవు యేసుని చూచిన - హద్దులేని ఇంపు నొందెదవు ॥పి॥

2. కన్నీరంత తుడుచును - కనుపాప వలె కాపాడున్
కారు మేఘం వలె కష్టములు వచ్చినను - కనికరించి నిన్ను కాపాడును ॥పి॥

3. సొమ్మసిల్లు వేళలో - బలమును నీకిచ్చును
ఆయన నీ వెలుగు రక్షణ అయినందున - ఆలసింపక నీవు త్వరపడి రమ్ము ॥పి॥

4. సకల వ్యాధులను - స్వస్థపరచుటకు
శక్తిమంతుడగు ప్రభుయేసు - ప్రేమతో అందరికి తన కృపలనిచ్చున్ ॥పి॥

## 110. ప్రపంచ సృష్టాదినామం

ప్రపంచ సృష్టాదినామం అత్యున్నత మహోన్నతం
సృష్టిలోని అందాలే పాడు - దేవా నీ సంకీర్తనం ఓ.... ఓ..... ఓ....

అ. రాజులకు రాజువే నీవయా - ప్రభులకు ప్రభువు నీవెలే
ఎల్లకాలం నీదు నామం కీర్తింతున్ నీవే మాకు సర్వస్వము ॥ప్రపంచ॥

1. నీ వాక్కుతో సృష్టినంతా చేసావులే లెక్కలేనన్ని ప్రాణులతో నింపావులే
నీ పోలికలో నరులను చేసావులే నీ శ్వాసతో చెలిమిని పంచావులే
సత్యదైవ పుణ్య నామం నీవేనని నిత్యము నిన్ను గూర్చి చాటించెదన్ ॥రాజు॥

2. లోకమంతా పాపంలో పడియుండగా భూలోకానికే అరుదెంచావయా
సిలువలో మాకై బలియైతివే నీ విలువతో మమ్ములను కొన్నావయా
నిత్యజీవమివ్వ మాకు వెళ్ళావని సత్యమని విశ్వసించి సాగిపోదును ॥రాజు॥

## 111. ప్రభు యేసు నారక్షకా

ప్రభు యేసు నారక్షకా నొసగు కన్నులు నాకు
నిరతము నే నిన్ను జూడ (2) అల్ఫయు నీవే ఓ మేగయు నీవే

1. ప్రియుడైన యోహాను పత్మాసులో ప్రియమైన యేసు నీస్వరూపము
ప్రియ మార జూచి - బహు ధన్యుడయ్యె ప్రియప్రభు - నిను జూడ నిమ్ము ॥ప్రభు॥

2. లెక్కలేని మార్లు పడిపోతిని - దిక్కులేని వాడనేనైతిని
చక్క జేసినా నేత్రాలు దెరచి గ్రక్కున నిన్ను జూడనిమ్ము ॥ప్రభు॥

3. ఎరిగి యెరిగి నే చెడిపోతిని - యేసు నీ గాయము రేపితిని
మోసపోతిని నేను దృష్టి తొలగితి - దాసుడ నిను జూడనిమ్ము ॥ప్రభు॥

4. ఎందరేసుని వైపు చూచెదరో - పొందెదరు వెల్గుముఖ మున
సందియంబు లేక - సంతోషించుచు - ముందుకు పరుగెత్తెదరు ॥ప్రభు॥

5. విశ్వాసకర్త – ఓ యేసు ప్రభూ కొనసాగించువాడ యేసు ప్రభూ
వినయముతోనేను – నీవైపు జూచుచు విసుకక పరుగెత్త నేర్పు ॥ప్రభు॥

6. కంటికి కనబడనీ వెన్నియో – చెవికి వినబడని వెన్నియో –
హృదయ గోచరము – కాని వెన్నియో – సిద్ధపరచితివా నాకై ॥ప్రభు॥

7. లోక భోగాలపై నా నేత్రాలు సోకకుందున్నట్లు కృప జూపుము
నీ మహిమ దివ్య – స్వరూపమును నిండార నను జూడనిమ్ము ॥ప్రభు॥

## 112. ప్రభుయేసుని వదనములో

ప్రభుయేసుని వదనములో – నా దేవుడు కనిపించె
పాపాత్ముల బ్రోచుటకై – కృపలొలికిన కలువరిలో
పరలోకముకై చిరజీవముకై – ప్రార్థించెను నా హృదయం

1. దిశలన్నియు దిరిగితిని – నా పాపపు దాహముతో
దౌష్ట్యములో మసలుచును – దౌర్జన్యము చేయుచును
ధనపీడనతో, మృగవాంఛలతో, దిగజారితి చావునకై ॥ప్రభు॥

2. చెండాడితి బ్రతుకులను – దహియించితి గృహములను
చెరగవు నా పాపములు – తరగవు నా వేదనలు
చనిపోయినను ధరవీడినను – చల్లారవు శోకములు ॥ప్రభు॥

3. పలుమారులు వినుచుంటి – నజరేయుని నీతికథ
పరిహాసము జేసితిని – పరమార్థమే మోసమని
పశుప్రాయుడనై జీవించుటచే – ప్రాప్తించెను యీ సిలువ ॥ప్రభు॥

4. కలువరి యావరణములో కలుషాత్ముని చేరువనే
కనుమూసిన కాలములో వెలుగుదయించిన వేళ
కనుగొంటిని నా దౌర్భాగ్యస్థితి – కంపించెను నా తనువు ॥ప్రభు॥

5. యేసు నీరాజ్యముతో – భువికేతెంచెదు రోజు
ఈ పాపిని క్షమియించీ జ్ఞాపకముతో బ్రోవుమని
ఇలవేడితిని, విలపించుచును, ఈడేరెను నావినతి ॥ప్రభు॥

6. పరదైసున యీ దినమే – నా ఆనందములోను
పాల్గొందువు నీవనుచు – వాగ్దానము చేయగనే
పరలోకమె నాతుది యూపిరిగా – పయనించితి ప్రభుకడకు ॥ప్రభు॥

## 113. ప్రభు వస్తే నీవెక్కడ పరికించుము

ప్రభు వస్తే నీవెక్కడ పరికించుము నీవిపుడే
ప్రభురాకడ అది ఎపుడో – అని తలంచకు నీవెపుడు ॥ప్రభు॥

1. ప్రభు త్వరగా వత్తునని వివరించెను వేదములో
పరికించుము గురుతులను – నేరవేరిన వన్నియును ॥ప్రభు॥

2. తుది కోతకాలమందు – గోధుమలు వేరగును
మరి గురుగులు కాల్చబడున్ – గుర్తించుము ఓ ప్రియుడా ॥ప్రభు॥

3. ప్రభు వచ్చును మేఘములో - తనవారిని కొనిపోవన్
మారెదరొక నిమిషములో - మారెదవా నీవపుడు ॥ప్రభు॥

4. ప్రభు యేసుకు ఘనవిజయం - సాతానుకు అపజయము
అహా! బంగారువీధులలో - విహరించెదవా ప్రియుడా ॥ప్రభు॥

5. ప్రభుయేసుని ప్రియపిలుపు - యేనాడో విన్నావు
లోబడవా నీవిపుడు - భయపడెదవు నీవపుడు ॥ప్రభు॥

## 114ప్రార్థన వినెడి పావనుడా

ప్రార్థన వినెడి పావనుడా - ప్రార్థన మాకు నేర్పుమయ

1. శ్రేష్టమైన భావము గూర్చి - శిష్యబృందముకు నేర్పితివి పరముడ
నిన్ను ప్రణుతించను - ప్రియముగ పరలోక ప్రార్థన నేర్పుమయా ॥ప్రా॥

2. పరమ దేవుడావని తెలిసి - కరములెత్తి జంటగ మోడ్చి
శిరమును వంచి సరిగను వేడిన సుంకరి ప్రార్థన నేర్పుమయా ॥ప్రా॥

3. దినములోన జేసిన సేవ - దైవ చిత్తముకు సరిపోవ
దీనుడవయ్యా - వంటిగ కొండపై - జేసిన ప్రార్థన నేర్పుమయా ॥ప్రా॥

4. శ్రమలు యేసువా జుట్టగను - శత్రుమూక నిన్ను బట్టగను
శాంతముతో శరణని వేడిన గెత్సెమనె ప్రార్థన నేర్పుమయా ॥ప్రా॥

## 115. ప్రియ యేసు నిర్మించితివి

ప్రియ యేసు నిర్మించితివి - ప్రియమార నా హృదయం
ముదమార వసియించునా - హృదయాంత రంగమున

1. నీ రక్త ప్రభావమున - నా రోత హృదయంబును
పవిత్రపరచుము తండ్రి - ప్రతి పాపమును కడిగి ॥ప్రియ॥

2. అజాగరూకుడనైతి - నిజాశ్రయమును విడిచి
కరుణారసముతో నాకై - కనిపెట్టితివి తండ్రి ॥ప్రియ॥

3. వికసించె విశ్వాసంబు - వాక్యంబును చదువగనె
చేరితి నీదు దారికోరి నడిపించుము ॥ప్రియ॥

4. ప్రతిచోట నీ సాక్షిగా - ప్రభువా నేనుంటునట్లు
ఆత్మాభిషేకము నిమ్ము - ఆత్మీయ రూపుండా ॥ప్రియా॥

## 116. ప్రియ యేసురాజా నీరాక కొరకై

ప్రియ యేసురాజా నీరాక కొరకై నేనెదురు చూచుచుంటినో
నా ఆశ తీర నాకన్నులారా నేనెపుడు నిను చూతునో

1. మేఘములపై యేసు బూరతో ననుపిలచె ఆ దినము ఎపుడొచ్చునో
ధరణిలో నా యాత్ర ముగియించి నే పరమపురి చేరే దినమెప్పుడో

2. బంగారు వీధులలో శృంగారముగా తిరిగే ఆ దినము ఎపుడొచ్చునో
పండ్రెండు గుమ్మముల పట్టణములో నా ప్రభుతో హర్షించే దినమెప్పుడో
3. జీవ వృక్ష ఫలములు ఎన్నెన్నో కోసుకొని భుజియించే దినమెప్పుడో
జీవ జలనది నీరు తనివి తీరా త్రాగే దినమెపుడు నే చూతునో
4. కోట్ల దూతల మధ్య కొలువులో నాప్రభుతో కలిసుండే దినమెప్పుడో
భక్తకోటి భజనబృందములో నేచేరి భజియించే దినమెప్పుడో

## 117. ప్రియయేసు రాజును నే చూస్తే చాలు

ప్రియయేసు రాజును నే చూస్తే చాలు - మహిమలో నేనాయనతో నుంటే చాలు
నిత్యమైన మోక్ష గృహమునందు చేరి - పరిశుద్ధుల గుంపులో హర్షిస్తే చాలు
1. యేసుని రక్తమందు కడుగబడి - వాక్యంచే నిత్యం భద్రపర్చబడి
నిష్కళంక పరిశుద్ధులతో పోదునే నేను - బంగారు వీధులలో తిరిగెదను ॥ప్రియ॥
2. దూతలు వీణలను మీటునపుడు - గంభీర జయధ్వనులు మ్రోగునపుడు
హల్లెలూయ పాటల్ పాడుచుండ - ప్రియ యేసుతో నేను యుల్లసింతున్ ॥ప్రియ॥
3. ముండ్ల మకుటంబైన తలను జూచి - స్వర్ణకిరీటం బెట్టి యానందింతున్
కొరడాతో కొట్టబడిన వీపున్ చూచి - ప్రతియొక్క గాయమును చుంబింతును
4. హృదయము స్తుతులతో నింపబడె - నా భాగ్య గృహమును స్మరించెదన్
హల్లెలూయ ఆమెన్ హల్లెలూయ పర్ణింప నా నాలక చాలదయ్యా ॥ప్రియా॥
5. ఆహా! ఆ బూర యెపుడు ధ్వనించునో ఆహా! నా యాశ యెపుడు తీరుతుందో
తండ్రీ నా కన్నీటిని - తుడుచునెప్పుడో - ఆశతో వేచియుండె నా హృదయము

## 118. ప్రేమా ప్రేమా యేసుని ప్రేమ

ప్రేమా ప్రేమా యేసుని ప్రేమ ఎన్నడు మారనిది
ప్రేమా ప్రేమా క్రీస్తుని ప్రేమ ఎల్లలు లేనిది
ఉప్పొంగనిది మత్సరపడనిది డంబము లేనిది - శ్రమలను ఓర్చునది
1. యోగ్యత లేని నను వెదికినది యేసుని ప్రేమ
రక్షణ లేని నను రక్షించినది - యేసుని ప్రేమ
మరణించే నను బ్రతికించినది - యేసుని ప్రేమ
వ్యాధులలో బాధలలో వేదనలో - ఆనందములో
విడువక ఎడబాయక తోడుగా ఉండిన ప్రేమ ॥ ప్రేమ॥
2. సిలువను మోస్తూ నను క్షమియించినది యేసుని ప్రేమ
రక్తము కార్చి వెల చెల్లించినది యేసుని ప్రేమ
పాపపు ఊబి నుండి నను - లేపినది యేసుని ప్రేమ
వ్యాధులలో బాధలలో వేదనలో - ఆనందములో
విడువక ఎడబాయక తోడుగా ఉండిన ప్రేమ ॥ప్రేమ॥

## 119. ప్రేమ శాశ్వతకాలముండును

ప్రేమ శాశ్వతకాలముండును - ప్రేమ అన్నిటిలో శ్రేష్టము

1. ప్రేమ విలువను సిలువ చూపె ప్రేమ ఎట్టిదో ప్రభువు నేర్పె
ప్రేమ చూపు నరుల యెడ ప్రేమ కలిగియుండు ప్రియుడా ॥ప్రే॥

2. ప్రేమలో దీర్ఘశాంతము ప్రేమలో దయాళత్వము
ప్రేమలో సమాధానము - ప్రేమ కలిగియుండు ప్రియుడా ॥ప్రే॥

3. ప్రేమలో తగ్గింపున్నది - ప్రేమలో సత్యమున్నది
ప్రేమ సహింపు నేర్పును- ప్రేమ కలిగియుండు ప్రియుడా ॥ప్రే॥

4. ప్రేమలో డంభముండదు - ప్రేమ ఉప్పొంగదెప్పుడు
ప్రేమ సంతోషమిచ్చును - ప్రేమ కలిగి యుండు ప్రియుడా ॥ప్రే॥

5. ప్రేమించు సహోదరుని -ప్రార్థించు శత్రువుకై
ప్రేమయేసుని మనస్సు - ప్రేమ కలిగియుండు ప్రియుడా ॥ప్రే॥

6. ప్రేమతో తన సంఘము - ఏక శరీరమై యుండ
యేసు స్వరక్తము నిచ్చి - మనలను ఏర్పరచుకొనెనా ॥ప్రే॥

7. విశ్వాసము నిరీక్షణ ప్రేమ - ఈ మూడు నిలచున్
వీటిలో శ్రేష్టమైనది ప్రేమయే ప్రేమయే ॥ప్రే॥

## 120. ప్రేమించెదన్ అధికముగా

ప్రేమించెదన్ అధికముగా - ఆరాధింతున్ ఆసక్తితో
పూర్ణమనస్సుతో ఆరాధింతున్ - పూర్ణబలముతో ప్రేమించెదన్
ఆరాధనా ఆరాధనా.... ఆరాధనా....

1. ఎబినేజరే (2) - ఇంతవరకు ఆదుకున్నావు (2) - నిన్ను ॥పూర్ణ॥

2. ఎల్‌రోయి (2) - నన్ను చూసావే - వందనమయ్యా (2)- నిన్ను ॥పూర్ణ॥

3. యెహోవా రాఫా (2) - స్వస్థపరిచావే వందనమయ్యా (2)- నిన్ను ॥పూర్ణ॥

## 121. ప్రేమ తప్ప మాకు వేరొక చట్టము లేదు

ప్రేమ తప్ప మాకు వేరొక చట్టము లేదు
క్రీస్తు తప్ప మాకు వేరొక విశ్వాసము లేదు (2)
బైబిల్ తప్ప మాకు వేరొక గ్రంధము లేదు (2) ॥ప్రేమ॥

1. విశ్వాసంతో లాజరును పిలిచినాడు యేసు
విశ్వాసంకు కర్త ఆయనని రుజువు చేసినాడు (2)
నిందలు అవమానాలు తీసివేసెను చూడు
నిత్య జీవము యేసు ప్రసాదించె ఈ నాడు (2)
నిన్న నేడు యేసు మారనే లేదు (3) ॥ప్రేమ॥

3. పలుకబడిన వాక్యంతో సృష్టిని చేసెను చూడు
అదే వాక్యంతో నిన్ను నన్ను రక్షించెను ఈ నాడు (2)

1. నిందలు అవమానాలు తీసివేసెను చూడు
నిత్యజీవము యేసు ప్రసాదించె ఈనాడు (2)
నిన్న నేడు యేసు మారనే లేదు (3) ||ప్రేమ||

## 122. భజన చేయుచు భక్తపాలక

భజన చేయుచు భక్తపాలక - ప్రస్తుతింతు నీ నామమును
వృజిములపై జయము నిచ్చిన - విజయుడా నిను వేడుకొందు ||భ||

1. దివ్యపదవిని విడిచి నీవు - దీనుడవై పుట్టినావు భవ్యమైన బోధలెన్నో -
బాగుగా ధర నేర్పనావు ||భ||

2. నరుల గావను పరమునుండి - ధరకు నీవు నచ్చినావు
పరుడవైన నా కొరకు నా ప్రాణము నర్పించినావు ||భ||

3. చెడిన వాడనైన నన్ను జేరదీసి బ్రోచినావు
పడిన నాదు గోతి నుండి పైకి లేవనెత్తినావు ||భ||

4. ఎంత ప్రేమ యెంత దయ - యెంత కృప యేసయ్య నీకు
ఇంత యని వర్ణింప నిలలో - నెవరికిని సాధ్యంబుగాదు ||భ||

## 123. భాసిల్లెను సిలువలో పాపక్షమ

భాసిల్లెను సిలువలో పాపక్షమ యేసుప్రభూ నీ దివ్యక్షమ

1. కలువరిలో నా పాపము పొంచి - సిలువకు నిన్ను యాహుతి జేసె
కలుషహర కరుణించితివి (2) ||భాసి||

2. దోషము చేసినది నేనే గదా - మోసముతో బ్రతికిన నేనే గదా
మోసితివా నా పాపభారం (2) ||భాసి||

3. పాపము చేసి గడించితి మరణం - శాపమెగా నేనార్జించినది
కాపరివై నను బ్రోచితివి (2) ||భాసి||

4. నీ మరణపు వేదన వృధా గాదు నా మది నీ వేదనలో మునిగె
క్షేమముగలిగెను హృదయములో (2) ||భాసి||

5. ఎందులకో నా పై ఈ ప్రేమ - అంత దయాస్వామీ నా మదికి
అందులకే భయమొందితిని (2) ||భాసి||

6. నమ్మినవారిని కాదనవనియు - నెమ్మది నొసగెడి నా ప్రభుడవని
నమ్మితి నీ పాదంబులను (2) ||భాసి||

## 124. మంచికాపరి మా ప్రభు యేసే

మంచికాపరి మా ప్రభు యేసే - మాకొరకు ప్రాణమిచ్చె గొప్ప కాపరి
మరణమన్నను భయము లేదులే - మధురమైన ప్రేమతో మమ్ముకాయులే ||మంచి||

1. పచ్చికా బయళ్ళలో విశ్రమింపగా - శాంత జలాల చెంత అడుగు వేయగా
చేయి విడువక తోడు నిలుచును - నీతి మార్గమందు మమ్ము నడువజేయును||మంచి||

2. అంధకార లోయలో మా పయనంలో - లేదులే మాకే భయం అభయం తానై
ఆదరించును - ఆశీర్వదించును - అన్ని తావులందు తానె తోడై యుండును॥మంచి॥

3. శత్రువుల మధ్యలో మాకు భోజనం - అభిషేకం ఆనందం కృపాక్షేమము
బ్రతుకు నిండగా పొంగిపొర్లగా - చిరకాలం ఆయనతో జీవింపగా ॥మంచి॥

## 125. మంచి దేవుడు నా యేసయ్య

మంచి దేవుడు నా యేసయ్య - చింతలన్నీ బాపునయ్యా
హృదయ వాంఛతో చేరిన వారికి - శాంతి జీవము ఇచ్చునయా
మహిమ ఘనతా ప్రభావము నీకే ॥2॥

1. కృపల వెంట కృపను చూపి - విడువక నీ కృపలను చూపిన ॥2॥
కృప గల నా యేసు రాజా - నీ కృప నాకు చాలునయా ॥2॥మహిమ

2. మహిమ వెంట మహిమ నొసగి - నీ రూపమున నన్ను మార్చి
మహిమలో నీవుండు చోటికి - మమ్ము ప్రేమతో పిలిచితివి ॥2॥మహిమ

3. జయము వెంట జయము నిచ్చి - జయ జీవితము మాకు ఇచ్చి ॥2॥
జయశీలుడు నా యేసు ప్రభువని - జయము జయమని పాడెదను ॥2॥మహిమ

## 126. మనకై యేసు మరణించె

మనకై యేసు మరణించె మన పాపముల కొరకే
నిత్య జీవము నిచ్చుటకే సత్యుండు సజీవుడాయె

1. తృణీకరింపబడె - విసర్జింపబడెను
దు:ఖా క్రాంతుడాయె వ్యసనములు భరించెను ॥మన॥

2. మన వ్యసనములు వహించెను - మన దు:ఖముల భరించెను
మనమెన్నిక చేయకయే - మన ముఖముల ద్రిప్పితిమి ॥మన॥

3. మన యతిక్రమముల కొరకు - మన దోషముల కొరకు
మన నాధుడు శిక్షనొందె - మనకు స్వస్థత కలిగె ॥మన॥

4. గొర్రెలవలె తప్పితిమి - పరుగిడితిమి మనదారిన్
అరుదెందె కాపరియై - అర్పించె ప్రాణమును ॥మన॥

5. దౌర్జన్యము నొందెను - బాధింపబడెను
తననోరు తెరువలేదు - మనకై క్రయధనమీయన్ ॥మన॥

6. ఎదిరింపలే దెవరిన్ - లేదే కపటము నోట
యెహోవా నలుగ గొట్టెన్ - మహా వ్యాధిని కలిగించెన్ ॥మన॥

7. సిలువలో వ్రేలాడెన్ - సమాధిలో నుండెనే
సజీవుండై లేచెన్ - స్తోత్రము హల్లెలూయ ॥మన॥

## 127. మహిమ నీకె ప్రభు

మహిమ నీకె ప్రభు ఘనత నీకె ప్రభూ
స్తుతియూ మహిమ ఘనతయూ ప్రభావమూ నీకే ప్రభూ
ఆరాధనా ఆరాధన.... (2) ప్రియ యేసు ప్రభునకే నా యేసు ప్రభునకే

1. సమీపింపరాని తేజస్సునందు వసియించు అమరుండవే
శ్రీమంతుడవే సర్వాధిపతివే నీ సర్వం నాకిచ్చితివే ॥ఆరాధన॥

2. ఎంతో ప్రేమించి నాకై ఏతెంచి ప్రాణము నర్పించితివే
విలువైన రక్తం చిందించి నన్ను - విమోచించితివే ॥ఆరాధన॥

3. ఆశ్చర్యకరమైన నీ వెలుగులోనికి - నను పిలచి వెలిగించితివే
నీ గుణాతిశయముల్ ధరనే ప్రచురింప - ఏర్పరచు కొంటివే ॥ఆరాధన॥

4. రాజులైన యాజక సమూహముగా ఏర్పరచబడిన వంశమై
పరిశుద్ధజనమై నీ సొత్తైన ప్రజగా నన్ను చేసితివే ॥ఆరాధన॥

## 128. మార్గము జూపుము యింటికి

మార్గము జూపుము యింటికి - నా తండ్రి యింటికి
మాధుర్య ప్రేమ ప్రపంచము - చూపించు కంటికి

1. పాపమమతలు - పారిపోయిననాకు - ప్రాప్తించే క్షామము
పశ్చాత్తాపమునొంది - తండ్రి క్షమ గోరుదు-పంపుము క్షేమము
ప్రభునీదు సిలువ - ముఖము చెల్లనినాకు - పుట్టించె ధైర్యము ॥మార్గ॥

2. ధనమే సర్వంబనుచు - సుఖమే స్వర్గంబనుచు - తండ్రినివీడితి
ధరణి భోగములెల్ల - బ్రతుకు ధ్వంసము చేయ - దేవా నిన్ చేరితి
దేహీయని నీవైపు - చేతులెత్తిన నాకు - దారిని జూపుము ॥మార్గ॥

3. దూరదేశములోన బాగుందుననుకొనుచు - తప్పితి మార్గము
తరలిపోయిరి నేను - నమ్మిన హితులెల్ల తరిమే దారిద్ర్యము
దాక్షిణ్యమూర్తి నీ దయ నాపై కురిపించి ధన్యుని చేయుము ॥మార్గ॥

4. అమ్మకొంటిని నన్ను అధముడొకనికినాడు ఆకలి బాధలో
అన్యాయమయిపోయె - పందులు సహవెలివేయ అలవడెను వేదన
అడుగంటె అవినీతి - మేల్కొనియే మానవత - ఆశ్రయము జూపుమా ॥మార్గ॥

5. కొడుకునే కాదనుచు - గృహమే చెఱసాలనుచు కోపించి వెళ్ళితి
కూలివానిగనైన - నీయింట పనిచేసి కనికరమే కోరుదు
కాదనకు నా తండ్రి దిక్కెవ్వరునులేరు - క్షమియించి బ్రోవుము ॥మార్గ॥

6. నా తండ్రినను జూచి పరుగిడుచు యేతెంచి నాపైబడి యేడ్చెను
నవజీవమును కూర్చి యింటికి తోడ్కొని వెళ్ళి నన్ను దీవించెను
నా జీవితకథయంత యేసుప్రేమకు ధరలో - సాక్ష్యమైయుండును ॥మార్గ॥

## 129. యెహోవా నాకు వెలుగయ్యే

యెహోవా నాకు వెలుగయ్యే – యెహోవా నాకు రక్షణయే
నా ప్రాణ దుర్గమయే నేను ఎవరికి ఎన్నడు భయపడను (2) ॥యె॥

1. నా తల్లియు నా తండ్రియు ఒకవేళ విడచినను
ఆపత్కాలమున చెయ్యి విడువకను యెహోవా నన్ను చేరదీయును (2) ॥యె॥

2. నా కొండయు నా కోటయు నా ఆశ్రయము నీవే (2)
నేను ఎల్లప్పుడు ప్రభు సన్నిధిలో స్తుతిగానము చేసెదను (2) ॥యె॥

3. నాకు జ్ఞానమును ఉపదేశమును ఆలోచన అనుగ్రహించె (2)
నీ ఆజ్ఞలలో జీవించుటకు కృపతో నింపి కాపాడుము (2) ॥యె॥

## 130. యెహోవా నా బలమా –

యెహోవా నా బలమా – యధార్థమైనది నీ మార్గం
పరిపూర్ణమైనది నీ మార్గం ॥యెహోవా॥

1. నా శత్రువులు నను చుట్టినను – నరకపు పాశము లరికట్టినను
వరదవలె భక్తిహీనులు పొర్లిన – వదలక నను ఎడబాయని దేవా ॥యె॥

2. మరణపుటురులలో మరువక మొఱలిడు – ఉన్నతదుర్గమై రక్షణ శృంగమై
తన ఆలయములో నా మొఱవినెను – అదరెను ధరణి భయకంపముచే ॥యె॥

3. నా దీపమును వెలిగించువాడు – నా చీకటిని వెలుగుగ జేయున్
జలరాశుల నుండి బలమైన చేతితో – వెలుపల జేర్చిన బలమైన దేవుడు ॥యె॥

4. పౌరుషము గల ప్రభు కోపింపగ – పర్వతముల పునాదులు వణకెను
తన నోట నుండి వచ్చిన అగ్ని – దహించివేసెను వైరుల నెల్లన్ ॥యె॥

5. మేఘములపై ఆయన వచ్చును – మేఘములను తన మాటుగ జేయుచు
ఉరుములు మెఱుపులు మెండుగ జేసి – అపజయమిచ్చును అపవాదికిని ॥యె॥

6. దయగలవారిపై దయ చూపించును – కఠినులయెడల వికటము చూపును
గర్విష్టుల యొక్క గర్వము నణచును – సర్వము నెరిగిన సర్వాధికారి ॥యె॥

7. నా కాళ్ళను లేడి కాళ్ళగ జేయును – ఎత్తయిన స్థలములో శక్తితో నిలిపి
రక్షణ కేడెము నా కందించి – అక్షయముగ తన పక్షము జేర్చిన ॥యె॥

8. యెహోవా జీవము గల దేవా – బహుగా స్తుతులకు అర్హుడ నీవు
అన్యజనులలో ధన్యత జూపుచు – హల్లెలూయ స్తుతిగానము జేసెద ॥యె॥

## 131. యెహోవా నీ నామము

యెహోవా నీ నామము ఎంతో బలమైనది ॥2॥

1. మోషే ప్రార్థించగా మన్నాను కురిపించితివి
యెహోషువ ప్రార్థించగా సూర్యచంద్రుల నాపితివి ॥యె॥

2. నీ ప్రజల పక్షముగా యుద్ధములు చేసినదేవా
అగ్నిలో పడవేసిన భయమేమి లేకుండిరి ॥యె॥

3. సింహాల బోనైనను - సంతోషముగా వెళ్ళిరి
ప్రార్థించిన వెంటనే రక్షించే నీ హస్తము ||యె||

4. చెరసాలలో వేసిన - సంకెళ్ళతో బిగియించిన
సంఘము ప్రార్థించగా సంకెళ్ళు విడిపోయెను ||యె||

5. పౌలు సీలను బంధించి చెరసాలలో వేసినా
పాటలతో ప్రార్థించగా - చెరసాల బ్రద్దలాయె ||యె||

## 132. యెహోవాను గానము

యెహోవాను గానము చేసెదము ఏకముగా - మనకు రక్షకుడాయనే
ఆయన మహిమ పాడెదము - ఆయనను వర్ణించెదము - ఆయనే దేవుడు మనకు

1. యుద్ధాశూరుడేహోవా - నా బలము నా గానము
నా పితరుల దేవుడు - ఆయన పేరు యెహోవా ||యెహో||

2. ఫరో రథముల సేనలను - తన శ్రేష్టాధిపతులను
ఎఱ్ఱ సముద్రములోన - ముంచివేసె నెహోవా ||యెహో||

3. నీ మహిమాతిశయమున - కోపాగ్ని రగులజేసి
చెత్త వలె దహించెదవు - నీపై లేచువారిని ||యెహో||

4. దోపుడు సొమ్ము పంచుకొని - ఆశ దీర్చుకొందును
నా కత్తి దూసెదను - అని శత్రువనుకొనెను ||యెహో||

5. వేల్పులలో నీ సముడెవడు - పరిశుద్ధ మహనీయుడా
అద్భుతమైన పూజ్యుడా - నీ వంటి వాడెవడు ||యెహో||

6. ఇశ్రాయేలీయులంతా - ఎంతో సురక్షితముగా
సముద్రము మధ్యను - ఆరిన నేలను నడచిరి ||యెహో||

## 133. యెహోవా ప్రసన్నత చూడాలని

యెహోవా ప్రసన్నత చూడాలని - ఆయన ఆలయంలో - ధ్యానించాలని
అడిగితిని ఒక వరం - వెదకితినే అనుక్షణం

1. నా తల్లి తండ్రులు నన్ను విడిచినను - సొమ్మసిల్లినే శోకించినను (2)
యెహోవా నన్ను చేరదీయును - ఆయనె నన్నోదార్చును

2. అంధకారము నన్ను ఆవరించినా - శత్రువు నన్ను చుట్టిముట్టినా (2)
యెహోవా నాకు వెలుగు - రక్షణయై యున్నాడు

## 134. యేసయ్యా నీ నామ గానం

యేసయ్యా నీ నామ గానం - నే పాడెద జీవితాంతం
శోదన వేదన బాధలు కల్గిన (2) - నే పాడెద శాంతిగీతం
హల్లెలూయ... ఆమెన్ హల్లెలూయ (4)

1. జీవాధిపతివైన దేవ నిత్యం జీవం నాకొసగినావా (2)
జీవజలమై జీవాహారముగా పరమునే విడిచినావా ॥హల్లె॥

2. నీమాటే నా నోట పాటగా ప్రభు నీ మాటే నా బ్రతుకుబాటగా (2)
ప్రకటింతునయ్యా నీ సిలువవార్త - ప్రాణమున్నంతవరకు ॥హల్లె॥

## 135. యేసయ్య మాట జీవపు ఊట

యేసయ్య మాట జీవపు ఊట - పరముకు నడిపించు బాట

1. కత్తివలె ఖండించును - సుత్తి వలె సరిచేయును
విలువైనది బలమైనది - నా యేసుని నోటి మాట

2. దీపం వలె వెలుగిచ్చును - అద్దంవలె నను చూపును
విలువైనది బలమైనది - నా యేసుని నోటి మాట

3. తేనె వలె మధురము - నూనె వలె శ్రేష్ఠము
విలువైనది బలమైనది - నా యేసుని నోటి మాట

## 136. నిన్నే నిన్నే కొలుతునయ్యా

(యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా)
నిన్నే నిన్నే కొలుతునయ్యా నీవే నీవే నా రాజువయ్యా
యేసయ్యా యేసయ్యా యేసయ్యా యేసయ్యా

1. కొండలలో లోయలలో అడవులలో ఎడారులలో
నన్ను గమనించినావా నన్ను నడిపించినావా -యేసయ్యా (4) ॥నిన్నే॥

2. ఆత్మీయులే నన్ను అవమానించగా అన్యులే నన్ను అపహసించగా
అండ నీవైతివయ్యా నా కొండ నీవే యేసయ్యా యేసయ్యా (4) ॥నిన్నే॥

3. మరణచ్ఛాయలలో మెరిసిన నీ ప్రేమ నలిగిన బ్రతుకున కురిసిన నీ కృప
నన్ను బలపరచెనయ్యా నిన్నే ఘనపరతునయ్యా - యేసయ్యా (4) ॥నిన్నే॥

4. వంచన వంతెన ఒరిగిన భారాన పొసగక విసిగిన విసిరే కెరటాన
కలలా కడతేర్చినావా నీ వలలో నన్ను మోసినావా - యేసయ్యా (4) ॥నిన్నే॥

## 137. యేసు నాతో ఉంటే చాలు

యేసు నాతో ఉంటే చాలు నాకీ లోకంలో ఏది అక్కరలేదు (2)
నీతో స్నేహం సహవాసం నాకెంతో మేలు ॥యేసు॥

1. నీవే జీవం జీవాహారం నీవెనా ఆకలి తీర్చేదేవుడ నీవె
నీవే జీవాజల ఊటనీవె నాదాహం తీర్చెదేవుడ నీవె (2)
నీవె నాకు ఆశాకిరణం నన్ను నడిపె వెలుగుదీపం (2) ॥యేసు॥

2. నీవె సత్యం సత్యవాక్యం నీవే నా చీకటి బాపిన జ్యోతిర్మయుడా
నీవె సర్వం సర్వసంపద నీవె నా కలిమి - బలము నీవే దేవా
నీవె నాకు రక్షణకవచం నన్ను నడిపె ఆత్మదీపం (2) ॥యేసు॥

## 138. యేసుతో ఠీవిగాను పోదమా

యేసుతో ఠీవిగాను పోదమా అడ్డుగా వచ్చువైరి గెల్వను -యుద్దనాదంబుతో బోదము

1. రారాజు సైన్యమందు జేరను - ఆరాజు దివ్యసేవ జేయను
రారాజు ముందుగా ధ్వజము బట్టి నడువగా - యేసుతో ఠీవిగాను వెడలను॥యేసు॥

2. విశ్వాస కవచమును ధరించుచు - ఆరాజు నాజ్ఞమదిని నిల్పుచు
అనుదినంబు శక్తిని బొందుచున్న వారమై - యేసుతో ఠీవిగాను వెడలెను ॥యేసు॥

3. శోధనలు మనల చుట్టి వచ్చినా - సాతాను అంబులెన్ని తగిలినా
భయములేదు మనకిక ప్రభువుచెంత నుందుము-యేసుతో ఠీవిగాను వెడలెను

4. ఓ యువతి యువకులారా జేరుడీ - శ్రీ యేసురాజ వార్త చాటుడీ
లోకమంత ఏకమైలోక నాథుగెల్వను - సాధనంబెవరు నీవు నేనెగా ॥యేసు॥

## 139. యేసు పరిశుద్ధ నామమునకు

యేసు పరిశుద్ధ నామమునకు - ఎప్పుడు అధిక స్తోత్రమే

1. ఇహపరమున - మేలైన నామము శక్తి కల్గినట్టి నామమిది
పరి-శుద్ధులు స్తుతించు నామమిది (2) ॥యేసు॥

2. సైతానున్ పాతాళ - ముననుజయించు వీరత్వము గల నామమిది
జయ-మొందెదము యీ నామమున (2) ॥యేసు॥

3. నశించు పాపుల రక్షించ లోకమున కేతెంచిన నామమిది
పరలోకమున జేర్చు నామమిది (2) ॥యేసు॥

4. ఉత్తమ భక్తులు - పొగడి స్తుతించు ఉన్నత దేవుని నామమిది
లోకమంతా ప్రకాశించె నామమిది (2) ॥యేసు॥

5. శోధనా గాధల - కష్టసమయాన ఓదార్చి నడుపు నామమిది
ఆటంకములు తీసివేయు నామమిది (2) ॥యేసు॥

## 140. రండి యుత్సాహించి పాడుదము

రండి యుత్సాహించి పాడుదము - రక్షణ దుర్గము మన ప్రభువే

1. రండి కృతజ్ఞత స్తోత్రముతో - రారాజు సన్నిధి కేగుదము
సత్ప్రభు నామము కీర్తనలన్ - సంతోషగానము చేయుదము ॥రండి॥

2. మన ప్రభువే మహదేవుండు - ఘన మహాత్మ్యము గల రాజు
భూమ్యాకాశపు లోయలను - భూధర శిఖరము లాయనవే ॥రండి॥

3. సముద్రపు సృష్టించె నాయనదే - సత్యుని హస్తమే భువి జేసెన్
ఆయన దైవము పాలితుల - ఆయన మేపెడి గొఱ్ఱెలము ॥రండి॥

4. ఆ ప్రభు సన్నిధి మోకరించి - ఆయన ముందర మ్రొక్కెదము
ఆయన మాటలు గైకొనిన - నయ్యవి మనకెంతో మేలగును ॥రండి॥

5. అతి పరిశుద్ధ దేవునికి తగు స్తుతి మహిమలు కల్గుగాక
ఆదిని యిప్పుడు నెల్లప్పుడు నయినట్లు యుగముల నౌను ఆమేన్ ॥రండి॥

## 141. రండి యెహోవాను గూర్చి

రండి యెహోవాను గూర్చి ఉత్సాహగానము చేసెదము
ఆయనే మన పోషకుడు నమ్మదగిన దేవుడని
ఆహా ... హల్లెలూయా ఆహా .... హల్లెలూయా

1. కష్టనష్టములెన్నున్న పొంగు సాగరమెదురైన
ఆయనే మన ఆశ్రయం ఇరుకులో ఇబ్బందులలో ॥రండి॥

2. విరిగి నలిగిన హృదయముతో దేవదేవుని సన్నిధిలో
అనిశము ప్రార్థించిన కలుగు ఈవులు మనకెన్నో ॥రండి॥

3. త్రోవ తప్పిన వారలను చేరదీసే నాధుడని
నీతి సూర్యుండాయెనేనని నిత్యము స్తుతి చేయుదము ॥రండి॥

## 142. రండీ రండీ యేసుని

రండీ రండీ యేసుని యొద్దకు రమ్మనుచున్నాడు

అ.ప ప్రయాసపడి భారము మోయువారలు - ప్రభుని చెంతకు పరుగిడి వేగమె...

1. యేసుని పిలుపు వినియునింక... యోచింపరేల
అవనిలో అగచాట్లపాలైన ... అబ్బదు శాంతి ఆత్మకునిలలో ॥రండి॥

2. కరువు రణము మరణము చూచి కలుగదు మారు మనస్సు
యూదులు తిరిగి వచ్చుచున్నారు ప్రవచనములు సంపూర్ణములాయెను ॥రండి॥

3. ప్రభుయేసు నీకొరకై తనదు ప్రాణము నిచ్చెకదా
సిలువను రక్తము చిందించియును బలియాయెను యా ఘనుడు మనకై ॥రండి॥

4. యేసుని నామము నందే పరమని - వాసము దొరుకును
ముక్తిని పాప విమోచనమును - శక్తిమంతుడు యేసే యిచ్చును ॥రండి॥

5. నేనే మార్గము నేనే సత్యము - నేనే జీవమును
నేను గాకింకెవరు లేరని యెంచి చెప్పిన యేసుని యొద్దకు ॥రండి॥

## 143. రాజాధిరాజా రావే - రాజుయేసు

రాజాధిరాజా రావే - రాజయేసు రాజ్యమేలరావే
రాజులకు రాజువై రావే - రవి కోటి తేజయేసు రావే
ఓ..... మేఘ వాహనంబు మీదవేగమే - ఓ... మించువై భవంబు తోడవేగమే

1. ఓ... భూజనంబులెల్ల తేరి చూడగా - ఓ... నీజనంబు స్వాగతంబు నీయగ
నీ రాజ్య స్థాపనంబు చేయ భూరాజులెల్ల గూలిపోవ
భూమి యాకశంబు మారిపోవ నీ మహా ప్రభాహమున వేగ

2. ఆ.... ఆకశమున దూతలార్భటింపగ – ఆ... ఆదిభక్త సంఘ సమేతంబుగా
ఆకశంబు మధ్య వీధిలోన – ఏకమై మహాసభచేయ
లోకనాథ! నీ మహిమలోన మాకదే మహానంద మౌగ

3. ఓ... పరమ యెరుషలేమా పుణ్యసంఘుమా! – ఓ... గొర్రెపిల్ల క్రీస్తుపుణ్య సంఘుమా
పరమ దూతలారా! భక్తులారా! పౌలపోస్తులారా! – పెద్దలారా!
గొర్రెపిల్ల యేసురాజు పేర – క్రొత్తగీతమెత్తి పాడరారా

## 144. రేయిపగలు నీపాద సేవే

రేయిపగలు నీపాద సేవే – జీవదాయక చేయుట మేలు
సాటి లేని దేవుడ నీవె – నాదు కోట కొండయు నీవే

1. పరమపురిలో వరదా నిరతం – దూత గణములు స్తుతులను సల్పి
శుద్ధుదా పరిశుద్ధుడవంచు – పూజనొందే దేవుడ నీవే ॥రేయి॥

2. జిగట మన్నే మానవులంతా – పరమ కుమ్మరి ప్రభుడవు నీవే
సృష్టికర్తను మరచి జనులు – సృష్టిని పూజింపతగునా ॥రేయి॥

3. పెంటకుప్పల నుండి దీనుల – పైకిలేపు ప్రభుడవు నీవే
గర్వమణచి గద్దెలు దింపి – ఘనులనైన మేపవగడ్డి ॥రేయి॥

4. నరుల నమ్ముట కంటె నిజముగ – నీదు శరణ శరణం దేవా
రాజులను ధర నమ్ముట కంటె – రాజరాజవు నాకాశ్రయము ॥రేయి॥

5. అగ్ని వాసన నంటకుండా – అబెద్న గోలతో నుండిన దేవా
దానియేలును సింహపు బోనులో – ఆదుకున్న నాథుడ నీవే ॥రేయి।

6. పరమ గురుడవు ప్రభులకు ప్రభుడవు పరము – జేర్చె పదము నీవే
అడుగు జాడలో నడచిన హానోకు పరము చేరె ప్రాణము తోడ ॥రేయి॥

7. మృతుల సహితము లేపినావు – మృతిని గెల్చి లేచినావు
మృతుల నెల్ల లేపేవాడవు మృత్యువును మృతి చేసినావు ॥రేయి॥

## 145. లెక్కించలేని స్తోత్రముల్ దేవా

లెక్కించలేని స్తోత్రముల్ దేవా ఎల్లప్పుడు నే పాడెదన్
ఇంతవరకు నా బ్రతుకులో నీవు చేసిన మేళ్ళకై ॥లెక్కి॥

1. ఆకాశ మహాకాశముల్ దాని క్రిందున్న ఆకాశము
భూమిలో కనబడునవన్నీ ప్రభువా నిన్నే కీర్తించున్ ॥లెక్కి॥

2. అడవిలో నివసించువన్నీ సుడిగాలియు, మంచును
భూమిపై నున్నవన్నీ దేవా నిన్నే పొగడును ॥లెక్కి॥

3. నీటిలో నివసించు ప్రాణుల్ ఈ భువిలోని జీవరాసులు
ఆకాశమున ఎగురునవన్నీ ప్రభువా నిన్నే కీర్తించున్ ॥లెక్కి॥

## 146. లెమ్ము తేజరిల్లుము

లెమ్ము తేజరిల్లుము నీకు వెలుగు వచ్చియున్నది
యెహోవా మహిమ నీపై ప్రకాశముగా నుదయించె

1. జనములు నీదు వెలుగునకు పరుగెత్తి వచ్చెదరు
రాజులు నీదు ఉదయ కాంతికి వచ్చెదరు ॥లెమ్ము॥

2. సముద్ర వ్యాపారము - నీ వైపు త్రిప్పబడును
జనముల ఐశ్వర్యము - నీ యొద్దకు వచ్చును ॥లెమ్ము॥

3. దేవదారు సరళగొంజి - చెట్లు నీ ఆలయమునకు
తేబడును నీదు పాద స్థలము మహిమ పరచెదను ॥లెమ్ము॥

4. నిన్ను శాశ్వతమైన శోభాతి శయముగ జేతున్
బహు తరములకు సంతోష - కారణముగ జేసెదను ॥లెమ్ము॥

5. వారిలో ఒంటరియైన వాడు పది వందలగును
ఎన్నికలేనివాడు - బలమైనట్టి జనమగును ॥లెమ్ము॥

## 147. వాక్యమే శరీర ధారియై వశించెను

వాక్యమే శరీర ధారియై వశించెను - జీవమై శరీరులను వెలిగింపను ఆ.. ఆ... ఆ...

1. కృపయు సత్యములు - హల్లెలూయా నీతి నిమ్మళము - హల్లెలూయా
కలిసి మెలిసి భువిలో దివిలో ఇలలో సత్యము మొలకై నిలచెను ॥వాక్య॥

2. ఆశ్చర్యకరుడు - హల్లెలూయా, ఆలోచనకర్త హల్లెలూయా
నిత్యుడైన తండ్రి దేవుడు నీతిసూర్యుడు భువినుదయించెను ॥వాక్య॥

3. పరమదేవుండే హల్లెలూయా - నరులలో నరుడై హల్లెలూయా
కరము చాచి - కనికరించి మరుజన్మములో మనుజుల మలచే ॥వాక్య॥

## 148. వివాహ మన్నది పవిత్రమైనది

వివాహ మన్నది పవిత్రమైనది - ఘనుడైన దేవుడు ఏర్పరచినది

1. ఎముకలలో ఒక ఎముకగా దేహములో సగ భాగముగా
నారిగా సహకారిగా స్త్రీని నిర్మించినాడు దేవుడు ॥వి॥

2. ఒంటరిగా ఉండరాదని - జంటగా ఉండమేలని
శిరస్సుగా నిలవాలని - పురుషుని నియమించినాడు దేవుడు ॥వి॥

3. దేవునికి అతి ప్రియులుగా - ఫలములతో వృద్ధి పొందగా
వేరుగానున్న వారిని ఒకటిగ ఇల చేసినాడు దేవుడు ॥వి॥

## 149. సంతోషముతో నిచ్చెడు వారిని

సంతోషముతో నిచ్చెడు వారిని నెంతో దేవుడు ప్రేమించున్
వింతగ వలసిన దంతయు నిజమని వినయ మనసుగల విశ్వాసులకును ॥సం॥

1. అత్యాసక్తితో నధిక ప్రేమతో నంధకార జనులందరకు
సత్యసువార్తను జాటించుటకై సతతము దిరిగెడు సద్భక్తులకు ॥సం॥
2. వేద వాక్యమును వేరువేరు గ్రా - మాదుల నుండెడు బాలురకు
సాధులు ప్రభుని సు-బోధలు నేర్పెడి సజ్జన క్రైస్తవోపాధ్యాయులకు ॥సం॥
3. దిక్కెవ్వరు లేకుండెడి దీనుల - తక్కువలన్నిటి దీర్చుటకై
నిక్కపురక్షణ - నీద్దరలోనలు ప్రక్కలలో ప్రకటించుట కొరకై ॥సం॥
4. ఇయ్యండి మీకీయంబడునని - యియ్యం గల ప్రభుయేసనెను
ఇయ్యదిమరువక - మదిని నుంచుకొని
యియ్యవలెను - మన యీవుల నింకను ॥సం॥
5. భక్తి గలిగి ప్రభు పనికి వచ్చుట బహు యుక్తమటంచును దారితితో
శక్తి కొలది మన భుక్తి నుండి యాశక్తితో నిరతము నియ్యవలెను ॥సం॥

## 150. సందేహమేల - సంశయమదేల

సందేహమేల - సంశయమదేల ప్రభుయేసు గాయములను
పలికించుచూడు - గాయములో నీ వ్రేలు - తాకించి చూడు

1. ఆ ముండ్ల మకుటము నీకై - ధరియించెనే - నీపాప శిక్షను యేసు - భరియించెనే
ప్రవహించె రక్తధార నీ కోసమే కడు ఘోర హింస నొందె - నీ కోసమే ॥సందే॥
2. లోకాన ఎవ్వరు నీకై మరణించరు - నీ శిక్షలను భరియింప సహియింపరు
నీ తల్లియైన గాని నిన్ను మరచునే - ఆ ప్రేమ మూర్తి నిన్ను మరువజాలునా॥సందే॥
3. ఎందాక యేసుని నీవు ఎరుగనందువు?
ఎందాక హృదయము బయట నిలువ మందువు?
యేసయ్య ప్రేమ నీకు లోకువాయెనా - యేసయ్య సిలువ సువార్త చులకనాయెనా?
4. ఈలోక భోగములను వీడజాలవా? - సాతాను బంధకమందు సంతసింతువా?
యేసయ్య సహనము తోడ చెలగాటమా? - ఈనాడు రక్షణదినము గ్రహియించుమా!

## 151. సజీవుడేసుని రక్తములో

సజీవుడేసుని రక్తములో కడుగబడిన జనమా
సమాధి గెలిచిన దేవునిచే నాటబడిన వనమా

అ. యువజనమా - యేసులో బలపడుమా - జడియకుమా - యేసుకై పరుగిడుమా
1. జీవితకాలం స్వల్పం - యవ్వన మెంతో శ్రేష్టం
నీ యవనబలం యేసుకై వాడిన జీవితమే ఫలవంతం
2. ఆకర్షించే లోకం - ఆశల నాశనకూపం
లోకాశలను జయించుచు సాగిన చేరెదవు పరలోకం
3. దేవుని తోటయే సంఘం - పని చేయుట నీ ధర్మం
నీ వరములను రెట్టింపు చేసిన పొందెదవు బహుమానం

## 152. సమయమిదే - సమయమిదే

సమయమిదే - సమయమిదే సంఘమా సమయమిదే
సీయోనులో చేరుటకు సంఘము సమయమిదే

1. చూడుము భూమిమీద - పాపచీకటి క్రమ్మియున్నది
జ్యోతివలె జీవించు - జీవవాక్యము పట్టుకొని ॥సమయ॥

2. ధూళిదులుపుకొనుము - నీవు మెడకట్లు విప్పుకొనుము
సుందరమైన వస్త్రము - వేగము ధరించి సిద్ధపడుము ॥సమయ॥

3. నిలువుము సత్యముకై - సువార్తకై పోరాడుము
సేవను చేసి నీవు - త్యాగము జేయుము ప్రాణమును ॥సమయ॥

4. సీయోను శత్రువులు - సిగ్గుపడుదురు నిశ్చయముగా
సీయోను నీ పరుగు - తుదముట్టించుము త్వరితముగా ॥సమయ॥

5. సీయోనులో వశించు - సర్వశక్తుడు నీ ద్వారా
శోధింప ఈ దినము - మార్పునొందుము స్ఫటికముగా ॥సమయ॥

6. పిలుపుకు తగినట్లుగా - నీవు నడువుము ప్రభుయేసులో
ప్రేమలోనే నిలువుము - నిత్యజీవము చేపట్టుము ॥సమయ॥

7. సీయోను రారాజు - నిన్ను చూచి యేతెంచెను
మహిమగల కిరీటం - నీకు ఆయన ఇచ్చును ॥సమయ॥

## 153. సమర్పణ చేయుము ప్రభువునకు

సమర్పణ చేయుము ప్రభువునకు నీ దేహము - ధనము సమయమును

1. అబ్రహామును అడిగెను ప్రభువపుడు - ఇస్సాకును అర్పణ యిమ్మనెను
నీ బిడ్డల సేవకు నిచ్చెదవా - నీ విచ్చెదవా ॥సమ॥

2. ప్రియము దేవునికి హేబెలుబలి - హేయము కయీనుని అర్పణము
కళంకము కల్మషమంటనిది - నీవిచ్చెదవా ॥సమ॥

3. ఐదు రొట్టెలు చేపలు రెండు - ఐదువేలకు ఆహారముగా
అర్పించెనా బాలుడాకటి వేళ - అట్లిచ్చెదవా ॥సమ॥

4. ప్రభుని ప్రేమించిన పేదరాలు - కాసులు రెండిచ్చెను కానుకగా
జీవనమంతయు దేవునికిచ్చెన్ - నీవిచ్చెదవా ॥సమ॥

5. నీ దేహము దేవుని ఆలయము - నీ దేవుడు మలచిన మందిరము
సజీవ యాగముగా నిచ్చెదవా - నీ విచ్చెదవా ॥సమ॥

## 154. సర్వోన్నతుని చాటున

సర్వోన్నతుని చాటున నివసించెడివాడే
సర్వశక్తుని నీడను విశ్రమించును - పరమధన్యత యిదియే

అ. తన రెక్కల క్రింద ఆశ్రయము - తల రెక్కలతో కప్పును (3)

1. ఆయనే నా ఆశ్రయము - నా కోటయు దుర్గమును
ఆయనే సత్యము నాకేడెమును - నేనమ్ము కొను దేవుడు ॥తన॥

2. పగటి బాణముకైన - రాత్రి భయమునకైన
చీకటిలో తిరుగు తెగునకైన - నేనేమి భయపడను ॥తన॥

3. వేయి పదివేలు - కుడిప్రక్కను కూలినను
దయచూపు దేవుడు నీ కుండ - అపాయము రాదు ॥తన॥

4. నీ ప్రభు వా శ్రయమే - యెహోవా నివాసం
అపాయము తెగులు - నీగుడారము సమీపించవు ॥తన॥

5. నీదు మార్గంబులలో నిన్ను దూతలు కాయున్
పాదములకు రాయి తగులకుండ - నిన్నెత్తుకొందురు ॥తన॥

6. కొదమ సింహాముల - నాగుబాముల నణచెదవు
అతడు నా నామము నెరిగెను - అతని తప్పించెదన్ ॥తన॥

## 155. స్వచ్ఛంద సీయోనువాసి

స్వచ్ఛంద సీయోనువాసి సర్వాధికారి కస్తూరి పూరాసి

అ. వర్తమాన భూత-భవి-ష్యత్కాల వాసి
అల్ఫాయు ఓ మెగయు తానే - ఆద్యంతము మన యేసే

1. ఇదిగో నేనొక నిబంధనను - అద్భుతముగ జేతున్
నీ ప్రజలందరి యెదుట - పరిశోధింప జాలని మహాపనులెల్ల ప్రభువే
లెక్కలేని అద్భుతముల్ - మక్కువతో చేయువాడు

2. సంగీత నాదములతోడ - సీయోనుపురము - సొంపుగను చేరితిమి
శాశ్వత సంతోషము మా - శిరములపై వెలసెన్
దు:ఖము నిట్టూర్పును పోయెన్ - మిక్కిలి ఆనందము గల్గెన్

3. నీలముల పునాదులు వేసి నీలాంజనములతో
మాణిక్యమణులతో సువర్ణ సునీయములతో సూర్యకాంతముతో
ప్రశస్త రత్నములతో ప్రవిమలముగ నిను గట్టెదను

4. సుమములహారము సంతోషానంద తైలము నీవే
స్తుతి వస్త్రమును నీవే - ఉల్లాసవస్త్రంబు నీవే విడుదలయు నీవే
హిత వత్సరము విముక్తి ఆత్మాభిషేకము నీవే

5. జలములోబడి దాటునపుడు - బలమై యుండెదను
నీ తోడై యుండెదను - నదులలోబడి వెళ్ళునపుడు నీపై పారవు
అగ్నిమధ్యను నడచినను - జ్వాలలు నిను కాల్చగలేవు

6. ఇత్తడి తలుపులు పగులగొట్టెద యినుప గడియలను
విడగొట్టెదను నేను - అంధకార స్థలములలో నున్నట్టి నిధులను
రహస్యములలో మరుగైన ధనమును నీ కొసంగెదను

7. గర్భమున పుట్టినది మొదలు - తల్లి ఒడిలోన
కూర్చుండినది మొదలు - నేను చంకబెట్టుకొన్న - నాదు ప్రజలారా
ముదిమి వచ్చువరకు నిన్ను ఎత్తుకొను వాడను నేనే

## 156. సాగిలపడి - మ్రొక్కెదము

సాగిలపడి - మ్రొక్కెదము - సత్యముతో ఆత్మతో మన ప్రభుయేసుని ఆ.ఆ.ఆ

1. మోషే కంటె శ్రేష్టుడు - అన్ని మోసముల నుండి విడిపించున్
వేషధారులను - ద్వేషించున్ ఆశతో మ్రొక్కెదము ॥సా॥

2. అహరోను కంటే శ్రేష్టుడు - మన - ఆరాధనకు పాత్రుండు
ఆయనే ప్రధాన యాజకుడు - అందరము మ్రొక్కెదము ॥సా॥

3. ఆలయముకన్న శ్రేష్టుడు - నిజ - ఆలయముగా తానే యుండెన్
ఆలయము మీరేయనెను - ఎల్లకాలము మ్రొక్కెదము ॥సా॥

4. యోనా కంటె శ్రేష్టుడు - ప్రాణ - దానముగా తన్ను అర్పించెన్
మానవులను విమోచించెన్ - ఘనపరచి మ్రొక్కెదము ॥సా॥

5. సోలోమోను కన్న శ్రేష్టుడు - సర్వజ్ఞానమునకు ఆధారుండు
పదివేలలో అతిప్రియుడు - పదిలముగా మ్రొక్కెదము ॥సా॥

6. రాజులకంటె శ్రేష్టుడు - యాజకులనుగా మనలను చేసెన్
రారాజుగ త్వరలో వచ్చున్ - రయముగను మ్రొక్కెదము ॥సా॥

7. అందరిలో అతిశ్రేష్టుడు - మన - కందరికి తానే ప్రభువు
హల్లెలూయకు పాత్రుండు అనుదినము మ్రొక్కెదము ॥సా॥

## 157. సాయంకాలమందున వెలుగు కలిగెను

సాయంకాలమందున వెలుగు కలిగెను - మహిమకు మార్గము కనుగొంటిని
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా - హల్లెలూయా

1. యేసుక్రీస్తు నామములో జీవమున్నది - నీటి మార్గమందున వెలుగున్నది (2)
యవ్వనులు వృద్ధులు పాపమంతటి నుండి-పశ్చాత్తాపపడుటకు సమయమిదేను (2)॥సాయ॥

2. ప్రవక్తల ప్రవచనముల్ నెరవేరుచున్నవి - దేశములన్నియు ముక్కలగుచున్నవి (2)
పెండ్లికుమార్తె తనకు తాను - పెండ్లికుమారుని కొరకు - సిద్ధపడుచున్నది (2) ॥సాయ॥

3. అన్యుల దినములన్నియు లెక్కించబడినవి - ఇశ్రాయేలు మేల్కొనుచున్నది (2)
దేవుడు తన హస్తముతో నమ్మకస్తులందరిని - విడిపించే సమయము - ఆసన్నమైనది (2) ॥సాయ॥

## 158. సీయోను పాటలు సంతోషముగా

సీయోను పాటలు సంతోషముగా పాడుచు సీయోను వెళ్ళుదము

1. లోకాన శాశ్వత ఆనందమేమియు - లేదని చెప్పెను ప్రియుడేసు
పొందవలె నీ లోకమునందు - కొంతకాలమెన్నో శ్రమలు ॥సీయోను॥

2. ఐగుప్తును విడచినట్టి మీరు అరణ్యవాసులే యీ ధరలో
నిత్య నివాసము లేదిలలోన నేత్రాలు కానానుపై నిల్పుడి ॥సీయోను॥

3. మారాను పోలిన చేదైన స్థలముల - ద్వారా పోవలసియున్ననేమి
నీరక్షకుండగు యేసే నడుపును - మారని తనదు మాట నమ్ము ॥సీయోను॥

4. ఐగుప్తు ఆశలన్నియు విడచి - రంగుగ యేసుని వెంబడించి
పాడైన కోరహు పాపంబుమాని - విధేయులై విరాజిల్లుడి ॥సీయోను॥

5. ఆనందమయ పరలోకంబు మనది - అక్కడ నుండి వచ్చునేసు
సీయోను గీతము సొంపుగ కలసి - పాడెదము ప్రభుయేసుకు జై ॥సీయేను॥

## 159. సిలువ చెంత చేరిననాడు

సిలువ చెంత చేరిననాడు - కలుషములను కడిగివేయు
పౌలు వలెను సీలవలెను సిద్ధపడిన భక్తుల జూచి ॥సిలువ॥

1. కొండలాంటి బండలాంటి - మొండి హృదయంబు - మండించు
పండియున్న పాపులనైన - పిలచుచుండె పరము జేర ॥సిలువ॥

2. వందగొర్రెల మందలో నుండి ఒకటి తప్పి ఒంటరియాయె
తొంబది తొమ్మిది గొర్రెలు విడచి - ఒంటరియైన గొర్రెను వెదకన్ ॥సిలువ॥

3. తప్పిపోయిన కుమారుండు తండ్రిని విడచి తరలిపోయె
తప్పు తెలిసి తిరిగి రాగా తండ్రి యతని చేర్చుకొనెను ॥సిలువ॥

4. పాపిరావా పాపము విడిచి పరిశుద్ధుల విందులో చేర
పాపుల గతిని పరికించితివా పాతాళంబే వారి అంతము ॥సిలువ॥

## 160. సిలువలో చిందిన రుధిరం

సిలువలో చిందిన రుధిరం విమోచన క్రయధనమే అది
తీరదు ఆ ఋణము - చాలదు ఏ పణము

1. సర్వపాప పరిహారార్థం రక్తప్రోక్షణం అవశ్యం (2)
ప్రతిపాపి పాపము కొరకె యేసు శుద్ధ రక్తము కార్చె (2)
నీ కోసమే - నా కోసమే - మన కోసమే - ఓ మానవా ॥సిలువలో॥

2. తద్ రక్తం పరమాత్మేవ పుణ్యాదాన బలియాగం (2)
దురితాత్ములను రక్షింప క్రీస్తు శుద్ధ రక్తము కార్చె
నీ కోసమే - నా కోసమే - మన కోసమే - ఓ మానవా ॥సిలువలో॥

3. తన రక్తమిచ్చి దేవుడు సంఘాన్ని సంపాదించె (2)
సంఘమును శుద్ధిచేయ యేసు మ్రానుపై వ్రేలాడె (2)
నీ కోసమే - నా కోసమే - మన కోసమే - ఓ మానవా ॥సిలువలో॥

## 161. సిలువలో బలియైన దేవుని గొఱ్ఱెపిల్ల

సిలువలో బలియైన దేవుని గొఱ్ఱెపిల్ల
విలువైన నీ ప్రేమన్ వివరింతు శ్రీ యేసు

1. ఆ నాటి యూదులే నిన్ను జంపిరను కొంటి -
కాదు కాదయ్యయ్యో నా పాప ఋణమునకే ॥సి॥

2. నా యతి క్రమములకై నలుగ గొట్టబడి
నా దోషముల నీవు - ప్రియముగను మోసితివా ॥సి॥

3. మృదువైన నీ నుదురు - ముండ్లపోట్లచేత
సురూపము లేక - సోలిపోతివా ప్రియుడా ॥సి॥

4. నా రోగముల నీవు నమ్రతతో భరియించి
తృణీకరింపబడి - ప్రాణ మర్పించితివి ॥సి॥

5 వ్యసనాక్రాంతుడవుగా - వ్యాధి ననుభవించి
మౌనము ధరియించి - మరణమైతివా ప్రభువా ॥సి॥

6. నా పాపదోషముచే - నే చచ్చియుండగనే
మరణమై నా కొరకు - మరి తిరిగి లేచితివా ॥సి॥

## 162. సిలువ మోసినావా

సిలువ మోసినావా శ్రమలకోర్చినావా - యేసునాధా
సత్యజీవం - స్వర్గమునకు సుదారి

అ.ప. ఆహా నా దోషములే - మహావేదన బెట్టెనా మోక్షరాజా
సర్వ సత్య సంపూర్ణ ప్రదీప

1. రాతిరియంతను రోదనముచే గెత్సేమనే వనమునందు గడిపి
గొప్ప వేదనముతో - ప్రార్థింపగ తండ్రిని ప్రాణనాధా రక్తధారల్ - నాకై కార్చినావా

2. కత్తుల్ గుదియలతో వచ్చినారా కట్టికొట్టుచు నిను దిట్టినార
కండ్ల గంతల్ గట్టి కొరడాలతోగొట్టి కఠినులంతా ముండ్ల మకుటం మౌదల మొత్తినార

3. కొయ్యనెత్తి కల్వరిగిరి వరకు మొయ్యమనుచు నిను మరి మొత్తినార
మూర్ఖులందరు నీదు మోముపై
నుమియుచున్ మోక్షరాజా యెరుషలేం పురవీధుల ద్రిప్పినారా ॥సి॥

4. జీవజలముల్ జీవమునిచ్చే దేవ దాహమాయెనా ధరయందు నీకు
చేదు గలిపినట్టి - ద్రాక్షరసమునిచ్చి ద్రాగమనిరా దాహముదీరెన నీకు తండ్రి ॥సి॥

5. పంచఖండంబు ప్రజలన్ రక్షింప పంచగాయంబులను పొంది తుదకు
అప్పగింతున్ తండ్రి ఆత్మనిదిగోయుంచున్ జెప్పి నాధా ఆత్మనాకై యర్పణ నిచ్చినావా

6. మరణమై నీవు మరి లేచినావా మరణపు ముల్లునే మరి విరచినావ
మాకు విజయంబిచ్చి మోక్షపురికి మరలా నరిగినావ హల్లెలూయ మళ్ళీవచ్చెదవా ॥సి॥

## 163. సిల్వలో నాకై కార్చెను

సిల్వలో నాకై కార్చెను - యేసు రక్తము - శిలనైన నన్ను మార్చెను - యేసు రక్తము
యేసు రక్తము - ప్రభు యేసు రక్తము - అమూల్యమైన రక్తము - యేసు రక్తము

1. సమకూర్చు నన్ను తండ్రితో యేసు రక్తము - సంధిచేసి చేర్చును - యేసు రక్తము
యేసు రక్తము - ప్రభు యేసు రక్తము - ఐక్యపరచును తండ్రితో యేసు రక్తము

2. సమాధాన పరచును యేసు రక్తము - సమస్యలన్ని తీర్చును యేసు రక్తము
యేసు రక్తము - ప్రభు యేసు రక్తము - సంపూర్ణ శాంతి నిచ్చును - యేసు రక్తము

3. నీతిమంతులుగా చేయును - యేసు రక్తము - దుర్నీతి నంత బాపును-యేసు రక్తము
యేసు రక్తము - ప్రభు యేసు రక్తము-నిబంధన నిలుపును రక్తము - యేసు రక్తము

4. రోగములను బాపును - యేసు రక్తము - దురాత్మల పారద్రోలును - యేసు రక్తము
యేసు రక్తము - ప్రభు యేసు రక్తము - శక్తి బలము నిచ్చును - యేసు రక్తము

## 164. సిలువే నాకు శరణము శరణము

సిలువే నాకు శరణము శరణము - సిలువే నాకు బలము ఎంతో బలము
సిలువ వద్దనే నాకు రక్షణ - ఆ సిలువే నాకు ఆదరణ - ఆ సిలువే నాకు ఆదరణ

1. బరువైన సిలువను మోయలేక - తడబడుచు సుడిబడుచు నా పాపముకై
కలువరికి తనవీపున భారముతో సిలువను మోసెను - భారముతో సిలువను మోసెను

2. కరుకైనా సిలువలో కాళ్ళు చేతులన్ - మేకులతో కొట్టగానే వ్యధనొందెను నాకై
రుధిరమును కార్చెను నా స్థానములో యేసు నిల్చెను - నా స్థానములో యేసు నిల్చెను

3. సిలువలో ఒక భాగము సమర్పణ - మరొక భాగము ప్రాణ త్యాగము
సిలువ దర్శనం చూడగానే సిలువ వద్దనేపడి ఏడ్చితిని - సిలువ వద్దనే పడి ఏడ్చితిని

4. ఆ సిలువవైపు నేను చూస్తు నా సిలువను నేను మోయుచు
గురియొద్దకు చేరుదును - వెనుతిరుగక నడిచెదను - వెను తిరుగక నేను నడిచెదను

## 165. స్తుతించి పాడెదమ్

స్తుతించి పాడెదమ్ స్తుతులకు పాత్రుడా
ఉత్సాహించి పాడెదమ్ ఉదయ సాయంత్రముల్
స్తుతుల సింహాసనం మీద ఆసీనుడా - మా స్తుతి ఆరాధనా నీకే చెల్లింతును (2)

1. గతకాలమంత నీవు మము కాచి కాపాడావు - వెతలన్ని తీర్చావు (2)
గతిలేని మాపై నీవు మితిలేని ప్రేమ చూపి - జతసంఖ్యగా మమ్మును దీవించావు॥స్తు॥

2. కరుణాకటాక్షములన్ కిరీటములుగానూ - ఉంచావు మాతలపై
పక్షిరాజు యవ్వనమువలే మా యవ్వనములంతా - ఉత్తేజపరచి తృప్తినీ ఇచ్చావు॥స్తు॥

## 166. స్తుతించుడి యెహోవా

స్తుతించుడి యెహోవా దేవుని సూర్యచంద్రులారా, పవిత్ర
దూత గణ సేనాధిపతికి - ఉన్నత స్థలములో యెహోవాను స్తుతించుడి

1. కాంతిగల నక్షత్రములారా పరమాకాశమా
ఆకాశ జలమా ఆవిరి హిమమా అగ్ని తుఫాను - మహాసముద్ర -
పర్వతవృక్ష మృగములు పశువులారా - ప్రశంసించుడి ఫలవృక్షములు
పరమతండ్రిని - యెహోవాను స్తుతించుడి

2. రాజులు ప్రజలు న్యాయాధిపతులు అధిపతులారా
బాలురు - యౌవన కన్యక వృద్ధులు ప్రభుని స్తుతించుడి
ప్రాకు జీవులు పలువిధ పక్షులు పాడి స్తుతించుడి - ప్రశంసించుడి
ప్రభావ మహిమలు పరమతండ్రిని యెహోవాను స్తుతించుడి

## 167. స్తుతియించు ప్రియుడా

స్తుతియించు ప్రియుడా - సదా - యేసుని - ఓ... ప్రియుడా - సదాయేసుని

1. నరకము నుండి - నను రక్షించి - పరలోకములో - చేర్చుకొన్నాడు
ఆనంద జలనిధి నానందించి - కొనియాడు సదా యేసుని ॥స్తుతి॥

2. సార్వత్రికాధి - కారి యేసు - నా రక్షణకై - నిరుపేదయాయె ॥ఆనంద॥

3. పాపదండాన - భయమును బాపి - పరమానందము - మన కొసగెను ॥ఆనంద॥

4. మన ప్రియ యేసు - వచ్చుచున్నాడు - మహిమ శరీరము - మన కొసగును ॥ఆనంద॥

## 168. హల్లెలూయ స్తుతి మహిమ

హల్లెలూయ స్తుతి మహిమ ఎల్లప్పుడు దేవుని కిచ్చెదము (2)
ఆ... హల్లెలూయా... హల్లెలూయా.... హల్లెలూయా.... (2)

1. అల సైన్యములకు అధిపతి అయిన ఆ దేవుని స్తుతించెదము
అలసంద్రములను దాటించిన ఆ యెహోవాను స్తుతించెదము (2) ॥హ॥

2. ఆకాశము నుండి మన్నాను పంపిన ఆ దేవుని స్తుతియించెదము
బండనుండి మధుర జలమును పంపిన ఆ దేవుని స్తుతియించెదము (2) ॥హ॥

## 169. హిత వత్సరం ప్రకటించెదం

హిత వత్సరం ప్రకటించెదం - విమోచన గీతము పాడెదం
వీనుల విందగు వాయిద్యములతో - విజయోత్సాహము చేసెదం
ఆ... ఆ... ఆ... హల్లెలూయా (4)

1. దీనులకు శుభవార్తను - బంధితులకు విముక్తిని ఆ.. ఆ...
ప్రకటించుటకు - ప్రభువగు ఆత్మ అభిషేకించుచు వచ్చెను (2) ॥ఆ॥

2. దు:ఖితులకు ఉల్లాసము - ఆనంద తైలము నిచ్చెను ఆ... ఆ...
నలిగిన హృదయం బలపరచుటకై ప్రభుయేసు ఏతెంచెను (2) ॥ఆ॥

3. యెహోవాయే దయాళుడు - మహాశ్చర్య కార్యము చేసెను ఆ...
ఆయన కృప ఉండును నిరంతరం కృతజ్ఞత చెల్లించెదం (2) ॥ఆ॥

## 170. హృదయ మనెడు తలుపునొద్ద

హృదయ మనెడు తలుపునొద్ద - యేసునాథుండు - నిలచి
సదయుడగుచు తట్టుచుండు - సకల విధములను ॥హృ॥

1. పరుని బోలినిలుచున్నాడు - పరికించి చూడ - నతడు
పరుడుగాడు రక్షకుండు - ప్రాణస్నేహితుడు ॥హృ॥

2. కరుణ శీలుండతడు గాన - గాచి యున్నాడు - యేసు
కరుణ నెరిగి గారవింప - గరము న్యాయంబు ॥హృ॥

3. ఎంతసేపు నిలువబెట్టి - యేడ్పింతురుతని - నాత
డెంతోదయచో బిలచుచున్నా - డిప్పుడు మిమ్ములను ॥హృ॥

4. అతడు మిత్రుం - డతడు మిత్రుండఖిల పాపులకు - మీర
లతని పిలుపు వింటిరేని - యతడు ప్రియుడగను ॥హృ॥

5. జాలి చేత దన హస్తముల జాపియున్నాడు - మిమ్ము
నాలింగనము సేయగోరి - యనిశము కనిపెట్టు ॥హృ॥

6. సాటిలేని దయగలవాడు సర్వేశసుతుడు - తన మాట
వినెడు వారినెల్ల సూటిగ రక్షించు ॥హృ॥

7. చేర్చుకొనుడి మీ హృదయమున శ్రీ యేసు నాథున్ నతడు
చేర్చుకొనుచు మీకిచ్చును - చిరజీవము గృపను ॥హృ॥

8. అతడు తప్పక కలుగ చేయు - నఖిల భాగ్యములు మీర
లతని హత్తుకొందు రప్పు - డానందము తోడ ॥హృ॥

9. బ్రతుకు శాశ్వతంబు కాదు - పరికించ చూడ - గాన
బ్రతికి యుండు కాలము ననే ప్రభువును గొలువండి ॥హృ॥

## 171. ఆకాశవాసులారా యెహోవాను

ఆకాశవాసులారా యెహోవాను స్తుతియించుడి (2)
ఉన్నత స్థలముల నివాసులారా యెహోవాను స్తుతియించుడి (2)

1. ఆయన దూతలారా మరియు ఆయన సైన్యములారా
సూర్యచంద్ర తారలారా - యెహోవాను స్తుతియించుడి ॥ఆకాశం॥

2. సమస్త భూజనులారా మరియు - జనముల అధిపతులారా
వృద్ధులు బాలురు యౌవ్వనులారా - యెహోవాను స్తుతియించుడి ॥ఆకాశం॥

## 172. ఓ సంఘమా సర్వాంగమా

ఓ సంఘమా సర్వాంగమా పరలోకరాజ్యపు ప్రతిబింబమా
మెస్సయ్యనూ ఎదుర్కొనగా నీతినలంకరించి
సిద్ధపడుమా ఓ సంఘమా వినుమా

1. రాణి ఓఫీరు అపరంజితో స్వర్ణవివర్ణ వస్త్రధారణతో
వీణావాద్యతరంగాలలో ప్రాణేశ్వరుని ప్రసన్నతతో

ఆనందతైలాసౌగంధాభిషేకము, నొందితివేసు వాసనుండా ॥ఓ॥

2. క్రీస్తే నిను ప్రేమించెననీ తన ప్రాణాలర్పించెననీ
స్వస్థపరచె నిర్దోషముగా – ముడత కళంకము లేనిదిగా
మహిమా యుక్తంబుగా – నిలుపగోరె యేసువా
సహించు తావ – తీర్పునాడు ॥ఓ॥

3. చీకటిలో నుండి వెలుగునకూ – లోకములో నుండి వెలుపలకూ
శ్రీకర్త గుణాతిశయములను – ప్రకటించుటకే పిలచెనని
గుర్తించు చుంటివా క్రియలను గంటివా, సజీవముగా నున్నావా ॥ఓ॥

4. వ్యభిచారులు నరహంతకులు – పోకిరి చేష్టల డాంబికులు
అబద్ధ జనకుని యాసనము – యెజెబెలు నీవద్ద నివసించెనా
కృపావరములు ఆత్మావరములు ఉజ్జీవ దాహము కలదా ॥ఓ॥

5. చల్లగనైనా వెచ్చగనూ – ఉండిన మేలని వినబడెనా
నులివెచ్చని స్థితి నీకుంటే – బయటకు ఉమ్మబడెదవేమో
నీ మనస్సు మార్చుకో – తొలిప్రేమ కూర్చుకో ఆసక్తితోడ రక్షణనొంద ॥ఓ॥

6. కడపటి బూరమ్రోగగనే కనురెప్పపాటున మారుదువా
వడిగా మేఘాసీనుండై నడియాకాశము పోగలవా
గొర్రెపిల్ల సంఘమా క్రీస్తురాజు సంఘమా రారాజునెదుర్కొనగలవా ॥ఓ॥

## 173. గుండెలో నిండియున్నా

గుండెలో నిండియున్నా ప్రేమనే పాడనా
మనస్సులో దాచుకున్నా ఆశనే చెప్పనా
నీ ప్రేమనే పాడనా – నా ఆశనే చెప్పనా
ఆశనే చెప్పనా ప్రేమనే పాడనా (2) పాడనా – చెప్పనా ॥గుండెలో॥

1. సిలువ మరణం పొందకముందే – ఏదేను ఆజ్ఞను మీరక ముందే
భూమి పుట్టకముందే అంకురించిన ప్రేమ
నేను పుట్టకముందే పుట్టుకొచ్చిన ప్రేమ
నీ ప్రేమనే పాడనా – నా ఆశనే చెప్పనా ॥నీ ప్రేమ॥

2. నన్ను ఎందుకు ప్రేమించినావో – నాలో ఏ మంచి చూసావో
ఏ మంచి నాలో లేకున్నా – ఎవరు నిన్ను అడుగలేరనా
ఏ జవాబు చెప్పలేనయ్యా – అడిగి అడిగి అలసిపోయానా ॥నీ ప్రేమ॥

3. నాలో నివశింప తెగించినావే – తగను తగనని ఏడ్చినానే
నిన్ను నే దు:ఖపరచిన నన్ను విడువని నాథా
నిన్ను సంతోష పరచే ఆశ ఒకటే ఆశ ॥నీ ప్రేమ॥

## 174. గొర్రెపిల్ల వివాహోత్సవ సమయము

గొర్రెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చెను ... రండి

1. సర్వాధికారియు – సర్వోన్నతుండైన
మన తండ్రిని ఘనపరిచి – మన ముత్సహించెదము ॥గొర్రె॥

2. సిద్ధపడెను వధువు సుప్రకాశము గల
నిర్మల వస్త్రములతో నలంకరించు కొనెన్ ॥గొర్రె॥

3. పరిశుద్ధుల నీతి క్రియలే యా వస్త్రముల
గొర్రెపిల్ల రక్తములో శుద్ధినొందిన వారు ॥గొర్రె॥

4. తెల్లని గుర్రముపై కూర్చుండిన వాడు
నమ్మకమైయున్నటి పెండ్లి కుమారుండు ॥గొర్రె॥

5. దేవుని వాక్యమును నామము గలవాడు
రక్తములో ముంచిన వస్త్రమున్ ధరియించెన్ ॥గొర్రె॥

## 175. చూడుము ఈ క్షణమే కల్వరిని

చూడుము ఈ క్షణమే కల్వరిని – ప్రేమ ప్రభునీకై
నిలుచుండెను – గొప్ప రక్షణనివ్వ శ్రీ యేసుడు
సిలువలో వ్రేలాడుచున్నాడుగా

1. మానవులెంతో చెడిపోయిరి – మరణించెదమని తలపోయక
ఎరుగరు మరణము నిక్కమని నరకమున్నదని వారెరుగరు ॥చూడు॥

2. ఇహమందు నీకు కలవన్నియు చనిపోవు సమయాన
వెంటరావు చనిపోయినను నీవు లేచెదవు తీర్పున్నదని ఎరుగు ఒకదినమున

3. మనలను ధనవంతులుగా చేయును దరిద్రుడాయెను
మన ప్రభువు రక్తము కార్చెను పాపులకై
అంగీకరించుము శ్రీ యేసుని ॥చూడు॥

4. సిలువపై చూడుము ఆ ప్రియుని ఆ ప్రేమకై నీవు
ఏమిత్తువు అర్పించుకో నీదు జీవితము ఆయన కొరకుజీవించుము ॥చూడు॥

## 176. జీవదాత ప్రాణనాథ –

జీవదాత ప్రాణనాథ – గానము నీకోసమే – యేసయ్య గానము నీ కోసమే
గానము నీ కోసమే గానము నీ కోసమే – నీ కోసమే నీ కోసమే నీ కోసమే

1. వేల్పులలోని సముడెవరయ్యా – నేనెటుల నిను విడువనయ్యా
నీతిసూర్యుడా యేసునాథుడా – గానము నీ కోసమే ॥గా॥

2. నన్ను పిలిచి నావా అబ్రహాము దేవా – నేనెటుల నిను విడువనయ్యా
పిలిచినవాడా నమ్మదగినవాడా – గానము నీ కోసమే ॥గా॥

3. నన్ను నమ్మి నాలో నీ ఆత్మనుంచావా – నీ కృప కొనియాడ తరమా
ధవళవర్ణుడా పెండ్లికుమారుడా – గానము నీ కోసమే ॥గా॥

## 177. నా నోటన్ క్రొత్తపాట

నా నోటన్ క్రొత్తపాట నా యేసే ఇచ్చెను
ఆనందించెదను – ఆయననే పాడెదన్ జీవితకాలమంత – హల్లెలూయ

1. పాపపు బురద నుండి లేవనెత్తెను
జీవ మార్గమున నన్ను నిలువబెట్టెను ॥ఆనం॥
2. తల్లి తండ్రి బంధుమిత్ర – జీవమాయెనే
నిందను భరించి ఆయన మహిమన్ చాటెదన్ ॥ఆనం॥
3. వ్యాధి బాధలందు నన్ను ఆదుకొనెను
కష్టనష్టముల్ – తొలగించి – శుద్ధీకరించెను ॥ఆనం॥
4. ఇహలోక శ్రమలు – నన్నేమి చేయును
పరలోక జీవితమునే – వాంఛించెదన్ ॥ఆనం॥

## 178. నా యేసుని ప్రేమ

నా యేసుని ప్రేమ కన్న మిన్న ఏమున్నది
ఆ ప్రేమ కల్వరిగిరిలో సార్థకంబైనది
1. నీదు ప్రేమే నాకు జీవము నా సమస్తమును
వర్ణించగలనా నీదు ప్రేమ ప్రాణప్రియుడా ॥నాయేసు॥
2. నీవు పొందిన శ్రమలన్నియును నాదుడెందములో
సాక్ష్యమిచ్చుచుండ నేను నిన్ను విడతునా ॥నాయేసు॥
3. నీవు కార్చిన రక్తమే నా ముక్తి మార్గమై
సిలువలో స్రవించుచు నన్ శుద్ధి చేయును ॥నేయేసు॥
4. అర్పింతును నే సమస్తము నాదు హృదయమును
నీదు ప్రేమ నన్ను తొందర చేయుచున్నది ॥నాయేసు॥

## 179. నిన్ను స్తుతించి పాడుట మంచిది

నిన్ను స్తుతించి పాడుట మంచిది – అది మధురమైనది యోగ్యమైనది
1. స్తుతులను ఉంచావయ్యా – బాలుర నోటిలో (2)
శత్రుని ఎదిరించి విరోదులన్ పగతీర్చ ఈలాగు చేసావయ్యా (2)
నీదు ఘన నామం అది ఎంతో మేలైనదీ (2)
2. నీ చేతిపనియైనా – విశ్వమును నే చూడగా (2)
నన్ను తలంచి దర్శించుటకు నే ఏ పాటి వాడనయ్యా (2)
నీదు ఘన నామం అది ఎంతో మేలైనదీ (2)
3. పరలోక దూతకంటే కొంచెం తక్కువగా చేసియున్నావు (2)
మహిమ ప్రభావం కిరీటం ధరించి
ఘనపరచి నడిపించావు (2)
నీదు ఘన నామం అది ఎంతో మేలైనదీ (2)

## 180. నీ కృప జీవముకంటె

నీ కృప జీవముకంటె ఉత్తమమైనది
నీ ప్రేమ తరతరములు వరకు నిలచెను

మారిపోనిది మధురమైనది వీడిపోనిది - వింతైనది
ప్రవహించుచున్నది - కలువరి నుండి ఖలుని వరకు ॥నీకృప॥

1. నీవు లేని జీవం - నిర్జీవమెగా నీవులేని స్వర్గం నరకమే కదా
యేసూ! నీ కన్నా ఎవరు నాకు - నే - నీ సొంతము
యేసూ! నీవున్నా చోట స్వర్గం నీవే చాలును
నే నీ సొంతము - నీవే చాలును - 2 ॥నీకృప॥

2. నీవులేని కట్టడం ఆలయమౌనా నీవు లేని జీవితం - ధన్యమౌనా
యేసూ! నీవుంటే చాలు లేమి అయినా కలిమే కాదా
యేసూ! నా కాపరి నీవే నాకు కొదువు లేదు
నా కలిమి నీవే - నా కాపరి నీవే ॥నీకృప॥

## 181. నీ నామము స్తుతియింపదగినది

నీ నామము స్తుతియింపదగినది - నీ వాక్యము ప్రకటింపదగినది
హల్లెలూయా ... హల్లెలూయా... ఆ.... ఆ... ఆ...

1. నీ నామము ఉన్నతమైనది - నీ నామము రక్షించుచున్నది
నీ నామము నందే పాప క్షమాపణ కలుగుచున్నది ॥నీ॥

2. నీ నామమే విడిపించునది - నీ నామమే నడిపించునది
నీవాక్యమే నాకు నెమ్మది - కలుగజేయుచున్నది ॥నీ॥

3. నీ వాక్యమే మధురమైనది - నీ వాక్యమే శక్తి గలది
నీ వాక్యమే ఇలలో - ఖడ్గము కంటే వాడియైనది ॥నీ॥

4. నీ వాక్యమే బ్రతికించునది - నీ వాక్యమే నాకు బలమైయున్నది
నీ వాక్యమే నాకు ఆదరణ - కలగజేయుచున్నది ॥నీ॥

## 182. ప్రభు ప్రేమ తొలికేక

ప్రభు ప్రేమ తొలికేక హృదయములో ప్రతి ధ్వనియించె
పాప క్షమ యేసునిలో శరణు నొసంగుచు కనిపించె

1. పాప వికారము పొడసూప - జీవిత విలువలు మారుగాయె
పతితనుగా లోకములో బ్రతుకుటయే నా గతియాయే
పలువురిలో కనబడలేక ఒంటరిగా నా దాహముతో
బావికని పయనింప ప్రభు సందర్శన మెదురాయె
పావనుడు దాహముతో పానము నిమ్మని ననుగోరె ॥ప్రభు॥

2. జాతిని చూడని నేత్రముతో - పాపము సోకని హృదయముతో
జాలిని చాటించుచునే తాకెను నా మది వేదనతో
జాప్యము చేయక తెమ్మనియె దాచుకొనిన నా పాపమును
జడియచునే తెలిపితిని ప్రభునెరిగిన నా నిజస్థితిని
జయమొందె నా తనువు సరిగనుడివి తివని ప్రభు దెల్పె ॥ప్రభు॥

3. ఘటముతో వెడలితి నొంటరిగా - పితరులు ద్రావిన జలకై
కనిపించె బావికడ - జీవన యూటగ ప్రభుయేసు
కుండను వీడి పరుగిడితి - బావిని చేకొని హృదయములో
ఘనమైన శుభవార్త - ఆతృతతో ప్రజలకు దెలుప
కనుగొనిరి గ్రామ ప్రజ - లోక విమోచకుడగు యేసున్ ॥ప్రభు॥

### 183. ప్రేమా యేసుని ప్రేమ ప్రేమా

ప్రేమా యేసుని ప్రేమ ప్రేమా ఉన్నతప్రేమ

1. లోకములు మారినను మారని ప్రేమ (2)
సంద్రములు చల్లార్చని - యేసుని ప్రేమ (2) ॥ప్రేమ॥

2. తల్లి బిడ్డను మరచినను - మరువని ప్రేమ
ఆది అంతము లేని ప్రేమ - యేసు ప్రేమ ॥ప్రేమ॥

3. పాపులను రక్షించే - కల్వరి ప్రేమ
నిన్ను నేడు ఏకరీతిగా ఉన్న ప్రేమ ॥ప్రేమ॥

4. నింగి నేల మారినను మారని ప్రేమ
డంబము లేని శాశ్వతప్రేమ యేసుప్రేమ ॥ప్రేమ॥

### 184. యేసుక్రీస్తు నిన్ను - పిలచెనుగా

యేసుక్రీస్తు నిన్ను - పిలచెనుగా
రావేల ఓ యువకా, రావేల ఓ యువతి

1. నీ యవ్వనకాలమందే - ప్రభుకాడిని మోయుటచే
మేలొందెద నీవిపుడు - జాగేలను యువజనమా
నీ హృదయము ప్రభుకిమ్ము - ప్రభుజీవము నీదగును ॥యేసు॥

2. గురిలేని నీ బ్రతుకు - ఎరయాయె విరోధికి
త్వరపడకుంటే నీకు - మరి తప్పదు నరకాగ్ని ॥యేసు॥

3. నీ దేహము దేవునిది - శుద్ధాత్మకు నిలయమిది
ప్రభు కర్పణచేయనిదే - పడగొట్టును అపవాది ॥యేసు॥

4. తన వనములో పనిచేయు - పనివారలు కావలెను
వినలేవా ప్రభు స్వరము - కనలేవా ప్రభు పొలము ॥యేసు॥

### 185. యేసుని ప్రేమను నేమారకను

యేసుని ప్రేమను నేమారకను - నెప్పుడుదలచవే
యోమనసా వాసిగా నాతని పరనామంబును వదలక పొగడవే యో మనసా

1. పాపులకొరకై ప్రాణము బెట్టిన - ప్రభునిల దలచవే
యోమనసా శాపమునంతయు చక్కగ నోర్చిన
శాంతుని బొగడవే యో మనసా ॥యేసుని॥

2. కష్టములలో మనకండగ నుండిన-కర్తనుదలచవే
యోమనసా - నష్టములన్నిటి సూచినయాగురు
శ్రేష్టుని బోగడవే యో మనసా ॥యేసుని॥

3. మరణ తతినిమన శరణుగ నుండెను మాన్యుని దలచవే
యోమనసా కరుణను మనకన్నీటిని దుడిచిన
కర్తను బొగడవే యోమనసా ॥యేసుని॥

4. ప్రార్థనలు విని ఫలములు నొసగిన ప్రభునికి దలచవే
యోమనసా - వర్ధనగోరుచు శ్రద్ధతో దిద్దిన్
వైద్యుని బొగడవే యోమనసా ॥యేసుని॥

5. వంచనలేక వరముల నొసగిన - వరదుని దలచవే
యోమనసా - కొంచెనుకాని కూర్మితో దేవుని
కొమరుని బొగడవే యోమనసా ॥యేసుని॥

## 186. యేసు ప్రభువుని ప్రేమ

యేసు ప్రభువుని ప్రేమ వర్ణింపలేని ప్రేమ (2)
అనంతమైన ప్రేమ క్రీస్తు కలువరి సిలువప్రేమ (2)

1. భూమ్యాకాశములన్ని తెల్లకాగితమైన
సాగరములు నదులన్ని నీలి సిరాగమారిన (2)
మ్రానులే కలములై వ్రాసిన - ప్రజలందరు కవులై వర్ణించినా (2) ॥యేసు॥

2. సిలువను వేసిన వారిన్ క్షమించిన దివ్యప్రేమ
లోకపాపమునంతా భరించి ఓర్చిన ప్రేమ
సిలువలో ప్రాణము బెట్టి గొప్ప రక్షణ నిచ్చిన ప్రేమ (2) ॥యేసు॥

3. జగదుత్పత్తికి ముందె - నను ఎన్నుకున్న ప్రేమ
సాతాను దాస్యము నుండి - విడిపించిన అద్భుతప్రేమ (2)
పరలోక స్వాస్థ్యము నిచ్చి - నా స్థానము తెలిపిన ప్రేమ (2) ॥యేసు॥

## 187. యేసు రక్తము రక్తము రక్తము

యేసు రక్తము రక్తము రక్తము - అమూల్యమైన రక్తము - నిష్కళంకమైన రక్తము

1. ప్రతిఘోరపాపమును కడుగును - మనయేసయ్యా రక్తము
బహుదు:ఖములోమునిగెనే - చెమటరక్తముగా మారెనే ॥యేసు॥

2. మనస్సాక్షిని శుద్ధిచేయును - మన యేసయ్యా రక్తము
మనశిక్షను తొలగించెను - సంహారమునే తప్పించెను ॥యేసు॥

3. మహాపరిశుద్ధ స్థలములో చేర్చును - మన యేసయ్య రక్తము
మనప్రధాన యాజకుడు - మనకంటె ముందుగా వెళ్ళెను ॥యేసు॥

## 188. రండి సువార్త సునాదముతో

రండి సువార్త సునాదముతో రంజిలు సిలువ నినాదముతో
తంబుర సితార నాదముతో ప్రభుయేసు దయానిధి సన్నిధికి ॥రండి॥

1. యేసే మానవజాతి వికాసం - యేసే మానవ నీతి విలాసం
యేసే పతితపావన నామం - భాసుర క్రైస్తవ శుభనామం ॥రండి॥

2. యేసే దేవుని ప్రేమ స్వరూపం - యేసే సర్వేశ్వర ప్రతిరూపం
యేసే ప్రజాపతి పరమేశం - ఆశ్రిత జనముల సుఖవాసం ॥రండి॥

3. యేసే సిలువను మోసిన దైవం - యేసే ఆత్మల శాశ్వత జీవం
యేసే క్షమాపణ యధికారం - దాసుల ప్రార్థన సహకారం ॥రండి॥

4. యేసే సంఘములో మన కాంతి - యేసే హృదయములో ఘనశాంతి
యేసే కుటుంబ జీవనజ్యోతి - పసిపాపల దీవెన మూర్తి ॥రండి॥

5. యేసే జీవనముక్తికి మార్గము - యేసే భక్తుల భూతల స్వర్గం
యేసే ప్రపంచ శాంతికి సూత్రం - వాసిగ నమ్మిన జనస్తోత్రం ॥రండి॥

## 189. రాజాధిరాజు దేవాదిదేవుడు

రాజాధిరాజు దేవాదిదేవుడు త్వరలో వచ్చుచుండెను (2)

అ. మన యేసురాజు వచ్చును పరిశుద్ధులన్ చేర మనము
ఆహా ... మనమచటి కేగుదము (3) ॥రాజా॥

1. ముద్రపొందిన శుద్ధులందరు తెల్లంగి ధరించెదరు (2)
జయజెండాలు పట్టుకొందురు విమోచన గీతము పాడెదరు (2)
ఆహా... ఎంతో ఆనందమది (3)

2. నిషిద్ధమైనది లోనికి వెళ్ళదు పరలోక పాలనిది (2)
దు:ఖ వ్యాధిఅచ్చట లేవు ఆకలిదప్పికలచ్చట లేవు (2)
ఒకే హల్లెలూయ పాటయె (3)

3. అందరు కలసి విందులో చేరి ఆనందముగా నుందురు (2)
మధ్యాకాశములో విందు విమర్శింపబడెదరు (2)
పరిశుద్ధులు పాల్గొందురు (2)

4. పరిశుద్ధులు పరిశుద్ధమగుటకు సమయంబు ఇది యేసు (2)
నీతిమంతుడు నీతి చేయును ఫలములతోనే వచ్చెదను (2)
ఆమెన్ యేసుప్రభూ రావయ్యా (3)

## 190. రాలిపోదువో నీవు కూలిపోదువో

రాలిపోదువో నీవు కూలిపోదువో తెలియదురా నీకు యే గడియో
పువ్వురాలు విధమున రాలిపోదువో (2)
అయ్యో ... మానవా మాయరా ఇది మాయరా

1. రేపు నీదికాదని తెలుసుకో బుడగవురా నీవు బ్రతకవురా
వట్టివిరా నీవు మట్టివిరా ॥అ॥

2. భార్యాబిడ్డలు మాయరా లోకనివాసులు మాయిరా
ఎందరు ఉన్నా నీ ఒక్కడివే ॥అ॥
3. నీవు పోయినపుడు ఏడ్చెదరేగాని ఎవ్వరు రారయ్యా నీవెంట
మరచిపోదురు (నిన్ను) ఒక్కదినమే ॥అ॥
4. సిలువే శరణం మానవా సిలువే మార్గము చూడవా
ఇదియే తరుణం చేరవా - సత్యమురా ఇది సత్యమురా ॥అ॥

## 191. వందనబొనర్తుమో ప్రభో ప్రభో (2)

వందనబొనర్తుమో ప్రభో ప్రభో (2)
వందనంబు యేసుక్రీస్తు నామమునకు - వందనంబు లందుకో ప్రభో ॥వ॥

1. ఇన్నినాళ్ళు ధరను మమ్ముబ్రోచియు గన్నతండ్రి మించి యెపుడు గాచియు
ఎన్నలేని దీవెన - లిడు నన్నయేసువా - యన్ని రెట్లు స్తోత్రములివిగో ॥వ॥
2. పాతవత్సరంబు బాపమంతయు భీతిని మన్నించి మమ్ము గావుము -
నూతన శబ్దమునను నీదు - నీతి నొసగు మా - దాతక్రీస్తు నాదురక్షకా ॥వ॥
3. దేవమాదు కాలు సేతులెల్లను - సేవకాళి తనువు దినములన్నియు - నీ
వొసంగు వెండి, వసిడి, జ్ఞాన మంత నీ సేవకై యంగీకరించుమా ॥వ॥
4. కోతకొరకు దాసజనము నంపుము - ఈ తరి మాలోటుపాట్లు దీర్చుము -
పాతకంబు లెల్ల మాపి భీతి బాపుము - ఖ్యాతి నొందు నీతి సూర్యుడా ॥వ॥
5. మాసభలను పెద్దజేసి పెంచుము - నీ సువార్త జెప్పు శక్తి నీయుము -
మోసపుచ్చు నంధకార మంతద్రోయుము - యేసు కృపన్ గుమ్మరించుము ॥వ॥

## 192. వెండి బంగారాలకన్న

వెండి బంగారాలకన్న - మిన్నయైనది యేసుప్రేమ నా యేసు ప్రేమ
లోకజ్ఞానమునకు - మించిన ప్రేమ - లోకస్తులు ఎవ్వరు - చూపలేని ప్రేమ॥వెండి॥

1. లోకమునకు వెలుగైన ప్రేమ లోకమును వెలిగించిన ప్రేమ
లోకులకై కరిగిపోయిన ప్రేమ లోకాన్ని జయించిన ప్రేమ
యేసు ప్రేమ - శాశ్వత ప్రేమ హల్లెలూయా మహదానందమే ॥వెండి॥
2. ఏ స్థితికైనా చాలిన ప్రేమ నీ పరిస్థితిని మార్చగల ప్రేమ
నీకు బదులు మరణించిన ప్రేమ చిరజీవము నీకొసగేప్రేమ
యేసు ప్రేమ శాశ్వతప్రేమ - హల్లెలూయ మహదానందమే ॥వెండి॥

## 193. సర్వోన్నతుడా – నీవే నాకు –

సర్వోన్నతుడా - నీవే నాకు - ఆశ్రయదుర్గము
ఎవ్వరు లేరు - నాకు ఇలలో ఆదరణ నీవేగా - ఆనందం నీవేగా

1. నీ దినములన్నిట ఎవ్వరు నీ యెదుట నిలువలేరని యెహోషువాతో
వాగ్దానము చేసినావు వాగ్దాన భూమిలో చేర్చినావు ॥సర్వో॥

2. నిందలపాలై నిత్య నిబంధన నీతో చేసిన - దానియేలుకు
సింహాసనమిచ్చినావు సింహాల నోళ్ళను మూసినావు ॥సర్వో॥

3. నీతి కిరీటం దర్శనముగా దర్శించిన పరిశుద్ధ పౌలుకు
విశ్వాసము కాచినావు జయ జీవితము నిచ్చినావు ॥సర్వో॥

## 194. సాక్ష్యమిచ్చెద - మన - స్వామి యేసు

సాక్ష్యమిచ్చెద - మన - స్వామి యేసు దేవుడంచు సాక్ష్యమిచ్చెద
సాక్ష్యమనగ గనిన వినిన సంగతులను తెల్పుటయే
సాక్ష్యమిచ్చు కొరకు నన్ను స్వామి రక్షించెనంచు

1. దిక్కు దెసయు లేని నన్ను దేవుడెంతో కనికరించి
మక్కువతో నాకు నెట్లు మనశ్శాంతి నిచ్చినాడో ॥సా॥

2. పల్లెటూళ్ళ జనుల రక్షణ - భారము నాపైని గలదు
పిల్లలకును బెద్దలకును - ప్రేమతో నా స్వానుభవము ॥సా॥

3. బోధ చేయలేను - వాద - ములకు బోను నాకదేల
నాథుడేసు ప్రభుని - గూర్చి నాకు దెలిసినంతవరకు ॥సా॥

4. పాపులకు మిత్రుడంచు - ప్రాణమొసగి లేచెనంచు
పాపముల క్షమించునంచు - ప్రభుని విశ్వసించుడంచు ॥సా॥

5. చోరులైన జారులును - చారులైన నెవ్వరైన ఘోరపాపులైన
క్రీస్తు కూర్మితో రక్షించునంచు ॥సా॥

6. పరమత దూషణము లేల - పరిహసించి పలుకుటేల
యిరుగు పొరుగు వారికెల్ల యేసుక్రీస్తు దేవుడంచు ॥సా॥

7. ఎల్లకాల మూరకుండ - నేల యాత్మ శాంతి లేక
తల్లడిల్లు వారలకు క్రీస్తు యేసు నామమందు ॥సా॥

## 195. శిలువే నా శరణాయెనురా -

శిలువే నా శరణాయెనురా - నీ శిలువే నా శరణయెనురా
శిలువయందే ముక్తి బలము జూచితిరా ॥నీ శిలువే॥

1. సిలువను వ్రాలియేసు పలికిన పలుకులందు (2)
విలువలేని ప్రేమామృతము గ్రోలితిరా (2) ॥నీ శిలువే॥

2. సిలువను చూచుకొలది - శిల సమానమైన మనసు
నలిగి కరిగి - నీరగుచున్నదిరా ॥నీ శిలువే॥

3. సిలువను దరచి తరచితిని - విలువకందగరాని నీ కృప
కలుషమెల్లను బాపగ - జాలునురా ॥నీ శిలువే॥

4. పలువిధ పదములరసి - ఫలితమేమి గానలేక
సిలువయెదుటను - నిలచినాడనురా ॥నీ శిలువే॥

5. శరణుయేసు శరణు శరణు – శరణు శరణు నా ప్రభువా
దురిత దూరుడ నీదరి – చేరితిరా ॥నీ శిలువే॥

## 196. స్తుతినే పాడెద – యేసయ్యా

స్తుతినే పాడెద – యేసయ్యా
దుర్గమా – శైలమా – శృంగమా – నా సర్వమా

1. నా రాగానికి – జీవము నీవే నా గానానికి – ప్రాణము నీవే
నా ధ్యానానికి – రూపము నీవే యేసయ్యా యేసయ్యా ॥స్తుతి॥
2. నా గమనానికి – ద్వారము నీవే నా పయనానికి తీరము నీవే
నా మార్గానికి – దీపము నీవే యేసయ్యా యేసయ్యా (2) ॥స్తుతి॥
3. నా కీర్తనకు కర్తవు నీవే నా ప్రార్థనకు అర్థము నీవే
నా స్తోత్రానికి పాత్రుడ నీవే యేసయ్యా యేసయ్యా (2) ॥స్తుతి॥

## 197. స్తుతిపాడనా నేను –

స్తుతిపాడనా నేను – ననుగాచే యేసయ్యకు
నా జీవనదాతకు నను నడిపే ప్రభువుకు ॥స్తుతి॥

1. పాపములో పడియున్న వేళా వదలకవడి చేర్చిన నాదేవా ॥2॥
నీ దివ్య కాంతిలో నడిపించిన యేసయ్యా ॥స్తుతి॥
2. సోలిపోయి తూలుచున్నవేళా జాలితో నను పిలిచిన నాదేవా ॥2
నా హృదయ ధ్యానము నీకే అర్పింతును ॥స్తుతి॥
3. భువినేలు రారాజు నీవని పరలోక మహిమను ప్రకటించినా ॥2
నీరెక్కల చాటున నను దాచే నాధుడవు ॥స్తుతి॥

## 198. ఓహో యాత్రికులు ఎంత ధన్యులు

ప॥ ఓహో యాత్రికులు ఎంత ధన్యులు
ఆ యాత్రికులెంత ధన్యులు
తూర్పు నుండి పడమర నుండి వారు వచ్చెదరు
రాజుతో విందు చేయుదురు – వాక్యము భుజియింతురు

1. ఆయన అతిధుల వోలె భోజనము చేతురు
ఆయన మహిమాన్విత మోమును చూచెదరు
ఆయన కృపలో ధన్యకరమగు భాగస్వాములు
ఆయన కిరీటములో ముత్యముల వలె మెరయుదురు ॥ఓహో॥
2. ఆ సియోను పర్వత పట్టణమును నేనింకా ప్రేమింతును
ఆకాలము వచ్చినపుడు – ఆ స్థలమును చేరెదను
క్రీస్తు రాకడ సమయమున శ్రమలే అంతమగున్
గొఱ్ఱెపిల్ల దీపముగా ఉండు చోటికి వెళ్ళుచున్నాను ॥ఓహో॥

## 199. కలువరిలో నా కొరకై

పల్లవి: కలువరిలో నా కొరకై మరణించినది - మరణమున గెలిచి నన్ను బ్రతికించినది ॥2॥
మారని ప్రేమ - నా యేసుని ప్రేమా - మరువని ప్రేమ - నా క్రీస్తుని ప్రేమా ॥2॥

1. నే పాపంలో జీవించగా - నను విడిపించినది ఆ ప్రేమా ॥2॥
తన కృపాహస్తములు నాపై చాచి - నను క్షమియించినది ఆ ప్రేమా ॥2॥

2. నే రోగముచే జీవించగా నను స్వస్థపరచినది ఆ ప్రేమా
ఇంత వరకు తన ప్రేమతో కాచి - నను బ్రతికించినది ఆ ప్రేమా ॥2॥

## 200. మంచికాపరివి ... నీవు మా

పల్లవి: మంచికాపరివి ... నీవు మా మంచి కాపరివి
గొర్రెలకై ప్రాణమును పెట్టిన .... మా మంచి కాపరివి ॥2॥ మంచి కాపరివి॥

1. నా వారు ఎవరూ నా కొరకు రక్తం చిందించలేదు
నా వారు ఎవరూ నా కొరకు ప్రాణం అర్పించలేదు
నీవే ... నీవే ... నా ప్రాణకాపరివి ॥2॥ మంచి కాపరివి ॥

2. త్రోవ విడిచి దిక్కులేని గొర్రెనై యుండగా
కనికరముతో నీ మందలో నను చేర్చుకొనినావా
నీవే ... నీవే ... నా ప్రాణకాపరివి ॥2॥ మంచి కాపరివి॥

3. మమ్మును మేపు గొర్రెల కాపరివి నీవు
నీ స్వరమును విని నిను వెంబడించి గొర్రెలము మేము
నీవే ... నీవే ... నా గొప్ప కాపరివి ॥2॥ మంచి కాపరివి॥

## 201. విమోచకుడా - విమోచకుడా

పల్లవి: విమోచకుడా - విమోచకుడా - 2
రక్త సంబంధియగు విమోచకుడా - నా శిక్ష భరియించిన విమోచకుడ

1. నన్ను చూసి నా స్థితిని చూసి - ధరణి కేతించిన గొర్రెపిల్లా
నా శిక్ష భరియించిన విమోచకుడా ॥2॥

2. గొర్రెపిల్లా నీకై కృతజ్ఞతలు - సిలువను మోసిన గొర్రెపిల్లా
నా శిక్ష భరియించిన గొర్రెపిల్లా ॥2॥

## 202. యెహోవాయే పరిశుద్ధుడు

పల్లవి: యెహోవాయే పరిశుద్ధుడు - పరిశుద్ధుడు - పరిశుద్ధుడు
నిత్యము దుతగణములతో - స్తుతింపబడుచున్న వాడు
ఆ... ఆ... ఆ... హల్లేలూయా ॥2॥
అందుకొనుమా ఈ దీనుని స్తుతి పాత్ర ॥2॥

1. నీ సన్నిధిలో మాకు సంపూర్ణ సంతోషము కలదు
గిన్నె నిండి పొర్లి పారి గొప్ప అనుభవము గలదు ॥2॥
ఆ... ఆ... ఆ... హల్లేలూయా ॥2॥

2. ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడిన చోట
అక్కడ నీ సన్నిధి కలదు - వారి మధ్యలో
ఆ ... ఆ... ఆ... హల్లేలూయా ॥2॥

3. మిమ్మును విడువను ఎడబాయనని మాటలోన
నీ వాక్యములో మా బ్రతుకులకు నెమ్మది కలదు
ఆ... ఆ... ఆ... హల్లేలూయా ॥2॥

## 203. పయనించే నా చిన్న దోనె

పల్లవి: పయనించే నా చిన్న దోనె పై చెలరేగె పెను తుఫాను వాన
ఆదరించవా నా యేసయ్యా - ఆ దరి చేర్చుము నా దోనె ॥2॥

1. కారు మబ్బులు కమ్ముకొనెనే - కటిక చీకటిగా మారిపోయెనే ॥2॥
గమ్యమెటో ... ఆ .... నాకు తెలియదాయెనే ॥2॥

2. ఉరుము పెళ్లు పెళ్ళునా మనెనే - మెరుపు తీగలుగా మెరిసినే
నా గుండే .... ఆ .... జల్లు జల్లునా మనెనే ॥పయనించే॥॥2॥

3. ఆశలన్ని చెదరిపోయెనే - నిరాశయే మిగిలి పోయెనే
అంతలో ... ఆ .... నాయేసు నా యెదుట నిలిచెనే ॥2॥

## 205. నే పాడెద స్తుతిగీతం

నే పాడెద స్తుతిగీతం నా యేసు చేసిన మేళ్ళకై
నే చేసెద స్తుతి యాగం నా యేసు చూపిన ప్రేమకై ॥నే పాడెద॥

1. ఎవ్వరు ఇవ్వని మనశ్శాంతిని నాకు ఇచ్చిన ప్రభునికై ॥2॥
నా హృదయంతటితో నే పాడెదన్ ॥2॥ నే పాడెదను

2. ఎవ్వరు చూపని ప్రేమను నా యెడల చూపిన యేసుకై ॥2॥
నా శక్తికొలది నే పాడెదన్ ... ప్రేమగీతం.. ప్రేమగీతం నే పాడెద॥2॥ ॥నే పాడెద॥

3. ఎవ్వరు ఇవ్వని నిత్యజీవం నాకు ఇచ్చిన ప్రేమకై
నా గళము నెత్తి నే పాడెదన్ ॥2॥
పరమగీతం ... పరమగీతం.. నే పాడెదన్ ॥2॥ ॥నే పాడెదను॥

## 206. సైన్యములకు అధిపతియైన

పల్లవి: సైన్యములకు అధిపతియైన జీవముగల దేవా యెహెూవా
యూదా గోత్రపు సింహమా రాజుల రారాజా
సమాధాన కర్త పరిశుద్ధాత్ముడా ॥2॥
శ్రీ యేసు దేవా వందనం ॥2॥

1. రాజుల రాజా ప్రభువుల ప్రభువా
సకల దేవతల కంటే అధిక స్తోత్రము నొందదగిన దేవా
నీకెవరు సాటి యేసయ్య - జీవాధిపతి నీవె కదా

2. ఉన్నతమైన పిలుపుతో పిలిచి నీ రాజ్యముపై నన్ను నొక పాత్రగ చేసితివే
నీ ప్రేమ గీతం పాడెదను - నీ సాక్షిగా జీవింతును
నీ పాత్రగా నే జీవింతును - నీ సాక్షిగా నే జీవింతును

## 207. పరిశుద్ధాత్ముడా - పరిశుద్ధాత్ముడా

పరిశుద్ధాత్ముడా - పరిశుద్ధాత్ముడా
నన్ను యేసుని చెంతకు చేర్చిన పరిశుద్ధాత్ముడా
యేసు నీ కోసమే - యేసు నీ కోసమే
నీ కోసమే - యేసు నీ కోసమే... నా చేతులెత్తెదను.

1. మోకరించెదను - తలవంచి ప్రార్థింతును
నీ వైపు నా చేతులెత్తెదను - కీర్తించి స్తోత్రింతును ॥యేసు॥ ॥2॥

2. యేసే మార్గము - యేసే సత్యము
యేసే జీవన ధాతయే - క్రీస్తే ప్రధాతయే యేసు నీ కోసమే ॥2॥

## 208. శ్రేష్టనామం అతిశ్రేష్ట నామం

శ్రేష్టనామం అతిశ్రేష్ట నామం - ప్రభుయేసు నామము (2)
పరలోక దేవుని ప్రియమైన నామం ప్రభుయేసు నామము
ఇమ్మానుయేలుగా ఇలకేతించిన పరిశుద్ధ నామము
నా యేసు ఆశ్చర్యకరుడు - నా యేసు ఆలోచనకర్త (2)
బలవంతుడు నిత్యుడుతండ్రి (2) సమాధాన కర్తనే కీర్తించెదన్ (2)

1. ఉన్న వాడవు అను వాడవు యుగములన్నిట రాజువు (2)
భూత వర్తమాన భవిష్యత్తులో - స్తుతులకు అర్హుడవు ॥నా యేసు॥

2. దుర్గమైన ప్రభునామము - దుష్టుని బాణము విరుచును
దూతలకు ఆజ్ఞాపించును - నీతిమంతులను దాచును ॥నా యేసు॥

3. ఇహ పరములలో పై నామము - మహిమా ప్రభావము పొందెను
ప్రభు యేసు క్రీస్తు అను నామము - ప్రజలందరికి పూజ్యము ॥నాయేసు॥

## 209. గాయపడిన నీ హస్తములో

గాయపడిన నీ హస్తములో నన్ను దాయుము దేవా
నీ దుడ్డు కర్రతో మమ్ము కాయుము మా ప్రభువా

1. నీవు మేపు గొర్రెలము మమ్ము కాయు కాపరివి ॥2॥
ఏ లోయలో పడకుండా - ఏ మృగము నోట పడకుండా ॥2॥
మమ్ము దాయుము దేవా మమ్ము కాయుము ప్రభువా ॥2॥

2. నా విశ్వాస యాత్రలో ఆ దరిని చేరువరకు ॥2॥
ఎక్కడాగి పోకుండా నడిపించుము నన్ను కడవరకు ॥2॥
మమ్ము దాయుము దేవా మమ్ము కాయుము ప్రభువా ॥2॥

3. నీ రక్తముచే కొన్నవారము మా పెండ్లి కుమారుడవు ॥2॥
డాగు మచ్చ లేకుండా ముడత కళంకము లేకుండా ॥2॥
మమ్ము దాయుము దేవా మమ్ము కాయుము ప్రభువా ॥2॥

## 210. భూతవర్తమాన భవిష్యత్ కాలములలో

ప॥ భూతవర్తమాన భవిష్యత్ కాలములలో
ఉండు సర్వాధికారియు దేవుడు నాకు ప్రభువు ॥2॥
పరిశుద్ధుడు - పరిశుద్ధుడు - పరిశుద్ధుడు - హల్లేలూయా - హల్లేలూయా ॥2॥

1. ప్రభువా మా దేవా! నీవు సమస్తము సృష్టించితివి
నీచిత్తము బట్టి అవి ఉండేను - సృష్టింపబడెను ॥2॥
కనుక నీవే మహిమ ఘనతా - ప్రభావములు పొందనర్హుడవు ॥2॥

2. రాజువైన దేవా! నీవు సమస్తము నిర్మించితివి
నీ వాక్కును బట్టి అవి ఉండెను - రూపించబడెను
కనుక నీవే మహిమ ఘనతా - ప్రాభావములు పొందనర్హుడవు

## 211. దేవుడే యేసు దేవుడే

ప॥ దేవుడే యేసు దేవుడే - నజరేయుడైన యేసు నా దేవుడే
దేవుడే నాకు ఆనందం - నే వెదికే సంతోషం
నా కాళ్ళు లేడి కాళ్ళై గంతులేసి పాడెదను (2)

చ॥ ద్రాక్ష చెట్లు ఫలియించకున్న - అంజూరం పూయకున్న
ఒలీవకాపు కాయకున్న - పైరు పంటకు రాకున్న
గొఱ్ఱెలు దొడ్డిలో లేకున్న - శాలలో పశువులు లేకున్న
దేవుడ నాకు ఆనందం - నే వెదకే సంతోషం ॥దేవుడే॥

2. సంపదలెన్ని పెరిగినా సంతానం వృద్ధి అయినా
సామ్రాజ్యాలే పొందినా - సమృద్ధి విస్తరించినా
రథములు రౌతులు నాకున్న విస్తార సేవకులున్న
ప్రియుడే నాకు ఆనందం - నే వదికే సంతోషం
నా కాళ్ళు లేడి కాళ్ళై గంతులేసి పాడెదను (2)
ప్రియుడే నాకు ఆనందం నా ప్రియుడే యేసు నా ప్రియుడే
నజరేయుడైనా యేసు నా ప్రియుడే ॥దేవుడే॥

## 212. యెహోవా యందలి విశ్వాసం

ప॥ యెహోవా యందలి విశ్వాసం దేనినైన కదిలించును
దయ్యములు రోగములు విడచిపోవును
వ్యాధి బాధ కష్టములు వదిలిపోవును
ప్రభువైన ఏసుక్రీస్తు నామము బలమైన దుర్గము
ఆ బలమైన నామములో సమస్తము సాధ్యము

1. యెహోవా దేవుడు పలుకగా సమస్తము - సృజియింపబడెను
ప్రవక్తమోషే పలుకగా - నీరు రక్తమాయెను
యెహోషువా పలుకగా - సూర్యచంద్రులు నిలిచెను
ప్రవక్త ఏలియా పలుకగా - యెహోవా అగ్ని దిగెను

2. ప్రభువైన యేసుక్రీస్తు పలుకగా సమస్తము నెరవేర్చబడెను
గ్రుడ్డివాడు పలుకగా సృష్టికర్తే నిలిచెను
ప్రవక్త బ్రెన్‌హం పలుకగా - మంచు తుఫాను అగెను
యేసుక్రీస్తు వధువు పలుకగా - సృష్టియే కలుగును

## 213. స్తుతియించి కీర్తించి

ప॥ స్తుతియించి కీర్తించి, ఘనపరతును నా యేసయ్య ॥2॥
నీవే... నా ఆరాధన యేసయ్యా - నీవే నా స్తుతిపాత్రుడా నా యేసయ్యా
నీవే నా ఆత్మలో ఆనందమయ్యా - నీవే నా జీవిత మకరందమయ్యా

1. గాఢాంధకారములోనా - వెలుగైనడిపించినావు
ఆగాధజలములలోనా - మార్గము చూపించినావా ॥2॥
అనుదినము మన్నాను పంపి ప్రజలను పోషించినావా - నీ ప్రజలను పోషించినావా

2. అగ్ని గుండము నుండి నీవు విడిపించినావు
సింహపు నోటి నుండి మరణము తప్పించినావు
ప్రతి క్షణము నీవు తోడుగా నుండి ప్రజలను రక్షించినావు - నీ ప్రజలను రక్షించినావు

3. పాపములోవున్న మాకై రక్తము చిందించినావే
మరణములో వున్న మాకై సిలువలో మరణించినావై ॥2॥
అనుదినము మాతోనే వుండి మమ్ము నడిపించు దేవా
మమ్ము పరముకు నడిపించుదేవా ॥స్తుతి॥

## 214. అదిగదిగో అల్లదిగో

పల్లవి: అదిగదిగో అల్లదిగో కల్వరి మెట్టకు దారదిగో
ఆ ప్రభువును వేసిన సిలువదిగో ॥అది॥

1. గెత్సెమను ఒక తోటదిగో ఆ తోటలో ప్రార్థన స్థలమదిగో
అచ్చటనే యుండి ప్రార్థించుడని - పలికిన క్రీస్తు మాటదిగో ॥అది॥

2. శిష్యులతో ఇస్కరి యోతు యూదాయను ఒక ఘాతకుడు
ప్రభువును యూదుల కప్పగింప - పెట్టిన దొంగ ముద్దదిగో ॥అది॥

3. లేఖనము నెరవేరుటకై ఈ లోకపు పాపము పోవుటకై
పాపనుదేసుని రక్తమును గల - ముప్పది రూకల మూటదిగో ॥అది॥

4. చలికాచుకొను గుంపదిగో - ఆ పేతురు బొంకిన స్థలమదిగో
మూడవ సారి బొంకిన వెంటనే - కొక్కొరుకో యను కూతదిగో ॥అది॥

5. యూదుల రాజువు నీవేనా - మోదముతో నీవన్నట్లే
నీలో దోషము కనుగొనలేక - చేతులు కడిగిన పిలాతడుగో ॥అది॥

6. గోల్గోతా స్థల అద్దరిని - ఇద్దరు దొంగల మధ్యమున
సాక్షాత్తు యెహోవా తనయుని - సిలువను వేసిరి చూడదిగో ॥అది॥

7. గొళ్ళున యేడ్చిన తల్లదిగో - ఆ తల్లికి చెప్పిన మాటదిగో
యూదులు రాజా దిగిరమ్మనుచూ - హేళన చేసిన మూకదిగో ॥అది॥

8. దాహము గొనుచున్నాననుచు - ప్రాణము విడిచెను పావనుడు
పరిశుద్ధుడు మన రక్షకుడు యేసు - మనమది యేమో గమనించు ॥అది॥

## 215. ఆయనే నా సంగీతము

పల్లవి : ఆయనే నా సంగీతము - బలమైన కోటయును
జీవాధిపతియు ఆయనే - జీవితకాలమెల్ల స్తుతించెదను

1. స్తుతుల మధ్యలో నివాసం చేసి - దూతలెల్ల పొగడే - దేవుడాయనె
వేడుచుండు భక్తుల స్వరము విని - దిక్కులేని పిల్లలకు దేవుడాయనే (2) ॥ఆయనే॥

2. ఇద్దరు ముగ్గురు నా నామమున - ఏకీభవించిన వారి మధ్యలోన
ఉండెదననిన మన దేవుని - కరములు తట్టి నిత్యము స్తుతించెదము (2) ॥ఆయనే॥

3. సృష్టికర్త క్రీస్తు యేసు నామమున - జీవిత కాలమెల్ల కీర్తించెదము
రాకడలో ప్రభుతో నిత్యముందుము - మ్రొక్కెదము స్తుతించెదము పొగడెదము ॥ఆయనే॥

## 216. ఆరాధింతును హల్లెలూయ

పల్లవి: ఆరాధింతును హల్లెలూయ - యేసయ్యను ఎల్లప్పుడు
అందరిలోన ఆరాధించి సేవింతును

1. ఎన్నడెన్నడు లేని ఆనందం - ఎప్పుడెక్కడ దొరకని ఆనందం
యేసులోనే పొందుచున్నాను - అందుకనే ఆరాధించి సేవింతును ॥ఆరాధింతును॥

2. జలములలోనే నడిచినప్పుడు - బలమైయున్న నాదుదేవుని
ఘనమైన నాయేసు దేవుని - అందరిలోనే ఆరాధించి సేవింతును ॥ఆరాధింతును॥

3. ఒంటరినై నే నుండినప్పుడు - కంటిపాపవలె నన్ను గాచెను
కన్నీరంతయు తుడిచియున్నాడు - అందుకే నే ఆరాధించి సేవింతును
॥ఆరాధింతును॥

## 217. ఆదరి చేరే దారే కనరాదు

పల్లవి: ఆదరి చేరే దారే కనరాదు - సంధ్య వెలుగు కనుమరుగైపోయే
నా జీవితాన చీకటులే మూగే

1. విద్య లేని పామరులను పిలిచాడు - దివ్యమైన బోధలెన్నో చేసాడు
మానవులను పట్టి జాలరులను చేసి - ఈ భువిలో మీరే సాక్షులన్నాడు ॥ఆదరి॥

2. సుడిగాలులేమో వీచెను - అలలేమో పైకిలేచెను
ఆశలేమో అడుగంటి పోయెను - నా జీవితమే దిగజారి పోయెను ॥ఆదరి॥

3. వస్తనన్నాడు విభుడు - మాట తప్పడు - ఎంత గండమైన ప్రభు అండగున్నాడు (2)
దరి చేర్చే నాథుడు నా వెంటనుండగా - ఎందుకు నా హృదయానికింత తొందర (2)॥ఆదరి॥

## 218. ఆరిపోని జ్యోతిని మాలో వెలిగించుము

పల్లవి: ఆరిపోని జ్యోతిని మాలో వెలిగించుము దేవా
ఈధర నర జ్యోతివి నీవే - వెలుగును ప్రసరించు
మాలో చీకటి తొలగించు (2సార్లు) ॥ఆరిపోని॥

1. జ్ఞానమును సంపదలు - మనుజులకు నొసంగితివి
నీవులేని జీవితం - జీవించుట వ్యర్థము ॥ఆరిపోని॥

2. సేవింపన్ ధ్యానింపన్ - పూజింపన్ ప్రార్థింపన్
జీవితేశ నీవే - యోగ్యుండ విలలో ॥ఆరిపోని॥

3. నా దీపం వెలిగించు - నను నీ సేవలో నుంచు
ప్రజలందరికి వెల్గు - బైలు పర్చెదన్ ॥ఆరిపోని॥

4. చీకటిలో నీవెల్గు - చూపించు సూర్యుండా
దీపస్థంభముపై - దివిటీగ నుంచుము ॥ఆరిపోని॥

5. మరియు సుత ధరకుపిత - శరణమిదె పరమేశ
కరుణా స్వరూప - కాపాడు మమ్ముల ॥ఆరిపోని॥

## 219. ఇది రక్షణ కృప కాలం

పల్లవి: ఇది రక్షణ కృప కాలం - ప్రభు త్వరగా రాసమయం
ఇక ఆలస్యం లేదుగా - మనసు మార్చుకో నీవిక

2. దేశమంతా - క్షామమే - జగమంతా - అశాంతియే
శ్రమకాలము మొదలాయె - యుగ సమాప్తి సమీపించె ॥ఇది॥

3. అంత్య క్రీస్తు పాలన - అతి శీఘ్రముగా నుండే
విశ్వాసులకు నిందలు - భక్తులకు హింసలు ॥ఇది॥

4. క్రైస్తవుడా మేలుకో - సోదరుడా సిద్ధపడు
నిర్లక్ష్యముగా నుండకు - ఆత్మ యందు బలపడు ॥ఇది॥

5. మేఘములై యేసురాజు - అతి శీఘ్రముగా - వచ్చును
సియోను - గీతముల్ - విన్నవారు - వెళ్ళెదరు ॥ఇది॥

## 220. ఎంతదీనాతి దీనమో ఓ యేసయ్యా

పల్లవి: ఎంతదీనాతి దీనమో ఓ యేసయ్యా
నీ జననమెంత దయనీయమో
తలచుకుంటే నాగుండె తడబడి
కరిగి కరిగి నీరగుచున్నది ॥ఎంత॥

1. నీ సృష్టిలో ఈ లోకమే – నీవు మాకు ఇచ్చిన – సత్రమయ్యా
ఆ సత్రములో – ఓ యేసయ్య – నీకు స్థలమే – దొరకలేదయ్యా ॥ఎంత॥

2. నిండి చూలాలు – మరియమ్మ తల్లి – నడవలేక సుడిపడి పోయెనయ్యా
దిక్కుతోచక ఓ యేసయ్యా – పశుల పాకలో – ప్రసవించెనయ్యా ॥ఎంత॥

3. చల్లగాలిలో – చాటులేక – నలుమూలల – చలి పుట్టెనయ్యా ॥ఎంత॥
పసికందువై – ఓ యేసయ్యా – తల్లి ఒడిలో – ఒదిగినావయ్యా ॥ఎంత॥

## 221. ఎన్ని తలచినా ఏది అడిగినా

పల్లవి: ఎన్ని తలచినా ఏది అడిగినా – జరిగేది నీ చిత్తమే
ప్రభువా – జరిగేది నీ చిత్తమే – నీ వాక్కుకై
వేచియుంటిని – నా ప్రార్థన ఆలకించుమా

1. నీ తోడు లేక నీ ప్రేమ లేక – ఇల లోన ఏ ప్రాణి నిలువ లేదు
అడవి పువ్వులే నీ ప్రేమ పొందగా – నా ప్రార్థన
ఆలకించుమా – ప్రభువా ॥ఎన్ని॥

2. నా ఇంటి దీపం నీవేయని తలచి నా హృదయం
నీ కొరకే పదిలపరిచితి – ఆరిపోయినా వెలుగు దీపము
వెలిగించుము – నీ ప్రేమతో ప్రభువా ॥ఎన్ని॥

3. ఆపదలు నన్ను వెన్నంటియున్న – నా కాపరినీవై నన్ను
ఆదుకొంటివీ – లోకమంతయు నన్ను విడిచినా
నీ నుండి వేరు చేయువు ప్రభువా ॥ఎన్ని॥

4. నా స్థితి గమనించి – నన్ను ప్రేమించి – నా కొరకు కలువరిలో – యాగమైతివి
నీదుయాగమే – మోక్ష బాగ్యము – నీయందే నిత్య జీవము ॥ఎన్ని॥

## 222. ఎవరికి ఎవరు ఈ లోకములో

పల్లవి: ఎవరికి ఎవరు ఈ లోకములో
చివరికి యేసే పరలోకంలో 2

1. ఎవరెవరో ఎదురౌతుంటారు – ప్రాణానికి నా ప్రాణం అంటారు 2
కష్టాలలో వారు కదలిపోతారు – కరుణ గల యేసు నీతో ఉంటాడు 2 ॥ఎవరి॥

2. ధనము నీకుంటే అందరు వస్తారు – దరిద్రుడవైతే దరికెవ్వరు రారు ॥2॥
ఎవరిని నమ్మిన ఫలితము లేదురా – యేసుని నమ్మితే మోక్షముందిరా 2

3. మనుషుల సాయము వ్యర్థమురా – రాజులనమ్మిన వ్యర్థమురా
యెహోవాను ఆశ్రయించుట – ఎంత మేలు ఎంతో మేలు 2 ॥ఎవరి॥

## 223. ఎలాంటి వాడవైనా – నీవెంత ఘనుడవైనా

పల్లవి: ఎలాంటి వాడవైనా – నీవెంత ఘనుడవైనా
కనుమూసేకాల మొకరోజు ఉన్నదని మరువబోకుమన్నా

1. నీకు మేడ మిద్దెలున్నా - నీవు ప్రభుని చూడలేవు
మోకాళ్ళు వంచి నీవు మొరలు పెట్టి ప్రభువునడిగి చూడుమన్నా ॥ఎలాంటి॥

2. నీకు ధనము బలగమున్న - నీవు విర్ర వీగకన్నా
ఆ ధనము కాస్తాను తరిగిపోతే - దరికెవరు రారు సుమా ॥ఎలాంటి॥

3. పాపుల కొరకు ప్రభువు - కల్వరి గిరిపైన
ఆ సిల్వ వేసి దుర్మార్గులంతా - బహు బాధ పెట్టిరన్నా ॥ఎలాంటి॥

4. నీవు పాపరోగివయ్యా - ప్రభు పిలచు చున్నాడయ్యా
ఆ ప్రభువునే వాక్యాను సారముగా ఎరిగి నడువుమయ్యా ॥ఎలాంటి॥

## 224. ఓ మానవుండా నీగతి

పల్లవి: ఓ మానవుండా నీగతి - ఏమౌనో తెలియునా
ఏమేమి చేయుచుంటివో - తప్పించుకొందువా

అ.ప. ఆహా ... ఆ... ఆ... అంత్య తీర్పునందున ... యేసే నీ రక్షకుడే
మహ భయంకరంబగు - సింహంబుగా నుండి

1. లోకాలు పుట్టినప్పటి - నుండి మృతులైన
ఏ కులజుడైన నాటికి - తీర్పులో నిలచును ॥ఆహా॥

2. మృతులైన ఘనులు హీనులు - యేసయ్యా యెదుటను
ప్రతివారు నిలచి యుందురు - బ్రతికిన రీతిగనే ॥ఆహా॥

3. గ్రంథాలు విప్పబడగ - గ్రంథాలలో వారి
గ్రంథంబు బట్టబయలై - పొందుదురు తీర్పును ॥ఆహా॥

4. నరులెల్ల క్రియల చొప్పున - మరి తీర్పు పొందుదురు
మరణము మృతుల లోకము - గురియౌను అగ్నికి ॥ఆహా॥

5. ఈనాడు నీవుకూడను - యేసుని విడచినచో
ఆనాడు నీవు కూడను - అందుండి ఏడ్చెదవు ॥ఆహా॥

6. దేవుని జీవగ్రంథము - దేవుడు తెరచును
ఎవ్వని పేరందుండదో - వాడగ్నిలో బడును ॥ఆహా॥

## 225. ఓ సద్భక్తులారా!

ఓ సద్భక్తులారా! - లోక రక్షకుండు
బెత్లహేమందు నేడు జన్మించెను - రాజాది రాజు
ప్రభువైన యేసు - నమస్కరింప రండి
నమస్కరింప రండి - నమస్కరింప రండి ఉత్సాహముతో
సర్వేశ్వరుండు - నరరూపమెత్తి
కన్యకు బుట్టి నేడు పేంచెసెన్
మానవ జన్మ - మెత్తిన శ్రీ యేసు
నీకు నమస్కరించి - నీకు నమస్కరించి
నీకు నమస్కరించి పూజింతుము

ఓ దూతలారా –ఉత్సహించి పాడి
రక్షకుండైన యేసున్ స్తుతించుడి – పరాత్పరుండా
నీకు స్తోత్రమంచు – నమస్కరింప రండి
నమస్కరింప రండి – నమస్కరింప రండి ఉత్సాహముతో
యేసు! ధ్యానించి – నీ పవిత్ర జన్మ
మీ వేళ స్తోత్రము నర్పింతుము – ఆనాటి వాక్య
మాయె నరరూపు – నమస్కరింప రండి
నమస్కరింప రండి – నమస్కరింప రండి ఉత్సాహముతో

## 226. గుణవతి అయిన భార్య

పల్లవి: గుణవతి అయిన భార్య దొరుకుట అరుదురా ...
ఆమె మంచి ముత్యము కన్న విలువైందిరా... 2
జీవితాంతము తోడురా – వెన్నెల బాటరా

1. మరపురానిది మాసిపోనిది – పెండ్లి అనే ఈ బంధము
మరచిపోకుమా జీవితాన – చేసిన ఈ ప్రమాణము 2

2. అలసినప్పుడు తల్లిగా – కష్టాలలో చెల్లిగా
సుఖదు:ఖాలలో భార్యగా – భర్త కన్నులు నీడగా 2

3. ఎంత వెదికినా లేదురా – దైవ ప్రేమకు మారుగా
యేసునాథుని మాటలు – జీవితాలకు బాటలు 2

## 227. గతకాలమంతా నిను కాచిన దేవుడు

పల్లవి: గతకాలమంతా నిను కాచిన దేవుడు – ఈరోజు నిన్ను ఎంతో దీవించును
ఇయ్యి నీ మనస్సు ఇయ్యి చెయ్యి – స్తోత్రం చెయ్యి
వెయ్యి కానుక వెయ్యి – చెయ్యి ప్రార్థన చెయ్యి

1. మట్టికుండగా పుట్టించినాడు – కంటిపాపగా కాపాడినాడు
అందనాలెన్నెన్నో ఎక్కించినాడు – అందరిలో నన్ను హెచ్చించినాడు ॥యియ్యి॥

2. కష్టములో నిన్నుకాపాడు వాడు – వ్యాధులలో నిన్ను స్వస్థపరచువాడు
నీవు నమ్ముకుంటే నిన్ను వదలలేడు – నిన్ను ఏ క్షణము ఎడబాసిపోడు ॥యియ్యి

3. యేసుని నమ్ముకో ఈ లోకమందు – ఓపిక తెచ్చుకో యేసురాకముందు
నీతలనెత్తికొని పైపైకి చూడు – మరలా యేసు ప్రభువు రానె యున్నాడు ॥యియ్యి॥

## 228. గుండెనిండా యేసు ఉంటే

పల్లవి: గుండెనిండా యేసు ఉంటే – కన్నీళ్ళైన ముత్యాలే
గుండె గుడిలో యేసు ఉంటె – దు:ఖమైన సంతోషం
అ.ప. గుండెనిండా నువ్వే – యేసుగుండె నిండా నువ్వే (2)

1. లోక స్నేహం వెలివేసిన – శోకంలో ముంచివేసిన
నువ్వే నా నేస్తం – నా హృదయం చెప్పేదొక్కటే – గుండె నిండా నువ్వే॥గుండెనిండా॥

2. ఊపిరంతా శాపమైన - గాలికూడా గేలి చేసిన -
నువ్వె నా చెలిమి - జాలి లేని ఇలలోన - నువ్వె నా కలిమి ॥గుండెనిండా॥
3. చిరకాలం నీ ఒడిలో - ఉండాలనే ఆశ - చెమ్మగిల్లె కళ్ళతోనే - పాడుతున్నా గీతం
భాషకందని ఊసులతో - చేస్తున్న స్తోత్రం ॥గుండెనిండా॥

## 229. దేవా నా మొర ఆలకించితివి

పల్లవి: దేవా నా మొర ఆలకించితివి నాకభయము నిచ్చితివి
నాకెంతో సంతోషము

1. కనికరించి నా మొరను - ఆలకించితివి - యేసుదేవా నిన్ను చేర మార్గము చూపితివి
స్తోత్రము చేయుదు హల్లెలూయని నా జీవిత కాలమంతా
హల్లెలూయా (4) హల్లెలూయా ॥2॥

2. కృశించిపోయినా నా ఆత్మకు నీవు జీవనమిచ్చితివి
నా హృదయమున చీకటి మయమును వెలుగుతో నింపితివి
నీ కృపాతిశయమును నిత్యము కీర్తింతునో ప్రభువా హల్లెలూయా (4)
హల్లెలూయా ॥2॥

## 230. నాతో నీవు మాట్లాడినచో

పల్లవి: నాతో నీవు మాట్లాడినచో - నేబ్రతికెదను ప్రభో
నా ప్రియుడా .... నా హితుడా - నా ప్రాణనాథుడా ... నా రక్షకా

1. తప్పిపోయినాను - తరలి తిరిగినానూ - దొడ్డి నుండి వేరై - హద్దు మీరినాను
లేదు నీదు స్వరము - నిన్ను అనుసరింపన్ - ఎరుగనైతి మార్గం
లేదు నాకు గమ్యం - ఒక్క మాట చాలు 3.. ప్రభో ఆ... ఆ... ॥నాతో॥

2. చచ్చియుంటినేనూ - చుట్టబడితి నేను - ప్రేత వస్త్రములతో
బందరాతి మాటున్ - కాన లేదు నిన్ను - కానరాదు గమ్యం
లేదు నీదు పలుకూ నాకు బ్రతుకు నీయన్ - ఒక మాట చాలు 3
ప్రభో ఆ... ఆ... ॥నాతో॥

3. యుద్ధమందూ నేనూ - మిద్దె మీద నుండి - చూడరాని దృశ్యం
కనులగాంచినానూ - బుధది వీడినానూ - హద్దు మీరినాను
లేదు నాలో జీవం - ఎరుగనైతి మార్గం - ఒక్క మాట చాలు 3
ప్రభో ఆ... ఆ...

4. కట్టబడితి నేను - గట్టి త్రాళ్ళతోను - వీడెనీదు ఆత్మ - వీడనాదు వ్రతమూ
గ్రుడ్డివాడనైతి - తిరుగలిసురిచుంటి - దిక్కులేక నేను
దయన్ కోరుచుంటిన్ - ఒక్క మాట చాలు 3
ప్రభో ఆ... ఆ... ॥నాతో॥

## 231. నా కన్నుల కన్నీరు

పల్లవి: నా కన్నుల కన్నీరు తుడచిన యేసయ్యకే - ఆరాధన... ఆరాధన...

1. నా హృదయపు వాకిట నిలచిన యేసయ్యకే - ఆరాధన... ఆరాధన...
2. తన వాక్యంతో నను నింపిన యేసయ్యకే - ఆరాదన... ఆరాధన....
3. తన ఆత్మతో వరములనిచ్చిన యేసయ్యకే - ఆరాధన... ఆరాధన...
4. తన రక్తంతో నను కడిగిన యేసయ్యకే - ఆరాధన... ఆరాధన....

## 232. నిబంధన జనులం

పల్లవి: నిబంధన జనులం - నిరీక్షణ దనులం ఘనుడగు యేసుని సిలువ
రక్తపు సంబంధులం - మేము నిబంధన జనులం

అ.ప. యేసు రాజు వచ్చును - ఇంక కొంత కాలమె మోక్షమందు లేచెదము (2సార్లు)

1. అబ్రాహాము నీతికి వారసులం - ఐగుప్తు దాటిన అనేకులం
మోషే ఒడిలో బాలురము - యేసయ్య ఒడిలో కృతార్థులం
ప్రియ పుత్రులం - మేము నిబంధనా జనులం ॥యేసు॥
2. విశ్వాసమే మా వేదాంతం - నిరీక్షణే మా సిద్ధాంతం
వాక్యమే మాకాహారం - ప్రార్థనే మా వ్యాయామం
అనుదినము మేము - నిబంధనా జనులం ॥యేసు॥
3. అశేష ప్రజలలో ఆస్థికులం - అక్షయుడేసుని ముద్రికలం
పునరుత్థానుని పత్రికలం - పరిశుద్ధాత్ముని గోత్రికులం
యాత్రికులం - మేము నిబంధనా జనులం ॥యేసు॥
4. నజరేయుని ప్రేమ పొలిమేర లో - సహించుటే మాఘన నియమం
క్షమించుటే ఇల మాన్యాయం - భరించుటే మా సౌభాగ్యం
ఇదే పరమార్థం - మేము నిబంధనా జనులం ॥యేసు॥
5. క్రీస్తే సే మా భక్తికి పునాది - పునరుత్థానుడే ముక్తికి వారధి
పరిశుద్ధాత్ముడే మా రథసారథి - ప్రభు యేసే మా ప్రధాన కాపరి
బహు నేర్పరి - మేము నిబంధనా జనులం ॥యేసు॥
6. ఎవరీ యేసని అడిగేవు - ఎవరోలే అని వెళ్ళేవు
యేసే మార్గం, యేసే జీవం - యేసే సత్యం కాదు సాధ్యం
ఇదే మా సాక్ష్యం - నిబంధనా జనులం ॥యేసు॥

## 233. నేనేమైనా ప్రభువా నిన్నే స్తుతిస్తాను

పల్లవి: నేనేమైనా ప్రభువా నిన్నే స్తుతిస్తాను - నాకేమున్నా ప్రభువా నీకర్పిస్తాను
నేనేమైయున్నానో నీ దయవలనేనయ్యా - నాకున్నవన్నియు నీవిచ్చిన వేనయ్యా

1. లేక లేక వృద్ధాప్యమందు - ఏకైక కుమారుని ఇచ్చింది నీవే (2)
ఇచ్చిన నీవే బలికోరగా - తెచ్చి నీకు అర్పించినా అబ్రహాములా

2. సర్వము పోయిన శరీరము కుళ్ళినా - నా అనువారే వెలివేసినా
ఆప్తులంతా శత్రువులైనా - అంతము వరకు సహియించినా ఆయోబులా

3. నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే - చావైనా అది నాకెంతో మేలు
ఇదిగో దేవా ఉన్నానయ్యా - దయతో నన్ను గైకొనుమయ్యా నా యేసయ్యా ॥నే॥

## 234. పాదాలనే - కడుగనా

పల్లవి: పాదాలనే - కడుగనా - యేసు పాదాలనే కడుగనా
కన్నీటితో కడిగి - పన్నీరు పూయనా
నన్నేలు స్వామికి - నా జీవనాధునికి ॥పాదాలు॥

2. నా పాప భారాన్ని - మోసేందుకు ప్రభువు
నాకొరకు సిలువపై - మరణించెను
నరకాగ్ని నుండి - నన్ను రక్షించెను
నూతన జీవము - నాకిచ్చెను ॥పాదాలు॥

2. పాపాల సుడిగాలి - పాలైతిని
కడకు శాపాల - సంద్రంలో పడిపోతిని
నను తాను రక్షించి - దరిచేర్చెను
నూతన జీవము - నాకిచ్చెను ॥పాదాలు॥

## 235. ప్రేమ ఎంత మధురము

పల్లవి: ప్రేమ ఎంత మధురము నీ మాటలెంత సుమధురం
వాక్యమెంతో కమనీయం - నా జీవితమెంత దుర్భరం ॥ప్రేమ॥
అ.ప. ఓ యేసయ్యా నా యేసయ్యా - లోకాశల ఉయ్యాలలో ఊగుచుంటిని

1. లోకంబు నన్ను చూచి ఆశజూపెనూ - ఆశలే అడియాసై తిరుగుచుంటిని
ఆశ మీద ఆశలాయె నాకేమో మోసమాయె
నా జీవితమె ఇలలో ఆగమాయెను ॥ఓ యేసయ్యా॥

2. ఆశజీవిపై ఇలలో ఆగమై పోతుంటి - ఆత్మీయ జీవితము అందించుమో దేవా
అన్నింటిలో నుండి నన్ను రక్షించి కనికరించు
అనుదినము నీస్తుతులను స్మరియించెదను ॥ఓ యేసయ్యా॥

## 236. భజయింతుము నిను జగదీశా

పల్లవి: భజయింతుము నిను జగదీశా - శ్రీయేసా మా రక్షణ కర్త
శరణు శరణు మా దేవ యెహోవా - మహిమాన్విత చిరజీవనిధి

1. విమలా సెరాపులు దూతగణంబులు - చూడలేని తేజో నిదివే
మాయాగముల కై సిలువ మ్రానుపై - దీనుడవై మరణించితివే

2. ప్రప్రథముడ మరి కడపటివాడ - మృతుడై బ్రతికిన నిత్యనివాసి
నీ భజన యేసూ జీవాధారం - చేకొనవే మా స్తుతి ధూపం ॥శరణు॥

## 237. బండ సందులలో

పల్లవి: బండ సందులలో - ఎగురు పావురమా - పేటు బీటుల
నా[శయించు పావురమా

అ.ప.: మధురం నీ స్వరము - మనోహరం నీ ముఖము
నారిమణి నా సుందరవతి - నా ప్రియురాల షూలమ్మితి ॥మధుర॥

1. ద్రాక్ష తోటలు పూత పట్టెను - అంజూరపు కాయలు - పక్వమగును
ఆ ఆ ఆ - పక్షులు కోలాహలం - చేయుచుండెను -
పావుర స్వరములు వినబడెను - ॥2॥
ప్రాణేశ్వరి నా సఖి - సహోదరి సుందరి ॥మధుర॥

2. తేనియ లొలికే - పెదవులు - జిహ్వక్రింద మధుక్షీరములు
ఆ ఆ ఆ - నీ చిగురులు దాటిన వనము - లెబానోను - పర్వత ప్రవాహం ॥2॥
ప్రాణేశ్వరి నా సఖి - సహోదరి సుందరి

3. సంఘమా - వధువు సంఘమా - వరుని - కడకు - ఏతెంచుమా ॥2॥
ఆ ఆ ఆ - ఏడేండ్ల - విందులో పాలు పొందుమా
హల్లెలూయా పాటలు పాడుకొందుమా ॥4॥
హల్లెలూయా - హల్లెలూయా 2 ॥మధుర॥

## 238. మారాలి నీ మనసు

పల్లవి: మారాలి నీ మనసు - మారాలి నీ మనసు 2
యేసు ని చేరగ పరుగిడవా - ఆశ్రయదుర్గము యేసేరా 2॥మారాలి॥

1. యేసుని సిలువకు కొట్టెదరేలా - ఆయన గాయాలు రేపదరేలా 2
కలువరి ప్రేమను మరచెదవా కడుఘోర పాపిని పిలువగా 2 ॥మారాలి॥

2. గాయపడిన కరములు చాచి - పిలచు చున్నాడు కరుణామయుడే
సందేహమేల సోదరా - నేడే రక్షణ దినమురా 2

## 239. యౌవ్వనుడా యౌవ్వన కాలమున

పల్లవి: యౌవ్వనుడా యౌవ్వన కాలమున - యేసునీకృప నీపై ఉన్నదో లేదో
యోచించినావా పరికించినావా -ప్రభుయేసు కాడిని మోయలేవా

1. పరుగులు తీసే నీ యవ్వనం - ఉరకలు వేయును పాపానికై
అందుకే అందుకే నీ జీవితం మలచుకో ॥యౌవ్వనుడా॥

2. పాపపు జీతం మరణమని - పాపికి లేదు మోక్షమని
మంచి తరుణం లేదు సమయం - మోకరిల్లుము ప్రభుచెంత ॥యౌవ్వనుడా॥

## 240. యేసుని నమ్మెడివారు

పల్లవి: యేసుని నమ్మెడివారు - ఆయన ఉచిత కృపతో నీతిమంతులయ్యెదరు

1. ఖర్జూరపు చెట్టువలె - మొవ్వు వేయు చుండెదరు
ఖర్జూరపు మట్టలతో - రక్షణకై స్తుతించెదరు
2. లెబానోను దేవదారు - చెట్టువలె ఎదుగుదురు
ప్రభు కృప జ్ఞానములో ఎదుగుచు నుందురు వారు
3. యెహోవా మందిరములో - నాటబడి ఉండెదరు
సహనముతో నిలచెదరు - కదలక స్థిరులై యుండెదరు
4. దేవుని యావరణములో - వర్ధిల్లుచు నుండెదరు
సేవింతురు తమ ప్రభుని - ఘనపరతురు నిరతంబు
5. ముసలి తనమందు వారు - చిగురు పెట్టి ఫలింతురు
ప్రసిద్ధి చేతురు ప్రభుని - యదార్థవంతుడనుచు
6 నీటి కాలువల యొరను - నాబడిన వారలై
యేటి సారమును కలిగి - పచ్చగా నుందురు వారు
7. హల్లెలూయ పాటపాడి - వల్లభుని స్తుతింతురు
చల్లని ప్రభురాకడకై - మెల్లగ వేచియుండెదరు

## 241. యేసునందే రక్షణ

పల్లవి యేసునందే రక్షణ మనకు హల్లెలూయా
శ్రీయేసునందే నిత్యజీవం హల్లెలూయా

1. రాజులకు రాజు యేసు - ప్రజలకు ప్రభు యేసు ॥హల్లె॥
2. నీతిమంతుడు యేసయ్య - సమాధాన కర్త యేసయ్య ॥హల్లె॥
3. సత్యదేవుడు యేసయ్య - నిత్యం నడుపును యేసయ్య ॥హల్లె॥
4. పాపరహితుడు యేసయ్య - పరమ పవిత్రుడు యేసయ్య ॥హల్లె॥
5. స్వస్థపరచును యేసయ్య - విడుదలనిచ్చును యేసయ్య ॥హల్లె॥
6. పరమున కధిపతి యేసయ్య పరలోకము చేర్చును యేసయ్య ॥హల్లె॥
7. రానున్న వాడు యేసయ్య - రాజ్యమేలును యేసయ్య ॥హల్లె॥
8. పూజనీయుడు యేసయ్య - పూజింతుము నిన్ను యేసయ్య ॥హల్లె॥

## 242. యేసు గొరియ పిల్లను నేను

పల్లవి: యేసు గొరియ పిల్లను నేను - వధకు తేబడిన
గొరియ పిల్లను దినదినము చనిపోవుచున్నాను -
యేసుక్రీస్తులో బ్రతుకుచున్నాను ॥యేసు॥

1. నా తలపై ముళ్ళుగుచ్చబడినవి - నా తలంపులు ఏడుస్తున్నవి
నా మోమున ఉమ్మి వేయబడినది - నా చూపులు తలదించుకున్నవి ॥యేసు॥
2. నా చేతులు సంకెళ్ళు పడినవి - నా వ్రాతలు చెరిగిపోతున్నవి
నా కాళ్ళకు మేకులు దిగబడినవి - నా నడకలు రక్తసిక్తమైనవి ॥యేసు॥

## 243. యేసో ఎంత వరాల

పల్లవి: యేసో ఎంత వరాల మనసో నీది
చిత్ర చిత్రాలుగా విన్నానయ్యా ఊసు
ప్రభువా హైలెస్సో నీ మహిమ హైలెస్సో

1. గాలివానొచ్చి నడియేటిలోన - నావ అల్లాడగా నీవే కాపాడినావే
కంటచూడంగ, గాలాగిపోయే - అలలే చల్లారెనే
మహిమ చూపించి నావే - నిన్ను పొగడంగ నేనెంత వాడ
నీటి మడుగుల్లో చేపంటి వాడ - నాదారి గోదారిలో ప్రభుకే హైలెస్సో ॥యేసో॥

2. దిక్కు లేనట్టి దీనాత్ములంటే - నీలో కురిసేదయా నాకు తెలిసిందయా
జంతు బలులిచ్చే మూఢాత్మలంటే - నీలో కరిగే సుధా కరుగే వెదజల్లగా - నీవే
రేవంట ఏ నావకైనా - నీవే కడలంట ఏ వాగు కైనా
ఉప్పొంగు నీ ప్రేమలో - బ్రతుకే హైలెస్సో యేసో
బ్రతుకే నీదాసు ॥యేసు॥

## 244. యేసు రాజుగా వచ్చుచున్నాడు

పల్లవి: యేసు రాజుగా వచ్చుచున్నాడు - భూలోకమంతా తెలుసుకుంటారు
రవి కోటి తేజుడు రమ్యమైన దేవుడు - రారాజుగా వచ్చుచున్నాడు యేసు ॥యేసు॥

1. మేఘాల మీద యేసు వచ్చుచున్నాడు - పరిశుద్ధులందరిని తీసుకుపోతాడు
లోకమంత శ్రమకాలం - విడువబడుట బహుఘోరం ॥యేసు॥

2. ఏడేండ్లు పరిశుద్ధులకు విందవబోతుంది - ఏడేండ్లు లోకం మీదికి శ్రమ రాబోతుంది
ఈసు వార్త మూయబడున్ వాక్యమే కరువగును ॥యేసు॥

3. వెయ్యేండ్లు యిలపై యేసు రాజ్యమేలును - ఈ లోక రాజ్యములన్నీ ఆయనవే యగును
నీతి శాంతి వర్ధిల్లును - న్యాయమే కనబడును ॥యేసు॥

4. ఈ లోక దేవతలన్ని ఆయన ముందర - సాగిలపడి నమస్కరించి గడగడలాడును
వంగని మోకాళ్ళన్ని - యేసయ్య ఎదుట వంగిపోవును ॥యేసు॥

5. క్రైస్తవుడా మరవద్దు ఆయన రాకడ - కనిపెట్టి ప్రార్థన చేయుము సిద్ధముగా నుండీ
రెప్పపాటున మారాలి - యేసయ్య చెంతకు చేరాలి ॥యేసు॥

## 245. రమ్మను చున్నాడేసు ప్రభు

పల్లవి: రమ్మను చున్నాడేసు ప్రభు రయమున రారండి
పిలచు చున్నాడు ప్రియమార - ముదమున రారండి

1. ప్రయాసపడి భారం మోసి - పరితాపమొందు వారికి
యేసే ప్రశాంతి మూలం - యేసే చిరజీవనం ॥రమ్మ॥

2. నీతి పరిశుద్ధతకై - దాహము గొన్న వారికి
జీవ జలము తానై - ఆత్మానంద మిచ్చును ॥రమ్మ॥

3. పాపపు దాస్యమునందు - వేసారిన వారికి
విడుదల నిచ్చు యేసు - తానే నడిపించును ॥రమ్మ॥

4. భయంకర పాపము నందు - భ్రమతో నిలిచెదవా
పాపము విడచి యేసు - శాంతినే మది కోరవా ॥రమ్మ॥

5. అనుకూల సమయము నందు - నీ మొఱ నాలకించును
రక్షణ దినమిదియే - తక్షణం ప్రార్థించుము ॥రమ్మ॥

## 246. రెండే రెండు దారులు

పల్లవి: రెండే రెండు దారులు నీకేది కావాలో మానవా
అ.ప. ఒకటి పరలోకం రెండోది పాతాళం
పరలోకం కావాలా పాతాళం కావాలా
తెలుసుకో మానవా ఈ క్షణమే
నీవు తెలుసుకో నిర్ణయించుకో... ॥రెండె॥

1. పరలోకం గొప్ప వెలుగుతో ఉన్నది పరిశుద్ధుల కోసం
రాత్రి ఉండదు పగలు ఉండదు - సూర్యుడుండడు చంద్రుడుండడు
దేవుడైన ప్రభువే ప్రకాశించుచున్నాడు -
యుగయుగములు పరలోక రాజ్యంలో ఉంటారు
యేసు ప్రభువును నమ్మితే పరలోకం చేరుతావు ॥రెండె॥

2. పాతాళం అగ్నిగుండము - ఉన్నది ఘోర పాపుల కోసం
అగ్ని ఆరదు - పురుగు చావదు
గప్పుగప్పున రగులుచుండును ధనవంతుడు మరణించి అగ్నిలో ఉన్నాడు
అబ్రహాము ఆపైన లాజరును చూచాడు - ధనవంతుడు ఆశ్చర్యపడ్డాడు ॥రెండే॥

3. పుడతావు దిగంబరిగా - వెళతావు నీవు దిగంబరిగా
గాలిమేడలెన్నో కడతావు నీవు నాకంటే ఎవ్వరు గొప్పవారు కారు
అంటూనే చేస్తావు పాపాలెన్నెన్నో ఆ పాపాలే అగ్నిలో వేస్తాయి
ఆ అగ్నిలో పడకుండా యేసుప్రభుని నమ్ముకో ॥రెండే॥

## 247. సర్వసృష్టిలోన జీవరాశి అంతా

పల్లవి: సర్వసృష్టిలోన జీవరాశి అంతా - నీదు మహిమనే ప్రస్తుతించగా
స్వరమెత్తి పాడి నీమహిమ కార్యములను - ప్రతి స్థలమందు ప్రకటింపగా
అ.ప. నీవే మార్గం నీవే సత్యం నీవే జీవం - నిన్న నేడు రేపు ఒకటిగా ఉన్న వాడవు
విడువవు ఎడబాయవు నా యేసయ్యా (2)

1. ఈ పర్వత శిఖరాకాశం నీ అద్భుత కార్యములే
ఈ పచ్చిక భూమి నదులు నీ చేతిపనియే
నీవు లేనిదే ఏమి కలుగలేదు ఆది సంభూతుడా (2)
నీవు ఉండగా నాకు భయము లేదు పరమ జయశాలి ॥నీవే॥

2. నీ రూపములో నను చేసిన పరమ కుమ్మరి
నీ రక్తము నిచ్చి కొన్న జాలి హృదయమా
నీవు లేనిదే నేను బ్రతుకలేను ఆదిసంభూతుడా. ఆ.ఆ..
నీవు ఉండగా నాకు భయము లేదు పరమ జయశాలి ॥నీవే॥

## 248. సంతోషం పొంగింది

పల్లవి: సంతోషం పొంగింది - సంతోషం పొంగింది - సంతోషం
పొంగుచున్నది - హల్లెలూయా యేసు నన్ను రక్షించిన నాటి
నుండి నేటి వరకు సంతోషం పొంగుచున్నది ॥సం॥

1. దారితప్పి తిరిగితిని - ప్రభుప్రేమనేను కాననైతిని
ఆయన నన్ను కరుణించి - తనదు రకములో కడిగి
జీవితమును మార్చి నిత్యజీవము నిచ్చెను

2. నీదు పాప జీవితమును - ప్రభు సన్నిధిలో ఒప్పుకొనుము
ఆయన నిన్ను క్షమియించి - తనదు రక్తములో కడిగి
జీవితమును మార్చి నిత్య జీవమునిచ్చును ॥సం॥

3. ఎన్నిసార్లు జీవవాక్యమున్ - ఎదిరించి నీవు సాగిపోదువు
ఆత్మస్వరం వినుము - సమర్పించుకొనుము
స్వంత రక్షకునిగా యేసుని జేర్చుకో ॥సం॥

4. ప్రభు ప్రేమమరచితివా - లోకయాశలందు పడిపోతివా
యేసు వైపు చూడుము నిరీక్షణ పొందుము
సాతానుపై గొప్ప విజయము నిచ్చును ॥సం॥

## 249. సాగిపోదును - ఆగిపోను నేను

పల్లవి: సాగిపోదును - ఆగిపోను నేను
విశ్వాసములో నేడు - ప్రార్థనలో నేడు
హల్లె.... హల్లె.... హల్లె.... హల్లెలూయ

1. ఎండిన ఎడారి లోయలలో - నేను నడచినను
కొండ గుహలలో - బీటలలో - నేను తిరిగినను
నా సహాయకుడు - నా కాపరి యేసే ॥హల్లె॥

2. పగలెండ దెబ్బకైనను - రాత్రి వేళ భయముకైనా
పగవాని బాణమునకైన - నేను భయపడను
నాకు ఆశ్రయము - నా ప్రాణము యేసే ॥హల్లె॥

3. పదివేల మంది పైబడిన పదిలముగా నేనుండెదను
ప్రభుయేసు సన్నిధానమే - నాకు ఆధారం
నాదు కేడెము - నా కోటయు యేసే ॥హల్లె॥

## 250. సిలువలో సాగింది యాత్రా

పల్లవి: సిలువలో సాగింది యాత్రా కరుణామయుని దయ గల పాత్ర
ఇది ఎవరి కోసమో ... ఈ జనుల కోసమే ఈజగతి కోసమే ॥సిలువ॥

1. పాలుకారు దేహము పైనా పాపాత్ముల కొరడాలు ఎన్నో
నాట్యమాడినాయి నడివీధిలో నడిపాయి
నోరు తెరువ లేదాయె ప్రేమా - బదులు పలుకలేదాయే ప్రేమ ॥ఇది॥

2. చెళ్ళుమని కొట్టింది ఒకరూ ఆ మోముపైన ఊసింది మరియొకరు
బంతులాడినారు - బాధలను పెట్టినారు
నోరు తెరువలేదాయె ప్రేమా - బదులు పలుకలేదాయే ప్రేమా ॥ఇది॥

3. వెనుక నుండి తన్నింది ఒకరు తనముందు నిలిచి నవ్వింది మరియొకరు
గేలి చేసినారు పరిహాసమాడినారు
నోరు తెరువలేదాయే ప్రేమా - బదులు పలుకలేదాయే ప్రేమా ॥ఇది॥

## 251. సుధామధుర కిరణాల

పల్లవి: సుధామధుర కిరణాల - అరుణోదయం
కరుణామయుని శరణాల - తరుణోదయం
తెరమరుగు హృదయాల - వెలుగైనవి
మరణాల చెరసాల - మరుగైనవి

అ.ప.: నమ్మిన వారిని రమ్మని పిలిచే - రక్షకుడాయేసే
దివ్యసుబాలుని దివిలో నొసగిన - పెన్నిధి ఆ క్రీస్తే
దాతగా ప్రాణదాతగా - వెలసేటి నేటిరాజు ॥సుధా॥

1. దివిరాజుగా భువికి దిగినాడని
రవిరాజుగా ఇలలో - మిగిలాడని
నవలోక గగనాలు వెలసాయని - పరలోక భవనాలు తెరిచాడని
ఆరని జీవన జ్యోతిగా - వెలిగే తారొకటొచ్చింది
పాడేపాటలు పశులశాలలో ఊయల వేసింది
ఆజన్మమే ఒక మర్మము - ఆ మర్మమే అనుబంధము ॥సుధా॥

2. లోకాలలో పాపశాపాలలో - ఏకాకిలా బ్రతుకు అవివేకులం
ప్రేమానురాగాలు - స్థిర ఆస్తిగా
నమ్మిన వారిని రమ్మని పిలిచే రక్షకుడాయేసే
నిత్యజీవాల జీవజలాల పెన్నిధి ఆ ప్రభువే
నినుగావగా నిరుపేదగా జన్మించెగా - ఇలపండుగ ॥సుధా॥

## 252. హల్లెలూయ ప్రభు యేసుకే

పల్లవి: హల్లెలూయ ప్రభు యేసుకే - సదా కాలం పాడెదను ॥హల్లె॥ ॥2॥

1. ఆనంద మానంద - మానందమే - శాశ్వత ప్రేమచే - నను ప్రేమించి
సొంత పుత్రునిగా మార్చినది - నా జీవిత భాగ్యమే ॥హల్లె॥

2. ఆనంద మానంద - మానందమే - ఆనంద తైలంతో అభిషేకించి
అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశమిచ్చే - నా జీవిత భాగ్యమే ॥హల్లె॥

3. ఆనంద మానంద మానందమే - జ్యోతియైన సీయోన్ నివాసమే
తండ్రి కుడి పార్శ్వ నిరీక్షణమే - నా జీవిత భాగ్యమే ॥హల్లె॥

## 253. హే ప్రభు యేసు హే ప్రభు యేసు

పల్లవి: హే ప్రభు యేసు హే ప్రభు యేసు హే ప్రభు దేవసుతా
సిల్వధరా పాపహరా శాంతికరా ॥సిల్వధరా॥

1. శాంతి సమాధానాధిపతి స్వాంతములో ప్రశాంత నిధి
శాంతి స్వరూపా జీవన దీపా శాంతి సువార్త నిధి ॥సిల్వధరా॥

2. పలుకులలో నీ శాంతి కథా - తొలకరి వానగ గురిసెగదా
మలమల మాడిన మానవ హృదయము - కలకలలాడెకదా ॥సిల్వధరా॥

3. తపములో తలచిన నిన్నెగదా - జపముల గొలచిన నిన్నెగదా
విఫలులు జేసిన విజ్ఞాపనలకు - సఫలత నీవెగదా ॥సిల్వధరా॥

4. మతములో వెదకిన నిన్నెగదా, వ్రతములు గోరిన నిన్నెగదా
పతితులు దేవుని సుతులని నేర్పిన హితమత నీవేగదా ॥సిల్వధరా॥

5. కాననతుల్య సమాజములో - హీనత జెందెను మానవత
మానవమైత్రిని సిల్వపతాకము - దానముజేసెగదా ॥సిల్వధరా॥

6. దేవుని బాసిన లోకములో - చావుయె కాపురముండెగదా
దేవునితో సఖ్యంబు జగతికి - యీవి నిడితివి గదా ॥సిల్వధరా॥

7. పాపము చేసిన స్త్రీని గని - పాపులకోసము మండెగదా
దాపున జేరి పాపిని బ్రోచిన - కాపరి నీవేగదా ॥సిల్వధరా॥

8. ఖాళీ సమాధిలో మరణమును - ఖైదిగజేసిన నీవెగదా
ఖలమయుడగు సాతానుని గర్వము - ఖండనమాయె గదా ॥సిల్వధరా॥

9. కలువరిలో నీ శాంతి సుధా - సెలయేఱుగ ప్రవహించెగదా
కలుష ఎడారిలో కలువలు పూయుట - సిలువ విజయముగదా ॥సిల్వధరా॥

## 254. అగ్నిజ్వాల వంటి

అగ్నిజ్వాల వంటి కన్నులు కలవాడా - అపరంజిని పోలిన పాదములు కలవాడా (2)
యేసయ్యా - స్తోత్రము - యేసయ్యా స్తోత్రము (2)

1. మొదటివాడా కడపటివాడా - మృతుడై తిరిగి లేచినవాడా (2) ॥అ॥

2. ఏడు నక్షత్రములు కలిగినవాడా - ఏడు ఆత్మలు కలిగినవాడా (2) ॥అ॥

3. సత్య స్వరూపి పరిశుద్ధాత్ముడా - ధవళవర్ణుడా రత్నవర్ణుడా (2) ॥అ॥

## 255. అనంతజ్ఞాని నీకు

అనంతజ్ఞాని నీకు అల్పుడైన నాకు సహవాసమా
మహిమోన్నత నీకు మట్టినైన నాకు బంధమా - అనుబంధమా (2)
కృపా ఇది నీకృపా - కృపా ఇది నీకృపా
కేవలం నీ కృప కేవలం నీ కృప కేవలం (2)

1. కోట్లాది ప్రజల లెక్కించావు - కోరుకొని నీ ప్రజలుగా గుర్తించావు ॥2॥
పిలిచినవాడా నన్ను గెలిచినవాడా ॥2॥
ప్రేమించి ప్రేరేపించి స్థిరపరచినవాడా ॥2॥ ॥కృప॥

2. అప్పగించుకున్నాను నీకృపకు నేను - గొప్ప యేసయ్యానీ సన్నిధిలో ఉన్నాను ॥2॥
పిలిచినవాడా నన్ను గెలిచినవాడా - ప్రేమించి ప్రేరేపించి స్థిరపరచినవాడా ॥కృప॥

## 256. అభిషేకమా ఆత్మాభిషేకమా

అభిషేకమా ఆత్మాభిషేకమా - నను దీవింప నాపైకి దిగిరమ్మయ్య ॥2॥

1. నీవు నాలో వుండ నేను స్తెఫనువలె - ఆత్మ జ్ఞానముతో మాట్లాడెదన్ ॥2॥
యేసయ్య రూపముగా మారిపోయెదన్ ॥2॥

2. నీవు నాలో ఉండ నేను ఎలీషావలె - యొర్దానును చీల్చెదను
ఎన్నో బలమైన కార్యములు నేను చేయుదున్ ॥2॥

3. నీవు నాలో ఉండ నేను పౌలువలె - నీ కొరకే జీవించెదన్
ఆత్మీయ రాజ్యములో నేను చేరెదన్ ॥2॥

## 257. అయ్యా! నిన్నొక్కసారి నేను చూడాలి

అయ్యా! నిన్నొక్కసారి నేను చూడాలి - నా గుండెలోని బాధ చెప్పాలి
అమ్మనాన్న అన్నియు నీవేనయ్యా - ఆదుకో - ఆదుకొని - ఆదరించయా

1. కోడి తన పిల్లలను రెక్కచాటున - దాచుంచి కాపాడునట్లు
నన్ను దాయుము - నన్ను కాయుము

2. చిన్న గొర్రెపిల్ల నేను ఎత్తి ఆదుకో - ఒక్కడుగు వేయలేనయా
సేద తీర్చుము - విశ్రాంతినీయుము

3. తండ్రి తన కుమారుని ఎత్తుకొనునట్లు - దేవుడే నన్ను మోసెను
యెహోవా భుజమే - నాకు సుఖమే

## 258. అలలపైనే నడచిన నాదు యేసయ్యా

అలలపైనే నడచిన నాదు యేసయ్యా - గలిబిలిన నా కలవరములను
తొలగజేసిన కలుషహరుడా ఆదుకోవయ్యా

1. శుద్ధుడా నీ పిలుపు వింటిని అద్దరికి నే పయనమైతిని
ప్రొద్దుపోయెను భయములాయెను
ఉద్ధరింప స్వామి రావా - ఆదుకోవయ్యా ॥అలల॥

2. నట్టనడి సంద్రాన రేగెను - అట్టహాసపు పెనుతుఫాను ॥2॥
గట్టుచూడగ చాలా దూరము
ఇట్టి శ్రమలో చిక్కుకొంటిని - ఆదుకోవయ్యా ॥అలల॥
3. అలలు నాపై విసరి కొట్టగా నావ నిండుగ నీరుచేరెను ॥2॥
బ్రతుకు లెంతో భారమాయెను రేవు చేరె దారిలేదే ॥అలల॥
4. మాటమాత్రము సెలవుచేత ధీటుగా అద్భుతములెన్నో
చాల చేసిన శక్తిమంతుడా జాలిచూపి రేవు చూపవా

## 259. అంధకార బంధుర లోకములో

అంధకార బంధుర లోకములో - యేసులేని మనిషి బ్రతుకు వ్యర్థం
అంతులేని ఆశలతో అంతం - నిత్యనరక వారసులై చావు
మనిషికి శాంతిలేదులే మరొక్క బ్రతుకు లేదులే - నువ్వేసు వైపు చూడాలి అన్నా (చెల్లి)
1. శాంతికొరకు మద్యం పనికిరాదు - శాంతి కొరకు ఆస్తి పనికి రాదు
శాంతి కొరకు యుద్ధం పనికిరాదు - సిలువజెండా ఎత్తినపుడే శాంతి ॥మనిషికి॥
2. మోక్షం కొరకు తీర్థం వెళ్ళవద్దు - మోక్షం కొరకు డబ్బు ఖర్చువద్దు
మోక్షం కొరకు రక్తం కార్చవద్దు - సిలువ చెంత చేరినపుడే మోక్షం ॥మనిషికి॥
3. యౌవనుడా నీ యౌవన కాలమందు - యేసు ప్రభుని స్మరణ చేసికొనుము
శాంతి మార్గ మోక్షమార్గమేసే - రక్షకుని ముద్దు పెట్టుకొనుము ॥మనిషికి॥

## 260. ఆకర్షించుముదేవా

ఆకర్షించుము దేవా నన్నాదరించగ రావా
కాంక్షణీయుడు నీవేను దేవా - కాపరి నా యేసుదేవా ॥2॥
1. సాతాను శోధనలు నన్ను లాగుచున్నవి దేవా
కష్టాల కన్నీళ్ళు నా గుండె నిండెను దేవా ॥2॥
లోకము నన్ను పిలుచుచున్నది - శోక సముద్రము పొంగుచున్నది ॥2॥
2. నీ ఆత్మ వరములను నాకిమ్ము నా యేసుదేవా
నీ సేవ చేయుటకు నా శక్తి చాలదు దేవా ॥2॥
సుఖము శరీరము కోరుచున్నది - మనసు బలాశక్తి లాగుచున్నది ॥2॥ ॥ఆక॥
3. జీవజల ఊటలతో నా తోట తడుపుము దేవా
తీయని తేనెల మాటలతో నా నోరు నింపుము దేవా ॥2॥
సుమమధుర సహవాసముతో - సాగెద నిరతం నీ సేవలో ॥2॥ ॥ఆక॥

## 261. ఆధారం నాకు ఆధారం

ఆధారం నాకు ఆధారం - నాకు తోడునీడైయున్న నీ కృపయే ఆధారం
ఆశ్రయము నాకు ఆశ్రయము - ఆపత్కాలమందు ఆశ్రయము నీ నామం ఆశ్రయము
తల్లి తండ్రి లేకున్నా బంధుజనము రాకున్నా
లోకమంత ఒక్కటైన బాధలన్ని బంధువులైన
1. భక్తిహీన బంధంలో నేనుండగా - శ్రమల సంద్రంలో పడియుండగా
ఇరుకులో విశాలతను కలిగించిన దేవా - నీ చల్లని ఒడిలో నన్ను చేర్చగరావా

2. దారిద్ర్యపు సుడినుండి ఐశ్వర్యపు తీరానికి
నీ స్వరమే నా వరమై నడిపించిన యేసయ్యా
విడువను ఎడబాయనని పలికిన నాదేవా - దిగులుపడిన వేళలలో దరిచేరిన దేవా
అవమానపు చీకటిలో బలమిచ్చిన నాదేవా - చీకటిలో వెలుగువై నడిచొచ్చిన నాదేవా

## 262. ఆధారం నీవేనయ్యా

ఆధారం నీవేనయ్యా - ఆధారం నీవేనయ్యా - కాలము మారిన కష్టాలే తీరిన
కారణం నీవేనయ్యా యేసయ్యా - కారణం నీవేనయ్యా

1. లోకంలో ఎన్నో జయాలు చూసాను నేనింతకాలం
అయినను ఎందుకో నెమ్మది లేదు - సమాధానం కొదువైనది ॥ఆధారం॥
2. ఐశ్వర్యం కొదువేమి లేదు కుటుంబములో కలతేమి లేదు
అయినను ఎందుకో నెమ్మది లేదు - సమాధానం కొదువైనది - ॥ఆధారం॥
3. నీ సేవకునిగా జీవించ - హృదయములో ఉన్న కోర్కెలకు
హృదయము ఇచ్చాను నెమ్మది నొందాను - సాక్షిగా జీవింతును హల్లెలూయ

## 263. ఆరాధనకు యోగ్యుడా

ఆరాధనకు యోగ్యుడా ఆదినుండి యున్నవాడా ॥2॥
ఆనందంతో నింపేవాడా - ఆశ్చర్యకరుడా నా యేసురాజు
యేసురాజా యేసురాజా యేసురాజా

1. పరిశుద్ధపరచువాడా పరలోకం ఇచ్చేవాడా
కాలాలు మారిన యుగాలు మారిన - మారని వాడా నా యేసురాజు ॥2॥
2. పరిశుద్ధమైనవాడా - పూజింపదగినవాడా ॥2॥ ॥కాలాలు॥
3. కన్నీరు తుడిచేవాడా కౌగిటిలో చేర్చేవాడా ॥కాలాలు॥
4. పరిపూర్ణమైనవాడా - పరలోకమేలువాడా ॥కాలాలు॥

## 264. ఆరాధనీయుడా నాకు చాలిన దేవుడా

ఆరాధనీయుడా నాకు చాలిన దేవుడా - దివారాత్రులు నీ నామస్మరణ ॥2॥
చేసిన నాకెంతో మేలు - ॥2॥
స్తోత్రము స్తుతి స్తోత్రము ॥4॥

1. దూతలు నిత్యము స్తుతియింపగా - నాలుగు జీవులు కీర్తింపగా ॥2॥
స్తుతుల మధ్యలో వసియించుదేవా ॥2॥
నా స్తుతిగీతము నీకే ప్రభువా ॥స్తోత్రము॥
2. సిలువలో మాకై మరణించినా - పరిశుద్ధ రక్తము చిందించిన ॥2॥
వధింపబడిన ఓ గొర్రెపిల్లా ॥2॥
యుగయుగములకు నీకే మహిమ ॥2॥ ॥స్తోత్రము॥

## 265. ఆలయంలో ప్రవేశించండి అందరూ

ఆలయంలో ప్రవేశించండి అందరూ – స్వాగతం సుస్వాగతం యేసు నామంలో
మీ బ్రతుకులో పాపమా కలతలా – మీ హృదయంలో బాధలా కన్నీరా
మీ కన్నీరంత తుడిచివేయు రాజు యేసుకోసం

1. దీక్ష స్వభావంతో ధ్యాన స్వభావమై – వెదికే వారికంతా కనబడు దైవము
యేసురాజు మాటలే వినుట ధన్యము – వినుట వలన విశ్వాసము అధికమధికమై
ఆత్మలో దాహము తీరును రారండి – ఆనందమానందం హల్లెలూయ ॥ఆల॥

2. ప్రభు యేసు మాటలే పెదవిలో మాటలై – జీవ వృక్షంబుగా ఫలియించాలని
పెదవితో పలికెదం మంచి మాటలే – హృదయమంత యేసు ప్రభుని ప్రేమ మాటలే
నింపెదం నిండెదం – కోరెదం పొందెదం – ఆనందమానందం హల్లెలూయ ॥ఆల॥

## 266. ఆశైతే ఉంది నాలో

ఆశైతే ఉంది నాలో అందుకోలేకున్నాను – నా చేయి పట్టుకో నా రక్షకా ॥2॥ ॥ఆశై॥

1. నీలోనే నేను నిలవాలనీ – నీ ఆత్మలో నేను నడవాలనీ
నీ రుపునే పొందుకోవాలనీ నీ మనసు నాకిల రావాలనీ

2. నీ ప్రేమనే కలిగి ఉండాలనీ – నీ ఫలము నాలో పండాలనీ
నీ కృపతో నా మది నిండాలనీ – ఆత్మాగ్ని నాలో మండాలనీ

3. ఆనాటి పౌలులా బ్రతకాలనీ ఆశ్చర్యకార్యాలు వెదకాలనీ
ఆత్మీయ శిఖరాలు ఎక్కాలనీ అపవాదిని చితుకద్రొక్కాలనీ

## 267. ఆశ్చర్యకరుడా నా ఆలోచనకర్తవు

ఆశ్చర్యకరుడా నా ఆలోచనకర్తవు – నిత్యుడగు తండ్రివి – నా షాలేమురాజువు

1. సింహపు పిల్లలైనా కొదువ గలిగి ఆకలిగొనినా
నీ పిల్లలు ఆకలితో అలమటింతురా నీవున్నంతవరకు

2. విత్తని పక్షులను – నిత్యము పోషించుచున్నావు
నీ పిల్లలు వాటికంటే శ్రేష్ఠులే కదా నీవున్నంతవరకు

3. చీకటి తొలగె నీతి సూర్యుడు నాలో ఉదయించె
నీ సాక్షిగా వెలుగుమయమై తేజరిల్లెదను నీవున్నంతవరకు

## 268. ఆశ్చర్యకరుడు – ఆలోచన కర్త

ఆశ్చర్యకరుడు – ఆలోచన కర్త
నిత్యుడగు తండ్రి – సమాధానకర్త ॥2॥
తనవంటి గొప్పదేవుడు ఎవరున్నారిలలో
తన సాటైన ధీటైన దేవుడు లేడిలలో ॥2॥

1. తన చేతిలో రోగాలు లయమైపోయెను – తన చూపుతో దయ్యాలు విలవిలలాడెను॥2॥
తన మాటతో ప్రకృతినే శాసించినవాడు – నీటిపై ఠీవిగా నడచిన వాడతడు ॥2॥

2. మనకోసం తన ప్రాణాన్నే బలి ఇచ్చినవాడతడు
మనకోసం సజీవుడై లేచినవాడతడు ॥2॥
తన శాంతినే పంచిపెట్టిన శాంతమూర్తి యేసు
తన సర్వాన్నే ధారపోసిన త్యాగశీలి క్రీస్తు ॥2॥

## 269. ఇకనైనా గాని యిపుడైనా గాని

ఇకనైనా గాని యిపుడైనా గాని దర్శింపగారావా
అభిషేకం లేక దర్శనము రాకా - నశియించుచున్నానయ్యా ॥4॥

1. కావలివారు ఉదయం కోసం మెలకువ కలిగి
చూస్తున్నటుల ॥2॥ నీకోసం చూసానయ్యా
నా యేసయ్యా నా ప్రాణం నీవేనయ్యా ॥ఇక॥

2. ఎండిన నేల వర్షముకోసం నెరలే విడచి చూస్తున్నట్లు ॥2॥
నీకోసం చూసానయ్యా - నా యేసయ్యా నా జీవం నీవేనయ్యా ॥ఇక॥

3. దుప్పినీటి వాగుల కోసం ఆశతో ఇలలో చూస్తున్నట్లు ॥2॥
నీకోసం చూసానయ్యా - నా యేసయ్యా నా మార్గం నీవేనయ్యా ॥ఇక॥

## 270. ఇది కోతకు సమయం

ఇది కోతకు సమయం పనివారి తరుణం ప్రార్థన చేయుదమా ॥2॥
పైరును చూచెదమా పంటను కోయుదుమా ॥2॥

1. కోతెంతో విస్తారమాయెనే - కోతకు పనివారు కొదువాయెనే
ప్రభుయేసు నిధులన్ని నిలవాయెనే ॥2॥ ॥ఇది॥

2. సంఘమా మౌనము దాల్చకుమా - కోసేటి పనిలోన పాలొందుమా ॥2॥
యజమాని నిధులన్ని నీకే గదా ॥2॥ ॥ఇది॥

3. శ్రమలేని ఫలితంబు నీకీయగా - వలదనుచు వెనుదీసి విడిపోదువా ॥2॥
జీవార్థఫలములను భుజియింపవా నిత్య ॥2॥ ॥ఇది॥

## 271. ఇదిగో దేవుని గొర్రెపిల్ల

ఇదిగో దేవుని గొర్రెపిల్ల ఇవెగా మా కృతజ్ఞతస్తుతులు
అర్హుడవు అర్హుడవు గొర్రెపిల్లా నీవు యోగ్యుడవు
రక్తమిచ్చి ప్రాణమిచ్చి నీదు ప్రజలను కొనినావు
అర్హుడవు అర్హుడవు గొర్రెపిల్లా నీవు యోగ్యుడవు
మహిమయు ఘనతయు నీకె చెల్లును ఎల్లప్పుడు

1. పాపమునంతా పోగొట్టి ప్రాచీన స్వభావము తొలగించి
(ఆ) సిలువ శక్తితోనే నూతన జీవులుగా మార్చెను

2. దేవుని ప్రేమ విస్తరింపగా - కృపా వరమునే దానముగా
(నా) యేసుక్రీస్తులోనే నీతిమంతులుగా మార్చెను

3. దేవునికి ఒక రాజ్యముగా- యాజకులనుగా చేసితివి
(నా) క్రీస్తుతో రాజ్యమేలగా జయించువారిగా మార్చెను

## 272. ఇశ్రాయేలు సైన్యమునకు

ఇశ్రాయేలు సైన్యమునకు ముందు నడిచిన దైవమా
నేడు మాతో కూడ నుండి మమ్ము నడిపించుము

1. సొలొమోను దేవాలయములో మేఘము దిగి రాగనే
యాజకులు నీ తేజో మహిమకు నిలువలేక పోయిరి ॥ఇ॥

2. నరుల యందు నీదు ప్రేమ క్రీస్తు ద్వారా బయలు పరచి
సిలువ రక్తము చేతమమ్ము రక్షించి యుంటివి ॥ఇశ్రా॥

3. పూర్వము ప్రవక్తలతో నరుల రక్షణ ప్రకటించి
నిన్ను వెదికని వారికి - దొరికితి నంటివి ॥ఇశ్రా॥

4. ఆదియాపోస్తులపై నీ ఆత్మ వర్షము కుమ్మరించి
నట్లు మాపై కుమ్మరించి మమ్ము నడిపించుము ॥ఇశ్రా॥

## 273. ఈనాడు మీరు పెళ్ళాడినారు

ఈనాడు మీరు పెళ్ళాడినారు - వేరైన మీరు ఒకటైయారు (-పెండ్లి కొడుకు కొరకు)

1. అన్న ం జావవ్వచ్చు - కూర చప్పిడవ్వొచ్చు
కోపం నీకు రావొచ్చు - కొట్టాలనిపించొచ్చు
అధికారం ఉందని - మగవాడ్ని నేనని
చేయి చేసుకున్నావా - చెడుగు తెచ్చుకుంటావు

2. ఒకరి తప్పులొక్కరు సరిదిద్దుకోవాలి
నీ భార్య మాటను - త్రేసివేయ కూడదు
ఆమె సలహాలను - పాటిస్తూ ఉండాలి
త్రోసివేసి వెళ్ళావా - దేవుడు నిను త్రోస్తాడు
(పెండ్లి కూతురు కొరకు)

1. ఆయన తిట్టాడని - అన్నం మానొద్దమ్మా
మంచి చీర లేదని - మంచమెక్క వద్దమ్మా
ఆలోచనుండాలి - ఆవేశం తగ్గాలి
అవకాశం చూడాలి - లాలించి అడగాలి

2. మీ ఇంటి వారొస్తె - మాంసాలు వండొచ్చు
ఆయనింటి వారొస్తె దేక్షాలు విసరొద్దు
ఆ ఇంటి వారైనా - మీ ఇంటి వారని
మనసును పంచాలి - మంచిగ పంపాలి

ఇద్దరికి

1. కలిపిన కరములను - కలలోన విడువక
పలికిన ప్రమాణములు - మదిలోన మరువక

కాపురం చేయాలి - కలతలు మరవాలి
కవలలను పొందాలి - కలకాలం నవ్వాలి ॥ఈనాడు॥

## 274. ఈ పరిణయ శుభవేళ స్వాగతం

ఈ పరిణయ శుభవేళ స్వాగతం - నవ వరుడా (వధువా) స్వాగతం
సంధించను నీ సతిన్ (పతిన్) - అందుకొనుమా స్వాగతం

1. దివ్యమైన స్నేహ బంధం అలరించగా - నవ్యమైన ప్రేమ గీతం పలికించగా
మరువక తండ్రి మాట మదినుంచగా - వరుడగు క్రీస్తు బాట పయనించగా
మరుమల్లెలు పలికాయి స్వాగతం - కలగాలని దీవెనలు స్వాగతం

2. కాలు మోపు ఇంటిలోన మణిదీపమై - మేలు చేసి తృప్తినొందు గుణశీలియై
భర్తకు విలువనిచ్చు వినయ మూర్తియై - కర్తకు మహిమ తెచ్చు సిలువ శక్తియై
విరజాజులు పలికాయి స్వాగతం - వెలగాలని ఈ ధరలో స్వాగతం

## 275. ఈ లోకములో జీవించెదను నీ కొరకే దేవా

ఈ లోకములో జీవించెదను నీ కొరకే దేవా ॥2॥
నా ప్రియ యేసు ॥2॥ నాకు లేరు ఎవ్వరు
నీలా ప్రేమించే వారు - నీవే నా ప్రాణ ప్రియుడవు

1. తల్లి తండ్రి బంధువులు - నన్ను విడచిపోయినా విడువనని నాకు వాగ్దానమిచ్చావు
ఎంతో లోతైనది నీ ప్రేమ నిన్ను విడచి నే బ్రతుకలేను ॥2॥

2. అరచేతిలోనే నన్ను చెక్కుకుంటివే - నీ కంటి పాపలా నన్ను కాయుచుంటివే ॥2॥
నీ దృష్టిలో నేనుండగా ఇలలో నే జడియను

## 276. ఈ స్తుతి నీకే మాయేసుదేవా

ఈ స్తుతి నీకే మాయేసుదేవా - మనసారా నిన్నే సేవింతుము ॥2॥
పరలోక దూతాళి స్తోత్రాలతోనే - మా స్తోత్రగానాలు గైకొనుమా ॥ఈ స్తుతి॥

1. జగతికి పునాది నీవని - మాలోని ఊపిరి నీదేనని ॥2॥
మా పోషకుడవు నీవేనని - మా కాపరివి నీవేనని ॥2॥
మా హృదయాలలో ఉండాలని - నీ సాక్షిగా మేము బ్రతకాలని ॥ఈ స్తుతి॥

2. మనసార నీ దరిచేరగ - మాకెంతో సంతోషమాయెగా ॥2॥
హల్లేలూయా స్తుతి మధుర గీతాలతో - మా హృది ప్రవహించే సెలయేరులా ॥2॥
నీ మధుర ప్రేమను చాటాలని - నీ జీవ బాటలో నడవాలని ॥ఈ స్తుతి॥

## 277. ఉత్సాహ గానము చేసెదము

ఉత్సాహ గానము చేసెదము - ఘనపరచెదము మన యేసయ్య నామమును
హల్లెలూయా యెహోవా రాఫా - హల్లెలూయా యెహోవా షమ్మా
హల్లెలూయా యెహోవా యీరే - హల్లెలూయా యెహోవా షాలోమ్

1. అమూల్యములైన వాగ్దానములు - అత్యధికముగా నున్నవి
వాటిని మనము నమ్మిన యెడల - దేవుని మహిమను అనుభవించెదము॥ఉత్సాహ॥
2. ఆత్మీయ ఆరాధనలు జరుగుచున్నవి - ఇవన్ని వాగ్దాన ఫలములేగా
ఆత్మాభిషేకము సమృద్ధిగా పొంది - ఆత్మీయవరములు అనుభవించెదము॥ఉత్సాహ॥
3. వాగ్దాన దేశము పితరులకిచ్చిన - నమ్మదగిన దేవుడాయన
జయించినవారమై అర్హత పొంది - నూతన యెరుషలేం అనుభవించెదము॥ఉత్సాహ॥

## 278. ఎక్కడెక్కడో పుట్టి ఎక్కడెక్కడో పెరిగి

ఎక్కడెక్కడో పుట్టి ఎక్కడెక్కడో పెరిగి - చక్కనైన జంటగా ఇద్దరొక్కటగుటేమిటో
దేవుని సంకల్పం - ఇది సృష్టిలో విచిత్రం
1. ఒంటరి బ్రతుకులు విడిచెదరు - ఒకరికొరకు ఒకరు బ్రతికెదరు
పెళ్ళినాటి నుండి తల్లిదండ్రుల వదలి - భార్యభర్తలు హత్తుకొనుటేమిటో
2. గతకాల కీడంతా మరచెదరు - మేలులతో సంతసించెదరు
పెళ్ళినాటి నుండి ఒకరి కష్టం ఒకరు - ఇష్టముతో పంచుకొనుటేమిటో
3. ఫలియించి భూమిని నింపెదరు - విస్తరించి వృద్ధిపొందెదరు
పెళ్ళినాటి నుండి మా కుటుంబం అంటూ - ప్రత్యేకముగా ఎంచుకొనుటేమిటో

## 279. ఎందుకో ఈ ఘోరపాపిని

ఎందుకో ఈ ఘోరపాపిని చేరదీసావు ప్రభువా - ఏముంది నాలో నీ పరిశుద్ధత లేదే
అయినా నను ప్రేమించితివే - అయినను నన్ను కరిణించావు
ప్రేమించావు నన్ను నడిపించావు ॥ఎందుకో॥
1. అన్యాయపు తీర్పు పొందావ నాకై - అపహాస్యం భరియించావా
ఆదరణ కరువై బాధింబడియు నీ నోరు తెరువలేదే ॥2॥
నీ ప్రేమ మధురం నీ ప్రేమ అమరం - నీ త్యాగమే నన్ను మురిపించింది॥ఎందుకో॥
2. ఉమ్మిరి నీదు మోముపైన నా కోసం భరియించావా
గుచ్చిరి శిరమున్ ముండ్లమకుటాన్ని - నాకోసం ధరియించావు ॥నీ ప్రేమ॥ ॥ఎందుకో॥

## 280. ఏమివ్వగలనూ ఏమివ్వగలనూ

ఏమివ్వగలనూ ఏమివ్వగలనూ - ఏమివ్వగలనూ యేసయ్యా నే
మనసివ్వగలనూ మనసివ్వగలనూ - మనసివ్వగలనూ యేసయ్యా నీకై
1. భూమి మీది పశువులు నీవే భూమి పైని పంటలు నీవే
సముద్రములో జీవులు నీవే నీవే అవి నీవే ॥2॥
ఒకే ఒక్క జీవితం ఒకే ఒక్క ప్రాణం
అర్పింతును ఓ... అర్పింతును ॥2॥
ఓ... ఓ... ఓహో... ల... ల... లలలా ॥ఏమి॥
2. విలువపెట్టి నన్నుకొన్నావు - అయినా స్వేచ్ఛను ఇచ్చావు
ప్రతిగా ఇచ్చేందుకు నాకేమున్నది నాదేమున్నది ॥ఒకే॥

## 281. ఏ పాటిదో నా జీవితం

ఏ పాటిదో నా జీవితం - ఏలాంటిదో ఆ నా గతం
ప్రభు యేసులో నా జీవితం - మారిపోయే ఆ నా గతం
నను ప్రేమించిన నాకై మరణించినా - నన్ను విడిపించినా యేసుకే ॥2॥ ॥ఏ పా॥

1. ఎందుకో పుట్టానని నా బ్రతుకే దండగని ఆ.. ఆ.. ॥2॥
పనికిరాని వాడనని పైకి అసలే రాలేనని
పదిమంది నను చూసి గేలి చేయువేళ - పనికొచ్చే పాత్రగ నను చేసిన
పరిశుద్ధునిగా నను మార్చిన - యేసయ్యా నీకే స్తోత్రం - మెసయ్యా నీకే స్తోత్రం॥2॥

2. అందచందాలు లేవని చదువు సంధ్యలే అబ్బవని ॥2॥
తెలివితక్కువ వాడనని లోకజ్ఞానమే లేదని
పదిమంది నను చూసి గేలిచేయు వేళ - పరిశుద్ధాత్మతో నను నింపిన
సిలువ సాక్షిగా నను మార్చిన ॥2॥
యేసయ్యా నీకే స్తోత్రం - మెసయ్యా నీకే స్తోత్రం ॥2॥ ॥ఏపా॥

## 282. ఐక్యపరచుమయ్యా

ఐక్యపరచుమయ్యా ఈ వధూవరులను - సౌఖ్యమిచ్చికాయుము నవదంపతులను
మధుర ప్రేమతో మనసులు కలువ - హృదయ సీమలే ఒకటిగ నిలువ
నీ దీవెనలే పంపుమా

1. ఆనందముతోడ దు:ఖమునే గెల్వ - చిరునవ్వుతోడ కష్టముల నోర్వ
సంసార నావను సరిగా నడిపించ - నీవే సహాయమీయుగా

2. ప్రార్థనా జీవితము సమాధానము - భక్తి విశ్వాసము నీతి న్యాయము
నీవు చూపిన కనికరం - నీవు నేర్పిన సాత్వికం - అనుగ్రహించి నడిపించుమా

3. ఇహలోకభోగముపై మనసుంచక - పరలోక భాగ్యముపై లక్ష్యముంచక
నీకెంతో ఇష్టులై ధరలో నీ సాక్షులై - సాగే కృప దయచేయుమా

## 283. ఒక్కడే యేసు ఒక్కడే ఒక్కడే

ఒక్కడే యేసు ఒక్కడే ఒక్కడే పరిశుద్ధుడు ఒక్కడే
మహాదేవుడు మహిమోన్నతుడు ॥2॥
లోకానికి రక్షకుడు యేసు ఒక్కడే ॥2॥ ॥ఒక్కడే॥

1. పాపిని విడిపించువాడు యేసు ఒక్కడే - పాపిని ప్రేమించువాడు - యేసు ఒక్కడే
జీవమార్గమై - సత్యదైవమై - మోక్షానికి చేర్చువాడు యేసు ఒక్కడే ॥2॥ ॥ఒక్కడే॥

2. అద్వితీయ దేవుడు యేసు ఒక్కడే - అద్భుతములు చేయువాడు యేసు ఒక్కడే ॥2॥
ఆదరించి ఆశ్రయమిచ్చి - అనుక్షణము కాపాడువాడు యేసు ఒక్కడే ॥ఒక్కడే॥

3. నిత్యము ప్రేమించువాడు - యేసు ఒక్కడే - నిత్యశాంతి నిచ్చువాడు - యేసు ఒక్కడే
మరణము గెలిచిన వాడు యేసు ఒక్కడే - మరల రానున్నవాడు యేసు ఒక్కడే
పరిశుద్ధులను ఆ పరమునకు - కొనిపోవువాడు - ఆ యేసు ఒక్కడే ॥2॥ ॥ఒక్కడే॥

## 284. ఓ మనసా నా మనసా

ఓ మనసా నా మనసా – ఓ మనసా నా మనసా
శోదనలో పడి – వేదనతో ఉన్నావా? (2)

1. ఎరిగి ఎరిగి శోదనలో పడి కృంగియుంటివా?
విరిగి విరిగి హృదయ ఫలకం – ముక్కలుముక్కలుగా
కరిగిపోయావా కడలి తరంగంలా – జరిగిపోయావా క్రీస్తుకు దూరంగా॥ఓ మనసా॥

2. శోదకుడైన సాతాను నీకు గాలం వేసాడు
ఎరచూపించి భ్రమ చూపించి నిను చిక్కించాడు
చివరకు నిన్ను బానిస చేసి (2)
విజయగర్వంతో తను నవ్వుకున్నాడు ॥ఓ మనసా॥

3. శాంతికి శత్రువై భ్రాంతికి చేరువై నీవు వుందువా?
శాంతి సమాధానం మనసుకు ఉల్లాసం ఒసగే దేవుడు ఆయనే (2)
ఆయన ఘన నామం ఆరాధించుచూ
ఆయన మేళ్ళను మరువకు మనసా ॥ఓ మనసా॥

## 285. ఓ వినుము సోదరా

ఓ వినుము సోదరా పరమగురుని బోధ
నమ్మిన తొలగు నరకబాధ

1. కులమత బేధములెందుకు మానవులెల్ల పాపులండి
జగమునందు ఎందెందు వెదకినా నీతిపరుడు లేడు – దేవుని వెదకువాడులేడు ॥ఓ॥

2. పాపులకెల్లను దొరికెడు జీతము నరకము సుమ్మండి
ఎంత ఘనులకైనా నరకము తప్పదు నిజమండి – నరకపు బాధ గొప్పదండి

3. నరకమనగ పూదోటకాదది అగ్నిగుండమండి
అగ్ని ఆరదు కాలెడివారికి చావురాదు సుమ్మి – విడుదల పొందలేరు సుమ్మి ॥ఓ॥

4. ఏమిచేసి ఆ నరకబాధ తప్పించుకొందురండి
వ్రతములు మతములు కర్మకాండలు వ్యర్ధము సుమ్మి – పాపము బాపలేవు సుమ్మండి

5. ఆదిదేవుడే మిమ్మునెల్ల తప్పించనెంచినాడు
రెండువేల పద్నాలుగేండ్ల క్రిందట అవతారమెత్తినాడు – నరుడై తాను పుట్టినవాడు ॥ఓ॥

6. ఎల్లవ్యాధులను చిటికెలోన యేసన్న బాగు చేసే
కుంటిని గ్రుడ్డిని మూగవారల ముట్టి బాగుచేసే – చచ్చినవారి కూడ లేపె ॥ఓ॥

7. నరులను మోక్షము చేర్చెడి మార్గము నేనే అనినాడు
నేనుగాక వేరెవ్వరు ముక్తిని ఇవ్వజాలరనెను – నేనే శాంతినిత్తుననెను ॥ఓ॥

## 286. ఓ విశ్వాసి నీవు మెలుకువతో

ఓ విశ్వాసి నీవు మెలుకువతో ఉండుమా ఉండుమా
కాలుజారి పోదువేమో అదరి చెదరి పోదువేమో
నీ విరోధి సాతాను నీతో యుద్ధము చేయసాగె

1. యూదా జనులతో సాతాను యేసునేమి చేసెను
సిలువవేసిరి ప్రజలంతా తనను బోలి చేతురాయె
నీ విశ్వాసము బలమైనచో శ్రమలో ఆనందమే ||ఓ వి||

2. తల్లిదండ్రులు మరచినను భార్య నిన్ను ద్వేషించినా
కన్నబిడ్డలు కాదనినా ఎవరు ఏమి అన్ననూ
నీ విశ్వాసము బలమైనచో అంతయు ఆనందమే ||ఓ వి||

3. బంధుమిత్రులు మరచినను లోకము ద్వేషించినా
ఎవరు నిన్ను కాదనినా యేసు నీకు తోడుండగా
నీ విశ్వాసము బలమైనచో అంతయు ఆనందమే ||ఓ వి||

## 287. కన్నీరు తుడుచువాడా

కన్నీరు తుడుచువాడా - నా ||2||
కానెన్నడు నేననాథను - అయ్యా ||2||

1. వెక్కి వెక్కి ఏడుపొచ్చినా వెక్కిరింతల పాలైనా ||2||
నా పక్షముగా నిలుచువాడా నను ఓదార్చువాడా ||2||

2. వ్యాధి బాధలెన్ని వచ్చినా రోగములతో కృంగిపోయినా ||2||
నా వైద్యుడవు నీవేనయ్య నను స్వస్థపరచువాడా ||2||

3. అమ్మ నాన్న దూరమైనా ఆప్తులు వెలివేసినా ||2||
నా అమ్మ నాన్న నీవేనయ్యా నా తోడు నీడ నీవేనయ్యా ||2||

4. లోకమంతా దూషించినా ఈ లోకులంతా ద్వేషించినా ||2||
నేనున్నాను భయపడకంటివే నాకు నెమ్మదినిచ్చువాడా ||2||

## 288. కనురెప్ప పాటయిన

కనురెప్ప పాటయిన కనుమూయలేదు - ప్రేమ ప్రేమ ప్రేమ
నిరుపేద స్థితిలోన నను దాటి పోలేదు - పగలు రేయి పలకరిస్తుంది
పరమును వీడిచి నను వరియించింది-కలవరిస్తోంది ప్రేమ ప్రాణమిచ్చిన కలువరి ప్రేమ

1. ప్రేమ చేతిలో నన్ను చెక్కుకున్నది - ప్రేమ రూపులో నను మార్చియున్నది
ప్రేమకు మించిన దైవం లేదని - ప్రేమను కలిగి జీవించమని ||2||
ఎదురు చూస్తుంది ప్రేమ కలవరిస్తుంది క్రీస్తు ప్రేమ

2. ప్రేమ లోగిలికి నను పిలుచుచున్నది - ప్రేమ కౌగిలిలో బంధించుచున్నది
ప్రేమకు ప్రేమే తోడౌతుందని - ప్రేమకు సాటి లేనే లేదని ||2||
పరవశిస్తుంది ప్రేమ కలవరిస్తుంది క్రీస్తు ప్రేమ

## 289. కలవరపడి నే కొండలవైపు

కలవరపడి నే కొండలవైపు నా కన్నులెత్తుదునా?
కొండలవైపు నా కనులెత్తి - కొదువతో నేను కుమిలెదనా?

నావు నాకుండగా – నీవే నా అండగా
నీవే నా ఆత్మదాహము తీర్చినా – వెంబడించిన బండవు

1. సర్వకృపానిధివి – సంపదల గనివి
సకలము ॥3॥ చేయగల నీవైపే నా కన్నులెత్తి చూచెద

2. నిత్యము కదలని – సీయోను కొండపై
యేసయ్యా ॥3॥ నీదు ముఖము చూచుచూ పరవశించి పాడెద

## 290. కళ్యాణమన్నిటిలో

కళ్యాణమన్నిటిలో ఘనమైన కార్యం
దేవత్వములోనా – ఇది గొప్ప మర్మం ॥2॥
క్రీస్తుకు సంఘానికి ఈ వివాహం సాదృశ్యం ॥2॥

1. వరుడా – వినుమా నీవీ సందేశం।
క్రీస్తుకు మాదిరి నీజీవితం – సంఘమనే శరీరానికి
క్రీస్తే శిరస్సై ఉన్నట్లుగా – నీ భార్యకు నీవే శిరస్సువై
ఈమెను ప్రేమించి పోషించి రక్షించడమే నీ ధర్మం ॥2॥

2. వధువా ! వినుమా ఈనీ స్థానం సంఘము
క్రీస్తుకు విధేయత చూపునట్లుగా నీ భర్తకు విధేయురాలవై
ఇతనికి భయపడి గౌరవంతో లోబడియుండుట నీధర్మం

## 291. కళ్యాణమే వైభోగం

కళ్యాణమె వైభోగం కమనీయ కాంతుల దీపం
శృతిలయల సుమధురగీతం – దైవరచిత సుందరకావ్యం

1. పరమ దైవమే ప్రారంభించిన పరిశుద్ధమైన కార్యం
నరుని మంచికై తన చేతులతో ప్రభు రాసిచ్చిన పత్రం

2. కీడు తొలగించి మేలుతో నింపు ఆశీర్వాదాల వర్షం
మోడుగానున్న జీవితాలు చిగురింపజేసే వసంతం

3. దేవదూతలే తొంగిచూసేటి రమణీయమైన దృశ్యం
భావమధురిమలు పొంగజేసేటి కమనీయమైన చిత్రం

## 292. కళ్ళు తెరిస్తే వెలుగురా

కళ్ళు తెరిస్తే వెలుగురా – కళ్ళు మూస్తే చీకటిరా
నోరు తెరిస్తే శబ్దమురా – నోరు మూస్తే నిశ్శబ్దమురా
ఏ క్షణమో తెలియదు – జీవిత అంతం
ఈ క్షణమే చేసుకో – యేసుని స్వంతం ॥2॥

1. ఊయల ఊగితే జోలపాటరా – ఊయల ఆగితే ఏడుపు పాటరా
ఊపిరి ఆడితే ఊగిసలాటరా – ఊపిరి ఆగితే సమాధి బాటరా ॥ఏ క్షణమో॥

2. బంగారు ఊయల ఊగిన నిన్ను - భుజములపై నిన్ను మోయక తప్పదురా
పట్టు పరుపుపైన పొర్లినా నిన్ను - మట్టి పరుపులోన పెట్టక తప్పదురా ॥ఏ క్షణమో॥

### 293. కాచికాపాడినావు

కాచికాపాడినావు - నన్ను దీవించినావు
నీవే నాతోడుగా అండగా నిలిచినావు (కాచి)

1. ఇశ్రాయేలుగా జనాంగమును ప్రేమతో నీవు పిలిచినావు
నలభైయేళ్ళ ప్రయాణంలో కొరతలేక నడిపించినావు
కొరతలేక నడిపించినావు
నీవే నాతోడుగా అండగా నిలువగా
గడిచిన కాలమంతా నన్ను రక్షించినావు ॥2॥ ॥కాచి॥

2. అబ్రాహామును ఆశీర్వదించి గర్భఫలము ఇచ్చినావు
ఆస్తి ఐశ్వర్యము సర్వసంపదలు ఇచ్చి
శారా కోరిక తీర్చినావు శారా కోరిక తీర్చినావు
నీవే నాతోడుగా అండగా నిలువగా
గడిచిన కాలమంతా నన్ను రక్షించినావు ॥2॥ ॥కాచి॥

### 294. కీర్తించి కొనియాడి

కీర్తించి కొనియాడి ఘనపరతును
స్తోత్రించి స్తుతియించి నిను పాడెదన్ ॥2॥
యేసయ్యా హల్లెలూయ నా యేసయ్య హల్లెలూయా
ఆరాధన స్తుతి ఆరాధన ఆరాధన ఘన ఆరాధన

1. దేవాది దేవుడవు పరలోకమును వీడి - మానవ రూపాన్ని ధరియించినావు
రాజులకు రాజువు ప్రభులకు ప్రభుడవు - నీవే మా రక్షణ విమోచకుడా॥యేసయ్యా॥

2. మమ్మెంతగానో ప్రేమించినావు నీ ప్రాణమునే అర్పించినావు
మా ప్రాణనాధుడవు ఆధారభూతుడవు - నీవే మా రక్షణ విమోచకుడా ॥యేసయ్యా॥

3. ఆశ్చర్యకరుడవు ఆలోచన కర్త బలవంతుడైన మా దేవుడా
నిత్యుడగు తండ్రి సమాధాన కర్త - నీవే మా రక్షణ విమోచకుడా ॥యేసయ్యా॥

### 295. క్రీస్తు సాక్షిగా

క్రీస్తు సాక్షిగా నీవు ఉంటావా !
నీదు సాక్ష్యము నిలుపుకుంటావా !!
అన్యజనుల మధ్యలో క్రీస్తు మధురనామము
నీవలన దూషింపబడుచున్నదా ?
నీ క్రియల వలన అవమానం పొందుచున్నదా ?

1. యవ్వనుడు యోసేపు ఐగుప్తు దేశమందు - యెహోవాను ఘనపరచాడు ॥2॥
పోతీఫరు భార్య యొక్క కామక్రోధ చేష్టలకు ॥2॥
లొంగక తప్పించుకొన్నాడు తన సాక్ష్యము నిలుపుకున్నాడు
2. దైవజనుడు దానియేలు బబులోను దేశమందు - యెహోవాను ఘనపరచాడు ॥2॥
తన దేవునికీ తప్ప అన్యమైన ప్రతిమలకు ॥2॥
ఏమాత్రం మొక్కనన్నాడు తన సాక్ష్యము నిలుపుకున్నాడు
3. చెరలోనున్న యుదా దాసి సిరియాను దేశమందు - యెహోవాను ఘనపరిచింది ॥2॥
కుష్ఠరోగి నయమానును షోమ్రోనుకు వెళ్ళమంది ॥2॥
ఎలీషా ప్రవక్త యొద్దకు - తన సాక్ష్యము నిలుపుకున్నది

## 296. కురిసింది నవ్వుల వాన

కురిసింది నవ్వుల వాన వివాహ శుభ సమయాన
నాలో కలిగె సందడి నాలో కదిలె సవ్వడి
హృదయాలు స్పందించే వేళ ఈ వేళ
1. కోయిలమ్మ పాడె కమ్మనైన ఏదో రాగం - దాగెనమ్మ సిగ్గు దొంతరల్లో ఏదో భావం
ఒంటరి జీవితం జంటగ మార్చెనే - ఇరు హృదయాలను ఒకటిగ కూర్చెనే
దేవుడే కలిపిన బంధం వీడిపోని అనుబంధం
2. గోరుమామిడమ్మ పూచెనమ్మ అనురాగం - మరువకూడదమ్మ చేసుకున్న ఈ ప్రమాణం
వాక్యపు వెలుగులో బ్రతుకులు పండగా - దేవుడు తోడుగ మీతో నుండగా
సాగేటి ఈ బంధం వీడిపోని అనుబంధం

## 297. కృప వెంబడి కృపతో

కృప వెంబడి కృపతో నను ప్రేమించిన నా యేసయ్యా
నను ప్రేమించిన నా యేసయ్యా ॥2॥
నను కరుణించిన నా యేసయ్యా ॥కృప॥
1. నా యెడల నీకున్న తలంపులు - బహువిస్తారముగా ఉన్నవి నీలో దేవా
అవి వర్ణింపలేను నా యేసయ్యా - అవి వివరింపలేను నా యేసయ్యా
నా యెడల నీకున్న ఆశలన్నియు ॥కృప॥
2. ఎన్నో దినములు నిన్ను నే విడచితిని - ఎన్నో దినములు నిన్ను నే మరచితిని
విడువని ఎడబాయని నా యేసయ్యా - మరువక ప్రేమించిన నా యేసయ్యా
ఏమిచ్చి నీ ఋణము తీర్చెదనయ్య ॥కృప॥

## 298. కృపనిమ్మయ్య యేసు

కృపనిమ్మయ్య యేసు కృపనిమ్మయ్య
అత్యధికమైన కృపనిమ్మయ్య - అపోస్తులులకిచ్చిన కృపనిమ్మయ్య
1. ప్రార్థనచేసే కృపనిమ్మయ్య - విజ్ఞాపన చేసే కృపనిమ్మయ్య
ఆత్మతో నిండే కృపనిమ్మయ్య - వరములు పొందే కృపనిమ్మయ్య

2. సాక్ష్యమునిచ్చే కృపనిమ్మయ్య - ధైర్యముతో భోదించే కృపనిమ్మయ్య
మనుష్యులను పట్టే కృపనిమ్మయ్య - ఆత్మలు సంపాదించే కృపనిమ్మయ్య

3. పరవశం చెందే కృపనిమ్మయ్య - రూపాంతరం పొందే కృపనిమ్మయ్య
మహిమతో నిండే కృపనిమ్మయ్య - దర్శనము చూచే కృపనిమ్మయ్య

## 299. కృపామయుడా నీలోనా

కృపామయుడా నీలోనా నివసింపజేసినందునా
ఇదిగో నా స్తుతుల సింహాసనం నీలో

1. ఏ అపాయము నా గుడారము సమీపించనియ్యక
నా మార్గములన్నిటిలో నీవే నా ఆశ్రయమైనందున

2. చీకటిలో నుండి వెలుగులోనికి నన్ను పిలచిన తేజోమయా
రాజవంశములో యాజకత్వము చేసెదను ॥కృపా॥

3. నీలో నిలచి ఆత్మఫలములు ఫలించుట కొరకు
నాపైనా నిండుగా - ఆత్మ వర్షము కుమ్మరించు ॥కృపా॥

4. ఏ యోగ్యత లేని నాకు జీవకిరీటమిచ్చుటకు
నీ కృప నను వీడక శాశ్వత కృపగా మారెను ॥కృపా॥

## 300. కృపా సత్య సంపూర్ణుడా

కృపా సత్య సంపూర్ణుడా
సర్వలోకానికే చక్రవర్తివి నివే యేసయ్యా
నా సన్మానానికే మహనీయుడవు నీవేనయ్యా

1. ఎఱ్ఱ సముద్రము నీ ఆజ్ఞ మేరకు రహదారిగా మారగా
దాటిరే నీ జనులు బహు క్షేమముగా
ఆ జలములలోనే శత్రు సైన్యము మునిగిపోయెనే ॥కృపా॥

2. నూతన క్రియను చేయుచున్నానని నీవు సెలవియ్యగా
నా ఎడారి జీవితమే సుఖ సౌఖ్యము కాగా
నా అరణ్యరోదన ఉల్లాసముగా మారిపోయెనే ॥కృపా॥

3. నైవేద్యములు దహన బలులు నీవు కోరవుగా
నా ప్రాణాత్మ శరీరము బలిఅర్పణ కాగా
నా జిహ్వాబలులు, స్తోత్ర బలులుగ మారిపోయెనే ॥కృపా॥

## 301. గడచినకాలం కృపలో

గడచినకాలం కృపలో మమ్ము దాచిన దేవా నీకే స్తోత్రము
పగలు రేయి కనుపాపవలే కాచినదేవా నీకే స్తోత్రము
మమ్ము దాచిన దేవా నీకే స్తోత్రము
కాపాడిన దేవా నీకే స్తోత్రము ॥2॥

1. కలత చెందిన కష్టకాలమున కన్నతండ్రివైనను ఆదరించిన
కలుషము నాలో కనవచ్చిన కాదనక నను కరుణించిన
కరుణించిన దేవా నీకే స్తోత్రము కాపాడిన దేవా నీకే స్తోత్రము

2. లోపములెన్నో దాగిఉన్నను దాతృత్వములో నను నడిపించిన
అవిధేయతలో ఆవరించిన దీవెనలెన్నో దయచేసిన
దీవించిన దేవా నీకే స్తోత్రము దయచూపిన తండ్రి నీకే స్తోత్రము

## 302. గతించిపోతుంది ఈ లోకం

గతించిపోతుంది ఈ లోకం మనకై ఉన్నది పరలోకం
అది శాశ్వతమైన దివ్యా రాజ్యము ॥2॥

1. ఆకలి దాహము ఉండదు – వ్యాధి బాధలు ఉండవు
మన ప్రియ యేసుతో నిత్యము ఉందుము
జీవ వృక్షం ఉండును జీవ జలము ఉండును
ఇక దు:ఖము లేదు ఎంతో ఆనందం

2. కలత కన్నీరుండవు – చీకు చింతలుండవు
అక్షయ శరీరం ధరించుకొందుము
ఇరువది నలుగురు పెద్దలతో – దూత గణముల
స్తోత్రాలతో నిత్యము దేవుని ఆరాధించెదము

## 303. గమ్యం చేరాలని

గమ్యం చేరాలని – నీతో ఉండాలని
పగలు రేయి పరవశించాలని – ఈ నింగి నేల కనుమరుగైన
శాశ్వతజీవం పొందాలని – సాగిపోతున్నాను నిన్ను చూడాలని
నిరీక్షిస్తున్నాను నిన్ను చేరాలని ॥గ॥

1. భువియంత తిరిగి జగమంత నడచి – నీ ప్రేమ ఎంతో కొలవాలని
అది ఎంత ఎత్తున ఉందో – అది ఎంత లోతున ఉందో
అది ఏ మాటల్లో ఉందో – అది ఏ రూపంలో ఉందో ॥సాగి॥

2. అలలెన్నో రేగిన శ్రమలెన్నో వచ్చిన – శిరమును వంచి సహించాలని
వేదన బాధలు గుండెను పిండిన – నీదు సిలువనే మోయాలని
నా గుండె కోవెలలోన నిన్ను నే ప్రతిష్ఠించి – నీ సేవలలోనే ఇలలో
నా తుది శ్వాసను విడవాలని ॥సాగి॥

## 304. గీతం గీతం జయ జయ

గీతం గీతం జయ జయ గీతం చేయితట్టి పాడెదము
యేసు రాజు లేచెను హల్లెలూయ జయమార్భటించెదము

1. చూడు సమాధిని మూసిన రాయి దొరలుచు పరుగిడెను
అందు వేసిన ముద్ర కావలి నిల్పిన దైవసుతుని ముందు

2. వలదు వలదే ఏడువ వలదు పరుగిడి ప్రచురించుడి
తాను చెప్పిన విధమున తిరిగిలేచెను వెళ్ళుడి గలిలయకు

3. అన్న కయప వారల సభయును అదరుచు పరుగిడిరి అందు
దూత గణముల ధ్వనిని వినుచు వణకుచు భయపడిరి

4. గుమ్మములే తెరచి చక్కగ నడువుడి జయవీరుడు రాగా
మీ వీణతాళ బూరవాయిద్యములను యెత్తిధ్వనియించుడి

## 305. గూడులేని గువ్వలా

గూడులేని గువ్వలా – దారి తప్పితి
గుండె చెదరిన కోయిలనై – మూగబోయితి
నీ గుండెలో దాచుమా – నీ గూటికే చేర్చుమా !
నా ప్రాణమా – నా క్షేమం నీవయ్యా
నా క్షైమమా – నా ప్రాణం నీవయ్యా

1. గువ్వలకు గూళ్ళిష్టం – కోయిలకు పాటిష్టం – నాకేమో నువ్విష్టం – నీ సన్నిధి ఇష్టం
నువ్వంటే ఇష్టం యేసయ్యా – నువ్వు లేకుంటే బ్రతుకే కష్టమయా ॥నా ప్రాణ॥

2. చేపలకు నీళ్ళిష్టం – పిల్లలకు తల్లిష్టం –
నాకేమో నీ చెలిమిష్టం – నీ స్నేహం ఎంతో ఇష్టం
నువ్వంటే ఇష్టం యేసయ్యా
నీవెంటుంటే ఇంకా ఇష్టమయా ॥నా ప్రాణ॥

## 306. గొర్రెపిల్లా వివాహపు సమయము

గొర్రెపిల్లా వివాహపు సమయము వచ్చియున్నది
ఆయన భార్య తన్నుతానే సిద్ధపరచుకొనియున్నది

1. ప్రకాశమానములు నిర్మలమైన వస్త్రములు ॥2॥
సన్నని నారబట్టలు – ధరించుట కివ్వబడును ॥2॥
పరిశుద్ధుల నీతిక్రియలే ప్రశస్త వస్త్రములు ॥2॥ ॥గొర్రె॥

2. నూతన యెరుషలేము ఆ పరిశుద్ధ పట్టణము
పెండ్లి కుమార్తెవలె పరము నుండి వచ్చుచున్నది
అదిగో నా యేసు నివాసము – మనుష్యులలో నున్నది

3. అందరి కన్నీటిని – మన యేసు తుడిచివేయును
దు:ఖము ఏడ్పుండదు వేదనయైన ఇకనుండదు
పాత సంగతులు గతియించెను అన్నియు క్రొత్తవాయెను

4. ఏడవదూత ఊదగా మర్మములన్ని విప్పబడెను
ఆత్మయు పెండ్లికుమార్తె తన వరుని రమ్మంటున్నారు
వినుచున్న నీవు పిలువగలవా మెస్సియా రారమ్మని ॥గొ॥

## 307. చాలునయ్యా చాలునయ్యా

చాలునయ్యా చాలునయ్యా నీ కృప నాకు చాలునయ్యా
ప్రేమామయుడవై ప్రేమించావు – కరుణామయుడవై కరుణించావు
తల్లిగ లాలించి తండ్రిగ ప్రేమించి – ప్రేమ కరుణ నీ కృప చాలు ॥2॥

1. జిగటగల ఊబిలో పడియుండగా – నా అడుగులు స్థిరపరచి నిలిపితివయ్యా ॥2॥
హిస్సోపుతో నన్ను కడుగుము యేసయ్యా – హిమముకంటెను తెల్లగ మార్చయ్యా
నీకేమి చెల్లింతు నామంచి యేసయ్యా – నీ సాక్షిగా నేను ఇల జీవింతునయ్యా
ప్రేమా కరుణా నీ కృప చాలు ॥2॥

2. బంధువులు స్నేహితులు త్రోసేసినా – తల్లిదండ్రులే నన్ను వెలివేసినా
నన్ను నీవు విడువను లేదయ్యా – నీ ప్రేమతో నన్ను రక్షించినావయ్యా
నీకేమి చెల్లింతు నామంచి యేసయ్య – నాజీవితమంతా నీకే చెల్లింతునయ్యా
ప్రేమా కరుణా నీ కృప చాలు ॥2॥

## 308. చిరకాల స్నేహితుడా

చిరకాల స్నేహితుడా నా హృదయాన సన్నిహితుడా
నాతోడు నీవయ్యా నీ స్నేహం చాలయ్యా
నా నీడ నీవయ్యా ప్రియ ప్రభువా యేసయ్యా
చిరకలా స్నేహం ఇది నా యేసు స్నేహం ॥2॥

1. బంధువులు వెలివేసినా వెలివేయనీ స్నేహం
లోకాన లేనట్టి ఓ దివ్య స్నేహం నా యేసు నీ స్నేహం
చిరకాల స్నేహం ఇది నా యేసు స్నేహం ॥2॥

2. నిజమైనది విడువనిది ప్రేమించు నీ స్నేహం
కలువరిలో చూపిన ఆ విలువ స్నేహం నాయేసు నీస్నేహం
చిరకాల స్నేహం ఇది నా యేసు స్నేహం ॥2॥

3. కష్టాలలో నష్టాలలో నను మోయు నీ స్నేహం
నను ధైర్యపరచి ఆదరణ కలిగించే నా యేసు నీ స్నేహం
చిరకాల స్నేహం ఇది నా యేసు స్నేహం ॥2॥

## 309. చేయిపట్టుకో నా చేయి

చేయిపట్టుకో నా చేయి పట్టుకో – జారిపోకుండా నే పడిపోకుండా
యేసు నా చేయిపట్టుకో

1. కృంగిన వేళ ఓదార్పు నీవేగా – నను ధైర్యపరచే నా తోడు నీవేగా
మరువగలనా నీ మధుర ప్రేమను – యేసు నా జీవితాంతము ॥2॥ ॥చేయి॥

2. లోకసంద్రము నాపై ఎగసిన – విశ్వాస నావలో కలవరమే రేగిన
నిలువగలనా ఓ నిమిషమైనను – యేసు నా చేయి విడచిన ॥2॥ ॥చేయి॥

## 310. జయ జయ యేసు

జయ జయ యేసు జయ యేసు - జయ జయ క్రీస్తు జయ క్రీస్తు
జయ జయ రాజా జయ రాజా - జయ జయ స్తోత్రం జయ స్తోత్రం

1. మరణము గెల్చిన జయయేసు - మరణము ఓడెను జయయేసు
పరమును ఒసగును జయయేసు - శరణము నీవే జయయేసు

2. సమాధిని గెల్చిన జయయేసు - సమాధి ఓడెను జయయేసు
క్షమియించె నన్ను జయయేసు - అమరామూర్తిని జయయేసు

3. దయ్యాలను గెల్చిన జయయేసు - దయ్యాలు ఓడెను జయయేసు
కయ్యము గెలిచిన జయయేసు - అయ్యా నీవే జయయేసు

4. సాతానుని గెల్చిన జయయేసు - సాతాను ఓడెను జయయేసు
పాతవి గతించె జయయేసు - దాతవు నీవే జయయేసు

5. బండను గెల్చిన జయయేసు - బండయే ఓడెను జయయేసు
బండలు దీయుము జయయేసు - అండకు చేర్చుము జయయేసు

6. ముద్రను గెల్చిన జయయేసు - ముద్రయే ఓడెను జయయేసు
ముద్రలు చీల్చెను జయయేసు - ముద్రించుము నన్ను జయయేసు

7. కావలి గెల్చిన జయయేసు - కావలి ఓడెను జయయేసు
సేవలు బలమును జయయేసు - జీవము నీవే జయయేసు

## 311. జయరాజు యేసు జెండా

జయరాజు యేసు జెండా క్రింద సేవకు వస్తిమి
భయంలేక పరమ బలమొంది మనము పనిని చేయుదము
జయగీతం పాడి యుద్ధము చేసి జయము నొందెదము

1. సేన నాయకుడు నడిపించును మమ్మును దివ్యజ్ఞానములో
దీనసేవకులమైదినములు వెంబడించి పనిని చేయుదము

2. దేశవాసులెల్లరు దేవునితో సహవాస మొందుటకై
వంచించు సైతాన్‌వలనుండి వారిని విడిపించుట మా పని

3. హిందుదేశమంతయు ఎప్పుడు యేసుకు స్వంతమగుచున్నదో
అంధకారము తొలగి వెలుగొందుకాలము తొందరలో రావలెను

## 312. జాలిగల దైవమా యేసయ్యా

జాలిగల దైవమా యేసయ్యా - మనసార స్తుతింతున్ స్తోత్రింతున్
నీవు దేవుడు సర్వశక్తుడు నీ జాలికి హద్దులే లేవు - నీ ప్రేమకు కొలతలే లేవు
అవి ప్రతిదినము క్రొత్తగా నుండున్ ॥జాలి॥

1. నిజముగ మాయొక్క పాపములన్ మోసికొని
దు:ఖములన్ భరియించితివే ॥జాలి॥

2. మా కొరకై సమాధానం ఇచ్చుటకై దండనంత
నీపైన పడెనే ప్రభూ అయ్యా నీ పైన పడెనే ప్రభూ ॥జాలి॥

### 313. జీవజలమా ఆత్మనాధుడా

జీవజలమా ఆత్మనాధుడా – ఎండని నదిలాగ రమ్ము బోధకా
రండయ్యా బోధకుడా ఎండని జీవనదిలాగా

1. పాదాల కొలత సరిపోదయ్యా – మోకాళ్ళ లోతు సరికాదయ్యా
ఈతలో మునిగి లేవాలయ్యా – తేలి తేలి ఆడాలయ్యా

2. పోవు స్థలమెల్ల ఆరోగ్యమే – పారు చోటెల్ల పరిశుద్ధమే
చేరుదాపంత సంతృప్తియే – నిలుచు మేరంత పుష్టికరమే

3. కోట్ల కోట్ల జాలరుల గుంపు – పరుగు పరుగున వలవేయాలి
పాడి పాడి చేపలు పట్టి – పరమ దేవునికి ప్రజను చేయాలి

4. ఒడ్డున చెట్లు విస్తారంగా పండ్లు ఇవ్వాలి ధారాళంగా – ఔషధ మవ్వాలి ఆకులన్ని
ఆహారమవ్వాలి పండులన్ని –

### 314. జీవన తొలిసంధ్య

జీవన తొలిసంధ్య నీతోనే ఆరంభం
నా జీవన మలిసంధ్య నీతోనే అంతము
నా జీవన యాత్రకు మలిసంధ్య ఆసన్నమౌతుంది
నన్ను సిద్ధపరచు యేసునాధా నీతో నుండుటకు

1. నా జీవన యాత్రలో ఎన్నో అవరోధాలు
నా జీవన గమనంలో ఎన్నో అవమానాలు
నిరీక్షణ లేని ఇతరుల వలె దు:ఖించను నేను
నా భారం నీపై మోపి ముందుకు సాగుచున్నాను
దేవా... నీవే ... నా ఆశ్రయదుర్గము

2. నా పూర్వికులందరు ఎప్పుడో గతియించారు
ఏదో ఒక రోజున నా యాత్ర ముగించెదను
నా శేష జీవితమంతయు నీకే అర్పించెదనయ్యా
నా వేషభాషలన్నియు నీకే సమర్పించుదునయ్యా
దేవా... నను ... నీ సాక్షిగా... నిలువుము

### 315. జీవించుచున్నావన్న

జీవించుచున్నావన్న పేరు ఉన్నది – మృతుడవే నీవు మృతుడవే
ఏ స్థితిలోనుండి పడిపోతివో నీవు – జ్ఞాపకము చేసుకొని మారుమనస్సు పొంది
ఆ మొదటి క్రియను చేయుమురన్నా ॥జీవిం॥

1. చల్లగానైన వుండు వెచ్చగానైన ఉండు
నులివెచ్చని స్థితి యేల సోదరా (సోదరీ)

నా నోటి నుండి ఉమ్మివేయదలచి వున్నాను
యేసు అన్న మాటను మరువబోకుమురన్నా ॥జీవించు॥

2. అన్యాయము చేయువాడు అన్యాయము చేయనిమ్ము
పరిశుద్ధుడైనవాడు పరిశుద్ధుని గుండనిమ్ము
వాని వాని క్రియలకు జీతమిచ్చెదనన్నాడు
యేసు అన్న మాటకు మరువబోకుమురన్నా ॥జీవించు॥

3. ఏ ఘడియో ఏ క్షణమో ప్రభు రాకడ తెలియదురా
దొంగవలె వచ్చెదనని అన్నాడు
గొఱ్ఱెపిల్ల రక్తములో తెలుపు చేసుకొనుమా
అంతము వరకు నిలిచి యుండుమా ॥జీవించు॥

## 316. జీవింతు నేను యిక మీదట

జీవింతు నేను యిక మీదట - నాకొరకే కాదు యేసు కొరకు జీవింతును ॥2॥
నన్ను ప్రేమించిన ప్రభు యేసు కొరకె - నాకై ప్రాణమిచ్చిన ప్రియ యేసు కొరకే
జీవింతును జీవింతును జీవింతును జీవింతును

1. నీ ఉన్నత పిలుపుకు లోబడుదున్ గురివైపునకే
బహుమానము పొందన్ పరిగెడుదున్
వెనుక నున్నవన్నీ మరతున్ - ముందున్న వాటి కొరకే నే వేగిరపడుదున్
నన్ను ప్రేమించిన యేసును చూతును-నాకై ప్రాణమిచ్చిన ప్రభుని వెంబడింతును॥2॥
గురివైపునకే పరిగెడుదున్ వెనుదిరగను వెనుదిరగను

2. శ్రమయైన బాధయైనను హింసయైన కరువైన ఎదురైననూ
ఉన్నవైన రాబోవునవైన అధికారాలైన ఎత్తైన లోతైననూ
నన్ను ఎడబాపవు నా ప్రభు ప్రేమ నుండి
నేను విడిపోదునా ప్రభు నీడనుండి ॥2॥
జీవింతును నా యేసుతో జయమిచ్చును నా యేసుడే

## 317. తల్లి ఒడిలో పవళించె

తల్లి ఒడిలో పవళించె బిడ్డవలెనే
తండ్రీ నీ ఒడిలో - నే ఒదిగితినయ్యా

1. వేదనలేదు శోధనలేదు నీ హస్తం విడువనయ్యా
భయమన్నది లేనేలేదు - ప్రేమతో నడిపితివి నను ప్రేమతో నడిపితివి ॥నే॥

2. నీ ఉపకారం స్మరియించి స్తుతిస్తోత్రము తెలిపెదను
నే స్తుతి స్తోత్రము తెలిపెదను
చెయ్యి విడువని నా యేసయ్యా - కల్వరి నాయకుడా నా కల్వరి నాయకుడా ॥నే॥

3. మంచి కాపరి జీవకాపరి మంచి కాపరి నా జీవకాపరి
హృదయపాలకుడా నా హృదయపాలకుడా
ఆహారమైవచ్చితివా ఆత్మలో కలసితివా

4. నన్ను నేను పట్టుకొంటిని - భుజముపైన సోలెదను నీ భుజముపైన సోలెదను
నీ రెక్కల నీడలోనుండి - లాకాన్ని మరచితిని ఈ లోకాన్ని మరచితిని ॥నే॥

5. రేయింపగలు వెతికానయ్యా నీకై వేచితిని నే నీకై వేచితిని
నాజీవిత కాలమంతా నీ నామము చాటెదను
నే నీ నామము చాటెదను ॥నే॥

## 318. తల్లిలా లాలించును

తల్లిలా లాలించును తండ్రిలా ప్రేమించును
ముదిమి వచ్చు వరకు ఎత్తుకుని ముద్దాడును
చంకబెట్టుకుని కాపాడును - యేసయ్యా

1. తల్లియైన మరచునేమొ నేను నిను మరువను
చూడుము నా అరచేతులలో నిన్ను చెక్కియున్నాను
నీ పాదము తొట్రిల్లనియ్యను నేను
నిన్ను కాపాడువాడు కునుకడు నిదురపోడు
అని చెప్పి వాగ్దానం చేసిన - యేసయ్యా ॥తల్లి॥

2. పర్వతాలు తొలగవచ్చు తత్తరిల్లు మెట్టలన్ని
వీడిపోదు నాకృప నీకు - నా నిబంధన తొలగదు
దిగులు పడకు, భయపడకు నిన్ను విమోచించెద
నీదు భారమంతా తీసి నాదు శాంతి నొసగెద
అని చెప్పి వాగ్దానం చేసిన - యేసయ్యా ॥తల్లి॥

## 319. తీపి ఆశల మందారాలు

తీపి ఆశల మందారాలు విరబూసిన ఈ వేళ
చిలిపి ఊసుల సింధూరాలు వలబోసిన శుభవేళ
అనురాగంతో ఒకటవ్వాలని
అనుకున్నవన్నీ నిజమవ్వాలని
ఆశిస్తూ పాడుతున్నసుస్వాగతం
దీవిస్తూ శుభముగా నీ పరిణయం

1. ఇన్నినాళ్ళుగా వేచిన సమయం ఎదురుగా నిలిచింది
చిగురులు తొడిగిన కొత్త వసంతం రమ్మని పిలిచింది
కలకాలం మీరు కలిసి ఉండాలని - చిరజీవం మీపై నిలిచి ఉండాలని

2. గోప్ప దేవుని ఘన సంకల్పం ఇల నెరవేరింది
ఇరు హృదయాల సుందరస్వప్నం నిజముగ మారింది
అరమరికలు లేక ఒకటి కావాలని - పరలోక తండ్రికి మహిమ తేవాలని

## 320. తేనెకన్న తియ్యనైనది

తేనెకన్న తియ్యనైనది నా యేసుప్రేమ మల్లె కన్న తెల్లనైనది ॥2॥
నన్ను ప్రేమించెను నన్ను రక్షించెను కష్టకాలమందు నాకు తోడైఉండెను ॥2॥

1. ఆగక నే సాగిదెను నా ప్రభువు చూపించు బాటలో ॥2॥
ఆటంకాలన్ని నన్ను చుట్టినా నా దేవుని నే విడువకుందును
2. నా వాళ్ళే నన్ను విడిచిన నా బంధువులే దూరమైన
ఏ తోడు లేక ఒంటరినైనను నా తోడు క్రీస్తుని ఆనందింతును

## 321. తేనెకన్న తీయనిది

తేనెకన్న తీయనిది - తేనెకన్న తీయనిది
కలువరిలో నా యేసుని ప్రేమ  మరపురాని ఆ సిలువ ప్రేమ

1. పాపినైన నన్ను కోరి శుద్ధునిగా మార్చిన ప్రేమ
దోషినైన నన్ను కోరి నిర్దోషిగా మార్చిన ప్రేమ
రక్తాన్ని కార్చి అది వెలగా మార్చి ॥2॥
వెలయైన ప్రేమయని - నన్నుకొన్న ప్రేమయని
ప్రకటింతునయ్యా ఈ భూదిగంతమూ ॥తేనె॥
2. కొండంత ప్రేమను నాలోన నింపుము దేవా
ఆ ప్రేమతో నిన్ను - ప్రేమింప నేర్పుము దేవా
ఈ లోకాన్నైనను లోకాశలనైనను ॥2॥
ప్రేమించకుండా నను దాచిన ప్రేమని
ప్రకటింతునయ్యా ఈ భూదిగంతము ॥తేనె॥

## 322. తొలకరివాన దీవెనలు

తొలకరివాన దీవెనలు కురిపించువాన
పరిశుద్ధాత్మ వాన ప్రభువర్షించు నీ జీవితాన ॥2॥
అది నూతన పరచును ఫలియింపచేయును
సమృద్ధినిచ్చును సంతోషపరచును ॥తొలకరి॥

1. ఎడారి వంటి బ్రతుకును సారముగా చేయును
జీవజలముతో నింపి జీవింపచేయును ॥2॥
ఆకువాడక ఫలమిచ్చునట్లు సమృద్ధితో నింపును ॥2॥
2. సత్య స్వరూపి శుద్ధాత్మ నీలో వశియించును
పాపబ్రతుకు తొలగించి నూతన జీవితమిచ్చును ॥2॥
యేసుకొరకు నిజసైనికునిగా సజీవ సాక్షిగా నిలుతును

## 323. దేవా నీ గొప్ప కార్యములన్

దేవా నీ గొప్ప కార్యములన్ మదిన్ తలచి స్తుతించెదం
నీ ఆశ్చర్యక్రియలను పాడి కీర్తించెదం
హల్లెలూయ నా యేసు రాజా - హల్లెలూయా నా ప్రాణనాథా (2)
స్తుతులు మహిమ ఘనత నీకే

1. శాశ్వత ప్రేమతో నన్ను ప్రేమించి - పరమును వీడి భువికరుదెంచి
కలువరి సిలువలో రక్తము కార్చి - నీదు కృపలో నను రక్షించిన

నీ దివ్య ప్రేమను అత్యధికముగా - స్మరింతున్ జీవితకాలమంతా

2. నీ కంటి పాపగా నన్ను కాచి - నీ చేతి నీడలో నన్ను దాచి
నీ అరచేతిలో నన్ను చెక్కుకుని - నీదు సొత్తుగా నన్ను చేసుకొని
అక్షయమైన నీ మధుర ప్రేమను - దీక్షతో ఇలలో చాటెదను

## 324. దేవా నీ తలంపులు

దేవా నీ తలంపులు నాకెంతో ప్రియమైనవి
యేసు యేసు నా యెడల అవి ఎంతో అధికమైనవి

1. తల్లి గర్భము నందు నిర్మించితివి - అంతరింద్రియాలను కలుగజేస్తివి ॥2॥
నా దినములన్నియు లెక్కించితివి - నీ గ్రంథములో వ్రాసివుంచితివి ॥దేవా॥

2. నా వెనుక మహిమతో ఆవరిస్తివి - నా చుట్టూ దూతలను నియమించితివి ॥2॥
క్షేమకాలమిచ్చి నన్ను తృప్తి పర్చితివి - నీరుకట్టిన తోటవలె నన్ను చేస్తివి ॥దేవా॥

3. పరలోకమే నాకు నిర్మించితివి - మహామహిమకై నన్ను ఏర్పరచితివి ॥2॥
వాడబారని స్వాస్థ్యము నాకు ఉంచితివి - బహుమానములెన్నో ప్రకటించితివి॥దేవా॥

## 325. దైవనిర్ణయం ఈ పరిణయం

దైవనిర్ణయం ఈ పరిణయం - రమణీయం అతిమధురం
యేసులో ఏకమైన ఇరువురి అనుబంధం - నిలిచియుండును ఇలలో కలకాలం

1. అన్నిటిలో వివాహం ఘనమైనదని - పానుపు ఏ కల్మషము లేనిదని
యెహోవాయే కలిగించిన కార్యమని - మహోన్నతుని వాక్యమే తెలిపెను

2. పురుషునిలో సగభాగం తన భార్యయని - ప్రేమించుట అతనికున్న బాధ్యతని
విధేయత చూపించుట స్త్రీ ధర్మమని - సజీవుడైన దేవుడే తెలిపెను

## 326. నాకెన్నో మేలులు చేసితివి

నాకెన్నో మేలులు చేసితివి
నీకేమి అర్పింతును దేవా నీకేమీ చెల్లింతును
హల్లెలూయ యేసునాథా కృతజ్ఞత స్తుతులివే

1. కృపచేత నన్ను రక్షించినావే కృపవెంబడి కృపతో
నను బలపరచితివే నన్నెంతగానో ప్రేమించినావే
నాపాపమును కడిగి - పరిశుద్ధ పరచితివే ॥హల్లె॥

2. నాకింక ఆశలు లేవను కొనగా నా ఆశ నీవైతివే
ఆశలు తీర్చితివే నలుదిసలు నన్ను భయమావరింపగ
నా పక్షమందుంటివి - నాకభయమిచ్చితివి ॥హల్లె॥

3. నాకాడి మోసి నాతోడు నీవే నీచేతినీడలో
ననుదాచి యున్నావే ఏ కీడు నాకు రాకుండజేసి
నీజాడలోనన్ను - నడిపించుచున్నావే ॥హల్లె॥

4. నీ రాజ్యమందు నను చేర్చుకొందువు రానున్న రారాజువు
నా రాజువు నీవే నీ వధువు సంఘమున నను చేర్చుకొన్నావు
నను కొన్నవాడవు – నా వరుడవు నీవు ॥హల్లె॥

## 327. నా దీపము యేసయ్యా

నా దీపము యేసయ్యా నీవు వెలిగించినావు
సుడిగాలిలోనైనా జడివానలోనైనా – ఆరిపోదులే నీవు వెలిగించిన దీపము
నీవు వెలిగించిన దీపము నీవు వెలిగించిన దీపము

1. ఆరని దీపమై దేదీప్యమానమై – నా హృదయ కోవెలపై దీపాల తోరణమై ॥2॥
చేసావు పండుగ వెలిగావు నిండుగా ॥నా దీపము॥

2. మారని నీ కృప నను వీడనన్నది – మర్మాల బడిలోన సేద దీర్చుచున్నది ॥2॥
మ్రోగించుచున్నది ప్రతీచోట సాక్షిగా ॥నా దీపము॥

3. ఆగని హెూరులో ఆగిన నేలపై – నా ముందు వెలసితివే సైన్యముకధిపతివై ॥2॥
పరాక్రమశాలివై నడిచావు కాపరిగా ॥నా దీపము॥

## 328. నాదు యేసుని ప్రేమ –

నాదు యేసుని ప్రేమ – మధురాతి మధురము కాదా
నన్ను మార్చిన ప్రేమ మరపురానిది కాదా – హల్లెలూయ హల్లెలూయా ॥2॥॥హల్లె॥

1. పాపపు బ్రతుకున నేను పరవశించిన సమయములో
దేవా నిన్ను దూషించుచూ దూరమైన వేళలలో
ప్రియుడా నీ ప్రేమతో నన్నుచెంత చేర్చుము ఇల నిత్యము

2. నజరేయుడా నిన్ను చూడాలని – ఆశ మెదిలెను నా మదిలో
సుందరుడా ఒకసారి నా ఆశ తీర్చవా మనసారా
ప్రియుడా నీ ఆత్మతో నన్ను – నడిపించుమయా ఇల నిత్యము

## 329. నా దేవుడు ప్రతి అవసరమును

నా దేవుడు ప్రతి అవసరమును – తీర్చును మహిమైశ్వర్యములో ॥2॥
తల్లివలె ప్రేమించును తండ్రివలె పోషించును
కాపరివలె నడిపించును వైద్యునిలా స్వస్థపరచును

1. కలవరపడినే కొండలవైపు కన్నులెత్తుదునా
నా సహాయము నీవేగా నా యేసు నారాజా ॥తల్లి॥

2. జీవించుచున్నది నేను కాను జీవించు క్రీస్తేసే
నా మట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైతే లాభమే ॥తల్లి॥

## 330. నిత్యము స్తుతించినా

నిత్యము స్తుతించినా నీ ఋణము తీర్చలేను
సమస్తము నీకిచ్చినా నీ త్యాగము మరువలేను
రాజా రాజా రాజా - రాజాధిరాజువు నీవు - దేవా దేవా దేవా - దేవాదిదేవుడవు

1. అద్వితీయదేవుడా - అది అంతమునైయున్నవాడా
అంగలార్పును - నాట్యముగా మార్చివేసిన నా ప్రభు

2. జీవమైన దేవుడా - జీవమిచ్చిన నాధుడా
జీవజలముల ఊటయొద్దకు నన్ను నడిపినకాపరి

3. మార్పులేని దేవుడా - మాకు సరిపోయినవాడా
మాటతోనే సృష్టినంత కలుగజేసిన పూజ్యుడా

## 331. నీ కిష్టమైనది కావాలి

నీ కిష్టమైనది కావాలి దేవునికి - బలి అర్పణ కోరలేదు దేవుడు ॥2॥
ప్రభుమనసు తెలుసుకో వాక్యాన్ని చదువుకో ॥నీ॥

1. కయీను అర్పణ నచ్చింది దేవునికి - హేబేలు అర్పణ నచ్చింది దేవునికి ॥2॥
అర్పించు వాటికంటే అర్పించు మనసు ముఖ్యం ॥2॥
నచ్చాలి మొదట నీవే కావాలి మొదట నీవే

2. దేహాన్ని దేవునికి ఇవ్వాలి కానుకగా - క్రీస్తేసు వలె దేహం కావాలి యాగముగా
నీ ధనము ధాన్యము కంటే ఒక పాపి మార్పు ముఖ్యం
ప్రకటించు క్రీస్తు కొరకే మరణించు పాపి కొరకే

## 332. నీ కృపలేనిచో

నీ కృపలేనిచో ఒక క్షణమైనను - నే నిలువ జాలనో ప్రభో
ప్రతిక్షణం కనుపాపలా నన్ను కాయుచున్న దేవుడా

1. ఈ ఊపిరి నీదేనయ్యా నీవిచ్చిన దానమే నాకు
నా ఆశనీవే యేసు నా జీవితమంతా నీకే
నిన్ను నే మరతునా మరువనో ప్రభో - నిన్ను నే వీడుదునా విడువనో ప్రభో॥నీ కృప॥

2. నా ఐశ్వర్యమంతా నీవే ఉంచినావు నీ దయ నాపై
నీదయ లేనిచో నాపై ఉందునా ఈక్షణమునకై
దాచిఉంచినావయ్యా ఇంత వరకును - నన్ను వీడిపోదయ్య నాకున్న నీ కృప ॥నీ॥

## 333. నీతో సమమెవరు?

నీతో సమమెవరు? నీలా ప్రేమించేదెవరు?
నీలా క్షమియించేదెవరు ? యేసయ్యా?
నీలా పాపికై ప్రాణం పెట్టిన వారెవరు? ॥2॥

1. లోక బంగారము ధనధాన్యాదులు – ఒక పోగేసినా నీతో సరితూగునా
జీవనదులన్నియు – సర్వసంద్రములు – ఒక్కటై ఎగసినా నిన్ను తాకగలవా
లోక సౌఖ్యాలన్ని ఒకచోట క్రుమ్మరించినా – నీవేగా చాలిన దేవుడు ॥నీతో॥

2. పలువేదాలలో మత గ్రంధాలలో – పాపమే సోకని పరిశుద్ధుడేడి
పాపపరిహారార్థం సిలువ మరణమొంది – తిరిగి లేచినట్టి దైవ నరుడెవ్వడు
నీలా పరుశుద్ధ దేవుడెవరున్నారయ్యా – నీవెగా విమోచకుడవు ॥నీతో॥

3. నేను వెదకకున్నా నాకు దొరికితివి – నే ప్రేమించకున్నా నన్ను ప్రేమించితివి
నీకు గాయాలు చేసి తరచు రేపితిని – నన్నెంతో సహించి క్షమించితివి
నీలా జాలిగల ప్రేమగల దేవుడెవరు – నీవెగా మంచి దేవుడు ॥నీతో॥

## 334. నీదయలో నీ కృపలో

నీదయలో నీ కృపలో కాచితివి గతకాలము
నీదయలో నీనీడలో దాచుమయా జీవితాంతము
నీ ఆత్మతో ననునింపుమా... నీ సేవలో ఫలియింపగా
దేవా... దేవా ... ॥నీదయలో॥

1. కష్టకాలం దు:ఖసమయం నన్ను వేదించగా
ప్రాణహితులే నన్ను విడిచి వెలిగా ననుచూడగా ॥2॥
ఓదార్పువై నాచెంత నీవే ఉండినావు
నా కన్నీటిని కవితలా వ్రాసి ఉంచినావు ॥2॥
ఏమి అద్భుత ప్రేమయా ఏ రీతి పాడనయా
నీవే నా మార్గము నీవే నా సత్యము – నీవే నా గమ్యము నీవే నా సర్వము
నా హృదయమార నిన్ను పాడి పొగడెద దేవా ... ॥నీదయలో॥

2. ఏ యోగ్యతయు లేని నాయెడ నీ కృపచూపితివి
మట్టి పాత్రను మహిమతో నింపి మార్గము నీవైతివి ॥2॥
నీ చిత్తమే నాయందు నెరవేర్పవ్వాలని
నీ సేవయే నా శ్వాసగా కడవరకు నిలవాలని ॥2॥
నా మదినిండెను ఆశతో నేపాడెదా స్తుతిగీతం
నీవేనా తోడుగా – నీవే నానీడగా –
ఆత్మతో నింపుమా శక్తి నాకొసగుమా ...
నా చెయ్యిపట్టి నన్ను నీతో నడుపుము దేవా... ॥నీదయలో॥

## 335. నీ ప్రేమా ... నీ కరుణా...

నీ ప్రేమా ... నీ కరుణా... చాలునయా నా జీవితాన
మరి దేనినీ ఆశంచనూ నే కోరనూ ఈ జగాన
చాలయ్య చాలు దీవెనలు చాలు – మేలయ్య మేలు నీ సన్నిధి మేలు ॥౨॥

1. గురిలేని నన్ను గుర్తించినావే ఎనలేని ప్రేమను చూపించిన
వెలలేని నాకు విలువిచ్చినావే – విలువైన పాత్రగా నను మార్చినావే ॥నీ ప్రేమా॥

2. చేజారిన నాకై చేజాచినావే చెదరిన నా బ్రతుకు చేరదీసినావే
చెరనుండి నన్ను విడిపించినావే - చెరగని నీ ప్రేమకు సాక్షిగా మార్చినావే॥నీ ప్రేమ॥

3. నరకపు పొలిమేరలో నను కనుగొన్నావే కల్వరిలో ప్రాణమిచ్చి నను కొన్నావే
నీ ప్రేమను ప్రకటింప నను ఎన్నుకొన్నావే - నీ కుమారునిగా నను మార్చినావే ॥నీ॥

## 336. నీ ప్రేమను గూర్చి

నీ ప్రేమను గూర్చి నిరంతరం నేను పాడెదన్
ప్రతి నిత్యము నీదు కీర్తిని గూర్చి నేను కొనియాడెదన్
అద్వితీయుడా అజేయుడా - శ్రీమంతుడా శ్రీయేసురాజా
దేవా నీకే నా స్తోత్రముల్ 2

1. నన్ను కాపాడు దేవుడవు నీవు కునుకవు నిదురపోవు
నా రక్షణకర్తవు నీవు నీయందే నాకు అతిశయము
నే నెల్లప్పుడు యెహోవా నిన్నే స్తుతియించెదనయ్యా
నే నెల్లప్పుడు యెహోవా నిన్నే ఘనపరచెదనయ్యా 2

2. నీ కార్యములచేత నన్ను సంతోషపరచుచున్నావు
నీ ప్రేమ స్మరించుకొనుచు నేనుత్సహించుచున్నాను
నే నెల్లప్పుడు యెహోవా నిన్నే ప్రేమించెదనయ్యా
నే నెల్లప్పుడు యెహోవా నిన్నే సేవించెదనయ్యా 2

## 337. నీ మందిరమై మేముండగా

నీ మందిరమై మేముండగా మాయందుండి - నడిపించవా ॥2॥
నీవు తోడుండగా నాకు దిగులుండునా ॥2॥ వెంబడిస్తాము నిను యేసువా

1. నీవు కోరేటి దేవాలయం మాదు దేహంబెగ నిశ్చయము
నీదు ప్రత్యక్షత మాకు కలిగించవా - మా హృదయంబు వెలిగించవా ॥4॥ ॥నీ॥

2. హన్నా ప్రార్థనలు విన్నావుగా నేనున్నానని అన్నావుగా
నాడు సమూయేలుతో బహుగా మాట్లాడిన - దేవా మందిరిమిదె మాట్లాడవా ॥4॥నీ॥

3. నాడు నిర్మించే దేవాలయం - రాజు సొలొమోను బహు సుందరం
అట్టి దేవాలయం మేము నిర్మించగా - నీ కట్టడములో మము నిలుపుమా ॥4॥ ॥నీ॥

4. ఆత్మ సత్యముతో ఆరాధింప ఆత్మదేవుండై నేర్పించవా
సత్యమార్గములో మమ్ము నడిపించవా - నిత్యము నిన్ను స్తుతియింతుము ॥4॥ ॥నీ॥

5. ఆ పరలోక ప్రతిబింబమై ఈ ధరలోన దేదీప్యమై
ధరణి వెలిగించవా కరుణ ప్రసరించవా 6 కరము తోడుండి నడిపించుమా॥4॥ ॥నీ॥

## 338. నీలాంటి కన్నులు

నీలాంటి కన్నులు నీలాంటి చేతులు - నీలాంటి హృదయము నా కిమ్మయ్యా ॥2॥
నీలా చూచుటకు నీలా తాకుటకు
నీలా స్పందించుటకు యేసయ్యా నీలా ప్రేమించుటకు ॥నీ॥

1. నీకై నేను పరిమళ వాసనగా పరిశుద్ధతలో కడవరకు నిలిచి
నాలో నిన్ను లోకానికి చూపించుట కొరకు
నాలో నీవే జీవించుమయా బ్రతుకు అర్థం నీవేకావయ్యా
2. నీవే వెలుగై నన్ను వెలిగించితివి
వెలుగుగ నన్ను లోకములో ఉంచితివి – మనసే మందిరమై పరిశుద్ధత కొలువై
వశియించితివి
నీలా ఇతరుల ప్రేమించుటకు – ప్రేమను పోతగా నాలో పోయుము ॥నీలాంటి॥

## 339. నువ్వుంటే నాకు చాలు

నువ్వుంటే నాకు చాలు యేసయ్యా – నీవెంటే నేను ఉంటానేసయ్యా
నీ మాట చాలయ్యా నీ చూపుచాలయ్య – నీ తోడు చాలయ్యా నీ నీడ చాలయ్యా
1. ఎన్ని బాధలొచ్చినా ఇబ్బందులైనను – ఎంత కష్టమొచ్చినా నిష్ఠూరమైననూ ॥నీ॥
2. బ్రతుకు నావ పగిలినా కడలి పాలైననూ
అలలు ముంచి వేసినా ఆశలు అణగారినా ॥నీ॥
3. ఆస్థి అంతాపోయినా – ఆరోగ్యం క్షీణించనా
ఆప్తులంత వెలివేసినా – అనాథగా మిగిలినా ॥నీ॥

## 340. నీవు లేని రోజు అసలు

నీవు లేని రోజు అసలు రోజే కాదయ్య
నీవు లేని బ్రతుకు అసలు బ్రతుకే కాదయ్య ॥2॥
అ.ప: నీవే లేకపోతే నేనసలే లేనయ్యా ॥2॥
1. బాధ కలుగువేళలో నెమ్మది నాకిచ్చావు – నా కన్నీరు తుడిచి నా చేయి పట్టావు ॥2॥
నన్ను విడువనన్నావు – నాదేవుడైనావు ॥2॥నీవే॥
2. ఈనాటి నాస్థితి నీవు నాకిచ్చినదే – నేను కలిగియున్నవన్నీ నీదు కృపా భాగ్యమే
నీవు నా సొత్తన్నావు – కృపాక్షేమమిచ్చావు ॥2॥నీవే॥

## 341. నేను పిలిస్తే పరుగున

నేను పిలిస్తే పరుగున విచ్చేస్తారు –నేను స్తుతిస్తే నా ప్రార్థన ఆలకిస్తారు
నేను ఏడిస్తే లాలించి ఓదారుస్తారు – ఓ... ఎంతగొప్ప ప్రేమ నాయేసుది–ఓ ॥2॥
1. నేను అలసిపోతే తన చేతిని అందిస్తారు –అల కరుణతో నన్ను నడిపిస్తారు
శక్తినిస్తారు నాకు సౌఖ్యమిస్తారు ॥ఓ॥ ॥ఎంత॥
2. నన్ను వెంబడించమని యేసు పిలిచారు – తానే వెలుగై నాకు మార్గమయ్యారు
కాంతినిచ్చి నాకు శాంతినిస్తున్నారు ॥ఓ॥ ॥ఎంత॥

## 342. నేనెందుకని – నీ సొత్తుగా

నేనెందుకని – నీ సొత్తుగా మారితిని – యేసయ్యా నీ రక్తముచే కడుగబడినందున
నీ అనాది ప్రణాళికలో హర్షించెను నా హృదయ సీమ

1. నీ పరిచర్యను తుద ముట్టించుటే నా నియమమాయెనే
నీ సన్నిధిలో నీ పొందుకోరి నీ స్నేహితుడనైతిని
అహా: నా ధన్యత ఓహో నా భాగ్యము - ఏమని వివరింతును ॥నేనెం॥
2. నీ శ్రమలో పాలొందుటయే నా దర్శనమాయెనే
నా తనువందున శ్రమలు సహించి నీ వారసుడానైతిని
3. నీలో నేనుండుటే - నాలో నీవుండుటే నా ఆత్మీయ అనుభవమే
పరిశుద్ధాత్మని అభిషేకంతో నే పరిపూర్ణము చెందెద

## 343. పరలోకమే నా అంత:పురం

పరలోకమే నా అంత:పురం - చేరాలనే నా తాపత్రయం ॥2॥
యేసుదేవరా - కనికరించవా దారిచూపవా ॥2॥
1. స్వల్పకాలమే ఈ లోక జీవితం - నా భవ్య జీవితం - మహోజ్వలం ॥2॥
మజిలీలు దాటే మనోబలం - నీ మహిమ చూసే మధురక్షణం ॥2॥
వీక్షించు కన్నులు విశ్వాస జీవితం నాకు ఇయ్యవా ॥పర॥
2. పాపము నెదిరించె శక్తిని నాకిమ్ము - పరులను ప్రేమించే మనసే నాకిమ్ము
ఉద్రేక పరిచే దురాత్మను - ఎదిరించి పోరాడే శుద్ధాత్మను ॥2॥
మోకాళ్ల జీవితం కన్నీటి అనుభవం నాకు నేర్పవా ॥పర॥

## 344. పరిశుద్ధ అగ్ని అభిషేకమా -

పరిశుద్ధ అగ్ని అభిషేకమా - పరమాత్మశక్తి అభిషేకమా
దివినుండి దీనులపై దిగిరమ్మయా 2
అగ్ని కణముగా చేయా - వెలిగించుమా 2
కాల్చుము కరిగించుము - కాలుష్యమంతా కడుగుము
క్రీస్తుని మహిమ కనపరచెదం - క్రీస్తుని ఘనపరచెదం ॥మాలో॥
1. యెషయా పెదవులు కాల్చితివి - యెహోవా సేవకు పిలచితివి 2
ఎవరు పోదురని సెలవిచ్చుచుంటివి 2
పెదవులు కాల్చి మమ్ము పంపుము (2) ఆ... ఆ... ఆ...
2. సౌలా సౌలా అని పిలిచితివి -సౌలును పౌలుగా మార్చితివి
ఆత్మ నేత్రములు తెరచితివి (2)
ఆపోస్తలునిగా పంపితివి 2 ఆ... ఆ... ఆ... 2
3. ప్రభువు దినమున పరవశుడై - యేసును చూచెను యోహాను
పరలోక మహిమను కనపరచినావు 2
ప్రభువా మాకు కనబడుమా (2) ఆ... ఆ... ఆ...

## 345. పాడనా! మౌనముగానే

పాడనా! మౌనముగానే స్తుతి కీర్తన
చూడనా! ఊరకనే నిలిచి - నీ పరాక్రమ కార్యములు
యేసయ్యా! నీతో సహజీవనము - నాఆశలు తీర్చి తృప్తిపరచెనె

1. ప్రతి ఉదయమున నీ కృపలో నేను ఉల్లసింతునే
నీ రక్తాభిషేకము కడిగెనే - నా ప్రాణాత్మ శరీరమును
నా విమోచన గానము నీవే - నా రక్షణ శృంగము నీవే

2. దీర్ఘశాంతము నీ కాడిని మోయుచు నేర్చుకొందునే
నీ ప్రశాంత పవనాలు అణచెనే - నా వ్యామోహపు పొంగులన్నియు
నా ఓదార్పు నిధివి నీవే - నా ఆనంద క్షేత్రము నీవే

3. నీ ఆలయమై నీ మహిమను నేను కప్పుకొంటినే
నీ తైలాభిషేకము నిండెనే - నా అంతరంగమంతయును
నా మానసవీణవు నీవే - నా ఆరాధన పల్లకి నీవే

## 346. పాడెద దేవా నీ కృపలన్

పాడెద దేవా నీ కృపలన్ - నూతన గీతములన్
స్తోత్రము చెల్లింతున్ స్తుతిస్తోత్రము చెల్లింతున్

1. భూమి పునాదులు వేయకముందే యేసులో చూచితివి
ప్రేమపునాదులు వేసితివి దీనుని బ్రోచితివి

2. పరిమళ రక్తపు కలువరి సిలువలో ఖలునకు నిచ్చితివి
ప్రేమ కృపా మహదైశ్వర్యములతో పాపము తుడుచుతివి

3. పాపము శాపము  నరకపు వేదన మరి తొలగించితివి
అపరాధములచే చచ్చిన నన్ను ధర బ్రతికించితివి

4. దేవుని రాజ్యపు వారసునిగా క్రీస్తులో చేసితివి
చీకటి రాజ్యపు శక్తుల నుండి నను విడిపించితివి

5. ముద్రించితివి శుద్ధాత్మతో నన్ను భద్రము చేసితివి
సత్య స్వరూపి నిత్యనివాసి సొత్తుగ చేసితివి

## 347. ప్రభువా నీలో జీవించుట

ప్రభువా నీలో జీవించుట - కృపాబాహుళ్యమే నా యెడ కృపాబాహుళ్యమే

1. సంగీతములాయె పెను తుఫానులన్నియు ॥2॥
సమసిపోవునే నీ నామ స్మరణలో - సంతసమొందె నా మది యెంతో॥2॥ ॥ప్రభు॥

2. పాప నియమమును బహు దూరముగా చేసి ॥2॥
పావన ఆత్మతో పరిపూర్ణమై - పాదపద్మము హత్తుకొనెదను ॥2॥ ॥ప్రభు॥

3. నీలో దాగినది కృప - సర్వోన్నతముగా ॥2॥
నీలో నిలిచి - కృపలనుభవించి - నీతోనే యుగయుగములు నిల్చెద ॥2॥ ॥ప్రభు॥

4. నూతన వధువునై శుద్ధ వస్త్రములు ధరించి ॥2॥
నూతనమైన శుభకాంక్షలతో  - నూతన షాలేమై సిద్ధమౌవుదు నీకై ॥2॥ ॥ప్రభు॥

## 348. ప్రభు సన్నిధిలో ఆనందమే

ప్రభు సన్నిధిలో ఆనందమే ఉల్లాసమే అనుదినం
ప్రభు ప్రేమలో నిస్వార్థమే వాత్సల్యమే నిరంతరం ॥2॥
హల్లేలూయా... హల్లేలూయా... హల్లేలూయా ఆమెన్... హల్లేలూయా...

1. ఆకాశముకంటే ఎత్తయినది - మన ప్రభు యేసుని కృపాసన్నిధి ॥2॥
ఆ సన్నిధే మనకు జీవమిచ్చును - గమ్యమునకు చేర్చి జయమిచ్చును ॥2॥ప్రభు॥

2. దు:ఖించువారికి ఉల్లాస వస్త్రములు - ధరియింపచేయును ప్రభు సన్నిధి ॥2॥
నూతనమైన ఆశీర్వాదముతో - అభిషేకించును ప్రేమానిధి ॥2॥ప్రభు॥

## 349. ప్రియుడా నీ ప్రేమ పాదముల్ చేరితి

ప్రియుడా నీ ప్రేమ పాదముల్ చేరితి - నెమ్మది నెమ్మదియే ॥2॥
ఆసక్తితో నిన్ను పాడి స్తుతియించెద - ఆనంద మానందమే
ఆశ్రయమే ఆశ్చర్యమే ఆరాధన ఆరాధన ॥ప్రియు॥

1. నీ శక్తి కార్యముల్ తలచి తలచి ఉల్లముప్పొంగేనయ్యా
మంచివాడా మంచిచేయువాడా స్తోత్రము స్తోత్రమయ్యా
మంచివాడా మహోన్నతుడా ఆరాధన ఆరాధనా ॥ప్రియు॥

2. బలియైన గొఱ్ఱెగ పాపములంతటిన్ మోసి తీర్చితివే
పరిశుద్ధ రక్తము నా కొరకేనయ్యా నాకెంతో భాగ్యమయా
పరిశుద్ధుడా పరమాత్ముడా ఆరాధనా ఆరాధనా ॥ప్రియు॥

3. ఎన్నెన్నో యిక్కట్లు బ్రతుకులో వచ్చినన్ నిన్ను నే విడువనయ్యా
రక్తము చింది సాక్షిగావుందును నిశ్చయ నిశ్చయమే
రక్షకుడా.. యేసునాథా.. ఆరాధన ఆరాధనా ॥ప్రియు॥

## 350. ప్రేమమయా - యేసు ప్రభువా

ప్రేమమయా - యేసు ప్రభువా - నిన్నే స్తుతింతును - ప్రభువా
అనుదినమూ - అనుక్షణము - నిన్నే స్తుతింతును - ప్రభువా ॥ప్రేమ॥

1. ఏ యోగ్యత లేని నన్ను నీవు ప్రేమతో పిలిచావు ప్రభువా
నన్నెంతగానో ప్రేమించినావు నీ ప్రాణమిచ్చావు నాకై

2. ఎద వాకిటను - నీవు నిలిచి నా హృదయాన్ని - తట్టావు ప్రభువా
హృదయాంగణములోకి అరుదెంచినావు నాకెంతో ఆనందమే

3. శోధనలు నను చుట్టుకొనినా ఆవేదనలు నను అలుముకొనినా
శోధన రోధన - ఆవేదనలో నిన్నే స్తుతింతును ప్రభువా

## 351. బ్రతుకుట నీ కోసమే

బ్రతుకుట నీ కోసమే మరణమైతే నాకిక మేలు
సిలువవేయ బడినానయ్యా - నీవే నాలో జీవించుమయ్యా ॥2॥

1. ఏ క్షణమైన ఏఘడియైనా నీకొరకే నేను జీవించెద
శ్రమలైన శోధనలైనా ఇరుకులైనా ఇబ్బందులైన
ఊపిరి ఉన్నంతవరకు నీ సేవలో సాగెదనయ్య
యేసయ్యా యేసయ్యా ॥2॥ ॥బ్రతుకు॥

2. లోకములోన నిందలునాపై రాళ్ళేరువ్విన రంపాలైకోసిన
రాజులైన అధిపతులైన ఉన్నవైనా రాబోవునవైనా
నీదు ప్రేమనుండి నన్ను ఏది ఎడబాపదయ్యా
యేసయ్యా యేసయ్యా ॥2॥ ॥బ్రతుకు॥

## 352. మనసారా పూజించి

మనసారా పూజించి నిన్నారాధిస్తా - భజనలు చేసి నిన్నారాధిస్తా
చప్పట్లుకొట్టి నిన్ను స్తోత్రాలు చేసి నిన్ను - సంతోష గానాలను ఆలపిస్తా

1. నిన్న నేడు ఉన్నవాడవు నీవు - ఆశ్చర్య కార్యములు చేసేవాడవు నీవే (2)
పరమ తండ్రి నీవే గొప్ప దేవుడవు (2) - నీదు బిడ్డగా నన్ను మార్చుకున్నావు (2)

2. రక్షణ కొరకై లోకానికి వచ్చావు - సాతాన్ని ఓడించిన విజయశీలుడవు (2)
మరణము గెలిచి తిరిగి లేచావు (2) - నీవే మార్గం సత్యం జీవం (2) ॥మన॥

## 353. మహిమ ఘనతకు అర్హుడవు

మహిమ ఘనతకు అర్హుడవు నీవే నా దైవము
సృష్టికర్త ముక్తిదాత ॥2॥ మాస్తుతులకు పాత్రుడా
ఆరాధన నీకే ఆరాధన నీకే - ఆరాధన స్తుతి ఆరాధన
ఆరాధన నీకే - ఆరాధన నీకే ॥2॥

1. మన్నాను కురిపించినావు - బండనుండి నీళ్లిచ్చినావు
యెహోవా యీరే చూచుకొనును - సర్వము సమకూర్చును ॥ఆరా॥

2. వ్యాధులను తొలగించినావు మృతులను మరి లేపినావు
యెహోవా రాఫా స్వస్థపరచును

## 354. యేసయ్య గురించి ఎపుడైనా

యేసయ్య గురించి ఎపుడైనా విన్నావా
ఆ తండ్రి ప్రేమను నీవు తెలుసుకున్నావా

1. పాపులమైన మన కొరకు రక్తం కార్చి ప్రాణం పెట్టి
తిరిగి లేచి చేతులు చాపి పిలుచుచున్నాడు

2 పాపాలన్నీ ఒప్పుకుంటే క్షమించ వేస్తాడు
నీతిమంతులుగ చేసి పరలోకం ఇస్తాడు

## 355. యేసుక్రీస్తు నాకు బలమాయె

యేసుక్రీస్తు నాకు బలమాయె - నాకెంతో ఆనందం నాకెంతో సంతోషం
నా హృదయం ప్రభుదాయె ప్రభుజీవము నాదాయె

1. ఎటు తోచని పరిస్థితిలో - గతిలేదని తలంచాను
నా స్థితి గమనించాడు తన శక్తితో నింపాడు ॥నా॥

2. దరిలేని లోకములో-నా గురియై నిలిచాడు
పరుగెత్తెద గురివైపు స్మరించుచు ఆ నామం ॥నా॥

3. నా యవ్వన కాలమంతా నా జీవితకాలమంతా
ప్రభునామము పాడెదము ప్రభువాక్యము చాటెదను ॥నా॥

## 356. యేసు నా చెయ్యి విడువడు

యేసు నా చెయ్యి విడువడు

1. గాలి వచ్చినా ఘోర తుఫానొచ్చినా - యేసు ఉన్నాడు నాకు భయము లేదు ॥2॥
2. సింహం వచ్చినా సింహము గర్జించినా - యేసు ఉన్నాడు నాకు భయము లేదు ॥2॥
3. తల్లి మరచినా తండ్రి విడచినా - యేసు ఉన్నాడు నాకు భయము లేదు ॥2॥
4. నేను మరచినా నీవు మరచినా - మరువనన్నాడు మన యేసు స్వామి ॥2॥

## 357. యేసుని నామములో మన బాధలు

యేసుని నామములో మన బాధలు పోవును
దుష్టాత్మలు పారిపోవును శోధనలో జయమిచ్చును
మృతులకు నిండు జీవమిచ్చును - హృదయములో నెమ్మదిచ్చును
యేసురక్తముకే యేసునామముకే - యుగయుగములకు మహిమే
అభిషిక్తుడగు తన దాసులకు - ప్రతి స్థలములలో జయమే ॥యేసుని॥

1. ఘోరమైన వ్యాధులెన్నైనా - మార్పులేని వ్యసనపరులైనా
ఆర్థికముగా లోటులెన్నున్నా - ఆశలు నిరాశలెన్నైనా
ప్రభు యేసుని నమ్మినచో - నీవు విడుదల నొందెదవు
పరివర్తన చెందినచో పరలోకము చేరెదవు

2. రాజువైన యాజకుడవైన - నిరుపేదవైన బ్రతుకు చెడియున్న ఆశ్రయముగా
గృహములెన్నున్నా - నిలువనీడ నీకు లేకున్నా
శ్రీ యేసుని నామమున విశ్వాసము నీకున్న
నీ స్థితి నేడేదైనా నిత్య జీవము పొందెదవు ॥యేసుని॥

## 358. ఎంత మధురము యేసుని ప్రేమా

ఎంత మధురము యేసుని ప్రేమా - ఎంత మధురము నా యేసుని ప్రేమా
ప్రేమా... ప్రేమా... ప్రేమా... ప్రేమా... ॥2॥

1. అంధకార బంధము నన్నావరించగా
అంధుడనై యేసయ్యను ఎరుగకుంటిని
బంధము తెంచెను బ్రతికించెను నన్ను ॥ఎంత॥

2. రక్షించువారు లేక పక్షినైతిని
భక్షకుడు బాణము గురిపెట్టి యుండెను ॥బంధ॥

3. ఎన్నో పాపములు చేసి మూట కడితిని
ఎన్నో మోసములు చేసి దోషినైతిని ॥బంధ॥

4. కుష్టు బ్రతుకునై నేను కృంగి యుండగా
భ్రష్టుడనైనా నన్ను బ్రతికించెనుగా ॥బంధ॥

## 359. యేసే గొప్ప దేవుడు

లాల లాల లాల లాల లాల
యేసే గొప్ప దేవుడు మన యేసే శక్తిమంతుడు
యేసే ప్రేమపూర్ణుడు యుగయుగముల స్తుతిపాత్రుడు
స్తోత్రము మహిమ జ్ఞానము శక్తి – ఘనత బలము కలుగును ఆమెన్

1. మహా శ్రమలలో వ్యాధిబాధలలో – సహనము చూపి
స్థిరముగ నిలిచిన యోబు వలె నే జీవించెదను
అద్వితీయుడు ఆది సంపూర్ణుడు – దీర్ఘశాంతుడు మన ప్రభు యేసే

2. ప్రార్ధన శక్తితో ఆత్మబలముతో – లోకమునకు
ప్రభువును చాటినా – దానియేలు వలె జీవింతును
మహోన్నతుడు మన రక్షకుడు – ఆశ్రయదుర్గము మన ప్రభు యేసే

3. జీవితమంత ప్రభుతో నడచి – ఎంతో ఇష్టుడై సాక్ష్యం
పొందిన హనోకువలెనే జీవించెదను – అద్భుతకరుడు
ఆశ్చర్యకరుడు – నీతి సూర్యుడు మన ప్రభు యేసే

## 360. యేసే నా పరిహారి

యేసే నా పరిహారి ప్రియయేసే నా పరిహారి
నా జీవిత కాలమెల్ల ప్రియ ప్రభువె నా పరిహారి

1. ఎన్ని కష్టాలు కలిగినను – నన్ను కృంగించే బాధలెన్నో
ఎన్ని నష్టాలు శోభిల్లిన – ప్రియ ప్రభువే నా పరిహారి ॥2॥

2. నన్ను సాతాను వెంబడించిన నన్ను శతృవు ఎదిరించిన
వలునిందలు నను చుట్టిన – ప్రియ ప్రభువే నా పరిహారి

2. మణిమాన్యాలు లేకున్నా మనోవేదనలు వేధించినా
నరులెల్లరు నను విడిచిన ప్రియ ప్రభువే నా పరిహారి

3. బహువ్యాధులు నను సోకిన నాకు శాంతి కరువైన
నను శోధకుడు శోధించిన ప్రియ ప్రభువే నా పరిహారి

4. దేవా నీవే నా ఆధారం – నీ ప్రేమకు సాటెవ్వరు
నా జీవితకాలమంతా నిను పాడి స్తుతించెదను

## 361. రక్తమే విలువైనది

రక్తమే విలువైనది యేసుని రక్తమే విలువైనది
పవిత్రమైనది పరిశుద్ధమైనది – కళంకమే లేనిది – యేసు రక్తము

1. పరమునుండి పొంగి సిలువపైన కారెను - మానవాళి రక్షణకై ప్రవహించెను
ప్రతి పాపమును కడిగి శుద్ధిచేయును - పరలోక వాసునిగ నిన్ను చేర్చును ॥రక్తమే॥
2. ప్రతి వ్యాధికి ఔషధము క్రీస్తురక్తమే - పరమునకు చేర్చునది సిలువ రక్తమే
గొర్రెపిల్ల రక్తములో తమ వస్త్రములు
తెలుపు చేసుకొను వారె ధన్యులవుదురు ॥రక్తమే॥
3. ప్రతి డాగును పోగొట్టును యేసురక్తమే - ప్రతివారికి అవసరము సిలువరక్తమే
ప్రతి వ్యాధిని స్వస్థపరచు యేసు రక్తమే
పాపమునకు పరిహారము క్రీస్తురక్తమే ॥రక్తమే॥

### 362. రాజా! నీ భవనములో

రాజా! నీ భవనములో రేయింబగలు వేచియుందును
స్తుతించి ఆనందింతును చింతలు మరచెదను
ఆరాధనా ... ఆరాధనా ... అబ్బా తండ్రీ నీకేనయ్యా
1. నా బలమా నాకోట ఆరాధనా నీకే ॥2॥
నా దుర్గమా ఆశ్రయమా ఆరాధనా నీకే ॥2॥
2. అంతట నివసించు యెహోవా ఎలోహీమ్ ఆరాధనా నీకే
నాయొక్క నీతి యెహోవా సిద్కెను ఆరాధనా నీకే
3. పరిశుద్ధ పరచే యెహోవా మకదేష్ ఆరాధనా నీకే
రూపించు దైవం యెహోవా ఓసేను ఆరాధనా నీకే

### 363. లోకంలో ఉన్నవాని కంటే

లోకంలో ఉన్నవాని కంటే నా యేసు గొప్పవాడు
నా యేసు గొప్పవాడు - ఆహాహా హల్లెలూయ ॥3॥
1. లోకంలో ఉన్నవాని కంటే నా యేసు పరిశుద్ధుడు
నా యేసు పరిశుద్ధుడు ॥3॥ ఆహాహా హల్లెలూయ ॥3॥
2. లోకంలో ఉన్నవాని కంటే నా యేసు బలవంతుడు
నా యేసు బలవంతుడు ॥3॥ ఆహాహా హల్లెలూయ ॥3।
3. లోకంలో ఉన్నవాని కంటే నా యేసు శ్రీమంతుడు
నా యేసు శ్రీమంతుడు ॥3॥ ఆహాహా హల్లెలూయ ॥3॥

### 364. విజయగీతిక మ్రోగింది

విజయగీతిక మ్రోగింది కలువరి సిలువలో
విజయ పతాక ఎగిరింది పునరుత్థానములో
హల్లెలూయ హల్లెలూయ - హల్లెలూయ హల్లెలూయ ॥2॥
1. మరణమే మరణించింది సాతాను తలదించింది
క్రీస్తు యేసు మృత్యువును గెల్చుట - నిరీక్షణను కలిగించింది ॥2॥ ॥హల్లె॥

2. తండ్రి మహిమ రుజువయ్యింది కృపపాలన మొదలయ్యింది
సమాధి గుండెను యేసు చీల్చుట - విశ్వాసికి బలమిచ్చింది ॥2॥ ॥హల్లె॥

## 365. విజయగీతము మనసార

విజయగీతము మనసార నేను పాడెద
నా విజయముకై ప్రాణత్యాగము చేసావు నీవు ॥2॥
పునరుత్థానుడా! నీవే నా ఆలాపన - నీకే నా ఆరాధన ॥2॥

1. ఉన్నతమైన నీ ఉపదేశము నా నిత్యజీవముకే
పుటము వేసితివే నీ రూపము చూడ నాలో
యేసయ్యా నీ తీర్మానమే - నను నిలిపినది నీ ఉత్తమమైన సంఘములో ॥వి॥

2. ఒకని ఆయుష్షు - ఆశీర్వాదము నీ వశమైయున్నవి
నీ సరిహద్దులలో నెమ్మది కలిగెను నాలో
యేసయ్యా నీ సంకల్పమే - మహిమైశ్వర్యము నీ పరిశుద్ధులలో చూపినది ॥విజ॥

3. నూతన యెరుషలేం సీయోను నాకై - నిర్మించుచున్నావు నీవు
ఈ నిరీక్షణయే రగులుచున్నది నాలో
యేసయ్యా నీ ఆధిపత్యమే - అర్హత కలిగించే నీ ప్రసన్నవదనమును ఆరాధించ॥విజ॥

## 366. విడువని దేవుడ నీవే

విడువని దేవుడ నీవే మా మంచి యేసయ్యా
పాపికి ఆశ్రయపురము నీవే మెస్సయ్యా ॥2॥
ప్రేమించుటకు క్షమించుటకు
రక్షించుటకు అర్హుడ నీవే ॥2॥

1. నలుబది సంవత్సరములు - మాపితరులను నడిపిన దేవా
అరణ్యమార్గమైన అన్ని నీవైనావు ॥2॥
జీవాహారమై ఆకలి తీర్చావు - కదిలే బండవై దాహము తీర్చావు ॥2॥యేసయ్యా॥

2. ఇత్తడి సర్పమువోలే పైకెత్తబడినావు - నిన్ను చూసినవారు ఆనాడు బ్రతికారు ॥2॥
సిలువలో వ్రేలాడే నీదరి చేరిన - జనులందరు నేడు నిత్యము బ్రతికెదరు ॥2॥

## 367. శక్తి చేత కాదనెను

శక్తి చేత కాదనెను బలముతో నిది కాదనెను
నా ఆత్మద్వారా దీని చేతునని యెహోవా సెలవిచ్చెను

1. ఓ గొప్ప పర్వతమా జెరుబ్బాబెలు నడ్డగింపను
ఎంత మాత్రపు దానవు నీవనెను - చదును భూమిగా మారెదవు ॥శక్తి॥

2. ఓ ఇశ్రాయేలు నిను నీ భాగ్యమెంత గొప్పది
యెహోవా రక్షించిన నన్ను బోలిన వారెవరు ॥శక్తి॥

## 368. శిరము వంచెను సర్వలోకం

శిరము వంచెను సర్వలోకం యేసుదేవా నీ ముందు
సంతసించెను ప్రతీహృదయం రక్షకా నీ జన్మయందు

1. పుట్టిపెరిగి రాజులయ్యేది సహజము - రాజుగానే ఉదయించినావు చిత్రము
మహిమ సింహాసనం విడిచి నాకోసము - పశులపాకలో పుట్టినావు స్తోత్రము

2. యుద్ధముచేసి రాజ్యమేలేది సహజము - శాంతిరాజ్యము స్థాపించినావు చిత్రము
పరలోకానందము చేసితివి త్యాగము - మంటిదేహము దాల్చినావు స్తోత్రము

3. పుట్టి ఒకడు తనను ఎరుగుట సహజము - ముందే ఎరిగి జన్మించినావు చిత్రము
మార్పుచేసుకొని నీ మహిమ రూపము - మనిషిరూపులో వచ్చినావు స్తోత్రము

## 369. శృతి చేసి నే పాడనా

శృతి చేసి నే పాడనా స్తోత్రగీతం - భజియించి నే పొగడనా స్వామి
హల్లెలూయా హల్లెలూయా - హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా ॥2॥

1. దానియేలును సింహపుబోనులో - కాపాడినది నీవే కదా ॥2॥
జలప్రళయములో నోబాహును కాచిన ॥2॥
బలవంతుడవు నీవేకదా నీవేకదా - నీవే కదా ॥హల్లె॥

2. సమరయ స్త్రీని కరుణతో బ్రోచిన
సచ్చరితుడవు నీవేకదా ॥2॥
పాపులకొరకై ప్రాణము నిచ్చిన ॥2॥
కరుణామయుడవు నీవేకదా నీవేకదా నీవేకదా ॥హల్లె॥

3. దమస్కు మార్గములో సౌలుతో మాట్లాడి
పౌలుగ మార్చినది నీవేకదా
చెరసాలనుండి పేతురును విడిపించిన
మహనీయుడవు నీవే కదా ॥హల్లె॥

## 370. సజీవమైన రాళ్ళు

సజీవమైన రాళ్ళు దేవుని సాక్ష్యాలు - ప్రత్యేకమైన జనముగా దేవుని స్వాస్థ్యముగా
హల్లెలూయా... హల్లెలూయా... - హల్లెలూయా... ఆమెన్ ॥2॥సజీవ॥

1. మనుషులు మమ్ము దూషించిన - మనసును బహు బాధించినా
విసర్జించబడి వెలివేయబడి - ఆత్మీయ మందిరమైతిమే
సంతోషమే... సమాధానమే... ఆనందమే మనకు

2. ఉన్నవి మరి రానున్నవైన - శ్రమలు పలుశోధన
జయించుట కొరకు అభిషేక మిమ్ము
దహించు అగ్నితో నింపుమా - సజీవుడా ... ఉన్నవాడా ... అనువాడవు నీవు

## 371. సద్గుణశీలుడా నీవే

సద్గుణశీలుడా నీవే పూజ్యుడవు - స్తుతి ఆరాధనకు నీవే అర్హుడవు
సత్య ప్రమాణముతో శాశ్వత కృపనిచ్చి - నీ ప్రియుని స్వాస్థ్యము నాకిచ్చితివి
యేసయ్యా నీ సంకల్పమే అది నాపై నీకున్న అనురాగమే

1. సిలువ సునాదమును నా శ్రమ దినమున - మధురగీతికగ మదిలో వినిపించి
సిలువలో దాగిన సర్వసంపదలిచ్చి - కాంతిమయముగ కనపరచితివే నీ ఆత్మశక్తితో ॥సద్గు॥
2. నా తోడు నీడవై మరపురాని - మహోపకార్యములు నాకై చేసి
చీకటి చాచిన - వేకువగా మార్చి - బలమైన జనముగ నిర్ధారించితివి నీ కీర్తి కొరకే ॥సద్గు॥
3. నా మంచి కాపరివై మమతా సమతలు - మనోహర స్థలములలో నాకనుగ్రహించి
మారా దాచిన మధురము నాకిచ్చి - నడిపించుచున్నావు సురక్షితముగ నన్ను ఆద్యంతమై ॥సద్గుణ॥

## 372. సర్వకృపానిధియగు ప్రభువా

సర్వకృపానిధియగు ప్రభువా - సకల చరాచర సంతోషమా
స్తోత్రము చేసి స్తుతించెదను సంతసముగ నిను పొగడెదను
హల్లెలూయ హల్లెలూయ॥2॥ హల్లెలూయ యని పాడెదను - ఆనందముతో సాగెదను

1. ప్రేమించి నన్ను వెదకితివి ప్రీతితో నను రక్షించితివి
పరిశుద్ధముగ జీవించుటకై పాపిని నను కరుణించితివి
2. అల్పకాల శ్రమలనుభవింప అనుదినము కృపనిచ్చితివి
నాథుని అడుగు జాడలలో - నడచుటకై నను పిలిచితివి
3. మరణ శరీరము మార్పునొంది మహిమ శరీరము పొందుటకై
మహిమాత్మతో నను నింపితివి - మరణభయములను దీర్చితివి
4. భువినుండి శ్రేష్ఠ ఫలముగను దేవునికి నిత్య స్వాస్థ్యముగ
భూజనములలో నుండి నన్ను ప్రేమించి క్రయధనమిచ్చితివి
5. ఎవరు పాడని గీతమును - యేసుతో నేను పాడుటకై
హేతువు లేకయే ప్రేమించెన్ యేసుకు నేనేమివ్వగలన్

## 373. సర్వ యుగములలో

సర్వ యుగములలో సజీవుడవు - సరిపోల్చగలనా నీ సామర్థ్యమును
కొనియాడదగినది నీ దివ్యతేజం - నా ధ్యానం - నా ప్రాణం - నీవే యేసయ్యా

1. ప్రేమతో ప్రాణమును అర్పించినావు
శ్రమల సంకెళ్ళైన శత్రువును కరుణించువాడవు నీవే
శూరులు నీ యెదుట వీరులు కారెవ్వరు
జగతిని జయించిన జయశీలుడా ॥సర్వ॥
2. స్తుతులతో దుర్గమును స్థాపించువాడవు
శృంగధ్వనులతో సైన్యము నడిపించువాడవు నీవే
నీయందు ధైర్యమును నే పొందుకొనెదను
మరణము గెలిచిన బహుధీరుడా ॥సర్వ॥

3. కృపలతో రాజ్యమును స్థిరపరచు నీవు
బహుతరములకు శోభాతిశయముగా జేసితివి నన్ను
నెమ్మది కలిగించే నీ బహుబలముతో
శత్రువునణచిన బహుశూరుడా ॥సర్వ॥

## 374. సాధ్యము అన్ని సాధ్యము

సాధ్యము అన్ని సాధ్యము నీ వలన అన్నియు సాధ్యం – అసాధ్యము లేనేలేదు ॥2॥

1. నీ నామం చెప్పిన చాలు సాతాను పారిపోవును
నీ పేర చేతులుంచగా వ్యాధులెల్ల మాయమగును

2. నీటిపైన నడిచావు గాలిని గద్దించావు ॥2॥
సాతానుని ఓడించావు సర్వశక్తిమంతుడా

3. సముద్రము నిన్ను చూచి – పారిపోయేనయ్యా
యొర్దాను నిన్ను చూచి – వెనుకకు మళ్ళేనయ్యా

4. కొండలు పొట్టేళ్ళవలె గంతులు వేయుట ఏల?
గుట్టలు గొఱ్ఱెలవలె గంతులు వేయుట ఏల?

## 375. సిద్ధపడుదాం

సిద్ధపడుదాం ॥2॥ మన దేవుని సన్నిధికై
సిద్ధపర్చుదాం ॥2॥ మన హృదయము ప్రభు కొరకై
సిద్ధమనసను జోడు తొడిగి సామాధాన సువార్త చాటుదాం
సమాధాన సువార్తను చాటుదాం

1. ప్రతి ఉదయమున ప్రార్థనకై నీ సన్నిధికి సిద్ధమౌదును
జీవము కలిగిన వాక్కులకై నీ సన్నిధిలో వేచియుందును

2. సత్కార్యమునకై సిద్ధపడి పరిశుద్ధతతో నుందును
అన్నివేళలయందు ప్రభుయేసుని ఘనపరచి కీర్తింతును

3. బుద్ధిని కలిగి నీ రాకడకై మెలకువతో నేనుందును
నీ రాజ్య సువార్త ప్రకటించి ప్రతివారిని సిద్ధపరతును

## 376. సుగుణాల సంపన్నుడా

సుగుణాల సంపన్నుడా స్తుతిగానాల వారసుడా
జీవింతును నిత్యము నీ నీడలో – ఆస్వాదింతును నీ మాటల మకరందము

1. యేసయ్య నాతో జీవించగానే నా బ్రతుకు బ్రతుకుగా మారేనులే
నాట్యమాడేను నా అంతరంగము – ఇది రక్షణానందభాగ్యమే ॥సుగు॥

2. యేసయ్య నిన్ను వెన్నంటగానే ఆజ్ఞల మార్గము కనిపించెనే
నీవు నన్ను నడిపించగలవు – నేను నడవవలసిన త్రోవలో ॥సుగు॥

3. యేసయ్య నీ కృప తలంచగానే నా శ్రమలు శ్రమలుగా అనిపించలేదే
నీవు నాకిచ్చే మహిమ యెదుట – ఇవి ఎన్నతగినవి కావే ॥సుగు॥

## 377. స్తుతి పాడెదనే ప్రతి దినము

స్తుతి పాడెదనే ప్రతి దినము స్తుతి పాడుటే నా అతిశయము
దవళవర్ణుడా మనోహరుడా రత్నవర్ణుడా నా ప్రియుడా

1. ఆరాధించెద అరుణోదయమున - అమరుడ నిన్నే ఆశతీరా ॥2॥
ఆశ్రిత జనపాలకా అందుకో నా స్తుతిమాలికా ॥2॥

2. గురిలేని నన్ను ఉరినుండి లాగి దరిచేర్చినావే పరిశుద్ధుడా
ఏమని పాడెద దేవా నిన్నేమని పొగడెద ప్రభువా ॥2॥

3. మతిలేని నన్ను శృతి చేసినావే - మృతినుండి నన్ను బ్రతికించినావే
నీ లతనైన నే సాగెద దేవా నా పతివని పొగడెద దేవా

## 378. సృష్టికర్తా యేసుదేవా

సృష్టికర్తా యేసుదేవా - సర్వలోకం నీ మాట వినుము ॥2॥
"సర్వలోకానాధా సకలం నీవెగా - సర్వలోకా రాజా సర్వము నీవెగా
సన్నుతింతును అనునిత్యము" ॥సృష్టి॥

1. కానాన్ వివాహములో అద్భుతముగా - నీటిని ద్రాక్షరసము చేసి
కనలేని అంధులకు చూపునొసగి - చెవిటి మూగల బాగుపరచితివి ॥2॥
నీకసాధ్యమేది లేనేలేదు ఇలలో - ఆశ్చర్యకరుడా గొప్పదేవుడవు ॥సర్వ॥

2. మృతులా సహితము జీవింపజేసి - మృతుని గెలిచి తిరిగి లేచితివి
నీ రాజ్యములో నీతో వసింప - కొనిపోవ త్వరలో రానుంటివే ॥2॥
నీ కసాధ్యమేది లేనేలేదు ఇలలో - ఆశ్చర్యకరుడా గొప్పదేవుడవు ॥సర్వ॥

## 379. స్నేహితుడా నా స్నేహితుడా

స్నేహితుడా నా స్నేహితుడా నా ప్రాణ స్నేహితుడా
ఆపదలో నను ఆదుకొనే నిజమైన స్నేహితుడా (2)

1. నన్నెంతో ప్రేమించినావు - నా కోసం మరణించినావు (2)
మరువగలనా నీ స్నేహము మరచి ఇలనే మనగలనా (2)

2. నా ప్రాణ ప్రియుడా నీ కోసమే - నే వేచాను నిరతం నీతోడుకై (2)
ఇచ్చెదన్ నా సర్వస్వము - నాకున్న ఆశలు ఈడేర్చుము (2)

3. కన్నీటితో ఉన్న నన్ను - కరుణించి నను పలకరించావు (2)
మండినా ఎడారిలోన మమత వెల్లువ కురిపించినావు (2)

## 380. సొంతమైపోవాలి నా యేసుకు

సొంతమైపోవాలి నా యేసుకు - మిళితమై పోవాలి నా ప్రియునితో
సొంతమై మిళితమై - యేసుతో యేకమై - ఎగిరి వెళ్ళిపోవాలి - నా రాజుతో
లీనమైపోవాలి ఆ ప్రేమలో

1. నా ప్రియుడు నా కొరకు చేతులు చాచి - నా వరుడు కలువరిలో బలియాయెను (2)
బలియైన వానికే నా జీవితం అర్పించుకొనుటే నా ధర్మము

2. పరదేశిగా నేను వచ్చానిలా – తన ప్రేమ కీర్తిని చాటాలని (2)
ప్రియుని కోసమే బ్రతికెదను – కాపాడుకొందును నా సాక్ష్యము
యేసుతో జీవితం పరమున శాశ్వతం ((2))॥సొంతం॥

### 381. సోలిపోవలదు మనసా

సోలిపోవలదు మనసా సోలిపోవలదు – నిను గని పిలచిన దేవుడు మరచిపోతాడా?

1. ఇక్కట్టులు ఇబ్బందులు నిన్ను చుట్టు ముట్టినను
ప్రియుడు నిన్ను చేరదీసిన ఆనందము కాదా

2. వాక్కునిచ్చి దేవుని నీవు పాడి కొనియాడు
తీర్చిదిద్దే ఆత్మ నిన్ను చేర ప్రార్థించు

3. శోధనలు నీవు జయించినచో భాగ్యవంతుడవు
జీవకిరీటం మోయువేళ ఎంత సంతోషము

### 382. షారోను పొలములో పూసిన

షారోను పొలములో పూసిన పుష్పమా – అగాదలోయలో దాగిన పద్మమా ॥2॥
ప్రియ సంఘమా ప్రియ సంఘమా ॥2॥

1. ఆనందభరితం నీ హృదయం నీ ప్రేమ అపారము (2)
యేసు నాధుడు నిన్ను పిలువగా – సిద్ధపడుమా ఓ సంఘమా ॥2॥
ఓ సంఘమా నా సంఘమా ॥షారోను॥

2. కొండలుదాటి బండలు దాటి – యేసునాధుడు నిన్ను పిలువగా
నీదు హృదయమున నివసింపనీయుమా – సిద్ధపడుమా ఓ సంఘమా
ఓ సంఘమా – ప్రియ సంఘమా ॥షారోను॥

3. లోయలుదాటి బీళ్ళను దాటి – నీదు ప్రియుడు నినుచేరగ
దవళవర్ణుడు రత్నవర్ణుడు పోల్చదగిన అతి సుందరుడు
గుర్తించుమా ఓ సంఘమా ॥షారోను॥

### 383. షారోను రోజా యేసే

షారోను రోజా యేసే పరిపూర్ణ సుందరుడు – ప్రేమమూర్తియని ఆదరించువాడని
ప్రాణప్రియుని కనుగొంటిని – అడవులైన లోయలైన ప్రభువెంట నేను వెళ్లెదను

1. యేసుని ఎరుగని వారెందరో – వాంఛతో వెళ్లుటకు ఎవరు ఉన్నారు ॥2॥
దప్పికతో ఉన్న ప్రభువునకై – సిలువను మోసే వారెవ్వరు ॥2॥అడవు॥

2. సీయోను వాసి జడియకుము –పిలిచినవాడు నమ్మదగినవాడు
చేసిన సేవను మరువక – ఆదరించి బహుమతులెన్నో ఇచ్చును ॥అడవు॥

## 384. హల్లెలూయ అని పాడి

హల్లెలూయ అని పాడి స్తుతింతుము
రారే జనులారా మనసారా ఊరూరా
ఆరే రారే జనులారా నోరార ఊరూరా

1. పాడిపంటల నిచ్చి పాలించు దేవుడని
కూడుగుడ్డలనిచ్చి పోషించుదేవుడని ॥2॥
తోడు నీడగ నిన్ను కాపాడు నాథుడని ॥2॥
పూజించి - పూజించి పాటించి చాటించరారే ॥హల్లె॥

2. తాతముత్తాతల కన్న ముందున్న దేవుడని
తల్లిదండ్రుల కన్న ప్రేమించు దేవుడని ॥2॥
కల్లాకపటములేని కరుణా సంపన్నుడని ॥పూజించి॥

3. బంధుమిత్రులకన్న బలమైన దేవుడని
అన్నదమ్ములకన్న ప్రియమైన దేవుడని ॥2॥
కన్నబిడ్డల కన్న కన్నుల పండుగని ॥2॥పూజించి॥

## 385. హోసన్ననుచు స్తుతి

హోసన్ననుచు స్తుతి పాడుచు సీయోనుకు వెళ్ళెదం
హోసన్న హోసన్నా ॥3॥ హోసన్న హోసన్నా

1. ఈ లోక యాత్రలో బాటసారులం - ఈ జీవన కడలిలో పరదేశులం
క్షణభంగురం ఈ క్షయజీవితం - అక్షయనగరం మనకు శాశ్వతం ॥హోసన్న॥

2. మన్నైన ఈ దేహం మహిమ రూపమై - ధవళవర్ణ వస్త్రములు ధరియించెదం
నాథుడేసుకు నవవధువులం - నీతి పాలనలో యువ రాణులం ॥హోసన్న॥

3. ప్రతి బాష్ప బిందువును తుడిచివేయును - చింతలన్ని తీర్చి చెంతనిలుచును
ఆకలి లేదు దప్పికలేదు - ఆహా! మన యేసుతో నిత్యానందం ॥హోసన్న॥

## 386. అన్నీ తెలిసినవాడు నా

అన్నీ తెలిసినవాడు నా కన్నీరు తుడుస్తాడు - నీ ప్రశ్నలకు సమస్యలకు
యేసే జవాబు యేసే జవాబు ప్రభుయేసే జవాబు

1. కష్ట సమయములో నీ వారెవరు నీ చెంతకు రాకపోయినా
దు:ఖదినములలో ఓదార్చుటకు నీకెవరూ లేకపోయినా
బంధువులు స్నేహితులు నిన్ను ఎడబాసిన
ఒంటరిగా లోకములో నిన్ను వదిలేసినా ॥నీ ప్రశ్న॥

2. నీవు చేయని కార్యం నిను చుట్టుకొని నింద నీకు మిగిల్చినా
ఏది కాని దోషం నీమీదపడి గుండెలో చిచ్చు రగిల్చినా
నీవారే పగవారై నీపైకి లేచినా
నీతోటి జతవారే చులకనగా చూచిన ॥నీప్రశ్న॥

## 387. అమ్మకన్న మిన్న

అమ్మకన్న మిన్న ఓ యేసయ్యా - నాన్నకన్న మిన్న ఓ యేసయ్యా
నీ ప్రేమ మరువలేనిది నీ కృప అంతము లేనిది

1. ఓ తండ్రి తన కుమారుడు చేపనడిగితే - చేపను కాక మరి పామునిచ్చునా
పరలోక తండ్రి వారికంటే శ్రేష్ఠుడు కాదా ॥నీ॥

2. ఓ తల్లి తన బిడ్డనైన మరచినా - వారైన మరచును నేను నిన్ను మరువను
అని వాగ్దానమిచ్చిన నా యేసయ్యా ॥నీ॥

## 388. ఆరాధించెదనూ

ఆరాధించెదనూ ఆత్మతో నిరతం - ఆరాధ్యదైవము ప్రభుయేసుని
ఆనంద గానము మనసార పాడుచు - అనుదినం స్తోత్రింతును నా యేసుని ॥2॥

1. నరరూపధారుడు పాపరహితుడూ - మరణపు ముల్లును విరచిన విభుని
భజియించి స్తోత్రించి ఆరాధించెదనూ - అల్ఫయు ఓమేగయు నా యేసుడు ॥ఆరా॥

2. హల్లెలూయ యనుచు అర్పింతు నా హృదిని-భజియించి స్తోత్రించి మహిమ పరచెదనూ
ఆరాధించెద ప్రభుని ఆత్మతో సత్యములతో ॥2॥
అందరి ప్రభుడాయనే నా యేసుడు ॥ఆరా॥

3. పరలోక రాజ్యమును ధరయందు స్థాపించ-మహిమతో శ్రీ యేసు రాజ్యపాలన చేయగ
వరదూత గణములతో సమకూడి మనమంతా ॥2॥
స్తోత్రగీతములా పాడెదం మన రాజుకు ॥ఆరా॥

## 389. ఓ మానవా నీ పాపం

ఓ మానవా నీ పాపం మానవా - యేసయ్య చెంత చేరి నీ బ్రతుకు మార్చవా ॥2॥
పాపములోనే బ్రతుకుచున్నచో చెడును నీ దేహము
పాపములోనే మరణించినచో తప్పదు నరకము ॥2॥ఓ మానవా॥

1. ఎంతకాలము పాపములోనే బ్రతుకుచుందువు
ఎంతకాలము శాపములోనే కొట్టబడుదువు
ఎంతకాలము వ్యసనపరుడవై తిరుగుచుందువు
ఎంతకాలము దు:ఖములో మునిగియుందువు ॥2॥
యేసుని నమ్మి పాపమునుండి విడుదల పొందుము
యేసయ్య తన రక్తంతో నీ పాపం కడుగును ॥ఓ మానవా॥

2. ఎంతకాలము దేవుని విడిచి తిరుగుచుందువు
ఎంతకాలము దేవుడులేక బ్రతుకుచుందువు
ఎంతకాలము దేవుని మాటను ఎదిరించెదవు
ఎంతకాలము దేవుని నీవు దు:ఖపరతువు
యేసయ్య నీ పాపము కొరకు ప్రాణం పెట్టెను
యేసయ్య నిను రక్షించి నిను పరమునా చేర్చును ॥ఓ మానవా॥

### 390. కన్నతల్లి చేర్చునట్లు

కన్నతల్లి చేర్చునట్లు నన్ను చేర్చు నా ప్రియుడు
హల్లెలూయ హల్లెలూయ ॥2॥

1. కౌగిలిలో హత్తుకొనున్ నా చింతలన్ని బాపును
2. చేయి పట్టి నడుపును శిఖరముపై నిలుపును
3. నా కొరకై మరణించే నా పాపమున్ భరియించే
4. చేయి విడువడు ఎప్పుడు విడనాడడు ఎన్నడు

### 391. మాకు కాదు మాకు కాదు

ప: మాకు కాదు మాకు కాదు యేసయ్యా – నీ నామమునకె మహిమ కలుగు గాకయ్యా
నీ కృపా సత్యములను బట్టి యేసయ్యా – నీ నామమే స్తుతియింప బడుగాకయ్యా

అ.ప.: యేసయ్యా మంచి యేసయ్యా యేసయ్యా కృపగల యేసయ్యా

1. జగదుత్పత్తికి ముందే యేసయ్యా – మము ప్రేమ చేత ఎన్నుకొన్నావయ్యా
నీరక్తమిచ్చి మమ్ము విమోచించావు – నీ వధువుగా మమ్ము చేసుకొన్నావు॥యేసయ్యా॥
2. గతవత్సరములు ప్రేమతో యేసయ్యా – ఈ సేవనెంతో దీవించినావయ్యా
ప్రతివత్సర మొకవాగ్ధానము నిచ్చావు – ఆవాగ్ధానములన్ని నెరవేర్చావు ॥యేసయ్యా॥
3. నీ సేవకుని ఏర్పరచుకొన్నావు – ఈ పరిచర్య నప్పగించి యున్నావు
గొప్పకార్యము లెన్నోచేసావు – ఆత్మ లెన్నో రక్షించియున్నావు ॥యేసయ్యా॥
4. నిజప్రవక్తను మాకే పంపించావు – వాక్యమర్మములను బయలుపరచి యున్నావు
ఏశాఖ యొద్దలేని వాక్యమిచ్చావు – నిజ ప్రత్యక్షతపై మమ్ము నిలిపావు ॥యేసయ్యా॥

### 392. నిన్నానేడు రేపు

నిన్నానేడు రేపు మారనిదేవుడ నీవు
మనుష్యులు మారిన మమతలు తరిగిన – మార్పులేని దేవుడ నీవు ॥నిన్న నేడు..

1. అబ్రహామును పిలిచావు – యాకోబును దర్శించావు
తరగని ప్రేమతో కృపతో నింపి – మెండుగా దీవించావు
ఈ నాటికైన ఏనాటికైన మార్పులేని దేవుడనీవు ॥నిన్న॥
2. యోసేపును హెచ్చించావు – దావీదును ప్రేమించావు
శ్రమలోనైన ధైర్యమునింపి – సర్వము సమకూర్చావు
ఈనాటికైన ఏనాటికైన మార్పులేని దేవుడ నీవు ॥నిన్న॥
3. జీవపు మార్గము చూపించి – ఆశ్రయ పురముకు నడిపించి
నీ దయమాపై కురిపించి – నెమ్మది కలిగించావు
ఈ నాటికైనా ఏనాటికైనా – మార్పులేని దేవుడ నీవు ॥నిన్న॥

## 393. ప్రేమమయుడా కలువరినాధా

ప్రేమమయుడా కలువరినాధా  మరణము గెలిచిన మహనీయుడా
రాజుల రాజా ప్రభువుల ప్రభువా  స్తుతిఘనమహిమలు నీకేనయ్యా
ఆహాహా... హల్లెలూయా ఆమేన్... 4

1. అగ్నితో దహించు అగ్నితో నను కాల్చుమోదేవా
శక్తితో పూర్ణశక్తితో ఆత్మశక్తితో నింపుమా ॥2॥ ॥ఆహాహా॥

2. కీర్తన దావీదుకీర్తన - నేను పాడెదన్ రాజా
ప్రార్థన దైవ ప్రార్థన యబ్బెజు ప్రార్థన నేర్పుమయా ॥2॥ ॥ఆహాహా॥

3. సాక్షిగా యేసుసాక్షిగా నన్ను వాడుకోతండ్రి
పాత్రగా క్రీస్తు పాత్రగా - నీచేతి పాత్రగా చేయుమయా ॥2॥ ॥ఆ॥

## 394. మనసంతా మనసంతా నువ్వేనా

మనసంతా మనసంతా నువ్వేనా దేవా ఊపిరిలో ఊపిరిగా ఉన్నావు దేవా
మనసారా మనసారా నిన్నే పాడనా నీలోనే నేనెపుడు జీవిస్తానయా
మనసారా మనసారా నిన్నే పాడనా నీలోనే నేనెపుడు జీవిస్తానయా
జీజస్ - 3.. మైహార్ట్ ఈజ్ హేపీ జీజస్
జీజస్ - 3.. మైలైఫ్ ఈజ్ ఫుల్ ఆఫ్ జీజస్

1. ఏ మాటలు చాలవు చాలవు నిన్ను పొగడుటకు
ఈ బ్రతుకు చాలదుచాలదు నిన్ను కొలుచుటకు
నీప్రేమ గొప్పది గొప్పది ఓ నాయేసయ్యా ॥2॥
నా కోసమె ఈ భూవిలో ఉదయించావయ ॥జీజస్॥

2. దేవ నా మనసంత మనసంత నువ్వే నిండియున్నావయా
దేవ నామనసార మనసార నిన్నె నే కొలిచేనయా
ప్రతిదినము పాడెద పాడెద నీదునామము
ప్రతిక్షణము పలికెద పలికెద నీదు వాక్యము
జీవించు కాలమెల్ల నిన్నే స్తుతించెదన్ ॥2॥
కొనఊపిరిలోనూ కూడ నిన్నే స్మరించెదన్ ॥జీజస్॥

## 395. ఎంత అద్భుతమో -

ఎంత అద్భుతమో - ఏసు నీ కృప
ఎంత ఆశ్చర్యమో - ఏసు నీ ప్రేమ ॥ఎంత॥

1. ఆకాశము కంటి ఎత్తైనది - సంద్రము కన్న లోతైనది
భూలోకము కంటే విశాలమైనది - నీ కృప ఏసు నీ ప్రేమ ॥ఎత॥

2. ఒకప్పుడు పాపములో నశియించితి - ఇప్పుడు కృపచే రక్షింపబడితిని
శిలువలో కార్చిన రక్తమే నన్ను - శుద్ధి చేసెను నీతిమంతునిగా తీర్చెను ॥ఎంత॥

## 396. నీ కృపనుగూర్చి ధ్యానించెదను

1. నీ కృపనుగూర్చి ధ్యానించెదను - నాబ్రతుకుదినములన్నియు
నీ ప్రేమన్ గూర్చి ప్రస్తుతించెదను - నా జీవితకాలమెల్ల
నీ కృప జీవము కంటె ఉత్తమము - నీ కృపయెచాలుప్రభూ
నీ కృపయెచాలు నీకృపయెచాలు నీ కృపయెచాలునాకు ॥2॥
2. భ్రష్టుడనై నే జీవించితిని - దృష్టిని కోల్పోతిని
నీ కృపయె నన్నుమార్చెన్ - నా బ్రతకుకర్థముతెలిపెన్ ॥నీ॥
3. నాస్థానమందు నీవు నిలచి - నా శిక్షను భరించితివి
నీ కృపయె నన్నురక్షించెన్ - పరలోకస్వాస్థ్యమునొసగెన్ ॥నీ॥
4. పలువిధ శోధన, కష్టములద్వారా - నే నడచివచ్చినను
నీకృపయె నన్ను కాచెన్ ఆ కృపయె మోక్షముచేర్చున్ ॥నీ॥

## 397. నిను నేను వెదకెదను

నిను నేను వెదకెదను - నీ ప్రేమను నే కోరెదను ॥2॥
అతిసుందరుడా - అద్వితీయుడా అతి కాంక్షనీయుడా
నీవే నీవే - నా యేసుదేవా - నీవే నీవే - నా ప్రాణనాథా ॥2॥
1. ప్రేమలేని వానివలె నేనున్న సమయములో
శాశ్వతమైన నీప్రేమను నాపై చూపించితివే ॥2॥
నా ప్రాణము మౌనముగా నుండకనిన్ను కీర్తించుచున్నది
దేవా కీర్తించుచున్నది ॥2॥ ॥నీవే॥ నిను॥
2. ప్రేమాతిశయముచే - మూర్ఛిల్లుచుంటినే
యేసయ్యా నాపై నీ ప్రేమను - ధ్వజముగా నిలిపితివే
నాహృదయం నీకొరకై - సంతోషముతో కనిపెట్టుచున్నది
దేవా కనిపెట్టుచున్నది ॥2॥ ॥నీవే॥ నిను॥

## 398. స్తుతులకు పాత్రుడా

ప. స్తుతులకు పాత్రుడా కృపగల నా దేవా
స్తుతియాగమర్పించువాడు నిన్ను ఘనపరచుచున్నాడు
ఆరాధన స్తుతిఆరాధన... ఆరాధన మహిమ ఆరాధన ॥స్తుతు॥
1. మట్టితో మనిషిని చేసావు - మనిషిలో ప్రాణం పోసావు
ఫలియించి వృద్ధి చెందమని - భూమిని వారికి ఇచ్చావు ॥ఆరాధన॥
2. సృష్టిలో మొదటిగా ఉన్నావు - సృష్టికి ఆధారడవైనావు
నీవే మార్గము సత్యమునై - నీవే జీవమనై యున్నావు
3. మరణమును జయించావు - మహిమలో పరమున ఉన్నావు
మాకై స్థలము సిద్ధము చేసి - మరల తిరిగి రానున్నావు ॥2॥

## 399. సూర్యోదయము మొదలుకుని

ప. సూర్యోదయము మొదలుకుని సూర్యాస్తమయము వరకు
పగలుకు పగలు రాత్రికి రాత్రి స్తుతియించె నామం
యేసు నామం... యేసు నామం... (2)

1. సంగీతములతోను కీర్తనలతోను - జయధ్వనులతోను నాట్యములతోను
పాడుతూ కీర్తించుచూ స్తుతియించెనామం ॥యేసునామం॥

2. బూర ధ్వనులతోను గంభీర స్వరముతోను - అధిక స్తోత్రముతోను ఆర్భాటముతోను
పొగడచూ వర్ణించుచూ సేవించెనామం

3. ఆత్మతోను సత్యముతోను - పూర్ణమైన హృదయముతో స్తుతియించె నామం

## 400. పలుకుబడినది ఏడవ

ప. పలుకుబడినది ఏడవ దూత స్వరము - సమాప్తమైనది సువార్త మర్మము
సాగిపో సాగిపో ప్రభు సంఘమా - నవ వధువుగా గొర్రెపిల్ల భార్యగా

1. పలుకబడిన మాటయే మూల విత్తనం - ఎగురుచున్న పక్షిరాజు వర్తమానము
సంఘములతో ఆత్మ చెప్పుచున్నమాట - చెవిగలవాడు వినును గాక!

2. యేసుక్రీస్తు నామము ప్రకటించుచుండగా - పారిపోకు పారిపోకు పిరికివానిగా
సిలువ సాక్షిగా సత్య సాక్షిగా - పౌలువలె నిలబడి ప్రకటించవా

3. ప్రభురాత్రి భోజనం పాదశుద్ధియు - ముసుగు ఆది పాపము నీకు మర్మమే
ఆ మర్మము నీకుకూడా తెలియాలంటే - ఏడు ముద్రల మర్మము తెలుసుకొనుము

## 401. స్తోత్రముస్తుతి చెల్లింతుము

స్తోత్రముస్తుతి చెల్లింతుము నీకే సత్యదేవుడా
యుగయుగాలకు ఆధారమా నీవే అద్వితీయుడా
నీవే మార్గం, నీవేజీవం, నీవేసత్యం, నీవేసర్వం

1. మరణమైనను, ఎర్రసముద్రమైనను - నీతోడునాకుండ బయమేలనే
శత్రు సైన్యమే నా ఎదుట నిలచిన - శత్రువుయెడల బలమైన కోటనీవేగ
నాదుర్గమా, నాశైలమా, నా అతిశయమా, నా ఆనందమా

2. హింసలైనను పలునిందలైనను - నీ చల్లని రెక్కలే నాకాశ్రయం
చీకటైనను అగాధమైనను - నీకృపా కిరణమే వెలుగు మార్గము
నీతి సూర్యుడా, నాపోషకుండా, నావైద్యుడ, నామంచి కాపరి

## 402. ఆరాధనా - ఆరాధన -

ఆరాధనా - ఆరాధన - ఆరాధన - ఆరాదన ॥2॥

1. తల్లివి నీవేనని నాతో అన్నావు - తండ్రిని నీవేనని నాతో చెప్పావు ॥2॥ఆరా॥

2. ఎర్రసముద్రం రెండుగా నీవే చేసావు
ఆరిన నేలను నడువమని నీవే చెప్పావు ॥2॥ ॥ఆరా॥

3. తల్లికన్న మిన్నగ ప్రేమిస్తానన్నావు
బంధువులు వద్దన్నా నన్ను కావాలనన్నావు ॥2॥ఆరా॥
4. అరణ్యంలో హాగరకు తోడైయున్నాడు
జీవపు ఊటలు పుట్టించి బ్రతికించావు ॥2॥ఆరా॥
5. ఆదరించే వాడివని నాతో అన్నావు
ఆశ్రయంగా ఉంటారని నాతో చెప్పావు ॥2॥ఆరా॥

## 403. మహిమ ... మహిమ...

మహిమ ... మహిమ... మహిమ.. హల్లెలూయ ॥2॥
మహిమ మహిమ మనయేసు రాజుకే మహిమ
ఘనత ఘనత మనక్రీస్తురాజుకే ఘనత ॥2॥
హలె హల్లె హల్లె హల్లెలూయ ॥2॥

1. భూమ్యాకాశము సృజించిన మన యేసురాజుకే మహిమ మహిమ
సూర్యచంద్ర తారలను చేసిన క్రీస్తురాజుకే మహిమ ॥2॥
2. నేల మంటి నుండి నరుని చేసిన ఏసురాజుకే మహిమ మహిమ
నశించిన దానిని వెదకి రక్షించిన క్రీస్తు రాజుకే మహిమ ॥2॥
3. సాతాను బలమును సిలువలో కూల్చిన యేసురాజుకే మహిమ మహిమ
సమాధిని గెల్చి తిరిగి లేచిన క్రీస్తురాజుకే మహిమ ॥2॥
4. పరమున స్థలమును సిద్ధపరచిన యేసురాజుకే మహిమ మహిమ
తానుండు స్థలముకు మనలను కొనిపోవు క్రీస్తురాజుకే మహిమ ॥హలె॥

## 404. అంతా యేసే

అంతా యేసే జగమంతా యేసే - అంతా యేసే జగమంతా యేసే ॥2॥
నా భాష నాఊసు నాఆశ నాయాశ - అంతా యేసే జగమంతా యేసే

1. నాజీవం నాభావం నాదైవం నాభారం - అంతా యేసే బ్రతుకంతా యేసే॥నా భాష॥
2. నాకాంతి నాశాంతి జయంతి వర్ధంతి - నావర్ధంతి నాజయంతి
అంతా యేసే నా అనుభవమంతా యేసే ॥నా భాష॥

## 405. నీ ముఖము మనోహరము

నీ ముఖము మనోహరము నీ సర్వము మాధుర్యము
నీ పాదాలు అపరంజి మయము
యేసయ్యా నా ప్రాణ ప్రియుడా - మనగలనా నిను వీడి క్షణమైనా

1. నీవే నాతోడువై నీవే నా జీవమై - నా హృదిలోన నిలిచిన జ్ఞాపకమై
అణువణువున నీ కృప నిక్షిప్తమై - నను ఎన్నడూ వీడని అనుబందమై ॥యేసయ్యా॥
2. నీవే నాశైలమై నీవే నాశృంగమై - నా విజయానికే నీవు భుజబలమై
అణుక్షణమున శత్రువుకు ప్రత్యక్షమై - నను వెనుదీయనీయక వెన్నుతట్టినావు ॥యేసయ్యా॥

3. నీవేనా వెలుగువై నీవే ఆలయమై - నా నిత్యత్వమునకు ఆద్యంతమై
అమరలోకాన శుద్ధులతో పరిచయమై - నను మైమరచి నేనేమి చేసెదనో॥యేసయ్యా॥

## 406. నాకు చాలిన దేవుడా

నాకు చాలిన దేవుడా నీవు నాకోసమే దిగి వచ్చావు
నాశ్రమలలో నా ఆధారమా - నను ఎడబాయని నా దైవమా
ఏమిచ్చి నీఋణము నే తీర్చగలను - ఏరీతిగా నిన్ను స్తుతియింతును

1. వధకు సిద్ధమైన గొర్రెపిల్ల వలె - మౌనమై నాపాప శిక్షను అనుభవించినావు
అన్యాయపు తీర్పులో దోషిగా నిన్ను చేసిన
చిరునవ్వుతో శిలువనే బరించినావయ్యా ॥ఏమిచ్చి॥

2. ఎండిన భూమిలో లేత మొక్కవలె నా శ్రమలను - భరించి నలుగు గొట్టబడితివా
సూదంటి రాళ్ళలో గొల్గొతా దారిలో
నడువలేక సుడివడి పోయినావయ్యా ॥ఏమిచ్చి॥

## 407. బోధయే అపోస్తుల బోధ

బోధయే అపోస్తుల బోధ - సహవాసమే అపోస్తుల సహవాసమే
పునాదియే అపోస్తుల పునాదియే - పోరాటమే అపోస్తుల పోరాటమే ॥2॥

1. మారుమనస్సు పొందుకుని - పాపక్షమాపణ నిమిత్తము ॥2॥
యేసుక్రీస్తు నామమున - ముంచబడుట యే బాప్తీస్మము ॥2॥

2. ఒక్కడే గదా దేవుడు - త్రిత్వమే గదా మోసము ॥2॥
తండ్రికుమార పరిశుద్ధాత్మయే - ప్రభువైన యేసుక్రీస్తే గదా ॥2॥

3. బైబిలు నందు త్రిత్వము లేదు - అన్యజనుల కల్పనయే ॥2॥
ఆది నుండి ప్రకటన వరకు - ప్రభువైన యేసుక్రీస్తే గదా ॥2॥

4. అపోస్తుల బోధ నంగీకరించుట - క్రీస్తుబోధలో యుండుటే గదా ॥2॥
సర్వసత్యము వారికే తెలియబడెన్ - అందుకే అపోస్తుల బోదవినుమా

## 408. నన్ను వెదకి నీవచ్చినావయ్యా

నన్ను వెదకి నీవచ్చినావయ్యా - అనుదినము నిన్నే కొలిచెదను ॥2॥

1. మంచి కాపరివై నీవైతివే - మనుషులందరికి వెలుగైతివే
సాత్వికమైన నీదు మనస్సునిచ్చి - చింతలన్ని మార్చినావు నా యేసయ్యా

2. చెదరిన గొర్రెనై నేనుంటిని - ఫలించని జీవితం నేనైతిని
ఆదిలో నన్ను నీవు తలంచినావు - ఈ దినము నీలోన కనుగొంటిని

3. పరలోక ఐశ్వర్యం నీవైతివే - నరులకు ఆధారం నీవైతివే
పాపికి పరిహారం నీవేనయ్యా - పరలోకానందం నీవే యేసయ్య

4. బ్రెన్‌హాము వర్తమానం నా ఆశగా - పయనించే మార్గంలో నాశ్వాసగా
మార్గము సత్యము నీవేనయ్యా - త్వరపడి రమ్ము దేవా నా యేసయ్యా

## 409. నూతన యెరుషలేమను

నూతన యెరుషలేమను - పరిశుద్ధ పట్టణము
ఆ సీయోను పర్వత పట్టణమునే

అ॥ప ఆ కొండ మీది పట్టణమును - నేనును చేరెదన్ ॥2॥

1. గొర్రెపిల్ల దీపముగా వున్నా పట్టణము నందు
రాత్రియు శ్రమయు చింతయు లేని ఆ పట్టణమును

2. తోడేలు ఎలుగుబంటి పెంపుడు జంతువును
సాత్వీకమైన గొర్రెయు - సింహంబు సహవాసమే

3. కొన్నిసార్లు పరలోకపు - బెంగ నాకు ఎక్కువగును
రమ్యమైనట్టి బంగారు - పట్టణమునే

4. భూలోక నిరీక్షణయే - పరలోకానందము
ప్రశస్తనామము ఓ - ఎంత మాధుర్యము

5. పరలోక పెండ్లి కుమారుడు - భూలోక పెండ్లి కుమార్తె
భవిష్య గృహమునకు - నేనును వెళ్ళెదను ॥2॥

## 410. యేసుని నమ్మెడి వారు

యేసుని నమ్మెడి వారు - ఆయన ఉచిత కృపలో
నీతిమంతుల య్యెదరు - యేసుని నమ్మెడి వారు

1. పక్షిరాజు స్వరమును - వినివారు గుర్తించెదరు
వర్తమాన రెక్కలతో - ఎగురుచు నుందురు వారు ॥2॥

2. శాఖలను విడిచెదరు - సంస్థలను ఎదిరించెదరు
సిద్ధాంతములు త్యజించెదరు - వాక్యములో నిలిచియుండెదరు ॥2॥

3. కొని పోవుదురెల్లప్పుడు - ప్రభుయేసు నామంబును
వింత వ్యక్తిగా నుండెదరు - క్రీస్తుతో గుర్తింపబడెదరు ॥2॥

4. గొర్రెపిల్ల జీవగ్రంథములో - రాసుండును వారి పేరులు
వధువుగా నుందురు వారు - వరుడేసు కొరకు చూచెదరు ॥2॥

## 411. స్తోత్రము స్తుతి చెల్లింతుము

స్తోత్రము స్తుతి చెల్లింతుము - నీకే సత్యదేవుడా ఆ...
యుగ యుగాలకు ఆధారమా నీవే అద్వితీయుడా

1. జీవించి నన్ను ప్రేమించావు - మరణించి నన్ను రక్షించావు ॥2॥
పాతిపెట్టబడి నాపాపములు ॥2॥ బహుదూరమునకు
మోసితివయ్యా - మరపనే సంద్రంలో వేసితివయ్యా ॥2॥

2. తిరిగిలేచి నీవు నీ కృపతో - నీతిమంతునిగా తీర్చావయ్యా
మరలా వచ్చి తీసికెళ్తునని ॥2॥ వాగ్దానమిచ్చి వెళ్ళితివయ్యా
జీవకిరీటం దాచి వుంచితివయ్యా ॥2॥

### 412. గొప్ప దేవుడు మనకున్నాడు

గొప్ప దేవుడు మనకున్నాడు - గొప్ప దేవుడు మనకున్నాడు
గొప్ప దేవుడు మనకున్నాడు ॥3॥
గొప్ప వర్తమానం మనకున్నది ॥3॥ చప్పట్లు కొట్టి స్తుతించెదము ॥3॥
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ

CHORUS-2

I say Amen Amen Amen Amen
I say Amen Amen Amen Amen
I say A.....................man
Hallaluyah Amen Amen Amen Amen
Hallaluyah Amen Amen Amen Amen
Hallalu ..............yah
Marantha Amen Amen Amen Amen
Marana .......... tha

### 413. ప్రేమస్వరూపుడా నా యేసయ్యా

ప॥ ప్రేమస్వరూపుడా నా యేసయ్యా నా పూర్ణ ఆత్మతో నీ ప్రేమ పాడెదా
ఆహా... హల్లెలూయా.... - ఓహో.... హోసన్న ॥2ధధ

1. పాపమే శాపమై - ఆఆఆ - నేమోయుచుండగా
నా స్థితి చూసి భువికే తెచ్చితివి - నీదు ప్రేమ ఇది యేసు నీదుజాలే ఇది ॥2॥

2. చీకటి లోకంలో ఆ.. ఆ... ఆ... - నే తిరుగుచుండగా
నిజమై వెలుగువై ఉదయించితివి - నీదు ప్రేమ ఇది యేసు నీదు జాలే ఇది ॥2॥

3. నూతన మార్గంలో ..... ఆ.... ఆ.... ఆ... - నే జీవించగా
శాశ్వత రక్షణ దయచేసితివే - నీదు ప్రేమ ఇది యేసు నీదు జాలే ఇది ॥2।

### 414. యెహోవా నియమించిన

ప॥ యెహోవా నియమించిన భయంకరమైన దినము రాకమునుపు
ఏలియాను పంపెదననిన - యెహోవ దేవుని వాగ్దానం
గుర్తించుమా సంఘమా - గమనించుమా సేవకా
ఆ ఆ ఆ హల్లెలూయా... ఆ ఆ ఆ

1. తండ్రుల హృదయం పిల్లలపైపు త్రిప్పును
పిల్లల హృదయం తండ్రుల వైపు త్రిప్పును
పలుకబడిన మాటనే తిరిగి తెచ్చెను
మహిమ శరీర ధారులుగా నిలబెట్టును ॥యెహోవా॥

2. ఏడవ దూత మర్మములన్నిటిని విప్పును
ఏలియా ఆత్మ శక్తితో పరిచర్య చేయును

చివరి సంఘకాలపు దూతగా ఉండును
పెంతెకోస్తు పునాది పునరుద్ధరించును ॥యెహోవా॥

## 415. నా కనుల వెంబడి కన్నీరు

ప॥ నా కనుల వెంబడి కన్నీరు రానీయక నా ముఖములో దు:ఖమే యుండనీయక
చిరునవ్వుతో నింపినా యేసయ్యా ఆరాధనా ఆరాధనా ఆరాధనా నీకే

1. అవమానాలను ఆశీర్వాదముగా నిందలన్నింటినీ దీవెనలుగా మార్చి
నేను వేసే ప్రతి అడుగులో నీవే నా దీపమై ॥చిరు॥

2. సంతృప్తిలేని నా జీవితంలో సమృద్ధినిచ్చి ఘనపరచినావు
నా మురికి జీవితాన్ని ముత్యముగా మార్చి ॥చిరు॥

## 416. సర్వశక్తితో నిన్ను స్తుతియింతున్

ప. సర్వశక్తితో నిన్ను స్తుతియింతున్ - సర్వశక్తుడా నా యేసయ్య
పూర్ణ మనస్సుతో నిన్ను సేవింతున్ - సర్వశక్తుడా నా యేసయ్య
నా బలము నీవే నా కలిమి నీవే - నాకున్నదంత నీవే యేసయ్య
యేసయ్యా నా యేసయ్యా

1. నీ ప్రేమ అమరం అతి మధురం - అపరంజి కంటే కోరదగినది
పూర్ణ హృదయముతో ప్రేమింతును - నా పూర్ణ హృదయముతో
ప్రేమింతును - నిన్నే సేవింతును - యేసయ్యా నా యేసయ్యా

2. యెహోవా నీవే నా కాపరివి - గాఢాంధకార లోయలు నన్నేమి చేయవు
పగలు మేఘ స్థంభమై - రాత్రి అగ్ని స్థంభమై ॥2॥
కాచి కాపాడితివి నాతో నీవుంటివి - యేసయ్యా నా యేసయ్యా

## 417. మంచు కన్న చల్లనైనదీ

ప. మంచు కన్న చల్లనైనదీ నీ ప్రేమ మల్లె కన్న తెల్లనైనదీ.. ॥2॥
తేనె కన్న తియ్యనైనది నీ ప్రేమ నా జిహ్వాకు మధురమైనది

1. నిర్దోషమైనది బలియాగమైనదీ ప్రాణమునిచ్చిన నీ ప్రేమ
మరణము కన్న బలమైన ప్రేమ - బలమైనది ఘనమైనది దివ్యమైనది నీ ప్రేమ

2. దూరమైన నన్ను చేరదీసె ప్రేమ - జాలి కలిగినదే నీ ప్రేమ
ఒడిలో చేర్చి ఓదార్పునిచ్చె - శాంతము సమాధానము సంతోషమె నీ ప్రేమ

3. చీకటైన బ్రతుకులో వెలుగునింపె ప్రేమ - ఆశ్చర్యమైనదే నీ ప్రేమ
ఆశీర్వాదము శాశ్వత జీవము - నాకిచ్చెను నిలబెట్టెను బలపరచెను నీ ప్రేమ

## 418. నేనును నా ఇంటివారును

ప. నేనును నా ఇంటివారును - యెహోవాను సేవించెదము ॥2॥
ఆయనే సజీవుడని ఆయనే విజేయుడని
సిలువలోనే నీకు నాకు విజయం చేకూర్చెనని ॥2॥

1. శ్రమలు శోధనలో మరణ బంధకములో - శాంతి సమాధానము దయచేసిన దేవుడు
ఆశా... నిరాశలో ఆవేదన వలయంలో ఆ....
ఏ దేవుడు చేయలేని అద్భుతములు చేసినాడు ॥2॥

2. ఏ పాపం నన్ను ఏలనీయని వాడు - ఏ అపాయమును రాకుండ కాపాడును
కునుకు పాటు లేని వాడు నిదురపోని దేవుడు
నేను నమ్మిన వాడు నమ్మదగిన దేవుడు ॥2॥

3. దీర్ఘాయువుచేత దీవించు దేవుడు - దీర్ఘశాంతముతో దీనత్వము నేర్పును
మేలు చేత నీ హృదయం తృప్తిపరచు దేవుడు ఆ...
మేలుచేత కీడునెల జయించాలో నేర్పును ॥2॥

## 419. చివరికాలము యేసయ్యా

ప. చివరికాలము యేసయ్యా వధువు కాలము
దేవుని వాక్యము నెరవేరు కాలము ఇది॥

1. పాపము నుండి రక్షింపబడిన వారు - నిత్యము ఆనందము పొందుచుందురు ॥2॥
మహిమలో ప్రభువుతో జీవించెదరు - ఆయన కృపలో వారెంతో ధన్యులు ॥2॥

2. ప్రవక్తలు చెప్పినది నమ్మినవారందరు - గొర్రెపిల్ల పెండ్లి విందులో పాల్గొందురు ॥2॥
ప్రవక్తలు చెప్పినది నమ్మనివారు ఆ దినమందు చీకటిలో త్రోయబడుదురు ॥2॥

3. నా గొర్రెలు నా స్వరమును వినుము - వాటికి నిత్యజీవమిచ్చువాడు ॥2॥
అలయక సొలయక సాగిపోదురు - పక్షిరాజు రెక్కలతో ఎగురుచుందురు ॥2॥

## 420. నిషేదించబడినది రాయి

ప. నిషేదించబడినది రాయి ఇది మూలకు తలరాయి

1. సర్వభూతలమంతా మహా పర్వతమైన రాయి - తలగడకు
చేర్చబడి నూనె పోసి ప్రతిష్టించి నిలబెట్టెను ఈ రాయి

2. ఇరువది లక్షల మంది నీరు లేక నోరు ఎండి - అలమటించగా
విన్న రాయి - కొట్టబడిన చీల్చబడి సేద దీర్చెను ఈ రాయి

3. సంఘపు పునాది రాయి సూర్యకాంతపు రాయి - నీతి మహిమలు
ఉన్న రాయి - అపోస్తులు ప్రకటించి ప్రభోదించి నిలబెట్టెను ఈ రాయి

## 421. పునరుద్ధానుడా నా యేసయ్యా

ప. పునరుద్ధానుడా నా యేసయ్యా - మరణము గెలిచి బ్రతికించితివి నన్ను
స్తుతిపాడుచూ, నిన్నే ఘనపరచచూ, ఆరాధించెద నీలో జీవించుచూ

1. నీ కృప చేతనే నాకు నీ రక్షణ భాగ్యము కలిగిందనీ
పాడనా ... ఊపిరి నాలో ఉన్నంత వరకూ
నా విమోచకుడవు నీవేనని, రక్షణానందం నీ ద్వారా కలిగిందని

2. నే ముందెన్నడూ వెల్లని - తెలియని మార్గము నాకు ఎదురాయెనే
సాగిపో... నా సన్నిధి తోడుగా వచ్చేదననినా
నీ వాగ్దానమే నన్ను బలపరచెను, పరిశుద్ధాత్మ నీ ద్వారా కలిగిందని

3. చెరలోనైన స్తుతి పాడుచూ - రాకడ వరకు నిన్నే ప్రకటించెదా
ప్రాణమా... క్రుంగిపోకే ఇంకొంత కాలం
యేసు మేఘాలలో త్వరగా రానుండగా నిరీక్షణ కోల్పోకే నా ప్రాణమా

## 422. సాగుచున్నదీ దేవా నా

సాగుచున్నదీ దేవా నా విశ్వాస నావా - సియోను పురమునకు నను చేర్చు ప్రభువా
నా తోడు నీవయ్యా నా నీడ నీవయ్యా ఆధారం నీవేనయ్యా నా ఆనందం నీవేనయ్యా॥

1. శోధన తుఫానులు ఎదురైననూ - అపవాది కెరటాలు అడ్డువచ్చినా
విశ్వాస తెరచాపనూ ఆ...
చినిగి పోకుండా కాపాడుము ప్రభువా - నీ దరినే చేరే వరకు

2. శ్రమల సుడిగుండాలెన్నైనూ - అవమాన గాలులు ఎన్నివీచినా
శరీరమే కృళ్ళినా ఆ... నేసాగెదనూ నా సాక్ష్యముకై సీయోను చేరే వరకు॥

## 423. నిన్ను బట్టే బ్రతుకుతున్నా

ప. నిన్ను బట్టే బ్రతుకుతున్నా - నిరీక్షణతో జీవిస్తున్నా
నా జీవిత దోనెలో తుఫానులెన్నో రేగిన
ఆదరించిన ఆత్మనాధుడా - అద్దరికి నను చేర్చిన అద్వితీయుడా

1. వాగ్దాన పుత్రునిచ్చి దీవించావు - నాకే అర్పించమని శోధించావు..
పరిశోధించావు - అబ్రహాముకి తెలుసు అన్యాయము చేయవని
తిరుగులేని వాగ్దానము తనకున్నదని - కన్న కొడుకు కన్న నిన్నే ప్రేమించెనని

2. అగ్నిలో అబెద్నగోల విశ్వాసం - నలుగురిలో దానియేలు ధైర్య సాహసం॥
సింహాల బోనులో చెలరేగిన ఉజ్జీవం -
పరీక్షలో విజయం తమదేనని - విశ్వాసికి విశ్వంలో తిరుగులేదని

## 424. యెహోవా యీరే

ప. యెహోవా యీరే ॥2॥ సమకూర్చువారు యీరే
మాకు సమకూర్చువారు యీరే - హల్లెలూయా ॥ నీకే ఆరాధన॥

1. ముదిమ వయస్సులో గర్భము తెరచితివే - బహుమానంబునే తిరిగి బలిగా కోరితివే
అబ్రహాముకు సమకూర్చిన యెహోవా యీరే
సమకూర్చు వానికే ఆరాధన మాకు సమకూర్చువానికే ఆరాధన॥

2. ధనము పోయిన ఘనత పోయినా - బలము పోయిన కన్న బిడ్డలు లేకున్న
యోబుకు సమకూర్చినా యెహోవా యీరే
సమకూర్చు వానికే ఆరాధన మాకు సమకూర్చువానికే ఆరాధన॥

3. కడవరి కాలములో వధువును పిలచితివే – వాక్యపు బాటలో మమ్ము చక్కగ నడిపితివే
వధువును సమకూర్చిన యెహోవా యీరే
సమకూర్చు వానికే ఆరాధన మాకు సమకూర్చువానికే ఆరాధన॥

## 425. సదాకాలము నీతో నేను

ప. సదాకాలము నీతో నేను జీవించెదనూ యేసయ్యా
యేసయ్యా... యేసయ్యా... యేసయ్యా... యేసయ్యా....

1. పాపాల ఊబిలో పడియున్న నన్ను – నీ ప్రేమతో నన్ను లేపావయ్యా॥
ఏ తోడు లేని నాకు నా తోడుగా – నా అండగా నీవు నిలిచావయ్యా ॥యేసయ్యా॥

2. నీ వాత్సల్యమును నాపై చూపించి – నీ సాక్షిగా నన్ను నిలిపావయ్యా
ఆశ్చర్య కార్యములు ఎన్నో చేసి – నీ పాత్రగా నన్ను మలిచావయ్యా ॥యేసయ్యా॥

## 426. యెహోవా యీరే –

ప. యెహోవా యీరే – చూచుకొనును – నీ వుంటె చాలు నాకు
యెహోవా రాఫా స్వస్థత నిచ్చు – నీగాయమె బాగుచేయు
యెహోవా షమ్మా – తోడైయుండి – అక్కర... లన్ని దీర్చు
నీవుంటే చాలు... నీవుంటే చాలు... నీవుంటే చాలు నాకు

1. యెహోవా ఎలోహిం – సృష్టికి కర్తవు – నీవాక్కు చె కలిగే ప్రభు
యెహోవా హియోన్ – మహోన్నతుడవు
నీవంటి వారెవరు – యెహోవా షాలోమ్ – శాంతి ప్రదాత
నా హృదిలో రమ్ము దేవా ॥నీవుంటెచాలు॥

2. యెహోవా ఎల్షదాయ్ – శక్తి సంపూర్ణుడా
నా బలము నీవే కదా! యెహోవా రోహీ – కాపరి నీవె
నను కాయుము కరుణామయ – యెహోవా నిస్సీ జయమిచ్చు దేవా
నా అభయం నీవే ప్రభూ.. ॥నీవుంటెచాలు॥

## 427. పదములు చాలని ప్రేమ

పదములు చాలని ప్రేమ ఇదీ స్వరములు చాలని వర్ణనిది
కరములు చాచి నిను కౌగిలించి పెంచిన కన్నవారి కంటె ఇది మిన్నయైన ప్రేమ
వారిని సహితము కన్న ప్రేమ
ప్రేమా ఇది యేసు ప్రేమ ప్రేమ ఇది కన్న ప్రేమ
ప్రేమా ఇది ప్రాణమిచ్చిన ప్రేమ – కలువరి ప్రేమ

1. నవమాసం మోసి ప్రయోజకులను చేసిన – కన్న బిడ్డలే నిన్ను వెలివేసిన
తన కరములు చాచి ముదిమివచ్చువరకు – నిన్ను ఎత్తుకుని ఆదరించు ప్రేమా
ఆవేదనంత తొలగించెడి ప్రేమ ॥ప్రేమ॥

2. మేలులెన్నో పొంది ఉన్నతస్థితికెదిగిన – స్నేహితులే హృదయమును గాయపరచగా
మేలులతో నింపి అద్భుతములు చేసి – క్షమియించుట నేర్పించిన ప్రేమా
శాంతితో నిను నడిపించెడి ప్రేమ ॥ప్రేమ॥

## 428. ఆ నీటి ఊటచూచితిని

పల్లవి: ఆ నీటి ఊటచూచితిని – నా పాపము కడుగు కొంటిని
రక్షించిన శక్తి చూచితిని – మధురముగా నే పాడితిని

1. పెండ్లి కుమారుని ప్రేమ స్వచ్ఛమైనది – మరువలేనిది మరపురానిది
ఆ ప్రేమ బలమైనది ఆ ప్రేమ శాశ్వతమైనది
ఆ ప్రేమ యే నాకు నిత్యజీవ మిచ్చినది

2. నా భారమంతయు తొలగి పోయేనే – చెప్పరాని సంతోషమును పొందుకొంటిని
నా దినము లన్నిటను నేను సాగి పోయెదను
అందమైన సియోనుకు నేను అపుడు చేరేదను

3. ఆశ్చర్యమైనది నా వరుని ప్రేమా – మరణించుచున్నా నన్ను బ్రతికించిన ప్రేమా
నా భయము లన్నిటిని తొలగించిన ప్రేమ
నేను నమ్మినప్పటి నుండి నడిపించిన ప్రేమ

## 429. ఆయత్తపడెదం, ఆయత్తపడెదం

పల్లవి: ఆయత్తపడెదం, ఆయత్తపడెదం యేసు రాజుని రాకడకై
ఆ... హల్లెలూయా హల్లెలూయా, హల్లెలూయా ఆనందమే ॥2॥

1. పరలోక వాక్యం – పరిపూర్ణ వాక్యం పరవశము చేసెను ॥2॥హల్లె॥
2. పరిశుద్ధమైన వధువునైనాము – దూత బ్రెన్‌హమ్ వాక్యముతో ॥2॥హల్లె॥
3. పెండ్లికుమారుడు పెండ్లి విందిచ్చును – నా మదిలో ఆనందమే ॥2॥హల్లె॥
4. మారని యేసు – మరల వచ్చును మరుగైన రాజ్యముతో ॥2॥హల్లె॥
5. మరణము లేక మనము వెళ్ళెదము – ఏడు ముద్రలు తెరిచెనే ॥2॥హల్లె॥
6. అమర్త్యత ధరించి మహిమలో కెళ్లెదం మారని వాక్యముతో ॥2॥హల్లె॥
7. యేసు ప్రభుతో మనము యేలెదము పరిశుద్ధ రాజ్యమును ॥2॥హల్లె॥
8. ఆమేన్... ఆమేన్ రమ్ము యేసు ప్రభు హల్లేలూయా పాడెదము ॥2॥హల్లె॥

## 430. యేసు నామం నా జన్మస్థలం

పల్లవి: యేసు నామం నా జన్మస్థలం ఎన్నాడు స్తుతియించెదను ॥2॥
యేసు నామం నా నివాసము ఎన్నాడు పాడెదను ॥2॥

1. నీవే జీవాహారం ఈ కాలపు మన్నావు నీవే
స్తోత్రములు స్తుతి స్తోత్రములు ॥2॥యేసు॥

2. నీవే జీవ వాక్యం నా సత్యము జీవము నీవే
స్తోత్రములు స్తుతి స్తోత్రములు ॥2॥యేసు॥

3. నీవేద్రాక్షవల్లి నీతీగెలుగా ఎన్నుకొంటివి
స్తోత్రములు స్తుతి స్తోత్రములు ॥2॥యేసు॥

4. అబ్రాహామ్ దేవుడు నీవే మా పితరులు దేవుడు నీవే
స్తోత్రములు స్తుతి స్తోత్రములు
5. బ్రన్హాము దేవుడు నీవే ఏడు ముద్రలు నాకిచ్చినావే
నిన్న - నేడు - నిరంతరముండును ॥2॥యేసు॥

## 431. పరములో చేర్చుటకై వచ్చెను

పల్లవి: పరములో చేర్చుటకై వచ్చెను నా పరము తండ్రి యేసు రాజువా ॥2॥
1. ఆకాశము భూమి సృజించి - నన్ను రక్షించి మహిమనిచ్చావు
కాలమంతా స్తుతి గీతం పాడెదా - నా జీవ జ్యోతి యేసుతో నడిచెదా ॥2॥
2. చీకటిలో వెలుగునిచ్చావు - నీ కృపలోనే దాచుకున్నావు
మధురమైన జీవితాన్ని కోసమే - ఘోర సిలువ మరణంజయించిన యేసువా ॥2॥
3. నీ వాక్యముతో కార్యము జరుగును - ఏడు ముద్రలను బయలు పరచెను - నా
నా తనువు నీ పోలికలో వుండును - నా జీవజ్యోతి యేసుతో నడుపును ॥2॥
4. కృప సత్య సంపూర్ణుడవే - దూత
బ్రెన్హమ్‌లో వున్న కృపయే
పరమతండ్రి నివాసంలో చేరెదా - ఆ
పరము నుండి అరుదెంచిన కృపయే ॥2॥ ॥పరములో॥

## 432. మేలులు నీమేలులు

పల్లవి : మేలులు నీమేలులు - మరచి పోలేనయ్యా
నా ప్రాణమున్నంత వరకు విడచిపోలేనయ్యా ॥2॥
1. కొండలలో ఉన్నను ఆ.... ఆ... మరిచపోలెదయ్యా
శ్రమలలో ఉన్నను ఆ... ఆ... విడచిపోలేదయ్యా
నీది గొఱ్ఱెపిల్ల మనస్సయ్య యేసయ్య - గొఱ్ఱెపిల్ల మనస్సయ్య ॥2॥ ॥మేలులు॥
2. అగ్నిలో ఉన్నను ఆ.... ఆ... కాలిపోలేదయా
జలములలో ఉన్నను ఆ.... ఆ..... మునిగిపోలేదయ్యా ॥2॥
నీది పావురము మనస్సయ్య యేసయ్య - పావురము మనస్సయ్య ॥మేలులు॥
3. చీకటిలో ఉన్నను ఆ.... ఆ........ మరచిపోలేదయ్యా
దు:ఖములో ఉన్నను ఆ.... ఆ....... స్నేహితుడైనావయ్యా
నీది ప్రేమించే మనస్సయ్య యేసయ్య - ప్రేమించే మనస్సయ్య ॥2॥ ॥మేలులు॥

## 433. మృతి గెల్చిలేచిన దేవా

పల్లవి: మృతి గెల్చిలేచిన దేవా - నా మది నిండ నీవే ప్రభువా ॥2॥
మరువను నీ ప్రేమ - చెరగదు నా హృదిలో
మరిపించు నీ త్యాగ ధ్యేయం
1. కల్వరిని జయించినావు - కరుణను చూపించినావు
కనికరాత్మ నిచ్చినావు - కాలాన్ని జయించుటకు

కృపతో నింపి నడపించినావు - కష్టాలకడలిని దాటుకు ॥2॥
కలనైన ఊహించలేను - కరుణాలవాన ఓ నాప్రభువా ॥మృతి గెల్చి॥

2. నీ ప్రేమ అరుణోదయం - నీకరుణా సంధ్యారాగం ॥2॥
నీ బావి పున్నమి వెన్నెల గానం - నీ ప్రేమ అమర సాగరమా ॥2॥
ఎంతటి కృప నాపై దేవా - ఓ నా యేసు ప్రభువా ॥2॥ ॥మృతి గెల్చి॥

## 434. దేవుని యందు మేము

పల్లవి: దేవుని యందు మేము ఆనందించెదము, మా యేసునందు సంతోషించెదము ॥2॥
ఘనపరిచెదము మా ప్రభువునకు మేము ॥2॥దేవుని॥

1. అంజూరపు చెట్లు పూయకున్నను ద్రాక్ష చెట్లన్నియు - ఫలియింపకా పోయిన ॥2॥
పొలములోని పైరు, పంటకు రాకున్నాను ॥2॥
ఏది ఏమైనను - ఇల, ఏది ఏమైనను ॥2॥దేవుని॥

2. ఐశ్వర్యావంతులం - మేము కాకున్నను
ఆస్తిసంపదలూ - మాకు లేకున్నను ॥2॥
మాకు యేసే సంపదా, మాకు యేసే సర్వము ॥2॥
ఏది ఏమైనను - యేసు మా స్వాస్థ్యము ॥2॥దేవుని॥

3. చదువు జ్ఞానము - మాకు లేకున్నను
తెలివియు కలిమియు - మాకు లేకున్నను ॥2॥
పదవి అధికారము - మాకు లేకున్నను ॥2॥
ఏది ఏమైనను మా యేసుకే మహిమ ॥2॥దేవుని॥

CHORUS

పల్లవి: నా జీవం నా సర్వం నీవే దేవా
నా కొరకై బలియైన గొర్రెపిల్లా
నా కొరకైరానున్న ఓ మెస్సయ్యా ॥నా జీవం॥

చ: తప్పిపోయన నన్ను వెదకి రక్షించిన
మంచికాపరి నాకై ప్రాణమిచ్చితివి
ఏమివ్వగలను నీయనలేని ప్రేమకై
విరిగినలిగిన హృదయమే నేనర్పింతును ॥2॥ ॥నా జీవం॥

## 435. షాలోము రాజువు నీవే

ప॥ షాలోము రాజువు నీవే నా సమస్త ఊవులు నీవే యేసయ్యా నీవే... (4)

1. నీవు చేసిన నిబంధనా నీవు ఎన్నడు మరువనంటివే
కన్నతల్లి నను మరచిన నను మరువని నాకన్న తండ్రి

2. నీలో నీకున్న నిరీక్షణా నన్ను ఎపుడైనా సిగ్గుపరచెనా
లోకమే నన్ను వెలివేసినా నన్ను విడువని నా కన్న తండ్రి

3. తోడేళ్ళ మధ్యన నేనున్నా తోడెవరు లేరని చెదరిపోదునా
చెరగని నీకరుణ కష్టాలలో నన్ను కాచిన నా కన్నతండ్రి

## 436. యేసయ్య వస్తాడు

ప॥ యేసయ్య వస్తాడు - జీవగ్రంథం తెస్తాడు -
పేరుపేరున నీకు - నాకు తీర్పు చెప్పుతాడు - తన తీర్పు చెప్పుతాడు ॥ఏసయ్యా॥

1. పాపం చేస్తూ నీవు పర్వాలేదనుకున్నావు
పాపికి నిలయం నరకం అంటే నవ్వుకున్నావు
యేసే ఎదురైతే నీ పాపం చూపిస్తే ఏమైపోతావు - నీవెక్కడ ఉంటావు? ॥ఏసయ్యా॥

2. చేసిన పాపం ఒప్పుకోమంటే తప్పుకు తిరిగావు
దేవుని వాక్యం చెప్పేవారిని తిట్టుకున్నావు
యేసే ఎదురైతే నీ బ్రతుకే చూపిస్తే - ఏమైపోతావు నీవెక్కడ ఉంటావు ॥ఏసయ్యా॥

3. పాపినని ప్రభుపాదములపై వాలుము సోదరా
పాత బ్రతుకు మార్చుమని ప్రభు వేడుము సోదరా
యేసే ఎదురైతే మారు మనస్సె నీకుంటె ఎత్తబడతావు
ఏసయ్యతో వుంటావు ॥ఏసయ్యా॥

## 437. నా అడుగుల స్థిరపరచి

ప॥ నా అడుగుల స్థిరపరచి నా యిడుములను తీర్చి -
కడుప్రేమను కనుపరచినా - నా యేసునినే మరతునా... (2)
నే పాడనా కొని యాడనా నా యేసుకై జీవించనా (2) ॥నే పాడనా॥

1. పాపముతోను పుట్టిన నన్ను - పాపములోనే పెరిగివనన్ను
ప్రేమతో పిలిచి పాపము తుడిచీ.... (2) పరమును చూపిన నాయేసుని॥నే పాడనా॥

2. గొఱ్ఱెను పోలినే తప్పితి దారి - కూలి పోతిని నాకాలుజారి
నా స్థితి చూచి నా దరిచేరి - నన్నాదరించిన నాయేసుని

3. ఎందుకు యేసయ్యా ఈ ప్రేమనాపై ఏమివ్వగలనయ్యా నీ త్యాగముకై
ఊహించలేను - వర్ణించలేను ఊహకందని నీ ప్రేమను

## 438. స్తుతికి పాత్రుడు యేసయ్య

పల్లవి: స్తుతికి పాత్రుడు యేసయ్య నా స్వాస్థ్యభాగము నీవయా ॥2॥
పూర్ణ:హృదయముతో పాడికొనియాడెద ॥2॥
నీవేనా రక్షణ నీవేనా స్వస్థత నీవేనా విడుదల (2) ॥స్తుతి॥

1. పాపఊబిలో నుండి పైకిలేపితివి మరణఛాయలు తొలగించి కరుణ చూపితివి ॥2॥
నీవైపే చూస్తూ నీతోనే నడుస్తూ నీదరికే చేరెద యేసు (2) ॥నీవే॥

2. జీవాహారము నీవే జీవజలములు నీవే నీదు నామమే శక్తి లేదుయిలలో సాటి ॥2॥
ప్రతిమోకాలొంగును ప్రతినాలుక ఒప్పును యేసురాజ నీయెదుట (2) ॥నీవే॥

## 439. జుంటి తేనెకన్న తియ్యనిది

పల్లవి: జుంటి తేనెకన్న తియ్యనిది వెండి పసిడికన్న మిన్నాది
పొంగిపొర్లుచున్న ప్రేమనీది యేసునీ నామము

సూర్యకాంతి కన్నా ప్రకాశమైనది పండువెన్నలకన్న నిర్మలమైనది
మంచు కొండలకన్న చల్లనిది యేసు నీ నామము
యేసు అసాధ్యుడవు నీవు మరణమే జయించినవీరుడవు
సర్వాన్ని శాసించే యోధుడవు నీకు సాటిలేరెవరు
రక్షకా నీవేగా మాబలము దేవా మాదాగుస్థలము నీవే
నీవే నిజమైనదేవుడవు ప్రణమిల్లి మ్రొక్కెదము ॥జుంటి॥

1. ఆకాశముకన్న విశాలమైనది విశ్వమంతటిలో వ్యాపించియున్నది
ఊహలకందనిది - ఉన్నతమైనది యేసు నీ నామము

2. లోకమంతటికి రక్షణమార్గము జనులందరిని బ్రతికించు జీవము
సర్వకాలములలో నివసించు సత్యము యేసు నీ నామము ॥యేసు॥

## 440. జ్ఞానవంతురాలు

పల్లవి: జ్ఞానవంతురాలు తన ఇల్లు కట్టును - మూఢురాలు ఇల్లు ఉడబెరుకును (2)
అని పలికెను జ్ఞానియైన సోలోమోనురాజు (2)
నీవేమైయుంటివో తెలుసుకో ఈ రోజు (2)

1. లోకమును ప్రేమించి నయోమిని విడిచి - వెనుదిరిగి వెళ్ళెను ఓర్పా
నీజనమే నా జనము నీ దేవుడే నా దేవుడని - కడవరకు వెంబడించె రూతు (2)
విశ్వాస గృహమును వినయముతో కట్టెను (2)
జ్ఞానవంతురాలై నిలిచెను తరతరములకు (2)

2. ధనమును ఆశించి అబద్ధమును పలికి - దైవోగ్రత పొందెను సప్పీరా
పరిచర్యను చేసి ప్రభు వాక్యము చాటి - ప్రభు ప్రేమను పొందెను ప్రిస్కిల్లా
విశ్వాస గృహమును ఓర్పుతో కట్టెను (2)
జ్ఞానము గల స్త్రీయై అందరికీ ఆదర్శమై (2)

3. జ్ఞానము కలిగి నీ నోటిని తెరచి - కృపగల ఉపదేశమే బోధించు
వినయ విధేయత భక్తి స్త్రీకి అలంకారము - సత్క్రియలను కలిగి జీవించు (2)
విశ్వాస గృహమును సహనముతో కట్టుము
ధన్యురాలివై నడవాలి ప్రభుయేసుకై

## 441. క్షణమైనా గడువదు తండ్రి

పల్లవి: క్షణమైనా గడువదు తండ్రి, నీకృప లేకుండా (2)
ఏ ప్రాణం నిలువదు ప్రభువా నీదయ లేకుండా (2)

అ.ప. నీవే నా ప్రాణం నీవే నా ధ్యానం నీవే నా సర్వం యేసూ (2)

1. ఇంతకాలము లోకంలో బ్రతికా జీవితం అంతా వ్యర్థం చేసా
తెలుసుకున్నాను నీవులేని జీవితం వ్యర్థమని
అనుభవించాను నీ సన్నిధిలో ఆనందమని (2) ॥నీవే॥

2. పనిలో ఉన్నా ఎందరిలో ఉన్న ఎక్కడ ఉన్నా
నేనేమైయున్నా నీవు నా చెంత ఉంటేనే నాకు చాలయ్యా
నీ రెక్కలే నాకు ఆశ్రయం నా యేసయ్యా (2) ॥నీవే॥

3. జ్ఞానమున్నా, పదవులెన్నున్నా ధనము ఉన్నా సర్వం నాకున్నా
నీవు నాతో లేకుంటే అంతా శూన్యమేగా
పరలోక స్వాస్థ్యము ఎల్లప్పుడు శ్రేష్టమేగా (2) ॥నీవే॥

## 442. దొరుకును సమస్తము

పల్లవి: దొరుకును సమస్తము యేసు పాదాల చెంత
వెదకిన దొరుకును యేసు పాదాల చెంత (2)
యేసయ్యా (2) నీకసాధ్యమైనది లేనేలేదయ్యా
యేసయ్యా (2) నీకు సమస్తము సాధ్యమేనయ్యా

1. మగ్ధలేని మరియ యేసు పాదాలను చేరి
కన్నీళ్ళతో కడిగి తలవెంట్రుకలతో తుడిచి (2)
పాదాలను ముద్దుపెట్టుకొని పూసెను విలువైన అత్తరు (2)
చేసెను శ్రేష్టారాధన దొరికెను పాపక్షమాపణ (2)

2. యాయీరు అను అధికారి యేసు పాదాలను చేరి
బ్రతిమాలు కొనెను తన పన్నేండేళ్ళ కుమార్తెకై (2)
చిన్నదాన లెమ్మని చెప్పి బ్రతికించెను యేసుదేవుడు (2)
కలిగెను మహదానందము దొరికెను రక్షణ భాగ్యము (2)

3. పత్మాసు ద్వీపమున యోహాను యేసుని చూచి
పాదాలపై పడెను పరవశుడైయుండెను (2)
పరలోక దర్శనం చూచెను తనే స్వయముగా (2)
దొరికెను ప్రభుముఖ దర్శనం దొరికెను ఇల మహాభాగ్యము (2)

## 443. నీ కసాధ్యమైనది లేనే లేదు

పల్లవి: నీ కసాధ్యమైనది లేనే లేదు - సమస్తమూ సాధ్యం నీకు ॥2॥
ప్రభువా ప్రభువా సమస్తమూ సాధ్యం ॥2॥

1. పాపము నుండి విడిపించుట సాధ్యం - శాపము నుండి విముక్తినిచ్చుట సాధ్యం
నీలా ప్రేమించే దేవుడు లేనే లేడు యేసయ్యా
నీలా ప్రేమించే దేవుడు జగమున లేనే లేడయ్యా

అ.ప. బలవంతుడా మహోన్నతుడా - స్తోత్రార్హుడా నా యేసయ్యా ॥2॥

2. వ్యాధుల నుండి స్వస్థపరచుట సాధ్యం - బలహీనులకు బలమునిచ్చుట సాధ్యం
నీకు సాటియైన దేవుడు లేనే లేడు యేసయ్యా
నీకు సాటియైన దేవుడు జగమున లేనే లేడయ్యా

3. దుష్ట శక్తులను కాల్చివేయుట సాధ్యం
నీతి రాజ్యము స్థాపించుట సాధ్యం ॥2॥

నీలా గొప్ప కార్యముల చేసే దేవుడు లేనేలేదయ్య
నీలా గొప్ప కార్యములు చేసే దేవుడు జగమున లేదయ్యా

4. సర్వసత్యంలో నడిపించుటా సాధ్యం
పరిశుద్ధాత్మను అనుగ్రహించుట సాధ్యం ॥2॥
నీలా పరిశుద్ధ దేవుడు లేనే లేడు యేసయ్యా
నీలా పరిశుద్ధ దేవుడు జగమున లేనేలేదయ్యా ॥2॥

## 444. ఒక మేఘం నన్ను

పల్లవి ఒక మేఘం నన్ను ఆవరించింది ఆ మేఘంలో ఒక స్వరం వినబడుతూ ఉంది
దిగులు పడకు భయపడకు నిన్ను కనియున్నాను
దిగులు చెందకు వేసారకు నిన్ను విమోచించాను
మేఘం మేఘం మేఘం నాలో నింపిన స్తోత్రం
స్తోత్రం స్తోత్రం స్తోత్రం దేవా నీకే స్తుతి స్తోత్రం

1. మోషేతో ముచ్చటించినది ఆ మేఘం – మోషేలో నివసించినది ఆ మేఘం
తన ప్రజల పక్షమున నిలిచినది ఆ మేఘం
తన ప్రజల దాహమును తీర్చినది ఆ మేఘం

2. పౌలును పరుగెత్తించినది ఆ మేఘం – క్రీస్తుకు ఖైదిగా చేసినది ఆ మేఘం
తన ప్రజల పక్షమున నిలిచినది ఆ మేఘం
తన ప్రజల పాపమును తీసినది ఆ మేఘం

3. బ్రన్‌హామ్‌తో మాటలాడినది ఆ మేఘం – బ్రన్‌హామ్‌లో నివసించినది ఆ మేఘం
ఏడవ దూతగా పంపినది ఆ మేఘం
తన చివరి వధువును సిద్ధపరచినది ఆమేఘం

## 445. స్తుతులకు పాత్రుడా

ప॥ స్తుతులకు పాత్రుడా – సజీవుడవైనా దేవా
స్తుతించి కీర్తించి ఘనపరచెదను – ఆరాధించి – ఆనందింతును

1. పాపపు ఊబి నుండి లేవనెత్తితివి యేసయ్యా
శాపపు భారము తొలగించితివి – ఆరాధించి – ఆనందింతును

2. నూతన సృష్టిగను నను చేసితివి స్తోత్రము
నూతన ఆకాశ భువియందు ఉండును – ఆరాధించి – ఆనందింతును

3. ఏమని కీర్తింతును – నీవు చేసిన మేలులకై
జీవితము నర్పించి నీ సేవ చేసి – ఆరాధించి – ఆనందింతును

## 446. నీ సన్నిధియే నాకు

ప॥ నీ సన్నిధియే నాకు తోడు రాగా – నా చేయి పట్టి నన్ను నడిపించుము
నీ సన్నిధియే నాకు తోడు వచ్చినా – మదికి నెమ్మదీ విశ్రాంతి కలుగును

1. ఐశ్వర్యము ఘనత జీవము నీవే
ఆత్మల రక్షణకార్యము అదియూ నీవే ॥2॥
నా ఆశ్రయ దుర్గమా నా రక్షణ శృంగమా
నీ ఆత్మ క్రియలు నాలో జరిగించుమా ॥2॥
ఆరాధింతునూ...ఆనందింతునూ..
మహిమ చూపుము... ప్రభు కనికరింపుము ॥2॥
ఆరాధనా... ఆనందమే

2. నా ప్రార్థనలన్నియు సఫలపరచు యేసువా
నీ దక్షిణ హస్తముతో పదిల పరచుము ॥2॥
నా పెదవుల ప్రార్థన నా అనుదిన ధ్యానము
నీ దివ్య మహిమలో అంగీకరించుమూ ॥ఆరాధింతు॥

3. పాపిని పరిశుద్ధునిగా మార్చువాడవు
శత్రువును స్నేహితునిగా చేయు ఘనుడవు ॥2॥
కీడును మేలుగా మార్చే మహోన్నతుడవు నీవే ॥2॥
స్వాస్థ్యమైన వధువుగా నన్ను మార్చుము (నీ) ॥ఆరాధింతు॥

## 447. నా స్నేహితుడా నిన్ను

ప॥ నా స్నేహితుడా నిన్ను విడచి నేనుండలేను
నా యేసయ్య నిన్ను మరచి నే బ్రతకలేను ॥2॥
ఒక్క క్షణము కూడా నేబ్రతుక గలనా - బ్రతుక లేను స్నేహితుడా ॥2॥

1. తల్లిలేకపోయినా తండ్రిలేకపోయినా
ఎవరులేకపోయినా నేబ్రతుకగలను ॥2॥ ॥నీవులేక పోతే ॥

2. ఆస్తి లేక పోయినా వస్తులెన్ని ఉన్ననూ
ఏమిలేక పోయినా నేబ్రతుకగలను ॥2॥ ॥నీవు లేక పోతే॥

3. నా శ్వాస నేను కోల్పోయిన సమయాన
నీ శ్వాస నిచ్చి నను బ్రతికించావు ॥2॥
మరణమైన వేళా మరలా బ్రతికించి ॥2॥
నీ శ్వాస నిచ్చావు ॥2॥

## 448. బైబిల్ తప్ప వేరే గ్రంథం లేదు

ప॥ బైబిల్ తప్ప వేరే గ్రంథం లేదు - ప్రేమ తప్ప వేరే చట్టం లేదు
నాకు క్రీస్తు తప్ప వేరే విశ్వాసం లేదు ॥2॥
సమస్తమూ ఆయనే నాకు సమస్తమూ ఆయనే ॥2॥ ॥సమస్తము॥ ॥బైబిల్॥

1. నేనాయనను ప్రేమించుచున్నాను - కేవలం నమ్ముచున్నాను
నూతన సృష్టిగ నన్నాయన చేసెను
గొర్రెపిల్ల భార్యగా నను దీవించెను ॥2॥ ॥సమస్తము॥ ॥బైబిల్॥

2. నా రక్షణవై వెల చెల్లించెను – కల్వరిలో నాకై బలియాయెను ॥2॥
తన సింహాసనమే నాకు ఇచ్చెను
తన మహిమలో నేనుండుటకై కృప చూపెను ॥2॥ ॥సమస్తము॥ ॥బైబిల్॥

## 449. వాడిపోయే పువ్వులాంటిది

ప॥ వాడిపోయే పువ్వులాంటిది నీ బలం సాగిపోయే నావలాంటిది జీవితం
అల్పకాలమే ఈ సుఖం అంతరించును త్వరితము
తెలుసుకో ఈ నిజం ప్రభు యేసే శాశ్వతం

1. అనుదినము చేయుదువు కష్టార్జితము – కోట్ల కొలదిగా కూర్చుకుందువు నీధనం॥2॥
ఏ క్షణమే ఏ ఘడియో నీగుండె చప్పుడు – ఆగిపోవును ఒకదినం ॥2॥

2. గలగలమని నవ్వుచుందువు ఒక దినం – గొల్లుమని ఏడ్చుచుందువు మరుదినం॥2॥
ఏమిటో ఈ చిత్రము ఏ మనిషికైనా – తప్పదు మరణము

## 450. ఆవలి గట్టుకు నేను

ప॥ ఆవలి గట్టుకు నేను చేరే సమయం – పునాదుల గల ఆపట్టణము చేరే తరుణం ॥2॥
పరలోక ప్రియునితో కలిసి... ఆ...
(నేను) హత్తుకొనే సమయం – ప్రియుని కొనియాడే తరుణం

1. నాప్రియులను నేను కలుసుకొందును – సమాధాన సంతోషాలతో సంధింతును
పరిశుద్ధుల సహవాసముతో సందడి జరుగుచుండగా ॥2॥

2. నా స్వాస్థ్యము నేను పొందుకొందునూ – నిర్ణయించిన ఆనందంలో పాల్గొందును॥2॥
వీణా వాయిద్యాలతో నూతన కీర్తనా పాడుచూ ॥2॥
సర్వాధికారి ప్రభువును చూస్తూ ఆనందింతును
సర్వాధికారి యేసును చూస్తూ ఆరాధింతును
సర్వాధికారి క్రీస్తును చూస్తూ సంతోషింతును

## 451. బంధము నీవే

ప॥ బంధము నీవే స్నేహము నీవే – అతిదిని నీవేనయ్యా ఆ... ఆ...
ఆప్తుడ నీవేనయ్యా యేసయ్యా ॥2॥

1. ప్రేమించువాడా కృపచూపువాడా – నాలోనే ఉండి నను నడుపువాడా ॥2॥
కాలాలు మారినా మారనివాడా – విడువవు నన్నెప్పుడూ...
మరువని తండ్రివయ్యా... యేసయ్యా ॥2॥

2. మూగబోయిన నా గొంతులోన – గానము నీవై నను చేరినావా ॥2॥
హృదయ వీణవై మధురగానమై – నాలోనె ఉన్నావయ్యా...
నా ఊపిరి నీవేనయ్యా... యేసయ్యా ॥2॥

3. ఈ లోకములో యాత్రికుడను – ఎవ్వరులేని ఒంటరినయ్యా ॥2॥
నీవే నాకు సర్వము దేవా – చాలును చాలునయ్యా ఆ... ఆ...
నీ సన్నిధి చాలునయ్యా ॥2॥

4. మోడు బారిన నా బ్రతుకులోన - నూతన చిగురును పుట్టించినావా ॥2॥
నీ ప్రేమ నాలో ఉదయించగానే - ఫలియించె నా జీవితం ఆ... ఆ...
ఆనందమానందమే - యేసయ్యా ॥2॥

## 452. నను నీవే కాచినావు

ప॥ నను నీవే కాచినావు నను నీవే నడిపినావు ॥2॥
నా మంచి స్నేహితుడా నా ప్రాణ స్నేహితుడా ॥2॥
నీకే ఆరాధనా నీకే ఆలాపన

1. నాకు కలిగిన శ్రమలో నాకు శరణమైతివి
గాలి వాన తగులకుండా ఆశ్రయమైతివి ॥2॥
నీ రెక్కలలో నను చేర్చుకొని
వెట్ట తగలకుండా నీడగా వుండి
నను కాచి కాపాడిన నా ప్రాణస్నేహితుడా... ॥2॥
నీకే ఆరాధనా నీకే ఆలాపనా
ఆరాధన ఆరాధన ॥2॥
ఆలాపనా ఆలాపనా ॥2॥
నీకేనయ్యాస్తుతి ఆరాధనా నీకేనయా స్తుతి ఆలాపనా
ఆరాధనా స్తుతి ఆరాధనా ఆలాపనా స్తుతి ఆలాపనా

2. బలిష్టమైన నీ చేతిక్రింద నన్ను ఉంచితివి
దీనమనస్సు కలిగిన వానిగ నన్ను చేసితివి
నీ త్రోవలలో నను నడుపుకొని రాయితగులకుండా కృపనే చూపి
నన్ను కాచి నడిపించిన నా మంచి స్నేహితుడా ॥నీకే॥

## 453. ప్రేమించెద యేసురాజా

ప॥ ప్రేమించెద యేసురాజా నిన్నే ప్రేమించెద
ప్రేమించెదా ప్రేమించెదా ప్రేమించెదా ఆ...
ప్రేమించెదా ప్రేమించెదా - ప్రాణమున్నంత వరకూ... నే మట్టిలో చేరేవరకు

1. ఆరాధించెద యేసురాజా నిన్నే ఆరాధించెద
ఆరాధించెదా ఆరాధించెదా ఆరాధించెదా ఆ... - ఆరాధించెదా ఆరాధించెదా

2. ప్రార్థించెద యేసురాజా నిన్నే ప్రార్థించెద
ప్రార్థించెదా ప్రార్థించెదా ప్రార్థించెదా ఆ.. - ప్రార్థించెదా ప్రార్థించెదా

3. సేవించెద యేసురాజా నిన్నే సేవించెదా
సేవించెద సేవించెదా సేవించెదా ఆ... - సేవించెదా సేవించెదా

4. జీవించెద యేసురాజా నీకై జీవించెద
జీవించెదా జీవించెదా జీవించెదా ఆ... - జీవించెదా జీవించెద

## 454. ఇపుడు ఎపుడు ఆనందమే

ప॥ ఇపుడు ఎపుడు ఆనందమే – మన యేసుని సన్నిధిలో
ఇపుడు ఎపుడు సంతోషమే – మన ప్రభువుని రాజ్యములో
చింతలు లేవు కలతలు లేవు – పరిశుద్ధ సీయేనులో

1. శోధన లేని వేదన లేని నీ దివ్య నగరములో
నను చేర్చుటకు నీ వాక్యముతో నిర్మించుచున్నావు
ఆహా ఏమి సంకల్పము నా ఊహలకందనిది

2. ఆకలిలేని దప్పికలేని నీ మహిమ ఏదేనులో
నీ సముఖములో నీ గ్స్తోతనమును పాడి కొనియాడెదన్
ఆహా ఏమి సంకల్పము నా ఊహలకందనిది

3. సూర్యుడు లేని చంద్రుడు లేని నీ తేజ నగరములో
నీ ముఖ కాంతిలో వర్ధిల్లుచూ నీతో జీవించెదన్
ఆహా ఏమి సంకల్పము నా ఊహలకందనిది

## 455. యేసయ్యా నీ ప్రేమ మధురం

ప॥ యేసయ్య నీ ప్రేమ మధురం – నీవెనా ఆశ్రయ దుర్గము ॥2॥
ఈ లోక భోగాలు క్షణికమే – నిను నమ్మిన దొరకు నిత్య జీవము ॥2॥

1. నశియించు నన్ను రక్షించావు – నీ రక్తముతో నను కడిగావు
నీ రూపములో నన్ను మార్చి – నీ వధువుగ నను చేసినావు ॥2॥

2. ప్రవక్తను నా కొరకు పంపించావు – సమస్తమర్మములు తెలిపావు
ఏడుముద్రలా గ్రంధము తెరచి – నా పేరు చూపించినావు ॥2॥

## 456. నా కాపరి నా యేసయ్యా

ప॥ నా కాపరి నా యేసయ్యా కలుగదు ఏలేమి నాకిలలో ॥2॥
నీవుండగా నా అండగా నీ సాక్షిగా నే జీవించగా ॥2॥
కలుగదు ఏలేమి నాకిలలో ॥2॥

1. కష్టాలె చుట్టెయ్యగా – వ్యాధిబాధలు ముంచెయ్యగా ॥2॥
మొఱ్ఱపెట్టగా నాదరి చేరగా కృప చూపి నను లేపెగా... ॥2॥

2. లోకమె నను వీడినా – నావారె వెలివేసినా ॥2॥
ప్రకటింతును నీ వాక్యము నా జీవిత కాలమంతా ॥2॥

3. బంగారు వీధులలో – నేనడచెద నీ తోడుగా ॥2॥
ప్రతిఫలమే నేపొందెదను నీ నిత్య రాజ్యములో... ॥2॥

## 457. నాకు చాలినదీ ... నీప్రేమా

ప॥ నాకు చాలినదీ ... నీప్రేమా నన్ను విడువనిదీ ... నీ కృపా ॥2॥
ఎత్తుకొని ముద్దాడీ... భుజముపై నను మోసే.. ॥2॥
ఎత్తుకొనీ... హత్తుకొనీ... నీ ఒడిలో చేర్చిన నీప్రేమ ॥2॥

1. దూరమైన నన్ను చేరదీసె నీ ప్రేమా
చెరగని నీ ప్రేమతో సేద తీర్చినా ॥2॥
కంటనీరు పెట్టగా కరిగిపోయే నీ హృదయం
కడలిలోన కడవరకు ఆదరించె నీ ప్రేమ ॥2॥

2. పడియున్న నన్ను చూసి - పరితపించె నీ ప్రేమా
పరమువీడి భువికరుదెంచి - ప్రాణమిచ్చినా ॥2॥
ఎంతప్రేమ యేసయ్యా - ఎంత జాలి నా పైనా
నీ ప్రేమ ఇంత అంతని - వివరించలేనయ్యా

## 458. నీతో ఒంటరిగా ఓ యేసయ్యా

ప॥ నీతో ఒంటరిగా ఓ యేసయ్యా ఉండాలని నా ఆశయ్యా ॥2॥
నీ వున్నచోటున లేదే వేదన నీ కుడి చేతిలో దీవెన ॥2॥ ॥నీతో॥

1. లాభమనిపించని చీకటి స్థలమున - నీ కౌగిలిలో పరవశిస్తూ ॥2॥
నీ ప్రేరణలో సాక్ష్యమిస్తూ - ఉండాలని నా ఆశయ్యా ॥నీతో॥

2. నీవు కనిపించని ఎడారి దారిన - నీ మాటలను ఆలకిస్తూ ॥2॥
నీ చేయిపట్టి నడుస్తూ - ఉండాలని నా ఆశయ్యా ॥నీతో॥

## 459. నీకే నా ఆరాధన

ప॥ నీకే నా ఆరాధన - నీకే నా ఆరాధన ॥2॥
యుగయుగములకు - తరతరములకు మహిమ ప్రభావం ॥2॥
నీకే యేసయ్యా -నీకే యేసయ్యా ॥నీకే॥

1. నిన్న నేడు రేపు కూడ మారని వాడవు ॥2॥
ఎప్పటికిని ఏకరీతిగా ఉండువాడవు ॥2॥ ॥నీకే॥

2. ఆత్మతోను సత్యముతోను ఆరాధింతును ॥2॥
ఎప్పటికిని నిన్ను మాత్రమే నే సేవింతును ॥2॥ ॥నీకే॥

## 460. స్తుతికీ పాత్రుడా

ప॥ స్తుతికీ పాత్రుడా సత్య శీలుడా
నిరతము నీలో సాగే - కృపను ఇమ్మయ్యా
నిరతము నిన్ను సేవించే - శక్తిని ఇమ్మయ్యా ॥2॥

1. ప్రేమ ధ్వజమును సిలువలో నిలిపి అనంతప్రేమను చూపితివి
పాపము నుండి విడిపించి రక్షణ వస్త్రము నొసగితివి ॥2॥
నీ ప్రేమ మధురం - నీ ప్రేమ అమరం వర్ణించలేనిది - వివరించలేనిది ॥2॥

2. యోగ్యతలేని మాకై నీ పౌరసత్వాన్ని ఇచ్చితివి
పరిశుద్ధాత్మను మాకొసగి బలవంతులుగా చేసితివి
ఏలాగు మరువను - ఏలాగు విడువను నీ స్నేహము - నీ బంధము

## 461. దేవా నామొర ఆలకించుమా

పల్లవి: దేవా నామొర ఆలకించుమా, నా ప్రార్థనకు చెవియొగ్గుమా ॥2॥
నా ప్రాణము తల్లడిల్లగా - బూదిగంతములనుండి మొరపెట్టుచున్నాను ॥2॥
నే నెక్కలేనంతా ఎత్తైనా కొండపైకి - ఎక్కించుము
నన్ను నడిపించుము ॥2॥ ॥దేవా నా మొర॥

1. నీవు నాకు ఆశ్రయముగ నుంటివి
శత్రువుల యెదుట బలమైన కోటగా ఉంటివి ॥2॥
యుగయుగములు నేను నీ గుడారముల యుందును ॥2॥
నీ రెక్కల చాటున దాగి యుందును ॥దేవా నామొర॥

2. నా రక్షణ మహిమవు ఆధారము నీవే - నా ఆశ్రయ
దుర్గము నా నిరీక్షణా మార్గము నీవే ॥2॥
నీప్రేమ బాటలో నడిపించుమయా - నీ పోలికగా
నన్ను మలచుమయా ॥2॥ ॥దేవనామొర॥

## 462. నా ప్రాణమా యెహోవాను

పల్లవి: నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము
ఆదేవుని మందిరమందు సంతోషించుము
నా అంతరంగమా సమస్తమా ఆయన నామము కొనియాడుము
హల్లెలూయా... హల్లెలూయా... హల్లెలూయా.. ॥3॥

1. నీ దోషములన్నీ క్షమియించును - నీ మార్గములను స్థిరపరచును ॥2॥
ఆరోగ్యం మహానందం నీదగును - హల్లెలూయా........ ॥3॥ ॥నా ప్రాణమా॥

2. పక్షిరాజు యవ్వనము వలె - నీయవ్వనము క్రొత్తదగున్ ॥2॥
నీ హృదయం మేలులతో నింపును హల్లెలూయా...... ॥3॥ ॥నా ప్రాణమా॥

3. దేవుని యందు భయమున్నచో - ఆయన కృపలను కుమ్మరించును ॥2॥
నీ హృదయం సంపూర్ణముగా సమర్పించు హల్లెలూయా........॥3॥ ॥నా ప్రాణమా॥

4. నరుని ఆయువు గడ్డివలె - పూయును వాడును రాలిపోవును ॥2॥
నీయందం ఎలా ఉందో యోచించు హల్లెలూయా.......... ॥3॥ ॥నా ప్రాణమా॥

## 463. ప్రాణేశ్వర ప్రభు యేసువా

పల్లవి: ప్రాణేశ్వర ప్రభు యేసువా - జీవితమే నీ ఆరాధన ॥ప్రాణేశ్వర॥

1. పట్టు తేనెల దారలతోను - శ్రేష్ట ఫలముల తరుణముతో
జటా మాంశి అత్తరుతో - ఘటీయింతు అంజలి మనయేసుకు ॥ప్రాణేశ్వర॥

2. మంద కాపరి అడుగు జాడలు - అనుసరించి కనుగొందును
పద్మములున్నా వనములో - పరిశుద్ధుడా నీ మోమును ॥ప్రాణేశ్వర॥

3. క్షీరద్రాక్ష పానము కన్నా - క్రీస్తు ప్రేమ మాధుర్యము
మాకు అన్న పానము నాదుడేసు నాధ్యానము ॥ప్రాణేశ్వర॥

## 464. నీలాంటి దైవం ఇహలోకములో

పల్లవి: నీలాంటి దైవం ఇహలోకములో ఎవరైనా ఉన్నారా ఎవరు లేరు ప్రభూ
నాకెవరూ లేరు ప్రభు ప్రభూవా దేవా దేవా నాదేవా ॥నీలాంటి॥

1. తల్లి నన్ను మరచినను తండ్రి నన్ను విడచినను ॥2॥
తల్లివలె ఓదార్చావు - నా తండ్రివలె ఆదరించావు ॥2॥
నాతల్లి తండ్రి నీవయ్యావు ॥2॥ ॥నీలాంటి॥

2. బలహీనమైన వేళలలో భయమే కలిగిన సమయాలలో ॥2॥
లేవనెత్తి బలపరచావు నీరెక్కలచాపి కాపాడావు ॥2॥
నీ బిడ్డగా చేర్చుకున్నావు ॥2॥ ॥నీలాంటి॥

## 465. పరలోక తండ్రి ప్రేమా

పల్లవి: పరలోక తండ్రి ప్రేమా కరుణించు యేసు ప్రేమా
మరువలేని ప్రేమా మార్పులేని ప్రేమా ॥పర॥

1. అఘోర కల్వరి శిఖరాలపై - స్రవియించె రుదిరధారాలు
నాయేసు సిలువ ప్రేమా - మరువలేను దేవా నీ దివ్య కల్వరి ప్రేమా ॥పర॥

2. ఏమియ్యగలనయ్య నీప్రేమకు - విలువైన నీ రక్త దారలకు
నా దేహమే నీ ఆలయం - రావయ్యా నీవసించవయ్య ॥పర॥

3. నీ సేవా భారము నాకీయుమా - నీ ఆత్మతో నను నడిపించుమా
వాక్యను సారముగా జీవించగా - నీ శక్తి నాకిమ్ము నాయేసు వా ॥పర॥

## 466. కన్నీటితో నిను అభిషేకింతును

పల్లవి: కన్నీటితో నిను అభిషేకింతును - నాప్రభువా - నాదేవా
నాదేవా నా దేవా నా దేవా ॥కన్నీటితో॥

1. నాకోసమే నీజీవితం - నా శ్రమలతోనే గడిచింది
యేసు నీ గొప్ప త్యాగము - వేరెవరును చేయనిది అందుకే అందుకే... ॥కన్నీటితో॥

2. మరువలేను నీ ప్రేమను - మరణము గెట్టిన నా దివ్యప్రభువా
మరువలేని వాడువని - అందుకే అందుకే ॥కన్నీటితో॥

## 467. ఎంతప్రేమ నాపై ప్రభువా

ఎంతప్రేమ నాపై ప్రభువా - ఎంత జాలి నాపై దేవా
ఏమని వివరింతునూ - నిన్ను ఏమని పొగడెదను ॥ఎంతప్రేమ॥

1. దిక్కులేని నన్ను నీవు - చేరదీసి దీవించినావు
నేనూహించని స్థానంబునకు - నన్ను నీవు నడిపించినావు ॥ఎంతప్రేమ॥

2. అర్హత లేని నన్ను నీవు - దర్శించుటకు ఏపాటివాడను
ఇలలో నిన్ను పోలిన దేవుడు - లేనే లేడు మాకు ప్రభువా ॥ఎంత ప్రేమ॥

## 468. నామదిలో నాహృదయగదిలో

నామదిలో నాహృదయగదిలో - నివశింపరావా నజరేతువాడా ॥2॥ ॥నా॥

1. అడుగడుగున నన్ను నడుపుము యేసయ్య - ఎడబాసిపోకు నజరేతువాడా ॥నా॥
2. కడుగుము నా పాప పాత జీవితము - నూతన హృదయం నాకిమ్ము యేసు ॥నా॥
3. వస్తున్నాడు పెండ్లి కుమారుడు - మధ్యాకాశములో కలుసుకుందాము ॥నా॥
4. హల్లెలూయ హల్లెలూయ - హల్లెలూయ హల్లెలూయ ॥నా॥

## 469. ఏడుముద్రలు విప్పబడెను

ఏడుముద్రలు విప్పబడెను - ఏడవ దూత పలుకు దినముల యందు
ధ్యానించుడి పరిశోధించుడి - విమోచన గ్రంథం విప్పబడెను

1. ఏడుసంఘాల విశ్వాసులందరూ - ఏడుగురు దూతల వర్తమానమున్ ॥2॥
గుర్తించిరి వారు ముద్రించబడితిరి - నాలుగుముద్రల వరకు దాగియుండిరి ॥ఏడు॥
2. అయిదవముద్రను యేసు విప్పినపుడు - గొర్రెపిల్ల వధువక్కడ కనిపించదు ॥2॥
బలిపీఠము క్రిందనున్న ఆ ఆత్మలు - మొఱ్ఱపెట్టుచు ప్రతిదండన అడుగుచుండెను ॥ఏడు॥
3. ఆరవముద్రను అసలు చూసినప్పుడు - విమోచింపబడిన వారి పేర్లు కనపడును ॥2॥
సూర్యచంద్రనక్షత్రములలో మార్పులు - అయ్యో మహా శ్రమల కాలమదియే ॥ఏడు॥
4. దేవుని ప్రణాళిక నెరవేర్పు చేయుట - అంతట పరలోకము నిశ్శబ్దము ॥2॥
పొందుకొనువానికే తెలియబడును - అదియే యేసు క్రీస్తు సంకల్పము ॥ఏడు॥
5. ముద్ర అనగా ఏమో కాదు పరిశుద్ధాత్మ - లోపల ముద్రించబడిరి విశ్వాసులు ॥2॥
పంపబడిరి ఏడుసంఘకాలపు దూతలు - వెంబడించిరి నేడు బయలుపరచబడిరి॥ఏ॥

## 470. అందరం కూడి ఏకముగా

అందరం కూడి ఏకముగా సదా యేసుని స్తుతించెదము
హల్లెలూయా... హల్లెలూయా.... హల్లెలూయా... హల్లెలూయా ॥2॥

1. పాపభారం - సిలువలో మోసి - కరుణతో బ్రోచి - ముక్తినిచ్చె ॥2॥
హల్లెలూయా... హల్లెలూయా... హల్లెలూయా... హల్లెలూయా ॥2॥
2. సిద్ధపడుడి - క్రైస్తవ జనమా - త్వరలో యేసు - రానుండే
హల్లెలూయా... హల్లెలూయా... హల్లెలూయా... హల్లెలూయా ॥2॥

## 471. నిన్ను స్తుతియించెదా యేసయ్యా

నిన్ను స్తుతియించెదా యేసయ్యా - నిన్నే ప్రేమించెదన్ యేసయ్యా
నిన్నే ఆరాదించెదన్ యేసయ్యా - నిన్నే సేవించెదన్ యేసయ్యా
దైవమా నీవే ఆరాధనకు అర్హుడా -దైవమా నీవే స్తుతులకు పాత్రుడా

1. నీనోటి మాటయే ప్రపంచమున్ ఉనికికి రప్పించెను
పలుకబడిన మాటయే సర్వసృష్టికి మూలాధారం
యేసయ్యా నీవె సర్వ సృష్టికర్తవు

2. నీస్వరూపములో నీ పోలికలో నరుని సృజించావయ్యా
నేలనుండి మంటితో నరుని నిర్మించుకొన్నావయ్యా
యేసయ్యా నీవే నరరూపకర్తవు

3. ఏదేను తోటలో నీవిచ్చిన వాగ్దానము చొప్పున
స్త్రీ సంతానముగా నీవు కన్యకు పుట్టావయ్యా
యేసయ్యా నీవే బలియైన గొర్రెవు

## 472. నిన్ను స్తుతించుటకు

నిన్ను స్తుతించుటకు - నిన్ను ప్రేమించుటకు
నీదు కృపయే నాకు హేతువాయెనే రాజారాజా
రాజా రాజా రాజా యేసు రాజా - రాజా రాజా రాజా మంచి రాజా ॥2॥

1. ఘనమైన నీ నామము - బలమైన దుర్గమాయే
బానిస బతుకు నుండి విడుదల నాకిచ్చెనే ॥రాజా॥

2. శ్రేష్టమైన వర్తమానంలో నన్ను స్థిరపరచావే
లవొదికయలో నుండి బయటకు రప్పించాక ॥రాజా॥

3. విలువైన సియోనుకి ఉన్నత పిలుపిచ్చావే
పరిశుద్ధ పట్టణములో భాగము నాకిచ్చావే ॥రాజా॥

## 473. దైవత్వమును గ్రహించితిని

దైవత్వమును గ్రహించితిని యేసయ్య
నీ ప్రత్యక్షతను పొందుకొంటిని యేసయ్య

1. తండ్రియైన దేవుడవు నీవె కుమారునిగా వచ్చింది నీవే
పరిశుద్ధ ఆత్మవు నీవె నిన్న నేడు - మారనివాడవు నీవే

2. తండ్రినామము యేసుక్రీస్తే కుమారుని నామము యేసు క్రీస్తే
పరిశుద్ధాత్మ నామము యేసుక్రీస్తే - వాక్య ప్రత్యక్షత ఇది నిశ్చయం

3. తండ్రి అనేది ఒక బిరుదు - కుమారుడనేది ఒక బిరుదే
పరిశుద్ధాత్మ కూడా బిరుదే - ప్రభువైన యేసుక్రీస్తు అసలు నామం

4. పాత నిబంధన యెహోవాయే - క్రొత్త నిబంధన యేసుక్రీస్తు
మరణచట్టం వ్రాసింది ఆయనే - శిలువపై మరణించింది ఆయనే

## 474. పెండ్లికుమారుని యొక్క

పెండ్లికుమారుని యొక్క వర్తమానము - పెండ్లి విందుకై సిద్ధపరుచుచున్నది
ఎగురుచున్న పక్షి రాజు వర్తమానము - దేవునినుండి వచ్చినతాజమన్నా

1. కల్వరి యేసయ్యా ప్రక్కలో నుండి - తీయబడినది ఈ వధువు సంఘము
జగత్తు పునాది వేయబడకముందే - గొర్రెపిల్ల జీవగ్రంథమందు వుండెను
ఈ వధువు సంఘము

2. ప్రకటన నాల్గులో వధువు పైకి వెళ్ళెను - పందొమ్మిదిలో భూమిపైకి తిరిగి వచ్చెను
నవదంపతులు ఈ భూమిమీదనే - వెయ్యేండ్లుకాపురము చేయుచుందురు,
ఏలు చుందురు.

3. ఈ భూమి ఆకాశపు కృత్యములన్ని - మిక్కుటమైన వేంద్రముతో కాలిపోవును
క్రొత్తాకాశం క్రొత్త భూమి వుండును - నిత్యమగు ఏదేను మనకు సొంతము
నిత్యనివాసము

## 475. వధువు నీ వధువు నీలో

వధువు నీ వధువు నీలో భాగమైన వధువు
సంపూర్ణ సిద్ధి పొందిన వాక్యపు వధువు

1. ఆది అపోస్తుల ఉపదేశము పొంది - స్థాపించబడి ఉన్నది, జీవించుచున్నది
2. వాగ్ధాన పంటను తిరిగి పొందుకుని - ప్రత్యక్షత బండపై కట్టబడి ఉన్నది
3. వాక్యము కానివాటిన్ అసహ్యించుకుని - ఈ కాలపు వర్తమానములో కొనసాగుచున్నది
4. కనురెప్ప పాటున దేహవిమోచన పొంది - కొనిపోబడుటకు సిద్ధపడుచున్నది

## 476. విలువైన సంపద నీ నామం

విలువైన సంపద నీ నామం యేసయ్యా
నీ నామం నా గానం నీ నామం మనోహరము

1. వెండి బంగారము నీ నామముకు సరిరావు
సర్వ లోక నామము నీ నామముకు చాటిలేదు

2. పాపక్షమాపణ నీ నామము ద్వారానే
శాంతి విడుదల నీ నామము వలననే

3. దేవుని పిల్లలయ్యే అధికారం ఇచ్చే నామం
నమ్మి ప్రార్థించిన రక్షించే నామము

4. కుమారుడు పొందెను తండ్రి నామమున్
పరిశుద్ధాత్మ వచ్చెను కుమారుని నామమున్

5. శత్రు సేనలపై జయధ్వజమే నీనామము
భీకర కార్యమున్ జరిగించే నామము

## 477. అందమైనది నూతన యెరుషలేము

అందమైనది నూతన యెరుషలేము - అందులో నాకు కూడా స్థానమున్నది

1. అబ్రహాం రొమ్మునకు చేరెదన్ - హనోకు చెయ్యి పట్టి నడిచెదన్
ఆసాపుతో కలిసి పాడెదన్, - దావీదుతో సంతసించెదన్

2. శాపము మరణము లేనిది, - దివ్యకాంతితో మెరియు చున్నది
పండ్రెండ్రు అపోస్థుల పునాదితో - పండ్రెండ్రు గోత్రములతో ఉన్నది

3. క్రొత్తాకాశం, కొత్తభూమిలో - క్రొత్త సృష్టిగా నే మారెదన్
మహిమలో పితరులను చూచెదన్ - మహిమరాజుతో నిత్యముందున్

## 478. నీదు ప్రేమకూ ఇలలో

ప: నీదు ప్రేమకూ ఇలలో ఏది సాటి రానేరాదు
నీదు శాశ్వతా కృపకు ఏది పోటీ కానేకాదు ॥2॥
ఎందుకయ్యా నాపై ఈ ప్రేమా... ॥2॥

1. అపరాధినై నేను పడియుండగా – నీదు బాహువే నన్ను పైకి లేపెను ॥2॥
రక్షణా వస్త్రమునూ నాకిచ్చి – నీదు ఆత్మతో నన్ను నింపితినయ్యా ॥2॥
ఎంతమంచి దేవుడవయ్యా ఓ నా యేసయ్యా
నిన్ను కొలిచినా గానీ చింతలన్ని తీరునయ్యా
నాదు కొండ కోటయు నీవయ్యా ॥2॥

2. దిక్కు తోచని స్థితిలో నేనుండగా – నీవు నాకు దిక్కై నన్ను నడిపినావు ॥2॥
పక్షిరాజు వర్తమానం నాకిచ్చి – వాక్యవధువుగా నన్ను మార్చితివయ్యా ॥2॥
ఎంత గొప్ప దేవుడవయ్యా ఓ నా యేసయ్యా
నిన్ను పోలిన వారు వేరొకరు లేరయ్యా
నా గొప్ప దుర్గము నీవయ్యా ॥2॥

## 479. నా పూర్ణ హృదయంతో

ప: నా పూర్ణ హృదయంతో – నా యేసు నారాధింతున్ ॥2॥
నా ప్రాణము నా సర్వము అన్నియు నీవేలే ॥2॥

1. వేవేల దూతలతో కొనియాడుచున్న – పరిశుద్ధుడవు నీవే ॥2॥
శ్రీమంతుడవు సర్వాధిపతివు – జీవించువాడవు నీవే ॥2॥

2. పలుకబడిన మాటతో ఈ సృష్టినంతటిని – సృష్టించిన వాడవు నీవే ॥2॥
ఆశ్చర్యకరుడవు ఆలోచనకర్తవు – నిత్యుడవగు తండ్రివి నీవే ॥2॥

## 480. ప్రభువైన యేసూ

ప: ప్రభువైన యేసూ నా పాపములను – మరుపనే సంద్రంలో పడవేసితివి ॥2॥
ప్రభువైన యేసూ...

1. జగదుత్పత్తికి ముందే నీవు – ప్రేమతో నన్ను ఏర్పరచితివి ॥2॥
ఈ ఘడియ నందు బయలు పర్చబడిన – వాక్యముతో నన్ను పోషించితివి ॥2॥
ప్రభువైన యేసూ..

2. ఏడవ దూతగ బ్రెన్‌హాంను పంపి – సమస్త మర్మములు తెలియ జేసితివు ॥2॥
నీ నిత్య రాజ్యములో నేనుండనీవు – నాకై స్థలమును సిద్ధపరచితివి ॥2॥
ప్రభువైన యేసూ...

## 481. నిన్నే నిన్నే నమ్ముకున్నానయ్యా

నిన్నే నిన్నే నమ్ముకున్నానయ్యా – నన్ను నన్ను వీడి పోబోకయ్యా ॥2॥
నీవు లేక నేను బ్రతుకలేనయ్యా – నీవుంటే నాకు చాలు యేసయ్యా ॥2॥

1. కన్నుల్లో కన్నీళ్ళు గూడు కట్టినా - కన్నవారే కాదని నన్ను నెట్టినా ॥2॥
కారు చీకటులే నన్ను కమ్మినా - కఠినాత్ములెందరో నన్ను కొట్టినా ॥2॥

2. చేయని నేరములంట కట్టినా - చేతకాని వాడనని చీదరించినా ॥2॥
చీకు చింతలు నన్ను చుట్టినా - చెలిమి చితికి నన్ను చేర్చినా ॥2॥

## 482. గొర్రెల గొప్ప కాపరి

ప. గొర్రెల గొప్ప కాపరి నా యేసు
మంద కొరకు ప్రాణం పెట్టెను నా యేసు ॥2॥
యేసు కాపరి ప్రభుయేసు కాపరి... గొర్రెల కాపరి.. ప్రధాన కాపరి ॥గొర్రెల॥

1. ఎండవేళలో ఉన్నప్పుడు నీడకు నడిపేను
చీకటి త్రోవలో ఉన్నప్పుడు వెలుగుకు నడిపేను ॥2॥
ఎన్నడు నన్ను విడువడు ఎప్పుడు నాతో ఉంటాడు ॥2॥ ॥గొర్రెల॥

2. తప్పిపోయిన నన్ను రక్షించుటకు - దారి తప్పిన నన్ను వెదకుట కొరకు ॥2॥
కొండలు కోనలు వెతికాడు లోయలు వాగులు దాటాడు ॥2॥ ॥గొర్రేల॥ ॥యేసు
యేసు కాపరి ప్రభువేసు కాపరి॥

## 483. కృపలేనిదే... నేబ్రతుకలేను...

ప. కృపలేనిదే... నేబ్రతుకలేను...
నీకృపలేనిదే .... నేనడువలేను... ॥2॥
యేసయ్యా... యేసయ్యా... యేసయ్యా.. నాయేసయ్యా... ॥2॥

1. ఒంటరినైన నా బ్రతుకులో ... తోడుగా వచ్చింది.. నీ కృపయే ॥2॥
వ్యాధి బాధ సమయంలో అండగా నిలిచింది నీ కృపయే.. ॥2॥
అండగా నిలిచింది నీకృపయే... ॥యేసయ్య॥ ॥కృపలేనిదే॥

2. రిక్తుడైన నాబ్రతుకులో .. అక్కరతీర్చింది నీకృపయే... ॥2॥
కష్టనష్ట సమయంలో .. కోటగా నిలిచింది నీ కృపయే.. ॥2॥
కోటగా నిలిచింది నీకృపయే ॥యేసయ్యా॥ ॥కృపలేనిదే॥

## 484. రాజా రాజా నా యేసురాజా

ప॥ రాజా రాజా నా యేసురాజా నిన్నూ నేను ఆరాధింతున్ - 2

1. ఉన్నావాడా ఓదార్చువాడా నా కన్నీటినీ తుడుచువాడా
అద్వితీయ ఆత్మదేవా ఆరాధనా అద్వితీయ సత్యదేవా ఆరాధనా

2. నాబ్రతుకంతా నీ సాక్షిగా నేనుండెదను నా యేసయ్యా
అద్వితీయ ఆత్మదేవా ఆరాధనా అద్వితీయ సత్యదేవా ఆరాధనా

## 485. నా జీవిత పూర్ణవాంఛలన్ని

ప॥ నా జీవిత పూర్ణవాంఛలన్ని నీతోనే ఉండుటయే ॥2॥
రేయిపగలు నీతోనే ఉండెదను ఏమి జరిగిన నీతోనే ఉండెదను
ఎల్లప్పుడు నీతోనే ఉండెదను ॥2॥ హల్లెలూయా.... హల్లెలూయా....4

1. నా జీవిత పూర్ణవాంఛలన్ని స్తుతిపాడి ఆనందించెదన్ ॥2॥
రేయిపగలు స్తుతిపాడి ఆనందించెదన్ ఏమి జరిగిన నీతోనే ఉండెదను
ఎల్లప్పుడు నీతోనే ఉండెదను ॥2॥ హల్లెలూయ... హల్లెలూయా...4

2. నా జీవిత పూర్ణవాంచలన్ని ప్రేమించి జీవించుటయే ॥2॥
రేయిపగలు నిన్నే ప్రేమించెదను ఏమి జరిగినా నిన్నే ప్రేమించెదను
ఎల్లప్పుడు నిన్నే ప్రేమించెదను హల్లెలూయా... హల్లెలూయా..

3. నా జీవిత పూర్ణవాంఛలన్నీ, నీ చిత్తం చేయుటయే ॥2॥
రేయిపగలు నీ చిత్తం చేసెదను, ఏమి జరిగినా నీ చిత్తం చేసెదను
ఎల్లప్పుడు నీ చిత్తం చేసెదను హల్లెలూయా... హల్లెలూయా...

## 486. మాట్లాడే దేవా నా యేసయ్యా

ప॥ మాట్లాడే దేవా నా యేసయ్యా – మాట తప్పవు నీవు మారనివాడవయ్యా

1. నీ మాటలో జీవమున్నది అదియే నన్నిలలో బ్రతికించుచున్నది
మాటతోనే మృతులలేపినావా – మరణముల్లు విరిచిన ఓ దేవా

2. నీ మాటలో స్వస్థతున్నది అదియే నా రోగము తొలగించుచున్నది
మాటతోనే చక్కచేసినావా – సర్వశక్తి కలగిన ఓ దేవా

3. నీ మాటలో జ్ఞానమున్నది అదియే నీ త్రోవలో నడిపించుచున్నది
మాటతోనే బుద్ధి నేర్పినావా – హృదయమును ఎరిగిన ఓ దేవా

## 487. నను వెలిగించిన వాక్యమా

ప॥ నను వెలిగించిన వాక్యమా – నన్ను బ్రతికించిన వాక్యమా ॥2॥
నను బలపరచిన నను స్థిరపరచిన ॥2॥

1. జక్కయ్యను రక్షించిన ప్రేమగల వాక్యమా
హిజ్కియను బ్రతికించిన జీవముగల వాక్యమా
రక్షించిన – బ్రతికించిన ॥2॥ నీకు సాధ్యమా వాక్యమా
వాక్యమా.. వాక్యమా... వాక్యమా... వాక్యమా...

2. చెరశాలలో పౌలు శిలలను తప్పించిన వాక్యమా
సింహపు బోనులో దానియేలును కాపాడిన వాక్యమా ॥2॥
తప్పించినా.. కాపాడినా... నీకు సాధ్యమా వాక్యమా
వాక్యమా... వాక్యమా... వాక్యమా... వాక్యమా...

3. సమరయ స్త్రీని క్షమించిన ప్రేమగల వాక్యమా
లాజరును బ్రతికించిన జీవముగల వాక్యమా

క్షమించిన బ్రతికించిన - నీకు సాధ్యమా.. వాక్యమా
వాక్యమా.. వాక్యమా... వాక్యమా... వాక్యమా

## 488. ఓహెూ నా దేవా నామంచి

ప॥ ఓహెూ నా దేవా నామంచి ప్రభువా - ఓ గొఱ్ఱెల కాపరి ॥2॥
భలే ... భలే...భలే... మంచికాపిరి - ఒహెూ...ఒహెూ..ఒహెూ..గొప్పకాపరి ॥2॥

1. నా గొఱ్ఱెల నా స్వరము వింటాయన్నావు
అవి ఎన్నడు నా మార్గము తప్పిపోవన్నావు ॥2॥
పచ్చిక ఉన్న చోట మెపావయ్యా - నీళ్ళు ఉన్నచోటు నడిపావయ్యా ॥బలే॥

2. నా గొఱ్ఱెలకై నా ప్రాణము పెట్టానన్నావు
నా సొత్తుగా నా ప్రజగా కొన్నానన్నావు ॥2॥
బుజమున ఎత్తుకొని - ముద్దాడితివి - నిజమైన గొఱ్ఱెల కాపరివైతివి ॥2॥ ॥బలే॥

3. నా గొఱ్ఱెలు తప్పిపోయిన వెతికి పట్టుకుంటాను
అవి మందలో చేర్చాక సంతోషిస్తాను ॥2॥
అని చెప్పిన దేవా - సంతోషమే - నిలబెట్టిన ప్రభువా - ఆనందమే ॥బలే॥

## 489. కావలివాడా... ఓ.... కావలివాడా

ప॥ కావలివాడా... ఓ.... కావలివాడా - రాత్రి ఎంత వేళ అయినది
ఉదయమగును, రాత్రి అగును - ఉదయమగును మరల రాత్రి అగును

1. వాక్య ఖడ్గము చేపట్టుము - ఏడవ దూత బూర ఊదుము ॥2॥
ప్రజలకు హెచ్చరిక చేయుము - పాపమును ఖండించుము ॥2॥ ॥కా॥

2. దేవుడొక్కడే అని చాటుము - ఏడవ దూతను చూపుము ॥2॥
త్రిత్వ బోధలు ఎదిరించుము - మత సంస్థలతో పోరాడుము ॥2॥ ॥కా॥

3. ప్రవక్తల పునాదిపై నిలువుము - అపోస్తుల బోధనలో నడువుము ॥2॥
ఉత్తర వాదివి కాకము - ప్రవక్త వాక్యమే ప్రకటించుము ॥2॥ ॥కా॥

## 490. పక్షిరాజు పిల్లలం

ప॥ పక్షిరాజు పిల్లలం - మారెక్కలతో ఎగురుదుము ॥2॥
ప్రతిచోటను ప్రకటించెదన్ - మా ప్రభుని ఘనపరచెదం
ఎగిరెదము... ఎగిరెదము... మా రెక్కలతో ఎగిరెదము ॥2॥
చేరెదము...... చేరెదము - ప్రభు రెక్కలపై కూర్చుందుము ॥2॥

1. తన ముక్కుతో ఆహారము - దినమెల్ల మాకిచ్చును
ఏ చిక్కులో పడకుండా - తన రెక్కలపై మోసేను
ఆప్యాయత చూపెను - అంతము వరకు కాచును ॥ఎ॥

2. శ్రమలన్నియు జల ప్రళయముగా ప్రవాహమై వచ్చెను
మమ్మేమియు చేయబోవుగా - మా యేసయ్యా రెక్కలుండగా
ఎత్తైన స్థలమునకు కొనిపోయెను మమ్ము ఎత్తుకొని ముద్దాడెను ॥ఎ॥

3. ముందున్న వాటిని మరచెదను - పరసంబంధిగా నిలిచెను
యేసయ్యా స్వరము వినిపించగా - రివ్వున ఎగిరెదము
అలలు అలా అని పిలిచునట్లుగా - మా యేసయ్యా మమ్ము పిలువగా
కరుడు, కరుడు అని పిలచునట్లుగా మా యేసయ్యా, మమ్ము పిలువగా ॥ఎ॥
ఆ......ఆ.....ఆ.....ఆ.....ఓ....ఓ....ఓ.....ఓఓఓ
ఆ......ఆ.....ఆ....ఆ.....ఓ ....ఓ....ఓ.....ఓఓఓ

## 491. నన్ను పేరు పెట్టి పిలిచిన దేవా

ప॥ నన్ను పేరు పెట్టి పిలిచిన దేవా - నీకే వందనములు
నన్ను చూస్తున్నవాడా - నీకే వందనములు
యేసయ్యా...యేసయ్యా... యేసయ్యా...యేసయ్యా....

1. అబ్రహామును చూచినవాడా - మోషేను పిలిచినవాడా
యోబును చూచినవాడా ॥2॥ అందరికి ఆత్మచే చూచినవాడా ॥యే॥

2. సౌలును చూచినవాడా - పౌలుగా మార్చినవాడా
ఇశ్రాయేలుగా మార్చినవాడా - అందరిని మార్చినవాడా ॥యే॥

3. జక్కయ్యను చూచినవాడా - సమరయస్త్రీని మార్చినవాడా
పాపపు స్త్రీని క్షమించినవాడా - పాపమంత కడిగినవాడా
అందరిని కడిగినవాడా - నన్ను కడిగినవాడా ॥యే॥

## 492. నా గానం, నా ప్రాణం

ప॥ నా గానం, నా ప్రాణం, నా సర్వం నీవే దేవా
ఆశగ నిను పాడినను మలచుకోవా
ఇలలో నాకున్న తోడువు నీవేగా
ప్రతి నిత్యం నిను నేను చాటెదను - యేసయ్యా
ప్రతి క్షణం నీనామం నే పాడెదన్ ॥నా॥

1. శ్రమలే నను చుట్టి పడద్రోసి - క్రుంగదీసినా - విడువక ప్రతి నిత్యం నను కాచినావు
దేవా... దేవా... నీవే నా బలం... దేవా...దేవా...నీవే నా ఆశ్రయం ॥నా॥

2. వేకువనే నీదు వాక్యమును వెదికెదను - నిరంతరము నీ సన్నిధిలో నిలిచెదన్
దేవా... నే నిను చాటెదన్... దేవా... దేవా... నే నిను పాడెదన్ ॥నా॥

## 493. పరమవైద్యుడు ఇక్కడున్నాడు

ప॥ పరమవైద్యుడు ఇక్కడున్నాడు - పరమ దేవుడు ఇప్పుడన్నాడు
స్వస్థత పొందుకో సోదరా - రక్షణ నొందుము సోదరీ ॥2॥

1. నయమను కుష్టు నయమాయెను - పక్షవాయువు రోగి బాగుపడెను
గ్రుడ్డి బిక్షగాడు దృష్టి నొందెను - వైద్యులకు వైద్యుడేసు ఇక్కడున్నాడు ॥ప॥

2. గిలాదులో గుగ్గిలము లేదా రోగికి స్వస్థత కలుగలేదా ॥2॥
స్వస్థపరచు వైద్యుడేసు ఇక్కడున్నాడు - సర్వరోగ నివారణ యేసుక్రీస్తే ॥ప॥

3. రక్తస్రావ రోగిని స్వస్థపరచెను - పారనైటింగేల్‌బాగుపడెను
కుంటివారు, గ్రుడ్డివారు - ఎందరెందరో - యేసు వైద్యశాలలో శుద్ధినొందెను ॥ప॥

## 494. గిలాదులో గుగ్గిలము లేదా

ప॥ గిలాదులో గుగ్గిలము లేదా అక్కడ యే వైద్యుడు లేడా
ఎందుకు నాజనులకు స్వస్థత కలుగకున్నది - అని యేసు అడుగుచున్నాడు ॥గి॥

1. లోకము గిలాదు వంటిది - దేవుని వాక్యము గుగ్గిలమే ॥2॥
ఇలలోన వాక్యమున్నది - మనుజాత్మలకది స్వస్థత ఇచ్చును ॥గి॥

2. వైద్యుడు దేవుని సేవకుడు - దేవుని సేవే వైద్యము ॥2॥
ఆత్మకున్న రోగము - స్వస్థతకి నిజసేవకుని చేరుము ॥గి॥

## 495. అసాధ్యమైనది లేనేలేదు

ప॥ అసాధ్యమైనది లేనేలేదు - నన్ను బలపరచువాడు నాతో ఉండగా
ఊహించలేని ఆశ్చర్యక్రియలతో - నాదేవుడు నను నడిపించును
సాధ్యమే అన్ని సాధ్యమే - నా యేసు తోడైయుండగా ॥2॥

1. శోధన శ్రమలు వచ్చినను - ఏ మాత్రము నేను వెనుతిరగను
సత్యస్వరూపి - సర్వోన్నతుడైన - గొప్పదేవుడు నన్ను బలపరచును
సాధ్యమే అన్ని సాధ్యమే - నా యేసు తోడైయుండగా ॥అ॥

2. సాతాను శక్తులు ఎదిరించిన - వాక్యమనే ఖడ్గముతో జయించెను
సర్వశక్తుడు తన శక్తితో నింపి - సాతానుపై నాకు జయమిచ్చును
సాధ్యమే అన్ని సాధ్యమే - నాయేసు తోడైయుండగా ॥అ॥

## 496. ప్రభు యేసు పాటలు

పల్లవి: ప్రభు యేసు పాటలు పాడాలని -నా కెంతో ఆనందము
ప్రభు యేసు వాక్యము ప్రకటించుట - నా కెంతో సంతోషము

1. ఆత్మతో నే పాడెదా... ఆ.... - మనస్సుతో నే పాడెదా .... ఆ...
స్వరమెత్తి నే పాడెదా... ఆ.... ఆ... ఆ... - ప్రభు యేసుకే నా జీవితాంతం ॥ప్ర॥

2. పాపిని ప్రేమించి నావూ.... - పాపము క్షమియించినావూ...
కల్వరి సిలువలో రక్తము కార్చావు - పరలోక స్వాస్థము మా కిచ్చినావు ॥ప్ర॥

## 497. పరమును వీడి దిగివచ్చిన

పల్లవి: పరమును వీడి దిగివచ్చిన ప్రభువా నీకు స్తోత్రములు
మా హృదయములను పాలింప వచ్చితివా - ప్రభువా నీకు స్తుతి స్తోత్రము ॥2సార్లు॥

1. ఎంత మంచి దేవుడవు నీవు - మా వాంఛను తీర్చిన దేవుడవు
జీవ జలము ఇచ్చితి నంటివి - జీవమునకు మాకిచ్చితివి (నే) ॥ప్ర॥

2. కాచి మమ్మును మోసితెచ్చితివి - నీతో మమ్మును బయలు పరచితివి
అర్థరాత్రి కేక వినబడెను 6 ప్రభువా నే నున్నాననెను (ఇదిగో) ॥ప్ర॥

## 498. మధురమైనది నీ నామం

పల్లవి మధురమైనది నీ నామం - మరపు రానిది నీ నామం
అదే... అదే.. యేసు క్రీస్తునామం

1. సృష్టికి ముందున్నది ఆ నామం - సమస్తము సృష్టించినది ఆ నామం
ఆ.... నామమును ఆరాధించుము - ఆ.... నామమును స్తుతించుము
అదే... అదే... యేసు క్రీస్తు నామం ॥మ॥

2. లోకాన్ని ఎంతో ప్రేమించిన నామం - లోకము కొరకు రక్తము చిందించిన నామం
ఆ నామమును ఆరాధించుము - ఆ నామమును స్తుతియించుము
అదే...అదే... యేసు క్రీస్తు నామం ॥మ॥

3. పాపిని ప్రేమించి నది ఆనామం - పాపము ద్వేషించినది ఆనామం
ఆ నామమును ఆరాధించుము - ఆ నామమును స్తుతియించుము॥అదే॥ ॥మ॥

4. లోకము కొరకు ప్రాణము పెట్టిన నామం
సిలువను మరణమున్ సమాధిని గెల్చిన నామం
ఆ నామమును ఆరాధించుము - ఆ నామమును స్తుతియించుము ॥అదే॥ ॥మ॥

## 499. తండ్రి యింట ఉన్నాయి

పల్లవి: తండ్రి యింట ఉన్నాయి ఎన్నో నివాసములు
అందుకే ఆయనతో మనకీ సహవాసములు

1. అన్నాడు యేసు స్థిరపరచెదనని - తన రక్తముతో నిన్ను వోదార్చెదనని
తన జీవమందు నీవు చిగురించాలని - నీ వాయన శరీరమై ఉన్నావని ॥త॥

2. వెళ్ళుతున్నానన్నాడు యేసు తండ్రి యొద్దకు-మరలా వస్తానన్నాడు తీసుకు వెళ్ళుటకు
మనసిస్తావా ఆ రక్షణందు కొనుటకు-మారు మనస్సు పొందెదవా అందుడుటకు॥త॥

3. వస్తానన్నాడు ఆత్మ స్వరూపిగా - వచ్చాడు ఏడవ దూతా శరీరంగా
కనుగొన్నావా జరిగినది ఇది నిజమని
నమ్మవా ఆయనే ఈ నాటి వర్తమానునిగా ॥త॥

## 500. ఆది నుండి ఎదురు చూచిన

1. ఆది నుండి ఎదురు చూచిన విమోచన గ్రంథం
పౌలు తన పత్రికలో వివరించిన వివరణ గ్రంథం
పత్మాసులో యోహానుకు వివరించగ ముద్రించిన గ్రంథం
యేడవ దూతకు ప్రత్యక్ష పరచిన ప్రత్యక్షత గ్రంథం
హల్లెలూయ. హల్లెలూయ. హల్లెలూయ హల్లెలూయ ॥ఆ॥

2. ఆకాశము తెరవబడెను - బలిష్ఠుడుగు దూత దిగివచ్చెను
మేఘము ధరియించెను - శిరస్సున వర్ష ధనుస్సుండెను
పాదములగ్ని స్తంభము లాయెనె ॥ఆ॥

3. ఏడు ఊరుములు దానినుండి కలిగెను - వాటిని ముద్రించమని పలికెను
సింహాస నా సీనుడాయెను - ఇరువది నలుగురు పెద్దల ఎదుట
తన ఏడు ఆత్మల ఎదుట ॥ఆ॥

4. చేత పుస్తక ముండెను అది విప్పబడిన దాయెను - కుడి పాదము సముద్రము మీదను
ఎడమ పాదము భూమి మీదను - మోపి నిలిచి సింహము వలె గర్జించెను
ఆ శబ్ధము ఆర్భాటము లాయెను ॥హల్లె॥

## 501. సత్యసువార్త సంపూర్ణసువార్త

1. సత్యసువార్త సంపూర్ణసువార్త - త్రిత్వము బోధించే మతశాఖలకు
దైవత్వము తెలియని అన్య జనులకు
యేసురక్షణని యేసు మార్గమని జీవమని బోదించి ॥స॥

2. సృష్టికర్త యేసును మరచి - సృష్టిని పూజించటం మరణమే
యేసు క్రీస్తు నామమును విడిచి - త్రిత్వములో బాప్తిస్మము మరణమే
ఏశాఖ వాడైనా... తోక ఆడించక - యేసు ఒక్కడని బాప్తిస్మం ఒక్కటని బోదించే॥స॥

3. జ్ఞానుల వివేకులకు తెలియని - వాక్యం పసిబాలురకు బయలు పరచెను
మతశాఖలన్నిటిని విడిచి - వధువు సంఘమును తీర్చిదిద్దెను
అపోస్తులు బోధించినా.. ప్రవక్తలు ప్రవసించిన
యేసు ఒక్కడని బాప్తిస్మం ఒక్కటని బోదించే ॥స॥

## 502. ఈ చివరి కాలపు వర్తమానము

పల్లవి: ఈ చివరి కాలపు వర్తమానము - నీ జీవితమునకు ఎంతో సంతోషమిచ్చును
ఆలకించుమా... ఓ... సోదరా! - ఆలకించుమా... ఓ సోదరీ!

1. ఏడు సంఘ కాలములు ముగిసి పోయెను - కృపా కాలమే నీకు దయచేసెను
యేసయ్య ఆ కృప నీకు ఇచ్చెను
యేసయ్య తన కృపతో నిన్ను ఆదరించెను ॥ఆ॥ ॥ఈ॥

2. ఒకదినమున యేసయ్య భూమికి దిగివచ్చెను- ఏలయన దేవుడు తన గుర్తును ఇచ్చెను
యేసయ్య మన రక్షణకు కారకుడాయేను
యేసయ్య తన జీవముతో మనలను బ్రతికించెను ॥ఆ॥ ॥ఈ॥

3. భూమి మూల్గుచున్నది మొఱ్ఱ పెట్టుచున్నది
విమోచన దినమునకు సమీపించుచున్నది
పెద్దలారా! చిన్నలారా! మారుమనస్సు పొందుడి
యేసు క్రీస్తునామములో బాప్తిస్మం పొందుడి ॥ఆ॥ ॥ఈ॥

## 503. నీ మాట పలుక బడిన వాక్య సత్యము

1. నీ మాట పలుక బడిన వాక్య సత్యము - అది నీ గ్రంధములో వ్రాయబడినది
నోరార నీ నామము పలుక నీ యేసయ్య
మనసార నీ బాటలో నడువనీ యేసయ్య ॥ని॥

2. నీ మాట విని నీదు శిష్యులందరు – నీ నామముననే బాప్తిస్మము ఇచ్చిరిగా
నీ నామమునే పాపక్షమాపణ – నీ నామందే మోక్ష మార్గమున్నది ॥నీ॥
3. మా కొరకు దూతను పంపించితివయ్యా – వధువా రా రమ్మని మము పిలిచితివయ్యా
నీ వస్త్రముతో మమ్ము కప్పితివయ్యా – పరలోక వాకిళ్ళు తెరచితి వయ్యా ॥నీ॥
4. మమ్మును పాలింప నీవు వచ్చితివయ్యా – నీ వాగ్దానములు మాకు తెలిపితివయ్యా
ఇదియే నీ జీవమని తెలిపితి వయ్యా – మమ్మును నీ యొద్దకు చేర్చుకొంటివయ్యా॥నీ॥

## 505. భూమిపైన రక్షింపబడిన వారు

పల్లవి భూమిపైన రక్షింపబడిన వారు – ఆ తీరాన చేరినప్పుడు దేవుని బూరా మ్రోగినప్పుడు
ఇక ఆలస్యముండ దని పలుకునపుడు – హల్లెలూయ ॥4సార్లు॥
1. సమీపమున వరుసన పిలిచి నపుడు – మృతులు క్రీస్తు నందు లేచెదరపుడు
ప్రకాశమైన మేఘము క్రమ్మినప్పుడు
మహిమలో మనందరము ఉండెద మప్పుడు ॥భూ॥
2. సమీపించినది నీ రక్షణ దినము – నీ స్వాస్థ్యమునకు నీవు తిరిగి రమ్ము
దేవుని ఆత్మ చేత నింపబడుము
ఆయనలో నిత్యము ఆనందించుము ॥భూ॥
3. భూమిపైన మనజీవము ముగిసినప్పుడు
మనకున్న పని అంతటిని ముగింతుమప్పుడు
శోధనలు వేధనలు తొలగును అప్పుడ
నీ కథం సంతోషము ఇచ్చును అప్పుడు ॥హల్లె॥ ॥భూ॥

## 506. పరిశుద్ధులకు ఒక్కసారే

1. పరిశుద్ధులకు ఒక్కసారే – అప్పగింప బడిన బోధయందు నిలువుడి
ప్రార్థించుడి పోరాడుడి – ఈ సత్యపునాదిపై మీరు నిలువుడి ॥ప॥
2. అపోస్తులు ప్రవక్తలు ఆత్మతో వేసిరి ఈ గొప్పపునాధి
వేయబడినది తప్ప వేరొకటి లేదు – ఈ పునాది ప్రభువైన యేసుక్రీస్తు ॥ప॥
3. యేసుక్రీస్తు ముఖ్యమైన మూలరాయి – పెంతుకొస్తు దినమున పునాదిరాయి
అపోస్తుల బోధలో సాగుమోయి – అదియే అందరికి మూలరాయి ॥ప॥
4. సత్యబోధనెంత మాత్రమమ్మి వేయకు – డబ్బు కొరకు అబద్ధమును బోధించకు
మత శాఖ సమస్తలకు మద్ధతివ్వకు – మేల్కొని లోబడు లేఖనాలకు ॥ప॥

## 507. యేసుక్రీస్తు నామం – అదే నా జీవం

పల్లవి: యేసుక్రీస్తు నామం – అదే నా జీవం
ఇలలో అదే శాశ్వతం – పరమందే శాశ్వతం
1. మధురం మధురం యేసుక్రీస్తు నామం
మనసున కలుగును పరమానందం ఆ...ఆ...ఆ...
తెలిసివాడె మారును బ్రతుకు – మనస్సు యందు కలుగు ఉల్లాసం (2సార్లు)

2. ఎక్కడ ఉన్న ఏమైపోయిన
మరువగ రానిది యేసుక్రీస్తు నామం ఆ...ఆ...ఆ...
మరచిన నాడే మరణము తథ్యం – మనస్సు నందుకలుగు విషాదం (2సార్లు) ॥యే॥

3. మూన్నాళ్ళే యీ జీవితమంతా
ముచ్చట గొలిపే అనుభవమంతా ఆ...ఆ...ఆ...
అంతేలేని యీ లోకములో – ఆశే ప్రభువా ఆదరణ అంత (2 సార్లు) ॥యే॥

## 508. ఉన్నారనెదరు ఎందరో

పల్లవి: ఉన్నారనెదరు ఎందరో మతశాఖ క్రైస్తవులు
త్రిత్వము ఉందని అనేదరు ఈ మతశాఖ నాయకులు
ఎవరెవ రేమన్నా యెహోవ యేసయ్యేగా
నిజసత్యమిధి నమ్మి మత శాఖ విడిచి రమ్మి ॥2సార్లు॥

1. సింధూర వనములో అబ్రహాము దర్శించెగా
త్రిత్యము కాదునిజం యెహోవ దేవదూతలు ॥ఉ॥

2. ఓలివ కొండమీద ప్రభు రూపాంతరము పొందెను
తండ్రియే తనకుంటే మోషే ఏలీయాలు రారుగా ॥ఉ॥

3. యెహోవ ఊహలోనే కుమారుడన బడేను
గూడార్థముగ ప్రభువే తండ్రీ అని పలికెను ॥ఉ॥

4. లేఖనములను చూడు యేసయ్య మృతి పొందెను
మరణమున్ జయించి లేచేన్ మహిమా స్వరూపి క్రీస్తు ॥ఉ॥

5. మెస్సయ్యకు తండ్రిలేదు మెస్సయ్యకు తల్లిలేదు
వంశావళిలేని వాడు హెబ్రి ఏడు మూడు చూడు ॥ఉ॥

## 509. నా శైలమా .... నా దుర్గమా

పల్లవి: నా శైలమా .... నా దుర్గమా – నా శృంగమా.. నా ఆశ్రయమా
నాదాగు చోటు నీవే యేసయ్యా... ఆ...ఆ..
నీ కృపయే చాలయా యేసయ్యా (2సార్లు)

1. దినము నేను కృంగి యుంటినీ ప్రభువా – అల్పుడను నేను వట్టి వాడను ప్రభువా
నన్ను బలపరచుము నీ వాక్యములో – నన్ను స్థిరపరచుము నీ సన్నిధిలో (నీకృ)॥నా॥

2. అహంకారులను నీవు ఎదిరించువాడవు – దీనులకు నీవు కృప నిచ్చువాడవు
నలిగిన వారిని ధృడపరచువాడవు – చెదరిన వారిని సమకూర్చువాడవు (నీకృ)॥నా॥

3. నీ ప్రజలను నీవు విడిపించు వాడవు – నీ ప్రజలను నీవు నడిపించు వాడవు
వాగ్దాన భూమికి చేర్పించు వాడవు–నీ రాజ్యమందున స్థిరపరచు వాడవు (నీకృ)॥నా॥

## 510. నా హృదయము నిబ్బరముగ నున్నది

పల్లవి: నా హృదయము నిబ్బరముగ నున్నది
నా ప్రభువా నీ నామమును పాడి స్తుతించెద
నా హృదయము నిబ్బరముగ నున్నది
నా దేవా వేకువ నే లేచి నిన్ను స్తుతియించెద
యేసయ్యా...యేసయ్యా...యేసయ్యా...యేసయ్యా...

1. నేను నా యింటివారును - నీ నామమును స్తుతియించెదము
నా మార్గము నీవే ప్రభువా - నా సత్యము నీవే ప్రభువా
నా జీవము నీవే ప్రభువా - నా సర్వము నీవే ప్రభువా ॥నా॥

2. నీ కృపా... నీ కృపా.... నీ కృపా... - ఆకాశము కంటే ఎంతో ఎత్తైనది
అది భూమిని క్రమ్మియున్నది - ప్రజలందరిని పిలుచుచున్నది
నీతిమంతులుగా చేయుచున్నది - తన మహిమకు మార్చుచున్నది ॥నా॥

## 511. నిప్పురవ్వ పెదవులను

పల్లవి: నిప్పురవ్వ పెదవులను తాకినప్పుడు
పవిత్రముగ చేసినది ప్రవక్తను అప్పుడు
ఆత్మ చేత నింపెను అపుడు దేవుడు
శుద్ధుడా యేసు పవిత్రుడా యేసు

1. మా నిమిత్తము ఎవరు వెళ్ళెదరు - అని దేవుని స్వరము పలికెను అప్పుడు
ప్రభువా నే నున్నా ననేను - ప్రభువా నన్ను పంపు మనెను
అని ప్రవక్త వెంటనే జవాబిచ్చెను ॥ని॥

2. ఈ ఇరవయ్యో శతాబ్దపు కాలమున - ఇప్పుడు దేవుడు తన ప్రవక్తను పంపెను
ఆయనే విలియం మారియన్ బ్రెన్ హాము - ఆ - వర్త మానములు - మీరు వినండి
ఎత్తబడుటకు సిద్ధపడండి ॥ని॥

## 512. ఆరాధింతును అనుదినము

పల్లవి: ఆరాధింతును అనుదినము - ఆత్మతో సత్యముతో
విరిగిన హృదయముతో - నలిగిన ఆత్మతో

1. పాపిని నన్ను ప్రేమించి నావు - నీ ప్రేమను నాపై చూపించినావు
నీ సిలువ రక్తముతో నను కడిగి నావు - పరిశుద్ధునిగా చేసినావు
నీ సన్నిధిలో స్థిరపరుచుము ప్రభువా-నీ వాక్యము నాకు దయచేయుము ప్రభువా॥ఆ॥

2. జగతికి ముందే నన్ను ఎరిగితివి - నీ రూపములో నన్ను చేసితివి
ప్రవక్తను నా కొరకు పంపించితివి - పెండ్లి కుమార్తెగా సిద్ధపరచితివి
పెండ్లి కుమారుడు ప్రభువైన క్రీస్తును - యుగ యుగములు స్తుతించెద ప్రభువా॥ఆ॥

## 513. ప్రేమంటే ఏమిటో తెలుసుకో

పల్లవి: ప్రేమంటే ఏమిటో తెలుసుకో నేస్తమా - ఆ ప్రేమే జీవమైన యేసుక్రీస్తుని
ప్రేమా...ప్రేమా...ప్రేమే దైవం జీవం

1. సృష్టికన్న ముందు ఉండి సర్వములో సత్యమై
యేసయ్యలో దాగియున్న నిజమైన ప్రేమ
ఏడవ నక్షత్రము త్రోవచూపు చుండగ
నిష్కళంక వధువుగా సిద్ధపరచిన ప్రేమ ॥ప్రే॥

2. స్నేహితుడని పిలిచినన్ను చెలిమి చేయవచ్చిన
పెండ్లివస్త్రమిచ్చి విందుకు నన్ను పిలిచిన
దూతలా ఎదుట నాకు అధికార మిచ్చిన
నిత్య రాజ్యమందు నాకు సింహాసన మిచ్చిన ॥ప్రే॥

## 514. యేసు క్రీస్తు నామము

పల్లవి: యేసు క్రీస్తు నామము ఎంతో బలమైనది
యేసు క్రీస్తు నామము ఎంతో స్థిరమైనది
బలమైనది స్థిరమైనది. నాలో నిజమైనది

అ.ప: నాలో ఉన్నది నీ వాక్యమే - నాతో ఉన్నది నీ నామమే

1. అబ్రహాముతో వాగ్దానం చేసియున్నది - ఇస్సాకును బహుమానముగా ఇచ్చియున్నది
యాకోబును ఇశ్రాయేలుగా - యేసేబును మంచి కొమ్మగా
మార్చి యున్నది నీదు వాక్యమే (నాలో) ॥యే॥

2. పక్షిరాజు యవ్వనమే నాకు ఉన్నది - ఎతైన స్థలములో నా గూడు ఉన్నది
రెక్కలు చాపినేను పైకి ఎగురుదున్-సొమ్మసిల్లకా నిత్యము సాగిపోదును (నాలో)॥యే॥

## 515. యూదా స్తుతి గోత్రపు సింహమా

పల్లవి: యూదా స్తుతి గోత్రపు సింహమా - నమ్మి చున్ననయ్యా కేవలము నేను
నమ్ముచున్నానయ్యా - నమ్మదగిన నీవైపే నమ్మిక యేసయ్యా (2సార్లు)

1. దుప్పినీటి వాగుల కొరకు ఆశపడినట్లు
నీ కొరకు నా ప్రాణము ఎంతో ఆశపడుచున్నది
నాకు సహాయము నీ వలనే - కలిగి యున్నది నిజదైవమా ॥యుదా॥

2. యేసు క్రీస్తు నామము నా యింట పేరు
సర్వపు సత్యము నా ఆహారం
అపోస్తుల బోధలో నడిపింపజేసి - నిత్య జీవము నాకిచ్చినావు ॥యూదా॥

3. పక్షిఉరి నుండి తప్పించు కొన్నట్లు
సంఘశాఖ ఉరి నుండి తప్పించ్చినావు
పరలోకపు గవిని నా సొంతయిల్లు - శ్రేష్టగల పేరు నాకు పెట్టినావు ॥యూదా॥

## 516. పొత్తి గుడ్డలతో చుట్టబడిన

పల్లవి: పొత్తి గుడ్డలతో చుట్టబడిన దేవుని కానుక
ప్రవక్తల నోట పలుకబడిన సజీవ వాక్యమా

అ.ప: నా జీవమా నా యేసయ్యా నా స్తుతి నా ఆరాధన ॥పొత్తి॥

1. పశువుల పాకలో గొఱ్ఱెపిల్లగా జన్మించితివే
గొఱ్ఱెల కాపరులకు అది మహానందమాయెనె
నా జీవమా నా యేసయ్యా నా స్తుతి నా ఆరాధన ॥పొత్తి
2. ఆకాశమందు ఒక తార వింతగా కనిపించెనె
తూర్పు దేశపు జ్ఞానులను నీ వద్దకు అది చేర్చెను
నా జీవమా నా యేసయ్యా నా స్తుతి నా ఆరాధన ॥పొత్తి॥
3. పరలోక సైన్య సమూహములు నిన్ను మహిమ పరచిరె
నిజ క్రిస్మస్‌గా నీకు జోల పాటలు పాడిరి
నా జీవమా నా యేసయ్యా నా స్తుతి నా ఆరాధన ॥పొత్తి॥
4. నీ ప్రేమను వ్రాయుటకు భూమ్యాకాశములు చాలవే
నీ ప్రేమను లిఖించుటకు సముద్రమంత సిరా చాలదే
నా జీవమా నా యేసయ్యా నా స్తుతి నా ఆరాధన ॥పొత్తి॥
5. నీ విమోచించిన ప్రేమయే నా పాటకు మూలమాయెనె
నా ఆయుష్కాలమంతయు ఇదే నాకు చాలునే
నా జీవమా నా యేసయ్యా నా స్తుతి నా ఆరాధన ॥పొత్తి॥

## 517. యేసయ్యా యేసయ్యా

పల్లవి: యేసయ్యా యేసయ్యా
నీవు మాత్రమే చాలయ్యా – నీవు మాత్రమే చాలయ్యా ॥2॥ ॥యేసయ్యా॥
1. జగమంతా నీవేనయ్యా – ఈ సృష్టి నీదేనయ్యా
నీదికానిదేది లేదయ్యా – నీవు లేని స్థలమే లేదయ్యా ॥యేసయ్యా॥
2. మార్పులేని వాడవయ్యా – మహిమ గల వాడవయ్యా
మనసారా ధ్యానింతునయ్యా – తనువునే అర్పింతునయ్యా ॥యేసయ్యా॥
3. నీదు నిత్య కృపయేనయ్యా – నన్ను రక్షించెనయ్యా
నీ మేలులు తలతునయ్యా – నిత్యము స్తుతియింతునయ్యా ॥యేసయ్యా॥

నీవు మాత్రమే చాలయ్యా – నా కన్న తండ్రి నా యేసయ్యా
నీవు మాత్రమే చాలయ్యా – నా అన్నవు నీవే
నీవు మాత్రమే చాలయ్యా – నా కాపరి నీవే ॥యేసయ్యా॥
నీవు మాత్రమే చాలయ్యా– నా ప్రాణము నీవే

## 518. నీ కోసమే నీ కోసమే

పల్లవి: నీ కోసమే నీ కోసమే నా జీవితం నీ కోసమే
నా యేసయ్యా నేను నీ కోసమే ॥2॥
1. నీ జీవము నాలో ఉండగా – నీలో భాగమై నేనుండగా
నిత్యత్వము నా సొంతమాయెగా – నా బ్రతుకంతా నిండు పండుగ ॥నీ కోసమే॥
2. నీ నీడలో నేను విశ్రమించెదా – నీ కౌగిలిలో నన్ను దాచగా
నా ప్రాణాత్మలు హర్షించెగ – నా జీవితమంత ధన్యమాయెగా ॥నీ కోసమే॥

3. నీ ఆత్మ నాపై ఉండగా – నీ కోసం ఫలియించెద నూరంతలుగా
నీ ప్రసన్నత నాపై ఉదయించగా – నిలిచి యుండెద నీకై సాక్షిగా ॥నీ కోసమే॥

## 519. నా వంటి పాపి లేడు

పల్లవి: నా వంటి పాపి లేడు – నీ వంటి పరిశుద్ధుడు లేడు
ఈ ధరలో ఈ మాయ లోకములో.... – ఈ మాయ లోకములో

అ.ప: నీవెంతగ నను ప్రేమించినావు – నేనంతగ నిను బాధించినాను ॥నీవెంతగ॥

1. ముళ్ళ కిరీటమల్లి – నీదు శిరమున పెట్టితిని – నీదు శిరమున పెట్టితిని
కొరడాలతో నీ మేనుపై నే కొట్టి భాధించినాను ॥నీవెంతగ॥

2. నీదు ప్రశాంత మోముపై – ఉమ్మివేసినాను – ఉమ్మివేసినాను
నీదు చేతుల కాళ్ళలో మేకులు దిగగొట్టినాను ॥నీవెంతగ॥

3. నీదు దేహమును బల్లెముతో – నే పొడచి హింసించినాను – నే పొడచి హింసించినాను
నీ ప్రాణ త్యాగమును – గ్రహించనైతిని
నేనెంత పాపినో.... ఓ ప్రభువా...... ॥నీవెంతగ॥

## 520. పాడాలని ఉందయా

పల్లవి: ఆ....ఆ...ఆ...ఆ...ఆ...ఆ....ఆ....
పాడాలని ఉందయా నీ సమాజము మధ్యలో

1. నీవు నా యెడల చూపిన కృపలను – నేను తలంచినపుడు
మౌనముగా ఆ..... ఉండలేక – వ్రాసితిని స్తుతి గీతము
ఆ గీతమే పాడెద నాలో జీవమున్నంతవరకు ॥2॥ ॥పా॥

2. నీవు నా యెడల చూపిన ప్రేమను – నేను తలంచినపుడు
నెమ్మదిగా ఆ........ ఉండలేక ఈ వ్రాసితిని ప్రేమ గీతము
ఆ గీతమే పాడెద నాలో జీవమున్నంతవరకు ॥2॥ ॥పా॥

3. నా యెడల నీ సంకల్పమును.... – నేను తలంచినపుడు
ఊరకనే ఉండలేక – వ్రాసితిని విజయగీతము
ఆ గీతమే పాడెద నాలో జీవమున్నంతవరకు ॥2॥ ॥పా॥

## 521. ఆయనతో నేనుందును

పల్లవి: ఆయనతో నేనుందును – ఆయనలో నేనుందును
ఆ మహిమ యుక్తమైన – జీవితమే నేను కోరుకుందును
ఆ.... హల్లెలూయా... ఆ.... హల్లెలూయా.... ॥2॥ ॥ఆయనతో॥

1. మధ్యాకాశమందు పెండ్లి విందులో – నా........ ప్రియునితో కలసి ॥2॥
పాలుపొందుదును ఆహా పాల్గొందును ॥2॥ ॥ఆ...హల్లెలూయా॥

2. ఈ భువియందు వెయ్యేండ్లు పాలనలో... – నా రాజుతో కలిసి ... నా రాజుతో కలిసి
పరిపాలింతును ఆహా.... ఏలికగానుందును ॥2॥ ॥ఆ...హల్లెలూయా॥

3. పరదైసు నందు నిత్యత్వములో – నా... తండ్రితో కలసి... నా తండ్రితో కలిసి
జీవింతును ఆహా... నిత్యము జీవింతును ॥2॥ ॥ఆ...హల్లెలూయా॥

## 522. నేను నమ్మిన నా యేసుని

పల్లవి: నేను నమ్మిన నా యేసుని మరి ఎన్నడు విడనాడను
నిలిచి యుండెదను ఆయన వెనుకనే
సాగిపోవుదును – ఆయన బాటనే ॥2॥ ॥నేను॥

1. దు:ఖములో నన్ను మరువలేదు – శ్రమలో కూడా నన్ను విడువలేదు
ఓ ప్రేమా... శాశ్వత ప్రేమా.... నా యేసు ప్రేమ ॥2॥ ॥నేను॥
2. ఆపత్కాలములో నాకు దూరంగా లేదు – అపనిందలలో నన్ను దాటిపోలేదు
ఓ ప్రేమా.... శాశ్వత ప్రేమా... నా యేసుప్రేమ ॥2॥ ॥నేను॥
3. రోగములో నన్ను తృణీకరించలేదు – బలహీనతలో నాకు వేరుగా లేదు
ఓ ప్రేమా... శాశ్వత ప్రేమా... నా యేసుప్రేమ ॥2॥ ॥నేను॥
4. ఒంటరిగా నన్ను వదలలేదు – దరిద్రునిగా నన్ను వుంచలేదు
ఓ ప్రేమా ... శాశ్వత ప్రేమా... నా యేసుప్రేమ ॥2॥ ॥నేను॥

## 523. ప్రశాంత వదనుడా

పల్లవి: ప్రశాంత వదనుడా – నీ మోము కనబడనిమ్ము
అతి సుందరుడా – నీ స్వరము వినబడనిమ్ము
నా హృదయము – నీకే అర్పించెదా... ॥2॥ ॥ప్రశాంత॥

1. నిను చూసినా కనులే .... ధన్యమైనవి
నీ స్వరము వినినా చెవులే.... శ్రేష్టమైనవి...
నా హృదయము – నీకే అర్పించెదా... ॥2॥ ॥ప్రశాంత॥
2. నిను ప్రకటించి పాడిన పెదవులే... ధన్యమైనవి
నీ కర్పించిన తనువే .... శుద్ధమైనది....
నా హృదయము – నీకే అర్పించెదా..... ॥2॥ ॥ప్రశాంత॥
3. నీ సేవ చేయు చేతులు..........ధన్యమైనవి
నీ కొరకై పరుగెత్తె పాదములే ........ సుందరమైనవి....
నా హృదయము – నీకే అర్పించెదా..... ॥2॥ ॥ప్రశాంత॥

## 524. నీతో ఉండుటయే నీ సేవ చేయుటయే

పల్లవి: నీతో ఉండుటయే నీ సేవ చేయుటయే
నాకెంతో భాగ్యము అది ఎంతో మహా భాగ్యము
నాయేసయ్య ఈ పరిచర్య నీ దానమే ॥నీతో॥

1. తలంచిన కార్యములను చేసి చూపితివే
నాతో వున్నావని నిశ్చయత నిచ్చితివే....
నాకెంతో భాగ్యము ॥నీతో॥

2. సువాసన ధూపముగా నా సాక్ష్యము మార్చితివే
నలిగిన ఈ తనువు ద్వార మహిమనొందితివే
నాకెంతో భాగ్యము ॥నీతో॥

3. నా జీవిత యాత్రలో అద్భుతములు చేసితివే
తల్లడిల్లిన వేళలో నా తో మాట్లాడితివే...
నాకెంతో భాగ్యము ॥నీతో॥

4. ఎవరు నా చేయి విడిచిన నా చెంత నిలిచితివే
నాకు అండ బలమున్న దిక్కు నీవైతివే.....
నాకెంతో భాగ్యము ॥నీతో॥

## 525. వర్తమానము ఇది వధువు

పల్లవి: వర్తమానము ఇది వధువు కాలము – క్రీస్తు యేసుని దివ్య రాకడ సమయము
నీ దినమును దాని వర్తమానమును – గుర్తించుము నీవు గమనించుము
గ్రహియించుము నీవు గైకొనుమా సోదరా... సోదరీ ॥వర్త॥

1. నోవాహు కాల వర్తమానము న్యాయపు తీర్పు
రక్షణ ఓడలేనికి వచ్చిన లేదే తీర్పు
భక్తిహీనులకు కలదు నిత్యదండన – నీతిమంతులకు కలదు నిత్య జీవము ॥వర్త॥

2. మోషే కాల వర్తమానము ధర్మశాస్త్రము
విమోచింపబడిన జనులే దేవుని స్వాస్థ్యము
అరణ్యములో శవములైరి అవిశ్వాసముచే – నిత్యజీవము త్రోసి నశించిపోయిరి॥వర్త॥

3. అంత్యకాల వర్తమానము వధువు సిద్ధపాటు
లవొదికయు సంఘమునకు సరిదిద్దుబాటు
నీతికరణ – శుద్ధీకరణ – ఆత్మ బాప్తీస్మం
సంఘకాలములలో ఇవ్వబడిన సందేశం ॥వర్త॥

## 526. వినము వాక్యమును గుర్తించుము

పల్లవి: వినము వాక్యమును గుర్తించుము దైవస్వరమును
ప్రకటించుము సువార్తను పోరాడుము అపోస్తుల బోధకై

1. దైవ వాక్యమే సత్యము
వాక్యము కానిది అసత్యము
వాక్యముతో నిలిచినదే సంఘము
వాక్య ప్రకారము కానిది అబద్దము
మోసపోకుమా సంఘమా
కఠినపరచుకోకు నీ హృదయము ॥వినుము॥

2. అపోస్తుల బోధయే సత్యము
క్రీస్తు వాక్యమును వారికిచ్చెను

అపోస్తులు ప్రవక్తలు వేసిన పునాదిపై
లేనిది కాదు నిజ సంఘము
మోసపోకుమా సంఘమా
వెక్కిరించబడడు నీ దేవుడు ॥వినుము॥

3. వాక్యమే మనము మూలము
వాక్యమే మనము సాక్ష్యము
వాక్యమే మనకు జీవము
వాక్యమే మనకు ఆహారము
లేఖనములను పరీక్షించుడి
అందు నిత్యజీవము కలదు ॥వినుము॥

## 527. సంఘమా సంఘమా సంఘమా

పల్లవి: సంఘమా సంఘమా సంఘమా
సమ్మతించి ప్రభు మాటను వినుమా
మారుమనస్సు పొందుమా
ప్రభుచెంతకు చేరుమా ॥సంఘమా॥

1. ముందు నీ యందు వాక్యముండెను – దేవుని నీతి నీలో నివసించెను
ఇప్పుడైతే నీలో అసత్యము ఉన్నది
నికోలాయితుల క్రియలు నీలోనే ఉన్నవి ॥సంఘమా॥

2. దేవునికి ప్రధానము చేయబడితివే – నైసిన్ కౌన్సిల్ సభలో పడిపోతివే
ఆచారములు నిన్ను అలుముకున్నవి
రాజకీయముతో వివాహమాడితివే ॥సంఘమా॥

3. ఏడు సంఘములతో ప్రభువు పలుకుచుండెను
ప్రేమిస్తున్నాను గనుక గద్దించుచున్నానని
నులివెచ్చని స్థితిలోనికి నీవు దిగజారితివే
ప్రభువు తన నోట నుండి ఉమ్మివేయదలచెనే ॥సంఘమా॥

## 528. నీవే నారాజువు నీవే

పల్లవి: నీవే నారాజువు నీవే నా ప్రభుడవు
నీవే.... నీవే......... నా దేవుడవు నీవే.... ఓ........ ఓ...... ॥2॥

1. భూమిపైన పశువులు నీవే భూమిపైన పంటలు నీవే
సముద్రములు జీవులు నీవే... నీవే... అన్ని నీవే ॥2॥
ఏమి ఇవ్వగలను ఏమి ఇవ్వగలను.... – ఏమి ఇవ్వగలను యేసయ్యా

2. విలువ పెట్టి నన్ను కొన్నావు అయినా స్వేచ్ఛను ఇచ్చావు
ప్రతిగా ఇచ్చేందుకు ఏమి ఉన్నది నాకెమున్నది
మనస్సు ఇవ్వగలను మనస్సు ఇవ్వగలను
మనస్సు ఇవ్వగలను యేసయ్యా

## 529. అరణ్యా యాత్రలో విసిగినావో

పల్లవి: అరణ్యా యాత్రలో విసిగినావో బాటసారి
చూడవోయి యేసువైపు ఒక్కసారి పాదచారి
మోయలేని నీదు భారం మోసి చేర్చున్ ఆవలితీరం ॥అరణ్యా॥

1. రాయి బరువు ఇసుక భారం వీటికన్నా బ్రతుకు దూరం ॥2॥
ఈడ్వలేని సంసారం మూటబరువైనా రుణము
కలిగెడు ప్రతి బాధనుండి విడిపించున్ తండ్రి ॥అరణ్యా॥

2. భూమిరంగా ఫలము నేస్తం నీవు నేను పాత్రధారులం ॥2॥
లోకులంతా పోవు మార్గం యాత్ర దినముల అనంతరం
వెళ్ళెదం మనమందరం వేరొక స్థలమునకు ॥అరణ్యా॥

## 530. అనుదినమూ నీ పాద సేవ

ప॥ అనుదినమూ నీ పాద సేవ చేసేదనేసయ్యా
యేసయ్యా - యేసయ్యా

1. సృష్టికర్తా నిను నే మరచి - సృష్టినే కొలిచితినయ్య
భ్రష్టుడనైతిని నష్టపోతిని శిక్షకు పాత్రుడనైతిని
నూతన సృష్టిగా నను చేయుటకే ॥2॥
యాతన పడితివా సిలువ మానుపై ॥2॥ ॥అనుదినమూ॥

2. అనుక్షణమూ నను కాపాడుటకె - కునకక నిద్ర పోకుంటివా
అనుదినమూ నను నడిపించుటకె - పరిశుద్ధాత్మను పంపితివా ॥2॥
నింపితివా నను పంపితివా ॥2॥
ఇంపుగ నీ సేవ చేసెదనయ్యా ॥2॥ ॥అనుదినమూ॥

## 531. ఎంత దూరమైన అది ఎంత భారమైనా

ఎంత దూరమైన అది ఎంత భారమైనా ఏసువైపు చూడు
నీ భారమంత తీరు - తీరానికి చేరు

1. నడచి నడచి అలసిపోయినావా - నడువలేక సొమ్మసిల్లి నిలిచిపోయినావా
కలువగిరి దనుక సిలువమోసిన - నజరేయుడేసు నీ ముందు నడువగా॥ఏసు వైపు॥

2. తెలిసి తెలిసి జారిపోయినావా - తెలియరాని చీకటిలో చిక్కుబడినావా ॥2॥
నిశీధిలో ప్రకాశించు చిరంజీవుడే-పరంజ్యోతి ఏసు నీ ముందు నడువగా॥ఏసు వైపు॥

## 532. క్రైస్తవుడా - సైనికుడా

ప॥ క్రైస్తవుడా - సైనికుడా బలవంతుడా - పరిశుద్ధుడా
కదలిరావోయ్ - నీవు కదలిరా

అ॥ జాలరీ - మనుష్యులపట్టు జాలరీ
ఆత్మలకాయు కాపరి - అమృత మందించే ఆచారి
యేసుకై జీవించే పూజారి

1. సిలువే నీ స్థావరము - శ్రమలే నీ సైన్యము
సహనమే నీ ధైర్యము - సాక్ష్యమే నీ విజయము ॥క్రైస్తవుడా॥

2. సత్యమే నీ గమ్యము - సమర్పణే నీ శీలము
యేసే నీ కార్యక్రమం - ప్రేమే నీ పరాక్రమం ॥క్రైస్తవుడా॥

3. దేశంలో విదేశంలో - గ్రామంలో కుగ్రామంలో
అడవులలో కొండలలో - పని యెంతో ఫలమెంతో ॥క్రైస్తవుడా॥

4. సిద్ధాంతపు గట్టు దుమికిరా - సాకులనె మెట్టులు దిగిరా
దీనుడకడు ధన్యుడా - విధేయుడా - అజేయుడా ॥క్రైస్తవుడా॥

5. వాగ్దాన భూమి స్వతంత్రించుకో
అధ్వాన్నపుటడివి దాటి ముందుపో
నీ ఇల్లు పెనూయేలు నీ పేరే ఇశ్రాయేలు ॥క్రైస్తవుడా॥

6. త్యాగమే నీ క్షేమము - ప్రార్థనే నీ యౌవ్వనము
వాక్యమే నీ బాణము - విశ్వాసమే ఉద్యమము ॥క్రైస్తవుడా॥

7. జయించినీ శరీరాన్ని - ధరించుకో శిరస్త్రాణాన్ని
బంధించు విషపు సర్పాన్ని
బోధించు యేసు పథకాన్ని ॥క్రైస్తవుడా॥

## 533. చాలునయ్యా నీ కృపా యేసయ్యా

ప॥ చాలునయ్యా నీ కృపా యేసయ్యా అనుదినం
యేసయ్యా నీ ప్రేమ వర్ణింప చాలనయ్యా

1. హింసకుడనైన నన్ను దయతో కాపాడినావు
దూషకుడనైన నన్ను ఎంతో సహించినావు
యేసయ్యా నీ మనసు వర్ణింప చాలనయ్యా

2. అపరాధి నైన నేను చచ్చిన వాడనయ్యా
క్రీస్తుతో కూడా నన్ను బ్రతికించి నా యేసయ్యా
యేసయ్యా నీ కృపను వర్ణింపగ చాలనయ్యా

3. నిర్దేవుడనైన నన్ను దయతో మన్నించినావు
దూరస్తుడైన నన్ను పిలిచి ఓదార్చి నావు
యేసయ్యా నీ ఋణము చెల్లింపగా చాలనయ్యా

## 534. జ్ఞానులు ఆరాధించిరయా

ప॥ జ్ఞానులు ఆరాధించిరయా - నిను కరుణగల యేసువా ॥4॥
యేసు రక్షకుడా నా ప్రాణ స్నేహితుడా ॥6॥

1. ఆదాము దోషము అంతముచేయను - అవనిని వెలసిన ఆశ్చర్యకరుడా
అసువులు బాయను అవతరించిన - కరుణగల ఏసువా
యేసు రక్షకుడా నా ప్రాణ స్నేహితుడా ॥జ్ఞా॥

2. మార్గము నీవే సత్యము నీవే జీవము నీవే నా ప్రియుడా
అర్పించెదనూ సర్వస్వము - కరుణగల ఏసువా
యేసు రక్షకుడా నా ప్రాణ స్నేహితుడా ||జా||

## 535. దైవసుతుడు క్రీస్తుపరము

ప|| దైవసుతుడు క్రీస్తుపరము వీడి వచ్చేన్ దారి తప్పిన మానవాళిని
వెదకి రక్షింపన్ నిత్యజీవముకై

1. కలువరిలోన రుధిరము కార్చె - కలుషమునెల్ల కడుగును
ప్రభువు కరుణగల యేసే - ఓహెూ యేసే రక్షకుడు రక్షకుడు యేసే

2. రాజులకైనా - దాసులకైనా ధీరులకైనా దీనులకైనా రక్షకుడు ఏసే
ఓహెూ యేసే రక్షకుడు రక్షకుడు యేసే ||దైవ||

3. ధనికులకైనా దరిద్రులకైనా జ్ఞానులకైనా మూర్ఖులకైనా
రక్షకుడు యేసే ఓహెూ యేసే రక్షకుడు రక్షకుడు యేసే ||దైవ||

4. మార్గము యేసే జీవము యేసే సత్యము యేసే రక్షకుడేసే
సర్వము యేసే, ఓహెూ యేసే రక్షకుడు రక్షకుడు యేసే ||దైవ||

## 536. దినములు చెడ్డవి గనుక

దినములు చెడ్డవి గనుక ఓ క్రైస్తవా
సమయము పోనీయకుమా ఓ నేస్తమా

1. ఏసుని ఎరుగని నరులు ఎందరో నశించిపోగా - ఆ ఏసు నీలో నుండ నిదురింతువా
ఏసురాజు నిను పిలువ - జాగుచేతువా - ఓ నేస్తమా ||దిన||

2. సత్యము ఎరుగని నరులు సంత వీధులలో తిరుగ
ఆ సత్యమే నిన్ను విడిపించగా - సత్యసాక్షివై సాగ సాకులేలనో
ఓ నేస్తమా మేలుకో నేస్తమా మేలుకో ||దిన||

## 537. నీ రాక నిజమయ్య దేవా

ప|| నీ రాక నిజమయ్య దేవా - హృదయంబు నర్పింతునయ్యా
నా హృదయంబు నర్పింతునయ్యా ||2 సార్లు||

1. పలుమార్లు నేను పడిపోతినయ్యా - పరిహాసమాయే నా జీవితం
పరమాత్ముడా నన్ను పరికించవా ||నీ||

2. నిను వీడి నేను మనలేను స్వామీ - బలహీనుడను నేను దేవా
బలవంతుడా నన్ను బ్రతికించవా ||నీ||

## 538. నీ నామమే పాడెదన్ దేవా

ప|| నీ నామమే పాడెదన్ దేవా - నీ వాక్యమే చాటెదన్

1. హీనుడనై నీ దారి నెరుగక దూరముగా నే పోగా - దీనుడవై నా దారివి నీవై
భారము మోసితివే - తీరము చేర్చితివే

అ॥ ప్రేమ పూర్ణుడా - నా ప్రాణనాథుడా

2\. సత్యము నమ్మక గమ్యము గానక
అమ్ముడు పోతినయా - సత్యము నీవై బెత్తము చూపక
నెత్తురు కార్చితివే - నా మత్తును బాపితివే

అ॥ ప్రేమపూర్ణుడా - నా ప్రాణనాథుడా

3\. చచ్చిన నాకు నిత్యత్వము నీయా - నిచ్చెన వైతివయ్యా
మృత్యుంజయుడా - పచ్చని నీ ప్రేమ
ఎచ్చట జూతునయా - నా ముచ్చట నీవేనయ్యా

## 539. నీతి సూర్యుడా యేసు

నీతి సూర్యుడా యేసు - ప్రాణ నాథుడా రావయ్యా
నిన్నా నేడు ఏకరీతిగా ఉన్నావా - ఎన్నడైన నన్ను మరచిపోయావా

ప॥ హల్లెలూయా - నిన్న నేడు ఏకరీతిగా ఉన్నావా
హల్లెలూయా - ఎన్నడైన నన్ను మరచపోయావా

1\. యుగయుగములకు ప్రభువా - తరతరములకు రాజువా
శరణటంచు నిన్నూ వేడా - కరములెత్తి నిన్నూ పిలువా
పరమతండ్రి నన్ను చేరవచ్చావా ॥నిన్న నేడు॥

2\. వేల్పులలోనే ఘనుడా - పదివేలలో అతి ప్రియుడా
కృపాసత్య సంపూర్ణుడా - సర్వశక్తి సంపన్నుడ
పరమతండ్రి నన్ను చేరవచ్చావా - ప్రేమ పూర్ణుడా - నా ప్రాణనాథుడా॥నిన్న నేడు॥

## 540. నీవే నీవే

ప॥ నీవే నీవే - నీవే నీవే నీవే

1\. ఉన్నవాడనువాడవు నీవే - నన్ను కొన్నవాడవు నీవే ॥2॥
రానున్నవాడవు నీవే - కన్నావు నీవే మన్నావు - నీవే హోసన్నా నీవే ఆ.....

2\. మార్పులేనివాడవు నీవే - నన్ను మార్చువాడవు నీవే ॥2॥
తీర్పు తీర్చువాడవు నీవే - కన్నావు నీవే - మన్నావు నీవే - హోసన్నా నీవే ఆ....

3\. బలియైనవాడవు నీవే - విడిపించువాడవు నీవే
నడిపించువాడవు నీవే - శక్తియు నీవే సారథి నీవే చుక్కాని నీవే ఆ... ॥నీవే॥

## 541. నా చంద్రుడెన్నడు - క్షీణించడూ

ప॥ నా చంద్రుడెన్నడు - క్షీణించడూ
నా సూర్యుడెన్నడు - అస్తమించడూ
కరుణామయుడమ్మ - కలువరి నాథుడమ్మా
కారణ జన్ముడమ్మా - నా ప్రాణా నాథుడమ్మా

1. కన్నీరైన - కడగండ్లయినా - కాటకమయినా - ఖడ్గమే అయినా
కనికరము చూపుటకు కదలివచ్చు - నారాజు
సమాధానమిచ్చుటకు సాగివచ్చు - నాయేసు
కరుణామయుడమ్మా - కలువరి నాధుడమ్మా
కారణ జన్ముడమ్మా - నా ప్రాణా నాధుడమ్మా ॥నా॥

2. నా దేవుడే నా నిత్యమైన వెలుగు - తరతరములకు సంతోషమొలుకు
నా భూషణమూ - నా దర్శనమూ - నా ఒంటరి తనము - వేయిమందగును
ఉన్నత దుర్గమమ్మా - నా పెన్నిధి యేసేనమ్మా
సన్నుతి చేయరమ్మా - ఆ సన్నిధి చేరరమ్మా ॥నా॥

## 542. ప్రేమా యేసు ప్రేమ ప్రేమా

ప॥ ప్రేమా యేసు ప్రేమ ప్రేమా దివ్య ప్రేమ

అ॥ పరిశుద్ధుని ప్రేమ పరిపూర్ణుని ప్రేమా

1. నన్ను మార్చుకొన్నా - కలువరి ప్రేమ
నన్ను చేర్చుకున్నా తండ్రి ప్రేమ - నన్ను ఓర్చుకున్నా నా దేవుని ప్రేమా
నన్ను తీర్చిదిద్దే పరిశుద్ధుని ప్రేమ - పరిపూర్ణుని ప్రేమ ॥పరి॥

2. నేను పుట్టకముందే - నన్ను చూచిన ప్రేమ
నేనే గిట్టకముందే - నన్ను పిలిచిన ప్రేమ
నేను పడకముందే - పట్టుకున్న ప్రేమ
నేను ఏడ్వకముందే - నన్ను ఎత్తుకున్న ప్రేమ
నన్ను హత్తుకున్న - ప్రేమ ॥పరి॥

3. నా కోసము వచ్చిన ప్రేమ - నా ఋణమును దీర్చిన ప్రేమ
నా వాకిట నిలిచిన ప్రేమ - నాలో నివశించె ప్రేమ
నా లోగిట నడిచిన ప్రేమ - నా అక్కర నెరిగిన ప్రేమ
నా ఆకలి తీర్చె నన్ను కన్న ప్రేమ - ఏసన్న ప్రేమ ॥పరి॥

## 543. ప్రార్థించుచుంటివా విశ్వాసి

ప॥ ప్రార్థించుచుంటివా విశ్వాసి ప్రార్థన మరువకుమా పరదేశీ

1. ప్రార్థనే నీ పాప భార మెల్లదించెనే
పరుని దాస్య బంధములను త్రెంచి వేసెనే
పరిశుద్ధుని చెంతచేర్చెనే - ప్రాణమునకు సేదదీర్చెనే ॥ప్రా॥

2. ప్రార్థనే పరదేశమందు నిన్ను బ్రతికించెనే
ప్రార్థనే ఎడారిలో దాహమీయునే
ప్రార్థనే నిన్ను నడుపునే - ప్రార్థనే కడకు చేర్చునే ॥ప్రా॥

3. ప్రార్థనే పరిశుద్ధ సీమ ప్రేమగీతము
ప్రార్థనే ప్రార్థించు ఏసు నామ సంకీర్తనం
ప్రార్థనే ప్రభుని కాహ్వానము - ప్రార్థనే తండ్రి సోపానము

4. ప్రార్థనే పనివానిచేత ప్రేమపతాకము
ప్రార్థనే పరలోక రాజ్య విజయ శృంగనాదము
ప్రార్థనే విప్లవ పాఠము - ప్రార్థనే పోరాట నియమము ॥ప్రా॥

5. ప్రార్థనే పరలోక నిధిని తెరచు తాళము
ప్రార్థనే ప్రభునుండి మనము పొందుసూత్రము
ప్రార్థనే క్షేమ మందిరము - ప్రార్థనే ప్రేమప్రాకారము ॥ప్రా॥

## 544. పరిశుద్ధుడా నీకే స్తుతి

ప॥ పరిశుద్ధుడా నీకే స్తుతి స్తోత్రముల్ - పరిశుద్ధుడా - పరిశుద్ధుడా ॥2॥
పరిశుద్ధుడా నీకే స్తుతిస్తోత్రముల్ - స్తుతి స్తోత్రముల్

1. నీతి సూర్యుడా నీకే స్తుతి స్తోత్రముల్ - నీతి సూర్యుడా - నిర్మలాత్ముడా
నిత్య తేజుడా - నీకే స్తుతి స్తోత్రముల్ - స్తుతి స్తోత్రముల్ ॥3॥ ॥పరి॥

2. అద్వితీయుడా - నీకే స్తుతి స్తోత్రముల్ - అద్వితీయుడా - అమరవీరుడా
విశ్వనాధుడా నీకే స్తుతి స్తోత్రముల్ - స్తుతి స్తోత్రముల్ ॥3॥ ॥పరి॥

3. ప్రేమపూర్ణుడా నీకే స్తుతి స్తోత్రముల్ - ప్రేమ పూర్ణుడా - దవళవర్ణుడా
రత్నవర్ణుడా నీకే స్తుతి స్తోత్రముల్ - స్తుతి స్తోత్రముల్ ॥3॥ ॥పరి॥

## 545. మనసు, మనసు - కలిసినే

మనసు, మనసు - కలిసినే - నా ఆశతీరెనే
మనసు వింతగ మారెనే - నా యేసు నాలో వెలసెనే

అ.ప. యేసు రక్తమే జయము, సిలువ రక్తమే జయము
యేసు రక్తమే జయము, సిలువ రక్తమే జయము
యేసు భక్తులకు జయము యేసుకే జయము జయము
యేసు భక్తులకు జయము యేసుకే జయము జయము ॥యేసు॥

1. మనిషిని మనిషిగా బ్రతకనైతిని - మనసున నెమ్మది ఎరుగనైతిని ॥2॥
మహోపకారా, మనుజావతారా,
సిలువపై ఘోర మరణమొందావా
నా కోసమే - నాథా - నా కోసమే ॥2॥
యేసు రక్తమే జయము, సిలువ రక్తమే జయము
యేసు భక్తులకు జయము యేసుకే జయము జయము ॥యేసు॥

2. నీవు లేకనే చెదరిపోతిని - నిన్ను విడచినే అలసిపోతిని
నను పిలిచినావా - నను చేరినావా
నీ రుదిర దారలే - చిందించినావా
నా కోసమే నాథా - నా కోసమే ॥యేసు॥

## 546. స్తోత్రించెదనయ్యా - యేసయ్యా

స్తోత్రించెదనయ్యా - యేసయ్యా - కీర్తించెదనయ్యా
నీవు చేసిన మేలులకు - నీ ఋణము తీర్చగ చాలనయ్యా ॥స్తోత్రి॥

1. ఆది అంతము లేనివాడా - అల్ఫా ఓ మేగా ॥2॥
ఆశ్చర్యకరుడా యేసయ్యా ఆలోచన కర్త ॥2॥
నీవు చేసిన మేలులకు నీ ఋణము తీర్చగ చాలనయ్యా ॥స్తోత్రి॥

2. చావు గోతి నుండి నన్ను లేవనెత్తితివి
జిగటయైన ఊబి నుండి పైకి లేపితివి
నీవు చూపిన ప్రేమకు నీ ఋణము తీర్చగ చాలనయ్యా ॥స్తోత్రి॥

3. సిలువ మరణము నొంది నావా నా కొరకేసయ్యా
శ్రమలనన్ని ఓర్చినావా నా కొరకేసయ్యా
నీవు చూపిన కరుణకు నీ ఋణము తీర్చగచాలనయ్యా ॥సోత్రి॥

4. మరణమున్ జయించినావా పునరుద్ధానుడా
నా కొరకే దిగివచ్చినావా పరిశుద్ధాత్ముడా
నీ దయా బహుళ్యమును పర్ణించగ నే చాలనయ్యా ॥స్తోత్రి॥

5. విడువను ఎడబాయు నంటివి ప్రాణస్నేహితుడా
కునుకను నిద్రపోనంటివి ప్రాణనాధుడా
నీ సన్నిధి కాంతినినె వర్ణించగనే చాలనయ్యా ॥స్తోత్రి॥

6. రాజునైనా యాజకునిగా నన్ను చేసితివి
ఆశ్చర్యమైన వెలుగులోనికి నన్ను పిలచితివి
నీదు రాజ్యవారసునిగా నన్ను పిలచిన కన్నతండ్రీ ॥స్తోత్రి॥

7. ఏ రీతినె నిన్ను కీర్తింతును ఏమిచ్చి నీ రుణమునే తీర్తును
అనవతరము నిన్నే నే కొలిచెద
అను దినము నా సిలువమోసెద ॥స్తోత్రి॥

## 547. షాలోము రాజా, సర్వాధికారివి

షాలోము  రాజా, సర్వాధికారివి నీవే సైన్యములకధిపతివి నీవె
సత్యము జీవము నీవే, నా మార్గము సర్వము నీవె
ఏసయ్యా నా ఏసయ్యా ॥2॥ ॥షాలోము॥

1. అబ్రహాము నిను నమ్మగా నీ జనముగా చేసినావే
హాగరు ఆశలు అరికట్టినావే శారా కన్నులు తెరిపించినావె ॥2॥
ఏసయ్యా...... నా ఏసయ్యా ॥షాలోము॥

2. నిను నమ్మిన జనులను ఎన్నడు విడువ నంటిని ॥2॥
ఆరిన నేలను నడిపించినావె - అడవిలో మన్నాను - కురిపించినావే ॥2॥
ఏసయ్యా....... నా ఏసయ్యా ॥షాలోము॥

3. నిను నమ్మిన యోబును నిండుగా దీవించినావె
వ్యాధులు నిందలు వేధించినా, భార్యాబంధువులు శోధించినా
ఏసయ్యా........ నా ఏసయ్యా ॥షాలోము॥

## 548. హల్లేలూయా నా యేసయ్యా

ప: హల్లేలూయా నా యేసయ్యా - హల్లేలూయా నా యేసయ్యా
హల్లేలూయా నా యేసయ్యా - హల్లేలూయా నా యేసయ్యా
ప్రాణానాథా నిన్నే చూడ వేచి యుంటిని - నీ.... సన్నిధిలో, నీ వాక్య వెలుగులో॥2॥

1. నీ వాక్యమే నా జీవాహారం - నీ నామమే నా ప్రాణాదారం
యేసయ్యా యేసయ్యా - యేసయ్యా నా యేసయ్యా
నీ ఉపదేశమును నాథా - నిరతము వెదకెదను
నిలకడగా నుందును ॥హల్లెలూయా॥

2. రాజుల ఎదుట నే సిగ్గుపడక - నీ శాసనమే మాట్లాడెదను
నిర్భంధము లేకనే నాథా - నిను హర్షించెదను
నిను ఘనపరచెదను ।హల్లెలూయా॥

3. నీ కట్టడలే నాకతి ప్రియము - నిండు మనస్సుతో నే పాడెదను
నీ సన్నిధి కాంతిలో, నాథా - నిను కొనియాడెదను
నిను భజియించెదను ॥హల్లెలూయా॥

## 549. కలవరపడకు కన్నీళ్ళు రానీయకు

కలవరపడకు కన్నీళ్ళు రానీయకు - గతమే వెదకకు
గాయాలనే రేపకు - తొందరపడకు సహనాన్ని పోనీయకు
వాక్యము విడువకు వాగ్ధానములను నీవు మరువకు

1. పగవాడు ఎపుడూ తన మూర్ఖపు తలపులతో - హింసను ద్వేషమునే యోచించును॥2॥
ఏది నీవు విత్తెదవో అదే నీవు కోసెదవు - ఏది ఆలోచించెదవో అదే పొందెదవు..॥2॥

2. నీలోని కోపం నిన్నే దహియించును - ఎన్నో జగడములకు తొలిచ్చును ॥2॥
ప్రేమమూర్తి నీకోసం సిలువలో మరణించగా - ఆ ప్రేమ సారాంశం గ్రహియించవా..

## 550. మనుష్యుల భాషలతో

మనుష్యుల భాషలతో దేవదూతల భాషలతో - మాటలాడిననూ ప్రార్థించిననూ
ప్రేమలేని వాడినైతే ఫలితం లేదు - ప్రేమయనే ఆత్మఫలం ఫలియించుము నీవు

1. ప్రవచించు కృపావరములు కలిగియున్నను
గొప్ప మర్మముల జ్ఞానమంత ఎరిగియున్నను ॥ప్ర॥

2. బీదల పోషణకై తన స్వాస్థ్యమంతా యిచ్చి
కాల్చబడుటకు శరీరము అప్పగించినా

## 551. ఆకాశవాసి యేసయ్య

ఆకాశవాసి యేసయ్య - మహాకాశవాసి యేసయ్య (2)
నీకే స్తోత్రము నీకే స్తోత్రము (2)
నాకై నరునిగ వచ్చి - నను గావ రుధిరము నిచ్చి
నాకు మారుగా మరణించి - నాకు రక్షణ నిచ్చే
యేసునాథా శరణం నా జీవనాథా శరణం - నా ముక్తిదాత శరణం శరణం॥ఆకాశ॥

1. దప్పిగొన్న దుప్పిని బోలి నీటివాగులు వెదకు చూసావా
నన్ను వెదకి దాహం తీర్చిన దేవా - ఆ జీవ జలముల ఊటవు నీవే కదా...॥యేసుశర

2. రాజుతున్న అగ్నికి నేను జారుతున్న సమయములోన
చేయి చాచి నన్ను రక్షించావు - ఆ నరకయాతన నుండి తప్పించావు ॥యేసు॥

## 552. సీయోను పురమా సర్వోన్నతుని

సీయోను పురమా సర్వోన్నతుని - శృంగారపురమా సీయోను పురమా
శాశ్వతముగ దైవ సంకల్పంబైతివి - స్వర్ణాలంకార సీయోను పురము
సతతము నీకే ఆరాధన భాగ్యము

1. షాలోము రాజు సంతోషముగా సంధించెను నిన్ను
షాలోము రాజు - అర్పించెను నీకై అబ్రహం కుమారుని
స్వర్ణాలంకార - సీయోను దావీదు పట్టణమనబడెదు

2. ఉత్తర దిక్కున - ఎత్తయిన శృంగార నగరమా
ఉత్తర దిక్కున - సర్వభూమికి సంతసమిచ్చుచున్నావు
స్వర్ణాలంకార సీయోను - రమ్యముగా రంజిల్లు నగరమా

3. నీ నగరులయందు - నివసించుచున్నాడు నీ ప్రభువు
నీ నగరులయందు - రాజులు కూలిరి నీ తేజము జూచిరి
స్వర్ణాలంకార సియోను - భ్రమపడి త్వరగా పరుగెడిపోయిరి

## 553. ప్రభు మొరవినవా

ప్రభు మొరవినవా (2) నీ కొరకే నే వెదకేను దేవా
నాకొకసారి కనిపించరావా

1. నాదు ప్రాణము తల్లడిల్లగ - భూదిగంతముల నుండియేగా
మొఱ్ఱ పెట్టుచుంటిని నీకేగా ॥నీ కొరకే॥

2. ఎక్కలేని ఎత్తైన కొండ - ఎక్కించుము నను పరిశుద్ధకొండ
చక్కని ప్రభునీ మోము జూడ

3. మిత్రుడా నాకాశ్రయమీరే - శత్రువుల యెడ
నా కోట నీవే - స్తుతికి కారణభూతుడ నీకే

4. వెగటు గల్గె ఈ లోకమేగా - యుగయుగాల నీతో నుండగా
నీ గుడారములో నేనుందునుగా

## 554. కరుణించి తిరిగి

కరుణించి తిరిగి సమకూర్చు ప్రభువా - క్షమాపణ నిను వేడుచున్నాను

1. దావీదు రాజు దీనుడై వేడ - అవనిలో పొందిన నష్టములన్నియు
దేవా నీవు - సమకూర్చితివే..(2) ||క||

2. శత్రు సమూహపు కుతంత్రములతో - బొత్తిగ నేను నష్టపడితిని
మిత్రుడేసులో సమకూర్చుము తండ్రి

3. పసరు చీడ గొంగళి పురుగుల - నాశనము చేసిన పంటను
కూర్చుము - యేసు ప్రభు నిన్ను వేడుచున్నాము

4. ప్రేమ సంతోషానందములు - ప్రధానయాజకా పోగొట్టుకొంటిని
ప్రేమతో నీవు సమకూర్చుము

5. పాపపు విషముతో నా పాత్ర నిండెను - ప్రభుయేసుండను
పిండిని కలుపుమా - పాప మరణమును తొలగించుము

## 555. సీమోను... సీమోను...

ప|| సీమోను... సీమోను...
అందరికన్నా మిన్నగా - అందరికన్నా మిన్నగా
ప్రేమించుచున్నావా - నన్ను ప్రేమించుచున్నావా
ఔను ప్రభో ప్రేమించుచున్నాను - నిన్ను ప్రేమించుచున్నాను

1. కనులు ఇపుడె తెరిచినవి కొన్ని - ముక్కు పచ్చలారనివి కొన్ని
తల్లి పాలు విడువనివి కొన్ని - ఈ లోకమే తెలియనివి కొన్ని
ఈ మూగ గొర్రెలన్నిటినీ తల్లిని మించిన ప్రేమతో నీవు మేపవా
ఈ గొర్రె పిల్లన్నిటినీ తల్లిని మించిన ప్రేమతో నీవు కాయవా

2. పులులు మేకలు లేని చోట కాలు జారు స్థలము లేని చోట
దారి దొంగలు లేని చోట - దారి తప్పిమారి హోని చోట
ఈ మూగగొర్రెలన్నిటిని తల్లిని మించిన ప్రేమతో నీవు కాయవా

3. ఈర్ష్య ద్వేషములకు లోను కాక - ప్రేమనే హృదయమందు నిలిపి
స్వార్థ బుద్ధి సుంతైన లేక - ప్రభు యేసు నేనుందలోన జూచి
నీకప్పగించిన బాధ్యత - వాక్యప్రత్యక్షత జరిపించవా

## 556. పరమున ఆలయం నిరతం నీవెగా

పరమున ఆలయం నిరతం నీవెగా
సరిసాటి లేదు ప్రభువా
నీ సన్నిధి కాంతికి గొర్రెపిల్ల మహిమకు

1. పరమ రాజ్యమందు క్రీస్తు భక్తులంతా - ధవళాహాసనమునా నీతి రాజును
స్తుతియించి స్తోత్ర గానం దినమెల్ల చేతురు

2. స్వర్ణకాంతులందు ధకార్యకాంతములతో జీవజ్యోతిగా దేవదేవుడు
ప్రజ్వలించు నిత్యము గొఱ్ఱెపిల్ల దీపము
ఉండదు దు:ఖముండును దేవుడు - తుడిచివేయును కన్నీటి బాధలు
ఆది అంతము ఆయనే జీవజలము యేసుడె

## 557. నీ వాక్య సారాంశం సత్యమేదేవా

నీ వాక్య సారాంశం సత్యమేదేవా
నీ వాక్యమే నిత్యం నిలుచును దేవా... (2)

1. బలమైన నీ వాక్యం బ్రతికించే జీవాహారము
కలిగించున్ నాకదియే నా బాధలో నెమ్మది
వెలుగైన నీ వాక్యం తొలగించు చీకటి
చూపించున్ నీ మార్గం నా పాదములకు దీపయై
ఓఓఓఓఓఓ.........ఓఓ.......... ॥నీ వాక్య॥

2. ప్రభావం గల వాక్యం ప్రవేశించు ప్రతివారిలో
స్వస్థపరచున్ శుద్ధి చేయున్ హృదయములను మార్చును
నీ వాక్యం వాడియైన రెండంచుల ఖడ్గము
శోధించున్ ప్రాణాత్మల్ ఓడించు అపవాదిని ॥నీ వాక్య॥

## 558. నా ప్రాణమా యేసయ్యా

నా ప్రాణమా యేసయ్య నాధ్యానమా యేసయ్యా
నా ప్రాణమా నీకే వందనం - నా స్నేహమా నీకే స్తోత్రము ॥2॥
నినునే కీర్తింతును మనసారా ధ్యానింతును

అ.ప॥ హల్లేలూయా హల్లేలూయా హల్లేలూయా - హల్లేలూయా హల్లేలూయా నా యేసయ్యా
నిను విడిచి ఉండలేనయ్యా నా దేవా క్షణమైన బ్రతుకలేనయ్యా

1. సర్వభూమికి మహారాజా నీవే పూజ్యుడవు -నన్ను పాలించే పాలకుడా నీవే పరిశుద్ధుడా
సమస్త భూజనుల స్తోత్రములపై ఆసీనుడా - మోకరించి ప్రబతింతును ॥హల్లే॥

2. మహిమ గలగిన లోకములో నీవే రారాజువు
నీ మహి మహిమతో నను నింపినా సర్వశక్తుడవు
వేవేల దూతలతో పొగడబడుచున్న ఆరాధ్యుడా
మోకరించే ప్రణుతింతుము
హల్లేలూయా హల్లేలూయా హల్లేలూయా నా యేసయ్య

## 559. అనువంత పాపమైన

అనువంత పాపమైన నను అంటనీ
నీ వంటి పరిశుద్ధత నా ప్రభువా
నాకియ్యవా నాకియ్యవా.... - నాకియ్యవా నాకియ్యవా... ॥2॥

1. చిన్న పాపకునని మిన్నకుంటిని - కొంచెమగ్ని కొచ్చెను అడవి అంతయూ
పాపము పరిపక్వమాయెను - విడుదల నీయికా ఈ ఘోర పాపికి

2. త్రోవ తప్పి పోతిని మార్గమెరుగకా - పడిన స్థితినుండి లేవలేకుంటిని
పాపపు ఊబిలో పడియుంటివి - నీ చేయి చాచి విమోచించవా

## 560. యేసయ్యా ఉన్నత దైవమా

యేసయ్య ఉన్నత దైవమా - ఆరాధింతు ఆరాధింతు
అద్భుతముల్ చేయువాడా - ఆరాధింతు ఆరాధింతు
హోసన్నా ఉన్నత దుర్గమా - హోసన్నా హోసన్నా హోసన్నా

1. కనుపాప వలె కాయువాడా - ఆరాధింతు ఆరాధింతు
పక్షిరాజు వలె మోయువాడా - ఆరాధింతు ఆరాధింతు

2. మా ముందు నడిచె అగ్ని స్థంభమా - ఆరాధింతు ఆరాధింతు

## 561. ఇశ్రాయేలు చేయు స్తోత్రములపై

ఇశ్రాయేలు చేయు స్తోత్రములపై - ఆశీనుడా మా యెహోవా.. ॥2॥
నీ వాక్యము పరిశుద్ధమైనది - నీ నామము పూజింపదగినది... ॥2॥

1. నీ మాట సత్యం నీ వాక్కు నిత్యం - నీతి మార్గమనుసరించి నడుచుకొందును ॥2॥
నీదు మహిమ నేను చాటెగ - నీవే మార్గము నీవే సత్యము నీవే నిత్య జీవము

2. ప్రతివాని క్రియలకు జీతమిచ్చుటకు త్వరలో రానున్న యేసు ॥2॥
నమ్మి బాప్తిస్మము పొందువారికి నిత్య జీవమిచ్చు దేవా
నీవే మార్గము నీవే సత్యము నీవే నిత్య జీవము

## 562. నీ రూపం నాలోన

ప॥ నీ రూపం నాలోన ప్రతిబింబమై వెలుగనీ
నీ ప్రేమ నీకరుణ నా హృదిలోన ప్రవహించనీ
రాజువు నీవే కదా నీ దాసుడ నేనే కదా
ప్రభు నీకోసం ప్రతీక్షణం జీవించనీ
నీ రూపము నాలో ముద్రించనీ

1. నా ముందు నీవు ఎడారులన్నీ నీటి ఊటలుగా మార్చెదవే ॥2॥
దు:ఖములో శాంతిని ఇచ్చిన యేసయ్యా ॥2॥
ఆశీర్వాదము నీవే రాజా ॥నీ రూపం॥

2. నా పాప స్వభావం తొలగించుమయ్యా నీ మంచి ప్రేమ నాకియ్యుమా
నీవు కోరేటి ఆలయమై నేను ఉండాలి
హృదయాసీనుడ నాయేసయ్య

2. అంధకారము వెలుగుగ మార్చి శాంతి మార్గములో నడిపెదవే
భయపడినా వేళలో తోడుగ నిలిచెదవే
భుజమును తట్టి నడిపెదవే

## 563. స్తుతియించెదను స్తుతిపాత్రుడా

స్తుతియించెదను స్తుతిపాత్రుడా నిను భజియించెదను
భయభక్తితోను - వందనమయ్యా యేసయ్యా నీకే ప్రబతులు మెస్సియా

1. నీ గుణగణములు పొగడగతరమా - నీ ఘన కీర్తిని పాడనా వశమా
పరలోక సైన్యపు స్తుతిగానములతో - దేవుడా నా స్తుతి అంగీకరించుము

2. నే ఉపకారముల్ లెక్కింపగలనా - నీకు మేనన్నియు వర్ణింపగలనా
నా హృదిగదిలో నివసింపగోరినా - నజరేయుడా నిను హెచ్చింతునయ్యా

## 564. వీచే గాలుల్లో ప్రతిరూపం

వీచే గాలుల్లో ప్రతిరూపం నీవే నీవే నా మంచి యేసయ్యా
ప్రవహించే సెలయేరై రావా నీవు జీవనదివా మము తాకు యేసయ్యా
నీవే నా ప్రాణము నీవే నా సర్వము
నీతోనే కలిసుండాలి నీలోనే నివసించాలి - నీలోనే తరియించాలి ప్రభు ॥2॥

1. నా ప్రియ యేసు నా ప్రాణ నేస్తం నీవు లేకుంటే
నేను జీవించలేను ॥2॥

2. ప్రేమించి నా ప్రాణం నీవే నా నేస్తం కడవరకూ కాపాడే నీవే
నాదైవం - పోషించే నా తండ్రి, నీవే ఆధారం కరుణ గల నీ మనసే
నాకు చాలును - నీ మాటలే నాకు ఉజ్జీవం నీ వాక్యమే జీవచైతన్యం ॥నా ప్రియ॥

3. ప్రతి సమయం నే పాడే ప్రేమగీతం - ప్రతి హృదయం
పాడాలి స్తుతి నైవేద్యమై - నే వెళ్ళే ప్రతి చోట చాటాలి నీ ప్రేమ
నీ సిలువ సాక్షినై నీ ప్రేమను చూపాలి
మాకోసమే నీవు మరణించి - పరలోకమే మాకు ఇచ్చావు ॥నా ప్రియ॥

## 565. సైన్యములకు అధిపతియైన

సైన్యములకు అధిపతియైన - జీవము గల దేవా
యెహోవా - యూదా గోత్రపు సింహమా రాజుల రారాజా
సమాధాన కర్త పరిశుద్ధాత్ముడా
శ్రీ యేసు దేవా వందనం - శ్రీ యేసు దేవా స్తోత్రము

1. రాజుల రాజా ప్రభువుల ప్రభువా - సకల దేవతల
కంటే... అధిక స్తోత్రము నొందదగిన దేవా... (2)
నీకెవరు సాటి యేసయ్య - జీవాధిపతివి నీవేగా

2. ఉన్నతమైన పిలుపుతో పిలిచి - నీ రాజ్యముకై నన్ను
ఒక పాత్రగ జేసి అభిషేకించితివి... (2)
నీ ప్రేమ గీతం పాడెదను - నీ సాక్షిగానే జీవింతును

## 566. అబ్రహాము దేవుని నమ్మెను

అబ్రహాము దేవుని నమ్మెను - అదే అతని నీతియాయెను
విశ్వాసికి విశ్వాసమే మూలాధారం - విశ్వానికి విజయుడేసే రక్షణ మార్గం
నమ్ముకో యేసునీ మార్చుకో నీ జీవితాన్ని
వీడుమూ దుర్నీతిని - పొందుకో ప్రభు నీతిని

1. నీతిమంతుడే లేడు ఈ లోకంలో - నిజదేవుని వెదుకువాడు ఎవడూ లేడు
అందరూ త్రోవ తప్పి చెడిపోయిరి - అద్వితీయ దేవుని మరచిపోయిరి
అందరినీ ప్రేమించే దేవదేవుడు - అరుదైన త్యాగంతో విమోచించెను ॥2॥

2. క్రియల వలన నీతిని పొందలేము - స్వనీతి వలన పరలోకం చేరలేము
క్రీస్తేసు నందలి విశ్వాసము - నీతిమంతులుగా మనలను విమోచించెను
ఆధారం లేకయే అబ్రహం నమ్మెను - అనేక జనములకు తండ్రియాయెను

## 567. రావా యేసయ్య

రావా యేసయ్య - నీవు రావా యేసయ్య
మమ్ములను కొనిపోవ - రావా యేసయ్య
నీ రాక కోసం మేము వేచియున్నాము -
నీ స్వరము కోసం మేము ఎదురుచుస్తున్నాము

1. నీ ప్రేమ వాత్సల్యము మాకు కావాలి - నీ వారసత్వము
మేము కలిగియుండాలి
తల్లిని మంచి ప్రేమను చూపే - తండ్రిని మంచి కరుణను చూపే
నీదు ప్రేమ సహవాసం మాకు కావాలి

2. నీవుండు స్థలమందు మేము వుండాలి - నీతోనే కలకాలం మేము జీవించాలి ॥2॥
వేదన లేని కన్నీరు లేని - నీదు రాజ్యమందు మేము - ఉండాలని ఆశ ॥నిరాశ॥

## 568. సామాన్యత లో మహిమను

సామాన్యత లో మహిమను పొందే దేవుడు యేసయ్యా
సాత్వికుడు దీనాత్ముడు అందరి వాడయ్యా ॥2॥
సృష్టి అంతటికి దేవుడు సర్వ జీవులకు ఆధారుడు
నిన్నెంతో ప్రేమిస్తున్నాడయా - తన రూపులో నిను మార్చాలని ॥సా॥

1. ధనవంతుడై యుండి నీ కొరకు నా కొరకు కడు బీదగా మారెను
సింహాసనము వదిలి - సామాన్య మనిషిగా భువి పైన జీవించెను ॥2॥
పలు బాధలు ఎన్నో పొందెను - అవమానములెన్నో భరించెను ॥2॥
ఆయన ప్రేమ వర్ణించగా ఇల ఏ కవికి అసాధ్యము ॥2॥

2. బలవంతుడై యుండి నీ కొరకు నా కొరకు బలహీనునిగా మారెను
నీదు బలహీనతలో తన బలము నీకిచ్చి తన ఆత్మతో నింపెను
నీ సిలువను తానే మోసేను - నీ నిందను తానే భరించెను
మంచి సమరయుడు నా యేసయ్య - తానెన్నటికి మహోనీయుడయ్యా ॥సా॥

## 569. దేవుని కుమారుల ప్రత్యక్షత

దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో
తేరి చూచుచున్నది – మూల్గుచు ప్రసవ వేదన పడుచున్నది
ఆశతో ఆసక్తితో ఎదురు చూస్తున్నది.. (2)

1. ఆదామనే ఆ మొదటి మనుజుడు
పలుకబడిన మాటనే కోల్పోయే మొదటిగా
దూరమాయె మహిమ దేహం – శాపమాయె సృష్టియంత
ముండ్ల పొదలు గచ్చతుప్పలు – పైకి లేచి భూమిపై
వేదనాయె ప్రసవ సమయం – చేయుటతోనే కాయ కష్టం
శపితమైనదీ సర్వం – ఆజ్ఞాతిక్రమమే పాపం

2. ప్రవక్తం వాక్యం – నెరవేరు సమయము
ఆసన్నమాయెను – పునరుద్ధరణ కాలము
నష్టమైన పంటనంత – తిరిగి ఇచ్చు లేఖనం
ప్రవక్తైన యోవేలు పలికె ఆత్మపూర్ణుడై
యేడవ దూత ద్వారా తిరిగి తెచ్చె పంటను

## 570. మార్పు చెందవా నీవు

మార్పు చెందవా నీవు మార్పు చెందవా – నీ బ్రతుకు మార్చుకోవా..(2)
అనుకూల సమయం ఇదియేనని ఎరిగి మారుమనస్సునే పొందవా

1. ఎన్నాళ్ళు నీవు జీవించినా గానీ ఏముంది ఈ లోకంలో
ఇన్నాళ్ళు నీవు చేసిన క్రియలన్నిటికి తీర్పుంది పై లోకంలో (2)
తీర్పు దినమందున ఆయన ముందర నీవు నిలిచే ధైర్యం నీకుందా

2. దిగంబరిగానే వచ్చావు నీవు దిగంబరిగా పోతావు
మన్నైన నీవు మునుపటి వలనే తిరిగి మన్నై పోతావు
దేవుడిచ్చిన ఆత్మ దేవుని యొద్దకు చేరును నీకంటూ ఏముందిలే మనకంటూ ఏముందిలే

3. ఆత్మను చంపక నీ దేహాన్ని చంపే మనుషులకు భయపడకయ్యా
ఆత్మతో పాటు నీ దేహాన్ని చంపే దేవుడికి భయపడవయ్యా
ఆస్థి అంతస్తులు నీ అందచందాలు నీ వెంట – రావెపుడు మనవెంట రావెపుడు

## 571. రోజంతా నీ పాదచెంత

రోజంతా నీ పాదచెంత – నేనుండ నా కోరిక
దినమెల్ల నా తోడుగా నీవుంటే ఓ వేడుక (2)

1. నిను చూసే కనులు – స్తుతియించే గళము
ప్రేమించే హృదయం – స్పందించే మనసు
దేవా నీవే దయ చేయుము – నిన్ను కీర్తింప నేర్పు ప్రభు...(2)
జీవితాంతం నీ వాడిగానే నేనుండా నా కోరిక
ప్రతి నిత్యం నీ రూపమే మదిలో మెదలాలిక

2. నీ సైనికుడై నే పోరాడెదను - నా శక్తింతయు
నా యుక్తింతయు నీకై వెచ్చింప సంసిద్ధుడను
నన్ను దీవించి పంపు ప్రభూ - అతి త్వరలో జనులెల్లరు నిన్నెరుగ నా కోరిక
ఒకమారు వారందరు నిను పొగడా చూడాలని నా కోరిక

## 572. ప్రేమ పంచే గుణమే నీదని

ప్రేమ పంచే గుణమే నీదని - ప్రాణమిచ్చిన త్యాగం నీదని
తిరిగి లేచిన ఘనతే నీదని చాటెద...(2)
త్వరలో వచ్చువాడవు నీవని - తీర్పు తీర్చువాడవు నీవని
లోకమంతా నీ సువార్తను ప్రకటించెద (2)

1. నీ ప్రేమ అమరం అత్యద్భుతం - నీ కృప నాకు చాలును నిత్యం... (2)
జయము జయము హోసన్నానుచూ నిన్ను గూర్చి నే పాడెద
యేసు ప్రేమకు సాటి లేదని వివరించెద... (2)

2. నీ రక్తమిచ్చి మము రక్షించి పరిశుద్ధ జనముగ ఏర్పరచితివి.. (2)
ఎత్తబడెదము రాకడలో జీవింతుము కలకాలం
సర్వ జనులు నిను నమ్మాలని ప్రార్థించెద... (2) ॥ప్ర॥

## 573. పక్షి రాజు వలె రెక్కలు

పక్షి రాజు వలె రెక్కలు చాపి పైకెగురుదాం
అలయక సొమ్మసిల్లక పైకెగురుదాం
ఆ శాశ్వతలోకము కొరకు - నిత్యరాజ్యము కొరకు

1. ఈ లోక స్నేహితులు ఈ లోక బంధువులు జన్మనిచ్చిన తల్లిదండ్రులు
ఎవరులేక ఒంటరి స్థితిలో ప్రేమలన్ని కోల్పోయినా
క్రీస్తేసు ప్రేమలో సాగిపోదమా.... పక్షి.....

2. ఈ లోక పోరాటము సాతాను శోధనలు హృదయమును కృంగదీసినా
అడుగడుగున సంకెళ్ళలో అడుగువేయలేకున్నావా
క్రీస్తేసు ప్రేమలో...... ఎగిరిపోదమా..... పక్షి

3. ఆ మహిమ రాజ్యములో ఆ నిత్య రాజ్యములో
కన్నీరుండదు దిగులుండదు
ఎల్లప్పుడు సంతోషముతో ఎల్లప్పుడు ఆనందముతో
హల్లెలూయా గీతాలతో నిలిచి పోయెదమా

## 574. తండ్రియింటినే విడిచి

ప॥ తండ్రియింటినే విడిచి దేశమంత తిరుగులాడితి
ఆస్తినంతయూ నేను వ్యర్థముగా ఖర్చుపెడితిని
మిత్రులెవరులేరు - విడిచి వెళ్ళినారు - ఆదరణ చూపే నాథుడెవరులేరు

1. అమ్మతో చెప్పు నే తిరిగి వస్తానని – నాన్నతో చెప్పు నే ఇంటికొస్తానని
అన్నతో చెప్పు నే మరలి వాస్తానని – అందరితో చెప్పు నాన్న ఇంటికొస్తానని

2. మృగ తృష్ణయని తెలియక చేశాను లోకస్నేహం
పశువాంచయని యెరుగక కోరితిని ఆస్థిభాగం
అయ్యయ్యో చోద్యమే ఇది మాయలోకమే
గాలి కొరకు నరులెల్ల పడుతున్న యాతనే

3. తండ్రిపంచలో చిన్న దాసుడైన నాకు మేలు
తన చల్లని సన్నిధిలో ఉండుటే నాకు చాలు
ఆహహ ఆనందం నాకు దొరుకు మహభాగ్యం
నిత్యజీవ భోజనం – జీవజలపు సేవనం

## 575. ఇశ్రాయేలున్ కాచుదేవుడే

ఇశ్రాయేలున్ కాచుదేవుడే ఏకైక దైవం – సత్యజీవమార్గమైన దైవం
సర్వ మానవాళిని సృజించినట్టి దైవం – నిత్య జీవమిచ్చునట్టి దైవం
ఆయనే అల్ఫా ఓమేగైయున్నాడు – ఆయనే ప్రభువగు యేసుక్రీస్తు
ఆయనే నిన్న నేడు ఏకరీతిగ ఉన్నవాడు

1. ఆకాశమును భూమియును – వాటిలోయున్న సమస్తమును
లోకనివాసులనందరిని – చేసిన వాడు ఆయనే
తన పోలికలో మనుజులను సృజించి తన ఊపిరి ఊదెన్

2. దేవుడు మనిషిగ అరుదెంచి కుమారునిగా ఇల జన్మించి
మానవ పాపము హరియింప – సిలువలో యాగము గావించె
శుద్ధా రక్తాప్రోక్షణతో – పాపికి విడుదల కలిగించె

## 576. స్వరాల స్వాగతాలు ఈ వేళ

స్వరాల స్వాగతాలు ఈ వేళ సుస్వర్గ లిఖితమైన పదాలు
నాలో తనాలపించగా పాటగా – నా యేసుకర్పించనా మాలగా

1. కనులు కాయలై నిదురయే రాక – ప్రభుని రాకకై ఎదురు చూచువేళ...(2)
పగలు ప్రభుని తలచి అలసిపోయి – కలలో కనులు విడచి తరలు వేళ...(2)
దేవుడు స్వర్గమే విడిచి ఇలకు రాగ – దీనులు దేవుని దరికి చేరుకోగా
క్రీస్తుని రాజ్యము మనము చేరుకోమా ॥స్వ॥

2. జనులు జ్ఞానులై పాపమే లేక – ప్రభుని బాటలో సాగిపోవువేళ...(2)
ధరణి కరుణ కురిసి తడసిపోయి – జగమే ప్రభుని తలచి మరయువేళ
దేవుడు మనిషిలో మనసు గెలచుకోగా – దీనులు దేవుని దరికి చేరుకోగా
మనసున ఆశలే నిజమవువేళ.. ॥స్వ॥

## 577. సౌందర్య సుగుణాల రాణి

సౌందర్య సుగుణాల రాణి – సుమధుర స్వప్నాల రాజ్ఞి
సునీతవై పునీతగా రావమ్మా ప్రభు సన్నిధికి

రావమ్మా వధువా సుస్వాగతం – రావమ్మా వధువా నీకే స్వాగతం
1. అనురాగ పంట పండాలని – అసమాన జంటగ వుండాలి
అపురూప దాంపత్యం కలగాలనీ – అమరుండు శ్రీ యేసుని చేరాలని
2. నీ ఆశలు చిగురించాలని – నీ బాసలు నెరవేరాలనీ
నీ ప్రార్థన ఫలియించాలనీ – క్రీస్తేసుని భక్తితో వేడాలని

## 578. ఎనలేని ప్రేమ నా పైన

ఎనలేని ప్రేమ నా పైన చూపి నీ వారసునిగా చేసినావు
నీ ప్రేమనే నేను చాటెదన్ – నా సర్వం నీవే యేసయ్య
1. నా శిక్షకు ప్రతిగా ప్రాణం పట్టిన దేవా
నీ సత్య మార్గమున నను నడిపిన ప్రభువా (2)
నీ కృప చేత రక్షించినావే – నీ ఋణమునే తీర్చగలనా
2. తండ్రి లేని నాకు పరమ తండ్రి నీవై
ఒంటరినై యున్న నాతో నేనున్నానని అన్నావు
కన్నీరు తుడిచి నన్నాదరించిన – ఆ జాలికి నే మరువగలనా

## 579. ఆకాశ పందిళ్ళు చూడు

ఆకాశ పందిళ్ళు చూడు – బాకాలు బాజాలు ఊదు... (2)
యేసయ్య.. మన యేసయ్య పెళ్ళి కొడుకాయెను
మంచి సంఘ వధువేమో ఆ పెళ్ళి కూతురు... (2)
ఇరవైనలుగురు పెద్దలొచ్చారు – ఇంకా ఎందరో దూతలొచ్చారు
గొఱ్ఱెపిల్లంటి సిన్నోడికి (2) – గొప్ప జోడండి ఈ చిన్నది (2)
1. ఆకాశతారలె దీపాలండీ – అమృత జల్లులే పన్నీరండి
దూతలే పాటలు పాడారండి – పిల్లగాలులే వింజామరలండి
2. ఖర్జూర కొమ్మలు పైకెత్తండి – కర్పూర దండలె మరివేయండి
ఏసు పంపాడ పెండ్లి వస్త్రము – ఎగిరి పోదాము మేఘాలలో

## 580. కమనీయ వేడుక

కమనీయ వేడుక – ఇది కళ్యాణ గీతిక
వరుడైన ఈ శుభవేళ స్వాగతం ఓ వధువా
వేంచేయరమ్మా నీ పతి కోసం
1. ఒంటరియైన నీ బ్రతుకులో వసంతాల పూచేనులే
నీవు పయనించె బాటలో – నీకొక తోడు దొరికేనులే
స్వాగతం ఓ వధువా వేం చేయవమ్మా నీ పతికోసం
2. నీ ప్రాణ ప్రియుడు నీకై వేచి దేవుని సన్నిధినిలిచాడులే
అతిసుందరుడై మనోహరుడై నే తోడు కోరేనులే

## 581. ఊహకు అందని ప్రేమ

పః ఊహకు అందని ప్రేమ నా యేసు ప్రేమ – వెలకు అందని ప్రేమ నా క్రీస్తు ప్రేమ
తరాలెన్ని మారిన యుగాలెన్ని గడచినా – జగాన మారనిది యేసు ప్రేమ
ప్రేమా ప్రేమా – నా యేసు ప్రేమా – ప్రేమా ప్రేమా – నా యేసు ప్రేమా

1. మనిషిని మనిషి ప్రేమించుటకు స్వార్థం మూలకారణం
దేవా నీవు ప్రేమించుటకు నీ కృపే కారణం
మనుషులు మారినా మమతలు వీడినా
బంధాలు మారిన క్రీస్తు ప్రేమ మారదు ॥2॥

2. జీవిత మంతా పోరాటం ఏదో తెలియని ఆరాటం
నిత్యం ప్రేమకై వెదకటం దొరకక పోతే సంకటం
మనుష్యుల ప్రేమ కొంచెం ప్రేమకు కూడా లంచం
క్రీస్తు ప్రేమ శాశ్వతం – జీవితానికి సార్థకం

## 582. మంచిలేని నాపైన ఎంతో ప్రేమ

పః మంచిలేని నాపైన ఎంతో ప్రేమ చూపావు
ఆదియంతమైన వాడవు మానవుని రూపమెత్తావు
పరలోకమును విడిచి దిగివచ్చినావు భువికి
అ.ప. ఎంతగాస్తుతులు పాడినా యేసూ నీ ఋణము తీరును

1. లోకాలన్నీ ఏలే రారాజువైన నీవు
సామాన్యుల ఇంట నీ కాలు పెట్టినావు
నీ దెంత దీన మనసు – నా కెంత ఘనత యేసూ ॥ఎంత॥

2. చీకటిలో కూర్చున్న నా స్థితిని చూచి నీవు
వేకువ వెలుగు వంటి దర్శనము నిచ్చినావు
నా సాటిలేని త్యాగం – నా పాలి గొప్ప భాగ్యం ॥ఎంత॥

3. నాశనమైన నన్ను రక్షించగోరి నీవు
వాత్సల్యము చూపి నా చెంత కొచ్చినావు
నీలోన జాలి పొంగె – నాలోన శాంతి నిండె ॥ఎంత॥

## 583. యుద్ధము యెహోవాదే

పః యుద్ధము యెహోవాదే ॥2॥

1. రాజులు మనకెవ్వరు లేరు – శూరులు మనకెవ్వరు లేరు
సైన్యములకు అధిపతియైన యెహోవా మన అండ

2. వ్యాధులు మనలను పడదోసిన – బాదలు మనలను కృంగదీసిన
విశ్వాసమునకు కర్తయైన యేసయ్య మన అండ

3. యెరికో గోడలు ముందున్న – ఎఱ్ఱ సముద్రము ఎదురైన
అద్భుత దేవుడు మనకుండ భయమేల మనకింక ॥2॥

## 584. ముద్రించావు నన్ను నీ ఆత్మ చేత

ముద్రించావు నన్ను నీ ఆత్మ చేత – విమోచన దినము వరకు
యేసయ్యా – యేసయ్యా (4)

1. జగత్ పునాది వేయబడక ముందే నిత్యుడా – నీలో నన్ను ముద్రించావు

అ.ప. అక్కడ ఉన్నాను కాబట్టే ఇక్కడ ఉన్నాను
అందుకే ఆత్మముద్ర పొందుకున్నాను

2. అంత్యకాల వర్తమానమందు అప్పుడే – నన్ను నీవు ముద్రించావు ॥అక్కడ॥

3. అపోస్తుల ప్రవక్తల పునాదిపై – కట్టబడుటకు నన్ను ముద్రించావు ॥అక్కడ॥

4. మధ్యాకాశములో నిన్ను కలుసుకొనుటై
వరుడా నీలో భాగముగా ముద్రించావు ॥అక్కడ॥

## 585. ఆశ్రయుడా నా యేసు రాజా

ఆశ్రయుడా నా యేసు రాజా – అనుకొంటిని నీ మీద
ఆశ్రయ దుర్గము నీవేనని – నా ఆరాధ్య దైవము నీవేనని
అనుకొంటిని నీ మీద – నేను అనుకొంటిని నీ మీద

1. ఆశగల ప్రాణము నీవు తృప్తిపరచితివి
నా ప్రాణమునకు సేదదీర్చి ధైర్యపరచితివి
జడియను నేను భయపడను – నీవు నాలో ఉన్నందున

2. ఆపత్కాలమున నేను నమ్మదగిన నా దేవుడా
నాకు ముందు నడిచి నీవు జయము నొసగితివి
జడియను నేను భయపడను – యేసు నాలో ఉన్నందున

## 586. దేవా – యవ్వనులకు దర్శనములను

ప॥ దేవా – యవ్వనులకు దర్శనములను కలుగేయుమా
అంత్య దినముల యందు ఆత్మను – మనుష్యులందరి మీద కుమ్మరించుము

1. కోత ఎంత విస్తారము కోసెడివారు లేరు ॥2॥
యవ్వనులకు నీ పిలుపునిచ్చి సేవకై తరలించుమా ॥దేవా॥

2. సౌలులాంటి యవ్వనులు దమస్కు మార్గమున వెళ్ళుచుండగ
నీ దర్శనములను వారికిచ్చి పౌలువలే మార్చుమా

## 587. అబ్బా దైవమా నీవె జీవము

ప॥ అబ్బా దైవమా నీవె జీవము – ఆశ దీపమా నీవె అభయము

అ.ప. నీ దివ్య రాజ్యము భువియందు రావాలి – నీ చిత్త భువి అంత జరగాలి
దివి భువి పాడాలి నీ దివ్య గీతం భువియందు – స్వర్గరాజ్యం రావాలి
అనుదినం దివ్య హారము ప్రతిరోజు మాకివ్వండి – తండ్రివైన దైవమా ॥2॥

1. స్వర్గ రాజ్య సీయోనులు దేవదూతలతోను - కీర్తించు ప్రభుని
భువియందు మానవులంతా హల్లెలూయ గీతంతో - పూజింతు ప్రభుని ॥నీ దివ్య॥

2. భారము మోసె వారికి అలసి సొలసిన వారికి - అభయం నీవేగా
నిరీక్షించే వారికి నిత్య రక్షణ నొసగే - ప్రభువు నీవెగా ॥నీదివ్య॥

## 588. ఏమివ్వగలను - ఏమివ్వగలను

ఏమివ్వగలను - ఏమివ్వగలను - ఏమివ్వగలను
యేసయ్య - యేసయ్య - యేసయ్య - నా యేసయ్య

1. నాకైనీవు - ఆ సిలువపైన - నీ-రుదిరమునే - చిందించితివే
నా స్థానములో బలియైనావే - అందుకే నా జీవితం - నీ కర్పిస్తున్నాను (2)
అర్పిస్తున్నాను యేసయ్య - సమర్పిస్తున్నాను మెసయ్య
నన్ను నీకే అర్పిస్తున్నాను - నన్ను నీకే సమర్పిస్తున్నాను ॥ఏమివ్వ॥

2. నా దీనస్థితిలో - నన్నాదరించి - నన్నింతగా నీవు - హెచ్చించితివే
నేనున్న స్థితిగా - కారణం నీవే
అందుకేనా జీవితం - నీ కర్పిస్తున్నాను (2) ॥అర్పిస్తున్నాను॥

## 589. ఎంతో మధుర - మెంతో అమరం

ఎంతో మధుర - మెంతో అమరం - యేసు నీ దివ్య ప్రేమ (2)
ఎంతో కరుణ - మరింత దరణ - శాంతినొసగే ఈ తరుణం

1. లోకాన - నీ కంటూ మురిపించు - దారంటు - శోధించు సాతానుడు
శోకాన నీవుంటే స్థిరశాంతి లేకుంటే రోదించు ప్రభు ప్రేమ కోసం
బంధించు మోసం - సాధించు సాక్ష్యం చాటిస్తూ ఇలపైన వాక్యం

2. ధరయందు - తనతోనె మరణించు చోరుణి పరదైసుకొనిపోయెను
శరణంటూ శిరమొగ్గి సతతం నీవు ప్రార్థిస్తే కరుణతోనాలించేయేసు
విరిగిన మనస్సు - పగిలిన హృదయం - ఆశించిన ఈ సమయం

## 590. ఏది ఏమైనా గాని

ఏది ఏమైనా గాని - నీ తోనే ఉంటానయ్యా
నను ఎవ్వరేమన్న గాని - నిను విడిచి పోలేనయా
నా ప్రాణమా నా సర్వమా (2) - నాకున్నది నీవేనయా (4) ॥ఏది॥

1. నీవు లేని భవనములు వద్దయా - నీతో వున్న గుడారమే చాలయా (2)
నీవుంటేనే బ్రతుకంతా ఆనందమే యేసయ్య (2)
నీవు లేనిదే మాకేమి వద్దయ్యా (2) - నిను విడిచి బ్రతుకలేనయా (2) ॥ఏది॥

2. లోకాశలు నన్ను పిలచిన - లోకపు శ్రమలు అడ్డుగా నిలచిన (2)
నా గటిపై చేయి వేసి వెనుదిరిగి చూడలేనయా (2)
నీ కన్నియు నీవేనని (2) - సహనంతో చాటెదనయ్యా (2)

## 591. చల్లనైన నీ ఈ ప్రేమ

చల్లనైన నీ ఈ ప్రేమ నా హృదయాన్ని తాకుచున్నది
మెల్లనైన నీ ఈ మాట నను నిదుర లేపుచున్నది
అరుణోధయుడా – నా షకీనా మేఘమా (4)

1. చీకటి కెరటాలలో – చితికిన నా బ్రతుకులో ॥2॥
వెలిగావు లేనా ఓ ఉదయ కిరణమై ॥2॥
నాదు బ్రతుకులో వెలుగునీవె ॥చల్లనైన॥

2. జీవిత పయనములో – నా తోడు నీవేనయా ॥2॥
వీడిపోని బంధమా నా మంచి యేసయ్యా ॥2॥
నాదు యాత్రలో తోడూ నీవే ॥చల్లనైన॥

## 592. నా కన్నతల్లి చేర్చునట్లుగా

నా కన్నతల్లి చేర్చునట్లుగా నజరేయుడా నన్ను చేర్చుకున్నావు
నా ప్రాణ ప్రియుడా నమ్మదగినవాడా – నా కొరకు ప్రాణమిచ్చినావు ॥2॥

1. ఈ లోక సిద్ధాంతంలోనా – ఈ సంఘశాఖలలోన ॥2॥
నా బ్రతుకును బలిచేయక – అంత్యకాల సువార్తను పంపించినావు ॥2॥

2. యాకోబును ఇశ్రాయేలుగా ఆశీర్వదించినట్లుగా ॥2॥
నను విడువక, ఎడబాయక నిత్య జీవమిచ్చి – నీలో నడిపించినావు ॥2॥

## 593. క్రీస్తే సర్వాధికారి – క్రీస్తే మోక్షాధికారి

1. క్రీస్తే సర్వాధికారి – క్రీస్తే మోక్షాధికారి
క్రీస్తే మహోపకారి – క్రీస్తే ఆ సిల్వధారి

1. ముక్తి విధాత నేత – శక్తినొసగు దాత
భక్తివిలాప శ్రోత – పరమంబు వీడెగాన ॥క్రీ॥

2. దివ్యపదంబురోసి – దైవంబుతోడు బాసి
దాసుని రూపుదాల్చి ధరణికేతెంచెగాన

3. శాశ్వత లోకవాసి – సత్యామృతంపు రాశి
శాప భారంబు మోపి శ్రమల సహించెగాన

4. సైతాను జనము గూల్చన్ – పాతాళమునకు బంపెన్
నీతి పథంబు బెంప – రుధిరంబు గార్చెగాన

5. మృత్యువు ముల్లు తృంపన్ నిత్యజీవంబు బెంపన్
మార్త్యాళి భయము దీర్పన్ మరణంబు గెలిచెగాన

6. పరమందు దివిజులైన – ధరయందు మనుజులైన
ప్రతినాలుక మోకాలు ప్రభునే భజించుగాన

7. ఈ నామమునకు మించు నామంబులేదటంచు
యెహోవ తండ్రి యేసున్ హెచ్చించినాడు గాన

## 594. నన్ను దిద్దుము చిన్న ప్రాయము

నన్ను దిద్దుము చిన్న ప్రాయము - సన్నుతుండగు నాయనా
నీవు కన్న తండ్రి వనుచు నేను నిన్ను జేరితి నాయనా ॥నన్ను॥

1. దూరమునకు బోయి నీదరి జేరనైతిని నాయనా
నేను కారు మూర్ఖపు పిల్లనై కా-రడవి దిరిగితి నాయనా ॥నన్ను॥

2. మంచి మార్గము లేదు నాలో మరణపాత్రుడ నాయనా
నేను వంచితుండనైతిని ప్ర-పంచమందున నాయనా ॥నన్ను॥

3. చాలా మారులు తప్పిపోతిని మేలు గానక నాయనా
నా చాల మొరల నాలకించుము జాలిగల నా నాయనా ॥నన్ను॥

4. జ్ఞానమంతయు బాడుజేసి కాననైతిని నాయనా
నీవు జ్ఞానము గల తండ్రి వంచు జ్ఞప్తివచ్చెను నాయనా ॥నన్ను॥

5. కొద్ది నరుండను దిద్దినను నీ యొద్ద చేర్చుము నాయనా
నీయొద్ద జేర్చి బుద్ధి జెప్పుము మొద్దునైతిని నాయనా ॥నన్ను॥

6. ఎక్కడను నీవంటి మార్గము నేరుగనైతిని నాయనా
నీ రెక్కచాటున నన్ను జేర్చి చక్కపరచుము నాయనా ॥నన్ను॥

7. శత్రువగు సాతాను నన్ను మిత్రుజేయను నాయనా
ఎన్నో సూత్రములు గల్పించెను నా నేత్రములకో నాయనా ॥నన్ను॥

8. వాసిగా నే బాపలోకపు వాసుడనో నాయనా
నీ దాసులలో నొకనిగా ననుంజేసి కావుము నాయనా ॥నన్ను॥

## 595. అన్ని నామములకన్న

3. అన్ని నామములకన్న పైనున్న నామము - నిత్యము స్తుతియింప తగిన నామము
అదే యేసు నామము - మన యేసు నామము - ఇదే దివ్య నామము ॥నన్ను॥

1. ఝుంటు తేనెల ధారల కంటెను - ద్రాక్షరసము కన్నా మిన్నను
మధురమైనది యేసు నామము - మన యేసు నామము - ఇదే దివ్య నామము

2. పూసికొను పరిమళ తైలము కంటేను - సకల గంధవర్ణముల కన్నను
సువాసన గలది యేసు నామము - మన యేసు నామము - ఇదే దివ్య నామము

3. పాపిని ప్రేమించి ఆదరించును - పాపిని పరిశుద్ధునిగా చేయును
రక్షణ నిచ్చేది యేసు నామము - మన యేసు నామము - ఇదే దివ్య నామము

4. ఆయాసకరమగు జీవితములో - అపనిందలలో ఆపదలలో
నెమ్మది నిచ్చేది యేసు నామము

## 596. ఎంతో చూడ చక్కని యేసయ్యా

4. ఎంతో చూడ చక్కని యేసయ్యా - నిత్యుడగు తండ్రివి నీవయ్యా
నిను చూడ మనసాయనయ్యా - నిను చేర మనసాయనయ్యా

1. నినుగూర్చి సువార్త విన్నాను - నను నేను మైమరచిపోయెను
నా కళ్లు చెమ్మగిల్లెనే - నా బ్రతుకు మారిపోయెనే ॥ఎంతో॥
2. నీ దివ్య కార్యములు విన్నాను - నా మదిలో దాచుకున్నాను
నా కష్టకాలమందునా... ఆ... అవి నన్ను ఊరడించెనే ॥ఎంతో॥
3. నిను నమ్మిన వారి కోరికలు - తీర్చేటి సత్యదేవుడవు ఆ...
ఈ ధరపై ఆశ తీరిపోయే... నిను చేరే ఆశమిగిలిపోయే ॥ఎంతో॥

## 597. కేవలము నమ్ముము

కేవలము నమ్ముము - నీవు కేవలము నమ్ముము
నమ్ము వారికి సమస్తము సాధ్యము
1. వాక్యమును వినుము - దివ్య వాక్యమును వినుము
విశ్వాసము నీకు - కలుగును ॥కే॥
2. విశ్వాసముంచితే - నీవు విశ్వాసముంచితే
దేవుని కార్యములు చూసెదవు ॥కే॥
3. నమ్ముట నీ వలనైతే - నమ్ముట నీ వలనైతే
దేవుని మహిమను చూసెదవు
4. నిరీక్షణ నుంచితే - నీవు నిరీక్షణ నుంచితే
నీ కార్యములు సఫలమగును
5. హృదయము ప్రభుకిమ్ము - నీ హృదయము ప్రభుకిమ్ము
ఆయన నిత్యము నడుపును

## 598. దేవా... నా దేవా...

దేవా... నా దేవా... నాకై శ్రమలను ఓర్చితివా
ప్రాణము పెట్టితివా... నాకై రుధిరము కార్చితివా
1. ఈ పాపిని పరిశుద్ధునిగా చేయుటకై నీవు
నిందలు అవమానములు హేళనలు సహించితివా ॥దేవా॥
2. ఈ మూర్ఖుని ఘనునిగా చేయుటకై - నీవు
మోముపై ఉమ్మిని పిడి గ్రుద్దులను భరియించితివా ॥దేవా॥
3. ఈ రోగిని స్వస్థపరచుటకై - నీవు
ముళ్ళ కిరీటమును కొరడా దెబ్బలను ఓర్చితివా ॥దేవా॥
4. ఈ మృతునికి నిత్య జీవము నిచ్చుటకై నీవు
కరుకైన సిలువలో ప్రాణము విడిచితావ ॥దేవా॥

## 599. నా మనసున మెదిలే రూపమా!

నా మనసున మెదిలే రూపమా! - నిజ దేవుని దివ్య రూపమా !
నా యేసు స్వరూపమా ! - నీకే మహిమయు ఘనతయు ప్రభావము

1. పరమును వీడిన ... మహిమ రూపమా....
శరీరము ధరించిన... దైవమానము రూపమా...
నీకె మహిమయు... ఘనతయు ప్రభావము... ॥నా మనసున॥

2. సదా తోడైయుండే... ఆత్మ రూపమా...
సర్వ సత్యమును నడిపే... సత్య స్వరూపమా...
నీకే మహిమయు... ఘనతయు ప్రభావము... ॥నా మనసున॥

3. వధువుని కొనిపోయే... వరుడి రూపమా...
ప్రేమించి ఆదరించే... తండ్రి రూపమా...
నీకే మహిమయు... ఘనతయు... ప్రభావము... ॥నా మనసున॥

## 600. యౌవ్వన జనమా తరలిరమ్ము

యౌవ్వన జనమా తరలిరమ్ము - దేవుని రాజ్య సువార్తను చాటెదం

1. దేవుని నీతిని జరిగించుచు - దేవుని వాక్యము ప్రకటించుచు
దేవుని కుమారులై ఇల సాగిపోయెదము ॥యౌవ్వన॥

2. దేవుని రాజ్యము గాంచుచు - దేవుని యందు నిరీక్షణ ఉంచుచు
సంపూర్ణులమై ఇల సాగిపోయెదము ॥యౌవ్వన॥

3. సాతానున్ గద్దించుచు - అసత్యబోధను ఖండించుచు
ఐక్యతతో సత్యముకై పోరాడెదము ॥యౌవ్వన॥

## 601. ఏది నీ సాక్ష్యము - ఏది నీ త్యాగము

ఏది నీ సాక్ష్యము - ఏది నీ త్యాగము
యేసు వార్తను చాటింపను - ఏల నిర్లక్ష్యము లేచి రారమ్ము ఓ క్రైస్తవా ॥ఏది॥

1. అపోస్తులు శిష్యులు - అపనిందలు హింసలు
అన్నిటిని భరించిరి - ఆత్మలు రక్షించిరి ॥ఏది॥

2. అగ్నికి ఆహుతియై - అసువుల నర్పించిరి
ఆరని నరకాగ్నికి - దూరంబుగా నుండిరి ॥ఏది॥

3. ప్రాణాలు బలియిచ్చిరి - ప్రభునెంతో సేవించిరి
సింహాల కెరయైనను - చింతేమి లేకుండిరి ॥ఏది॥

4. ఆపదలు అపనిందలు - నిర్బంధము చేయగా
చెరసాల సంకెళ్ళను - నీకేమి లేవిప్పుడు ॥ఏది॥

5. కోతెంతో విస్తారము - కోసేటి వారెవరో
కొంతైన చేయంగను - కోరిక కలిగియుండును ॥ఏది॥

## 602. మేలుకో మేలుకో మేలుకో

మేలుకో మేలుకో మేలుకో
క్రైస్తవ యువకా - మేలుకొని జీవితము సరిదిద్దుకో

1. పాపమనే నిద్రలో మునిగియున్న నీవు
రక్షణనే సిలువలో తేలకుండిన
జీవితం వ్యర్థము - అంత్యము - నాశనం ॥మేలుకో॥

2. శాపమనే భారములో మూల్గుచున్న నీవు
జీవమునే ముద్రలో బ్రతుకకుండిన
మరణము తప్పదు - మోక్షము దొరకదు ॥మేలుకో॥

3. లోకమనే సముద్రమున యీదుచున్న నీవు
సిలువయనే నావలో తేలకండిన
విజయము పొందవు - పరమున చేరవు ॥మేలుకో॥

4. నీతిరాజు నీడలో నిలిచియుండుము
మహిమ రాజు మహిమకై వేచియుండుము
వాక్యము విడువకు - ప్రార్థన మరువకు ॥మేలుకో॥

5. ఈ లోకం నీది కాదు - నీతి పౌరుడా
పరలోకం - నీ కొరకై వేచియున్నది
అందుకో ఈవిని - హత్తుకో యేసుని ॥మేలుకో॥

## 603. సిలువపై వ్రేలాడే

సిలువపై వ్రేలాడే - శ్రీ యేసుడు నరులకై విలపించె
నజరేయుడు - ఆ దేవుడు చిందించిన రుధిర ధారలె
ఈ జగతిని విమోచించు జీవధారలే

1. నిరపరాధి మౌనమోని ధీనుడాయెను - మాతృమూర్తి
వేదనయే ఓదార్చెను అపరాధి అహంకారమణచి
త్రోచెను - అపరాధి పరదైసుకై ॥సిలు॥

2. కలువరిగిరి కన్నీళ్ళతో కరిగిపోయెను - పాపజగతి పునాదులే
కదిలిపోయెను - లోకమంత చీకటితో ఆవరించెను
శ్రీ యేసుడు తలవాల్చి కన్నుమూసెను ॥సిలు॥

## 604. సొలోమోను పల్లకి

1. సొలోమోను పల్లకి అనురాగ పల్లకి - షూలమ్మితి
అందున్నది - సుందరి నవయువతి సుదతి

2. వరుడేసు కోసము వధువైన సంఘము - పయనించు
చున్నది పరిణయమవనున్నది (2)

3. ప్రభు రక్తధారలో ప్రభవించిన సంఘం
యేసురాజు రాకడకై ఎదురు చూచుచున్నది (2)

## 605. నీవు నన్ను ప్రేమించిన

నీవు నన్ను ప్రేమించిన - కారణం కన్పించదు
బ్రతుకంత నిన్ను కొలచిన - నీ ఋణమెన్నడు తీరదు
నీ ప్రేమ శాశ్వతం - నను ఎడబాయదు ఏ క్షణము ॥2॥ ॥నీవు నన్ను॥

1. యాకోబు రాహేలును ప్రేమించినా - మామ యొద్ద కొలువు చేసి పెళ్ళాడినా ॥2॥
కొన్ని దినములకే ఆయనను కోల్పోయెను ॥2॥
చివరి వరకు తనతో ఉంచలేకపోయెను ॥2॥ ॥నీవు నన్ను॥

2. యోనాతాను దావీదును ప్రేమించినా - ప్రాణ స్నేహితునిగా అతని భావించిన ॥2॥
క్షేమమున్న వేళ అతనితో ఉండును ॥2॥
ఆపద కల్గిన వేళ విడిచిపోయెను ॥2॥ నీవు నన్ను॥

## 606. నీవె నాకు చాలును యేసు

నీవె నాకు చాలును యేసు ॥2॥1

1. మేడమెద్దెలు ఎన్ని ఉన్నను అవి నీకు సాటి రాగలరా ॥2॥
నా మేడంతా నీవే యేసయ్యా ॥2॥ ॥నీవే॥

2. వంటి నిండా బంగారమున్నను అవి నీకు సాటి రాగలరా ॥2॥
నా బంగారమా నీవే యేసయ్యా ॥2॥ ॥నీవే॥

3. ఆదరించు వారు ఎందరున్నను వారు నీకు సాటి రాగలరా ॥2॥
నా ఆదరణ నీవే యేసయ్యా ॥2॥ ॥నీవే॥

4. ప్రేమించు వారు ఎందరున్నను వారు నీకు సాటి రాగలరా ॥2॥
నా ప్రేమమయా నీవే యేసయ్యా ॥2॥ ॥నీవే॥

## 607. నీ ప్రేమా... నీ ప్రేమా...

నీ ప్రేమా... నీ ప్రేమా... నన్ను బ్రతికించెను
నీ ప్రేమా... నీ కృప... నన్ను రక్షించెను

1. నిరాశ నిస్పృహలతో కృంగియుండగా
జీవితమే ఇక చాలని తలచుకొనగా - నీ ప్రేమా... ॥4॥

2. నూనె లేని దీపముగా నేనుండగా
గమ్యమంత శూన్యముగా నాకు కనపడగా - నీ ప్రేమా... ॥4॥

3. దిక్కు లేక దీన దిశలో పడియుండగా...
సహాయపడు హస్తముకై ఎదురుచూడగా - నీ ప్రేమ... ॥4॥

## 608. నేనెవరో నేనెవరో

నేనెవరో నేనెవరో నేనెవరో, నేనెవరో
బయలుపరచితివి నా యేసయ్యా స్థిరపరచితివి నా మెస్సయ్యా ॥2॥

1. నా ధీన స్థితిని చూపితివి నను ఆదరించితివి
నా సంకల్పము చూపితివి నను ఓదార్చితివి ॥2॥
నీవు నీ స్థానము నాకిచ్చితివి – నీ పిలుపును స్థిరపరచితివి ॥2॥ ॥నేనెవరో॥

2. నా మనస్సులోనికి వచ్చితివి నూతన పరచితివి
అభిషేకముతో నింపితివి మహిమతో పంపితివి ॥2॥
నీవు నీ స్థానము నాకిచ్చితివి నీ పిలుపును స్థిరపరచితివి ॥2॥ ॥నేనెవరో॥

3. నీ జీవమును నాకిచ్చితివి మరణమును తప్పించితివి
కరుణను చూపించితివి వేదన మాన్పించితివి ॥2॥
నీవు నీ స్థానము నాకిచ్చితివి – నీ పిలుపును స్థిరవరచితివి ॥2॥ ॥నేనెవరో॥

## 609. పువ్వులాంటిది జీవితం

పువ్వులాంటిది జీవితం రాలిపోతుంది
గడ్డిలాంటిది జీవితం వాడిపోతుంది ॥2॥
ఏ దినమందైన – ఏ క్షణమందైన ॥2॥
రాలిపోతుంది నేస్తమా – వాడిపోతుంది మిత్రమా ॥2॥

1. పాల రాతిపైన నీవు నడచిన గాని – పట్టు వస్త్రాలు నీవు అడిగిన గాని ॥2॥
అందలముపైన కూర్చున్న గాని – అందనంత స్థితిలో నీవున్నా గాని ॥2॥
కండ్లు మూయటం కాయం – నిన్ను మోయడం కాయం ॥2॥
కండ్లు తెరుచుకో నేస్తమా – కలుసుకో యేసుని మిత్రమా ॥2॥ ॥పువ్వు॥

2. జ్ఞానమున్నదని నీవు నమ్మినగాని – డబ్బుతో కాలాన్ని గడిపిన గాని ॥2॥
జ్ఞానము నిన్ను తప్పించదు తెలుసా – డబ్బు నిన్ను రక్షించదు తెలుసా ॥2॥
మరణము రాకముందే అది నిన్ను కమ్మకముందే ॥2॥
పాపాన్ని విడువు నేస్తమా ఆ.. ఆ.. ప్రభుని చేరు మిత్రమా ॥2॥ ॥పువ్వు॥

3. ఇలలో నీవు నేను స్థిరము కాదుగా – ధరలో మనకేది స్థిరము కాదుగా ॥2॥
ఎంత సంపాదించిన వ్యర్థము తెలుసా – ఏది నీతో రాదని తెలుసా ॥2॥
వాడిపోయి రాలకముందే – ఎత్తి పారవేయకముందే ॥2॥
పాపాన్ని విడువు నేస్తమా ఆ.. ఆ.. ప్రభుని చేరు మిత్రమా ॥2॥ ॥పువ్వు॥

## 610. ప్రేమ యేసయ్యా ప్రేమ ॥2॥

ప్రేమ యేసయ్యా ప్రేమ ॥2॥
మారనిది మరువనిది – విడువనిది – ఎడబాయనిది ॥2॥

1. నేను మరచిన గాని నను మరువనన్న ప్రేమ
నేను విడచిన గాని నను విడువనన్న ప్రేమ ॥2॥
నే పడిపోతుంటే పట్టుకొన్న ప్రేమ
తన కృపలో నన్ను దాచుకున్న ప్రేమ ॥2॥ ॥మారనిది॥

2. తల్లి మరచిన గాని – నను మరువనన్న ప్రేమ
తండ్రి విడచిన గాని – నను మరువనన్న ప్రేమ ॥2॥

నేను ఏడుస్తుంటే ఎత్తుకున్న ప్రేమ
తన కౌగిట్లో హత్తుకున్న ప్రేమ ॥2॥

3. నేను పుట్టక ముందే నను ఎన్నుకున్న ప్రేమ
నేను ఎరుగక ముందే ఏర్పరచుకున్న ప్రేమ ॥2॥
తన చేతితో నన్ను ఎత్తుకున్న ప్రేమ
తన దయతో నన్ను ఆదుకున్న ప్రేమ ॥2॥ ॥మారనిది॥

## 611. బూరధ్వని వినబడుచున్నది

బూరధ్వని వినబడుచున్నది – పెండ్లి కుమార్తెను పిలుచుచున్నది ॥2॥
బుద్ధికలిగి సిద్ధపడుమా – బుద్ధిహీనునిగా నిద్రపోదువా ॥2॥ ॥బూరధ్వని॥

1. సంఘాలు చల్లబడి పోవుచున్నవి – సజీవ వాక్యం చూడకున్నది ॥2॥
చచ్చిన బ్రతికినట్టి నటిస్తున్నవి – చెత్తవలె కాలిపోనైయున్నవి ॥2॥

2. ప్రభువైన యేసుక్రీస్తు నామమందున – బాప్తీస్మము పొందుటకు ఒప్పుకుందువా
పరిశుద్ధ ఆత్మతో నింపబడుదువా – పరలోక రాజ్యమునకై సిద్ధపడుదువా ॥2॥

## 612. దీవెనలు ఇమ్మయ్యా దీనపాలక

దీవెనలు ఇమ్మయ్యా దీనపాలక – ఆత్మతో నింపుమయ పరిపాలక
కరుణను చూపుమయ కరుణాకర – నీ మహిమతో నింపుమయ నా మహనీయుడా

1. నీ దీవెనలు లేనిదే ఈ ధరణిలో వర్ధిల్లలేము
నీ వాక్యము వినకుంటె మాకు మనుగడలేదు ॥2॥ ॥కరుణను॥

2. పరిశుద్ధాత్మ పొందనిదె మేము పరమున ఎత్తబడలేము
నీ శక్తి లేనిదే మేము నడువలేము ॥2॥ ॥కరుణను॥

3. నీ కరుణ లేనిదే మేము బ్రతుకలేము
నీ ప్రేమ పొందకుంటే నిత్యజీవం పొందలేము ॥2॥ ॥కరుణ॥

## 613. నా పూర్ణ హృదయముతో ప్రభు

నా పూర్ణ హృదయముతో ప్రభు దినమెల్ల నిను స్తుతియించెద
వేకువనే నే కొనియాడి కీర్తించెద – జనములలో నీ కీర్తిని ప్రకటించెద
వేనోళ్ళ పాడి నేను నీ రుణము తీర్చెద ॥2॥

1. వేటగాని ఊరిలో నుండి నను తప్పించితివి ॥2॥
నాశన కరమైన తెగులు రాకుండా రక్షించితివి ॥2॥
నా పాదములకు రాయి ఎన్నడు తగలకుండా.... ఆ .... యేసయ్యా
నీ దూతను కావలిగా ఉంచినావు దేవా ॥2॥ ॥నా పూర్ణ॥

2. నా శ్రమలో నేను ఒంటరినైయుండగా – నాతోడు నీవుండి నను నడిపినావు ॥2॥
నీ రెక్కల నీడలో నను కాచితివి ఆ..... యేసయ్యా
నీ జీవ జలముతో దప్పిక తీర్చితివి ॥2॥ ॥నా పూర్ణ॥

## 614. ప్రేమా ...ప్రేమా

ప్రేమా ...ప్రేమా ప్రేమా శాశ్వత ప్రేమ
ప్రేమా ప్రేమా ప్రేమా నా యేసుని ప్రేమా
నను విడువనిది - నను మరువనిది ||2||
నా యేసుని ప్రేమ స్వార్థం లేని ప్రేమా ||2||

1. అబ్రహామును పిలచిన ప్రేమా - ఇస్సాకును ఎన్నుకొన్న ప్రేమా ||2||
యాకోబును దీవించిన ప్రేమా - ఇశ్రాయేలుగా మార్చిన ప్రేమా ||2||

2. హానోకుతో నడచిన ప్రేమా - నోవాహును రక్షించి ప్రేమా ||2||
మోషేను బలపరచిన ప్రేమా - దావీదును కరుణించిన ప్రేమా ||2||

3. గొఱ్ఱెపిల్లగా బలమైన ప్రేమ - నా స్థానములో నిలచిన ప్రేమా ||2||
నా కోసం మరణించిన ప్రేమా - నిత్యజీవము నిచ్చిన ప్రేమా ||2||

## 615. సర్వము నీవే - సత్యము నీవె

సర్వము నీవే - సత్యము నీవె
సమస్తము నీవేనయ్యా - జీవము నీవేనయా యేసయ్యా ||2||

1. జీవించి నన్ను ప్రేమించినావు - మృతిచెందినన్ను రక్షించినావు ||2||
సమాధి చేయబడి నా పాపాలను ||2||
దూరముగా మోసినావు మా భారము తీసినావు యేసయ్య ||2||

2. ఏడవ జాములో వచ్చినవాడ - మర్మమునంతా తెలిపినవాడా ||2||
తలరాయి నీవె - ప్రేమ నీవె ||2||
నాతోనె కలిసావయ్యా - నాలోనె ఉన్నావయ్య యేసయ్య ||2|| ||సర్వ||

3. తిరిగి లేచిన విజయశీలుడా - పరిశుద్ధునిగా నను చేసినావు ||2||
రాబోవుచున్న రాజువు నీవె ||2||
నను సిద్ధపరిచావయ్య - నా ప్రభువు నీవేనయ్య యేసయ్య ||2|| ||సర్వ||

4. ఏడవ దూతను పంపినవాడా - ఏడు ముద్రలు తెరచిన దేవా
నా స్థానము నాకు చూపిన దేవా ||2||
వధువని పిలిచావయ్య - నా వరుడవు నీవేనయ్య యేసయ్య ||2||

## 616. మేము భయపడము ఇక

మేము భయపడము ఇక - మేము భయపడము
ఏకీడు రాదని యేసే చెప్పెను మాకు

1. దైవభ్రష్టులమైన మమ్ము - దివ్యంపుగా రక్షించె
దివారాత్రులు దేవుడే కాయును ||మేము||

2. శత్రుకోటి మమ్ము జుట్టన్ - పాతాళం మ్రింగ జూడన్
నిత్యుడు యేసు నిత్యము కాయును ||మేము||

3. అగ్నీ పరీక్షలయందు - వాగ్దానమిచ్చె మాతో నుండ
యే ఘడియైనను విడువక కాయును ॥మేము॥
4. బలమైన ప్రభు హస్తములు - వలయమువలె మమ్ము జుట్టి
పలు విధములుగా కాపాడు మమ్మును ॥మేము॥
5. కునుకడు మన దేవుడు - యెన్నడు నిద్రించడు
కనుపాపగ మమ్ము కాపాడు నెప్పుడు ॥మేము॥
6. జీవిత కష్టనష్టములు - ఆవరించి దు:ఖపరచ
దేవుడొసంగిన ఈవుల నెంచుచు ॥మేము॥
7. ఇహమందు మన శ్రమలన్ని - మహిమకు మార్చెదు ప్రభున్
మహిమ పరచి మ్రొక్కెదమిలలో ॥మేము॥

## 617. యెహోవా నా కాపరి

యెహోవా నా కాపరి - నాకు లేమి లేదు
పచ్చిక చోట్ల - మచ్చికతో నడుపున్
1. మరణపు చీకటిలో - తిరుగుచుండినను
ప్రభుయేసు నన్ను - కరుణతో ఆదరించున్.... ॥యెహో॥
2. పగవారియెదుట - ప్రేమతోనొక విందు
ప్రభు సిద్ధము చేయున్ - పరవశ మొందెదము..... ॥యెహో॥
3. నూనెతో నా తలను - అభిషేకము చేయన్
నా హృదయమునిండి - పొర్లుచున్నది.. ॥యెహో॥
4. చిరకాలము నేను - ప్రభు మందిరములో
వసియించెద నిరతం - సంతసముగా నుందును...... ॥యెహో॥

## 618. సుందర చరితాదయానందా

సుందర చరితాదయానందా - రసాభరితా నా ప్రభుయేసు
అందుకొనుము నా ప్రార్థనను - ఆదుకొనుము నా జీవితము
1. ఘోర పాపినైన నన్ను - చేరదీసి - రక్షించితివి
దారిజూపి దయను జిల్కి - పేరుపెట్టి పిలచితివి.... ॥సుందర॥
2. మరువరాని మహిమ రాజా - కరుణ సాంద్రా కన్యసుతుడా
బరువు దింపి పరమ శాంతి - కరువుదీర నింపితివి..... ॥సుందర॥
3. యెరుషలేము ఊరిబయట వెదలుజెంది శిలువ మీద
కార్చితివయ్యా రక్తమంతా కఠినమనసుల్ కరుగవేమి.... ॥సుందర॥
4. అండనీవె కొండనీవె నిండు రాతికోట నీవె
ఉండలేను నిన్ను విడచి రండి రండి యేసు త్వరగా.... ॥సుందర॥

## 619. కరుణించి తిరిగి

కరుణించి తిరిగి - సమకూర్చు ప్రభువా
క్షమాపణ నిన్ను - వేడుచున్నాను ॥కరుణించి॥

1. ఏలియా ఆత్మతో - ప్రవక్తను పంపి
మలకీ నాలుగు ఐదారు వచనముల్
దేవా నీవు - నెరవేర్చితివి ॥కరుణించి॥

2. మర్మముగనున్న - ఏడుముద్రలను
ఏడవ దూత బూర - నూదు సమయములో
సమాప్తమాయెను - మర్మములన్నియు ॥కరుణించి॥

3. యెవేలు చెప్పిన - నాల్గు రకముల
పురుగులు తినివేసిన పంటను
యేసు ప్రభు సమకూర్చుము తండ్రి ॥కరుణించి॥

## 620. సువార్త దళం విజయ ధ్వజం

సువార్త దళం విజయ ధ్వజం - ఎత్తుము నేడే
ప్రభు యేసు నందు నడువ - సాగుము నేడే ॥సువార్త॥

1. ఇనుప గడియలారా - మీరు ఎదిరింతురా -
ఇత్తడి తలుపులారా - మీరు మూసుకొందురా -
ఇనుప గడియలు ఇత్తడి తలుపులు
తెరువబడి సువార్తదళం - సాగుముందుకు ॥సువార్త॥

2. పురాతన తలుపులారా - లేచి నిలువుడి మహిమగల రాజు
మీలో ప్రవేశించును
వెలుగు కలుగును - జీవమబ్బును
రారాజై మిమ్మును నిత్యమేలును ॥సువార్త॥

3. మహిమ గల ఈ రాజు ఎవ్వరందురా!
సర్వశక్తిమంతుడగు శ్రీ యేసుడే
మృత్యుంజయుడు - పాపుల రక్షకుడు
నీ కొరకై దివిని విడిచి - భువికి వచ్చెను ॥సువార్త॥

4. యువతి యువకులారా - మీరు ధ్వజం నెత్తుడి
సువార్తచాటు భారమింక మీదే యెరుగుడి
మిషనుల వద్దు గ్రూపులు వద్దు
క్రీస్తు ప్రేమ బంధముతో సాగు ముందుకు ॥సువార్త॥

## 621. క్షమించుము ఓ ప్రభువా

క్షమించుము ఓ ప్రభువా - పడిపోతిని నిను వీడి
నా హృదయమును కడిగి - పవిత్రునిచేయు ప్రభు

1. నీ సన్నిధి నే వదిలి అపవాదికి లోనైతి
తెగిపోయిన పటమువలె - పయనించితి శూన్యములో... ||క్షు||

2. నిను వీడిన నా మనసు - వేసారెను వేదనతో
చిగురించని మోడువలె - వాడెను నా జీవితము..... ||క్షు||

3. ఆ కల్వరి రక్తములో - నను శుద్ధుని చేయుమయా
కలుషములను ఎడబాపి - నిలుపుము నీ మార్గమున... ||క్షు||

4. నశియించిన నా ఆత్మన్ - రక్షించుము ఓ దేవా
శుద్ధాత్మను నా కొసగి - నడుపుము నీ సత్యముతో... ||క్షు||

5. నను దీక్షతో ప్రేమించి - నా కొరకై మరణించి...
నా పాపము హరియించె - నా భారము తొలగించె... ||క్షు||

6. నేనున్నది ప్రభులోనే - నీ ప్రాణము ప్రభుకొరకే
నా కాపరి యేసేలే - నాకే కొదువనులేదు... ||క్షు||

## 622. పగిలిన హృదయముతో పాడిన

పగిలిన హృదయముతో పాడిన - విరిగిన మనసుతో వేడిన
వింటాడు దేవుడు ఆ ప్రార్థన గైకొంటాడు నీ సమర్పణ

1. ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడిన - అక్కడ ఉండును
ఆ దేవుని సన్నిధి - ఒక్క మనస్సుతో ఇద్దరు వేడినా
నిక్కముగా నది ఇలవేరును ||ప||

2. అడిగినవారికి అవసరత దీర్చును - వెదకినవారికి నిరతంబు
దొరుకును - తట్టినవారికి ద్వారము తెరచును
నమ్మిన వారికి రక్షణ కలుగును ||ప్ర||

## 623. కర్తా మమ్మును దీవించి

1. కర్తా మమ్మును దీవించి క్షేమమిచ్చి పంపుము
జీవాహార వార్తనిచ్చి మమ్మును పోషించుము

2. ఇహ నిన్ను వేడుకొని బహుగా స్తుతింతుము
పరమందు చేరి యింక స్తోత్రము చెల్లింతుము

## 624. దేవ కావవే - నేడు మమ్ములనే

దేవ కావవే - నేడు మమ్ములనే - నీవెరాత్రి కాచినావు - నీకు స్తోత్రము ||దేవ||

1. ఆపదలు మమున్ - అంటకుండను - కావుమయ్యా నేడు - కరుణ తోడను ||దేవ||

2. నేటి కార్యములే - నేడె చేయగా - సూటియైన త్రోవమాకు - చూపుమో ప్రభో||దేవా||

3. చెడ్డ కార్యముల్ - చేయకుండను - దొడ్డబుద్ధి నిచ్చి మమ్ము సుద్ధరించుము ||దేవ||

## 625. దేవ కావవే - రాత్రి మమ్ములన్

దేవ కావవే - రాత్రి మమ్ములన్ - నీవె నేడు కాచినావు - నీకు స్తోత్రము ॥దేవ॥

1. ఆపదలు మమ్మున్ - అంటకుండను - కాపుగాచి మంచి నిద్ర - కలుగజేయుమా
2. పడియుండ - పాము తేలులన్ - గండములను తొలగజేసి - కాయుమో ప్రభో॥దేవ॥
3. దుష్టస్వప్నముల్ - దొంగభయమును - కష్టములను తొలగజేసి - కాయుమో ప్రభో

## 626. సంతోషమే సమాధానమే

పల్లవి: సంతోషమే సమాధానమే (3)- చెప్ప నశక్యమైన సంతోషం

1. నా హృదయము వింతగ మారెను (3) - నాలో యేసు వచ్చినందున
2. తెలుపబడెను నా మనోనేత్రము (3) - యేసు నన్ను ముట్టినందున
3. ఈ సంతోషం నీకు కావలెనా (3) 6 నేడే యేసు నొద్దకు రమ్ము
4. సత్య సమాధానం నీకు కావలెనా (3) -నేడే యేసు నొద్దకు రమ్ము
5. నిత్యజీవము నీకు కావలెనా (3) - నేడే యేసు నొద్దకు రమ్ము
6. మోక్ష భాగ్యము నీకు కావలెనా (3) - నేడే యేసు నొద్దకు రమ్ము
7. యేసు క్రీస్తును నేడే చేర్చుకో (3) - ప్రవేశించు నీ యుల్ల మందు

## 627. యెన్నో కృపలు కృమ్మరించినావు

యెన్నో కృపలు కృమ్మరించినావు - నా పై తిన్నగ
ప్రేమను జూపి బ్రోచినావు - కన్న వాడవు నీవై యున్నావు
యేసు నాథా - భిన్నమైన త్రోవలన్నీ తొలగించినావు ॥యెన్నో॥

1. ముందే మార్గమునంత జూపినావు దేవా పొందుగ నాలోచించి
యుంచినావు - చిందించియున్న విమల - సిలువ రక్తము వలన -
సంధించినావు నీమందలో జేర్చినావు ॥యెన్నో॥
2. అల్లరి తనము దృంచివేసినావు - నీదు చల్లని వాక్యము
బోధించినావు - తల్లి తండ్రివినీవై తరచుగ నాదరించి
యుల్లములో కలతలన్ని పోగొట్టినావు ॥యెన్నో॥
3. పాప కూపమునుండి లేపినావు - నీదు ప్రాణంబంతయునాకై
పెట్టినావు - కాపరివై శాంతి కాలువయెద్ద కిలలో మాటి మాటికి
నడిపి దాహంబు దీర్చినావు ॥యెన్నో॥
4. మర్మ మంతయు విప్పి జెప్పినావు - నాదు కర్మమంతయు
కడిగివేసినావు - ధర్మదాతవు పరమునందా విందారగింప
స్థిరముగ నున్న నీదు కరములో నుంచినావు ॥యెన్నో॥
5. సేవ సేయింపమొదలు బెట్టినావు - నీదు జీవపానము నివ్వగోరినావు -
జీవించుచున్న వాడ పావన రక్షకుండ - నీవే సర్వాధికారివి - నిజమైన
దేవుడవయ్యా ॥యెన్నో॥

## 628. ఎంతదూరము మోయించెదరు స్వామి

ప॥ ఎంతదూరము మోయించెదరు - స్వామి కింత శిలువనెత్తి నుంతైన దయ లేక

1. ఒంటగా ప్రార్థించి యుపవాసములు జేసి
కంటి నిదురలేక కలతజెందిన ప్రభుని... ॥ఎంత॥

2. సొమ్మునాశించి గురున్ అమ్ముకొన్న యూద
నమ్మించి మీకిచ్చె నిమ్మాను యేలును... ॥ఎంత॥

3. కరములు జోడించి కడకు గెత్సమనె తోట
పరము తండ్రిని వేడు నిరపరాధిని పట్టి... ॥ఎంత॥

4. పిరికి పిలాతుని బెదరించి యదలించి
యెరుషాలెం వీధుల నేసుని ద్రిప్పుచు ॥ఎంచ॥

5. ఒడలలసి నా ప్రభువు తడబడుచుండగా
గడియ గడియకు తిట్టి గట్టిగా కొట్టుచు... ॥ఎంత॥

6. కలువరి గిరివరకు సిలువ మోయ లేక
అలసిన ప్రభుజంప నాలస్యమును చేసి... ॥ఎంత॥

7. యేసు! నీ కొరకై నే నేడ్చుటకంటెను
దోషినని గ్రహించి దోసిలొగ్గుటే మేలు... ॥ఎంత॥

## 629. ఈ దినమూ మహానందం

పల్లవి: ఈ దినమూ మహానందం - మనసార స్తుతించుటకు
మన ప్రభు నామమును ఆ... ఆ.... ఆ... (2)
పాపపు కూపములో నుండి - నను రక్షించిన దిన మి దేగ
జయ ధ్వనులతో ఆర్భాటముతో - పొడగరండి ఈ వేళ ...॥ఈ॥

1. శాపముపోయి శాంతికల్గె - సర్వేశ్వరుని రక్తముచే సంతోషముతో
సంగీతముతో స్తుతులను పాడెద ము ప్రభుకు ॥ఈ॥

2. జీకటితొలగెను శాంతముగ - తేజమునిచ్చెను మన ప్రభువు
తంబూరలతో, తాళములతో - ఆరాధింప రారండి ...॥ఈ॥

3. దొరికెను దొడ్డ మన ప్రభువు - అడ్డేమియు లేదిక ఇలలో ఎల్లరము చేరి,
కొల్లగ మన ప్రభు - చల్లని నామము స్తోత్రింప ...॥ఈ॥

4. ఏమిచ్చి స్తుతియింతు - మేలుల నొసగిన నా ప్రభుని
స్వరము హృదయము, కాయము నిచ్చెద సంపూర్ణముగా మన ప్రభువు ..॥ఈ॥

5. ఓ యువతీ యువకులారా - క్రీస్తేమని సైనికులారా
నిరీక్షణతో - నిత్యరక్షణ - నిచ్చిన ప్రభుని చాటెదము ॥ఈ॥

## 630. ప్రార్థనే ప్రార్థనే - పరిస్థితులను మార్చును

ప్రార్థనే ప్రార్థనే - పరిస్థితులను మార్చును
ప్రార్థనే ప్రార్థనే - శక్తివంతమైన ఆయుధం
కేవలం నమ్ముము - సమాప్తము సాధ్యమే

1. రోగమును ఆరోగ్యముగా మార్చును ప్రార్థనే
మరణమును జీవముకు మార్చును ప్రార్థనే

2. దు:ఖమును ఉల్లాసముగా మార్చును ప్రార్థనే
నిరాశను నిరీక్షణగా మార్చును ప్రార్థనే

3. పాపిని పరిశుద్ధునిగా మార్చును ప్రార్థనే
వ్యక్తిని దైవశక్తిగా మార్చును ప్రార్థనే

4. అసాధ్యమును సుసాధ్యముగా మార్చును ప్రార్థనే
విన్నవాక్యమును ఆత్మకు శక్తిగా మార్చును ప్రార్థనే

## 631. నా మంచి సమరయుడా

నా మంచి సమరయుడా - ప్రభువా ప్రేమమయుడా
నా ఆత్మకాపరి, గొప్పకాపరి, ప్రేమ కాపరి, ప్రధాన కాపరి

1. దిగజారిన వేళ ఎరికోదిగి పోతిని, దిగిపోయిన వేళ
దొంగలకు చిక్కితిని - దొంగల చేతికి చిక్కిన వేళ - ఆ ఆ ఆ
గాయపరచబడితిని గాయములను కట్టుము సమారయుడా

2. నిను విడచిన వేళ నీకు దూరమైతిని - దూరమైనవేళ అపవాదికి చిక్కితిని
అపవాదికి చిక్కినవేళ - ఆత్మను కోల్పోతిని-అభిషేకం నియ్యుమా-సమారయుడా॥2॥
దిగజారిన వేళ - మనబలం క్రీస్తే - గాయపరచబడిన వేళలో - మన ఔషధం క్రీస్తే

## 632. గొఱ్ఱెపిల్ల సంఘమా

గొఱ్ఱెపిల్ల సంఘమా గొఱ్ఱెపిల్ల సంఘమా
గొఱ్ఱెపిల్ల భార్యయిన వధువు సంఘమా -2
ఈ చివరి కాల ప్రవక్తను ప్రభుయేసు
మన కొరకు పంపించెను సిద్దపడుమా - సిద్దపడుమా
క్రీస్తుని రాజ్యములో నీవు వుండుటకై ॥2॥

1. పన్నెండు పునాదుల ఆ పట్టణము
అపొస్తుల పేర్లుతో కట్టబడినది
వారి వాక్యము వలన విశ్వాసముంచితివి
ప్రభుయేసు నామములో బాప్తిస్మము పొందితివి ॥2॥

2. కెరూబులు సెరాపుల మధ్యన
పరలోకపు రాణిగా కూర్చుందువు
నిత్యుడైన యేసునితో సంచరించుచూ
కడపటి ఆదాముతో కాపురము చేయుదువు ॥2॥

3. సాతానుకు తెలియనిది మరుగైనది
ముద్రగల వాక్యము మనకున్నది
ఆ వాక్యము యేసయ్య చేతిలో వున్నది
అదియే ఏడవదూత వర్తమానము ॥2॥

### 633. దేవుడు పంపిన మనిషి ఒక్కడు

దేవుడు పంపిన మనిషి ఒక్కడు - తన రంగం పై కేక వేసాడు
ప్రభు వాక్యముతో ప్రతి పాపమును ఖండించాడు - 2
అతడే ఏలియా అతడే ఏలియా అతడే ఏలియా - 2

1. గాలికి ఎగిరే వృద్ధుడతడు - సుడిగాలికి ఎదురై నిలిచాడు ॥2॥
యెజెబెలు భోదను ఎదిరించి - తన సేవకులందరిని హతమార్చి ॥2॥
ప్రభువుకు సాక్షిగా నిలిచాడు ॥అతడే॥

2. అరణ్యంలో ఒక కేక అతడు - సింహ గర్జనై గర్జించాడు ॥2॥
హేరోదియా చేష్టలు ఎదిరించి - ప్రాణం సహితం అర్పించి ॥2॥
క్రీస్తును పరిచయం చేశాడు ॥అతడే॥

3. ఏడవ దూతగా వచ్చాడు - ఏడు ముద్రలే తెలిపాడు
కలుషిత భోదలు ఖండించి - క్రీస్తుకు వధువును అప్పగించి
అగ్నికి సాక్షిగా నిలిచాడు ॥అతడే॥

### 634. దయామయా నరులకు తేడా

ప. దయామయా నరులకు తేడా - మరియ తనయా నీకు వందనం
మహిమగలా నీ రాజ్యము నొదిలి - పాపులమైన మా కొరకు భువికరుదెంచిన

1. నీ వాత్సల్యం నీ భాహుళ్యం - నీ కృప కనికరం చూపిన దేవా
నీ జ్ఞానము నీ సత్యము మాకు నేర్పుము దేవా - మరియ తనయా

2. గొరియ పిల్లగా వచ్చిన నీవు ఉగ్రరూపుడై తిరిగొస్తావని
ఆ దినమున మేము నీతో కూడా నిలిచే భాగ్యం
దయచేయుమయా

### 635. దేవా నిన్ను పాడే సమయం

ప. దేవా నిన్ను పాడే సమయం మంచి సమయం కష్టమైనా
శోధనైనా నిన్ను పాడెదన్ నిన్ను స్తుతియించెదన్

1. నావా ఒంటరిగా సాగుచుండగా నాధా నిన్నే పాడెదను
జీవితములో నీవుండగా ఎవరిని గూర్చి పాడెదను
శతకోటి పాటలు నిను గూర్చి పాడినా నా ఆశ ఎన్నటికి
తీరదయా కడవరకు నిన్ను కీర్తించి పొగడెదా
ప్రాణ నాధుడా నా జీవా నాధుడా

2. దేహమంతా కృశియించినా వాడి నశియించి పోయినా
రక్తధారలై ప్రవహించినా మరణమాసన్నమైననూ
క్షణమైన నిన్ను స్తుతియింప మరచినా జీవితపయనము
వ్యర్థమయ్యా జీవమిచ్చిన నిన్ను కీర్తించి
పొగడెదా ప్రాణా నాథుడా నా జీవా నాథుడా

## 636. దేవా దృష్టించు మాదేశం

ప. దేవా దృష్టించు మాదేశం నశించుదానిని బాగు
చేయుము పాపము క్షమియించి స్వస్థపరచుము
శాపము తొలగించి దీవించుము

1. తుఫానులెన్నో మాపైకొట్టగా వరదలెన్నో ముంచివేయగా
పంటలన్నీ పాడైపోయె కఠిన కరువు ఆసన్నమాయె
దేశపు నిధులే ఖాళీ ఆయె బీదరికం నాట్యంబుచేయుచెండె

2. దేశాధికారులను దీవించుము - తగిన జ్ఞానము
వారికీయుము స్వార్థమునుండి దూరపరచుము
మంచి ఆలోచనలు వారికీయుము
మంచి సహకారులను దయచేయుమోదేవా
నీతి న్యాయములు వారిలో పెట్టుము తండ్రీ

3. మతము అంటూ కలహాలే రేగగా - నీది నాదని భేదము
చూపగా నీ మార్గములో ప్రేమ నిండి ఉందని - ఈ
దేశమునకు క్షేమమునిచ్చునని క్రైస్తవ్యము ఒక మతము
కాదని రక్షణ మార్గమని జనులకు తెలుపుము తండ్రీ

## 637. నాలో ఉన్న ఆనందం

ప. నాలోఉన్న ఆనందం నాకున్న సంతోషం
నా జీవన ఆధారం నీవే కదా
నా ఆశ్రయము నా దుర్గము నా కోట నీవే యేసూ
నా బలమూ నా యేసుడే

1. గాఢాంధకారములో నే సంచరించిననూ
ఏ అపాయమునకు నే భయపడన్
నీ దుడ్డుకర్రయు నీ దండమును
నన్నాదరించును నా యేసయ్య

2. నే బ్రతుకు దినములలో కృపయు క్షేమమును
నా వెంట వచ్చును నన్నంటి యుండును
చిరకాలము నేను నీ మందిరావరణములో
నివాసము చేసెదను నా యేసయ్యా

## 638. ప్రేమే జగతికి మూలం

ప. ప్రేమే జగతికి మూలం ప్రేమే దైవ స్వరూపం
ప్రేమే నిత్యజీవం ఆ ప్రేమే మోక్షమార్గం

1. అమర్యాదగా నడువనిది అపకారం చేయనిది
అన్నిటినీ ఓర్చునది అన్నిటినీ తాళునది స్వప్రయోజనం
చూచుకొననిది తక్షణమే కోపపడనిది మత్సపడనిది
డంభము లేనిది ఉప్పొంగనిది ప్రేమ ఒక్కటే

2. దేవుడు మనుజుల ప్రేమించి తానే మనిషిగ పుట్టాడు
పాపుల రక్షణ పరమార్థముగా సిలువ మ్రానుపై
బలియైనాడు మనలో మనము ఒకరికొకరము
ప్రేమ కలిగి జీవించాలి ప్రేమను మించిన
పెన్నిధి లేదని జగమంతా చాటించాలి

## 639. ప్రియమైన యేసయ్యా

ప. ప్రియమైన యేసయ్యా ప్రేమకే రూపమా
ప్రియమార నిన్ను చూడనీ 'ప్రియమైన'
ప్రియమార నీతో ఉండనీ
నా ప్రియుడా యేసయ్యా ఆశతో ఉన్నానయ్యా
ఆనందము సంతోషము నీవేనయా
ఆశ్చర్యము నీ ప్రేమయే నాయెడ

1. జుంటె తేనె ధారలకన్న మధురమైన నీ ప్రేమను
అతి సుందరమైన నీ రూపును మరువలేను దేవా

2. ఎంతగానో వేచియుంటివి ఎవరూ చూపని ప్రేమకై
ఎదుట నీవే హృదిలో నీవే నా మనసులోన నీవే

3. ఏదో తెలియని వేదన ఎదలో నిండెను నా ప్రియా
పదములు చాలని ప్రేమకై పరితపించి హృదయం

## 640. బంగారం అడుగలేదు

ప. బంగారం అడుగలేదు – వజ్రాలు అడుగలేదు
హృదయాన్ని అడిగావయ్య ఆస్తుల్ని అడుగలేదు
అంతస్థులు అడుగలేదు నాకోసం వచ్చావయ్యా

అ.ప. కన్నీటిని తుడిచావయ్యా – సంతోషాన్ని
ఇచ్చావయ్య మనుష్యులను చేసావయ్య – నీ
రూపాన్ని ఇచ్చావయ్య ॥2॥ నా యేసయ్య ॥4॥

1. పాపాన్ని బాపెటి – శాపాన్ని బాపెటి నాకోసం
వచ్చానయ్యా కష్టాన్ని తీర్చెటి – నష్టాన్ని ఓర్చెటి
నా కోసం వచ్చావయ్య ॥కన్నీటిని॥

2. రక్షణను అందించి - రక్తాన్ని చిందించి మోక్షాన్ని
ఇచ్చావయ్య ధనవంతులునుగా మమ్ములను
చేయను దారిద్ర మొందావయ్య ॥కన్నీటిని॥

## 641. యెహోవా మహిమ

ప. యెహోవా మహిమ నీ మీద ఉదయించెను
తేజరిల్లుము నీకు వెలుగు వచ్చును
ఆయన మహిమ నీమీద కనబడుచున్నది
అది నీ తలకుపైగా ప్రకాశించుచున్నది
లెమ్ము నీవు తేజరిల్లుము ప్రభువు కొరకు ప్రకాశించుము
1. చూడుము భూమి మీద చీకటి కమ్ముచున్నది
జీవ వాక్యము చేబూని జ్యోతి వలే లెమ్ము
జనములు నీ వెలుగునకు పరుగిడి వచ్చెదరు
రాజులు నీ ఉదయ కాంతికి త్వరపడి వచ్చెదరు
2. ఒంటరి యైన వాడు వేయిమంది అగును
ఎన్నికలేనివాడు బలమైనట్టి జనమగును
ప్రభువే నీకు నిత్యమైన వెలుగుగా ఉండును
నీ దు:ఖ దినములు సమాప్తమగునని ప్రభువు సెలవిచ్చెను

## 642. వినవా మనవి యేసయ్యా

ప. వినవా మనవి యేసయ్యా మలినము నాగతం
పగిలెను జీవితం చేసుకో నీ వశం
1. లోకస్నేహమే కోరి దూరమైతిని వీడిపోయి నీ దారి
ఓడిపోతిని విరిగిన మనసుతో నిన్ను చేరాను
చితికిన బ్రతుకులో బాగుకోరాను నన్ను స్వీకరించి
నీతో ఉండనీ యేసయ్యా నా తండ్రి నీవేనయ్యా
2. ఆశ ఏది కానరాక బేలనైతిని
బాధలింక పడలేక సోలిపోతిని అలసిన కనులతో
నిన్ను చూసాను చెదిరిన కలలతో
క్రుంగిపోయాను నన్ను సేదతీర్చి సంతోషించనీ
యేసయ్యా నా దైవము నీవయ్యా...

## 643. స్తుతియించెదం

ప. స్తుతియించెదం 2 సతతము నిన్నే స్తుతియించెదం
కొనియాడెదమ్ 2 నీ కృప తలచి కొనియాడెదం
స్తుతులకు పాత్రుడా స్తుతులపై ఆసీనుడా
సేవించెదం పూజించెదం స్తుతియించెదం ఘనపరచెదం

1. దావీదు స్తుతులను పాడ అభిషేకమే దిగిరాగా
నీ నామమునకే మహిమా ఘనతా నాస్తుతి, స్తోత్రముల్
నీకే చెల్లును మాదేవా ఘనమగు ప్రాయమునకై
ఎదురుచూచుచున్నామయ్యా నా స్తుతి గైకొనుమా

2. రాజులకు రాజువు నీవు తరతరముల దేవుడవు
ఘనతా ప్రభావము కలుగును నీకే నీకృప, నీదయా మాపై
చూపుము ఓ దేవా బలమగు అభిషేకము మాకు
దయచేయుమో దేవా నా స్తుతి గైకొనుమా

## 644. నాదంటు లోకాన ఏదిలేదయ్యా

ప॥ నాదంటు లోకాన ఏదిలేదయ్యా
ఒక వేళ ఉందంటే నీవిచ్చినదే ప్రభువా ॥2॥

1. నాకు ఉన్న సామర్థ్యం – నాకు ఉన్న సౌకర్యం
నాకు ఉన్న సౌభాగ్యం – నాకు ఉన్న సంతానం ॥2॥
ఆరగించే అహారం – అనుభవించే ఆరోగ్యం ॥2॥
కేవలం నీదేనయ్యా ॥2॥

2. నాకు ఉన్న ఈ బలం – నాకు ఉన్న ఈ పొలం
త్రాగుచున్న ఈ జలం – నీలువ నీడ ఈ గృహం ॥2॥
నిలచి ఉన్న ఈ స్థలం – బ్రతుకుచున్న ప్రతిక్షణం ॥2॥
కేవలం నీదేనయ్యా ॥2॥

## 645. నీ కృప నా కెంతో ప్రియమైనది

ప॥ నీ కృప నా కెంతో ప్రియమైనది – కనుపాపలా నన్ను కాయచున్నది
అనుక్షణము నన్ను కాపాడి – నిత్యము నన్ను నడుపుచున్నది ॥2॥

అ.ప. మారనీ నీ కృపయే – మారనీ నీ కృపయే ॥2॥ ॥నీ॥

1. నిన్ను విడిచినా గాని కృప విడిచి పోలేదే – నన్ను వెంబడించి కాపాడే నీ కృప
వెల యిచ్చి నన్ను కొన్నది – మరల నన్ను చేర్చుకొన్నది ॥2॥ ॥మారనీ॥

2. తల్లి నన్ను మరచినా మరవనన్నదీ కృపా – తండ్రి నన్ను విడచిన విడవనన్నదీ కృపా
కౌగిలిలో నన్ను చేర్చుకొని – జోలపాటలతో నన్ను లాలించెనే ॥మారనీ॥

3. శ్రమలతో నిందలతో నేను నలిగిపోగా – కన్నీరు కార్చువేళ కాచినది నీ కృప
నెమ్మది నాకు ఇచ్చినది – నీలో నన్ను దాచుకొన్నది ॥2॥ ॥మారనీ॥

## 646. అద్భుతముల కొరకు ఆశించుచున్నాను

పల్లవి: అద్భుతముల కొరకు ఆశించుచున్నాను
నీకాసాధ్యమేదియు లేనే లేదు యేసయ్యా ॥2॥
యెహెూవా యీరే – యెహెూవా షాలేమ్
యెహెూవా నిస్సి – యెహోవా రాఫా ॥2॥

1. వాగ్దానములు చేయువాడా నమ్మదగిన దేవా
వాగ్దానములు నెరవేర్చుటకు శక్తిగల దేవుడవు
మాట తప్పనివాడవు మార్పులేని వాడవు
నిన్న నేడు నిరతము ఉన్నవాడవు
మహత్తయిన కార్యములు -
మహాశ్చర్య కార్యములు అద్భుతముల చేయును ॥యెహోవా॥

2. చీకటిని ఉదయముగా మార్చు
నీతి సూర్యుడవు - లేని వాటిని ఉన్నట్లుగానే - పిలుచు దేవుడవు
మృతులను సజీవులుగా చేయు దేవుడవు
సమాధినుండి లాజరును లేపిన నాథుడవు
మహత్తయిన కార్యములు - మహాశ్చర్య కార్యములు
అద్భుతములు చేయును ॥యెహోవాయిరె॥॥

## 647. దేవా నీ నామము ఉన్నత నామము

దేవా నీ నామము ఉన్నత నామము
కృతజ్ఞత స్తుతులు నీకె హోసన్న ప్రభువునకే
హోసన్నా...హోసన్నా మహోన్నతుడు ॥దేవా॥

1. కీర్తి కీర్తి కీర్తి రారాజుకే - దేవా నీ నామము బలమైన నామము
కృతజ్ఞతస్తుతులు నీకే ప్రభావము రారాజుకే

## 648. జగములనేలే శ్రీయేసా

పల్లవి: జగములనేలే శ్రీయేసా మా రక్షణప్రాకారమా
మా అనుదిన జీవహారమా ॥జగముల॥

1. వేల్పులలోన నీవంటి దేవుడు - ఎవరున్నారు ప్రభు ॥2॥
పూజ్యులలోన పూజార్హుడవు ॥2॥
నీవే మా ప్రభువా ॥4॥
అడిగిన ఇచ్చే దాతవు నీవె దేవా - శరణును వేడిన అభయము నొసగిన దేవా ॥2॥
అవధులు లేని నీ ప్రేమను వర్ణింపజాలనయ్యా ॥2॥ ॥జగముల॥

2. జీవనమంతయు నీకర్పించి - ప్రాణర్పణముగా నే పోయబడెదను
శ్రేష్ఠఫలములను ఫలియించెదను - నీదు సన్నిధిలో ॥4॥
విరిగిన మనస్సె నీకతి ప్రియమోదేవా - నలిగిన హృదయం నీ అలయమో దేవా
అన్ని వేళలో మాతో వుండి మము నడిపించు ప్రభు

## 649. ఏ క్షణమైనా ఏ దినమైన

పల్లవి: ఏ క్షణమైనా ఏ దినమైన - ప్రభువా నీ కోసమే నేను జీవింతును ॥ఏ॥

1. నాలోని రాగాలు నీవెకదా.... - నా హృదయధ్యానాలు నీవె కదా ॥2॥
నీ నామం స్మరియించి - నిత్యము నిన్ను పాడెదనయ్యా ॥2॥
నీ నామ గానాలలో బ్రతుకంతా సాగాలయ్యా ॥2॥ ॥ఏ॥

2. వేసేటి ప్రతి అడుగు నీతోనేగా - నీ అడుగు జాడలలో నడచెదనయ్యా ॥2॥
నీ వాక్యం ధ్యానించి - నిను వెంబడించెదనయ్యా ॥2॥
నీ రాజ్య మార్గములోనా ప్రభువా నన్ను నడిపించుమా ॥2॥

3. నా కన్నులు చూసేది నిన్నె కదా - నా కనులలో నిండినది నీవెకదా ॥2॥
నిను చూసి నిను మరచి - నీ వలెనే మారిపోదును ॥2॥
నా శేష జీవితమంతా నీ కొరకే బ్రతికెదనయ్యా ॥2॥ ॥ఏ॥

## 650. స్తుతి చేయుచున్నాము తండ్రీ...

పల్లవి: స్తుతి చేయుచున్నాము తండ్రీ... - సమీపముగా నున్నాము తండ్రీ... ॥2॥
మా మనవులను ఆలకించుచున్నావు - మా ప్రార్థనలకు చెవి యొగ్గుచున్నావు ॥స్తుతి॥

1. అరణ్యా యాత్రలో ఇశ్రాయేలుకు తోడై - నడిచావు నీవు ॥2॥
పగలు మేఘస్తంభమై రాత్రి అగ్ని స్తంభమై (2)
కానానుకు చేర్చావు నీవు ॥స్తుతి॥

2. నిందల పాలైన యోసేపునకు తోడైయున్నావు నీవు ॥2॥
అవమానాలంతా ఆనందముగా మార్చి - అధికారమిచ్చావు నీవు ॥2॥

3. సింహాల బోనులో దానియేలునకు తోడై నిలిచావు నీవు ॥2॥
సింహాల నోళ్ళను మోపించినావు - సింహాసన మిచ్చావు నీవు ॥2॥ ॥స్తుతి॥

## 651. దేవా నీ ప్రేమ ఎంతో మధురం

పల్లవి: దేవా నీ ప్రేమ ఎంతో మధురం - నీ ప్రేమ వర్ణింతు నిరతం
నను ఆధారించవా కృప చూపవా - నా పైన దయ చూపవా ॥దేవా॥

1. లోకాన ఏకాకినై నేను వుంటే - నీ ప్రేమ నా పైన చూపావయ్యా ॥2॥
ఒంటరినైన నా బ్రతుకునకు - నీ తోడునే ఇయ్యావా ॥నను॥

2. శ్రమ నన్ను శోధించి వున్నప్పుడు - బాధలు నన్ను బంధించినపుడు
నీ అపారమైన ప్రేమను చూపి - నను ఆధారించవయ్యా
నిను స్తుతించెదను - ఘనపరచెదను - కొనియాడి కీర్తింతును ॥దేవా॥

## 652. అన్నికాలంబుల

అన్ని కాలంబుల - నున్న యెహోవా ని - న్నెన్నదరంబయో - కన్న తండ్రి =
వన్నె కెక్కిన మోక్ష - వాసాళి సన్నుతు - -లున్నతమై యుండ - మున్నె నీకు॥అన్ని॥

1. నిన్ను బ్రకటన సేయ - నిఖిల లోకములను - బన్నుగ జేసిన - బలుండ నీవే =
ఉన్న లోకంబుల - నుడుగక కరుణా - సంపన్నతతో నేలు - ప్రభుండ నీవె -
అన్ని జీవుల నెరిగి - యాహారమిచ్చుచు - నున్న సర్వజ్ఞుం - డవు నీవే = యెన్న
శక్యముగాక - ఉన్న లక్షణముల - నన్నుతించుటకు నే - జాలుదునా ॥అన్ని॥

2. పుట్టింప నీవంచు - బోషింప నీవంచుం - గిట్టింప నీవంచు - గీర్తింతును = వట్టి
పనికిమాలి - నట్టి మానవుల చే - పట్టి - రక్షింపబా - ధ్యుండ వంచు =

దట్టమైన కృపను - దరిజేర్చ నాకిచ్చి - పట్టయి నిలచి యుండు - ప్రభుడవంచు
- గట్టడచే గడ - ముట్టుదనుక నా - పట్టు - కొలది నిన్ను - బ్రస్తుతింతు ॥అన్ని॥

3. కారుణ్యనిధి వీవు - కఠినాత్ముడను నేను - భూరి శుద్ధుండు వీవు - పాపినేను =
సార భాగ్యుడ వీవు - జగతిలో నా కన్న - దరిద్రుండే లేడు - తరచి చూడ =
సార సద్గుణముల - సంపన్నుండవు నీవు - ఘోర దుర్గుణ సంచారినేను =
ఏ రీతి స్తుతియింతు - నేరీతి సేవింతు - నేరమెన్నక ప్రోవ - నెర నమ్మితి ॥అన్ని॥

## 653. ఆనందమే - పరమానందమే

ఆనందమే - పరమానందమే - ఆశ్రయపురమైన - యేసయ్య నీలో
ఆపత్కాలములన్నిటిలో - ఆదరించిన - అక్షయుడా నీకే స్తోత్రము ॥ఆ॥

1. పచ్చికగల చోట్ల పరుండజేసితివే - జీవజలములు త్రాగనిచ్చితివే
నా ప్రాణమునకు సేద దీర్చితివే - నీతియు శాంతియు నాకిచ్చితివే ॥ఆ॥

2. గాఢాంధకారపు లోయలలో నేను - సంచరించిన దేనికి భయపడను
నీ దుడ్డుకఱ్ఱయు నీ దండమును - అనుదినం అనుక్షణం కాపాడునే ॥ఆ॥

3. నా శత్రువుల యెదుటే నీవు - నాకు విందును సిద్ధము చేసావు
నీతో నేను నీ మందిరములో - నివాసము చేసెద చిరకాలము ॥ఆ॥

## 654. ఆహా మహాత్మ

ఆహా మహాత్మ హా శరణ్యా హా విమోచకా ద్రోహ
రహిత చంపె నిను నా దోషమేగదా ॥యా॥

1. వీరలను క్షమించు తండ్రి నేర రేమియున్
కోరి తిటులు నిన్నుం జంపు క్రూరజనులకై ॥యా॥

2. నీవు నాతో బరదైసున నేడే యుందువు
పావనుండ యిట్లు బలికి పాపి గాచితి ॥యా॥

3. అమ్మా నీ సుతుడ టంచు మరియమ్మతో బలికి
క్రమ్మర నీజనని యంచు గర్త నుడితివి ॥యా॥

4. నా దేవ దేవ యేమి విడనాడితి వనుచు
శ్రీ దేవసుత పలికితివి శ్రమ చెప్పశక్యమా ॥యా॥

5. దప్పిగొనుచున్నానటంచు జెప్పితివి గద
యిప్పుగిదిని బాధ నొంద నేమి నీకు హా!

6. శ్రమ ప్రమాదములను గొప్ప - శబ్దమెత్తి హా!
సమాప్తమైన దంచు దెలిపి సమసితివి గదా

7. అప్పగింతు దండ్రి నీకు - నాత్మ నంచును
గొప్ప యార్భాటంబుచేసి కూలిపోతివా ॥యా॥

## 655. ఆహా సహోదరులందరు

ఆహా సహోదరులందరు ఐక్యత కలిగియుంటే
ఎంతయు మేలు ఎంత మనోహర మెంతో
ఆనందము హల్లెలూయా ఆమెన్ ॥4॥

1. అది ఆహరోను తలపై పోయబడి – తనగడ్డము పై గారి అంగీల అంచుకు
దిగజారిన పరిమళ తైలమువలె నుండు – హల్లెలూయా ఆమెన్ ॥4॥ ॥ఆహా॥

2. అది సీయోను కొండపై హెర్మోన్ – మంచువలె నుండు ఆశీర్వాదము శాశ్వత
జీవము నుండు ననెడి ప్రభువు – హల్లెలూయా ఆమెన్ ॥4॥ ॥ఆహా॥

3. మీరు కోపము సణుగుడు సరసోక్తులు కట్టి – పెట్టి ఒకరిని ఒకరు
క్షమించుకొనుచు – యోగ్యులని ఎంచాలి – హల్లెలూయా ఆమెన్ ॥4॥ ॥ఆహా॥

4. యేసు ప్రేమించే తనదు ప్రాణము పెట్టి
మనలను రక్షించె ప్రాణముదునంత ప్రేమను
చూపుచు మనము కలిసివుండాలి – హల్లెలూయా ఆమెన్ ॥4॥ ॥ఆహా॥

5. ఆత్మ తీవ్రతతో అభిషేకముతో క్రీస్తు వార్తను
చాటాలి మాంధ్యత వీడి ఆసక్తితో ప్రభు సేవను
చేయాలి హల్లెలూయా ఆమెన్ ॥4॥ ॥ఆహా॥

## 656. ఈ సాయంకాలమున

ఈ సాయంకాలమున – యేసుప్రభో! వేడెదము
నీ సుదయా – రసమొల్క నిత్యంబు మముగావు

1. చెడ్డకలల్ రాకుండ – నడ్డగించుమి ప్రభో =
బిడ్డలము రాత్రిలో భీతి బాపుము తండ్రి

2. దుష్టుండౌ శోధకుని – ద్రొక్కుటకు బలమిమ్ము
భ్రష్టత్వమున మేము పడకుండ గాపాడు

## 657. ఎవరు నన్ను చేయి విడిచినన్

ఎవరు నన్ను చేయి విడిచినన్ – యేసు చేయి విడువడు – నిన్ను ॥ఎవరు॥

1. తల్లి ఆయనే తండ్రి ఆయనే – లాలించును, పాలించును ॥ఎవరు॥
2. వేదన శ్రమలు వున్నప్పుడెల్ల – వేడుకొందునే కాపాడునే ॥ఎవరు॥
3. రక్తముతో కడిగి వేశాడే – రక్షణ సంతోషం నాకు యిచ్చాడే ॥ఎవరు॥
4. ఆత్మచేత అభిషేకించి – వాక్యముచే నడుపుచున్నాడే ॥ఎవరు॥

## 658. ఎవరు సమీపించలేని – తేజస్సులో

ఎవరు సమీపించలేని – తేజస్సులో నివసించు నా యేసయ్యా
నీ మహిమను ధరించిన పరిశుద్ధులు – నా కంటబడగానే
ఏమౌదునో నేనేమోదునో

1. ఇహలోక బంధాలు మరచి – నీ యెదుటే నేను నిలిచి
నీవిచ్చు బహుమతులు నే స్వీకరించి – నిత్యానందముతో పరవశించు వేళ
ఏమౌదునో – నేనేమౌదునో ॥ఎవరు॥

2. పరలోక మహిమను తలచి – నీ పాద పద్మములపై ఒరిగి
పరలోక సైన్యసమూహాలతో కలిసి – నిత్యారాధననే చేయు ప్రశాంతవేళ
ఏమౌదునో – నేనేమౌదునో ॥ఎవరు॥

3. జయించిన వారితో కలిసి – నీ సింహాసనము నేచేరగా
ఎవరికి తెలియని ఓ క్రొత్త పేరుతో – నిత్య మహిమలో నను పిలిచే ఆ శుభవేళ
ఏమౌదునో – నేనేమౌదునో ॥ఎవరు॥

## 659. కాలమనే సంద్రములో

కాలమనే సంద్రములో ప్రేమను వెదికే మానవుడా
యేసుని ప్రేమ శాశ్వత ప్రేమ – ప్రేమను నేర్పేది ఆ ప్రేమ

1. దివినే విడచి భువికేతించి – కరుణను తెచ్చింది నా యేసుప్రేమ
కల్వరిలోన రక్తము కార్చి రక్షణ యిచ్చింది – నా క్రీస్తు ప్రేమ ॥యే॥

2. ఒకతల్లి కడుపులో పుట్టినవారే – ఒకరిని ఒకరు ప్రేమించలేరు
ప్రేమించామని చెప్పిన వారు కడవరకు – కొనసాగించలేరు ॥యే॥

## 660. కుమ్మరీ ఓ కుమ్మరీ! జగదుత్పత్తిధారీ

కుమ్మరీ ఓ కుమ్మరీ! జగదుత్పత్తిధారీ
జిగిటమన్నైన నా వంక – చల్లగ చూడుమయ్యా!

1. పనికిరాని పాత్రనని పార వేయకుమా
పొంగిపొరలు పాత్రగా నన్ను నింపుయా

2. యోగ్యమైన పాత్రగా పావన పరచుమా
ఘనతకైన పాత్రగా మార్చి వేయుమా ॥కుమ్మరి॥

3. లేఖనమందలి పాత్రలో యేసును స్తుతియించుము
నన్నును అట్టి పాత్రగా మార్చివేయుమా ॥కుమ్మరి॥

4. ఆటంకముల నుండి తప్పించి నన్ను ఎల్లప్పుడు
కావుమయ్య పగిలియున్న పాత్రను నేను సరిచేసి వాడుమయ్య ॥కుమ్మరి॥

5. లోకాశతో నిండి ఉప్పొంగుచు మార్గంబు నీదప్పితి
మన: స్వేచ్ఛలన్నియు స్థిరమనుచు నే మనశాంతి కోల్పోతిని

6. పోగొట్టుకున్న పాత్రయనుచు పరుగెత్తి ననుపట్టితిని
ప్రాణంబునలో నున్నప్పుడే నీ పాదంబుల్ బట్టితి

## 661. కృప కృప నీ కృప

కృప కృప నీ కృప - కృప కృప క్రీస్తు కృప
నేనైతే నీ కృప యందు నమ్మికయుంచి యున్నాను ॥కృప॥

1. కృపను గూర్చి న్యాయము గూర్చి నేను
పాడెదను - నీ సన్నిధిలో నిర్దోషముగా నేను
నడిచెదను - నీ కృపయే నాకు ఆధారం - ఆ కృపయే నాకు ఆదరణ ॥కృప॥

2. దీనదశలో నేనున్నపుడు నను మరువనిది
నీ కృప - నేనీస్థితిలో ఉన్నానంటే కేవలం అది
నీ కృప - నీ కృపయే నాకు ఆధారం - ఆ కృపయే నాకు ఆదరణ ॥కృప॥

## 662. క్రొత్త పాట పాడను రారే

క్రొత్త పాట పాడను రారే - క్రొత్త రూపు పొంద రారే
హల్లెలూయా హల్లెలూయా - పాట పాడెదం (2)
ప్రభు యేసుకే స్తోత్రం - మన రాజుకే స్తోత్రం

1. శృంగనాదం చేయండి - హల్లెలూయా - హోసన్నాయని పాడండి - హల్లెలూయా
ఉల్లసించి పాడరే - హల్లెలూయా - ఎల్లరు జై కొట్టరే - హల్లెలూయా

2. అడుగడుగో మన యేసురాజు - మేఘంలోన-రానై యున్నాడు కొంచెం - కాలంలోన
జేజేలు పాడుచు - ఎదురెళదాం - దూతాళివలె నింగి - కెగిరెళదాం

3. కొంత కాలమె క్రైస్తవుడ - ఈ కన్నీరు - అంతలోనె వర్షించు నోయి - పన్నీరు
ప్రతి భాష్పబిందువు - తుడుచునులే - ప్రతి నోరు హల్లెలూయా - పాడునులే

## 663. క్రొత్తయేడు మొదలు బెట్టెను

క్రొత్తయేడు మొదలు బెట్టెను - మన - బ్రతుకునందు - క్రొత్త మనసు తోడ
మీరు - క్రొత్త యేట ప్రభుని సేవ - దత్తర పడకుండ జేయు ॥2॥

1. పొందియున్న మేలు లన్నియు - బొంకంబు మీర డెందమందు స్మరణ
జేయుడి యిందు మీరు మొదలుబెట్టు - పందెమందు గెల్వవలయు నందగముగను
రవినింబోలి నలయకుండ మెలయకుండ ॥2॥

2. మేలు సేయం దడ వొనరగా - మీరెరుగునట్లు - కాలమంత నిరుదు గడచెగా
ప్రాలుమాలి యుండకుండ - జాల మేలు - సేయవలయు - జాలజనముల
కిమ్మానుయేలు - నామ ఘనత కొరకు ॥2॥

3. బలము లేనివార మయ్యును - బలమొందవచ్చు - గలిమి మీఱ గర్తవాక్కున నలయకుండ
నడుగుచుండ - నలగచుండ మోద మొంది - బలమొసంగు సర్వవిధుల
నెలమి మీ నొనర్చుచుండ

4. ఇద్దరిత్రి నుండు నప్పుడే - యీశ్వరుని - జనులు - వృద్ధిబొంద జూడ
వలయును - బుద్ధి నీతి శుద్ధులందు - వృద్ధి - నొంద శ్రద్ధజేయ
శుద్ధులైన వారిలో ప్రసిద్ధు లగుచు వెలుగవచ్చు ॥క్రొత్త॥

5. పాపపంక మంటినప్పుడు - ప్రభుక్రీస్తు - యేసు - ప్రాపుజూరి మీరు వేడగా
నేపుమీర దనదు కరుణం - బాపమంత - గడిగివేసి - పాప రోగ చిహ్నాలన్నీ
బాపి వేసి శుద్ధిజేయు ॥క్రొత్త॥

## 664. చూచుచున్న దేవుడవు

చూచుచున్న దేవుడవు నీవే యేసయ్యా
చూడముచ్చటాయెనే సుకుమార సుమములైననీ నేత్రాలంకృతము ॥2॥

1. పశ్చాత్తాపము కలుగునే నీదయగల చూపులతో
క్షమించబడుదురు ఎవరైనా రక్తప్రోక్షణతో ॥2॥
ఆప్యాయతకు నోచుకొనని నన్ను చేరదీసిన కృపాసాగరా ॥2॥

2. అగ్ని జ్వాలా మయమె నీచూపులవలయాలు
తప్పించు కొందురా ఎవరైనా ఎంతటి ఘనులైనా ॥2॥
అగ్నివంటి శోధనలను తప్పించితివే దయాసాగరా ॥2॥

## 665. జుంటి తేనె ధారలకన్న

జుంటి తేనె ధారలకన్న యేసునామమే మధురం
యేసయ్యా సన్నిధి నే మరువజాలను
జీవితకాలమంతా ఆనందించెద - యేసయ్యనే ఆరాధించెద

1. యేసయ్యా నామమే బహు పూజనీయము
నాపై దృష్టి నిలిపి సంతుష్టిగ నను ఉంచి
నన్నెంతగానో దీవించి - జీవజలపు ఊటలతో ఉజ్జీవింపజేసెనే

2. యేసయ్య నామమే బలమైన దుర్గము
నా తోడై నిలిచి క్షేమముగా నునుదాచి
నన్నెంతగానో కరుణించి - పవిత్ర లేఖనాలతో ఉత్తేజింపజేసెనే

3. యేసయ్య నామమే పరిమళతైలము
నాలో నివసించె సువాసనగా నను మార్చి
నన్నెంతగానో ప్రేమించి - విజయోత్సావాలతో ఊరేగింపజేసెనే

## 666. జ్యోతిర్మయుడా నా ప్రాణ

పల్లవి: జ్యోతిర్మయుడా నా ప్రాణ ప్రియుడా - స్తుతి మహిమలు నీకే
నా ఆత్మలో అనుక్షణం - నా అతిశయము నీవే
నా ఆనందము నీవే - నా ఆరాధన నీవే ॥జ్యోతి॥

1. నా పరలోకపు తండ్రి - వ్యవసాయకుడా
నీ తోటలోని - ద్రాక్షవల్లితో - నను అంటుకట్టి - స్థిరపరిచావా ॥జ్యోతి॥

2. నా పరలోకపు తండ్రి - నా మంచి కుమ్మరి
నీ కిష్టమైన - పాత్రను చేయ - నను విసిరేయక - సారెపై ఉంచావా ॥జ్యోతి॥

3. నా తండ్రి కుమార - పరిశుద్ధాత్ముడా
అద్వితీయదేవా - ఆది సంభూతుడా - నిను నేనేమని - ఆరాధించెద ॥జ్యోతి॥

## 667. దేవుని వారసులం

దేవుని వారసులం - ప్రేమ నివాసులము
జీవన యాత్రికులం - యేసుని దాసులము
నవయుగ సైనికులం - పరలోక పౌరులము - హల్లెలూయ ॥నవయుగ॥

1. దారుణ హింసలలో - దేవుని దూతలుగా
ఆరని జ్వాలలలో - ఆగని జయములతో
మారని ప్రేమ సమర్పణతో - సర్వత్ర యేసును కీర్తింతుము ॥దేవుని॥

2. పరిశుద్ధాత్మునికై - ప్రార్థన సలుపుదుము
పరమాత్ముని రాక - బలము ప్రసాదింప
ధరణిలో ప్రభువును జూపుటకై - సర్వాంగ హోమము జేయుదము ॥దేవుని॥

3. అనుదిన కూటములు -
అందరి గృహములలో ఆనందముతోను
ఆరాధనలయె వీనులవిందగు పాటలతో - ధ్యానము చేయుచు మరియుదము॥దేవుని॥

4. సజీవ శిలువ ప్రభు - సమాధి గెలుచుటచే
విజేత ప్రేమికులం - విధేయ బోధకులం
నిజముగ రక్షణ ప్రబలుటకై - ధ్వజముగ శిలువను నిలుపుదుము ॥దేవుని॥

5. గోధుమ గింజవలె - క్రీస్తుడు చావగను
నాధుని మరణములో - శాశ్వత జీవమును
నిధులుగ పంచించి లేవగను - మాధుర్య రక్షణ లిఖియించెను ॥దేవుని॥

6. హతసాక్షుల కాలం - ఆవనిలో చెలరేగ
గత కాలపు సేవ - గొల్గొత గిరి - భీతులతో బహురీతులలో
నూతన లోకము కాంక్షింతుము! ॥దేవుని॥

7. ప్రభువును చూచుటకై - ప్రజలందరు రాగ
విభు మహిమను గాంచ - విశ్వమె మము గోర
శుభములు గూర్చియు మాలోన - శోభిల్లు యేసును జూపుదుము! ॥దేవుని॥

## 668. దేవుని సముఖ జీవ కవిలలో

దేవుని సముఖ జీవ కవిలెలో - నీ పేరున్నదా ఆఆఆ నీ పేరున్నదా

1. జీవవాక్యము నిలలో చాటుచు జీవితము
లర్పించిరే హత సాక్షుల కవిలెలో నీ పేరున్నదా
ఆ... నీ పేరున్నదా

2. ఆకాశమండలములలో తిరిగెడు అంధకార
శక్తులను గెలిచిన విజయవీరుల కవిలెలో నీ
పేరున్నదా ఆ.... నీ పేరున్నదా

3. పరిశుద్ధ యెరుషలేము సంఖ్య పరిశుద్ధ
గ్రంథము సూచించు సర్వోన్నతుని - పురములలో
నీ పేరున్నదా ఆ.... నీ పేరున్నదా
4. దేవుని సన్నిధి మహిమ ధననిధి దాతను
వేడి వరము పొందిన ప్రార్థన వీరుల కవిలెలో
నీ పేరున్నదా ఆ... నీ పేరున్నదా
5. పరమునుండి ప్రభువు దిగగా పరిశుద్ధులు
పైకెగయునుగా పరిశుద్ధుల కవిలెలో నీ
పేరున్నదా ఆ... నీ పేరున్నదా

## 669. నడిపిస్తాడు నా దేవుడు

నడిపిస్తాడు నా దేవుడు - శ్రమలోనైనా నను విడువడు
అడుగులు తడబడినా అలసట పైబడినా - చేయిపట్టి వెన్ను తట్టి చక్కని ఆలోచనచెప్పి
1. అంధకారమే దారి మూసినా - నిందలో నను కృంగదీసినా
తన చిత్తం నెరవేర్చుతాడు - గమ్యం వరకు నను చేర్చుతాడు॥
2. కష్టాల కొలిమి కాల్చివేసినా - శోకాలు గుండెను చీల్చివేసినా ॥తన॥
3. నాకున్న కలిమి కరిగిపోయినా - నాయొక్క బలిమి తరిగిపోయినా ॥తన॥

## 670. నన్నెంతగానో ప్రేమించెను

పల్లవి: నన్నెంతగానో ప్రేమించెను - నన్నెంతగానో కరుణించను
నా యేసుడు నా పాపము నా శాపము - తొలగించెను కరుణించెను ॥నన్నె॥
1. సాతాను బంధాలలో జీవపు డంబాలలో
పడనియ్యక నను చెడనియ్యక - తనకృపలో - నిరతము నను నిల్పెను ॥నన్నె॥
2. సత్యంబు జీవంబును ఈ బ్రతుకు సాఫల్యము
నేర్పించెను నాకు చూపించెను - వర్ణింపగ లేను ఆ ప్రభువును ॥నన్నె॥
3. కల్వరిగిరి పైనను ఆ శిల్వ మరణమును
నా కోసమే ప్రభు శ్రమ పొందెను -నా పాప మంతటిని క్షమియించెను ॥నన్నె॥
4. ఘనమైన ఆ ప్రేమకు - వెలలేని త్యాగంబుకు
ఏమిత్తును నేనే మివ్వగలను - నను నేను ఆ - ప్రభు కు సమర్పింతును ॥నన్నె॥

## 671. నమ్మి నమ్మి

నమ్మి నమ్మి - మనుష్యులను నీవు నమ్మి నమ్మి - పలుమార్లు మోసపోయావు
ఇలా ఎంతకాలము - నీవు - సాగిపోదువు -

1. రాజులను నమ్మి బహుమతిని ప్రేమించిన
బిలాము ఏమాయెను? దైవదర్శనం కోల్పోయెను
నా యేసయ్యను నమ్మిన యెడల
ఉన్నత బహుమానము నీకు నిశ్చయమే ॥నమ్మి॥

2. ఐశ్వర్యము నమ్మి - వెండి బంగారము
ఆశించిన ఆకాను ఏమాయెను? - అగ్నికి ఆహుతి
ఆయెను - నాయేసయ్యను నమ్మిన యెడల
మహిమైశ్వర్యము నీకు నిశ్చయమే॥ ॥నమ్మి॥

3. సుఖ భోగము నమ్మి - ధనాపేక్షతో పరుగెత్తిన
గెహాజీ ఏమాయెను? రోగమును సంపాదించెను
నా యేసయ్యను నమ్మిన యెడల
శాశ్వతమైన ఘనత నీకు నిశ్చయమే ॥నమ్మి॥

## 672. నా ప్రార్థనలన్ని ఆలకించినావు

నా ప్రార్థనలన్ని ఆలకించినావు
నా స్తుతి హోమములన్ని - నీకే అర్పింతును
నీ శిలువ త్యాగమే నన్ను బంధించెను
నీ బానిసనై యుందును బ్రదుకు దినములన్నియు

1. అడిగినంతకంటె - అధికముగా చేయు - ఐశ్వర్యవంతుడవు - నీవే యేసయ్యా
పరిపూర్ణమైన - నీ దైవత్వమంతా - పరిశుద్ధతకే - శుభ ఆనవాలు ॥నా ప్రార్థన॥

2. ఆపత్కాలములో మొరపెట్టగానే - సమీపమైతివే నా యేసయ్యా
సమీప బాంధవ్యములన్నిటికన్నా - మిన్నయైనది నీ స్నేహబంధము ॥నా॥

3. ఎక్కలేనంత ఎత్తైన కొండపై - ఎక్కించుము నన్ను నా యేసయ్యా
ఆశ్చర్యకరమైన నీ ఆలోచనలు - ఆత్మీయతకే స్థిరపునాదులు ॥నా॥

## 673. నా ప్రియుడా యేసయ్యా

పల్లవి: నా ప్రియుడా యేసయ్యా - నీ కృపలేనిదే నే బ్రతుకలేను
క్షణమైనా నే బ్రతుకలేను

1. నీ చేతితోనే నను లేపినావు - నీ చేతిలోనే నను చెక్కుకొంటివి
నీ చేతినీడలో నను దాచుకొంటివి ॥నా॥

2. నీ వాక్కులన్ని వాగ్దానములై - నీ వాక్కు పంపి స్వస్థత నిచ్చితివి
నీ వాగ్ధానములు మార్పులేనివి ॥నా॥

3. ముందెన్నడు నేను వెళ్ళనీ - నూతనమైన మార్గములన్నిటిలో
నాతోడు నీవై నను నడిపినావు ॥నా॥

4. సర్వోన్నతుడా సర్వకృపానిధి - సర్వసంపదలు నీలోనేయున్నవి
నీవు నాపక్షమై నిలచియున్నావు ॥నా॥

## 674. నా పేరే తెలియని ప్రజలు

నా పేరే తెలియని ప్రజలు ఎందరో వున్నారు
నా ప్రేమను వారికి ప్రకటింప - కొందరె వున్నారు
ఎవరైనా మీలో ఒకరైనా వెళ్ళతారా - నా ప్రేమను చెబుతారా

1. నేను నమ్మిన వారిలో కొందరు మోసము చేసారు
వెళతానని చెప్పి వెనుకకు తిరిగారు ॥ఎవరైనా॥

2. రక్షణ పొందని ప్రజలు - లక్షలు కొలదిగా యున్నారు
మారుమూలల - గ్రామంలో ఊరి లోపలి వీధులల్లో ॥ఎవరైనా॥

3. వెళ్ళ గలిగితే మీరు తప్పక వెళ్ళండి
వెళ్ళలేకపోతే వెళ్ళే వారిని పంపండి ॥ఎవరైనా॥

## 675. నా స్తుతి పాత్రుడా

పల్లవి : నా స్తుతి పాత్రుడా - నా యేసయ్యా
నా ఆరాధనకు నీవె యోగ్యుడవయ్యా ॥నా స్తుతి॥

1. నీ వాక్యమే - నా పరవశము - నీ వాక్యమే - నా ఆత్మకు ఆహారము
నీ వాక్యమే నా పాదములకు దీపము ॥నా॥

2. నీ కృపయే నా ఆశ్రయము - నీ కృపయే నా ఆత్మకు అభిషేకము
నీ కృపయే నా జీవన ఆధారము ॥నా॥

3. నీ సౌందర్యము యెరూషలేము - నీ పరిపూర్ణత సీయోను శిఖరము
నీ పరిపూర్ణత నాజీవిత గమ్యము ॥నా॥

## 676. నిన్న నేడు నిరంతరం

నిన్న నేడు నిరంతరం మారనేమారవు - నా జ్ఞాపకాలలో చెరగని వాడవు
నీవే నీవే నమ్మదగిన దేవుడవు - నీవు నా పక్షమై నిలిచేయున్నావు

1. యేసయ్యా నీ ప్రత్యక్షతలో
బయలుపడెనే శాశ్వత కృప నాకై
విడువదే నన్నెల్లప్పుడు - కృప
విజయపథమున నడిపించెనే కృప
విస్తరించె నే నిన్ను స్తుతించినపుడు ॥నిన్న॥

2. యేసయ్యా నీ కృపాతిశయము
ఆదరించెనే శాశ్వతజీవముకై
మరువదే నన్నెల్లప్పుడు - కృప
మాణిక్యమణులను మరిపించెనే - కృప
మైమరచితినే - నీ కృప తలంచినపుడు ॥నిన్న॥

3. యేసయ్యా నీ మహిమైశ్వర్యము
చూపెనే నీ దీర్ఘశాంతము నాపై
అదుకొనెనే నన్నెల్లప్పుడు - కృప
శాంతి సమరము చేసెనే - కృప
మహిమోన్నతము పొందితి ప్రశాంతతలోనే

## 677. నీతిగల యెహోవా స్తుతి మీ

నీతిగల యెహోవా స్తుతి మీ - యాత్మ తో నర్పించుడి - మీ యాత్మతో
సేవించుండి - దాతయౌ మన క్రీస్తు నీతిని - దాల్చుకొని సేవించుడి ॥నీతి॥

1. చదలబుడమియు రవియు జలధియు - నదులు గిరులను
జక్కగా సదమలంబగు - దైవనామము సర్వదా నుతిజేయను ॥నీతి॥

2. సర్వశక్తుని కార్యములకీ - సర్వ రాష్ట్రములన్నియు
గర్వములు విడి తలలు - వంచుచు నుర్విలో నుతిజేయును ॥నీతి॥

3. గీత తాండవ వాధ్యములచే - ప్రీతిపరచెడు సేవతో
పాతకంబులు పరిహరించెడు - దాతనే సేవించుడి ॥నీతి॥

4. పరమదూతలు నరులు పుడమిని మొరలుబెట్టుచు దేవుని
పరము నందున్నట్టి యేసుని - పాదములు సేవింతురు ॥నీతి॥

5. ఇలను భక్తులు గూడికొనియా - బలము గల్గిన దేవుని వెలయు స్తుతి
వేనోళ్ళతోడను - విసుగు జెందకజేయుడి ॥నీతి॥

## 678. నీ రక్తమై - నీరక్తమే

నీ రక్తమై - నీరక్తమే నన్ శుద్ధీకరించున్ నీ రక్తమే నాబలము ॥నీ॥

1. నీ రక్త ధారలే ఇల - పాపికాశ్రయమిచ్చును
పరిశుద్ధ తండ్రి పాపిని కడిగి పవిత్ర పరచును

2. నశించువారికి నీ శిలువ - వెర్రి తనముగ నున్నది
రక్షింపబడుచున్న పాపికి దేవుని శక్తియైయున్నది

3. నీ సిల్వలో కార్చినట్టి విలువైన రక్తధారచే
పాపము విముక్తి చేసితివి పరిశుద్ధ దేవ తనయుడ ! ॥నీ॥

4. నన్ను వెంబడించు సైతానున్ - నన్ను బెదరించు సైతానున్
దునుమాడేది నీ రక్తమే - దహించేది నీ రక్తమే

5. స్తుతిమహిమ ఘనతలు - యుగ - యుగములకును
స్తుతిపాత్ర నీకే చెల్లును - స్తోత్రార్హ - నీకే తగును ॥నీ॥

## 679. మహోన్నతుడా నీ కృపలో

మహోన్నతుడా నీ కృపలో నేను నివసించుట
నా జీవిత ధన్యతై యున్నది

1. మోడు బారిన జీవితాలను - చిగురింప చేయగలవు నీవు
మారా అనుభవం మధురముగా - మార్చగలవు నీవు ॥మహో॥

2. ఆకువాడక ఆత్మ ఫలములు - ఆనందముతో ఫలియించగా
జీవజలముల ఊటయైనా నీ - యోరను నన్ను నాటితివా

3. వాడబారని స్వాస్థ్యము - నాకై పరమందు దాచి యుంచితివా
వాగ్ధాన ఫలము అనుభవింప - నీ కృపలో నన్ను పిలిచితావా ॥మహో॥

## 680. మాట్లాడే దేవుడవు నీవు

మాట్లాడే దేవుడవు నీవు మాట్లాడని రాయివు
చెట్టువు నీవు కావు - యేసయ్యా యేసయ్యా

1. మా కుటుంబ వైద్యుడవు నీవు - మా మంచి ఔషధము నీవు
అన్ని సహించి సీయోను లోనే - మాతో ఉండే దేవుడువు నీవు ॥యేసయ్యా॥

2. నన్ను చేసావు నీవు నన్ను పెంచావు - నీవు
నా వ్యాధి బలహీన సమయములోనా - నాతో ఉండే వాడువు నీవు ॥యేసయ్యా॥

3. నా భారము మోసావు నీవు - నా దాహం తీర్చావు నీవు
నన్ను రక్షించి నీవానిగ చేసావు - నాలో ఉండే వాడువు నీవు ॥యేసయ్యా॥

## 681. మంగళమే యేసునకు

మంగళమే యేసునకు మనుజావతారునకు
శృంగార ప్రభునకు క్షేమాధిపతికి ॥మంగళమే॥

1. పరమపవిత్రునకు - వరదివ్యతేజునకు
నిరుపమానందునకు - నిపుణ వైద్యునకు ॥మంగ॥

2. దురిత సంహారునకు - పరసుగునోదారునకు
కరుణాసంపన్నునకు - జ్ఞానదీప్తుకు ॥మంగ॥

3. సత్యప్రవర్తునకు - సదర్మశీలునకు
నిత్య స్వయం జీవునకు - నిర్మలాత్మునకు ॥మంగ॥

4. యుక్త స్తోత్రార్హునకు - భక్తరక్షామణికి
సత్యపరం జ్యోతియగు సార్వభౌమునకు ॥మంగ॥

5. నరఘోర కలుషముల నురుమారంగ నిల
కరుదెంచిన మాపాలి - వర రక్షకునకు ॥మంగ॥

6. పరమపురి వాసునకు - నరదైవ రూపునకు
పరమేశ్వరతనయునకు బ్రణుతింతుము నిన్ను ॥మంగ॥

## 682. యేసూ నన్ను ప్రేమించినావు

యేసూ నన్ను ప్రేమించినావు - పాపినైన - నన్ను ప్రేమించినావు

1. నన్ను ప్రేమింపుమా - నర రూపమేత్తి దా - నముగా జీవము - సిల్వపై
నిచ్చి - కన్న తల్లిదండ్రుల - యన్నదమ్ముల ప్రేమ - కన్నమించిన ప్రేమతో॥యేసూ॥

2. తల్లిగర్భమున - ధరియింపబడినపుడే దురితుండనై యుంటివి
నా - వల్ల జేయబడెదు - నెల్ల కార్యములెప - దేహ్యాందులై యుండగ ॥యేసూ॥

3. మంచి నాలో పుట్ట - దంచు నీ వెరిగినన్ - మించ ప్రేమించి నావు
ఆహా - యెంచక శక్యముగాని - మంచి నాలో బెంచ
నెంచి ప్రేమించినావు ॥యేసూ॥

4. నన్ను ప్రేమింప - నా కున్న కష్టములన్ని - మున్నె తెలిసియుంటివి
తెలిసి - నన్ను ప్రేమింప - నీ - కున్న కారణమేమో -
యన్నా తెలియదు చిత్రము ॥యేసూ॥

5. నా వంటి నరుడొకడు - నన్ను ప్రేమించిన - నా వలన ఫలము గోరు
ఆహా - నీ వంటి పుణ్యునికి - నావంటి పాపితో - కేవలం బేమి లేక ॥యేసూ॥

## 683. యేసుని కొరకై యిల జీవించెద

యేసుని కొరకై యిల జీవించెద - భాసురముగ నే ననుదినము
దోషములన్నియు బాపెను మోక్ష - నివాసమున ప్రభు జేర్చునుగా

1. నాశనకరమగు గుంటలో నుండియు - మోసకరంబగు యూబినండి
నాశచే నిలపై కెత్తెను నన్ను - పిశాచి - పథంబున దొలగించన్ ॥యేసుని॥

2. పలువిధముల పాపంబుల చేసితి - వలదని - ద్రోసితి వాక్యమును
కలుషము బాపెను కరుణను బిలిచెను - సిలవలో నన్నాకర్షించెన్ ॥యేసుని॥

3. ఆలయక సొలయక సాగిపోదును - వెలయగ నా ప్రభు మార్గములన్
కలిగెను నెమ్మది కలువరిగిరిలో విలువగు - రక్తము చిందించిన ప్రభు ॥యేసుని॥

4. శోధన బాధలు శ్రమలిల గల్గిన - ఆదుకొనును నా ప్రభువనిశం
వ్యాధులు లేములు మరణము వచ్చిన - నాథుడే - నా నిరీక్షణగున్ ॥యేసుని॥

5. బుద్ధి విజ్ఞాన సర్వసంపదలు - గుప్తమైయున్నవి ప్రభునందు
అద్భుతముగ ప్రభువన్నియు నొసగి - దిద్దును నా బ్రతుకంతటిని ॥యేసుని॥

6. అర్పించెను దన ప్రాణము నాకై - రక్షించెను - నా ప్రియ ప్రభువే
అర్పింతును నా యావజ్జీవము - రక్షకుడేసుని సేవింప

7. ప్రభు నందానందింతును నిరతము - ప్రార్థన విజ్ఞాపనములతో
విభుడే తీర్చును యిల నా చింతలు - అభయముతో స్తుతియింతు ప్రభున్॥యేసుని॥

8. యౌవన జనమా యిదియే సమయము - యేసుని చాటను రారండి
పావన నామము పరిశుద్ధ నామము - జీవపు - మార్గము ప్రచురింపన్ ॥యేసుని॥

## 684. రక్షకుండుదయించినాండంట

రక్షకుండుదయించినాండంట - మనకొరకుం బరమ రక్షకుండుదయించి నాడట
రక్షకుండుదయించినాడు - రారెగొల్లబోయలారా!
తక్షణమునబోయి - మన నిరీక్షన ఫలమొందుదము ॥రక్షకుండు॥

1. దావీదు వంశమందు - ధన్యుడు - జన్మించినాడు
దేవుడగు యెహోవా మన - దిక్కుదేరి చూచినాడు ॥రక్షకుండు॥

2. గగనమునుండిగ్గి ఘనుడు గబ్రియేలు - దూత దగినట్టు
చెప్పెవారికి మిగుల సంతోష వార్త ॥రక్షకుండు॥
3. వర్తమానము జెప్పి దూత - వైభవమున పోవుచున్నాడు
కర్తను జూచిన వెనుక - కాంతుము విశ్రమం బప్పుడు ॥రక్షకుండు॥
4. పశువుల తొట్టిలోన - భాసిల్లు వస్త్రముల చుట్టి
శిశువును గనుగొందు రని - శీఘ్రముగను దూత తెల్పె ॥రక్షకుండు॥
5. అనుచు గొల్ల లొకరి కొక - రానవాలు జెప్పుకొనుచు
అనుమతించి కడకు క్రీస్తు - నందరికినీ దెల్పినారు ॥రక్షకుండు॥

## 685. శ్రీమంతుడా - యేసయ్యా

శ్రీమంతుడా - యేసయ్యా - నా ఆత్మకు అభిషేకమా-నా అభినయ సంగీతమా॥శ్రీ॥

1. సిలువధారి - నా బలిపీఠమా - నీ రక్తపు కోట - నాకు నివాసమా
నన్ను నీవు పిలచిన - పిలుపు రహస్యమా - ఇదియే నీ త్యాగ - సంకేతమా ॥శ్రీ॥
2. మహిమగల పరిచర్య - పొందినందున - అధైర్యపడను - కృప పొందినందున
మహిమతో నీవు - దిగి వచ్చువేళ - మార్పునొందెద - నీ పోలికగా ॥శ్రీ॥
3. సీయోను శిఖరము - సింహాసనము - పరపుత్రులకే - వారసత్వము
వాగ్దానములన్ని - నెరవేర్చు చుంటివా - వాగ్ధాన పూర్ణుడా - నా యేసయ్యా ॥శ్రీ॥

## 686. హల్లెలూయ పాట

హల్లెలూయ పాట - యేసయ్య పాట
పాడాలి ప్రతిచోటా పాడాలి ప్రతినోట

1. కష్టాలు యే కలిగినా - కన్నీరుయే మిగిలినా
స్తుతి పాటలే పాడుమా - ప్రభుయేసునే వేడుమా
2. బంధాలు బిగియించినా - చెరసాలలో వేసినా
స్తుతి పాటలే పాడుమా - ప్రభు యేసునే వేడుమా

## 687. హల్లెలూయా స్తుతించి

హల్లెలూయా స్తుతించి పాడి కీర్తింతును
జీవము కంటే ఉత్తమమౌ నీ కృపను
యేసయ్య (4) హల్లెలూయ (4) ॥హల్లె॥

1. బంధువులు స్నేహితులు ఎంతో మందుండగా
ఎన్నో మార్లు నేను - ఒంటరినై ఏడ్చితి (2)
నా ఒంటరి తనములో - మంచి స్నేహితునిగా
చెంత చేరినావే - చెలిమి పంచినావే
గుండెల నిండా నీవె నిన్ను పాడని ॥యేసయ్యా॥
2. నా జీవితంలో ఎండా వానలు రాగా
పగలు చీకటిని నేననుభవించగా

పగలు మేఘస్తంభమై రాత్రి అగ్ని స్థంభమై
ఆవరించినావే.... ఆదరించినావే
కన్నీరు తుడిచి నన్ను ముద్దాడితివే ॥యేసయ్యా॥

3. అంతా నా వారేనని - ఎంతో సంబరపడగా
నట్ట నడి సంద్రాన నన్ను ముంచినారు (2)
తీరం చేర్చేందుకు నడచి వచ్చినావా
కన్నతండ్రి నీవై - నీ ప్రాణ మిచ్చినావు
చాలిన దేవుడని నేను నిన్ను పాడనీ ॥యేసయ్యా॥

## 688. చివరికాల వర్తమానం ఇది

పల్లవి : చివరికాల వర్తమానం ఇది - ప్రభువు యేసు వధువు సంఘం (2)
పిలుచుచుండే - క్రైస్తవుడా... - నిలిచి నీవు - ఆలకించూ... (2)

1. ఏడవ దూత వచ్చియుండే - అగ్ని స్తంభముతో ప్రకాశించే... (2)
వాక్య మర్మములు విప్పియుండే (2)

2. ఆత్మ వర్షము కురియుచుండే... - గురుగులు గోధుమలు ఎదుగుచుండే... (2)
కోతకాలము సమీపించే... (2)

3. వాక్య బీజమే జీవమునిచ్చున్ - వాక్య నీతియే వస్త్రములిచ్చున్ (2)
వాక్యమే నిన్ను వధువుగా మార్చును (2)

## 689. పలుకుమూ.. నీవే మాట్లాడుమూ

పల్లవి పలుకుమూ.. నీవే మాట్లాడుమూ - మొట్టి పెట్టనేలా సంశయించనేలా (2)
క్రీస్తు వధువైన నీవు - తన వాక్యమైన నీవు (2)

1. అరణ్య మార్గమందు మోషే పలుకుగా - ఎర్ర సముద్రమూ దారీ ఇవ్వలేదా ?
అవసారతలో యెహోషువా పలుకుగా - సూర్యా చంద్రులూ ఆగలేదా ?

2. నాలుగు రోజులా శవమై లాజరు - యేసూ పలికితే జీవం పొందలేదా ?
నావా మునిగే సమయములోనా - గాలీ తుఫానులూ నిమ్మాలించలేదా ?

3. ఆ కాలములో ఏలియ పలుకగా - మూడున్నర యేళ్ళు వర్షం ఆగలేదా ?
చివరీకాలపూ ఏలియ పలుకగా - మూడూ ఉడుతలు కలుగలేదా ?

## 690. సిద్ధపడుచున్నది నూతన వధువు

పల్లవి : సిద్ధపడుచున్నది నూతన వధువు
సర్వాంగ కవచముతో వాక్యపు వధువు (2)
సమస్తము నెరవేర్చుచున్నది సువార్తను ప్రకటించుచున్నది

1. : సత్యమనే దట్టిని నడుముకు కట్టుకొని
నీతి అనే మైమరపు ఇంపుగా తొడుగుకునీ (2)
ఇరుకైన మార్గములో పోరాడుచున్నది (2)

2. : సిద్ధ మనస్సనే జోడు పాదాలకు తొడుగుకొనీ
సమాధాన సువార్తను చాటింప నిలువబడి (2)
ఏ సమయంలోనైనా ఎదురించుచున్నది (2)

3. : విశ్వాసమనే డాలు విడువకా పట్టుకొనీ
అగ్ని బాణములన్ని శక్తితో ఆర్పుతూ (2)
విరోధిపై విజయమును పొందుకొనుచున్నది (2)

4. : రక్షణనే శిరస్త్రాణం తల పైన పెట్టుకొని
వాక్యమనే ఆత్మ ఖడ్గం చేతనే పట్టుకుని (2)
ప్రతి సమయమందునా ప్రార్థించుచున్నది (2)

## 691. వినుట వలన - విశ్వాసము కలుగును

పల్లవి : వినుట వలన - విశ్వాసము కలుగును
నా యేసు పలికిన మాటలు - అవి
జుంటి తేనే ధారలు - అవి
నిత్య జీవపు జలములు (2)

1. : దేని కొరకు దిగులు పడకుమన్నాడు
చింతలన్ని తీరుస్తానన్నాడు
బరువైన కాడిని నా మీద మోపాడు
తన కాడి మోయుట తేలిక అన్నాడు (2) ॥నాయేసు॥

2. : మంచికాపరిని తానే అన్నాడు
గొర్రెలకు ద్వారమును అన్నాడు
తప్పిపోయినా నన్ను వెదకాడు
తన మందలో చేర్చి నన్ను బలపరిచాడు (2) ॥నాయేసు॥

3. : విడువను నిను ఎడబాయనన్నాడు
తన హస్తమే నాకు తోడన్నాడు
తన అరచేతిలో - నన్ను చెక్కుకున్నాడు
తన కను పాపలో - నన్ను దాచుకున్నాడు (2) ॥నాయేసు॥

## 692. యేసు నీ పాదాలచెంత

పల్లవి : యేసు నీ పాదాలచెంత బ్రతికే వాడను
యేసు నీ మందలో చేరిన వాడను
నిత్య జీవపూదారిన - నన్ను నడుపు కాపరీ... (2)

1. : నేను నడవక పోతే చంకనెత్తు కొనెను
నేను దారి తప్పితే నన్ను వెదకి చేర్చెను
చీకటి దారి నుండి నన్ను కాపాడెను (2)

2. : నేను అలసిన వేళ ఓదార్పునిచ్చెను
నేను సొమ్మసిల్లితే నాకు సేదతీర్చెను
తన కౌగిటిలో నన్ను బందించెను (2)

3. : నేను పాడక పోతే రాగమై పలుకును
నా అంగలార్పును నాట్యముగా మార్చెను
తన సన్నిధిలో నన్ను తెప్పరిల్ల చేయును (2)

## 693. జ్ఞాపకమున్నానా - యేసు

పల్లవి : జ్ఞాపకమున్నానా - యేసు
గవిని వెలుపలనున్న నేను "అయ్యా" (2)

1. : వేదనలో నున్నా నన్ను...- వెదకితివీ లోకమందూ...
కన్నీటితో నున్నా నాకై... - కార్చితివి వెచ్చని రుధిరం... ॥జ్ఞాపకము॥

2. : పాపములో నున్నా - నన్నూ - పిలిచితివ ప్రేమతోడా
మండుటెండలోనా నాకై - మరణించితివి సిలువపైనా... ॥జ్ఞాపకము॥

3. : శిష్యుడైన పేతురు వలెను... - ఈ లోక అధికారం ఎదుట...
ముమ్మారు పలికితినయ్యా... - నీవేవ్వరో తెలియదనుచూ... ॥జ్ఞాపకము॥

## 694. ప్రేమామయుడా - కరుణామయుడా

పల్లవి : ప్రేమామయుడా - కరుణామయుడా
నన్ను కాపాడే - నా యేసయ్యా (2)

1. : ఆకాశమందు నీవుతప్ప - నాకెవరున్నారూ
నీవే నాకు సహాయుడవు - నీసేవ చేసెదను
ఇల జీవించగా నీ ప్రేమ - నిరతము
ప్రకటింతునయ్యా - అంతము వరకు (2) ॥ప్రేమా॥

2. : కొండల తట్టు నా కనులెత్తి - ఆశతోచూసాను
నీకుడి హస్తము నాకై చాపి - నన్నాదువున్నావు (2)
బలమైన చేతితో నను లేవనెత్తి-బలముగా నాపై దిగిరావయ్యా(2)

3. : మేలిమి బంగారు మాటలనిచ్చి - మేలులు చేసావు
నాకాలు జారగ వాక్యము పంపి - నన్ను బాగుచేసావు (2)
జుంటి తేనే ధారలకన్నా - మధురం మధురం నీ వాక్యం...(2)

4. : నీ రూపమును నాలో చూసి సంతోషించెదవు
నా స్థానములో ఈ భువియందు - నీవే వుండెదవు
సర్వము నీవే సకలము నీవే - నాకున్నవియన్ని నీవేనయ్యా

## 695. ఆశ్చర్యకరుడా - ఆలోచన కర్త

పల్లవి : ఆశ్చర్యకరుడా - ఆలోచన కర్త
నా ప్రాణవిభుడా - నాపాలిదైవమా (2)

1. : నా ప్రాణము నీ కొరకు తృష్ణగొనియుండగా
నీ మీది ఆశచేత దాహముగొనియుండగా (2)
జీవ జలమునిచ్చి నన్ను బ్రతికించిన దేవా ॥ఆశ్చర్య॥

2. : నీ తట్టు చేతులెత్తి ఆశతోచూడగా
నీ వైపు కన్నులెత్తి నీ కొరకు కనిపెట్టగా (2)
భూ దిగంతములనుండి నన్ను పైకెత్తిన దేవా ॥ఆశ్చర్య॥

3. : నా మంచము మీద నిన్ను జ్ఞాపకము చేసుకొని
రాత్రిజాములందు నిన్ను ధ్యానించుచుండగా (2)
క్రొవ్వుమెదడు దొరికినట్లు నా ప్రాణం తృప్తినొందు ॥ఆశ్చర్య॥

4. : ఉత్సహించు పెదవులతో నా నోరుపాడగా
నా జీవితకాలమంతా నిన్నే స్తుతియించగా (2)
నీ నామము బట్టి నాకు సహయంకలిగేనయ్యా ॥ఆశ్చర్య॥

## 696. కాపరీ - మంచి కాపరి

పల్లవి : కాపరీ - మంచి కాపరి - చేర్చుకో - నన్ను నీదరి (2)

1. : కన్నీటి లోయలలో నీవే కాపరి - నాకన్న బిడ్డలకు నీవే కాపరి (2)
2. : నా హృదయ తలంపులకు నీవే కాపరి - నలిగిన నా ఆత్మకు నీవే కాపరి (2)
3. : నాకై అరుదెంచిన పరమ కాపరి - నా కొరకు ప్రాణమిచ్చిన గొప్పకాపరి (2)
4. : ఏ స్థలములో నున్నను నీవే కాపరి - నాతో నివసించెడి నిత్య కాపరి (2)
5. : అంధకార లోకములో నీవే కాపరి - నా జీవిత పయనంలో నీవే కాపరి (2)
6. : నా బలము నశించినా నీవే కాపరి - తలనెరసి వృద్ధునైనా నీవే కాపరి (2)

## 697. నీ కృపా చాలును - నేను జీవిస్తాను

పల్లవి : నీ కృపా చాలును - నేను జీవిస్తాను
ఈ లోకాన్ని విడిచి నీతోనే ఉంటాను
ఆదారం నీవేనయ్యా-నా ఆశ్రయము నీవేనయ్యా (2) ॥నీ కృపా॥

1. : వెలుగు కమ్మని పలికి నా ఆమాటే - వెలుగుగా మారెను
ఆ వెలుగు చీకటిని వేరు పరిచేను
ఆ వెలుగే లోకములో జీవమునిచ్చేను
నా మార్గములో వెలిగే దీపమయ్యేను (2) ॥నీ కృపా॥

2. : నా హృదయ లోతులో దాగిన పాపమును
నీ వాక్య ఖడ్గమే పెరికివేసేను
నీ వాక్యమే సజీవమై నాలో నిలిచేను
నీ వాక్య వధువుగా నన్ను మలిచేను (2) ॥నీ కృపా॥

## 698. విశ్వాసీ - విన్నావా

పల్లవి : విశ్వాసీ - విన్నావా - విత్తనమనెడి దేవుని వాక్యము (2)

1. : త్రోవ ప్రక్కన పడెను కొన్ని - పక్షులే తినివేసేను వాటిని (2)
త్రోవ తప్పి తిరిగుచున్నావా - త్రోవ లేక చిక్కుకున్నావా (2)
దారి తెలుసుకో - నీ బ్రతుకు మార్చుకో (2) ॥విశ్వాసి॥

2. : రాతి నేలన పడెను కొన్ని - వేరులేక వాడెనవి అంతలో (2)
విశ్వాసం కోల్పోయావా - నిశ్చేష్టుడవై చూస్తావా (2)
సృష్టి తెలుసుకో - నీ శక్తి నిలుపుకో (2) ॥విశ్వాసి॥

3. : ముండ్ల పొదలలో పడెను కొన్ని- ముందుకే సాగలేక పోయెనవి(2)
లోకాశలు నీకున్నాయా - లోకమునే చూస్తున్నావా (2)
ఈ లోకము విడిచి - పరలోకము చూడు (2) ॥విశ్వాసి॥

4. : మంచి నేలన పడెను కొన్ని
పెంచుచెండెను దేవుని మహిమనవి (2)
ముప్పదంతలవుతున్నాయి - అరువదంతలవుతున్నాయి (2)
నూరంతలై - ఫలియించేను (2) ॥విశ్వాసి॥

## 699. మహిమ గల నా యేసు

పల్లవి : మహిమ గల నా యేసు మహిలో ఉన్నాడు
ఇద్దరు ముగ్గురు ఉన్న చోటికి వస్తాడు (2) ॥ఆమేన్ మహిమ॥

1. : వేదాలల్లోనున్నది తానేనన్నాడు
ధర్మశాస్త్రమంతా తన ప్రేమేనన్నాడు (2)

2. : కూడి ఉన్న తన బిడ్డల బాధలు చూస్తాడు
బాధలన్ని తీర్చి వారినోదారుస్తాడు (2)

3. : మనుజులకు జీవమును తానేనన్నాడు
మరువలేని మరణంబు సిలువలనొందాడు (2)

4. : అనాధలుగా విడువననుచు అభయమునిచ్చాడు
నీరిక్షిస్తే తిరిగి వచ్చి తీసుకుపోతాడు

## 700. ఎంత కృపాభాగ్యము

పల్లవి : ఎంత కృపాభాగ్యము - యేసయ్యా - నీతో నివసించుట
నీ దయ సంకల్పము - యేసయ్యా (2) - నీలో నివసించుట

1. : మా పితరులను పిలిచిన దేవా
మా కెన్నో మేలులు చేసిన దేవా (2)
నిన్నే ప్రేమింతును యేసయ్యా... - నీకై జీవింతును (2) ॥ఎంత॥

2. : నీ ప్రజలను యెడబాయని దేవా - నీ స్వాస్థ్యమును విడువని దేవా
నిన్నే ప్రార్థింతును యేసయ్యా - నీకై మొర్రపెట్టుదూ (2) ॥ఎంత॥

3. : ధీర్ఘశాంతుడా - దయగల దేవా - దోషములన్ని అణిచిన దేవా (2)
నిన్నే స్తుతియింతును - యేసయ్యా - నీకై ఫలియింతును (2) ॥ఎంత॥

## 701. రారాజు యేసయ్యా - రక్షించునిన్నిలలో

పల్లవి : రారాజు యేసయ్యా - రక్షించునిన్నిలలో - స్తుతియించవే మనస్సా...
కృపా గల తండ్రీ కాపాడు నిన్నిలలో - కీర్తించవే - మనస్సా... (2)

1. : ఆధారం లేకున్నా - ఆప్తులే విడిచినా..... - ఆ దేవుని సాటి ఎవ్వారు నీకిలలో
స్తోత్రించవే - మనస్సా... (2)

2. : చింతలు నీకున్నా చిక్కులే వచ్చినా ..... - నీ భారం మోసేడి బలవంతుడుండగా
బాధేలనే మనస్సా... (నీకు) (2)

3. : శ్రమలు నీకున్నా శక్తియే లేకున్నా ..... - శక్తిమంతుడైనా శ్రేష్ఠప్రభుని నీవు
కొనియాడవే - మనస్సా... (2)

4. : ఈ లోకముతో కొట్టబడుచున్నానూ..... పరలోక వరునికై సిద్ధపడుతూ నీవు
సాగిపోవే - మనస్సా... (2)

## 702. రారాజు యేసయ్యా నిన్ను పిలువగా

పల్లవి : రారాజు యేసయ్యా నిన్ను పిలువగా - రావేల ఈ వేళ ప్రియ సోదరా
రావేల ఈ వేళ ప్రియ సోదరీ (2)

1. : వెలుగైన యేసయ్యా - నిన్ను పిలిచేను - చీకటితో నిండినా లోకమునుండి
వేచియున్నాడు నీ కోసమేగా... (2) - హృదయమనెడి తలుపు చెంత (నీ) (2)

2. : ప్రయాస పడుచున్న నీ కోసమే - భారమైన సిలువను భరియించేను (2)
రక్తమును కార్చి - మరణంబు నొందే - జీవమును నీకివ్వ గోరి (తన) (2)

3. : ఆపదలో చిక్కుపడి నీవున్నను - తన చేయిచాపి నిన్ను రక్షించును (2)
ఆపత్కాలములో - నమ్మికొనదగినా (2) -సహాయకుడు యేసయ్యేగా (నీకు) (2)

## 703. పిలుచుచున్నాడు యేసు .....

పల్లవి : పిలుచుచున్నాడు యేసు ..... - పరలోక మార్గాన - రమ్మని .....
ఈ లోక పాపాన్ని కాదని .....(2)

1. : తన సత్యవాక్యము నమ్మమని ..... - తన ప్రవక్తను వెంబడించుమని..... (2)

2. : అగ్ని స్తంభపు వెలుగున నడువుమని ..... - మేఘస్తంభపు నీడన చేరుమని..(2)

3. : అబ్రహాము నడిచినా త్రోవని..... - మోషే సూచించిన మార్గమని ..... (2)

## 704. అగ్ని అభిషేకముతో

పల్లవి : అగ్ని అభిషేకముతో - మతోమాట్లాడుమా -
తనివితీర నీ సన్నిధిలో - తెప్పరిల్లజేయుమయా

1. : మండుచున్న పొదనుండి మోషేతో మాట్లాడినావు
నీ ప్రజలను విడిపింప – అభిషేకించినావు (2)
అభిశక్తుడవు యేసయ్యా.. అ... మమ్ము
అభిషేకించుమయ్యా... (2)

2. : ఎమ్మాయి మార్గమందు శిష్యులతో మాట్లాడావు
హృదయాలు మండించి – కన్నులను తెరిచినావు (2)
మా హృదయాలు మండునట్లుగా...అ...
మమ్ముల సంధించుమయ్యా... అ... (2)

3. : పెంతెకోస్తు దినమందు మేడగదిలోదిగి నావయ్యా
అగ్ని నాలుకలు పంచి – మాట్లాడించావయ్యా (2)
సర్వశక్తుడవు యేసయ్యా... అ...
సర్వాధికారివి నీవయ్యా...అ... (2)

## 705. మరల కలుసుకొందుము

పల్లవి : మరల కలుసుకొందుము – మనము విడిపోయి మరల
చేర్చబడుదుము మనము (2) విడిపోయి –

అ.ప. : యేసుని పాదముల యొద్దకు.....
ఆయన ప్రజల మధ్యకు .....(2) – ఆ... ఆ... ఆ... ఆ... (2)

1. : తప్పిపోయిన గొర్రెవలెను – దారి తప్పిన కుమారుని వలెను (2) మన ఇంటికి

2. : అహరోను తల మీద పరిమళ తైలమై –
అంగి అంచువరకు కారుచుందుము (2) మనం ఐక్యముగా

3. : ఆశీర్వాదము శాశ్వత జీవము
అచ్చటనే కలదు నిత్యజీవము (2) తన సన్నిధిలో

4. : ఆద్దరి చేరి ఆవలి తీరమందు
నీతి సూర్యుని నిత్య రాజ్యమందు (2) మనం ఏకముగా

5. : రెక్కలు చాపి ఎగురుచుందుము
రెప్పపాటుగా మార్చబడుదుము (2) తన రాకడలో

## 706. నన్ను ఓదార్చు ఆదరణ కర్త ...

పల్లవి : నన్ను ఓదార్చు ఆదరణ కర్త ... నన్ను నడిపించు విశ్వాసదాత ... (2)
నీవు తప్ప భూమిపైన నాకెవరున్నారు ...నీవు గాక పరమందు నాకెవరున్నారు (2)

1. : వ్యర్థలోకమును ఆశించకుండా – వాక్యపు కంచెను నా చుట్టు ఉంచావు
ఆశలు నీ మీదనే యేసయ్యా – నిర్మించుకున్నానయ్యా ... నన్నూ

2. : పాపపు ఊబిలో పడియున్న నన్ను – పరిశుద్ధాత్మతో అభిషేకించావు
కదలనీ బండపై యేసయ్యా నిలబెట్టుకున్నావయ్యా

3. : కలతలు కన్నీళ్ళు దు:ఖవేదనలు - కడతేరి పోవును జీవిత అంచున
ద్వారము... వద్దనే యేసయ్యా - నన్ను హత్తుకుంటావయ్యా...

4. : ప్రక్కలో గాయముతో సిలువపై వ్రేలాడి - పరిశుద్ధ రక్తమును చిందించి భూమిపై
కల్వరి కొండపై యేసయ్యా - నన్ను కన్నావయ్యా (2)

## 707. యేసుతో నేనుంటే -

పల్లవి : యేసుతో నేనుంటే - మేమి కొదువలేదు - యేసుకై జీవిస్తే ఏమి దిగులు లేదు (2)
అల్లేలూయా - అల్లేలూయా నా ఆరాధనా - తనకై వేసినా స్తుతి సింహాసనం (2)

1. : సమస్తము సమకూడి మేలుకే జరుగును - క్రీస్తేసు మనసుతో పోరాడుచుందును (2)
2. : ఆకాశము నుండి ఆహారమిచ్చును - బండను చీల్చి జీవ జలమిచ్చును (2)
3. : కాకోలములతో ఆహారం పంపుము - కరువుదినములలో నను పోషించును (2)
4. : మేలుతో నా హృదయము తృప్తి పరచెను - మేఘ స్థంబములో వచ్చి నన్ను దర్శించెను (2)
5. : నా తోట్టిలో పండి తరిగి పోదు ఇక - నా బుడ్డిలో నూనె సమృద్ధిగుండునిక (2)

## 708. స్తోత్రాలతో - కీర్తించెదా

పల్లవి : స్తోత్రాలతో - కీర్తించెదా - స్తుతులందుకో నా - యేసయ్యా
హల్లెలూయ - హల్లెలూయ నీకే స్తోత్రమయ్య
స్తుతి ఆరాధనలు నీకే - యేసయ్యా

1. : నా స్థితికి చాలిన దేవుడవు - నీవయ్యా -
కలిమి లేములలో జీవించ - నేర్పుమయ్య (2)
నాకేమి లేకున్నా నీకే - స్తోత్రమయ్య (2)

2. : నేనేమి చేసినా - క్షమియించినావయ్యా
నన్ను నీ వాడిగా - స్వీకరించినావయ్యా (2)
నాకేమి కొదువున్నా - నీకే ఇష్టమయ్య (2)

3. : పాపలోక క్రియల నుండి - విడిపించినావయ్య
పక్షిరాజు రెక్కలపై - నన్ను మోసినావయ్య (2)
నాకేమి కావాలో - నీకే తెలియునయ్య (2)

## 709. భూమి వణుకుచున్నది

పల్లవి : భూమి వణుకుచున్నది - దేవుని సన్నిధిలో
గంతులేయుచున్నవి - కొండలు గుట్టలు (2)
ఏమి జరుగుచున్నది - కొండలారా మీకు
ఏమి సంభవించినది - గుట్టలారా మీకు (2)

1. : ఐగుప్తు నుండి ఇశ్రాయేలు - వెళ్ళగా
అన్యభాష జనుల నుండి - యాకోబు వెళ్ళగా (2)
ఇశ్రాయేలీయులు - తన రాజ్యమాయెను
పరిశుద్ధ స్థలముగా - యూదా మారెను (2)

2. : ఎర్ర సముద్రము - పారిపోయినది
యోర్ధాను నది - వెనుకకు మళ్ళినది (2)
ఏమి జరుగుచున్నది - సముద్రమా నీకు
ఏమి తటస్థించినది - యోర్ధాను నీకు (2)

3. : చెకుముకి రాయి నీటి - మడుగైనది
సృష్టియావత్తు ఆశతో - చూచినది (2)
ఏమి జరుగుచున్నది - బండలారా మీకు
ఏమి చేయుచున్నాడు - సృష్టికర్త మీకు (2)

## 710. నేనేమి చెల్లించగలను

పల్లవి : నేనేమి చెల్లించగలను - ఏ రీతి స్తుతియించగలను (2)
పాపము మోసినా పరిశుద్ధునికి (2) -
ఆరాధనా.. స్తుతి ఆరాధనా.. రాజులకు రాజుకే ఆరాధనా..
ఆరాధనా.. ఘన ఆరాధనా.. ప్రభులకు ప్రభుకే నే పాడెదా...

1. : భూమికి అక్కరు లేకుండెను - ఘోర శిక్షను భరియించెను (2)
మరణము గెలచినా మధ్యవర్తికి (2)

2. : పుట్టుటకు స్థలము లేకుండెను - మృతిలో స్థలము లేకుండెను (2)
నా హృదయములో స్థానము కోరెను (2)

3. : పాపముల నుండి రక్షించెను - వ్యాధి భాదలు గుణ పరిచెను (2)
సర్వము నెరిగిన గుణశీలునికి (2)

4. : నా స్థానములో మరణించెను - నా దోషములు కొనిపోయెను (2)
నాకై రానున్న నా ప్రియవరునికి (2)

5. : హృదయము ఆలయముగ మారెను - హృదయాసీనుడు వసియించెను (2)
హృదయమునేలే రాజాధిరాజుకు (2)

## 711. ప్రవహించుచున్నవీ

పల్లవి : ప్రవహించుచున్నవీ - రుధిర ధారలు (2)
సిలువలో - ఆ - సిలువలో (2)

1. : జీవదాత రక్తనాళముల నుండి - జీవమే ప్రవహించే మన కొరకు (2)
జల జల పారుచు - భూమినే తడిపెను (2) ॥సిలువ॥

2. : పాపులకు స్థలము కలదు అచ్చట
పరిశుద్ధుడు పయనించే మార్గమునా (2)
మరణమును పొందెను - మనలను విడిపించెను (2) ॥సిలువ॥

3. : తృణీకరించబడినా - వానిగా
త్రోవ తప్పి తిరిగినా - మన కొరకు (2)
దైర్జన్యము నొందెను - దోషము భరియించెను (2) ॥సిలువ॥

4. : నోరు తెరువ లేదు ఏ మాత్రము
నలుగ గొట్టబడెను - నిజ దైవము (2)
వ్యసన క్రాంతుడయ్యెను - వ్యాధులు భరియించెను (2) ॥సిలువ॥

5. : అన్యాయపు తీర్పును పొందెను - అతిక్రమములు అతని మీద పడెను (2)
వధకు సిద్ధపడెను మౌనముగా ఉండెనె (2) ॥సిలువ॥

## 712. ఉన్నవాడా - ఉన్నవాడా

పల్లవి : ఉన్నవాడా - ఉన్నవాడా - ఉన్నవి లేనట్టుగా చేయువాడా
లేనివి ఉన్నట్టుగా పిలచువాడా

1. : శూన్యమందు సృష్టిని చేసినా వాడా
సూర్య చంద్రులను స్థాపించిన వాడా
శ్రేష్ఠ ఈవులను మాకిచ్చిన దేవా (2)

2. : ఉదయ నక్షత్రములు పాడినపుడు
దేవ దూతలు ఆనందించినపుడు
ఉన్నవాడు గానే ఉన్నదేవా (2)

3. : సముద్రపు పోలిమేర చేసిన వాడా
హద్దు మీర కుండా జలము కూర్చిన వాడా
సర్వ శక్తి మంతునిగ ఉన్నదేవా (2)

4. : ఆకాశ మండలమును కట్టిన వాడా
మేఘములకు ఆజ్ఞ ఇచ్చువాడా
ఆదియు అంతమునై ఉన్నదేవా (2)

5. : మరణ ద్వారములను మూయువాడా
మరణపు ముల్లును విరచిన వాడా
మరణము జయించి లేచిన దేవా (2)

6. : నిన్న నేడు ఏకరీతి గున్నవాడా
యుగయుగములకు మారనివాడా
నిత్య జీవపు ఊటగున్నదేవా (2)

7. : వాక్యమే శరీరముగా మారినవాడా
పక్షిరాజుగా గూడా కట్టిన వాడా
వాక్యముగ నాలో ఉన్నదేవా (2)

## 713. రెండవ రాకడ ఇది రెండవ రాకడ

పల్లవి : రెండవ రాకడ ఇది రెండవ రాకడ
పరిశుద్ధుల కొనిపోయే ప్రభువు రాకడ (2)

అ.ప. : ఆసన్నమైనది ఆలస్యముండదు
ప్రభువుతో నే చేరే ఆ ఘడియా (2)

1. : ఒకరు ఎత్తబడును - ఇంకొరకు విడువబడును (2)
సిద్ధపడిన వధువు ఎత్తబడును
సాకు చెప్పె సంఘశాఖ విడువబడును (2)

2. : ఒకరు పొలములోనా - ఇంకొకరు మిద్దె మీద (2)
దొంగ వచ్చినట్టుగా ప్రభువు వచ్చును
తన వధువును తీసుకుని వెళ్లిపోవును (2)

3. : మొర్దెకైకి తెలసు ఆ రాజు మనసు ఏమిటో (2)
అహాశ్వరోశు పంపిన వస్త్రమున్నది
ఎస్తేరు సిద్ధపడే వాక్యమున్నది (2)

4. : పది నాణెములుండు - ఆ పరిశుద్ధ స్త్రీకి
ఏ నాణెము పోకుండా చూసుకన్నది (2)
ఆత్మ ఫలములన్నిటిని కలిగి ఉన్నది (2)

## 714. ఎందుకనీ - ఎందుకనీ

పల్లవి : ఎందుకనీ - ఎందుకనీ
యేసు పరము విడినది - ఎందుకనీ
నశియించిన దానిని వెదకెందుకే
పోగొట్టుకున్నది - పొందుకునేటందుకే (2)

1. : భూమ్యాకాశములు సృష్టించే ఎందుకనీ
ఆదాము హవ్వలను చేసింది ఎందుకనీ (2)
సృష్టికర్త మహిమను చూపేందుకే
సృష్టిపై అధికారమిచ్చేందుకే (2)

2. : నిజదైవము నరరూపము దాల్చింది ఎందుకనీ
నిత్య మహిమను తాను వీడింది ఎందుకనీ
ధర్మ శాస్త్రమును నెరవేర్చేందుకే
ప్రేమతో లోకాన్ని జయించేందుకే (2)

3. : భారమైన సిలువను మోసింది ఎందుకనీ
ఘోర మరణంబు తాను పొందింది ఎందుకనీ (2)
తన బిడ్డల భారమును మోసేందుకే
నిత్య జీవమును వారికిచ్చేందుకే (2)

## 715. మొక్కుబడి చెల్లించుకొందును

పల్లవి : మొక్కుబడి చెల్లించుకొందును
స్తుతియాగము చేయుచునే ఉందును (2)
ఒక అర్పణా సజీవ యాగముగా
ఒక గీతము స్తోత్రార్పణగా (2)

1. : లోకము నుండి ఏకాంతముగా – పాపము నుండి ప్రత్యేకముగా (2)
వేర్పాటు కావాలి దేవునికి – నేనే సొంతమవ్వాలి దేవునికి (2)

2. : బంధువుల నుండి వేరుకాబడి – సొంత వారికి ఒక వింతగా (2)
హేబేలు అర్పణా ఇష్టమూ దేవునికి – అబ్రహాము అర్పణా కావాలి దేవునికి (2)

3. : విధవరాలు ఇచ్చిన జీవనమంతా – ఆకాశపు వాకిండ్లే దీవెనలంతా (2)
పాప పరిహార్థము యేసు దేహము – లోక పాపమును మోసిన గొర్రె పిల్లగా (2)

## 716. ఇంత గొప్ప సాక్షి సమూహం

పల్లవి : ఇంత గొప్ప సాక్షి సమూహం
నను మేఘము వలె ఆవరించగా (2)
ఏ భయము లేదు నాకు – యేసే ఉన్నాడు
విశ్వాసపు కర్త – నా జీవంబు దాత (2)

1. : హేబేలు అర్పించే శ్రేష్టమైన బలినీ
అబ్రాహాము అర్పించే ఇష్టమైన బలినీ (2)
హానోకు ఎత్తబడే మరణమే చూడకా
దేవునికి ఇష్టుడై సాక్ష్యమును పొందెను (2)

2. : నోవాహు హెచ్చరించబడెను దేవునిచే
సిద్ధపరిచేను ఒక ఓడను తన కోసమే (2)
విశ్వాసపు నీతికి వారసుడు ఆయెను
నేరస్థాపన చేసే సాక్షిగా నిలిచెను (2)

3. : మోషే నిలబడెను ఐగుప్తు రాజు ఎదుట
క్రీస్తు విషయమైన నింద భాగ్యముగా ఎంచెను (2)
ప్రతి ఫలముగా కలుగబోవు బహుమానం చూసెను
రాజులకు భయపడక సాక్ష్యమును పొందెను (2)

## 717. సర్వ భూమికి రాజైయున్నాడు

పల్లవి : సర్వ భూమికి రాజైయున్నాడు – నా యేసయ్యా
సర్వశక్తునిగా నాలో ఉన్నాడు – నా యేసయ్యా (2) (తానే)
అల్లేలూయా... గానముచేసెదా...
అధిక స్తోత్రముతో... కీర్తించెదా... (2) (తానే)

1. : భూమ్యాకాశములన్ని సృజించి
వెలుగు చీకటిని వేర్పరిచాడు
పగలు – రాత్రులను పేర్లు పెట్టాడు (2) (తానే)

2. : జలములన్ని ఒక చోటనే కూర్చి
ఆరిన నేలను ఏర్పరిచాడు
సముద్రమును భూమిని వేరుచేసాడు (2) (తానే)

3. : ఆకాశ పక్షులన్ని సృజించి
జలచరములను పుట్టించాడు
ప్రాకు పురుగులను సమృద్ధిగాచేసాడు (2) (తానే)

4. : తన పోలికలో నరుని సృజించి
నేల మంటితో నిర్మించాడు
జీవ వాయువును మనలో ఊదాడు (2) (తానే)

5. : పాప మరణముల నియమమునుండి
తన పిల్లలను రక్షించాడు
మరణము దాటించి జీవమునిచ్చాడు (2) (తానే)

## 718. ఆశీర్వాదంబుల్ మా మీద

1. ఆశీర్వాదంబుల్ మా మీద – క్రుమ్మరించుము దేవా
యాశతో నమ్మియున్నాము – నీ సత్యవాగ్దానము
ఇమ్మహిమీద – క్రుమ్మరించుము దేవ
క్రమ్మర ప్రేమ వర్షంబున్ – గ్రుమ్మరించుము దేవ

2. ఓ దేవ పంపింపవయ్యా – నీ దీవెన ధారలన్
మా దాహమెల్లను బాపు – మాధుర్యమౌ వర్షమున్

3. మా మీద క్రుమ్మరించు దేవా – ప్రేమ ప్రవాహంబులన్
సమస్తదేశంబు మీద – క్షామంబుపోవునట్లున్

4. ఈనాడె వర్షింపు దేవ – నీ నిండు దీవెనలన్
నీనామమందున వేడి – సన్నుతి బ్రార్థింతుము

## 719. ఇదిగో నీ రాజు వచ్చుచుండె

పల్లవి : ఇదిగో నీ రాజు వచ్చుచుండె – సీయోను కుమారి
సంతోషించు – యెరుషలేము కుమారి ఉల్లసించు

1. నీదు రాజు నీతిలో దోషమేమియు లేకయే
పాప రహితుడు ప్రభు – వచ్చుచుండె ॥ఇదిగో॥

2. రక్షణ గల వాడుగ – అక్షయుండగు యేసుడు
ఇచ్ఛతోడ యెరుషలేము – వచ్చుచుండే ॥ఇదిగో॥

3. సాత్వికుండు ఈ భువిన్ – అత్యంతమగు ప్రేమతో
నిత్యరాజు నరులకై వచ్చుచుండె ॥ఇదిగో॥

4. దీన వరుడు నీ ప్రభు – ఘనత కలిగిన దేవుడు
ప్రాణమీయ పాపులకై – వచ్చుచుండె ॥ఇదిగో॥

5. ఇలను గాడిదనెక్కియే – బాలుర స్తోత్రములతో
బలుడగు నీ ప్రభు – వచ్చుచుండె ॥ఇదిగో॥

6. దావీదు కుమారుడు - దేవుడు పాపులకు
జయగీతములతో - వచ్చుచుండె ॥ఇదిగో॥

7. యేసుని ప్రేమించుము హూసన్న పాడెదను
యేసుడిల వచ్చుచుండె హల్లెలూయ ॥ఇదిగో॥

## 720. ఈ సంఘాధిపతియైన

పల్లవి: ఈ సంఘాధిపతియైన మన దేవుడు
మన పాపాలు తీసేసిన ప్రభు యేసుడు
మేగాల మీద - మరల రానున్నాడు (2)
వధువైన తన సంఘమును కొనిపోతాడు (2) ॥ఈసంఘాది॥

1. వేవేల దూతలతో వేంచేయును - ప్రతివాని
క్రియ చొప్పున ఫలమిచ్చును (2)
అన్నింటికి అంతము సమీపమాయెను (2)
యేసు క్రీస్తు రాక - ఆసన్నమాయెను ॥ఈసంఘాది॥

2. చివరికాల ప్రవక్తను నమ్మని వారు
వారందరు భువిపైన విడువబడుతురు (2)
భీకరమగు శ్రమలలో చిక్కుకుందురు (2)
రక్షణను వెదికినను దొరకకుండును - దొరకకుండును ॥ఈసంఘాది॥

3. చిన్న పుస్తకములోని - మర్మములన్ని
చివరికాల ప్రవక్తకు - బయలుపరిచెను (2)
ఏడు సంఘ కాలములు-ఏడు ముద్రలు (2)
దూత ద్వారా సమాప్తి చేసెను - సమాప్తి చేసెను ॥ఈసంఘాది॥

## 721. ఎత్తబడే సమయం

పల్లవి: ఎత్తబడే సమయం పై కెత్తబడే సమయం (2)
వాక్యపు వధువు పైకెత్తబడే సమయం
నిజ వాక్యపు వధువు పైకెత్తబడే సమయం (2)

1. కాలాలు ముగియు కడవరి సమయం
భూ ఆకర్షణ వదిలే ఆ గొప్ప సమయం (2)
మరణాన్ని గెలిచే అతి గొప్ప సమయం ॥ఎత్తబడే॥

2. కనురెప్ప పాటులో ఎగిరిపోయే సమయం (2)
యేసయ్యను కలిసే అతిమధుర సమయం (2)
పరిశుద్ధులతో పరవశించు సమయం ॥ఎత్తబడే॥

3. నిత్యత్వానికి పోయే ఆ గొప్ప సమయం
కాలాలే లేని నిత్యత్వపు సమయం (2)
మైమరచి ఆనందించే ఆనంద సమయం ॥ఎత్తబడే॥

## 722. ఎంతో వింత యెంతో చింత

పల్లవి: ఎంతో వింత యెంతో చింత - యేసునాథు మరణమంత
పంతముతో జేసి రంత - సోంత ప్రజలు ప్రభువునంత ॥ఎంతో॥

1. పట్టికట్టి నెట్టి కొట్టి - తిట్టి రేసు నాదు నకటా
అట్టి శ్రమల నొంది పలుకడాయె యేసు ప్రభు నాడు ॥ఎంతో॥

2. మోయలేని మ్రాను నొకటి - మోపి రేసు వీపుపైని
మోయలేక మ్రానుతోడ మూర్ఛబోయె నేసు తండ్రి ॥ఎంతో॥

3. కొయ్యపై నేసయ్యన్‌బెట్టి - కాలుసేతులలో జీలల్
కఠినులంత గూడి కొట్టిరి - ఘోరముగ క్రీస్తేసున్ బట్టి ॥ఎంతో॥

4. దాహముగొన జేదు చిరక - ద్రావ నిడిరి ద్రోహులకటా
ధాత్రి ప్రజల బాధ కోర్చి - ధన్యుడా దివి కేగె నహహా ॥ఎంతో॥

5. బల్లెములతో బ్రక్కన్ బొడవన్ -పారె నీరు రక్తము మహహా
ఏరై పారే యేసు రక్త - మెల్ల ప్రజల కెలమి నొసంగు ॥ఎంతో॥

## 723. ఏపాటి వాడను

పల్లవి: ఏపాటి వాడను-పురుగువంటి నరుడను
నామీద ఎందుకింత ప్రేమ యేసు నామీద ఎందుకింత జాలి (2)
నీ ప్రేమకై విలువచెల్లించలేక-కన్నీటి భాష్ప బిందువులే
మిగిలాయి అయ్యో కన్నీటి బాష్ప బిందువులే మిగిలాయి
అందుకే వందనం అందుకో (2) ॥ఏ పాటి॥

1. సిలువ ప్రేమతో పిలిచావు-విలువ పెట్టికొన్నావు (2)
అందుకే వందనం అందుకో (2) ॥ఏ పాటి॥

2. ఆదరించి యిచ్చిన్నావు-అంత్యకాలపు వర్తమానం (2)
అందుకే వందనం అందుకో (2) ॥ఏ పాటి॥

3. దైవమర్మము తెలిపినావు-పక్షిరాజు ప్రవక్త ద్వారా (2)
అందుకే వందనం అందుకో (2) ॥ఏ పాటి॥

4. ఏడు ముద్రలు విప్పినావు-ఎత్తబడుటను తెలిపినావు (2)
అందుకే వందనం అందుకో (2)

5. విలియం బ్రన్హాం వర్తమానం-క్రీస్తు నొద్దకు చేర్చు మార్గం (2)
అందుకే వందనం అందుకో (2)

## 724. ఓ యేసు నాథ నీ ప్రేమ

పల్లవి: ఓ యేసు నాథ నీ ప్రేమ ఎంతయని వర్ణింతుము
ఓ యేసు నాథ నీ కృప ఎంతయని వర్ణింతుము
వర్ణించలేనిది నీ ప్రేమ వర్ణించరానిది నీ కృప (2) ॥ఓ యేసు॥

1. ఆకాశము నీ ప్రేమను వర్ణించుచున్నది
జలరాశులు నీ ప్రేమను వర్ణించుచున్నది (2)
సూర్య చంద్ర తారలు-నిను వర్ణించుచున్నవి (2) ॥ఓ యేసు॥

2. దేవదూతలు నీ ప్రేమన్ వర్ణించుచున్నవి
పరిశుద్ధుడు అని పరమందు నిను వర్ణించుచున్నవి (2)
పాటల ద్వారా నీ వధువు నిను వర్ణించుచున్నది (2) ॥ఓ యేసు॥

## 725. ధన్యము ఎంతో ధన్యము

పల్లవి: ధన్యము ఎంతో ధన్యము - యేసయ్యను కలిగిన జీవితము (2)
ఇహమందున పరమందున - నూరు రెట్లు ఫలముండును (2)
వారే ధన్యులు - వారెంతో ధన్యులు (2)

1. ఎవరి అతిక్రమములు - పరిహరింపబడెనో
ఎవరి పాపములు - మన్నించబడెనో (2)
వారె ధన్యులు - వారెంతో ధన్యులు (2) ॥ధన్య॥

2. క్రీస్తుయేసుకు సమర్పించు - కరములే కరములు
క్రీస్తుయేసు సర్వము విను - వీనులే వీనులు (2)
వారె ధన్యులు - వారెంతో ధన్యులు (2) ॥ధన్య॥

3. ప్రభుయేసుని సేవ చేయు - పాదములే సుందరముల్
ప్రభుని గూర్చి పాట పాడు - పెదవులే పెదవులు (2)
వారె ధన్యులు - వారెంతో ధన్యులు (2) ॥ధన్య॥

4. ఆత్మలో నిత్యము - ఎదుగుచున్న వారును
అపవాద తంత్రములు - గుర్తించు వారును (2)
వారే ధన్యులు - వారెంతో ధన్యులు (2)

5. శ్రమలయందు నిలిచి - సాగుచున్న వారును
శత్రు బాణములెల్ల - చెదరగొట్టు వారును (2)
వారె ధన్యులు - వారెంతో ధన్యులు (2) ॥ధన్య॥

## 726. నమ్మవద్దు నమ్మవద్దు

పల్లవి: నమ్మవద్దు నమ్మవద్దు - యీ మాయాలోకం నమ్మవద్దు (2)
యిది ఆశజూపి మోసం జేయు - యీ మాయాలోకం నమ్మవద్దు (2)

1. నిన్ను గన్న తండ్రి ఏడి ? - నిన్ను గన్న తల్లి ఏది? (2)
పోయినారా పోయినారా!- నిన్ను విడిచి పోయినారా!(2) గనుక ॥నమ్మవద్దు॥

2. నీ అక్కలేరి చెల్లెండ్లేరి? - నీ అన్నలేరి తమ్ముండ్లేరి? (2)
వారాశతో సంపాదించిన - వారాస్థిపాస్తులన్ని ఏవి! (2) గనుక ॥నమ్మవద్దు॥

3. ధనము సంపాదించే వారు - ఈ ధరణియందు నిలువబోరు (2)
వారు పామునోట కప్పవలె - సాగిపోదురు సమాధికి (2) గనుక ॥నమ్మవద్దు॥

## 727. నావాన్ని యంగీకరించుమీ

నావాన్ని యంగీకరించుమీ - దేవా - నన్నెపుడు నీవు కరుణించుమీ (2)
నావన్ని కృపచేత - నీ వలన నొందిన (2)
భావంబునను నేను - బహుధైర్య మొందెద (2) ॥నావన్ని॥

1. నీకు నా ప్రాణము - నిజముగా నర్పించి (2)
నీకు మీదుగట్టి - నీ కొరకు నిల్పెద ॥నావన్ని॥

2. సత్యంబు నీ ప్రేమ - చక్కగా మదిబూని (2)
నిత్యంబు గరముల - నీ సేవ జేసెద ॥నావన్ని॥

3. నీ సెవ జరిగెడు - నీయాలయమునకు (2)
నాశచే నడిపించు - మరల నా పాదములు ॥నావన్ని॥

4. పెదవులతో నెను - బెంపుగ నీ వార్త (2)
గదలక ప్రకటింప - గలిగించు దృఢ శక్తి ॥నావన్ని॥

5. నా వెండి కనకంబు - నా తండ్రి గైకొనుమీ (2)
యావంతయైనను - నాశింప మదిలోన ॥నావన్ని॥

6. నీవు నాకొసగిన - నిర్మల బుద్ధిచే (2)
సేవ జేయగ నిమ్ము - స్థిర బుద్ధితో నీకు ॥నావన్ని॥

7. హృదయంబు నీకిత్తు - సదనంబు గావించు (2)
పదిలంబుగా దాని - బట్టి కాపాడుము ॥నావన్ని॥

## 728. నేను నీవాడినై యుండగోరెదన్

1. నేను నీవాడినై యుండగోరెదన్ యేసు ప్రియ రక్షకా
నీవు చూపు ప్రేమను గాంచితిన్ నన్ను జేర్చు నీ దరిన్
నన్ను జేర్చు చేర్చు చేర్చు రక్షకా నీవు పడ్డ సిల్వకున్
నన్ను జేర్చు చేర్చు చేర్చు రక్షకా గాయపడ్డ ప్రక్కకున్

2. నన్ను బ్రతిష్ఠ పర్చు మీ నాథా నీదు కృప వల్లనే
నాదు నాత్మ నిన్ను నిరీక్షించున్ నీ చిత్తంబు నాదగున్ ॥నన్ను॥

3. నీదు సన్నిధిలో నిక నుండ నెంత తుష్టి నాకగున్
స్నేహితునిగ మాటలాడెదన్ సర్వశక్త ప్రభుతో ॥నన్ను॥

4. నీదు దివ్య ప్రేమాతిశయము ఇహ బుద్ధి కందదు
పరమందున దాని శ్రేష్ఠత నేననుభవించెదన్ ॥నన్ను॥

## 729. పరిశుద్ధాత్ముడా శక్తి

పల్లవి: పరిశుద్ధాత్ముడా శక్తి కుమ్మరించు - నీ శక్తి మాకు కావలసినదని ప్రభువా
నీవు యెరుగుదువు (2)

1. మొదటి యుగములో జరిగినట్లు ఆశ్చర్యం జరిగించు లోకములో (2)
ఆదిలో జరిగిన విధముగా మిక్కిలి శక్తినిమ్ము (2) ॥పరిశుద్ధాత్ముడా॥

2. వర్తమానముతో రగులకొని మేము వాక్యములో ఉండి ఎదుగుటకు (2)
కడవరి వర్షము మా మీద కుమ్మరించుము దేవా (2) ॥పరిశుద్ధాత్ముడా॥

3. లోకాశలతో పోరాడి మేము సాతాను శక్తిపై జయము పొంది (2)
దీనులమై సేవ జేయుటకు అభిషేకించుమయా (2) ॥పరిశుద్ధాత్ముడా॥

## 730. ప్రకాశమైన ఆశ్చర్య దేశము

పల్లవి: ప్రకాశమైన ఆశ్చర్య దేశము (2) ప్రియుని దేశము – నాప్రియ దేశము (2)

1. పాపరహిత దేశము ఏ శాపము కనబడదు (2)
నిత్యానందం – ఆగని గీతం(2) – ఆకాశమందు హోసన్న హల్లేలూయ ॥ప్రకాశ॥

2. సూర్యచంద్రులు లేరు కాని చీకటి కనబడదు (2)
నిత్యానందం – ఆగని గీతం(2) – ఆకాశమందు హోసన్న హల్లేలూయ ॥ప్రకాశ॥

3. పలువిధ బోధలతోనుండు గుంపుల పేరుండదు (2)
యేక కుటుంబము ఒక నాయకుడే (2) ॥ప్రకాశ॥

4. ప్రశ్నలు యేవుండవు ఎట్టి కలవరమే ఉండదు (2)
జాతి,రంగు,భాష బేధము (2) – కలవారెవరు లేరు ప్రేమ పల్కున్ ॥ప్రకాశ॥

5. పలు విధ ప్రణాళికలు పరిపాళించు చట్టములు (2)
చెలసాలలును శిక్షయు లేదు (2) – నరుల పరిపాలన అందుండదు ॥ప్రకాశ॥

6. సంత వీధులు లేవు కర్మాగారములే లేవు (2)
ధనికులు దరిద్రులు చిన్నలు పెద్దలు (2) – అను బేధములేదు అందరు సమం ॥ప్రకాశ॥

7. యేసుని రక్తమందు పాపం కడిగిన చేరుదువు (2)
ఈ గొప్ప ధన్యత పోగొట్టుకొనువా (2) – రెవరును కావలదు నేడే రమ్ము ॥పకాశ॥

## 731. ప్రేమతో ఆ దేవుడు నా కోసమే

పల్లవి: ప్రేమతో ఆ దేవుడు నా కోసమే దిగివచ్చెను (2)
మహిమ గల దేవుడు ప్రవక్తను పంపెను (2)
వర్తమానమిచ్చెను వధువుగా నను చేసెను (2) ॥ప్రేమతో॥

1. మతశాఖ బోధలన్ని మరణ బంధకములని
అపవాది అల్లినట్టి దైవ విరోధత్వమని (2)
ఆకాశము నుండి నా కోసమే దిగి వచ్చి (2)
ఆత్మతో ప్రవక్త ద్వారా మాట్లాడే దేవుడు (2) ॥ప్రేమతో॥

2. ఏ పాపమును నా దరికి చేరకుండా
ఏ అపాయములో నే పడిపోకుండా (2)
కునుకకా నిద్రించక కాపాడే దేవుడు (2)
నేను నమ్మినవాడు నమ్మదగిన దేవుడు (2) ॥ప్రేమతో॥

3. పాలు తేనెల దేశం నా వశము చేసెను
ప్రవక్తను చేర్చుకునే మనస్సును నాకిచ్చెను (2)

శిఖరాగ్రము చేర్చెను సింహాసనమిచ్చెను (2)
చెదిరిన నను చేరదీసి ఆదరించే దేవుడు (2) ॥ప్రేమతో॥

## 732. పైనున్న ఆకాశమందున

పల్లవి: పైనున్న ఆకాశమందున - క్రిందున్న భూలోకమందున
లేదు ఏ నామమున రక్షణ - లేదు పాప క్షమాపణ (2)

1. అన్ని నామములకు పైన గలదు - ఉన్నతంబగు యేసుని నామము (2)
యేసు నామములో శక్తి కలదు (2) - దోషులకు శాశ్వత ముక్తి కలదు (2)॥పైనున్న॥

2. యేసు నామములో నిత్య జీవం - శాశ్వతానంద సత్య శాంతం (2)
యేసు నామములో రోగశుద్ధి (2) - విశ్వసించినచో సమృద్ధి (2) ॥పైనున్న॥

3. అలసి సొలసిన వారికి విశ్రం- జీవంలేని వారికి జీవం (2)
నాశనమునకు పోయెడి వారికి (2) - యేసు నామమే రక్షణ మార్గం (2)॥పైనున్న॥

4. యేసు నామము ధరియించగానే - మనసు మారి నూతనమగును (2)
భేదమేమి లేదెవ్వరికిని (2) - నాధుని ధరియించి తరింప (2) ॥పైనున్న॥

## 733. భయపడకు భయపడకు

పల్లవి: భయపడకు భయపడకు ప్రభు నిన్ను చేయి విడవడు (2)

1. శోధనలు ఎన్ని వచ్చినా - నిందలెన్నో ఎదురైనా (2)
యేసయ్య తోడుండగా భయమేల నీకిలలో (2) ॥భయపడకు॥

2. వెలుగైయున్న యేసయ్య - నీమీద ప్రకాశించును (2)
పాలు తేనెలు ప్రవహించి - దేశమును నీకిచ్చును (2) ॥భయపడకు॥

3. కాలమంతా ముగియుచుండే - కడబూర మ్రోగియుండే (2)
కన్నీరంతా తుడుచువేళ - ఆసన్నమాయెగా (2) ॥భయపడకు॥

4. కడవరి ఈ కాలము - వధువెత్తబడు సమయం (2)
వరుడైన యేసయ్యను - విందులో చూచెదము (2) ॥భయపడకు॥

## 734. మోకాళ్ళ అనుభవము

పల్లవి: మోకాళ్ళ అనుభవము నీకు ఉన్నదా - విసుగక ప్రార్థించే మనస్సు ఉన్నదా (2)
వెలిగే దీపానికి నూనె అవసరం - నీ ఆత్మ దీపానికి ప్రార్థనవసరం (2)
నూనె లేని దీపము ఆరిపోవును - ప్రార్థించలేని జీవితము పతనమవును (2)

1. శోధనలో పడకుండా ప్రార్థించుము - శోదన తప్పించుటకు ప్రార్థించుము (2)
కన్నీటితో ప్రార్థించిన హిజ్కియాను చూడుము (2) - మరణము తప్పించబడి ఆయుష్షు నొందెను (2)

2. ప్రతి నిమిషమందు మనము ప్రార్థించగలిగిన - పరలోక సంతోషం దేవుడు ఇచ్చును (2)
పట్టుదలతో ప్రార్థించిన ఏలియాను చూడుము (2) - ఆకాశ జలములను మూసివేసెను (2)

3. అడుగుడి మీకివ్వబడును - తట్టుడి మీకు తీయబడును - అన్నాడు మన యేసు అడిగి చూడుము (2)
సకల ఐశ్వర్యములకు కర్త అయిన దేవుడు (2) - అడిగిన వారందరికి తప్పక దయ చేయును (2)

## 735. యవ్వనుడా... ఓ యవ్వనుడా..

పల్లవి: యవ్వనుడా... ఓ యవ్వనుడా.. - యేసయ్య నిన్ను పిలుస్తున్నాడు (2)
పాపములో నుండి శాపంలో నుండి - మత శాఖల బోధల నుండి (2)॥యవ్వనుడా॥

1. కోత విస్తారముగా ఉన్నది - పనివారు కొదువయ్యారు
పని వానిగా నీవు వెల్లుదువా - వాక్యము ప్రకటించెదవా (2)
వెళ్ళుదువా... నీవు వెళ్లుదువా - వర్తమానము ప్రకటించుదువా (2) ॥యవ్వనుడా॥

2. వాక్యములో లేని బోధలన్నియు - భూమిపైన వెలసెనుగా
బైబిల్‌లో లేని త్రిత్వబోధను - క్రైస్తవులంత నమ్మెనుగా (2)
వాక్య ఖడ్గము చేత పట్టుదువా - త్రిత్వ బోధను తరుముదువా (2)
వెళ్ళుదువా..... నీవు వెళ్ళుదువా... - వర్తమానము ప్రకటించుదువా (2) ॥యవ్వనుడా॥

3. శాఖలలో పక్షిరాజులు - అల్లాడుచుండెనుగా
వాటి కొరకు ఏడవ దూతను - పంపించి ఉండెనుగా (2)
ఆ వార్త ప్రకటించగా - ఈ దినమున వెళ్ళుదువా (2)
వెళ్ళుదువా.... వెళ్ళుదువా..... - వర్తమానమును - ప్రకటించుదువా (2) ॥యవ్వనుడా॥

## 736. యేసు నామము నీతో తీసుకుపొమ్ము

పల్లవి: యేసు నామము నీతో తీసుకుపొమ్ము - శోధనతో నిండిన వేళ
ప్రశస్తమైనది ఎంత మధురము - భూలోక నిరీక్షణ పరలోకానందం (2)

1. యేసు నామము నీతో తీసుకుపొమ్ము - దు:ఖముతో నిండిన వేళ,
ప్రశస్తమైనది ఎంత మధురము - భూలోక నిరీక్షణ పరలోకానందం (2)

2. యేసు నామము నీతో తీసుకుపొమ్ము - వ్యాధులతో ఉన్న వేళ
ప్రశస్తమైనది ఎంత మధురము - భూలోక నిరీక్షణ పరలోకానందం (2)

## 737. యేసు ప్రభూ - యేసు ప్రభూ

పల్లవి: యేసు ప్రభూ - యేసు ప్రభూ
లోకంలో నీవంటి వారెవ్వరు - ఇహపరమున నీకు సాటిలేరు (2)

అ.ప. ఆహా! యేసు ప్రభూ - ఓహో ! యేసు ప్రభూ ॥లోకంలో॥

1. పాపులకు స్నేహితుడవు - అపరాధుల పరిహారము నీవే (2)
నాశన పాత్రుల - రక్షకుడవే (2) ॥ఆహా॥

2. అంధులకు దృష్టి నీవే - చెవిటి వారికి వినికిడి నీవే (2)
మూగవారికి - మాటలు నీవే (2) ॥ఆహా॥

3. అనాధులకు తల్లిదండ్రివి నీవే - మోక్షగృహమునకు మార్గం నీవే (2)
రానైయున్న - రారాజువు నీవే (2) ॥ఆహా॥

### 738. యేసు లేనిదే నడువలేను

పల్లవి: యేసు లేనిదే నడువలేను ఒక అడుగైనా వేయులేను (2)
నడిపించు యేసయ్యా నా అడుగులు తడబడకుండ (2)

1. నడిచాను ఎన్నో మార్గాలలో – శ్రమలనే ముళ్ళను త్రొక్కాను
తిరిగాను నేను ఈ లోక ఆశలతో – ఎదురయ్యేను ఎన్నో అవమానాలు (2)
నా చేయి పట్టి నా శ్రమలను తొలగించి (2) – తన బాటలో నడిపించెను ॥యేసు॥

2. నడిచాను యేసయ్యా శాంతి మార్గములో – దొరికింది నాకు నిత్య జీవము
యుగయుగములకు నేనాయనతో – జీవించెదను నిత్య మహిమలో
సత్యమైన దేవుడు మార్గమైన దేవుడు (2) – నిత్య జీవమైన దేవుడు ॥యేసు॥

### 739. రవి కాంతిని మించినదౌ

పల్లవి: రవి కాంతిని మించినదౌ – ఒక దేశము దూరమునా
పరభక్తులు చూచెదరూ – తండ్రి ఆశ్రయమిచ్చునట
ఆహహా త్వరలో – మేము చేరుదుమా స్థలమున్...(2)

1. దు:ఖ బాధలు లేక సదా – పూర్ణ శాంతిని బొందుచును
పరిశుద్ధుల కీర్తనలు అందునెప్పుడు పాడుదుము ॥ఆహహా॥

2. ప్రేమసాగరుడా జనకున్ – మాకు నిచ్చిన మేలులకై
మా కృతజ్ఞత చూపుచును నిత్యమున్ స్తుతియించెదము ॥ఆహహా॥

### 740. వధువు సంఘమా ఆ... ఆ...

పల్లవి: వధువు సంఘమా ఆ... ఆ... – దిగులు చెందకుమా ఆ... ఆ...
నీ రాజు నీ కొరకు అరుదెంచె రోజు ఆసన్నమాయే (2) –
ఓ... ఓ... ఓ... వధువు సంఘమా

1. విడువడు ఏనాడు ఒంటరిగా – ఎడబాయడు నా తోడు అనాథగా (2)
సదాకాలము నీకు తోడై ఉంటాను (2) – పలికిన నా రాజు మాట మరువకుమా
పలు నిందలు శ్రమలనే మరుతువా (2) – ఓ... ఓ... ఓ... వధువు సంఘమా

2. కడవరకు విశ్వాసము విడువకుమా – కలనైన నీ రాజునూ మరువకుమా (2)
కల్వరిలో నీ కోసం కడవరకు పోరాటం (2) –
సాగించిన ప్రభు యేసును మరువకుమా – ఆ త్యాగ మూర్తిని విడువకుమా (2)
ఓ... ఓ... ఓ... వధువు సంఘమా

3. కడబూర కొరకై కనిపెట్టుమా – కన్నీటితో ప్రభువుని వేడుమా (2)
కలకాలము ఉండునా ఈ కలత లోకంలో (2) – కలలాగ కరిగిపోయే లోకమా
మిగిలేది యేసయ్యా స్నేహమే (2) – ఓ... ఓ... ఓ... వధువు సంఘమా

## 741. స్తుతియు-మహిమ-ఘనత నీకే

పల్లవి: స్తుతియు-మహిమ-ఘనత నీకే
యుగయుగముల వరకు - ఎంతో నమ్మదగిన దేవా ॥స్తుతి॥

1. మా దేవుడవై మాకిచ్చితివి ఎంతో గొప్ప శుభదినము
మేమందరము - ఉత్సాహించి సంతోషించెదము
కొనియాడెదము - మరువబడని మేలులు చేసెనని ॥స్తుతి॥

2. నీ వొక్కడివే గొప్ప దేవుడవు - ఘన కార్యములు చేయుదువు
నీదు కృపయే నిరంతరము నిలిచియుండునుగా
నిన్ను మేము ఆనందముతో ఆరాధించెదము ॥స్తుతి॥

3. నూతనముగా దినదినము నీదు వాత్సల్యత మాపై
ఖ్యాతిగా నిలిచే నీ నామమును కీర్తించెదమెపుడు
ప్రీతితో మా స్తుతులర్పించెదము-దాక్షిణ్య ప్రభువా ॥స్తుతి॥

4. నీవే మాకు పరమ ప్రభుడవై నీ చిత్తము నెరవేర్చితివి
జీవము నిచ్చి నడిపించెదవు నీ ఆత్మద్వారా
సేవించెదము సమభూమి గల ప్రదేశములో నిన్ను ॥స్తుతి॥

## 742. నీ కృపయే చాలును నాకు

పల్లవి: నీ కృపయే చాలును నాకు - నా జీవితాంతమూ
వేరే ఆశ లేదు - నీవే నా ఆశ్రయం - (2) ॥నీ కృప॥

1. అడవులలో తిరిగిననూ - ఎడారిలో పయనించిననూ ఆ-ఆ-ఆ
ఆదుకొను నీ బాహుబలం - ఆదరించు నీ ఆత్మబలం

2. వ్యాధులలో - బాధలలో -బరువులలో మరి ఇరుకులలో ఆ-ఆ-ఆ
ఆదుకొను నీ బాహుబలం - ఆదరించు నీ ఆత్మబలం

3. నిందలలో నిరుత్సాహములో - వెంటాడు శత్రునీడలలో ఆ-ఆ-ఆ
ఆదుకొను నీ బాహుబలం - ఆదరించు నీ ఆత్మబలం

## 743. నేనేమై యున్నానో ప్రభు

పల్లవి: నేనేమై యున్నానో ప్రభు కృపయై యున్నాను ॥2॥
కృపయే నన్ను తొట్రిల్లకుండా కాపాడి నడిపినది ॥2॥ ॥నే॥

1. పాపపు ఊబినుండి - లేవనెత్తి రక్షించి నన్ను
ఉన్నత స్థలములలో క్రీస్తుతో - నిలిపినది కృపయే ॥2॥ ॥నే॥

2. వాగ్దానపరిశుద్ధాత్మయే - వారసునిగా మార్చినది
విమోచనదినంవరకు యేసుతో కాపాడునది కృపయే ॥2॥ ॥నే॥

3. బలహీన సమయములో నా కృప నీకు చాలనిన
వాక్కుతో బలపరచి స్వస్థత పొందుట నీ కృపయే ॥2॥ ॥నే॥
4. మారని ప్రభుకృపను ధ్యానించెద అనుదినము
శ్రమలను మరచినేను వాక్యపు గురి చూచి సాగెదను ॥2॥ ॥నే॥

## 744. కాపరీ ఓ కాపరీ

పల్లవి: కాపరీ ఓ కాపరీ ॥2॥
నా ప్రాణనాధుడా – ఓ కీర్తనీయుడా
కాపరీ – నీవే నా కాపరీ ॥2॥
1. పచ్చిక గల చోట్ల నడిపించుచుంటివి –జీవజలధారలు – త్రాగించుచుంటివి॥2॥
కొండవలెనీవు – అండగనుండ ॥2॥ – నాకేమి లోటు – నాకేమి కొదువ ॥2॥
2. రూపాంతరగిరి పైన – నను నిలువ బెట్టితివి
నీ ప్రేమ ఫలములు – తినిపించుచుంటివి
తల్లిని మించినన్ను గారవింప – నాకేమి లోటు – నాకేమి కొదువ ॥2॥

## 745. నే పాడుదున్ – ప్రభు

పల్లవి: నే పాడుదున్ – ప్రభు కృపాతి శయమును
నా ఆత్మలో – నిత్యము కీర్తించెదన్ ॥నే పాడు॥
1. నీ ప్రేమ కరుణను – నే కొలుచుచుండగా
ప్రభు యేసు నాయకా – పరలోకము నిన్ను స్తుతియించును
పరిశుద్ధులు కీర్తింతురు నీ మహిమను ॥నే పాడు॥
ఏ దారికానక – నశింపనుండగా ॥2॥
నీవేకదా దేవా ఆపదనుండి మమ్ము బ్రోచితివి
నీలో నేను ఉండుటకు నన్ను కావుమా ॥2॥ ॥నే పాడు॥

## 746. నీ పరిశుద్ధ చూచినా

నీ పరిశుద్ధ చూచినా – నీ సౌందర్యాన్ని తలంచినా
నా చుట్టునున్నవన్నీ నిన్నే ప్రతిబింబించునూ
నా హృదయాన్ని నీకర్పించి – నీ చిత్తాన్ని చేయుదున్ ॥2॥
నా చుట్టునున్నవన్నీ నిన్నే ప్రతిబింబించునూ
ఆరాధింతూ – ఆరాధింతూ
యేసు నా జీవితమంత నిన్నే ఆరాధింతూ ॥2॥

## 747. మహోఘనుడా మహోన్నతా

పల్లవి: మహోఘనుడా మహోన్నతా నీ నామము ఎంతో ప్రియము
మా యేసయ్య మా మంచి దేవా నీ నామము కొనియాడెదను

1. ఎన్నెన్నోమార్లు చంచలుడనై – నీ మార్గము తప్పి నే తిరిగిననూ
ఎన్నడైననూ నను విడువక ఎడబాయని కృపచూపి ప్రేమించితివే
అందుకే అందుకే నీ ప్రేమ తలపోసి కీర్తించెదను
అందుకే అందుకే నీ ప్రేమ ఖైదీనై జీవించెదను

2. పాపినని నన్ను దండించక –నీచుడనని నన్ను నిందించక
దుష్టుడనని దూరపరచక – చేరదీసి నన్ను ప్రేమించితివే
అందుకే అందుకే నీ కొరకే నేను జీవించెదను
అందుకే అందుకే నీ మార్గము నందునే నడచెదను

3. నిన్ను ద్వేషించే ఈ లోక స్నేహం –వీడినే నిన్నే ప్రేమించెదను
అపహరింపకనీ మహిమను నేను – నీ సాక్షిగా లోకమున తిరిగెదను
అందుకే అందుకే ఆత్మఖడ్గము దూసివైరిని కూల్తున్
అందుకే అందుకే పైనున్న వాటినే వెదకెదను

4. పరలోక రాజ్యమునకు నీవు తప్ప వేరే యే మార్గము లేనే లేదు
పాపులను బ్రోచే నీ వంటి దైవం ఈ విశ్వమందున్న ఎవరూ లేరు
అందుకే అందుకే ఈ జగమంతయూ నిన్ను గూర్చి ప్రకటించెదను
అందుకే అందుకే అనుక్షణం నిన్నే ప్రభు ఆరాధింతును ॥మహో॥

## 748. స్తుతియించెదన్ నిను స్తుతియించెదన్

పల్లవి: స్తుతియించెదన్ నిను స్తుతియించెదన్ హల్లెలూయా గానాలతో
యేసయ్యా నిన్ను స్తుతియించెదన్ ॥2॥

1. పాపములో పడియున్న నన్ను – నీవే చూసినావు ॥2॥
ప్రేమతో కరుణించి నన్ను కాపాడి ॥2॥
నీదయతో నన్ను రక్షించినావే ॥2॥

2. దాహముతో తపియించు నాకు ఆత్మను దయచేసి నావు
దయతో కరుణించి జీవము నిచ్చి –నీ కృపతో నన్ను నడిపించినావు ॥2॥

3. లోకము నుండి నను వేరుపరచి నీలో దాచినావు
వాక్యముతో నాకు సహవాసమిచ్చి – నీ హస్తముతో బలపరచినావు

## 749. ఆశ్రయము – నా యేసు

పల్లవి: ఆశ్రయము – నా యేసు ప్రభు శాశ్వత కాలం క్రీస్తు మారని వాడు ॥2॥
నిరీక్షణ కాధారం లేని వేళలో – నమ్మకమైన దుర్గమే ॥2॥ ॥ఆ॥

1. సైన్యాధిపతి యెహోవా యాకోబు యొక్క ఆశ్రయం ॥2॥
క్రీస్తనే బండయే నాకు ఆశ్రయం కదల్చబడను ఎన్నడు ॥2॥ ॥ఆ॥
2. నిరీక్షణ లేని కాలంలో అబ్రహాం దేవుని నమ్మెను
విశ్వాస మార్గమందు నా జీవితంలో మహిమ నిరీక్షణ క్రీస్తే ॥ఆ॥
3. మనుష్యులన్ నమ్మట కంటె యెహోవాను నమ్మటే మేలు
శోధన పోరాటములో - నాదు గురి రక్షకుడేసు మాత్రమే ॥ఆ॥
4. సీయోను షాలేం నగరం వధువుకే నిత్య నివాసం
ఆశ్రయ పురమున చేరి ప్రభుతో సదాకాలం హర్షించెదను ॥ఆ॥

## 750. స్తుతి - స్తుతి - స్తుతి స్తుతులకు

పల్లవి: స్తుతి - స్తుతి - స్తుతి స్తుతులకు పాత్రుడా యేసయ్యా
స్తోత్రా అర్హుడా - యేసయ్యా స్తోత్రా అర్హుడా ॥2॥
1. నేనే మార్గము - నేనే జీవము అన్నావు
నేనే సత్యము - నేనే సర్వము అన్నావు ॥2॥
నా యేసు నాథుడా నీవే సుమా నాజీవ నావను నడిపించుమా ॥2॥
స్తోత్రము - స్తోత్రము - స్తోత్రమయా - స్తుతి
స్తోత్రము - స్తోత్రము - స్తోత్రమయా ॥2॥
2. నేనే నేను - నేనే యెహోవాను అన్నావు
నేనే తప్ప మరే దేవుడు లేడన్నావు ॥2॥ ॥నా॥
3. నమ్మిన వారిని - రమ్మని నీవు అన్నావూ
నమ్మని వారు - శిక్షకు పాత్రులు అన్నావూ ॥2॥ ॥నా॥

## 751. నీకేస్తుతి స్తోత్రం రక్షకా

పల్లవి: నీకేస్తుతి స్తోత్రం రక్షకా - నా ప్రాణ ప్రియుడా
నిత్యము నిన్నే కొనియాడెద - ప్రియ
1. ఏ మేలును కొదువ యుండదు - లేమి యుండదు
నాథా నిన్నే ఆశ్రయించు - మానవులకు
ఆపదలలో ఆశ్రయం నీవే - దివ్య ఆశ్రయం నీవే
నా శైలము కోటయు - దుర్గము నీవే ॥నీకే॥
2. తోడు నీడా నాకు నీవే - ఈ ధరణి యుందున
కేడెము డాలును సత్యము నీవె - ఎడబాయక చెయ్యివిడువక-
నేడు నిరతము నారాక పోక యందు నాకు ముందు నడువుము ॥నీకే॥
3. నీ సన్నిధి నాతోడనే పంపించుము లేని యెడల నన్నింక పోనియ్యకు
నా ప్రాణము నీ కొరకు - దేవ నీ కొరకు తృష్ణగొని కాచుకొని వేచియున్నది.

## 752. స్తుతికి పాత్రుడా - స్తోత్రార్హుడా

పల్లవి: స్తుతికి పాత్రుడా - స్తోత్రార్హుడా - శుభప్రదమైన నిరీక్షణతో ॥2॥
జయగీతమే పాడెదా...ఆ... ॥2॥

1. నాకృప నిన్ను విడువ దంటివే ॥2॥
నాకృప నీకు చాలు నంటివే - నాకేమి కొదువ ॥2॥ ॥స్తు॥

2. నీ శరీరమైన తెరచీల్చి
నిత్య జీవమార్గము నాముందు - నీవుంచి నందున ॥స్తు॥

3. నీశరీరములో గాయములు
నిరీక్షణలేని నారోగాలను - నిర్మూల పరచెనే ॥స్తు॥

4. ప్రభువా నీవలన పొందిన యీ
పరిచర్య నంతయూ తుది వరకూ - కృపలో ముగించెదా ॥స్తు॥

5. ఇహపరమందున నీవే నాకని
ఇక ఏమియు నాకు అక్కర లేదని - స్వాస్థ్యమే నీవని ॥స్తు॥

## 753. నాదేవుని కీర్తింతును

పల్లవి: నాదేవుని కీర్తింతును - నాయేసుని స్తుతియింతును ॥2॥
నాజీవిత కాల మంతా నే బ్రతుకు దినము లెల్లా
నా యేసు నిన్నే - స్తుతియింతును - నా యేసుని స్తుతియింతును ॥నాదే॥

1. గర్భములో రూపింపక మునుపె - నన్నెరిగితివని నీవు తెలిపితివి
పేరు పెట్టి పిలచితివి - ప్రతిష్టించితివి నీపని కొరకై
నా యేసు నిన్నే ప్రకటింతును - నా యేసుని ప్రకటింతును ॥నాదే॥

2. నా అరచేతిలో నిను చెక్కితిని నా దృష్టినీ పై నున్నదని
ప్రేమతో పలికిన నా ప్రియుడా నీ సొత్తుగనన్ను చేకొంటివి
నా యేసు నిన్నే ఘనపరుతును ॥నాదే॥

3. నీ మార్గములో నేనుందునని నీముందుగనేను నడతునని
నిన్ను కాపాడువాడు –కునుకడని - నీ వాక్య మిచ్చి నెరవేర్చితివి
నా యేసు నిన్నే కొనియాడెదన్ - నా యేసుని కొనియాడెదన్ ॥నాదే॥

## 754. సర్వశక్తిమంతుడా - సర్వమునకును

పల్లవి: సర్వశక్తిమంతుడా - సర్వమునకును పరిశుద్ధుడా
సకల యుగంబుల - స్తుతి పాత్రుడా
హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ హల్లెలూయ

1. పరమును నాకై వదలితివి పాపిని నన్నే పిలచితివి ॥2॥
శ్రమలను పొంది అలసితివి ॥2॥ - సిలువను సిలువను నాకై మోసితివి

2. కృపతో నన్ను పిలచితివి నీతిని నాకై తీర్చితివి
నూతన సృష్టిగ మార్చితివి ॥2॥
సిలువను సిలువను నాకై మోసితివి

## 755. స్తోత్రము - స్తుతి స్తోత్రము

పల్లవి: స్తోత్రము - స్తుతి స్తోత్రము చెల్లించుడి యేసుకే
రాజాధిరాజు దేవాతి దేవుడ -స్తుతులకు పాత్రుడు ॥2॥

1. మనుష్యకుమారుడై - మనుజుల పాపముకై
మహిలోన వెలసెను - మరణించి లేచెను
మహిమ స్వరూపుడు ॥2॥

2. పాపపు వస్త్రము మార్చి - నీతి మంతులుగా తీర్చి ॥స్తోత్రము॥
పరిశుద్దులతో చేర్చి పరలోక భాగ్యము నిచ్చె
మహిమ స్వరూపుడు ॥స్తోత్రము॥

## 756. మాధుర్యమే నా ప్రభుతో జీవితం

పల్లవి: మాధుర్యమే నా ప్రభుతో జీవితం
మహిమానందమే మహా ఆశ్చర్యమే ॥2॥

1. సర్వ శరీరులు గడ్డిని పోలిన వారైయున్నారు ॥2॥
వారి అందమంతయు పువ్వు వలె వాడిపోవును -వాడిపోవును ॥2॥ ॥మాధు॥

2. నెమ్మది లేకుండ విస్తారమైన ధనముండుట కంటే ॥2॥
దేవుని యందలి భయభక్తులతో ఉండుటే మేలు - ఉండుటే మేలు ॥మాధు॥

3. వాడబారని కిరీటమునకు నన్ను పిలచేను ॥2॥
తేజోవాసులైన పరిశుద్ధులతో ఎపుడు చేరెదనో - ఎపుడు చేరెదనో ॥మాధు॥

## 757. అన్నిటి కన్నా ప్రార్ధనే

పల్లవి: అన్నిటి కన్నా ప్రార్ధనే మిన్న అనిన బైబిలు మాట ఉన్నదా జ్ఞాపకం ॥4॥

1. శాంతి లోపల మీకు - సుఖము లోకములోన
కలిగి బ్రతకాలంటే - కావాలి ప్రార్ధన. ॥అన్నిటి॥

2. శోధనలోనికి మీరు జారి పడకుండాలంటే
మెండుగా ప్రార్ధన - ఉండాలి గుండెలో ॥అన్నిటి॥

3. శుద్దులందరి కోసం - శ్రద్దగా ప్రార్ధించాలి
పెద్దలందరి కోసం - ప్రార్ధింప మరువకు ॥అన్నిటి॥

4. పరిశుద్ద చేతులు పైకెత్తి చేయండి
ప్రార్ధనే ప్రభువునకు - నిత్యనైవేద్యము ॥అన్నిటి॥

## 758. హల్లేలూయ పాడెదా ప్రభు

పల్లవి: హల్లేలూయ పాడెదా ప్రభు నిన్ను కొనియాడెదన్ (2)
అన్ని వేళల యందున నిన్ను పూజించి కీర్తింతును
ప్రభువా! నిన్ను నే కొనియాడెదన్

1. వాగ్దానముల నిచ్చి - నెరవేర్చువాడవు నీవే (2)
నమ్మకమైనా దేవా - నన్ను కాపాడు వాడవు నీవే
ప్రభువా! నిన్ను నే కొనియాడెదన్ ॥హల్లే॥

2. ఎందరు నిను చూచిరో - వారికి వెలుగు కల్గెన్ (2)
ప్రభువ నీ వెలుగొందితిన్ - నా జీవంబు జ్యోతివి నీవే
ప్రభువా! నిన్ను నే కొనియాడెదన్ ॥హల్లే॥

3. కష్టములన్నిటినీ - ప్రియముగ భరియింతునూ (2)
నీ కొరకే జీవింతునూ - నా జీవంబు దాతవు నీవే (2)
ప్రభువా! నిన్ను నే కొనియాడెదన్ ॥హల్లే॥

## 759. స్తుతికి పాత్రుడా - స్తోత్రార్హుడా

పల్లవి: స్తుతికి పాత్రుడా - స్తోత్రార్హుడా
ఘనతనీకేనయా - మహోన్నతుడైన రాజువు
ఆరాధన - ఆరాధన - హల్లేలూయ - హల్లేలూయ
సదా పాడెదన్ నాయేసుకే ఆరాధనా
స్తుతి పాడుచు కొనసాగెదన్ జీవితాంతము ॥స్తుతి॥

1. యుగముల పూర్వము నుండి - సర్వయుగముల వరకు
ఆదియు అంతములేని - ఆద్యంత రహితుడవు ॥2॥
ఉన్నవాడనువాడవు ॥2॥
మారని ప్రేమకు వందనము ॥ఆరా॥

2. ప్రేమను ధ్వజముచే - మమ్మునావరించావు
- వాక్కను కటకముచే మమ్ము చూచుచున్నావు ॥2॥
క్రీస్తునందున్న మమ్ములను ॥2॥ -
నూతన సృష్టిగ చేశావు ॥ఆరా॥

## 760. స్తుతిగీతమే పాడెద

పల్లవి: స్తుతిగీతమే పాడెద యేసుప్రభువని - భజియించినే పొగడెదా యేసు
హల్లెలూయా, హల్లెలూయా ॥4॥ ॥స్తుతి॥

1. దానియేలును సింహపుబోనులో కాపాడినది నీవేకదా ॥2॥
జలప్రళయములో నోవాను కాచిన ॥2॥
బలవంతుడవు నీవేకదా నీవేకదా నీవేకదా నీవేకదా ॥హల్లే॥

2. సమరయ స్త్రీని కరుణతో బ్రోచిన సచ్చరితుడవు నీవేకదా
పాపులకొరకై ప్రాణము నిచ్చిన
కరుణామయుడవు నీవేకదా నీవేకదా నీవేకదా నీవేకదా ॥హల్లే॥

3. వాక్యవధువుగా సిద్ధపరచిన మా ప్రభుడావు నీవేకదా
పరిమళతైల సుగంధాభిషేకముతో
పరిశుద్ధపరచింది నీవేకదా నీవేకదా నీవేకదా నీవేకదా ॥హల్లే॥

## 761. ఎంతటి వాడను నేను

పల్లవి: ఎంతటి వాడను నేను యేసయ్యా - కొంతైన యోగ్యుడను కానయ్యా
ఇంతగ నన్ను హెచ్చించుటకూ - ఈ స్థితిలో నన్నుంచుటకు ॥2॥ ॥ఎంతటి॥

1. ఐశ్వర్యము గొప్పతనమునూ కలిగించుదేవుడనీవే
హెచ్చించు వాడవునూ బలమిచ్చు వాడవునీవే ॥2॥
అల్పుడను మంటి పురుగునూ నన్ను ప్రేమించినావు
ప్రాణమును నీసర్వమును నాకొరకై అర్పించినావు ॥ఎంతటి॥

2. నిను వెంబడించువారినీ నిజముగ సేవించువారినీ
నీవుండె స్థలములలో నిలచే నీ ప్రియ వధువునూ
ఎంతో ఘనపరచెదవూ ఆశీర్వదించెదవూ
శత్రువులకంటే ఎత్తుగా తలను పైకెత్తెదవూ ॥ఎంతటి॥

3. వినయము గల మనుష్యులనూ వర్ధిల్లజేసెదవూ
గర్విష్టుల గర్వము నణచి గద్దె నుండి దించెదవూ
మాదు ఆశ్రయదుర్గమా మేమంతా నీ వారమే
మా శైలమా మాకేడెమా మా కున్నదంత నీదానమే ॥ఎంతటి॥

## 762. మహోన్నతుడా మాదేవా

పల్లవి: మహోన్నతుడా మాదేవా సహాయకుడా యేసయ్యా ॥2॥
మృతిని గెల్చి లేచినవాడా సత్యస్వరూపి పరిశుద్ధుడా ॥2॥
నాస్తుతి నీకేనయా - ఆరాధింతునయా ॥2॥

1. అగ్నిని పోలిన నేత్రములు - అపరంజి వంటి పాదములు ॥2॥
అసమానమైన తేజోమహిమ కలిగిన ఓ ప్రభో ॥2॥ ॥నా॥

2. జలముల ధ్వని వంటి కంఠస్వరం - నోటను రెండంచుల ఖడ్గం
ఏడు నక్షత్రములూ ఏడాత్మలు చేత కలిగిన ఓ ప్రభువా ॥నా॥

3. ఆదియు అంతము లేనివాడా - యుగయుగములు జీవించువాడా
సత్యసాక్షి దేవుని సృష్టికి ఆదియూ నీవే ప్రభో ॥నా॥

## 763. శుభవేళ స్తోత్రమయ్యా

పల్లవి: శుభవేళ స్తోత్రమయ్యా ప్రభువా దేవా నీకేనయ్యా
ఆరాధన స్తోత్రమయ్యా ప్రభువా దేవా నీకేనయ్యా

1. ఎల్.షద్దాయ్ ఎల్ షద్దాయ్ సర్వశక్తిమంతుడా ॥2॥
సర్వశక్తిమంతుడా ఎల్ షద్దాయ్ ఎల్ షద్దాయ్ ॥2॥ ॥శుభ॥

2. ఎల్‌రోయి - ఎల్‌రోయి నను ఇల చూచువాడా
నను ఇలా చూచువాడా - ఎల్‌రోయి ఎల్‌రోయి ॥శుభ॥

3. యెహోవా షమ్మా మాతో ఉన్నవాడా
మాతో ఉన్నవాడా యెహోవా షమ్మా ॥శుభ॥

4. యెహోవా షాలోమ్ శాంతినొసగువాడా
శాంతి నొసగువాడా యెహోవా షాలోమ్

5. యెహోవా రాఫా స్వస్థ పరచువాడా
స్వస్థ పరచువాడా - యెహోవా రాఫా ॥శుభ॥

## 764. సర్వశక్తుడు - నా సొంతమాయెను

పల్లవి: సర్వశక్తుడు - నా సొంతమాయెను
మృత్యుంజయుడు - నా జీవమాయెను ॥2॥
అహ్హా హ్హా - ఇది అద్భుతమేగా - ఓహ్హో హ్హో - ఇది నిజమేగా ॥2॥

1. కనుగొంటినీ ఐశ్వర్యమూ - చేపట్టితీ నిత్యజీవమూ ॥2॥
యేసుడే నా రక్షకుడు - యేసుడే నా రారాజు ॥2॥ ॥సర్వ॥

2. సంతోషము సమాధానమూ - నామదిలో పొంగెనయా
పాపమంతా పెకలించే - భయమంతా తొలగించే ॥సర్వ॥

3. పరలోకంలో నాపేరూ - వ్రాశాడు నా ప్రభువూ
బ్రతుకంతా ఒక ఆశా - యేసునికై నే జీవిస్తా ॥సర్వ॥

## 765. మేఘస్తంభమా నన్ను నడిపించుము

పల్లవి: మేఘస్తంభమా నన్ను నడిపించుము
అగ్ని స్తంభమా నన్ను శుద్ధి చేయుము ॥2॥
నా దేవా నిన్నే ఆరాదింతున్ - ఓ ప్రభువా నిన్నే హత్తుకొందును ॥2॥
నీవే నన్ను ఆదరించు - నీవే నన్ను మార్చు
నీవే నన్ను నడుపుము - యేసురాజ ॥2॥ ॥మేఘ॥

1. గాలివీచు ధ్వనియై వేగమె వచ్చావు - కూడియున్న అందరిని అభిషేకించావు ॥2॥
ఎన్నికలేని మమ్ములను నీ చెంత చేర్చావు - ప్రియమగు వధువుగతీర్చుచున్నావు॥2॥

2. ఆత్మ నీ కొరకై ఆశపడెనూ - దాహముతో ప్రాణము తృష్ణగొనెను
సంతతీ పైన నీ బయలుపాటును - దయతో నేడు క్రుమ్మరించును ॥నీవే॥

3. ఆత్మకు మరుగై ఎక్కడి కెళ్ళెదన్ - సన్నిధి విడచి ఎచ్చోట పరుగిడెదన్
నిత్య జీవ మాటలు గల దేవా - నిన్నే సదాకాలము హత్తుకొందును ॥నీవే॥

## 766. యేసే నా దైవం - యేసే నా సర్వం

పల్లవి: యేసే నా దైవం - యేసే నా సర్వం
ఆపత్కాల మందు నిజ ఆశ్రయము ॥2॥
ఆకాశమందు నీవు నాకుండగా - ఇలలో ఏదియు కొదువలేదు ॥2॥

1. శ్రమయైనా హింస అయినా కరువైన ఖడ్గమైననూ ॥2॥
వస్త్రహీనతైనా ఉపద్రవమైన - క్రీస్తు ప్రేమ నుండి ఎడబాపలేవు ॥2॥

2. దరిద్రులైనా వారి విశ్వాసమందు భాగ్యవంతులుగా చేసెనుగా
వాగ్దాన రాజ్యమునకు వారసులుగా - దేవుడె తలచుకొనెనుగదా ॥యేసే॥
మరణమైనా ఆకలియైన - నిందయైన అపనిందలైననూ
ప్రతి భాష్ప బిందువు తుడిచి వేయును - పరవశించి సంతోషించెదము
వర్తమాన భూత భవిష్యత్కాలములో నీవేగా మా దేవుడవు
పరిశుద్ధుడైన మహనీయుడా - నీ కీర్తిని నే పాడెదను ॥యేసే॥

## 767. యజమానుడా - నా యేసు రాజువా

పల్లవి: యజమానుడా - నా యేసు రాజువా ॥2॥
తలంపులెల్ల - నా తపన యంతా - నీ చిత్తం చేయుటయే
నా తలంపులెల్ల - నా తపన యంతా - నీ చిత్తం చేయుటయే ॥యజ॥

1. నీ కోసం జీవిస్తున్నా - నిన్ను నే ప్రేమిస్తున్నా ॥2॥ - బలియై రక్షించితివా ॥2॥
పరలోకం తెరచితివా - నాకై - పరలోకం తెరచితివా ॥యజ॥

2. జీవించు దినములెల్ల - నీ కొరకె పనిచేసెదన్ ॥2॥-పిలిచావు - నీ సేవకై ॥2॥
దానిని మరచెదనా - నేను - దానిని మరచెదనా ॥యజ॥

3. ప్రభువా నీ సన్నిధిలో - సంతోషించి స్తుతి పాడెదన్ ॥2॥
ఎప్పుడయ్య నిన్ను చేరెదన్ ॥2॥
నా మది తపియించెను - ప్రభువా - నా మది తపియించెను ॥యజ॥

4. నా హృదయమంతటినీ - పరిపాలించుమయ్యా॥2॥పాపము - తొలగాలి ॥2॥
నీ వాక్యంతో నింపుము - నన్ను - నీ వాక్యంతో నింపుము ॥యజ॥

## 768. యెహోవా నిన్ను స్తుతించుట

పల్లవి: యెహోవా నిన్ను స్తుతించుట నాకు మంచిది
మహోన్నతుడా నీ నామము కీర్తించుట మంచిది
మహోఘనుడా నీ కృపను - ప్రచురించుట మంచిది ॥2॥
మహిమ గల రాజా - నీదు కార్యములు వివరించుట మంచిది ॥యెహో॥

1. నా స్థితి గతులను ఎరిగితివి - నా స్తుతి పాత్రుడ నా దేవా
సృష్టికి కర్తా - హృదయ నాథుడా - ఇష్టదైవమా ప్రాణ ప్రియుడా ॥యెహో॥
2. అరుణోదయమున నీ కృపను - తరగని నీ ప్రేమామృతమున్ ॥2॥
అనుభవించెదను-అనుదినము నేను-అణువుఅణువు పులకింతును
3. ప్రాణము ఆత్మయు దేహమును-ప్రభువా నీకే అర్పించి
ప్రణుతించెదనిన్ను - ప్రణమిల్లెద నీకు-ప్రస్తుతింతును జీవితాంతము

## 769. నిరంతరం నీతోనే జీవించాలనే

పల్లవి: నిరంతరం నీతోనే జీవించాలనే ఆశనన్నిల బ్రతికించుచున్నది ॥2॥
నా ప్రాణేశ్వరా యేసయ్యా నా సర్వస్వమా - యేసయ్యా ॥నిరం॥
1. చీకటిలోనే నున్నప్పుడు - నీ వెలుగు నాపై ఉదయించెనూ ॥2॥
నీలోనే నేను వెలగాలనీ - నీ మహిమ నాలో నిలవాలని ॥2॥
పరిశుద్ధాత్మ అభిషేకముతో-నన్ను నిలుపుచున్నావు-నీరాకడకై ॥నిరం॥
2. నీ రూపము నే కోల్పోయినా - నీ రక్తముతో కడిగితివే
నీ తోనే నడవాలనీ-నీవలనే నేను మారాలనీ
పరిశుద్ధాత్మ వరములతో-అలంకరించుచున్నావు-నీరాకడకై ॥నిరం॥
3. తొలకరి కడవరి జల్లులతో-నీ పొలములోనే నాటితివి
నీలోనే చిగురించాలని-నీ లోనే ఫలియించాలనీ
పరిశుద్ధాత్మ వాక్కులతో - సిద్ధపరచు చున్నావు - నీ రాకడకై ॥నిరం॥

## 770. అర్పింతును దేవా - నా సమస్తమునూ

పల్లవి: అర్పింతును దేవా - నా సమస్తమునూ
నీ సన్నిధిలో - సజీవ యాగముగా
1. దుర్నీతి సాధనములై - మా ధోష భరితమైనా
మా అవయవములన్నియూ - నీతికి సాధనములుగా
తన వరుని పని కొరకై - అర్పింతును యేసయ్యా (2) ॥అ॥
2. గతియించిన లోకములో - నశియించిన ఆత్మలకై
వెదకె నేత్రములన్ - వేదన పడు హృదయమును
పొందుటకై ఈ నేత్రములన్ - హృదయము అర్పణ చేతున్ ॥అ॥
3. సింహాసనం మహిమ నందే - శిలువ మరణమున
నిజయేసు చూపిన - ఆ మనస్సును పొందుటకు
అర్పింతును యేసయ్యా - సుస్థిరమగు నా మనస్సున్ ॥అ॥

## 771. అందుకొనుమా దేవ నాదు

పల్లవి: అందుకొనుమా దేవ నాదు దీన కానుకా (2)
ప్రీతితోడ ఆదరించు పేద కానుకా - పేదకానుకా ॥అం॥

1. అర్పణములు తెచ్చినాను - స్వీకరించుమా
ఆదరముతో ఆదరించి వరము లీయుమా (2)
నిన్ను చేరగ ఓస్వామీ వేచియుంటినీ (2)
చేరదీసి చెంత జేర్చి ప్రేమనీయుమా...ప్రేమనీయుమా ॥అం॥

2. నా జీవిత సర్వంబు నీకె అంకితం...
కరుణతోడ దీవించి దరికి చేర్చుమా
నిన్నుచూడగ ఓ స్వామీ కోరివచ్చితి
కరుణతోడ చేయిచాచి మమ్ముకావుమా...మమ్ముకావుమా ॥అం॥

## 772. ఊహించలేనయ్యా వివరించ లేనయ్యా

పల్లవి: ఊహించలేనయ్యా వివరించ లేనయ్యా
ఎనలేని నీ ప్రేమను ఊ.... ఎనలేని నీ ప్రేమను
నా జీవితాంతం ఆ ప్రేమలోనే ॥2॥
తరియించు వరమే దొరికును ఊ... ॥2॥ ॥ఊహి॥

1. నామనస్సు వేదనలో నాకున్న శోధనలో ఉల్లాసమే పంచెను
ఓ మధుర భావనలో - తుదిలేని లాలనలో
మధురామృతం నే నింపెను ॥2॥
అనాథైన నన్ను వెదకెను ప్రధానులతో వుంచెను ॥2॥ఓ...ఓ...

2. నీ మరణ వేదనలో నీ సిలువ శోధనలో - నీ ప్రేమ రుజువై నిలచెను
వెలలేని త్యాగంతో అనురాగ బోధనతో
నాహృదయమె కరిగెను ॥2॥
ఇది నీ ప్రేమకే సాధ్యము - వివరించుట నా కసాధ్యము ॥2॥ ఓ...ఓ...

## 773. ఎంత మంచి దేవడవయ్యా

పల్లవి: ఎంత మంచి దేవడవయ్యా
ఎంత మంచి దేవుడవేసయ్యా ॥2॥
చింతలన్ని తీరేనయ్యా నిన్ను చేరగా
ఎంత మంచి దేవుడవేసయ్యా ॥2॥

1. ఘోర పాపినైననేనూ-దూరంగా పారిపోగా ॥2॥
నీ ప్రేమతో నను క్షమించి - నన్ను హత్తుకొన్నావయ్యా ॥2॥ ॥ఎంత॥

2. నాకున్న రవారందరూ-నన్ను విడచి పోయిననూ
నన్నెన్నో ఇబ్బందులకు గురి చేసినా- నను నీవు విడువలేదయ్యా

3. నీవు లేకుండా నేనూ-ఈ లోకంలో బ్రతకలేనయ్యా
నీతో కూడా ఈ లోకం నుండి పరలోకం చేరెదనేసయ్యా

## 774. నా ప్రియమైన యేసుప్రభూ

నా ప్రియమైన యేసుప్రభూ-వేలది స్తోత్రములు
నీవిచ్చిన రక్షణకై-దేవా స్తోత్రము-స్తోత్రములు
నీవు చేసిన ఉపకారముకై-దేవా స్తోత్రము-స్తోత్రములు ॥2॥

1 ఆపద దినములలో-నా ప్రభుని తలచితిని
దేవా నీ దయతోడనే-నాథా ఆశ్రయం పొందితిని

2 ఒక క్షణ సమయములో-నశించు నా జీవితం
నాహృదయం మార్చితివి-దేవా నీతోనే జీవించుటకై (2) ॥నా॥

3. ఈ దినము నేనుండుట - నీ వలనే యేసుప్రభూ
ఎల్లప్పుడు వాక్యముతో - దేవా నా యందు వసియించుము (2) ॥నా॥

## 775. నీతోనే నుండుటయే

పల్లవి: నీతోనే నుండుటయే - జీవిత వాంఛయ్యా
నీ చిత్తం నెరవేర్చుటయే - హృదయ తపనయ్యా
యేసయ్యా నిన్నే కదా - నాముందు నిలిపేను (2) ॥నీతో॥

1. నా కొరకు అన్నియు చేయువాడా - చేసి ముగించువాడా
నా జీవితం నా బాధ్యత - నీ పాదచెంత ఉంచితిని (2)
యేసయ్యా నిన్నే కదా నాముందు నిలిపేను ॥నీతో॥

2. నా కొరకు ప్రాణము పెట్టినవాడా తిరిగి లేచినవాడా (2)
నా జీవితం నశియింపక - కాపాడువాడా నా కాపరి (2)
యేసయ్యా నిన్నే కదా నాముందు నిలిపేను ॥నీతో॥

## 776. శాశ్వతా ప్రేమతో

పల్లవి: శాశ్వతా ప్రేమతో నన్ను ప్రేమించినావు
నీదు సంకల్పములతో - నన్ను నడిపించినావు
ఇది ప్రేమా యేసు ప్రేమా - ఇది ప్రేమా దివ్యప్రేమా (2)

1. కృంగిన వేళలందు - లేవనెత్తితివి -నన్ను నీ సన్నిధిలో - నిలువబెట్టితివి (2)
నీ కార్యములన్ - నేను వివరించెదన్ -అద్వితీయుడా-స్తుతియించెదన్(2)

2. దయగల ఆత్మలో - నన్ను నింపితివి
తలంపు పుట్టకు ముందే - నన్ను గ్రహించినావు (2)
మహోన్నతుడని నిన్ను - కొనియాడెదన్
అద్వితీయుడా - స్తుతియించెదన్ (2) ॥ఇది॥

## 777. నీ ప్రేమ మాధుర్యము

పల్లవి: నీ ప్రేమ మాధుర్యము - నేనేమని వర్ణింతునూ
నా ఊహా చాలదు - ఊపిరి చాలదు
ఎంతో ఎంతో మధురం - నీ ప్రేమ ఎంతో మధురం
ప్రభు యేసు ప్రేమ మధురము ॥2॥
నా పూర్ణ హృదయముతో - నా పూర్ణ ఆత్మతో
నా పూర్ణ మనస్సుతో - నిన్ను పూజింతు నా ప్రభువా ॥2॥

1. దేవదూతలు రేయింబవళు - కొనియాడు చుందురు నీప్రేమను ॥2॥
కృపామయుడా - కరుణించువాడా - ప్రేమస్వరూపా ప్రణితింతుమయా

2. సృష్టి కర్తవు - సర్వలోకమును- కాపాడువాడవు పాలించువాడవు
సర్వమానవులను-పరమున చేర్చెడి - అద్వితీయుడా, ఆరాధ్యదైవమా ॥2॥

## 778. స్తుతులనందుకో - స్తుతికి పాత్రుడా

పల్లవి: స్తుతులనందుకో-స్తుతికి పాత్రుడా-ఘనత పొందుకో-స్తోత్రార్హుడా (2)
అ.ప: నీకే నా ఆరాధన - నీ కోసమె ఆలాపన (2)
నీకే, నీకే నా హృదయార్పణ (2) ॥స్తుతుల॥

1. నీవంటి దేవుడే లేడు - నీకెవ్వడు సాటిరాడు (2) ॥నీకే॥

2. నీలాంటి ఘనుడెవ్వడు - నీతోటి సముడెవ్వడు (2) ॥నీకే॥

## 779. మహాఘనుడవు మహోన్నతుడవు

పల్లవి:-మహాఘనుడవు మహోన్నతుడవు - పరిశుద్ధ స్థలములోనే నివసించువాడవు (2)
కృపాసత్య సంపూర్ణమై-మా మధ్యలో నివసించుట న్యాయమా!
నను పరిశుద్ధ పరచుటే నీ ధర్మమా! (2)

1. వినయము గలవారిని తగిన సమయములో హెచ్చించువాడవని (2)
నీవు వాడు పాత్రనై నేనుండుటకై నిలిచి యుందును పవిత్రతతో (2)
హల్లేలూయా యేసయ్యా నీకే స్తోత్రమయా (2)

2. దీనమనస్సు గలవారికే సమృద్ధిగా కృపను దయచేయువాడవని (2)
నీ సముఖములో సజీవ సాక్షినై కాపాడు కొందును మెళకువతో (2)
హల్లేలూయా యేసయ్యా నీకే స్తోత్రమయా (2)

3. శోధింపబడువారికి మార్గము చూపించి - తప్పించువాడవని (2)
నా సిలువమోయుచు నీ సిలువనీడను విశ్రమింతును అంతమువరకు (2)
హల్లేలూయా యేసయ్యా నీకే స్తోత్రమయా (2)

## 780. యేసు నీవే కావాలయ్యా

పల్లవి: యేసు నీవే కావాలయ్యా- నాతో కూడ రావాలయ్యా (2)
ఘనుడా నీ దివ్య సన్నిధి - నను ఆదుకునే నా పెన్నిధి

అ.ప: నీవే కావాలయ్యా నాతో రావాలయ్యా (2) ॥యేసు॥

1. నీవే నాతో వస్తే - దిగులు నాకుండదు (2)
నీవే ఆజ్ఞాపిస్తే - తెగులు నన్నంటదు (2) ॥నీవే॥

2. నీవే నాతో వస్తే - కొరత నాకుండదు (2)
నీవే ఆజ్ఞాపిస్తే - క్షయత నన్నంటదు (2) ॥నీవే॥

3. నీవే నాతో వస్తే - ఓటమి నాకుండదు (2)
నీవే ఆజ్ఞాపిస్తే - చీకటి నన్నంటదు (2) ॥నీవే॥

## 781. శృంగార నగరమది

శృంగార నగరమది - నా ఆత్మ చూచుచున్నది
అందాల నగరిలో నాకున్నది - నా యేసు సన్నిది నాది
సియోను పురమే నాకున్నది - అంతంకాదు సమాధి

1. కన్నీరేలేదు - కష్టాలేలేవు - శోధన భాధలే లేవు
ఆనందగాన తరంగములే - నా యేసుకే స్తుతి హారతులు (2) ॥శృంగా॥

2. నిత్య మహిమలోనికి పిలుచుచున్నవాడు - ప్రియుడు మన యేసుడు
కొంతకాలమె ఈ ధరలో - క్రీస్తువాడా నీ శ్రమలు (2) ॥శృంగా॥

3. కొండలన్ని వెగసి తరలి వచ్చువాడు - ప్రియుడు శ్రీయేసుడు
బూర శబ్దము వినబడును - క్రీస్తు మహిమను పరికింతును (2) ॥శృంగా॥

4. పరమ తండ్రి దరికి నన్ను చేర్చువాడు - కరుణగల యేసుడు
కొంత కాలమెయీ పయనం- చేరు కుందును నా ప్రభుని (2) ॥శృంగా॥

## 782. వివాహమన్నిటిలో - ఘనమైన కార్యం

పల్లవి: వివాహమన్నిటిలో - ఘనమైన కార్యం
దైవత్వములోనా ఇది గొప్ప మర్మము
క్రీస్తుకు సంఘానికి ఈ వివాహం సాదృశ్యం (2)

1. వరుడా వినుమా - నీవీ సందేశం - క్రీస్తుకు మాదిరి - నీ జీవితం
సంఘమనే శరీరానికి క్రీస్తే శిరస్సై యున్నట్టుగా నీ భార్యకు నీవే శిరస్సువై
ఈమెను ప్రేమించి పోషించి సంరక్షించుటయే నీ ధర్మం ॥వివాహ॥

2. వధువా వినుమా - నీవీ ఉపదేశం - మాదిరి సంఘానికి - నీ స్థానం
సంఘము క్రీస్తుకు విధేయత - చూపుచున్నట్టుగా - నీ భర్తకు విధేయురాలువై
అతడికి భయపడి గౌరవించి లోబడి యుండుటే నీ ధర్మం ॥వివాహ॥

## 783. చూడచక్కని గ్రంథము

పల్లవి: గ్రంథము ఆ... ఆ... ఆ... ఆ...
చూడచక్కని గ్రంథము దీని చదువు వారే ధన్యులు

1. ఆదియందున్న గ్రంథము – ఆత్మస్వరూపి గ్రంథము
శరీరధారైనది ఈ గ్రంథము ॥సత్య॥

2. పౌలును మార్చిన గ్రంథము – మార్గము చూపిన గ్రంథము
నిత్యజీవము – ఈ గ్రంథము ॥సత్య॥

3. సిలువను మోసిన గ్రంథము – శ్రమలు మోసిన గ్రంథము
రక్తం కార్చిన ఈ గ్రంథము ॥సత్య॥

4. ఏడు ముద్రల గ్రంథము – ఎత్తబడుట గ్రంథము
వధువుకిచ్చిన ఈ గ్రంథము ॥సత్య॥

5. సత్యవేద గ్రంథము చూడ చక్కని గ్రంథము
దీని బైబిల్ గ్రంథమందురు ॥సత్య॥

## 784. స్వరమా... స్వరమా... యేసుని స్వరమా

పల్లవి: స్వరమా... స్వరమా... యేసుని స్వరమా
వరమా... వరమా... నను చేరిన వరమా (2)
తండ్రి... నీ దాసులకు సెలవిమ్మని అడుగుచున్నాను...

1. అలనాడు అబ్రాముతో మాట్లాడిన స్వరమా
వాగ్దాన భూమికి చేర్చిన స్వరమా... (2)
నేడు కూడ నాతో మాట్లాడుమా... (2)
ఆ పరమ కానానునే నన్ను చేర్చుమా (2) ॥స్వరమా॥

2. అలనాడు మోషేతో మాట్లాడిన స్వరమా
ఐగుప్తులో నుండి పిలిచిన స్వరమా (2)
పగలు మేఘ – స్తంభమై రాత్రి అగ్ని స్తంభమై... (2)
నేడు కూడా నాతో నడువుమా స్వరమా... (2) ॥స్వరమా॥

3. ఈనాడు – బ్రన్హాంతో మాట్లాడిన – స్వరమా (2)
ఏడు ముద్రలను – విప్పిన స్వరమా
నేడు కూడా – మా హృదయాన్ని – విప్పుమా (2)
ఈ – పక్షిరాజు – వర్తమానం – ప్రకటించుము – స్వరమా (2)
ఈ చివరికాల – వర్తమానం – ప్రకటించుము – స్వరమా ॥స్వరమా॥

## 785. ఎన్నుకున్నావు నీకై నన్నెన్నుకున్నావు

పల్లవి: ఎన్నుకున్నావు నీకై నన్నెన్నుకున్నావు
లోకం నుంచి ప్రత్యేక పరచి నీ సంకల్పము నెరవేర్చుటకై (2)
కోరుకున్నావు నన్ను ఏర్పరచుకున్నావు ॥ఎన్నుకున్నావు॥

1. నీ ఎన్నికలో ఉన్న యాకోబు ఇశ్రాయేలుగా మారు వరుకు (2)
విడువ లేదు నీవెన్నడు నూతన పరచి నడిపించినావు (2)
విడువకయ్యా ఎడబాయకయ్యా నీ రూపానికి నన్ను మార్చు వరకు ॥ఎన్నుకున్నావు॥

2. నీవు కోరిన దావీదు రాజు దారి తప్పిన తరుణమునందు (2)
నాతానుతోని గద్దింప జేసి నీతి మార్గములో నిలిపినావు (2)
విడువకయ్యా ఎడబాయకయ్యా నీ రూపానికి నన్ను మార్చు వరకు ॥ఎన్నుకున్నావు॥

3. నీ ఎన్నికలో ఉన్న బ్రహ్మాం కడవరి కాలములో పిలిచినావు (2)
వాక్యముతో నడిపించినావు వధువులో స్థిరపరచినావు (2)
మరువకయ్యా విడువకయ్యా అవతలి గట్టుకు చేరేంత వరుకు ॥ఎన్నుకున్నావు॥

## 786. నా యెడల నీకున్న తలంపులన్నీ

పల్లవి: నా యెడల నీకున్న తలంపులన్నీ
ఎంతో ఎంతో విస్తారమైనవి యేసయ్యా (2)
అవి రమ్యమైనవి – అమూల్యమైనవి (2)
నిత్యము నన్నే – చూచుచున్నావా (2) ॥నా యెడల॥

1. రాజువైన నీవు – దాసుడవైనావా దాసురాలినైన నన్ను – నీ వధువుగా మార్చుటకు
అభిషేకమిచ్చావు నాకు అధికారమిచ్చావు
పరలోకములో పరిశుద్ధులతో – సహవాసమిచ్చావు
నీకే స్తోత్రము యేసయ్యా ॥నా యెడల॥

2. ధనవంతుడవైయుండి దరిద్రుడవయ్యావా
దరిద్రుడనైన నన్ను – ధనవంతునిగా చేయుటకే
ఐశ్వర్యమిచ్చావు – నన్ను ఆశీర్వదించావు సుఖశాంతులతో బ్రతుకును నింపి
కాపాడుచున్నావు నీకే స్తోత్రము యేసయ్యా ॥నా యెడల॥

3. బలవంతుడవైయుండి – బలహీనుడవయ్యావా
బలహీనుడనైన నన్ను – బలవంతునిగా చేయుటకే
నా స్థానము నిలిచావు – నాకై శిక్ష భరించావు
నీతిమంతుల సభలో నన్ను నిలబెట్టుచున్నావు
నీకే స్తోత్రము యేసయ్యా ॥నా యెడల॥

## 787. అనుక్షణము నిన్నే కొలుతు

అనుక్షణము నిన్నే కొలుతు పునరుద్ధానుడా
పునరుద్ధానుడా పరిశుద్ధుడా – అనుక్షణము నిన్నే కొలుతు పునద్ధానుడా

1. అధికారులైన దేవదూతలైన – వస్త్రహీనతైన ఉపద్రవమైన
కరువైన, ఖడ్గమైన ॥అను॥

2. రోగినైన నాకై త్యాగమైనావే – ద్రోహినైన నాకై దాహము గొన్నావే
ఊహకందదయ్యా, నీ ధర్మము ॥అను॥

3. శ్రమలైన, హింసలైన - రాబోవునవైన ఉన్నవైన
మరణమైన, జీవమైన ॥అను॥

4. ఒంటరినైనా నా - కంటి నీరు తుడిచావే -కంటిపాపలా నీ యింట
జేర్చుకున్నావే - మంటినైన నన్ను నీ బంటుగా చేసావే ॥అను॥

### 788. యేసయ్య నిన్ను చూడాలని ఆశ

యేసయ్య నిన్ను చూడాలని ఆశ - మెస్సయ్యా నిన్ను చేరాలని ఆశ
ఎవరు ఉన్నారు నాకు ఈ లోకములో - ఎవరు నా తోడు రారు ఈ లోకములో
ఇమ్మానుయేలైన నా దైవము నీవెగా (2)

1. అందరూ ఉన్నారని ఆ ఆ ఆ ఆ అందరు నావారని (2)
తలచితిని భ్రమసితిని (2) - చివరికి ఒంటరి నేనైతిని (2)
నా గానము నీవయ్యా నా ప్రాణము నీవయ్యా
నా ధ్యానము నీవయ్యా నా సర్వము నీవయ్యా ॥యేసయ్యా॥

2. అంధకారములో ఆ ఆ ఆ ఆ అంధుడనేనైతిని (2)
నిను చూసే నేత్రములు (2) - నా కొసగుమా నజరేయుడా (2)
నా ఆశనీవయ్యా నా ధ్యాసనీవయ్యా - నా శ్వాసనీవయ్యా నా ప్రాస నీవయ్యా

### 789. యేసయ్యా .... అద్వితీయ సత్యదేవుడా

యేసయ్యా .... అద్వితీయ సత్యదేవుడా నిత్యమూ నిన్నే కొలుతురా
అదృశ్యదేవుని సంపూర్ణ స్వరూపమా నిత్యమూ నిన్నే కొలుతురా

1. సర్వసృష్టికి నీవు ఆది సంభూతుడవు - సర్వము నీవలన కలిగినా యేసయ్యా
ఆది సంభూతుడా - ఆశ్చర్యకరుడా ॥అదృశ్యం॥

2. భూతలమందున్నవి గోచరమగుచున్నవి - ఆకాశమందున్నవి అదృశ్యమైనవి
నీ మహిమ చాటెనే - నిన్ను ఘనపరచెనె ॥అదృశ్యం॥

3. సింహాసనములైన - అధికారములైన - ప్రభుత్వములైన - పాలకులైన
నీ వలన కలిగెనే నిన్ను కొనియాడునె ॥అదృశ్యం॥

4. పరిశుద్ధులుగా నిర్దోషులుగా - నిరపరాధులుగా నిలువబెట్టుటకు
బలియైనావా - వెలియైనావా (2) ॥అదృశ్యం॥

### 790. భారతదేశమా యేసుకె

భారతదేశమా యేసుకె ॥4॥
నీవుసొంతం కావాలన్నదే నా ప్రార్థన
నిను సొంతం చేయాలన్నదే నా ధ్యేయం (2)
యేసు నామమే జయము జయమనిహమంత మారుమ్రోగాలి
పనిచేయుచున్న సాతానుశక్తులు పటాపంచలై పోవాలి (2)
భారతదేశమా నా భారతదేశమా (4)
నా ప్రియ యేసునికే నీవు సొంతం కావాలీ

భారతదేశమా నా భారత దేశమా
ఉగ్రతలోనుండి నీవు రక్షణ పొందాలీ ॥నీవు॥

1. సృష్టికర్తనే మరచి భారతదేశమా
సృష్టిని పూజించుట తగునా నా భారతదేశమా (2)
ఈ లోకమును సృష్టించిన యేసే భారతదేశమా
నిను రక్షించుటకు ప్రాణం పెట్టెను నా భారతదేశమా (2)
భారతదేశమా యేసుని చేరుమా
నూతన సృష్టిగ మార్చబడుదువు భారతదేశమా (2) ॥నీవు॥

2. శాంతికి అధిపతి ఆ యేసే భారతదేశమా
శాంతిరాజ్యమును స్థాపించును నా భారతదేశమా (2)
లోకమంతయు లయమైపోవును భారతదేశమా
లోకాశలన్నియు గతించిపోవును భారతదేశమా (2)
భారతదేశమా యేసుని చేరుమా
శాంతిసమాధానములను పొందుము భారతదేశమా (2)
భారతదేశమా నా భారతదేశమా ॥నీవు॥

3. రాజుల రాజుగ మన యేసే భారతదేశమా
పెండ్లికుమారుడై రానుండె భారతదేశమా (2)
యేసుని నమ్మిన దేశములన్నీ భారతదేశమా
యేసుతో కూడా కొనిపోబడును భారతదేశమా (2)
భారతదేశమా యేసుని చేరుమా
సువర్ణ దేశముగా మార్చబడుదువు భారతదేశమా (2)
భారతదేశమా నా భారత దేశమా ॥నీవు॥

## 791. నా బలమా ఆలకించుమా

నా బలమా ఆలకించుమా – నా బలమా ఆదరించుమా
ఇంటిమీద నున్న ఒంటరి పిచ్చుకను నేను – కన్నీటితో క్రుంగి పోతున్నాను (2)
నా యేసయ్యా నా బలమా – నా దీన ప్రార్థన ఆలకించుమా

1. వేటగాని బాణములు చేయుచుండె గాయములు
అపవాది కోరలు కోరుచుండె ప్రాణమును (2)
నీ బలిపీఠము చెంత నాకు చోటు నీయుమా (2)
ఆలకించుమా ఆదరించుమా (2)

2. తెలిసి తెలిసి చేసితినీ ఎన్నెన్నో పాపములు
తరచి తరచి చూచిన తరగవు నా దోషములు (2)
నీ ఆత్మను కోల్పోయిన హీనుడను నేను (2)
ఆలకించుమా ఆదరించుమా (2)

## 792. ఈ తరం యువతరం

ఈ తరం యువతరం ప్రభుయేసుకే
నా బలం యవ్వనం ప్రభుయేసుకే సొంతం
రా సోదరీ రారా సోదరా ప్రభుయేసు వార్తను చాటుదాం
రా సోదరీ రారా సోదరా ప్రభుయేసు రాజ్యం స్థాపిద్దాం

1. సువార్తసేన నానాటికి చల్లారిపోయెగా
ఆత్మల సంపాదన మరి ఎందుకో అడుగంటిపోయెగా
దేవుని సేవ వ్యాపారమాయే - ఆత్మల రక్షణ నిర్లక్ష్యమయ్యే
నీవు కాపోతే ఇంకెవ్వరు నేడు కాకపోతే ఇంకెన్నడు

2. నశించిపోయే ఆత్మలు ఎన్నో అల్లాడుచుండగా
యేసయ్య ప్రేమ చాటించు సైన్యం బహుతక్కువాయె
యేసయ్యా రాకడ సమీపమాయె ఆ వార్తను చాటును వేగిరరావే
నీవు కాపోతే ఇంకెవ్వరు నేడు కాకపోతే ఇంకెన్నడు

## 793. చలేజానాహై - దూర్‌సె

చలేజానాహై - దూర్‌సె దూర్ తలక్ లేకే
ఈషూకా ప్యారా ప్యారా నామ్

1. జిస్ నామ్‌సె హమ్‌కో ముక్తి మిలి - జిస్ నామ్‌సె హమ్‌కో శాంతి మిలి
వహి నామ్ ప్యారా ప్యారా నామ్

2. జిస్ నామ్‌సె హమ్‌కో ఆనంద్ మిలి - జిస్ నామ్‌సె హమ్‌కో ముక్తి మిలి
వహి నామ్ ప్యారా ప్యారా నామ్

## 794. చాక్లెట్ కంటే స్వీటీ

చాక్లెట్ కంటే స్వీటీ - బొమ్మల కంటే బ్యూటీ
దేవుని పిల్లల భేటీ - మన ఆదివారపు బడి ॥2॥

1. అమ్మ వండిన పాలబువ్వ ఎంతో ఎంతో రుచి ॥2॥
కమ్మనైన క్రీస్తు మాటలు ఇంకా ఇంకా రుచి ॥2॥

2. స్కూల్లో టీచర్ చెప్పిన పాఠం - మాకు ఎంతో ఇష్టం
గుళ్ళో అన్నలు నేర్పిన కథలు - ఇంకా ఇంకా ఇష్టం

3. పాటలు పాడి వాక్యం చదివి భక్తులమైపోదాము
పెండలకడనే సండేస్కూలుకు అందరం వెళ్ళిపోదాము (మనము)

## 795. యేసు ప్రభు యేసు ప్రభు

పల్లవి: యేసు ప్రభు యేసు ప్రభు ఏ జగేయా తార్ సర్‌కో కోయిఛేని
కోయీఛేనీ తోకే పరమేయా తార్ సర్‌కో కోయిఛేని
అహా యేసు ఓహో

1. పాపివూరో తూదోస్థివాళో - పాపివూరో పాపేనె ఫెడోవాళొ
రోగేవాళూరోతూ యేసు దేవా - అహో యేసు ఓహో ॥యేసు ప్రభు॥

2. పింఘాగేజేరా జోరెవాళో జూరన్ చజేరో రాక్వళోతూ
రోగివాళూరోతూ యేసు దేవా - అహో యేసు ఓహో ॥యేసు ప్రభు॥

3. ఆంకిఫేని జెనె అంకివినో బ్యారెవూర తూ కానజెతూ
సంగేతి భజేన వాతెరాయో - అహో యేసు ఓహో ॥యేసు ప్రభు॥

4. టాంగేఫేని జేన టాంగెవినో కొడియారో జెవెన్ రుద్దికీదో
యరగీ జెనతూ జీవారురో - అహో యేసు ఓహో ॥యేసు ప్రభు॥

5. ఆసరో ఫేనిజెరో బాపజతూ యూక్తిర గరెరో వాట జెతూ
ఫరన్ ఆయోవాళో రారాజేతూ - అహో యేసు ఓహో ॥యేసు ప్రభు॥

## 796. చుక్ చుక్ బండి రైలు బండి

చుక్ చుక్ బండి రైలు బండి - చుక్ చుక్ బండి మోక్షం బండి
చుక్ చుక్ బండి సువార్త బండి ఎవ్వరు పోగలరు
చుక్ చుక్ బండి రైలు బండి
చుక్ చుక్ బండి అపాయ బండి అది మీ బండియా ?

1. బండి డ్రైవరు యేసుడైన తిన్నని దాటని నడిపించును
కనుపాపవలె కాపాడును ఉందుము నిత్యము ॥చుక్॥

2. బండి డ్రైవరు సాతానుడైన వంకర త్రోవల నడిపించును
పాపపు బురదలో దించివేసి త్రోయుని నరకంలో ॥చుక్॥

## 797. నా చిన్న దోనెలో

నా చిన్న దోనెలో యేసయ్య ఉండగా
భయమేలేదు నాకు దిగులే లేదు - వయ్యారె వయ్యారే ॥3॥

1. ముందుకు ముందుకు సాగెదా - యేసు నిలిచి గద్దించును శాంతి పరచును
2. నా కష్టము చూచెను కనికరపడెను - అద్భుతాలు చేసెను ఆశీర్వదించెను

## 798. నాది నాది అంటూ

నాది నాది అంటూ వాదులాట నీకెందుకు
ఏదీ నీది కాదు సత్యమిది ఎరుగవెందుక?
ఇహలోక ఆశలెందుకు పైనున్న వాటిని వెదుకు

1. నిన్న నీది అనుకున్నది నేడు నీది కాకపోయెనే
నేడు నీకు ముందున్నది రేపు కానరాకపోవునే
క్షణమైన వాటి కొరకు ప్రాకులాట నీకెందుకు?
అక్షయ దైవరాజ్యమే నిలుచును తుదవరకు

2. నీ దగ్గర ధనముంటే నీ చుట్టు మనుషులుంటారు
నీ లోపల బలముంటే నిన్ను మావాడని అంటారు
నీ ధనము, నీ బలగం నీ చావునాపలేవు
తప్పకుండా ఒకనాడు మట్టిలోన కలుస్తావు

3. నీకున్న గొప్ప ఖ్యాతి నిన్ను రక్షించలేదు
నీయొక్క స్వంతనీతి శిక్షను తప్పించలేదు
గడ్డిపువ్వులాంటిదే కదా ఇలలోన నీదు జీవితం
యేసయ్యకు అర్పిస్తే అవుతుందిలే సార్థకం

## 799. యేసన్న వస్తాడన్నా మనలను

యేసన్న వస్తాడన్నా మనలను తీసుకుపోతాడన్నా
బొమ్మలకు మొక్కబోకన్నా అయ్యా స్వామి
రాయిలో లేదన్న జీవమే తానన్న
మట్టివే నీవన్న కుమ్మరే తానన్న - ప్రాణమే దానమిచ్చి పరలోకం చేరాడన్నా ॥2॥

1. పెరిగెను పాపము తరిగెను ప్రేమలు - పొరుగును ఓర్వని గుణములు కలిగెను
నమ్మము నిక్కము మరణము నీకని - ఎరుగుము తీర్పని ఎపుడో తప్పనిది॥రాయిలో॥

2. నోవహు దినములను పోలిన రోజులివి - మోసము ద్వేషము కాలము నేలగ
పాపము మెండుగా లోకము నిండుగా - కాపరిలేకున్నా నీ బ్రతుకే సున్నా

3. నీతిని మాలినా అనీతి చర్యలతో - పాపము చేసినా నీగతి ఏమన్నా
మరువకు యేసుని మళ్ళీరాకడ - సమయమే లేదన్నా సాక్ష్యమే తీరన్నా ॥రాయిలో॥

## 800. యేసు సుందరరూపుడా

యేసు సుందరరూపుడా - ప్రేమ స్వరూపుడా - దయాశీలుడా
అరుణోదయ నక్షత్ర ప్రకాశమా - యేసు సుందరరూపుడా
హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా హల్లెలూయా

## 801. రానురానంటావా యేసయ్యసన్నిధి

రానురానంటావా యేసయ్యసన్నిధికి ఓహోహో... ఓహోహో
మహరాజు మనయేసు మనకొరకు వచ్చినాడు ॥రాను॥

1. పల్లె పల్లె ప్రజలు కదలి కదలి వచ్చినారు
యేసయ్యా దీవెనలు పొందగా రారండి
రారాజుమహారాజు మనరాజు యేసయ్యా కరుణజూపి
కనికరించి పాపులను క్షమించెను ॥రాను॥

2. పాడిపంటల పనులలో నీకు తోడుగుంటాడు
కష్టాల కడలిలో నిన్ను ఆదరిస్తాడు
రారాజే రాజు పరలోక వారసుడు
చల్లనైన మనస్సుగలవాడు బంగారువన్నెగాడు ॥2॥రాను॥

3. చనిపోయిన లాజరును ఆ అయ్యాలేపినాడు
మగ్ధలేని మరియకు దర్శనమే ఇచ్చినాడు
పరిశుద్ధుడు రక్షకుడు మన ప్రభువు యేసయ్యా
ఇకనైన రారండి ఆప్రభువు సన్నిధికి ॥2॥రాను॥

## 802. కూర్చొందును నీ ప్రక్కనే

కూర్చొందును నీ ప్రక్కనే
అనుకొందును నీ రొమ్మున
యేసయ్యా నా ప్రియుడవు
ప్రేమించావు ప్రాణమిచ్చావు
ప్రేమించెదన్ నిన్నే ప్రభు
తలంపులన్నీ నీవేనయ్యా
స్తుతి పాడి ఆనందింతును జీవించు కాలమెల్ల

## 803. ఏ మేరేమన్ ప్రభుకి

ప॥ ఏ మేరేమన్ ప్రభుకి తూ ఆరాధనాకర్ – క్యోంకి వొ భలాహై

1. ఉప్‌కార్ కియెహై తుజ్‌పర్ – జబ్ తూనె నహి జానా ॥2॥
ఫిర్ భీ గలె లగాయ – క్యోంకి యిసు భలాహై ॥ఏ మేరే॥

2. జబ్ జా రహాంధకార్‌సే – హోతె పకడ్‌కర్ చలాయా ॥2॥
లే ఆయా ఉజియాలే మే – క్యోంకి యిసు భలాహై ॥ఏ మేరే॥

3. విశ్వాస్ హీన్ థాతూ – విశ్వాస్ తుజె దిలాయా
ఆప్ నా ప్యార్ జతాయా – క్యోంకి యిసు భలాహై ॥ఏ మేరే॥

## 804. యేసు సెహై మెరా

ప॥ యేసు సెహై మెరా ఎరిస్తాలహూకా – దునియాసె యేసుకా ఎరిస్తా లహూకా
1. మేరేలియె సబ్ కే లియే – యేసునె దియాఅపనె జాన్
2. దునియాసె ఆకర్ లహమూ బాహోకర్ – దియా హమారా ఉతర్
3. జీవన్‌మెలా ఏదిల్‌మెరా – ఖుషిమోంసె ఉస్‌నె బరా

## 805. ఓ నాన్న నిన్నే ఆరాధింతును

ఓ నాన్న నిన్నే ఆరాధింతును – యేసయ్యా నిన్నే ఆరాధింతును
ఎవరు లేరయ్య నాకున్నది నీవయ్యా – నిరాశ లోకంలో నా ఆశ నీవయ్యా

1. అమ్మవు నీవయ్య నా నాన్నవు నీవయ్య
తోడు నీవయ్య నా నీడ నీవయ్య

2. లోకం వద్దయ్య దాని ఆశలు వద్దయ్య
నీవే చాలయ్య నీ వాక్యం చాలయ్య

3. మరువబోకయ్య నను మరచి పోకయ్య
బ్రతుక లేనయాయ మాయాలోకంలో

4. ధనము వద్దయ్య – నీ సన్నిధి చాలయ్య
నువ్వే చాలయ్య – నీ సన్నిధి మేలయ్య

5. ఎప్పుడు వస్తావో నీ రాకడ ఏ సమయం
వేచియున్నాను – కనిపెట్టుచున్నాను

## 806. తండ్రీ పరమతండ్రీ

For his eye is on the sparrow
oh.... oh.... and I know he watches me

ప. తండ్రీ పరమతండ్రీ నీవే మా ప్రియ తండ్రీ
నీవే సమస్తం రక్షణకేడెం ఆశ్రయస్థానం రక్షణశృంగం

1. కష్టకాలములో ఆదరించునాథా కృంగినవేళలో ఆదుకొనుదేవా
నా హృదయముతో స్తుతియించెదను నీకృపనిరతం
తలపోయుదును కరములెత్తి స్తుతియించెదను

2. ఊహించలేని ఈవులనొసగి కంటిపాపలా కాపాడు
తండ్రీప్రేమతో పిలిచి స్థిరపరచితివి విడువని కృపతో
ఆదరించితివి కలువరి నాథా స్తుతియించెదనూ

## 807. AMAGING GRACE

Amazing grace! how sweet the sound,
That saved a wretch like me!
I once was lost, but now am found,
Was blind, but now I see.

'Twas grace that taught my heart to fear,
And grace my fears relieved;
How precious did that grace appear
The hour I first believed !

Through many dangers, toils and snares,
I have already come;
'Tis grace hath brought me safe thus far,
And grace will lead me home.

When we've been there ten thousand years,
Bright shining as the sun;
We've no less days to sing God's praise
Than when we first begun.

## 808. I SURRENDER ALL

All to Jesus I surrender
All to Him I freely give;
I will ever love and trust Him,
In His presence daily live.

CHORUS
I surrender all,
I surrender all,
All to Thee, my blessed Saviour,
I surrender all.

All to Jesus I surrender,
Humbly at His feet I bow,
Worldly pleasures all forsaken
Take me, Jesus, take me now.

All to Jesus I surrender,
Make me, Saviour, wholly Thine;
Let me feel the Holy Spirit,
Truly know that Thou art mine.

All to Jesus I surrender,
Lord, I give myself to Thee,
Fill me with Thy love and power,
Let Thy blessing fall on me.

All to Jesus I surrender,
Now I feel the sacred flame;
Oh, the joy of full salvation!
Glory, glory to His name!

## 809. WINGS OF A DOVE

Noah had drifted
On the floods many days,
He searched for land
In various ways;
Troubles he had some,
But not from above,
God gave him His sign
On the wings of a dove.

CHORUS
On the wings of a snow-white dove,
God sends down his pure, sweet love,
A sign from above,
On the wings of a dove.

Jesus, our Saviour
Came to earth one day;
He was born in a stable,
In a manger of hay;
Though here rejected,
But not from above,
God gave us His sign
On the wings of a dove.

Though I have suffered
In many a way,
I cried for healing
Both night and day;
Faith wasn't forgotten
By the Father above,
He gave me His sign
On the wings of a dove.

## 810. AMEN

Amen! Amen! Amen! Amen.  Amen!

Arou you going to love Him? Amen!
Are you going to priase Him? Amen!
Are you going to worship Him? Amen!
Amen, Amen!

Do you love Him? Amen!
Will you serve Him? Amen!
Do you believe Him? Amen!
Amen, Amen!

The Bible's true. Amen!
I believe It. Amen!
It's the Word of God.  Amen!
Amen, Amen!

We believe You're coming. Amen!
We're ready to meet You, Amen!
Come, Lord Jesus. Amen!
Amen, Amen!

## 811. HE'S EVERYTHING  TO ME

He's everything, He's everything to me;
He's everything, He's everything to me;
For He's my father, my mother, my sister and my brother,
He's everything to me.

## 812. DON'T FORGET PRAYER

Don't forget the family prayer,
Jesus wants to meet you there;
He will take your every care,
Oh, dont forget the family prayer.

## 813. JESUS SET ME FREE

I'm so glad Jesus set me free,
I'm so glad Jesus set me free,
I'm so glad Jesus set me free,
Glory, hallelujah, Jesus set me free.

(I'm so glad Jesus lifted me...)
(I'm on my way to Heaven, shouting victory...)

## 814.  ONLY  BELIEVE

Fear not, little flock, from the cross to the throne,
From death into life He went for His own,
All power in earth, all power above,
Is given to Him for the flock of His love.

CHORUS
Only believe, only believe,
All things are possible, only believe;
Only believe, only believe,
All things are possible, only believe.

(Lord, I believe...)
(Lord, I receive...)
(Jesus is here...)

Fear not, little flock, He goeth ahead,
Your Shepherd selecteth the path you must tread;
The waters of Marah He'll sweeten for thee,
He drank all the bitter in Gethsemane.

Fear not, little flock, whatever your lot,
He enters all rooms, "the doors being shut;"
He never forsakes, He never is gone,
So count on His presence in darkness and dawn.

## 815. THERE IS A FOUNTAIN

There is a fountain filled with blood,
Drawn from Immanuel's veins,
And sinners plunged beneath that flood,
Lose all their guilty stains.
Lose all their guilty stains,
Lose all their guilty stains;
And sinners plunged beneath that flood,
Lose all their guilty stains.

The dying thief rejoiced to see
That fountain in his day;
And there may I, though vile as he,
Wash all my sins away.
Wash all my sins away,
Wash all my sins away;
And there may I, though vile as he,
Wash all my sins away.

Thou dying lamb, Thy precious blood
Shall never lose its power,
Till all the ransomed Church of God
Be saved, to sin no more.
Be saved, to sin no more,
Be saved, to sin no more;
Till all the ransomed Church of God
Be saved, to sin no more.

E'er since by faith I saw the stream
Thy flowing wounds supply,
Redeeming love has been my theme,
And shall be till I die.

And shall be till I die,
And shall be till I die;
Redeeming love has been my theme,
And shall be till I die.

Then in a nobler, sweeter song,
I'll  sing Thy power to save,
When this poor lisping, stammering tongue
Lies silent in the grave.
Lies silent in the grave,
Lies silent in the grave;
When this poor lisping, stammering tongue
Lies silent in the grave.

## 816. TAKE THE NAME OF JESUS

Take the name of Jesus with you,
Child of sorrow and of woe;
It will joy and comfort give you,
Take it, then, where'er you go.

CHORUS
Precious name, O how sweet!
Hope of earth and joy of Heaven;
Precious name, O how sweet!
Hope of earth and joy of Heaven.

Take the name of Jesus ever,
As a shield from every snare;
If temptations round you gather,
Breathe that holy name in prayer.

O the precious name of Jesus!
How it thrills our souls with joy,
When His loving arms receive us,
And His songs our tongues employ!

At the name of Jesus bowing,
Falling prostrate at His feet,
King of kings in Heaven we'll crown Him,
When oue journey is complete.

## 817. WHEN THE ROLL IS CALLED

When the trumpet of the Lord shall sound, and time shall  be no more,
And the morning breakes eternal, bright and fair;
When the saved of earth shall gather over on the other  shore,
And the roll is called up yonder, I'll be there.

CHORUS
When the roll is called up yonder,
When the roll is called up yonder,
When the roll is called up yonder,
When the roll is called up yonder, I'll be there.

On that bright and cloudless morning when the dead in Christ shall rise,
And the glory of His resurrection share;
When His chosen ones shall gather to their home beyond the skies,
And the roll is called up yonder, I'll be there.

Let us labor for the Master from the dawn till setting sun,
Let us talk of all His wondrous love and care;
Then when all of life is over, and our work on earth is done,
And the roll is called up yonder, I'll be there.

## 818. I LOVE HIM

Gone from my heart the world and all its charms;
Now, through the blood, I'm saved from all alarms;
Down at the cross my heart is bending low;
The precious blood of Jesus cleanses white as snow.

CHORUS
I love Him, I love Him
Because He first loved me
And purchased my salvation
On Calvary's tree.

Once I was lost, and way down deep in sin,
Once was a slave to passions fierce within;
Once was afraid to trust a loving God;
But now I'm cleansed from every stain through Jesus blood.

Once I was bound, but now I am set free;
Once I was blind, but now the light I See;
Once I was dead, but now in Christ I live,
To tell the world around the peace that he doth give.

## 819. PASS ME NOT

Pass me not, O gentle Saviour,
Hear my humble cry;
While on others Thou art calling,
Do not pass me by.

CHORUS
Saviour, Saviour,
Hear my humble cry;
While on others Thou art calling,
Do not pass me by.

Let me at Thy throne of mercy
Find a sweet relief;
Kneeling there in deep contrition,
Help my unbelief.

Trusting only in Thy merit,
Would I seek Thy face;
Heal my wounded, broken spirit,
Save me by Thy grace.

Thou the spring of all my comfort,
More than life to me,
Whom have I on earth beside Thee?
Whom in heaven but Thee?